# అధికరణసారావళి



Sri Vedanta Desika

By Srimaan S K V Ramacharyulu, Bengaluru

## Contents

||అధికరకరణసారావళి- తృతీయాధ్యాయము- తృతీయపాదము||.......... 11

321. తత్త్వజ్ఞానానువిద్ధం హితతమమనఘం మోక్ష్యమాణస్యవక్తుమ్ .......... 11

322. భీమాభ్యో యాతనాభ్యః పితృపథగమనావర్తనాదేశ్చ భిభృత్.......... 13

సర్వవేదాంతప్రత్యయాధికరణము||3-3-1||.......... 15

||సూ.||సర్వవేదాంతప్రత్యయం చోదనాద్యవిశేషాత్||3-3-1|| .......... 15

||సూ.||భేదాన్నేతి చేదేకస్యామపి||3-3-2|| .......... 15
||సూ.|| స్వాధ్యాయస్య తథాత్వే హి సమాచారేధికారాచ్చ సవవచ్చ తన్నియమః||3-3-3|| .......... 16
||సూ.||దర్శయతి చ||3-3-4|| .......... 16
||సూ.|| ఉపసంహారోऽర్థాభేదాద్విధిశేషవత్సమానే చ||3-3-5|| .......... 17
323. ఏకస్మిన్నేవ పాదే నిపుణనయకృతా న ద్వయోస్తర్కణం స్యాత్ .......... 19
324. ఆఖ్యావంతం గుణానాం నిజగదురుపసంహారతః పాదమేతమ్ .......... 21
325. నిస్సీమానంద నాడింధమనిరుపధికానంత సంపద్గుణౌఘే .......... 22
326. భేదః శబ్దాంతరాద్యైః విధిషు నియమితః కర్మకాండే ద్వితీయే .......... 24
327. శాఖాసు ప్రక్రియాన్యా శ్రవణమపి పునర్దృష్టమత్రావిశేషమ్ .......... 26
328. రూప్యక్యాద్రైక్యసిద్ధౌ కిమితరముపసంహార్య మన్యోగుణశ్చేత్ .......... 28
||అన్యథాత్వాధికరణము||3-3-2|| .......... 30
||సూ.||అన్యథాత్వం శబ్దాదితి చేన్నావిశేషాత్|| 3-3-6|| .......... 30
||సూ.|| న వా ప్రకరణభేదాత్ పరోవరీయస్త్వాదివత్||3-3-7|| .......... 31
||సూ.|| సంజ్ఞాతశ్చేత్తదుక్తమస్తి తు తదపి||3-3-8|| .......... 31
||సూ.||వ్యాప్తేశ్చ సమంజసమ్||3-3-9|| .......... 32
329. ప్రాగ్వచ్ఛాఖావిభేదేऽప్యుపశమితభిదా తాదృగుద్గీథ విద్యా .......... 34
330. ఛందోగోద్గీథ శబ్దః తదవయవ పరః ప్రక్రమాదిప్రసిద్ధేః .......... 37
331. యద్యప్యబ్రహ్మవిద్యా పరపరిభవనాద్యైహికార్థప్రయుక్తా .......... 39
332. అజ్ఞాత బ్రహ్మతత్త్వః కథమివ విమృశేత్ కుత్రచిత్ బ్రహ్మదృష్టిమ్ .......... 41
||సర్వాభేదాధికరణము||3-3-3|| .......... 42
||సూ.||సర్వాభేదాదన్యత్రేమే||3-3-10|| .......... 43
333. జ్యైష్ఠ్య శ్రైష్ఠ్యాది సామ్యే క్వచన సమధికం భాతి వాసిష్ఠ్యపూర్వమ్ .......... 45
||ఆనందాద్యధికరణము||3-3-4|| .......... 47
||సూ.|| ఆనందాదయః ప్రధానస్య||3-3-11|| .......... 47
||సూ.|| ఇతరేత్వర్థసామాన్యాత్|| 3-3-13|| .......... 48
||సూ. ||ఆధ్యానాయ ప్రయోజనాభావాత్|| 3-3-14|| .......... 48
||సూ.|| ఆత్మ శబ్దాచ్చ|| 3-3-15|| .......... 48
||సూ.||ఆత్మగృహీతిరితరవదుత్తరాత్||3-3-16|| .......... 49
||సూ.|| అన్వయాదితి చేత్ స్యాదవధారణాత్||3-3-17|| .......... 49

334. నానాశబ్దాదిభేదాత్ ఇతి ఖలు భిదురామ్ వక్ష్యతి బ్రహ్మవిద్యామ్ .......... 52
335. సత్యత్వం విశ్వహేతౌ బహువిధ చిదచిద్విక్రియా జాలహానేః .......... 54
336. ఉక్తం జన్మాదిసూత్రే నను నిఖిలజగద్ధేతుతా బ్రహ్మలక్ష్యే .......... 56
337. నన్వాధ్యానం ప్రియాద్యైరపి భవతి శిరః పక్ష పుచ్ఛాదిరూపైః .......... 58
338. ఆనందత్వప్రధానం కచితదిహ విదుః సౌత్రమానందశబ్దమ్ .......... 60
||కార్యాఖ్యానాధికరణము||3-3-5|| .......... 62
||సూ.|| కార్యాఖ్యానాదపూర్వమ్||3-3-18|| .......... 62
339. ఆచామేదిత్య పూర్వాచమనమిహ విధేః ప్రాణవిద్యావతః స్యాత్ .......... 63
340. ఆదావంతే చ వాసః పరిధిరభిహితో మన్యతిశ్చాత్ర దృష్ట్యై .......... 65
||సమానాధికరణము||3-3-6|| .......... 67
||సూ.|| సమాన ఏవం చాభేదాత్||3-3-19|| .......... 67
341. స్థానద్వంద్వే వశిత్వప్రభృతవిరహితా వాజిభిః తద్యుతాచాऽ .......... 68
342. శాఖైక్యేऽధ్యేతృభేదో న భవతి నగుణః కశ్చిదన్యో విధేయ .......... 70
343. ఛందోగైర్వాజిభిశ్చ స్ఫుట మనుపఠితా భాతి శాండిల్య విద్యా .......... 72
||సంబంధాధికరణము|| 3-3-7|| .......... 73
||సూ.||సంబంధాదేవమన్యత్రాపి||3-3-20|| .......... 73
||సూ.|| న వా విశేషాత్||3-3-21|| .......... 74
||సూ.|| దర్శయతి చ||3-3-22|| .......... 74
344. అక్ష్యాదిత్యోపలక్ష్యే భగవతి భజనం చోదనాదేరభేదాత్ .......... 76
||సంభృత్యధికరణము|| 3-3-8|| .......... 77
||సూ.|| సంభృతిద్యువ్యాప్త్యపి చాతః|| 3-3-23|| .......... 77
345. సంభృత్యాదిర్గుణౌఘః ప్రకరణ పఠనాభావతః సర్వవిద్యా .......... 79
||పురుషవిద్యాధికరణము||3-3-9|| .......... 81
||సూ.|| పురుషవిద్యాయామపి చేతరేషామనామ్నానాత్||3-3-24|| .......... 81
346. ఆఖ్యద్వైక్యాదభేదః పురుష విషయయోః విద్యయోరిత్యయుక్తమ్ .......... 83
347. స్పష్టే రూపాదిభేదే పఠసముపనతో నామసామ్యాదిమాత్రాత్ .......... 85
348. యద్వ్యేవం యజ్ఞదృష్టిః పరవిది పురుషే చోద్యతే సానుబంధే .......... 87
||వేధాద్యధికరణము|| 3-310|| .......... 89
||సూ.|| వేధాద్యర్థభేదాత్||3-3-25|| .......... 89

349. యుజ్యేరన్ బ్రహ్మవిద్యాపరిసరపఠితాాః శం న ఇత్యాది మంత్రాః ........ 90
||హాన్యధికరణము||3-3-11|| ........ 91
|| హానౌ తు ఉపాయనశబ్దశేషత్వాత్ కుశాచ్ఛందస్తుత్యుపగానవత్తదుక్తమ్||3-3-26|| ........ 92
350. శాఖే ద్వే ముక్తిభాజః క్వచన కథయతః పుణ్యపాప ప్రహాణమ్ ........ 94
351. ఇత్థం బ్రహ్మజ్ఞకర్మత్యజనమితర సంక్రాంతి సంపృక్తమస్తు ........ 96
352. కర్త్రా తేనైవ భోగ్యం శుభమితరదపి స్థాపితం కర్మకాండే ........ 98
||సాంపరాయాధికరణము||3-3-12|| ........ 99
||సూ.|| సాంపరాయే తర్తవ్యాభావాత్తథా హ్యన్యే||3-3-27|| ........ 100
||సూ.|| ఛందత ఉభయావిరోధాత్||3-3-28|| ........ 100
||సూ.||గతేరర్థవత్త్వముభయథాన్యథా హి విరోధః||3-3-29|| ........ 101
|| సూ.|| ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేః లోకవత్||3-3-30|| ........ 101
||సూ.|| యావదధికారమవస్థితిరాధికారికాణామ్||3-3-31|| ........ 102
353. కర్మోద్ధోతిర్ముముక్షోః క్వచిదుపనిషది శ్రూయతే సాంపరాయే ........ 104
354. నిశ్శేషం కర్మ నశ్యేదిహ యది విదుషః స్థూలదేహాంతమాత్రే ........ 107
||అనియమాధికరణము||3-3-13|| ........ 108
||సూ.|| అనియమస్సర్వేషామవిరోధశ్శబ్దానుమానాభ్యామ్||3-3-32|| ........ 108
355. పంథాః స్యాదర్చిరాదిః ఫలమిహ సకల బ్రహ్మ విద్యాసు మా వా ........ 110
356. హేయోపాదేయ మార్గద్వితయముపదిశన్ ముక్తిదాతా ముముక్షోః ........ 111
357. హానాదేరర్చిదేరపి కిమభిహితం చింతనం సూత్రకారైః ........ 113
||అక్షరధ్యధికరణము||3-3-14|| ........ 114
||సూ.|| అక్షరధియాం త్వవరోధస్సామాన్యతద్భావాభ్యామౌపసదవత్తదుక్తమ్||3-3-33|| ........ 114
||సూ.|| ఇయదామననాత్||3-3-34|| ........ 115
358. యస్యామస్థూలతాది ప్రపఠితముచితం చింతనం తస్య తస్యామ్ ........ 117
359. సత్యత్వాద్యైః స్వరూపావగతిరభిహితా సర్వవిద్యానువృత్యా ........ 118
360. వ్యావర్త్యానంత్యతః తద్వ్యుదసనమపి హి స్యాదనంతం తతస్త ........ 121
||అంతరత్వాధికరణము||3-3-15|| ........ 123
||సూ.||అంతరా భూతగ్రామవత్స్వాత్మనోऽన్యథాభేదానుపపత్తిరితి చేన్నోపదేశవత్||3-3-35|| ........ 123
||సూ.|| వ్యతిహారో విశింషంతి హీతరవత్|| 3-3-36|| ........ 123
||సూ.|| సైవ హి సత్యాదయః||3-3-37|| ........ 124

361. సూత్ర స్వారస్య లాభాత్ ప్రథమ మసుభృతః పూర్వపక్షేనివేశః ..... 127
362. యత్ సాక్షాదిత్యముష్మిన్ శ్రుతిశిరసి పరం బ్రహ్మ వేద్యం యదేవే..... 128
363. సద్విద్యాయాం యథాహి ప్రతివచనభిదా ప్రశ్నభేదానుసారాత్..... 130
||కామాద్యధికరణము||3-3-16||..... 131
||సూ|| కామాదీతరత్ర తత్ర చాయతనాదిభ్యః||3-3-38||..... 132
|| సూ.||ఆదరాత్ లోపః||3-3-39||..... 132
||సూ.|| ఉపస్థితేఽతస్తద్వచనాత్||3-3-40||..... 132
366. నన్వాకాశో గుణాద్యైః పర ఇతి దహరాధిక్రియాయాంపురోక్తమ్..... 138
||తన్నిర్ధారణానియమాధికరణము||3-3-17||..... 140
||సూ.|| తన్నిర్ధారణానియమస్తద్దృష్టేః పృథగ్ఘ్యప్రతిబన్ధః ఫలమ్||3-3-41||..... 140
367. ఉద్గీథాదౌ క్రియాంగే భజనమపి భవేత్ పర్ణతాద్యుక్త నీత్యా..... 142
368. ఉద్గీథే ప్రాణదృష్టౌ క్రతుఘటిత ఫలాదన్యదుక్తం ఫలం తత్ ..... 145
|| ప్రదానాధికరణము|| 3-3-18||..... 146
||సూ.|| ప్రదానవదేవ తదుక్తమ్|| 3-3-42||..... 146
369. కామానేత్వాంశ్చ సత్యానితి వచనబలాత్ ధర్మ్యుపాస్తేః విభక్తా ..... 148
370. తత్తద్భోగ ప్రగీతేర్గుణఘటిత పరోపాసనా భోగహేతుః..... 150
371. ప్రత్యేకం మేలనాద్వా దహర గుణగణేప్యత్ర సంచిత్యమానే ..... 152
||లింగభూయస్త్వాధికరణము|| 3-3-19|| ..... 154
||సూ.|| లింగభూయస్త్వాద్ధి బలీయస్తదపి|| 3-3-43|| ..... 154
372. ప్రక్రాంతా దహ్రవిద్యా ప్రకటముపరి చ జ్ఞాయతే తైత్తిరీయే ..... 156
373. వాక్యైః సర్వార్థతాయాం దహర భజనమప్యత్ర భాగీతి సార్థః ..... 158
374. ఆత్మైక్యమ్ దేవతైక్యమ్ త్రికసమధిగతా తుల్యతైక్యమ్ త్రయాణా ..... 159
||పూర్వ వికల్పాధికరణము||3-3-20||..... 160
||పూ.సూ.||పూర్వ వికల్పః ప్రకరణాత్ స్యాత్ క్రియా మానసవత్||3-3-44||..... 161
||పూ. సూ. ||అతిదేశాచ్చ||3-3-45||..... 161
||సూ.|| విద్యైవ తు నిర్ధారణాద్దర్శనాచ్చ||3-3-46||..... 161
||సూ.||శ్రుత్యాదిబలీయస్త్వాచ్చ న బాధః||3-3-47|| ..... 162
||సూ.|| అనుబంధాదిభ్యః ప్రజ్ఞాంతరపృథక్త్వవద్దృష్టశ్చ తదుక్తమ్||3-3-48|| ..... 162
||సూ.|| న సామాన్యాదప్యుపలబ్ధేః మృత్యువన్న హి లోకాపత్తిః||3-3-49|| ..... 163

375. అంగం పూర్వప్రసక్తేష్టకచిత సముపస్థాపితస్య క్రతోస్స్యాత్ ........ 165
376. కల్ప్యోహ్యత్ర క్రియాత్మా క్రతురపి తదపి ప్రాగుపాత్తాంగశక్త్యా ........ 166
||శరీరేభావాధికరణము||3-3-21|| ........ 168
||పూ.సూ.||ఏక ఆత్మనశ్శరీరే భావాత్||3-3-51|| ........ 168
||సూ.|| వ్యతిరేకస్తద్భావ భావిత్వాన్న తూపలబ్ధివత్||3-3-52|| ........ 169
377. తత్కాలాకారిణః స్యాదహమితి భజనే కంచుకస్యాత్మనో ధీ ........ 170
378.కర్తుర్భోక్తృత్వమాత్రమ్ గణయితుముచితమ్ దృష్టభోగార్థయత్నే ........ 172
379. విద్యాభేదేషు వేద్యాకృతి విషమతయా యావదుక్తేఽపి చింత్యే ........ 173
||అంగావబద్ధాధికరణము||3-3-22|| ........ 175
||సూ.|| అంగావబద్ధాస్తు న శాఖాసు హి ప్రతివేదమ్||3-3-53|| ........ 175
||సూ|| మంత్రాదివద్వాఽవిరోధః|| 3-3-54|| ........ 175
380. ఉద్గీథాదేః విశేషే భజనవిధిరసౌ స్యాత్ స్వసాన్నిధ్యగీతే ........ 177
||భూమజ్యాయస్త్వాధికరణము||3-3-23|| ........ 178
||సూ.||భూమ్నః క్రతువజ్జ్యాయస్త్వమ్ తథా హి దర్శయతి||3-3-55|| ........ 178
381. వ్యస్తో వైశ్వానరాత్మా ప్రతినియతఫలోదాహృతేశ్చింతనీయః ........ 180
382. సామస్త్యస్యైవ యోగే ద్రఢిమవతి మహావాక్య తాత్పర్యవృత్త్యా ........ 182
||శబ్దాదిభేదాధికరణము||3-3-24|| ........ 184
||సూ.||నానాశబ్దాదిభేదాత్||3-3-56|| ........ 184
383. సర్వాసు బ్రహ్మవేద్యం ఫలమపి ఖలుతద్బ్రహ్మ విద్యేతి చాఖ్యా ........ 185
384. నానా శబ్దాది భేదాదితి కథమవదత్ సూత్రకృచ్ఛబ్ద సామ్యే ........ 187
385. యద్వా శబ్దాది భేదాదితి తు కథయతా సూత్రకారేణ సమ్యగ్ ........ 189
||వికల్పాధికరణము||3-3-25|| ........ 191
||సూ.|| వికల్పోఽవిశిష్టఫలత్వాత్||3-3-57|| ........ 191
||సూ.|| కామ్యాస్తు యథాకామం సముచ్చీయేరన్న వా పూర్వహేత్వభావాత్||3-3-58|| ........ 191
386. జ్యోతిష్టోమాగ్నిహోత్ర ప్రభృతివదధికానంద సిద్ధ్యై సముచ్చ ........ 192
387. రూపాదీనాం విశేష్యైర్ననుపరభజనమ్ నైకరూపమ్ విభక్తమ్ ........ 194
||యథాశ్రయభావాధికరణము||3-3-26|| ........ 196
||సూ.|| అంగేషు యథాశ్రయభావః||3-3-59|| ........ 196
||శిష్టేశ్చ||3-3-60|| ........ 196

||సూ.|| సమాహారాత్||3-3-61|| ........ 197
||సూ.||గుణసాధారణ్యశ్రుతేశ్చ||3-3-62||........ 197
||సూ.|| న వా తత్సహభావాశ్రుతేః||3-3-63||........ 197
||సూ.||దర్శనాచ్చ3-3-64||........ 198
388. తత్తద్విద్యాసు తాదృక్ఫలతరతమతాం వారయిత్వా ప్రసంగాత్........ 200
389. తాదర్థ్యమ్ నాత్ర కర్మశ్రుతిరవగమయేదాశ్ర యాలంబమాత్రాత్........ 203
390. విద్యైక్యోద్గీథవిద్యా ద్వితయ విభజనప్రాణ విద్యైక భావాః ........ 204
391. హానాదన్యోన్యయోగః తదుచిత సమయో దేవయానాది సామ్యమ్ ........ 206
392. విద్యారూపా మనశ్చిత్ ప్రభృతయ ఉచితా జ్ఞానరూపక్రతుస్థాః ........ 208
తృతీయాధ్యాయము చతుర్థపాదము (అంగపాదము) ........ 209
పురుషార్థాధికరణము........ 209
393. కర్మప్రాక్ చింతయిత్వా ననుపరమమథ బ్రహ్మ జిజ్ఞాస్యముక్తమ్........ 210
||సూ.|| పురుషార్థోఽతశ్శబ్దాదితి బాదరాయణః||3-4-1||........ 212
||సూ.||శేషత్వాత్పురుషార్థవాదో యథాన్యేష్వితి జైమినిః||3-4-2||........ 213
||సూ.||ఆచార దర్శనాత్|| 3-4-3||........ 213
||సూ.||తచ్ఛ్రుతేః||3-4-4||........ 214
||సూ.||సమన్వారంభణాత్||3-4-5||........ 214
||సూ.||తద్వతో విధానాత్||3-4-6||........ 214
||సూ.||నియమాత్||3-4-7||........ 215
||సూ.||అధికోపదేశాత్తు బాదరాయణస్యైవమ్ తద్దర్శనాత్||3-4-8|| ........ 215
||సూ.|| తుల్యం తు దర్శనమ్||3-4-9||........ 215
||సూ.|| అసార్వత్రికీ||3-4-10|| ........ 216
||సూ.|| విభాగశ్శతవత్||3-4-11|| ........ 216
||సూ.||అధ్యయన మాత్రవతః|| 3-4-12||........ 217
||సూ.|| నావిశేషాత్||3-4-13||........ 217
||సూ.||స్తుతయే నానుమతిర్వా|| 3-4-14||........ 217
||సూ.||కామకారేణ చైకే||3-4-15||........ 218
||సూ.||ఉపమర్దమ్ చ|| 3-4-16||........ 218
||సూ.||ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి||3-4-17|| ........ 219

||సూ.|| పరామర్శం జైమినిరచోదనాచ్చాపవదతి హి||3-4-18|| ........ 219
||సూ.|| అనుష్ఠేయం బాదరాయణ సామ్యశ్రుతేః||3-4-19|| ........ 220
||సూ.||విధిర్వా ధారణవత్||3-4-20|| ........ 220
394. త్యాగః కామ్యక్రియాణాం క్వచన పరవిదః క్వాప్యనర్థ క్రియాణామ్ ........ 224
395. కర్తాత్మా కర్మణాం యస్తదధికమిహ న బ్రహ్మ తస్మాన్మఖాదౌ ........ 225
396. పాద్యైరత్రై వమేకాదశభిరపి పరం బ్రహ్మవేద్యం నిరూఢమ్ ........ 226
397. కుర్వన్నేవేతి వాక్యం పరవిది నియతాచారతోక్తిః సహైవ ........ 228
398. స్వాధ్యాయ ప్రాప్తయే హ్యధ్యనముదితమాధానవన్నోత్తరాంగమ్ ........ 230
399. నాంగం విద్యా మఖాదేః న హి తదధికృతేష్వేవ తామామ నామః ........ 233
||స్తుతిమాత్రాధికరణము||3-4-2|| ........ 235
||సూ.|| స్తుతిమాత్రముపాదానాదితిచేన్నాపూర్వత్వాత్|| 3-4-21|| ........ 235
||సూ.|| భావశబ్దాచ్చ||3-4-22|| ........ 236
400. జుహ్వాది స్తోత్రనీత్యా భజతు రసతమాద్యుక్తి రంగస్తుతిత్వమ్ ........ 237
401. కించ ప్రాప్తేరభావాన్న తదనువదనం నాధిరోప్యస్తుతిర్వా ........ 239
402. విద్యార్థత్వేఽపి యుక్తా స్తుతిరియమసతః కీర్తనాదిత్య యుక్తమ్ ........ 240
||పారిప్లవార్థాధికరణము||3-4-3|| ........ 242
||సూ.||పారిప్లవార్థా ఇతి చేన్న విశేషితత్వాత్||3-4-23|| ........ 242
||సూ.||తథా చైకవాక్యోపబంధాత్|| 3-4-24|| ........ 243
403. విద్యాస్వాఖ్యాన భేదా విధిమహిమహృతాః సంతు పారిప్లవార్థాః ........ 245
||అగ్నీంధనాధికరణము|| 3-4-4|| ........ 246
||సూ.||అత ఏవ చాగ్నీంధనాద్యనపేక్షా||3-4-25|| ........ 246
404. యజ్ఞాదేః అంగభావాన్న తదనధికృతేః అంగినోధిక్రియాస్యాత్ ........ 247
||సర్వాపేక్షాధికరణము||3-4-5|| ........ 249
||సూ.|| సర్వాపేక్షా చ యజ్ఞాది శ్రతేరశ్వవత్|| 3-4-26|| ........ 249
405. త్యక్తే యజ్ఞాదిధర్మే పరభజన విధేః ఊర్ధ్వరేతస్సు దృష్ట్యా ........ 250
406. నన్విచ్ఛార్థత్వహానిః జిగమిషతి పదేత్యాదికే గత్యభావాత్ ........ 251
407.నన్వత్రేచ్ఛానువృత్తిం ప్రతి విహితమిదం కర్మ యోజ్యం తతః కిమ్ ........ 253
||శమదమాద్యధికరణము||3-4-6|| ........ 255

||సూ. ||శమదమాద్యుపేతస్స్యాత్తథాపి తు తద్విధేః తదంగతయా తేషామప్యవశ్యానుష్ఠేయత్వాత్||3-4-27|| ........ 255

408. యజ్ఞాదివ్యాపృతత్వాదనిభృత కరణే సర్వకాలం గృహస్థే ........ 257

409. ప్రజ్ఞాతస్యాపరాధాః ప్రభుమనుతపనే లోకసిద్ధైరుపాయైః ........ 258

||సర్వాన్నానుమత్యధికరణము||3-4-7|| ........ 260

||సూ.|| సర్వాన్నానుమతిశ్చ ప్రాణాత్యయే దర్శనాత్||3-4-28|| ........ 260

||సూ.||అబాధాచ్చ|| 3-4-29|| ........ 261

||సూ.|| అపి స్మర్యతే||3-4-30|| ........ 261

||సూ.|| శబ్దశ్చాతోऽకామకారే||3-4-31|| ........ 261

410. ఆహారస్య వ్యవస్థా న భవతి వచనాత్ ప్రాణవిద్యాధికర్తుః ........ 263

||విహితత్వాధికరణము||3-4-8|| ........ 264

||సూ.||విహితత్వాచ్చాశ్రమకర్మాపి||3-4-32|| ........ 265

||సూ.|| సహకారిత్వేన చ||3-4-33|| ........ 265

||సూ.||సర్వథాపి త ఏవోభయలింగాత్||3-4-34|| ........ 265

||సూ.||అనభిభవం చ దర్శయతి||3-4-35|| ........ 266

411. వర్ణాదేః కర్మణాం హి శ్రుతిభిరభిదదే బ్రహ్మవిద్యాంగభావః ........ 267

||విహితత్వాధికరణము||3-4-8|| ........ 269

||సూ.||విహితత్వాచ్చాశ్రమకర్మాపి||3-4-32|| ........ 269

||సూ.|| సహకారిత్వేన చ||3-4-33|| ........ 269

||సూ.||సర్వథాపి త ఏవోభయలింగాత్||3-4-34|| ........ 269

||సూ.||అనభిభవం చ దర్శయతి||3-4-35|| ........ 270

||విధురాధికరణము||3-4-9|| ........ 271

||సూ.||అన్తరాచాపి తు తద్దృష్టేః||3-4-36|| ........ 271

||సూ.||అపి స్మర్యతే|| 3-4-37|| ........ 271

||సూ.||విశేషానుగ్రహశ్చ||3-4-38|| ........ 272

||అతస్త్వితరజ్జ్యాయో లింగాచ్చ||3-4-39|| ........ 272

412. దారాలాభే విరక్తైర్మదిమని చ భవేదంతరేణాశ్రమాన్ యః ........ 273

||తద్భూతాధికరణము||3-4-10|| ........ 275

||సూ.|| తద్భూతస్య తు నాతద్భావో జైమినేరపి నియమాత్తద్రూపాభావేభ్యః||3-4-40|| ........ 275

||న చాధికారికమపి పతనామమానాత్తయోగాత్||3-4-41|| .......... 275
||సూ.||ఉపపూర్వమపీత్యేకే భావమశనవత్తదుక్తమ్||3-4-42|| .......... 276
||సూ.||బహిస్తూభయథాపి స్మృతేరాచారాచ్చ||3-4-43|| .......... 276
413. ఆరూఢో నైష్ఠికాది త్రయమథ పతితః తత్పరావర్తనాద్యః .......... 278
414. ప్రాయశ్చిత్తం వదంతి హ్యుపపతన మహాపాతయోర్బ్రహ్మయోగం .......... 280
415. యో బాలం హంతి యః స్త్రీం శరణముపగతం యశ్చయో వా కృతఘ్నః .......... 282
416. బ్రహ్మాంశత్వే సమానే గుణవిషమతయా శుద్ధ్యశుద్ధిస్వభావైః .......... 284
||స్వామ్యధికరణము||3-4-11|| .......... 285
||సూ.|| స్వామినః ఫలశ్రుతేరిత్యాత్రేయః||3-4-44|| .......... 285
||సూ.||ఆర్త్విజ్యమిత్యౌడులోమిః తస్మై హి పరిక్రియతే||3-4-45|| .......... 286
417. ఉద్గీథాదావుపాస్తిర్భవతి హి ఫలినా యజ్వనైవాత్రశక్యా .......... 287
||సహకార్యంతర విధ్యధికరణము||3-4-12|| .......... 289
||సూ.|| సహకార్యంతర విధిః పక్షేణ తృతీయం తద్వతో విధ్యాదివత్||3-4-46|| .......... 289
||సూ.||కృత్స్నభావాత్తు గృహిణోపసంహారః||3-4-47|| .......... 290
||సూ.|| మౌనవదితరేషామప్యుపదేశాత్|| 3-4-48|• .......... 290
418. మంతవ్యత్వే శ్రుతే సత్యథమునిరితి వాగస్తు తస్యానువాదః .......... 292
||అనావిష్కారాధికరణము|| 3-4-13|| .......... 293
||సూ.||అనావిష్కుర్వన్ అన్వయాత్||3-4-49|| .......... 294
419. శిష్టం బాల్యేన తిష్ఠాసనమపి విదుషో బాలకృత్యం తదస్తు .......... 295
||ఐహికాధికరణము||3-4-14|| .......... 296
||సూ.|| ఐహికమప్రస్తుతప్రతిబంధే తద్దర్శనాత్||3-4-50|| .......... 296
420. భోగార్థోపాసనానాం స్వజనక సుకృతైః తత్క్షణాత్ ఉద్భవః స్యాత్ .......... 297
||ముక్తిఫలాధికరణము||3-4-15|| .......... 299
||సూ.||ఏవం ముక్తిఫలానియమస్తదవస్థావధృతేః తదవస్థాధృతేః||3-4-52|| .......... 299
421.అస్త్వన్యత్రాంతరాయః ప్రబలతమమిదం సాత్వికత్యాగయుక్తం .......... 300
422. విద్యార్థత్వం క్రియాణాం వ్యభిచరణవశాన్నేతి శంకానుపత్త్యై .......... 301
423. ప్రత్యూషస్యప్రసంగః క్షమ ఇహ పరవిత్కర్మణాంతద్విధూత్వే .......... 303
424. విద్యా కర్మాగికాస్యాత్ రసతమముఖధీశ్చోదితా ప్రాప్త్యభావాత్ .......... 305
425. ఏకం విద్యాక్రమార్థం విధురమవియుతం విద్యయాహుశ్చ్యుతం న .......... 307

426. వాక్యార్థజ్ఞానమాత్రం కతిచన కుదృశో ముక్త్యుపాయం గృణంతి........................................310
428. రాజద్విష్టాది సర్వాద్యపి పరిహరసిచ్ఛత్రపూర్వం బిభర్తి ......................................................313
429. సాధ్యం వా సాధనం వా స్వవిహిత విపత్తైః దుర్నిరూపం వదంతః.......................................315
430. మోక్షాభావే ముధా స్యాత్ సపరికరమిదం సాధనం చింత్యమానం.......................................316
431. సంతత్యాత్మా కపాల ప్రభృతి బహు విధావస్థయాన్యత్ర నాశో ...............................................318

# అధికరణ సారావళిః

## ||అధికరకరణసారావళి- తృతీయాధ్యాయము- తృతీయపాదము||

పరబ్రహ్మోపాసనమునందు, ఇచ్ఛ కలుగఁజేయుటకు, ఉపాసకులు కోరునట్టి ఫలముల నిచ్చువాడును పరమాత్మ యనియు, ఆ పరమాత్మ సకలకల్యాణగుణాకరుడును, నిఖిలహేయప్రత్యనీకుడునూ అనియు వెనుక ద్వితీయ పాదమున నిరూపించబడినది. ఇక, ఈ తృతీయపాదమున పరబ్రహ్మమును పొందవలెననిన అనుసరించవలసిన వేదాంతవిహితమైన ఉపాసనావిధానములు చర్చించబడుచున్నవి.

### 321. తత్త్వజ్ఞానానువిద్ధం హితతమమనఘం మోక్ష్యమాణస్యవక్తుమ్

**321. తత్త్వజ్ఞానానువిద్ధం హితతమమనఘం మోక్ష్యమాణస్యవక్తుమ్**

**తత్త్వే నిర్ధాయ తర్కజ్వర జనిత మహాసన్నిపాత ప్రలాపాన్|**

**నిష్పన్నే తత్సబోధే న కిమపి విదుషా సాధ్యమిత్సుద్గృణద్భ్యో**

**యావజ్జీవానువర్త్యం మురరిపు భజనం ముక్తిలాభాయ వక్తి||**

మోక్షమాణస్య- సంసారము నుండి విడువబడు పురుషునికి

అనఘమ్- శుద్ధమైన ఉపనిషత్ప్రమాణములకనుగుణముగా ఫలము తప్పక లభించునట్టి

తత్త్వజ్ఞానానువిద్ధమ్- తత్త్వజ్ఞానము వలన నిత్యసంబంధము కలిగినదియూ

హితతమమ్- స్వతః పురుషార్థసాధకమై అత్యంత హితమైనదైన భగవదుపాసనమును

వక్తుమ్- ఈ మూడవ పాదమున ఉపపాదించుటకు

తత్త్వే- అవశ్యముగా దానికొఱకు తెలిసికొనవలసిన చిత్, అచిత్, ఈశ్వరుల విషయమున

తర్కజ్వర జనిత మహాసన్నిపాత ప్రలాపాన్- తర్కమను జ్వరమున్నపుడు కల్గు చికిత్స చేయజాలని మహామోహము వలన పూర్వోత్తరవిరుద్ధముగా చెప్పబడిన వచనములను

నిర్ధూయ- నిరాకరించి

తత్త్వబోధే నిష్పన్నే విదుషా కిమపి న సాధ్యమ్- తత్త్వజ్ఞానము సంపాదితమైన పిదప ఉపాసన మొదలైన కర్తవ్యములు ఏవియూ లేవని

ఇతి ఉద్గృణద్భ్యః- ఈ ప్రకారముగా చెప్పువారికి అనగా "దగ్ధాఖిలాధికారత్వాత్ బ్రహ్మజ్ఞానాగ్నినా మునిః వర్తమానః శ్రుతేః మూర్ధ్ని నైవ స్యాద్వేదకింకరః" అని చెప్పు మాయావాదులకు

ముక్తిలాభాయ- మోక్షలాభమునకు

మురరిపుభజనమ్- పరమపురుషునియందు భక్తి లేదా ఉపాసన

యావజ్జీవానువర్త్యమ్- "స ఖల్వేవం వర్తయన్ యావదాయుషమ్" అని శ్రుతి చెప్పినట్లు "(భగవదుపాసనము)బ్రతికి యున్నంతవరకూ చేయవలయును" అని ప్రతిపాదించబడుచున్నది.

మిథ్యావాదులైన కొందరు దార్శనికులు తత్త్వజ్ఞానము కలిగిన పిదప బ్రహ్మానుభవమే తప్ప వేఱొక శాస్త్రాచరణము గాని, భగవదుపాసనము గాని అవసరము లేనట్లు చెప్పెదరు. "ఈ పాదమున వివిధ భగవదుపాసనలు చర్చింపబడిన కారణమున భగవదుపాసనము ఆజన్మాంతమును ముముక్షువునకు కర్తవ్యమేనని చెప్పినట్లయినది" అని ఈ శ్లోకమున శ్రీమాన్ దేశికులు వివరించుచున్నారు.

సంసారబంధము నుండి ముక్తుడగు పురుషునికి, ఉపనిషత్ప్రమాణములకు అనుగుణముగా, తత్త్వజ్ఞానము వలన స్వతః పురుషార్థసాధకమై అత్యంత హితమైనదై, ఫలప్రదమైన భగవదుపాసనమును ఈ మూడవ పాదమున ఉపపాదించుటకు, అవశ్యముగా తదర్థమై తెలిసికొనవలసిన చిత్, అచిత్, ఈశ్వరుల విషయమున

తర్కమను జ్వరమున్నపుడు కల్గు చికిత్స చేయజాలని మహామోహము వలన శ్రుతివిరుద్ధముగా చెప్పబడిన వచనములను

నిరాకరించి తత్త్వజ్ఞానము సంపాదితమైన పిదప ఉపాసన మొదలైన కర్తవ్యములు ఏవియూ లేవని

ఈ ప్రకారముగా చెప్పువారికి అనగా "దగ్ధాఖిలాధికారత్వాత్ బ్రహ్మజ్ఞానాగ్నినా మునిః వర్తమానః శ్రుతేః మూర్ధ్ని నైవ స్యాద్వేదకింకరః" అని చెప్పు మాయావాదప్రతిక్షేపణముగా, మోక్షలాభమునకు

పరమపురుషునియందు భక్తి లేదా ఉపాసనము "స ఖల్వేవం వర్తయన్ యావదాయుషమ్" అని శ్రుతి చెప్పినట్లు "(భగవదుపాసనము)బ్రతికి యున్నంతవరకూ చేయవలయును" అను విషయము ఈ పాదమున ప్రతిపాదించబడుచున్నది.

కనుక, తత్త్వజ్ఞానము అనగా చిదచిదీశ్వర జ్ఞానము కల్గిన పిదప కూడ తనకు హితతమమైన మోక్షమును, సంపాదించుకొనుటకు సాధకుడు పరమాత్మను యావజ్జీవమూ ఉపాసన చేయవలెనని ఈ శ్లోకమున ప్రతిపాదించబడుచున్నది. "తత్త్వజ్ఞానాత్" మోక్షః" అని చెప్పు అద్వైతసిద్ధాంతమును నిరాకరించి భగవంతుని ఉపాసనచేతనే మోక్షప్రాప్తి కలుగును తప్ప కేవలము జ్ఞానము వలననే మోక్షము కలుగదు యను సూత్రకారుల అభిప్రాయము" ఇందు స్థాపించబడుచున్నది.

## 322. భీమాభ్యో యాతనాభ్యః పితృపథగమనావర్తనాదేశ్చ భిభృత్

322. భీమాభ్యో యాతనాభ్యః పితృపథగమనావర్తనాదేశ్చ భిభృత్

**తృష్ణాం కృష్ణామృతాబ్ధౌ పరిణయతి పరాం యావతాతావదుక్తమ్|**

**ఇత్థం లబ్ధాధికారః పరమధికురుతే సాధనే యత్ర సాంగే**

**పాదద్వంద్వే పరస్మిన్ తదిహ బహుభిదా బర్బరం నిబ్రవీతి||**

భీమాభ్యః- అడిగినంతనే మహాభయకారణములైన

యాతనాభ్యః- నరకయాతనల వలననూ

పితృపథగమనావర్తనాదేశ్చ- పితృయానమైన ధూమాదిమార్గముల పోవుట మఱియు అదే విధముగా వెనుకకు వచ్చుటయు, మరల జన్మించుటకు పొందు కష్టముల వలనను

బిభ్యత్- భయము పొందినవాడై

కృష్ణామృతాబ్ధౌ- శ్రీకృష్ణుడను అమృతసరోవరమున

పరాం తృష్ణా- అత్యతిశయమైన ప్రీతిని

యావతాపరిణయతి- ఏ విషయములను అడిగి తెలుసుకొనుట వలన పొందునో

తావదుక్తమ్- అది అంతయూ ఈ అధ్యాయపు మొదటి రెండు పాదములందు చెప్పుట అయినది. అనగా, వైరాగ్య పాదము మఱియు ఉభయలింగపాదములందు ఈ అంశములన్నిటినీ ప్రతిపాదించుట అయినది.

జీవాత్మ జాగ్రదాది అవస్థల యందు అనుభవించు కష్ట పరంపరల విషయములను అన్నింటినీ తెలిసినప్పుడు, భగవంతుని దోషదూరములైన కల్యాణగుణములను అతనిని ప్రీతిపూర్వకముగా భజించువారికి లభించు పరమసుఖమును బాగుగా చూచిన పిదప, అట్టి చేతనునికి భగవంతుని యందు నిరతిశయమైన భక్తి కల్గును. అప్పుడు, అతడు భగవదుపాసకుడై పరివర్తన చెందును.

ఇహ పరస్మిన్ పాదద్వంద్వే- ఈ మూడవ అధ్యాయపు మూడవ మఱియు నాల్గవ పాదములలో

ఇత్థమ్- ఈ ప్రకారముగా

లబ్ధాధికారః- దృఢమైన వైరాగ్యముతో కూడిన భగవత్తృష్ణ అను అధికారము పొందు చేతనుడు

సాంగే యత్ర సాధనే పరమధికురుతే- ఆశ్రమధర్మానుష్ఠాన, శమదమాది గుణాదులను అంగముగా కల్గిన, భగవదుపాసనమైన మోక్షోపాయమును అనుష్ఠించుటకు అర్హుడగును.

తత్- భగవత్ప్రాప్తికి సాధనమైన ఉపాసన

బహుభిదాబర్బరమ్- అనేక భేదముల కారణవిషయమై అనేకరూపములుగా నుండుటను (ఈపాదమున)

నిబ్రవీతి- సూత్రకారులు వివరించుచున్నారు.

బ్రహ్మోపాసనాప్రకారములు అనేక విధములుగా నుండుటను ఇచ్చట ప్రతిపాదించి, వాటియందు ఒక్కొక్కదానిలో అభిమతమైన ఫలప్రాప్తికి సాధనములై యుండుట వలన వాటి యందు ప్రత్యామ్నాయములున్నవని సూత్రకారులు ప్రస్తావించుచున్నారు.

మహాభయకారణములైన నరకయాతనల వలననూ, పితృయానమైన ధూమాదిమార్గముల పోవుట మఱియు అదే విధముగా వెనుకకు వచ్చుటయు, మరల జన్మించుటకును పొందు కష్టముల వలనను

భయము పొందినవాడై, జీవుడు, శ్రీకృష్ణుడను అమృతసరోవరమున

అత్యతిశయమైన ప్రీతిని

ఏ విషయములను అడిగి తెలుసుకొనుట వలన పొందునో, అది అంతయూ ఈ అధ్యాయపు మొదటి రెండు పాదములందు చెప్పుట అయినది. అనగా, వైరాగ్య పాదము మఱియు ఉభయలింగపాదములందు ఈ అంశములన్నిటినీ ప్రతిపాదించుట అయినది.

అనగా, జీవాత్మ జాగ్రదాది అవస్థల యందు అనుభవించు కష్ట పరంపరల విషయములను అన్నింటినీ తెలిసినప్పుడు, భగవంతుని దోషదూరములైన కల్యాణగుణములను, అతనిని ప్రీతిపూర్వకముగా భజించువారికి లభించు పరమసుఖమును బాగుగా తెలిసికొనిన పిదప, అట్టి చేతనునికి భగవంతుని యందు నిరతిశయమైన భక్తి కల్గును. అప్పుడు, అతడు భగవదుపాసకుడై పరివర్తన చెందును.

ఈ మూడవ అధ్యాయపు మూడవ మఱియు నాల్గవ పాదములలో ఈ ప్రకారముగా

దృఢమైన వైరాగ్యముతో కూడిన భగవత్తృష్ణ అను అధికారము పొందు చేతనుడు ఆశ్రమధర్మానుష్ఠాన, శమదమాది గుణాదులను అంగముగా కల్గిన, భగవదుపాసనమైన మోక్షోపాయమును అనుష్ఠించుటకు అర్హుడగును.

భగవత్ప్రాప్తికి సాధనమైన ఉపాసన అనేక భేదముల కారణవిషయమై అనేకరూపములుగా నుండుటను (ఈపాదమున)

సూత్రకారులు వివరించుచున్నారు.

## సర్వవేదాంతప్రత్యయాధికరణము||3-3-1||

## ||సూ.||సర్వవేదాంతప్రత్యయం చోదనాద్యవిశేషాత్||3-3-1||

చోదనాద్యవిశేషాత్- విధివాక్యము, ఫలసంయోగము, ఉపాస్యాకారము, నామము అనునవి ఒకటిగా యుండుట వలన

సర్వవేదాంతప్రత్యయమ్- సమస్తవేదాంతములందును తెలుపు ఉపాసనము (ఏకమేవ- ఒక్కటే)

విధివాక్యము, ఫలసంయోగము, ఉపాస్యాకారము, నామము అనునవి ఒక్కటిగా నుండుట వలన, అన్ని వేదాంతముల యందును ఉపాసన ఒక్కటే యగును.

## ||సూ.||భేదాన్నేతి చేదేకస్యామపి||3-3-2||

భేదాత్- విశేషము లేకుండ మరల ఉపదేశించుట వలన

న- విద్యైక్యము లేదు

ఇతి చేత్- ఇట్లన్నచో

ఏకస్యామపి- ఒక్కటియే విద్య యందు (ఉపాసనమున) కూడ

(ఆయా శాఖలవారు అనుసంధించుకొనుటకు మరల చెప్పబడుట తగి యుండుట వలన విద్యాభేదము సిద్ధించదు).

ఒక పర్యాయముపదేశించిన ఉపాసనమునే మరల నెట్టి విశేషము లేకుండ ఉపదేశించుటను బట్టియు ప్రకరణభేదమును బట్టియు ఉపాసనైక్యము లేదన్నచో నది అయుక్తము. ఏలనన, ఒక్కచే విద్యయందు అవి ఉండవచ్చును కదా!

## ||సూ.|| స్వాధ్యాయస్య తథాత్వే హి సమాచారేధికారాచ్చ సవవచ్చ తన్నియమః||3-3-3||

స్వాధ్యాయస్య- వేదాధ్యయనమునకు

(శిరోవ్రతధర్మః- శిరోవ్రతము అంగము, ఏలనన)

తథాత్వే హి- ఒక సంస్కారమును కల్గించుటకై కదా

సవవత్- సప్తసూర్యాదిహెూమము వలె

తన్నియమః- శిరోవ్రతము నియమింపబడెనని

సమాచారే- సమాచారమను ఆధర్వణిక గ్రంథమున

అధికారాచ్చ- అతిదేశించి యున్నందున (తెలియుచున్నది. )

వేదాధ్యయనమునకు ఒక సంస్కారమును కల్గించుటకై శిరోవ్రతము నియమింపబడినట్లు ఆధర్వణికులు దీనిని సమాచారమను గ్రంథమున వేదవ్రతముగా నతిదేశించుటచే తెలియుచున్నది. ఎట్లనగా సప్తసూర్యాదిహెూమములు ఆధర్వణికులకు మాత్రమే ఏకాగ్ని యందు విధింపబడినట్లు ఇదియును వారికి మాత్రమే వేదాధ్యయనాంగముగ విధింపబడవచ్చును.

## ||సూ.||దర్శయతి చ||3-3-4||

దర్శయతి చ- (వేర్వేరు శాఖల యందు చెప్పబడిన దహరవిద్య ఒక్కటేనని) వేదము చూపించుచున్నది.

వేఱ్వేఱు శాఖల యందు చెప్పబడిన దహరవిద్య ఒక్కటేనని వేదము చూపించుచున్నది.

## ||సూ.|| ఉపసంహారోऽర్థాభేదాద్విధిశేషవత్సమానే చ||3-3-5||

సమానే చ- ఉపాసనమొక్కటియగు నగునపుడు

ఉపసంహారః- అన్యశాఖోదితములగు గుణముల నుసంహరించుకొనవలెను. ఏలనన

అర్థాభేదాత్- ప్రయోజనైక్యము వలన

విధిశేషవత్- ఒకచోట ఉపాసనాంగములుగా విధింపబడిన గుణముల వలెనే

ఇట్లుపనిషత్తులందంతటనూ ఉపసంహారమొక్కటే యగునపుడు ఒక ఉపనిషత్తున చెప్పిన చెప్పిన గుణములను వేరొక ఉపనిషత్తున నుపసంహరించుకొనవలెను. ఏలననగా, విధి శేషమువలె, ప్రయోజనము నందు భేదము లేదు కదా.

విషయము/ సంశయము- పరబ్రహ్మమును ఉపాసించదలచిన వారు, వేదాంతములలో చెప్పబడిన వివిధ ఉపాసనలను చేర్చి అనుష్ఠించవలెనా లేక వేర్వేరుగా అనుష్ఠించవలెనా యనియునూ, వివిధశాఖల యందు ఒకే పేరుతో చెప్పబడిన వైశ్వానరవిద్య, దహరవిద్య, అక్షరవిద్య మున్నగునవి అన్నియూ ఒకే విద్యయా, లేక వేర్వేరు విద్యలా యనియూ, ఒకే విద్య అయిననూ, అది ఏ శాఖలో చెప్పబడినదో అందున్న గుణములను మాత్రమే ఆ శాఖకు చెందినవారు అనుసంధించవలెనా లేక మరియొక శాఖలో అదే పేరున్న విద్యలో చెప్పబడిన గుణములను కూడ అనుసంధించ వలెనా అనియును ఇత్యాది విషయములు/ సందేహములు ఈ అధికరణమున చర్చించబడుచున్నవి.

పూర్వపక్షము-

1. సామవేదమునకు చెందిన ఛాందోగ్యోపనిషత్ లోను, శుక్లయజుర్వేదమునకు చెందిన అగ్నిరహస్యోపనిషత్ లోను వైశ్వానరవిద్య అను పేరుతో విద్యలు చెప్పబడినవి. ఇదే విధముగా దహరవిద్య, అక్షరవిద్య అను పేరులతో కూడ ఎన్నియో శాఖలలో విద్యలు చెప్పబడినవి. ఇట్లు వేర్వేరు శాఖలలో ఒకే పేరుతో చెప్పబడిన విద్యలు ఒక్కటే అని చెప్పుటకు వీలు లేదు. వేర్వేరు శాఖల యందుండుట వలన వాటి యందు ప్రకరణభేదములుండును. పూర్వమీమాంసలో ఒకే పేరున్న "అగ్నిహోత్రము" మొదలైన కర్మలు వేర్వేరు ప్రకరణములలో చెప్పబడి ఈ విద్యలు ఒకే పేరున్ననూ, వేర్వేరు విద్యలనే గ్రహించెదము.

2. "సమిధో యజతి", "ఇడో యజతి" మొదలైన వేదవాక్యములందు విధింపబడిన "అవిశేష పునఃశ్రవణము" (భేదము లేకనే మరల మరల చెప్పబడుట), అను కారణము వలన వ్యర్థము కాకయుండుటకై వేరైనవి అని నిర్ణయింపబడినది. ఈ న్యాయముతో నున్న "వైశ్వానరవిద్య" మొదలైనవి భేదము లేకనే వేర్వేరు శాఖలలో చెప్పబడియుండి, వేర్వేరు అనియే నిర్ణించవలసి వచ్చును.

3. అక్షరవిద్య అథర్వణ వేదమునకు చెందిన ముండకోపనిషత్ లో చెప్పబడినప్పుడు "తేషామేవైతాం బ్రహ్మవిద్యామ్ వదేత విధివద్ర్యైస్తు చీర్ణమ్"(ముం. 3-2-10) అనగా "ఎవరు క్రమబద్ధముగా శిరోవ్రతమును అనుష్ఠించెదరో వారికే ఈ బ్రహ్మవిద్యను ఉపదేశించవలెను" అను వాక్యమున ఆ విద్యను అనుష్ఠించువారికి, శిరోవ్రతము అను ఒక వ్రతము అంగముగా విధింపబడినది. మఱియొక శాఖలో అక్షరవిద్యను చెప్పునపుడు ఈ శిరోవ్రతము అంగముగా చెప్పబడలేదు. కనుక, ఇచ్చట ఒకే పేరున్ననూ, ఈ రెండు విద్యలునూ వేర్వేరని స్పష్టమగుచున్నది. (తలపై అగ్నిహోత్రమును ధరించి చేయు ఒక వ్రతమును శిరోవ్రతమని అందురు).

**సిద్ధాంతము-**

1. ఎన్నియో శాఖల యందున్న వేదాంతవాక్యములలో కనబడు వైశ్వానరాది విద్యలు, ఒకే పేరుతో నున్న విద్యలు ఒక్కటే యగును. ఏలనన, వాటియందు

- ఒకే విధమైన విధివాక్యమున్నది.

- బ్రహ్మప్రాప్తి యను ఒక్కటే ఫలము చెప్పబడినది.

- ఉపాసింపబడు పరమాత్మ ఒక్కడే

- ఆ శాఖలలో ఆ విద్య ఒకే పేరుతో వ్యవహరింపబడుచున్నది.

2. వేర్వేరు శాఖలలో చెప్పబడుట వలన ఆ విద్యల ఉపాసకులు, అధికారులు వేరుగా నుందురు. కనుక, ప్రకరణభేదము, పునఃశ్రవణము వంటి కారణముల వలన ఆ విద్యలను వేర్వేరుగా పరిగణించనావశ్యకత లేదు.

3. ముండకోపనిషత్ లో అక్షరవిద్యకు శిరోవ్రతము అంగముగా చెప్పబడలేదు. అధర్వణవేదాధ్యయనమునకు శిరోవ్రతము వలన కలుగు సంస్కారము సిద్ధించుట కొఱకు వారికి మాత్రమే ఆ శిరోవ్రతోపదేశనియమము ముండకోపనిషత్ లోనున్నది. సమాచారమను గ్రంథమున మరియొక వ్రతమును గూర్చి చెప్పునపుడు ఆ శిరోవ్రతము వేదమునకు అంగమైన వ్రతముగనే చెప్పబడినది. కనుక, వీటికి అనుగుణముగా "తేషామేవైతామ్ బ్రహ్మవిద్యామ్ వదేత శిరోవ్రతం విధివద్యైస్తు చీర్ణమ్"(ముం. 3-2-10) అను వాక్యము వేదాధ్యయనమునకు అంగముగనే శిరోవ్రతమును విధించినదని భావము. కనుక, శిరోవ్రతము అంగమగుట వలన అక్షరవిద్య విషయమున విద్యాభేదము కల్పించుట కుదరదు.

4. వేర్వేరు శాఖలలో చెప్పబడిన ఒకే పేరున్న విద్యలలో దహరవిద్య ఒక్కటేనని వేదవాక్యమే స్పష్టీకరించుచున్నది. "తస్మిన్ యదంతస్తదన్వేష్టవ్యం"(ఛాం. 8-1-1) అనగా ఆ దహరాకాశము అనబడునదియు, దానిలో ఉన్నదియు, వెదుకబడతగినదియు" అని చెప్పి, "కిం తత్ర విద్యతే యదన్వేష్టితవ్యమ్" (ఛాం.8-1-2) "వెదుకబడతగినదైన ఆ దహరాకాశమున నున్నదియును ఏమి? " అని ప్రశ్నించుకొని "ఏష ఆత్మా అపహతపాప్మా... సత్యసంకల్పః" (ఛాం. 8-1-5) అని అష్టగుణములు కల పరమాత్మయే ఉపాసింపదగిన వాడు అని సమాధానము చెప్పబడినది. ఇదే దహరవిద్య తైత్తిరీయోపనిషత్ లో కూడా పరమాత్మయే ఉపాసింపదగిన వాడని చెప్పినది. ఇట్లు రెండింటి లోను, పరమాత్మయే ఉపాసింపదగినవాడుగా చెప్పబడినది కనుక ఉపాస్యము ఒక్కటేనని తెలియుచున్నది.

5. వేదాంతమున దహరాది ఉపాసనలు ఈ విధముగా ఒక్కటేనని సిద్ధించినపుడు, ఒక విద్యలో చెప్పబడిన గుణములు, అదే పేరు గల మిగిలిన విద్యలలో కూడ చేర్చుకొనుటకు కుదురును. ఒక దానిలో లేని గుణములు వేరొక దానిలో చెప్పబడినపుడు, ఆ గుణములు ముందు దానిలో కూడా చేర్చుకొనుటకు తగినవే అగును. కనుక, ఒకే పేరు గల విద్యలు వేరు వేరు శాఖలలో ఉన్నను, అవి వేరు కాదనియు, అందలి గుణములను సంకలనము చేసికొని గ్రహించవలెననియూ తెలియుచున్నది.

## 323. ఏకస్మిన్నేవ పాదే నిపుణనయకృతా న ద్వయోస్తర్కణం స్యాత్

**323. ఏకస్మిన్నేవ పాదే నిపుణనయకృతా న ద్వయోస్తర్కణం స్యాత్**

**భేదోభేదశ్చ నైకో విషయ ఇహ భవేదన్యహాన ప్రసంగాత్|**

**తస్మాదస్మిన్ ప్రకీర్ణా నయవితతిరితి ప్రేక్షిత గ్రంథచోద్యే**

**వేద్యావచ్ఛిన్న విద్యానియమకృదయ మిత్యైదమర్థ్యం సమర్థ్యమ్||**

ఏకస్మిన్ పాద ఏవ- ఒకే పాదముననే

నిపుణనయకృతా- పదార్థముల ఐక్యసిద్ధికి ఒకే విషయము విచారించబడినది. అని తెలిసిన పురుషుని వలన

సద్వయోః తర్కణం స్యాత్- రెండు అర్థముల విచారమున్నపుడు పదార్థమునందు ఐక్యము లేకుండుట వలన ఒకే అర్థము విచారించబడినది యని తెలియవలెను.

భేద అభేదశ్చ ఇహ ఏకవిషయః న స్యాత్- పరస్పరవిరుద్ధమైన భేదాభేదములు ఒక పాదమున ఎట్లు ఒక విషయముగా విమర్శించబడును? అందువలన అవి రెండు విషయములును వేర్వేరు కావలయును. అట్లైన, వాటి రెండింటి యందు, ఏదైనను, ఒక విషయము చర్చించబడినది యని నిశ్చయించినట్లైన

అన్యహాన ప్రసంగాత్- వాటి యందు ఒక విచారమును త్యజించ వలసి వచ్చును. ఈ పాదము, గుణోపసంహారపాదము అని చెప్పబడుట చేత ఆ పేరును ఇట్లు నిశ్చయించుట వలన లభ్యము కాదు.

తస్మాత్- అందువలన

అస్మిన్- ఈ పాదమున

నయవితతిః ప్రకీర్ణా- అధికరణములకు అనుగుణమైన ముఖ్యార్థమును సంపూర్ణముగా పొందదు.

ఇతి ప్రేక్షిత గ్రంథ చోద్యేః- ఇట్లు గుణోపసంహారపాదపు అవతరణమునకు భాష్యగ్రంథమును పఠించిన ఎవరికైనను సందేహముదయించినచో,

వేద్యావచ్ఛిన్న విద్యానియమకృదయమితి- ఉపాసించవలసిన పరబ్రహ్మ గుణములచే ఒకదానికొకటి వేరైన ఉపాసనల నియమమును యథాయోగ్యముగా ఏకార్థమును

సమర్థ్యమ్- సమర్థన పొందుటకని తెలియవలెను.

ఇచ్చట, అనగా, ఈ గుణోపసంహార పాదమున, ఉపాస్యమైన పరబ్రహ్మమునకు వేఱ్వేఱు గుణములు వేఱ్వేఱు ఉపాసనములందు ప్రస్తావించబడినపుడు ఆయా గుణములను ఎట్లుఉపాస పరిగణన లోనికి తీసికొనవలెనో వివరించబడుచున్నది.

ఆయా ఉపాసనముల యందు ముఖ్యమైన భేదాభేదములు విచారించబడుచున్నవి. వేద్యమైన బ్రహ్మము వేర్వేరైనచో ఉపాసనములు ఒకదానికొకటి సంబంధించక యుండును. కాని, వేద్యమైన బ్రహ్మ ఒక్కటే కనుక తదుపాసనముల యందు అనేక ప్రకారములుగా అనేక గుణముల ప్రాధాన్యతను చెప్పుటచేత ఒకచోట చెప్పబడిన గుణములను మఱియొక చోట చెప్పబడిన గుణములను కలుపుకొని సంయుక్తముగా గ్రహించవలెనని భావము.

## 324. ఆఖ్యావంతం గుణానాం నిజగదురుపసంహారతః పాదమేతమ్

**324. ఆఖ్యావంతం గుణానాం నిజగదురుపసంహారతః పాదమేతమ్**

**విద్యైక్యార్థే తదస్మిన్నపవదనతయా భేదచింతాప్రసక్తా|**

**ఇత్థం శుశ్రూషు శంకామిహ శిథిలయితుం భాషితుం భాష్యకారైః**

**తద్భేదాభేద మీమాంసాన మిహ విషయస్త్వత్ర చేక్తోకనువృత్తః||**

ఏతం పాదమ్- ఈ గుణోపసంహారపాదము

గుణానామ్ ఉపసంహారతః- ఉపాసనాగుణములను చేర్చుకొనవలెనని తెలుపుట వలన

ఆఖ్యావంతమ్- గుణోపసంహారపాదమను నామమును కల్గినదని

తత్- ఆ కారణము చేత అనగా ఆ పేరును పొందిన కారణము చేత

విద్యైకార్థే- ఉపాసనైకత్వమును ప్రతిపాదించు

అస్మిన్- ఈ పాదమున

భేద చింతా- ఉపాసనములు వేర్వేరు అను ఆలోచన

అపవదనతయాప్రసక్తా- అపవాదరూపమున ఈ పాదపు అర్థమని చెప్పబడినది.

ఇత్థమ్- ఇట్లు

ఇహ- ఈ వాదము వివేచించు విషయము గూర్చి

శుశ్రూషు శంకామ్- శ్రోత అయిన శిష్యునికి కల్గు సందేహమును

శిథిలయితుమ్- పరిహారము చేయుటకు

భాష్యకారైః- శ్రీభాష్యకారులచే

ఇహ- ఈ పాదమునకు అవతారికను రచించునపుడు

తద్భేదాభేద మీమాంసనం భాషితమ్-"ఇదానీం బ్రహ్మోపసనానాం గుణోపసంహార వికల్ప నిర్ణయాయ విద్యాభేదాభేద చింతా ప్రస్తూయతే" అని నిరూపించబడినది.

అనగా రెండు విషయములను అనగా రెండు ఉపాసనములందు అన్యత్ర భేదము, అభేదము అను విషయము, ఒక్కచే ఉపాసన యందు అన్యత్ర చెప్పబడు గుణములను చేర్చుకొను విషయము -

అను ఇవి రెండును శ్రీభాష్యకారులచే చెప్పబడినది. అట్లైన వచ్చు ఈ పాదము యొక్క అర్థమేమి! అని ప్రశ్నించిన,

అత్రతు అనువృత్తః విషయశ్చ- ఈ పాదమున అనుగతమైన విషయము, వేద్యవస్తువు కన్న విశేషితమైన ఉపాసనానియామకము అనగా గుణముల భేదము వలన విద్యాభేదము అని చెప్పినట్లయినది.

ఈ గుణోపసంహారపాదము ఉపనిషత్తుల యందు అచ్చటచ్చట ఉపాసనలు విధించు సందర్భమున చెప్పబడిన గుణములను వేరొకచోట కూడ చేర్చుకొనవలెనని తెలుపుట వల గుణోపసంహారపాదమను నామమును కల్గినదని ఆ కారణము చేత అనగా ఆ పేరును పొందిన కారణము చేత ఉపాసనైకత్వమును ప్రతిపాదించు

ఈ పాదమున ఉపాసనములు వేర్వేరు అను ఆలోచన అపవాదరూపమున ఈ పాదపు అర్థమని చెప్పబడినది.

ఈ విషయమే ఈ పాదము వివేచించు విషయము గూర్చి

శ్రోత అయిన శిష్యునికి కల్గు సందేహమును పరిహారము చేయుటకు శ్రీభాష్యకారులచే

ఈ పాదమనకు అవతారికను రచించునపుడు

తద్భేదాభేద మీమాంసనం భాషితమ్-"ఇదానీం బ్రహ్మోపసనానాం గుణోపసంహార వికల్ప నిర్ణయాయ విద్యాభేదాభేద చింతా ప్రస్తూయతే" అని నిరూపించబడినది.

అనగా ఇందు విధింపబడిన ఉపాసనలలో దేనిననుష్ఠించినను ఒక్కటియేనని ప్రతిపాదిచుటకై, ప్రస్తుతమున ఇందు చెప్పబడిన ఉపాసనలు భిన్నములా, అభిన్నములా అను విషయము విచారించబడుచున్నది. రెండు ఉపాసనలందు అన్యత్ర చెప్పబడు గుణముల చేర్చుకొని గ్రహించు విషయమును, ఆయా విద్యల భేదాభేదములను ఈ ప్రకరణమున చెప్పినట్లయినది.

## 325. నిస్సీమానంద నాడింధమనిరుపధికానంత సంపద్గుణౌఘే

**325. నిస్సీమానంద నాడింధమనిరుపధికానంత సంపద్గుణౌఘే**

**విద్యాభేదైః విభజ్య ప్రణిధిరిహ యది ప్రాప్తి రప్యంశతః స్యాత్|**

**మైవం తైరేవ ధర్మైః తదితర సహితైః పూర్ణకామస్య పూర్ణమ్**

**ప్రాప్యం బ్రహ్మైవ నాన్యత్ కిమపి ఫలమతః తత్రక్రతున్యాయసిద్ధిః||**

నిస్సీమానంద నాడింధమనిరుపధిక అనంత సంపద్గుణౌఘే- నిరవధికానందము యొక్క వర్ణోత్కర్షపు కారణము వలన కల్గు సహజమైన అనగా నిరుపాధికమైన అమితమైన అతిశయము గల సుగుణాకరుడైన

ఇహ- ఈ బ్రహ్మవస్తువు నందు

విద్యాభేదైః- ఉపాసన చేయు గుణముల భేదప్రయుక్తమై కల్గు భేదములను కల్గిన వేర్వేరు ఉపాసనములచే

విభాజ్య ప్రణిధిః యది-

ఒక్కొకక్క భాగమును అవలంబించి ఉపాసనను చేసినచో అప్పుడు

ప్రాప్తిరపి అంశతః స్యాత్- ప్రాప్తి కూడ విభక్తమై బ్రహ్మస్వరూపము యొక్క ఏకదేశము మాత్రము లభ్యము కావలెను. ఎట్లు ఉపాసన చేయునో అట్లే ఫలప్రాప్తి అని కదా తత్క్రతున్యాయము నిరూపించును. ఇట్లు సందేహించిన,

మా ఏవమ్- అది అయక్తము

తైరేవ ధర్మైః- అట్లే ఉపాస్యమైన ఆయా భగవద్గుణముల చేతనే

తదితరసహితైః- వాటికన్న వేఱైన గుణములతో

పూర్ణం బ్రహ్మైవ- పరిపూర్ణమైన బ్రహ్మవస్తువే

పూర్ణకామస్య- ముక్తునికి

ప్రాప్యమ్- ప్రాప్యమైన పరబ్రహ్మవస్తువై యండును.

అన్యత్ కిమపి ఫలం న- దానికన్న వేఱైన ఏ ఫలమునూ యుండదు.

అతః- ఉపాసితమైన గుణముల కన్న వేఱైన సమస్త గుణ సంపన్నమైన వస్తువు యొక్క బహిష్కారము లేదు.

తత్క్రతున్యాయ సిద్ధిః- ఈ విధముగా పరిపూర్ణ బ్రహ్మప్రాప్తి యందు "యథాక్రతుః అస్మిన్ లోకేపురుషః" అని చెప్పబడిన తత్క్రతున్యాయసిద్ధి కలుగును.

భగవదుపాసన యందు ఉపాసన చేయు గుణములను అనుసరించి ఉపాసనలు భిన్నభిన్నములుగా యుండును. ఉపాస్యుడైన పరబ్రహ్మము ఒక్కటే. ఉపాసన వలన ప్రీతుడైన భగవంతుని అనుగ్రహముచే భగవత్ప్రాప్తి యగును. భగవంతుడు పరిపూర్ణుడగుట వలన ఆతనిని ఉపాసకుడు తాను ఉపాసన చేసిన గుణములు మాత్రమే కాక ఇతర గుణములతో

సాక్షాత్కరించుకొనును. "పరమం సామ్యం ఉపైతి" మొదలైన శ్రుతులు పరిపూర్ణ బ్రహ్మప్రాప్తినే తెలుపుచున్నవి.

ఈ శ్లోకమున, ఉపాసనా విద్య యందు ఉల్లేఖించబడిన పరబ్రహ్మ గుణములతో మాత్రమే పరబ్రహ్మ ప్రాప్తి కలుగునా యను సంశయమును నివర్తించబడుచున్నది.

నిరుపాధికమును, నిరవధికమును నైన స సమస్త కళ్యాణగుణాకరుడైన

ఈ బ్రహ్మవస్తువు నందు

ఉపాసన చేయు గుణముల భేదప్రయుక్తమై కల్గు భేదములను కళ్గిన వేర్వేరు ఉపాసనములచే

ఒక్కొకక్క భాగమును అవలంబించి ఉపాసనను చేసినచో అప్పుడు

ప్రాప్తి కూడ విభక్తమై బ్రహ్మస్వరూపము యొక్క ఏకదేశము మాత్రము లభ్యము కావలెను. ఉపాసన ఎట్లుండునో అట్లే ఫలప్రాప్తి అని కదా తత్రక్రతున్యాయము నిరూపించును. అని ఇట్లు సందేహించిన, అది అయక్తము.

ఉపాస్యమైన ఆయా భగవద్గుణముల చేతనే

వాటికన్న వేఱైన గుణములతో కూడి యుండు

పరిపూర్ణమైన బ్రహ్మవస్తువే

ముక్తునికి ప్రాప్యమగును. దానికన్న వేఱైన ఏ ఫలమునూ యుండదు.

ఉపాసితమైన గుణముల కన్న వేఱైన సమస్త గుణ సంపన్నమైన వస్తువు యొక్క బహిష్కారము లేదు.

ఈ విధముగా పరిపూర్ణ బ్రహ్మప్రాప్తి యందు "యథాక్రతుః అస్మిన్ లోకేపురుషః" అని చెప్పబడిన తత్రక్రతున్యాయము సిద్ధించును.

## 326. భేదః శబ్దాంతరాద్యైః విధిషు నియమితః కర్మకాండే ద్వితీయే

**326. భేదః శబ్దాంతరాద్యైః విధిషు నియమితః కర్మకాండే ద్వితీయే**

**సంయోగాద్యైకతోఽన్యః సముదయ నియతాత్ సైవ విద్యాసునీతిః|**

**ఆదౌ తేనైవ శాఖాంతరనయముదితం చోదనాదేరభేదాత్**

**శ్రుత్యైవాక్షిప్య భూయః ప్రతి సమధిత తం భేదకాన్యార్థతోక్త్యా||**

కర్మకాండేే ద్వితీయే- కర్మకాండ యందు అనగా పూర్వమీమాంస యొక్క

శబ్దాంతరాద్యైః- శబ్దాంతర, అభ్యాస, సంఖ్యా, గుణ, ప్రక్రియా, నామధేయముల వలన

భేదః విధిషు- కర్మమును విధించు విధివాక్యముల యందు భేదము

నియమితః- ప్రతిపాదించబడినది.

సముదయనియతాత్- సముచ్చయము చేసినట్టి

సంయోగాద్యైక్యతః- "ఏకం వా సంయోగరూపచోదనాఖ్యా విశేషాత్" అను సూత్రమున చెప్పబడిన సంయోగము మున్నగు వాటి ఐక్యము యొక్క కారణమున

అన్యః- కర్మలయందు అభేదము కూడ నియమించబడినది. సంయోగము అనగా ఫలసంబంధము, రూపము అనగా ద్రవ్యము మఱియు దేవత. చోదన అనగా విధిరూపమైన క్రియావాచి శబ్దము. ఆఖ్యా అనగా జ్యోతిష్టోమ మొదలైన నామధేయము అనునవి ఒకే రూపమైనచో కర్మైక్యము అని సూత్రార్థము.

విద్యాసు సైవ నీతిః- కర్మకాండ, బ్రహ్మకాండలను ఒకే శాస్త్రమని పరిగణించు కారణన్యాయములు సమానముగా అన్వయించుట వలన ఉపాసనలందునూ అదే నీతి అన్వయించును.

చోదనాదేరభేదాత్- మొదట చెప్పిన చోదన, సంయోగ, రూప, ఆఖ్యల యందు భేదము లేని కారణమున

తేనైవ ఆదావుదితమ్- కర్మకాండ యొక్క రెండవ అధ్యాయమున చెప్పబడిన

శాఖాంతర నయమ్- సర్వశాఖాప్రత్యయన్యాయము

శ్రుత్యైవ ఆక్షిప్య- శ్రుతి యందు అంతర్గతమైన భేదక ప్రమాణముచేతనే ఆక్షేపించి

భేదకాన్యార్థతోక్త్యా- భేదకములు ప్రతిపత్త్యంతర ప్రతిపత్త్యర్థమునకు చెప్పబడినదని ప్రతిపాదించి

తమ్- శాఖాంతర నయమును

భూయః సమధిత- పునః సమాధానపరచి సూత్రకారులు స్థాపించుచున్నారు.

కర్మకాండ యందు అనగా పూర్వమీమాంస యొక్క

శబ్దాంతర, అభ్యాస, సంఖ్యా, గుణ, ప్రక్రియా, నామధేయముల వలన కర్మమును విధించు విధివాక్యముల యందు భేదము ప్రతిపాదించబడినది. సముచ్చయము చేసినట్టి

"ఏకం వా సంయోగరూపచోదనాఖ్యా విశేషాత్" అను సూత్రమున చెప్పబడిన సంయోగము మున్నగు వాటి ఐక్యము యొక్క కారణమున కర్మలయందు అభేదము కూడ నియమించబడినది.

సంయోగము అనగా ఫలసంబంధము, రూపము అనగా ద్రవ్యము మఱియు దేవత, చోదన అనగా విధిరూపమైన క్రియావాచి శబ్దము. ఆఖ్యా అనగా జ్యోతిష్టోమ మొదలైన నామధేయము అను ఇవి యన్నియును ఒకే రూపమైనచో కర్మైక్యము అని సూత్రార్థము. కర్మకాండ, బ్రహ్మకాండలను ఒకే శాస్త్రమని పరిగణించు కారణన్యాయములు సమానముగా అన్వయించుట వలన ఉపాసనలందునూ అదే నీతి అన్వయించును.

మొదట చెప్పిన చోదన, సంయోగ, రూప, ఆఖ్యల యందు భేదము లేని కారణమున కర్మకాండ యొక్క రెండవ అధ్యాయమున చెప్పబడిన సర్వశాఖాప్రత్యయన్యాయము

శ్రుతి యందు అంతర్గతమైన భేదక ప్రమాణముచేతనే ఆక్షేపించి భేదకములు ప్రతిపత్త్యంతర ప్రతిపత్యర్థమునకు చెప్పబడినదని ప్రతిపాదించి

శాఖాంతర న్యాయమును

పునః సమాధానపరచి సూత్రకారులు ఈ ప్రకరణమున స్థాపించుచున్నారు.

## 327. శాఖాసు ప్రక్రియాన్యా శ్రవణమపి పునర్దృష్టమత్రావిశేషమ్

**327. శాఖాసు ప్రక్రియాన్యా శ్రవణమపి పునర్దృష్టమత్రావిశేషమ్**

**విద్యాభేదస్తతః స్యాదితి న తదుభయం యుక్తమధ్యేత్యభేదాత్|**

**తేషామేవేతి వాక్యాత్ క్వచిదుపజనితా భేదశంకా త్వయుక్తా**

**స్వాధ్యాయే బ్రహ్మ విద్యాపదమిహ హి భవేత్ తద్వ్రతే నాన్వయోక్తేః||**

వేర్వేరు శాఖలయందు ఒకే ఉపాసనను పునః చెప్పుట వలన ఆ ఉపాసనలు వేర్వేరు అనునది పూర్వపక్షము. దానికి మద్దతుగా శిరోవ్రతమును ఆచరించినవారికి, బ్రహ్మవిద్యను ఉపదేశించవలెనని చెప్పెడు వాక్యమును పూర్వపక్షి ఉల్లేఖించుచున్నాడు. ఆ వాక్యమున బ్రహ్మవిద్యా అను శబ్దమునకు వేదాధ్యయనము అను అర్థమును చెప్పబడినదని సప్రమాణముగా సిద్ధాంతము నందు నిరూపించబడి ఒక్కటే ఉపాసన, రెండు/ మూడు శాఖ, ప్రకరణములందు వచ్చిననూ, అవి ఒక్కటేనని సమర్థించబడుచున్నది.

శాఖాసు ప్రక్రియాన్యా- బ్రహ్మవిద్యను విధించు ఆయా వేదశాఖలయందు ప్రకరణములు వేఱ్వేఱు

అత్ర- ప్రకరణాంతరములందు

అవిశేష పునశ్రవణమ్ అపి- ఏ విశేషము లేని పునశ్రవణముండుట వలన కర్మము వేఱ్వేఱు యని

కర్మకాండ యందు చెప్పుట

దృష్టమ్- కాన్పడును.

అతః- వేఱ్వేఱు విద్యలను సాధించు ప్రమాణములుండుట వలన

విద్యాభేదః స్యాత్- ఒకే ఉపాసనను ఏ వ్యత్యాసమునూ లేక భిన్న భిన్న శాఖల యందు చెప్పుట వలన ఉపాసన వేఱ్వేఱుగా యుండును అని ఇట్లు చెప్పిన

న- అది అయుక్తము.

తదుభయమ్- ప్రకరణాంతరముల ఏ విశేషమునూ లేక పునశ్రవణమైన ఆ రెండు

అధ్యేతృ భేదాత్ యుక్తమ్- వేఱ్వేఱు శాఖల వారు అధ్యయనము చేయుట వలన యుక్తమే యగును. అనగా అధ్యేతలు వేఱ్వేఱు శాఖల యందు వారి వారి ప్రయోజనములకు దానిని మరల పఠించుట యుక్తమే యగును. అందువలన ఇచ్చుట ఉపాసన భిన్నము కాదు.

తేషామేవేతి క్వచిద్వాక్యాత్- "తేషామేవ ఏతాం బ్రహ్మవిద్యామ్ వదేత శిరోవ్రతం విధివత్ య్యైస్తు చీర్ణమ్" అని శాఖాంతరమున నున్న శ్రుతి వాక్యము వలన

ఉపజనితా భేద శంకా తు అయుక్తా- కల్గిన ఉపాసనాభేదసందేహము కూడ యుక్తమైనది కాదు.

తద్వ్రతేన- అధ్యయనమునకు అంగమైన శిరోవ్రతముతో బాటు "బ్రహ్మవిద్యా" అను పదము యొక్క అర్థపు అన్వయమును చెప్పుట చేత అనగా స్వాధ్యాయమునకు అంగమైన శిరోవ్రతముతో సంబంధమును చెప్పుటచేత

ఇహ- ఈ వాక్యమున అనగా "బ్రమవిద్యాం వదేత" అను వాక్యమున

బ్రహ్మవిద్యాపదమ్ స్వాధ్యాయేహి భవేత్- బ్రహ్మవిద్య అను పదము అథర్వణవేదాత్మకమైన విద్య యను అర్థమును పొంది వేదాధ్యయనము చేయుటకు శిరోవ్రతము అంగమని చెప్పబడినదని నిశ్చయమగుచున్నది. "సమాచారము" అను గ్రంథమున దీని అర్థము వేదవ్రతమని నిర్ణయమైనది. అందువలన, బ్రహ్మవిద్య అను అర్థమును ఈ శబ్దము ఇచ్చుట లేదు.

బ్రహ్మవిద్యను విధించు ఆయా వేదశాఖలయందు ప్రకరణములు వేఱ్వేఱు

ప్రకరణాంతరములందు

ఏ విశేషము లేని పునశ్రవణముండుట వలన కర్మము వేఱ్వేఱు యని

కర్మకాండ యందు చెప్పుట కాన్పడును.

"వేఱ్వేఱు విద్యలను సాధించు ప్రమాణములుండుట వలన ఒకే ఉపాసనను ఏ వ్యత్యాసమునూ లేక భిన్న భిన్న శాఖల యందు చెప్పుట వలన ఉపాసన వేఱ్వేఱుగా యుండును" అని ఇట్లు చెప్పిన అది అయుక్తము.

ప్రకరణాంతరముల ఏ విశేషమునూ లేక పునశ్రవణమైన ఆ రెండును వేఱ్వేఱు శాఖల వారు అధ్యయనము చేయుట వలన యుక్తమే యగును. అనగా అధ్యేతలు వేఱ్వేఱు శాఖల యందు వారి వారి ప్రయోజనములకు దానిని మరల పఠించుట యుక్తమే యగును. అందువలన ఇచ్చట ఉపాసన భిన్నము కాదు. "తేషామేవ ఏతాం బ్రహ్మవిద్యామ్ వదేత శిరోవ్రతం విధివత్ య్యస్తు చీర్ణమ్" అని శాఖాంతరమున నున్న శ్రుతి వాక్యము వలన కలిగిన ఉపాసనాభేదసందేహము కూడ యుక్తమైనది కాదు.

అధ్యయనమునకు అంగమైన శిరోవ్రతముతో బాటు "బ్రహ్మవిద్యా" అను పదము యొక్క అర్థపు అన్వయమును చెప్పబడుట చేత అనగా స్వాధ్యాయమునకు అంగమైన శిరోవ్రతముతో సంబంధమును చెప్పుటచేత ఈ వాక్యమున అనగా "బ్రహ్మవిద్యాం వదేత" అను వాక్యమున బ్రహ్మవిద్య అను పదము అథర్వణవేదాత్మకమైన విద్య యను అర్థమును పొంది వేదాధ్యయనము చేయుటకు శిరోవ్రతము అంగమని చెప్పబడినదని నిశ్చయమగుచున్నది. "సమాచారము" అను గ్రంథమున దీని అర్థము వేదవ్రతమని నిర్ణయమైనది. అందువలన, బ్రహ్మవిద్య అను అర్థమును ఈ శబ్దము ఇచ్చుట లేదు. కనుక, ఒక్కటే ఉపాసన భిన్న శాఖ/ప్రకరణముల యందు వచ్చినను, ఆయా అధ్యేతలు భిన్నులై, భిన్న ప్రయోజనమునకు పఠించుట వలన, పునశ్రవణాది దోషములు వాటికి వర్తించవు కనుక అవి భిన్న ఉపాసనలుగా పరిగణించనక్కరలేదు.

### 328. రూపైక్యాద్రైక్యసిద్ధౌ కిమితరముపసంహార్య మన్యోగుణశ్చేత్

**328. రూపైక్యాద్రైక్యసిద్ధౌ కిమితరముపసంహార్య మన్యోగుణశ్చేత్**

**భేదో న స్యాత్ వికల్పం తదిహ కిమఫలా తేన చింతేతి చేన్న|**

**వేద్యా కారైక్యమైక్యం దిశతి తదధికం కించిదాకృష్యతేఽష్టమ్**

**కర్మణ్యప్యేవమేవ**

**హ్యుపహృతివిషయో భేదకాంశాతిరిక్తః||**

రూపైక్యాద్రైక్యసిద్ధౌ- రెండు సందర్భములను చెప్పబడిన ఉపాసనాస్వరూపము ఒక్కటే అయి ఆ రెండు ఉపాసనలు ఒక్కటే అని నిశ్చయమైనపుడు

కిం ఇతరత్ ఉపసంహార్యమ్- ఇక చేర్చుకొనవలసిన గుణములు ఏమి? ఉపాసన ఒక్కటే అగుట వలన వాటి స్వరూపము ఒక్కటే. అవి వేఱ్వేఱు అయినచో గుణములను చేర్చుకొనవలెను. ఒక్కటే అయినపుడు చేర్చుకొనవలసినదేమి?

అన్యోగుణశ్చేత్- వేద్యమైన ఆకారము కన్న వేఱైన గుణములను కలుపుకొనవలెననిన అపుడు

భేదోనస్యాత్- ఉపాసనములందు భేదమే లేక పోవును. అపుడు వికల్పమే(ప్రత్యామ్నాయమే) సంభవించదు.

వికల్ప్యం తదిహ కిమ్- భేదమును సూచించు వచనములు ఉపాసనాంతరము యొక్క అసాధారణ రూపమును ఇచ్చట చేర్చుకొనుట ఏ ప్రయోజనమునకగును! అది సంభవించనే సంభవించదు. అనగా, భిన్న ఉపాసనమునందే అసాధారణమైన రూపము వేఱొక ఉపాసన యందు చేర్చబడదు.

తేన చింతా అఫలా- అందువలన ఉపాసనలు వేఱ్వేఱో, ఒక్కటియో అను జిజ్ఞాస గుణోపసంహారమునకు నిష్ఫలము.

ఇతి చేత్- ఇట్లు అభిప్రాయపడినచో

న- అది అయుక్తము

వేద్యాకారైక్యమ్- వేద్యమైన వస్తువు యొక్క రూపపు ఏకత్వము

ఐక్యమ్ దిశతి- ఉపాస్యవస్తువు యొక్క ఏకత్వమును చూపును.

తదధికమ్ కించిత్ అంగం ఆకృష్యతే- ఉపాసన ఐక్యము సిద్ధమైనట్లు దానికన్న వేఱైన అంగము చేర్చుకొనవలయును. అది కూడ ఆయా శాఖల యందు శ్రుతమైనచో ఉపసంహారము చేయనక్కరలేదు. కొన్ని చోట్ల శ్రుతమైన శాఖాంతరములందు విడిచినచో వానిని చేర్చుకొనవలెనని భావము.

కర్మణ్యప్యయమేవ- కర్మకాండమునందునూ ఈ ప్రకారముననే

భేదకాంతాతిరిక్తః- భేదకమైన గుణముల కన్న వేఱైన ఉపసంహారము చేయవలసిన గుణములు

ఉపహృతి విషయా హి- స్వీకారమునకు విషయముగా కలుపుకొన వలెను.

ఈ శ్లోకమున వివిధ శాఖలలో నున్న ఉపాసనలలో చెప్పబడిన ఉపాస్య వస్తు గుణములు ఎట్లు పరస్పర పూరకములగునో వివరించబడుచున్నది.

కర్మకాండమున పరస్పర విరుద్ధమైన ధర్మములను ఉపసంహారము చేయలేదు. విద్యైక్యత వలన, స్వరూపము ఒక్కటే అయినపుడు మొదటే సిద్ధమైన గుణములు ఉపసంహారము చేసికొనబడవు. వాటికి, వ్యతిరిక్తమైన గుణములు విద్యాస్వరూపమునకు అన్వయించుకొని, దాని గుణములను ఉపసంహారము చేసికొనవలెను. ఆ శాఖ యందే శ్రుతమైనచో దానిని మరల చేర్చుకొననవసరము లేదు. ఆ శాఖ యందు అశ్రుతమై అన్యత్ర శ్రుతమైన ఆ విద్యాస్వరూపమునకు సహాయక/పోషకములైనచో అట్టి గుణములను చేర్చుకొనవలెను.

రెండు సందర్భములను చెప్పబడిన ఉపాసనాస్వరూపము ఒక్కటే అయి ఆ రెండు ఉపాసనలు ఒక్కటే అని నిశ్చయమైనపుడు ఇక చేర్చుకొనవలసిన గుణములు ఏమి? ఉపాసన ఒక్కటే అగుట వలన వాటి స్వరూపము ఒక్కటే. అవి వేఱ్వేఱు అయినచో గుణములను చేర్చుకొనవలెను. ఒక్కటే అయినపుడు చేర్చుకొనవలసినదేమి?

వేద్యమైన ఆకారము కన్న వేఱైన గుణములను కలుపుకొనవలెనని అపుడు ఉపాసనములందు భేదమే లేక పోవును. అపుడు వికల్పమే(ప్రత్యామ్నాయమే) సంభవించదు. భేదమును సూచించు వచనములు ఉపాసనాంతరము యొక్క అసాధారణ రూపమును ఇచ్చుట చేర్చుకొనుట వలన ఏ ప్రయోజనమునకగును! అది సంభవించనే సంభవించదు. అనగా, భిన్న ఉపాసనమునందే అసాధారణమైన రూపము వేఱొక ఉపాసన యందు చేర్చబడదు.

అందువలన ఉపాసనలు వేఱ్వేఱో, ఒక్కటియో అను జిజ్ఞాస గుణోపసంహారమునకు నిష్ఫలము." అని

ఇట్లు అభిప్రాయపడినచో

అది అయుక్తము.

వేద్యమైన వస్తువు యొక్క రూపైకత్వము

ఉపాస్యవస్తువు యొక్క ఏకత్వమును చూపును. ఉపాసన ఐక్యము సిద్ధమైనప్పుడు దానికన్న వేఱైన అంగమును కూడ చేర్చుకొనవలయును. అది కూడ ఆయా శాఖల యందు శ్రుతమైనచో ఉపసంహారము చేయనక్కరలేదు. కొన్ని చోట్ల శ్రుతమైన శాఖాంతరములందు విడిచినచో వానిని చేర్చుకొనవలెనని భావము. కర్మకాండమునందునూ ఈ ప్రకారముననే

భేదకమైన గుణముల కన్న వేఱైన ఉపసంహారము చేయవలసిన గుణములు స్వీకారమునకు విషయముగా కలుపుకొన వలెను. ఇట్లు శాఖాంతరమున ఉపాస్యవస్తువునకు భిన్న గుణములు చెప్పబడినచో, వాటిని కూడ కలుపుకొని స్వీకరించవలెనని భావము.

ఇంతటితో "సర్వవేదాంత ప్రత్యయాధికరణము" ముగిసినది.

## ||అన్యథాత్వాధికరణము||3-3-2||

## ||సూ.||అన్యథాత్వం శబ్దాదితి చేన్నావిశేషాత్|| 3-3-6||

శబ్దాత్- శ్రుతివాక్యము వలననే

అన్యథాత్వమ్- బృహదారణ్యక, ఛాందోగ్యశాఖలలో విధించిన ఉద్గీథలకు) భేదము

(కల్గును).

ఇతి చేత్- ఇట్లన్నచో

న- అట్లనరాదు. ఏలననగా,

అవిశేషాత్- బహుతరవిషయ సామ్యముండుట వలన

ఇది పూర్వపక్షసూత్రము.

బృహదారణ్యక, ఛాందోగ్యములలో విధించిన ఉద్గీథలకు శ్రుతుల ప్రకారమే భేదమున్నదనుట కుదరదు. ఏలననగా, ఆ యుపాసనములతో సంబంధించిన చోదనాద్యనేకవిషయములలో సామ్యమున్నట్లు తెలియుచున్నది.

## ||సూ.|| న వా ప్రకరణభేదాత్ పరోవరీయస్త్వాదివత్||3-3-7||

ప్రకరణభేదాత్- ఉపక్రమ భేదము వలన

న వా- విద్యైక్యము లేదు. ఎట్లనిన

పరోవరీయస్త్వాదివత్- పరోవరీయస్త్వాదిగుణవిశిష్టమగు (శ్రేష్ఠమగుదాని కన్న అతిశ్రేష్ఠమైన గుణము కల్గి, యుండుట) ఉద్గీథోపాసనము హిరణ్మయపురుషదృష్టి విశిష్టమగు ఉద్గీథోపాసనము కన్న భిన్నమైనట్లు

ఒకే శాఖ యందు చెప్పబడినవైనను, పరోవరీయస్త్వాది గుణవిశిష్టమగు ఉద్గీథోపాసనము, హిరణ్మయపురుష దృష్టివిశిష్టమగు ఉద్గీథోపాసనము కన్న ఎట్లు భిన్నమైనదో, అట్లే ఉద్గాతను, ప్రాణదృష్టితో ఉపాసింపుమనెడు వాజయనేయుల ఉద్గీథోపాసనమును, ఉద్గీథావయవమగు ప్రణవమును ప్రాణదృష్టితో ఉపాసింపుమను ఛందోగుల ఉద్గీథోపాసమును ఉపక్రమభేదముచే భిన్నములు.

## ||సూ.|| సంజ్ఞాతశ్చేత్తదుక్తమస్తి తు తదపి||3-3-8||

సంజ్ఞాతః- (ఉద్గీత విద్య యను) సంజ్ఞ(పేరు) ఒక్కటే యగుట వలన

తత్- విద్యైక్యము

ఉక్తం చేత్- చెప్పబడుచున్నదనినచో

తదపి- సంజ్ఞైక్యము కూడ

అస్తి తు- (భిన్న కర్మములకును భిన్నోపాసనములకును) కలదు కదా!

రెండు చోట్లను, ఉద్గీథవిద్య యను పేరొక్కటే యగుటచేత అందు ఉపదేశించబడిన విద్యయును ఒక్కటియే యనుట యుక్తము కాదు. ఏలననగా, భిన్నకర్మములకును భిన్నోపాసనములకును పేరొక్కటిగ నుండుట సంభవమే యగును.

## ||సూ.||వ్యాప్తేశ్చ సమంజసమ్||3-3-9||

వ్యాప్తేశ్చ- (ప్రణవమునకే ఛాందోగ్యోపనిషత్ నందు ఉత్తరత్ర) వ్యాప్తి యుండుట వలన(అనగా మిగిలిన చోట్ల కూడ చెప్పబడుట వలన)

సమంజసమ్- (మధ్యను కూడ ప్రణవమే ఉపాస్యవస్తువనుట) యుక్తము.

ఉద్గీథావయవభూతమైన ప్రణవమే ఉపాస్యవస్తువుగా ఛాందోగ్యోపనిషత్ నందు ఉత్తరత్ర చెప్పబడి యుండుట వలన మధ్యను కూడ నదియే యుపాస్యవస్తువు కాదగును.

వెనుకటి అధికరణమున, అన్ని శాఖల యందును, చోదనాదులు భిన్నములు కావు కనుక, విద్యలును భిన్నములు కావనియు, విద్యలు భిన్నములు కాకుండుటచే, ఆ విద్యలకంగములుగా నొక శాఖ యందు విధించిన గుణములను, శాఖాంతరముననను ఆ విద్యలే విధింపబడునపుడు ఉపసంహరించుకొనవలెననియును సామాన్యముగా చెప్పబడెను. ఈ అధికరణమున విద్య యొక్కటియేనని గుర్తించుటకు సాధనమగు, చోదనాద్యభేదము కొన్ని విద్యల విషయమై ఎట్లు వర్తించునో వివరించుచున్నారు.

శుక్ల యజుర్వేదమునకు చెందిన, బృహదారణ్యకోపనిషత్ లోను, సామవేదమునకు చెందిన ఛాందోగ్యోపనిషత్ లోను రెండు ఉద్గీథోపాసనలు చెప్పబడుచున్నవి. ఈ రెండు ఉపాసనల యందును, "చోదనా" యనబడు విధి, ఫల సంయోగము, "ఆఖ్యా" అనబడు పేరు అను మూడును ఒక్కటిగానే యున్నప్పటికినీ, ఉపాసిపబడు వస్తు రూపము వేరుగానున్నది. బృహదారణ్యములో చెప్పబడిన ఉద్గీథవిద్యలో ఉద్గానమును చేయునపుడు ఉద్గాత ముఖ్యప్రాణము అను భావనతో ఉపాసన చేయవలయునని చెప్పబడినది. కనుక, ఉద్గీథవిద్య అను "పేరు" ఒక్కటే ఆయిననూ, రెండు ఉపనిషత్తులలోను ఈ విద్యలకు "శత్రువులను జయించుట" అను ఒకే ఫలము

చెప్పబడినను, ఉపాస్యవస్తువు వేఱుగా నుండుట వలన, ఈ రెండు ఉద్గీథ విద్యలూ భిన్నములా, అభిన్నములా అని సంశయము ఈ ప్రకరణమున చర్చించబడుచున్నది.

## పూర్వపక్షము-

శుక్ల యజుర్వేదమునకు చెందిన బృహదారణ్యకములో "తే హ దేవా ఊచుః హంతాసురాన్యజ్ఞ ఉద్గీథేనాత్యయామ" (బృ. 3-3-1) (ఆ దేవతలు మనము ఈ రాక్షసులను యజ్ఞమున ఉద్గీథముతో జయించగలము" ) అని ఉపక్రమములోచెప్పబడినది. సామవేదమునకు చెందిన ఛాందోగ్యమున కూడ "తద్ధ దేవా ఉద్గీథమాజహ్రుః అనేనైనాన్ అభిహనిష్యామః" (ఛా. 1-2-1) (దేవాసురయుద్ధమున) దేవతలు "ఈ ఉద్గీథముతో ఈ అసురులను చంపెదము" అని తలచి ఉద్గీథమను ప్రాణమును (రాక్షసులను జయించుటకు ఉపాయముగా) తీసికొనినారు" అని ఉపక్రమమున చెప్పబడినది. ఇట్లు ఛాందోగ్యమున వలెనే బృహదారణ్యకమున కూడ ఉద్గీథమునే ప్రాణమను భావనమును పెట్టుకొనినట్లు ఉపక్రమమున చెప్పబడుట వలన, "తేభ్య ఏష ప్రాణ ఉదగాయత్"(బృ. 3-3-7) అని, తరువాత వచ్చెడు వాక్యమునకు కూడ ఉపక్రమ వాక్యమునకు అనుగుణముగనే అర్థము చెప్పుకొనవలెను. లేకున్న పూర్వమీమాంసలో స్థాపించబడిన (ఉపక్రమమునకు అనుగుణముగనే ఉపసంహారమునకు అర్థము చెప్పుకొనవలెనను) ఉపక్రమాధికరణన్యాయవిరోధము కల్గును. కనుక, ప్రాణమనెడి భావన తీసుకొని, ఉద్గానమునకు విషయమైన ఉద్గీథమునకే ఆ ఉద్గీథము వలన కల్గు గొప్ప సౌకర్యమును తలంపులో నుంచుకొని, ఉద్గాన కర్తృత్వము ఔపచారికమని గ్రహించవలెను. కనుక, రెండు శాఖలలో చెప్పబడిన ఉద్గీథ విద్యలు రెండూ ఒక్కటే అని చెప్పుకొనవలెను.

## సిద్ధాంతము-

1. ఛాందోగ్యముననూ, బృహదారణ్యకముననూ కూడ యున్న ఉద్గీథవిద్యయును, ప్రకరణ విషయముననూ, రూపముననూ భిన్నమైనవి. ఛాందోగ్యమున "ఓమిత్యేతదక్షరమ్ ఉద్గీథముపాసీత"(ఛాం. 1-1-1) (ఉద్గీథమునకు అవయవముగానుండు "ఓమ్" అను అక్షరమునుపాసించవలెను.) అని ఉద్గీథావయమైన ప్రణవమును గూర్చి ఉపాసనము ప్రారంభించి, "తద్ధ దేవా ఉద్గీథమాజహ్రుః అనేనైనాన్ అభిహనిష్యామః(ఛాం. 1-2-1) (దేవాసుర యుద్ధమున) దేవతలు "ఈ ఉద్గీథావయవమైన ప్రణవముతో ఈ అసురులను సంహరించెద"మని భావించి ఈ ఉద్గీతావయవమైన ప్రణవమను ప్రాణమును (అసురులను జయించుటకు ఉపాయముగా తీసికొనిరి.) అని ఉద్గీథావయవమైన ప్రణవమును గూర్చిన ఉపాసనమే చెప్పబడినది.

బృహదారణ్యకమున, ప్రారంభమున, ఉద్గీథావయవమైన ప్రణవమును గూర్చిన ఉపాసనము చెప్పబడలేదు. "తేహ దేవా ఊచుః హంతాసురాన్ యజ్ఞ ఉద్గీథేనాత్యయామ" (బృ. 3-3-1) (ఆ దేవతలు "మనము ఈ అసురులను యజ్ఞమున ఉద్గీథముతోడనే జయించగలము" అని చెప్పిరి.) అని ఉద్గీథము సంపూర్ణోపాసనమును ప్రారంభించి "తేభ్య ఏష ప్రాణా ఉదగాయత్" (బృ. 3-3-7) ఉద్గాత వద్ద ముఖ్యప్రాణము అను భావనను తెచ్చిపెట్టుకొనిరి) అని ఉద్గానమును చేయు ఉద్గాత విషయమున ప్రాణమను భావనను తెచ్చిపెట్టుకొని ఉపాసించు విధానమును శుక్లయజుర్వేదమునకు చెందిన బృహదారణ్యకమున చెప్పబడినది.

ఇట్లు, ఈ విధముగా రెండు సందర్భములలోను ప్రాణము అను భావనను గైకొని ఉపాసించు విధానము ఒక్కటే అయిననూ, సామవేదమునకు చెందిన ఛాందోగ్యమున ఉద్గీథావయమైన ప్రణవమున ప్రాణమను భావమును గైకొని ఉపాసించు విధానమును, బృహదారణ్యకమున ఉద్గాత విషయమున ప్రాణమను భావమును గైకొని ఉపాసించుటయు విధించబడుట వలన రెండు సందర్భములలోను రూపము వేఱగుట వలన విద్యలు వేఱ్వేఱు యగును.

ఇట్లే ఒకే శాఖకు చెందిన రెండు సందర్భముల ప్రణవమున పరమాత్మ అను భావమును గైకొని, ఉపాసించుట సామాన్యమైనను, ఆ పరమాత్మ ఒకచోట సువర్ణమయమైన దేహము గల పరమాత్మ యనియూ("య ఏషోన్తరాదిత్యే హిరణ్మయః పురుషః దృశ్యతే"), మఱియొక చోట పరోవరీస్త్వము వంటి గుణములు కలిగిన పరమాత్మ("స ఏష పరోవరీయాన్ ఉద్గీథః") అనియు చెప్పబడుట వలన ఆ రెండు ఉపాసనములు భిన్నములనియే పరిగణించవలెను.

2. ఇట్లే, భిన్న కర్మములకు, భిన్నోపాసనములకును ఒక్కటే పేరున్ననూ, అందు ఉపదేశించబడిన విద్యయును ఒక్కటే యనుట అయుక్తమే యగును.

3. ఛాందోగ్యోపనిషత్ యొక్క ప్రథమ ప్రపాఠకమునను, ఉత్తరత్ర విధింపబడు విద్యల యందును, ప్రథమమున ప్రస్తావింపబడిన ప్రణవమే ఉపాస్యవస్తువు గావున, మధ్యనుండు "తద్దేవా ఉద్గీథముపాసాంచక్రిరే"(ఛాం. 1-2-1)అను వాక్యమునను ఉద్గీథావయభూతమగు ప్రణవమే ఉపాస్యవస్తువుగ విధింపబడుచున్నదనుట యుక్తము. అయినచో, సంపూర్ణోద్గీథమును తెల్పునట్టి "ఉద్గీథ" శబ్దము ఈ వాక్యమున మాత్రము దాని అవయవమును మాత్రమే ఎట్లు తెలుపునని శంకింప పనిలేదు. ఏలనన, సంపూర్ణ అవయవిని తెలియఁజేయు శబ్దము తదవయవమును మాత్రము తెల్పునదిగ ప్రయోగింపబడవచ్చును. ఉదాహరణమునకు, ఒక వస్త్రమున ఒక భాగము దహింపబడినను వస్త్రము దహింపబడినది అనియే వ్యవహరించెదము కదా. ఛాందోగ్యమున ప్రణవము ప్రాణ దృష్టితో నుపాసింపబడును. బృహదారణ్యకమున, ఉద్గీథ శబ్దము సంపూర్ణోద్గీథవాచకమైనందున, సంపూర్ణోద్గీథమును గానము చేసెడు ఉద్గాత అచట ప్రాణదృష్టితో నుపాసింపబడువానిగ విధింపబడును. ఈ ఉభయశాఖలయందును, ఉపాస్యవస్తువు వేరైనందున, అనగా నొకచోట ఉద్గీథావయవమగు ప్రణవమును, వేఱొక చోట సంపూర్ణోద్గీథమును గానమొనర్చునట్టి ఉద్గాతయును అగుటచేత, నిచట విధింపబడు విద్యలును భిన్నములేనని తెలియవలెను.

## 329. ప్రాగ్వచ్ఛాఖావిభేదేఽప్యుపశమితభిదా తాదృగుద్గీథ విద్యా

**329. ప్రాగ్వచ్ఛాఖావిభేదేఽప్యుపశమితభిదా తాదృగుద్గీథ విద్యా**

**స్యాదేకా చోదనాద్యైః తదసదుభయథా రూపభేదోపలబ్ధేః|**

**గాతా గేయం చ గేయే సకలమసకలం చేతి వైషమ్యసిద్ధౌ**

**శేషాభేదోప్యభేదం న గమయతి భిదా త్వేక భేదేఽపి సిద్ధ్యేత్||**

ప్రాగ్వత్- మొదట చెప్పబడిన వైశ్వానరవిద్య వలెనే

శాఖా విభేదే అపి- వేదశాఖల యందు, భేదము యున్ననూ

చోదనాద్యైః- చోదన, సంయోగ, ఆఖ్యాదుల వలన

తాదృక్- శాఖాంతరములనున్న ఉద్గీథవిద్యకు సమానముగా అనగా ఒకే విధమైన చోదన, సంయోగ, సంజ్ఞాదులను పొంది యుండుట వలన భిన్న, భిన్న శాఖల యందున్ననూ పరస్పరము సమానముగా కాన్పడుట వలన

ఉపశమితభిదా- పరస్పర భేదము లేకనే

ఉద్గీథ విద్యా ఏకాస్యాత్- ఉద్గీథోపాసనములు రెండును ఒక్కటే కావలెను, అని చెప్పిన

తదసత్- అది అయుక్తము.

ఉభయథా రూపభేదోపలబ్ధేః- రెండు చోట్లనూ ఒకదానికన్న మరియొక దానికి రూపభేదము ఉపలబ్ధమగుట వలన అవి రెండును భిన్నములే యగును.

గాతా గేయమ్ చ- ఒక శాఖ యందు గాత యనిన ఉద్గాత ప్రాణభావమును ఆరోపించుకొని ఉపాసించును. వేఱొక శాఖ యందు ఉద్గీథ అను పేరున్న గానము అధ్యస్త ప్రాణభావమును పొందినది. ఇది ఒక రూపభేదము.

గేయే సకలమ్- ఒక శాఖ యందు గానమైన ఉద్గీథ యందు, అనగా, బృహదారణ్యకమున సమస్తమైన ఉద్గీథ యందు ప్రాణభావము విధించబడినది.

గేయే అసకలం చ- మఱి యొక శాఖ యందు, అనగా  ఛాందోగ్యమునందు, ఉద్గీథ అవయవమైన ప్రణవోపాసనను ప్రారంభించి విధించబడినది. ఇది రెండవ భేదము.

ఇతి వైషమ్య సిద్ధౌ- ఈ విధముగా రెండు విధములైన రూపములు సిద్ధమగుటకు

శేషాభేదోఽపి అభేదం న గమయతి- మిగిలిన అంశములైన చోదన, సంయోగ, ఆఖ్యాదులందు అభేయమున్ననూ ఆ రెండు ఉపాసనములు ఒక్కటేనని చెప్పుటకు శక్యము కాదు. ఏలనన,

ఏకభేదేఽపి భిదాతు సిద్ధ్యేత్- పైన చెప్పబడిన నాల్గు అంశములందును ప్రధానమైన రూపమున భేదమున్నచో, ఆ ఉపాసనముల యందు భేదము సిద్ధించినట్లే. అందువలన,  ఉపాసనముల యందు, భేదము సిద్ధించుననియే గ్రహించవలెను.

మొదట చెప్పబడిన వైశ్వానరవిద్య వలెనే

వేదశాఖల యందు భేదమున్ననూ, శాఖాంతరముల నున్న ఉద్గీథవిద్య ఒకే విధమైన చోదన, సంయోగ, సంజ్ఞాదులను పొంది యుండుట వలన భిన్న, భిన్న శాఖల యందున్న (ఛాందోగ్య, బృహదారణ్యకములలో నున్న) ఉద్గీథోపాసనములు రెండును ఒక్కటే కావలెను, అని చెప్పిన

అది అయుక్తము.

రెండు చోట్లనూ ఒకదానికన్న మరియొక దానికి రూపభేదము ఉపలబ్ధమగుట వలన అవి రెండును భిన్నములే యగును.

ఒక శాఖ యందు గాత యగు ఉద్గాత ప్రాణభావమును ఆరోపించుకొని ఉపాసించును. వేఱొక శాఖ యందు ఉద్గీథ అను పేరున్న గానము అధ్యస్త ప్రాణభావమును పొందినది. ఇది ఒక రూపభేదము.

ఒక శాఖ యందు అనగా, బృహదారణ్యకమున, సమస్తమైన ఉద్గీథ యందు ప్రాణభావము విధించబడినది. మఱి యొక శాఖ యందు, అనగా ఛాందోగ్యమునందు, ఉద్గీథ అవయవమైన ప్రణవోపాసనను ప్రారంభించి, అనగా ప్రణవములో ప్రాణమను భావమును ఆరోపించుకొని ఉపాసించుట విధించబడినది. ఇది రెండవ భేదము.

ఈ విధముగా రెండు విధములైన రూపములు సిద్ధమగుటచే, మిగిలిన అంశములైన చోదన, సంయోగ, ఆఖ్యాదులందు అభేయమున్ననూ ఆ రెండు ఉపాసనములు ఒక్కటేనని చెప్పుటకు శక్యము కాదు. ఏలనన, పైన చెప్పబడిన నాల్గు అంశములందును ప్రధానమైన రూపమున భేదమున్నచో, ఆ ఉపాసనముల యందు భేదము సిద్ధించినట్లే. అందువలన, ఈ రెండు ఉపాసనముల యందు, భేదము సిద్ధించుననియే గ్రహించవలెను.

("పరోవరీయస్త్వము" ఆనగా, శ్రేష్ఠమైన దాని కన్న అతిశ్రేష్ఠమైనదని అర్థము.

"వరీయసామ్ పరః పరోవరీయాన్ తస్య భావః పరోవరీయస్త్వమ్" అని వ్యుత్పత్తి.

ఇక్కడ ఈ విషయము ఒక ఉదాహరణముగా అనగా సామ్యము చెప్పుట ద్వారా విషయాన్ని సులభగ్రాహ్యము చేయుటకు ఇట్లు చెప్పబడుతోంది.

అనగా, ఒకే శాఖలో చెప్పబడినవైనను, పరోవరీయస్త్వాది గుణవిశిష్టమగు ఉద్గీథోపాసనము హిరణ్మయపురుషదృష్టివిశిష్టమగు ఉద్గీథోపాసనము కన్న భిన్నమైన విధమున, ఉద్గాతను ప్రాణదృష్టితో ఉపాసించుట ఉద్గీథావయవమైన ప్రణవమును ప్రాణదృష్టితో ఉపాసించుట కన్న భిన్నమగునని (ఉపాస్యము ఒక్కటైనను దృష్టివిశేషణీభూత ధర్మమైన హిరణ్మయత్వ, పరోవరీయస్త్వ ధర్మభిన్నత్వ కారణమున) ఇచ్చట నిర్ధారించబడుచున్నది.

అనగా పరోవరీయస్త్వము

ఇచ్చట శ్రేష్ఠమగు దానికన్న శ్రేష్ఠమనిచెప్పబడు పరమాత్మ ధర్మము.)

### 330. ఛందోగోద్గీథ శబ్దః తదవయవ పరః ప్రక్రమాదిప్రసిద్ధేః

**330. ఛందోగోద్గీథ శబ్దః తదవయవ పరః ప్రక్రమాదిప్రసిద్ధేః**

**కృత్స్నోద్గీథాభిధాయీ ప్రకరణ నియమాభావతో వాజినాం స్యాత్|**

**ఉద్గీథోక్తిశ్చ నైషాముపచరితవతీ గాతరి ప్రక్రమస్థా**

**తత్కర్త్రాన్ సాధనీయే ద్విషదుపశమనే తత్ఫలత్యోక్త్యబాధాత్||**

ఛందోగోద్గీథశబ్దః- ఛాందోగ్యోపనిషత్తునందు వచ్చు "తద్ హ దేవాః ఉద్గీథమాజహ్రుః, అనేనైనాన్ అభిహనిష్యామః ఇతి" అను ఉద్గీథ ప్రాణవిద్యాప్రకరణమున ఉద్గీథ శబ్దము పఠించబడినది.

ప్రక్రమాది ప్రసిద్ధేః తదవయవపరః- ఉపక్రమాది భాగముల ఉద్గీథ శబ్దము ప్రణవపరముగా "ఓమిత్యేతదక్షరమ్ ఉద్గీథముపాసీత" అను ఉద్గీథ యొక్క అవయవమైన ప్రణవపరమైనదని సిద్ధమైనపుడు, అచట సమస్తమైన ఉద్గీథమును అయిన అవయవమును తెలుపుట యని సిద్ధమైనది.

వాజినామ్- వాజసనేయ శాఖయందైననూ

ప్రకరణ నియమాభావతః- ప్రకరణాత్మకమైన వ్యవస్థాపకమైన నిశ్చయము యొక్క అభావకారణమున

ఉద్గీథశబ్దః- "ఉద్గీథ" అను శబ్దము

కృత్స్నోద్గీథాభిధాయీ- ప్రస్తావ, ఉద్గీథ, ప్రతిహార, ఉపద్రవ, నిధనములనెడు సామభక్తి పంచకముల యందు ఒక్కటైన ఉద్గీథను సంపూర్ణముగా ప్రతిపాదించును.

తత్కర్త్రాన్- ఉద్గీథను గానము చేయు ఉద్గాత వలన

సాధనీయే- సంపాదించవలసిన

ద్విషదుపశమనే- శత్రుపరాభవమునందు

తత్ఫలత్వోక్త్యభావాత్- ఆ ఫలవచనమునకును బాధాభావముండుట వలనను

ఏషామ్- వాజసనేయ శాఖ

వారికి

ప్రక్రమస్థా- "హంత అసురాన్ యజ్ఞే ఉద్గీథేన అత్యయామ" అని ఉపక్రమమున చెప్పబడిన

ఉద్గీథోక్తిశ్చ- ఉద్గీథ యను ఉక్తి కూడ

గాతరి- ఉద్గీతను గానము చేయు ఉద్గాత యందు

ఉపచరితవతీ న- గౌణముగా చెప్పబడినది కాదు.

ఛాందోగ్యోపనిషత్తునందు వచ్చు "తద్ హ దేవాః ఉద్గీథమాజహ్రుః, అనేనైనాన్ అభిహనిష్యామః ఇతి" అను ఉద్గీథ ప్రాణవిద్యాప్రకరణమున ఉద్గీథ శబ్దము పఠించబడినది. ఉపక్రమాది భాగముల ఉద్గీథ శబ్దము ప్రణవపరముగా "ఓమిత్యేతదక్షరమ్ ఉద్గీథముపాసీత" అను ఉద్గీథ యొక్క అవయవమైన ప్రణవపరమగుటచే, అచట ఉద్గీథము యొక్క అవయవమును తెలుపుట యని సిద్ధమైనది. వాజసనేయ శాఖయందు, అనగా బృహదారణ్యకమున, "ఉద్గీథ" అను శబ్దము

ప్రస్తావ, ఉద్గీథ, ప్రతిహార, ఉపద్రవ, నిధనములనెడు సామభక్తి పంచకముల యందు ఒక్కటైన ఉద్గీథను సంపూర్ణముగా ప్రతిపాదించును.

ఉద్గీథను గానము చేయు ఉద్గాత వలన పొందబడవలయు

శత్రుపరాభవమునందు

ఆ ఫలవచనమునకును బాధాభావముండుట వలనను

వాజసనేయ శాఖ

వారికి

"హంత అసురాన్ యజ్ఞే ఉద్గీథేన అత్యయామ" అని ఉపక్రమమున చెప్పబడిన

ఉద్గీథ యను ఉక్తి కూడ

ఉద్గీతను గానము చేయు ఉద్గాత యందు

గౌణముగా చెప్పబడినది కాదు.

ఈ శ్లోక తాత్పర్యమేమనగా, ఛాందోగ్యమునందు, ఉద్గీథావయవమైన ప్రణవమను ప్రాణమును గురించిన ఉపాసన చెప్పబడినది. బృహదారణ్యకమున, ఉద్గీథము మొత్తమును గురించి ఉపాసన ప్రారంభించి, ఉద్గానమును చేయు ఉద్గాత విషయమున ప్రాణమను భావనను ఆపాదించుకొని ఉపాసించువిధానము చెప్పబడినది. ఈ విధముగా, ప్రాణమను భావనను ఆపాదించుకొని ఉపాసించుట యందు సామ్యమున్ననూ, ఛాందోగ్యములో, ఉద్గీథావయవమైన ప్రణవములో ప్రాణమను భావనతో ఉపాసించు విధమును, బృహదారణ్యకమున ఉద్గాత విషయమున ప్రాణమను

భావనతో ఉపాసించు విధియూ భిన్నములు. కనుక, ఈ రెండు చోట్లా, విద్యాప్రయోజనమైన "శత్రువులను జయించుట" అను విషయమున సామ్యమున్ననూ, ఉపాసనా రూపభేదము వలన భిన్నములే యగును. పూర్వపక్షులు, అట్లు కాక, ప్రాణమను భావన ఆపాదించుకొనబడి, ఉద్గానమునకు విషయమైన ఉద్గీథమునకే ఆ ఉద్గీథము వలన కలుగు సౌకర్యము దృష్ట్యా ఉద్గానకర్తృత్వము ఔపచారికముగా చెప్పబడుచున్నదని వాదించెదరు. ఇది, మంచి సాధనముతో వంట వండినపుడు ఆ సాధనమే వంట వండినట్లు చెప్పుట వంటిదని వారి భావము. కాని, ఇట్లు తలంచుట అయుక్తమని ఈ శ్లోకమున నిష్కర్షించబడుచున్నది.

## 331. యద్యప్యబ్రహ్మవిద్యా పరపరిభవనాద్యైహికార్థప్రయుక్తా

**331. యద్యప్యబ్రహ్మవిద్యా పరపరిభవనాద్యైహికార్థప్రయుక్తా**

**న గ్రాహ్యా మోక్షశాస్త్రే తదపి సమతయా తత్పరిక్షేతి కేచిత్|**

**కామ్యా విద్యాప్యనిష్ట వ్యపనయన ముఖైః బ్రహ్మ విద్యోపయుక్తైః**

**తత్తత్సాధ్యప్రభేదైః భవతి సముచితాలోచనేత్యాహురన్యే||**

మోక్షశాస్త్రే- మోక్షమును తత్సాధనములును దానికి ఉపయుక్తమైన అంశములును ప్రతిపాదించు మోక్ష శాస్త్రమున అనగా, బ్రహ్మోపాసనావిచారప్రకరణమున

పరపరిభవనాది- శత్రు పరాభవాదులైన

ఐహికార్థప్రయుక్తే- ఐహిక ఫలమును సాధించి ఇచ్చునట్టి విధులై

అబ్రహ్మ విద్యా- బ్రహ్మవిద్య కన్న వేఱైన ఉద్గీథోపాసనయును

యద్యపి నగ్రాహ్యా- ఒక వేళ విచారము చేయవలసినది ఆవశ్యకము కాక యున్ననూ

తదపి- అట్టి అబ్రహ్మ విద్యను

సమతయా- సమానముగా సంయోగ, చోదన, ఆఖ్యా, రూపములను

తత్పరీక్షేతి- పరీక్షించ వలయునని

కేచిత్- కొందరు అభిప్రాయ పడెదరు.

అన్యేతు- మఱి కొంతమంది

విద్యా- ఉద్గీతవిద్య

కామ్యాపి- భిన్నఫలమునకే అయిననూ

అనిష్టవ్యపనయన ముఖ్యైః- బ్రహ్మవిద్యానుష్ఠానమునకు విరోధులుగా వాదించు పురుషుల పరిభవాదుల ముఖాంతరముగా

బ్రహ్మవిద్యోపయుక్తైః- అనిష్ట పరిహారమూలకమైన బ్రహ్మవిద్యకు సహాయకములైన

తత్తత్ సాధ్య ప్రభేదైః- ఆయా ఫలవిశేషములచే

సముచితాలోచనా భవతి- ఉపయుక్తమైన అర్థవిశేషములను పొందుట వలన వాటి విచారము యుక్తమైనదే నని చెప్పెదరు.

ఈ శ్లోకమున, మోక్షపరమైన బ్రహ్మవిద్యల యందు "శత్రువులను జయించుట" ఇత్యాది లౌకికాంశములు ముఖ్యప్రయోజనముగా చెప్పబడిన ఈ ఉద్గీథోపాసనము సమంజసమా యను సంశయమునకు సమాధానము కటాక్షించబడుచున్నది.

మోక్షమును తత్సాధనములును దానికి ఉపయుక్తమైన అంశములును ప్రతిపాదించు మోక్ష శాస్త్రమున అనగా, బ్రహ్మోపాసనావిచారప్రకరణమున శత్రు పరాభవాదులైన

ఐహిక ఫలమును సాధించి ఇచ్చునట్టి విధులై

బ్రహ్మవిద్య కన్న వేఱైన ఉద్గీథోపాసనయును ఒక వేళ విచారము చేయుట ఆవశ్యకము కాక యున్ననూ

అట్టి ఆ బ్రహ్మ విద్యను

కూడ సమానముగా సంయోగ, చోదన, ఆఖ్యా, రూపముల

పరీక్షించ వలయునని

కొందరు అభిప్రాయ పడెదరు. మఱి కొంతమంది

ఉద్గీతవిద్య

భిన్నఫలమునకే అయిననూ, బ్రహ్మవిద్యానుష్ఠానమునకు విరోధులుగా వాదించు పురుషుల పరిభవాదుల ముఖాంతరముగా

అనిష్ట పరిహారమూలకమైన బ్రహ్మవిద్యకు సహాయకములైన

ఆయా ఫలవిశేషములచే

ఉపయుక్తమగుట వలన వాటి విచారము యుక్తమైనదేనని చెప్పెదరు.

### 332. అజ్ఞాత బ్రహ్మతత్త్వః కథమివ విమృశేత్ కుత్రచిత్ బ్రహ్మదృష్టిమ్

**332. అజ్ఞాత బ్రహ్మతత్త్వః కథమివ విమృశేత్ కుత్రచిత్ బ్రహ్మదృష్టిమ్**

**తస్మాత్ తత్తాదృశీనామ్ సముచితమగతేరత్ర మీమాంసనంస్యాత్|**

**ఆదధ్యుః కర్మణాం చ స్వఫల వితరణే వీయవత్త్వాతిరేకమ్**

**బ్రహ్మధ్యానార్థ కర్మాతిశయ జననతః ప్రస్తుతాపేక్షితం తత్||**

అజ్ఞాతబ్రహ్మ తత్త్వః- బ్రహ్మ స్వరూపమును తెలియక యుండు పురుషుడొకడు

కుత్రజిత్- ఉద్గీతాదులయందు

బ్రహ్మదృష్టిమ్- బ్రహ్మమని ఉపాసనమును

కథమివవిమృశేత్- ఎట్లు తానే అవలంబించుటకగును.

తస్మాత్- అందువలన అనగా ఉద్గీతాదులయందు బ్రహ్మదృష్టితో ఉపాసననొనరించుటకు బ్రహ్మజ్ఞానము ఆవశ్యకముగా అపేక్షితమగుట చేత

తత్తాదృశీనామ్- అట్టి బ్రహ్మదృష్టిని చేయు ఉపాసనముల యందు

అగతేః- వేఱొక మార్గము లేక పోవుట వలన

అత్ర మీమాంసనం సముచితం స్యాత్- ఈ బ్రహ్మ కాండమున వాటి నిరూపణము ఉచితమే యగును. ఇది యొక విధమైన సమాధానము. మఱియొక విధమైన సమాధానమును తరువాత చెప్పుచున్నారు.

కర్మాణామ్ స్వఫలవితరణే- విద్యకు అంగమైన కర్మలు తమకు ఫలమైన బ్రహ్మవిద్యావిరోధులను అనగా మనస్సు యొక్క మాలిన్యాదులను నివర్తించుకొనుటయందు

వీర్యవత్త్వాతిరేకం అదధ్యుశ్చ- ఫలస్వరూపము ప్రతిబద్ధమగునట్లు చేయు వీర్యత్వాతిశయమును ఉద్గీథోపాసనాదులు కలుగచేయును. "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" అను శ్రుతి వలన అట్టి ఫలము లభించునను కారణమున పూర్వకాండపు విషయములను ఇచ్చట విమర్శించబడినట్లు చెప్పవచ్చును.

తత్- ఆ కారణము వలన

బ్రహ్మధ్యానార్థ కర్మాతిశయ జననతః- పైన చెప్పబడిన బ్రహ్మవిద్యకు అంగములైన కర్మములందు ప్రతిబంధకనివారణత్వము విళంబము లేకనే ఫలవితరణ చేయు విధముగా వీర్యతమత్వమునూ, వీర్యాతిశయమును కాన్పడుట చేత

ప్రస్తుతాపేక్షితమ్- ప్రకృతమైన బ్రహ్మోపాసనకు ఉపయుక్తమైన ఉద్గీథాదులు చర్చించబడినవి.

ఈ సందర్భమున, అనగా ఈ బ్రహ్మకాండమున ఉద్గీథాదుల విషయము చర్చించబడుటకు ఇంకను కారణములను ఈ శ్లోకమున వివరించుచున్నారు.

బ్రహ్మ స్వరూపమును తెలియక యుండు ఒక పురుషుడు ఉద్గీతాదులయందు బ్రహ్మమని ఉపాసనమును ఎట్లు తానే అవలంబించుటకగును.

అందువలన అనగా ఉద్గీతాదులయందు బ్రహ్మదృష్టితో ఉపాసననొనరించుటకు బ్రహ్మజ్ఞానము ఆవశ్యకముగా అపేక్షితమగుట చేత

అట్టి బ్రహ్మదృష్టిని కల్పించు ఉపాసనముల యందు

వేఱొక మార్గము లేక పోవుట వలన ఈ బ్రహ్మ కాండమున వాటి మీమాంస ఉచితమే యగును. ఇది యొక విధమైన సమాధానము. మఱియొక విధమైన సమాధానమును కూడ తరువాత చెప్పుచున్నారు.

విద్యకు అంగమైన కర్మలు తమకు ఫలమైన బ్రహ్మవిద్యావిరోధులను అనగా మనస్సు యొక్క మాలిన్యాదులను నివర్తించుకొనుటయందును, ఫలస్వరూపము ప్రతిబద్ధమగునట్లు చేయు వీర్యత్వాతిశయమును కలుగచేయుటకును ఉద్గీథోపాసనాదులు తోడ్పడును. "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" అను శ్రుతి వలన అట్టి ఫలము లభించునను కారణమున పూర్వకాండపు విషయములను ఇచ్చట విమర్శించబడినట్లు చెప్పవచ్చును.

ఆ కారణము వలన పైన చెప్పబడిన బ్రహ్మవిద్యకు అంగములైన కర్మములందు ప్రతిబంధకనివారణత్వము విళంబము లేకనే ఫలవితరణము చేయు విధముగా వీర్యతమత్వమునూ, వీర్యాతిశయమును కాన్పడుట చేత ప్రకృతమైన బ్రహ్మోపాసనకు ఉపయుక్తమైన ఉద్గీథాదులు ఇచ్చట చర్చించబడినవి.

ఇంతటితో అన్యథాత్వాధికరణము ముగిసినది.

## ||సర్వాభేదాధికరణము||3-3-3||

## ||సూ.||సర్వాభేదాదన్యత్రేమే||3-3-10||

ఇమే- (ఛాందోగ్య, బృహదారణ్యకాలలో చెప్పబడిన ప్రాణవిద్యలలో కనబడు) వసిష్ఠత్వాది గుణములు

అన్యత్ర- కౌషీతకీలో చెప్పబడిన ప్రాణవిద్యలో కూడా

(ఉపాసితావ్యాః- ఉపాసితవ్యములు) ఏలనన,

సర్వాభేదాత్- (ప్రాణము జ్యేష్ఠముగను, శ్రేష్ఠముగను యున్నదని ప్రతిజ్ఞ చేయటను తెలియఁజేయు పద్ధతులు) అన్నియు కౌషీతకీలో కూడ భిన్నముగా లేవు (కనుక)

ఛాందోగ్య, బృహదారణ్యకములలో చెప్పబడిన ప్రాణవిద్యలలో కనబడు వసిష్ఠత్వాది గుణములు, కౌషీతకీ ఉపనిషత్తులో చెప్పబడిన ప్రాణవిద్యలో కూడ ఉపాసితవ్యములు, ఏలనన, ప్రాణము జ్యేష్ఠముగను, శ్రేష్ఠముగను యున్నదని ఛాందోగ్య, బృహదారణ్యకములలో చేయబడిన ప్రతిపాదనములు కౌషీతకీ ఉపనిషత్తునందు కూడ భిన్నముగా లేవు.

### విషయము-

వెనుకటి అధికరణమున ఉద్గీథావయమైన ప్రణవమును, ఉద్గీతను ముఖ్యప్రాణముగా భావించి, ఉపాసించు ఉద్గీథోపాసనల గూర్చి విచారింపబడినది. ఈ అధికరణమున ముఖ్యప్రాణమును ప్రత్యక్షముగా ఉపాసించు విద్యలను గూర్చి చర్చింపబడుచున్నది.

### సంశయము-

ఛాందోగ్యోపనిషత్ లోను, బృహదారణ్యకములోను, కౌషీతకీ ఉపనిషత్ లోను ప్రాణవిద్య చెప్పబడుచున్నది. "యోహ వై జ్యేష్ఠం చ శ్రేష్ఠం చ .."(ఛాం. 5-1-1) అనగా ఎవడు జ్యేష్ఠమైన దానినీ, శ్రేష్ఠమైన దానినీ తెలిసికొనునో, వాడు జ్యేష్ఠునిగను, శ్రేష్ఠునిగను అగును. ప్రాణమే జ్యేష్ఠముగను, శ్రేష్ఠముగను యున్నది కద" అను ఛాందోగ్యోపనిషద్వాక్యమున, జ్యేష్ఠునిగా, శ్రేష్ఠునిగా ఉన్న ప్రాణమును ఉపాసించవలెనని చెప్పి, అన్ని ఇంద్రియములునూ ఆ ప్రాణము వలననే స్థిరముగానున్నట్లును, అన్ని ఇంద్రియములును యుండుటచే ప్రాణమే జ్యేష్ఠమై, శ్రేష్ఠమై యున్నదనియు చెప్పబడినది. ఇట్లు, వసిష్ఠత్వాది అతిశయములు ప్రాణమునకు చెందినట్లు వివరించబడినది. బృహదారణ్యకమున కూడ ఇట్లే చెప్పబడినది. కౌషీతకీ ఉపనిషత్తులో ప్రాణవిద్యకు జ్యేష్ఠత్వ, శ్రేష్ఠత్వ గుణములు చెప్పబడినను, వసిష్ఠత్వము మొదలైన గుణములలో భిన్నత్వము గోచరించును. కనుక, ఈ రెండు ప్రాణవిద్యలూ ఒక్కటియేనా లేక భిన్నములా యను సంశయము కలుగును.

**పూర్వపక్షము-**

ఈ మూడు ఉపనిషత్తుల యందునూ ప్రాణవిద్యలలో జ్యేష్ఠమైనదిగను శ్రేష్ఠమైనదిగను ఉన్న ప్రాణమే ఉపాసింపదగినదిగా చెప్పబడినను, ఛాందోగ్య, బృహదారణ్యకములలో వసిష్ఠత్వము మున్నగు గుణములతో నున్న ప్రాణము ఉపాసింపదగినదిగా చెప్పబడుచున్నది. కౌషీతకీలో మాత్రము వసిష్ఠత్వము మున్నగు గుణములు లేని ప్రాణము ఉపాసింపదగినదిగా చెప్పబడుచున్నది. ఈ విధముగా, ఈ రెండు సందర్భముల యందును ఉపాస్యరూపము భిన్నమైనందున ఈ రెండు ప్రాణవిద్యలునూ భిన్నములుగనే పరిగణించవలెను.

**సిద్ధాంతము-**

ఈ రెండు ప్రాణవిద్యలకునూ భేదము లేదు. ఛాందోగ్య, బృహదారణ్యకములలో చెప్పబడిన వసిష్ఠత్వము మున్నగు గుణములు కౌషీతకీ లో చెప్పబడిన ప్రాణవిద్యలో కూడ ఉన్నవి. ప్రాణము జ్యేష్ఠము, శ్రేష్ఠము అని చెప్పు విధివచనములన్నియూ కౌషీతకీ ఉపనిషత్తులో కూడ సమముగా ఉన్నవి. ఛాందోగ్య, బృహదారణ్యకములలో "తా హ వై దేవతా అహం శ్రేయసే వ్యూదిరే" అనియు, "అహం శ్రేయసే వివదమానాః" అనియు, వాగాదీంద్రియములు ఒక్కటిగా చేరి, తమలో నేది శ్రేష్ఠమని వివాదపడి, సృష్టికర్త యగు ప్రజాపతి వద్దకేగి, మాలో "తాను నిలిచి సర్వమును నిలిపెడిది ఏది" అని అడుగగా, అతడు "మీలో నేది ఈ శరీరమును వీడినపుడు లోకులు ఈ శరీరమున పాపిష్టముగా తలతురో, అది తాను నిలచి యుండి, సర్వమును నిలిపి యుంచునది" యని తెలుపగా, అంతట, వానిలో నొక్కొక్కటి యొక్కొక్క సంవత్సరము శరీరమును వీడి పోయినను ప్రాణముతో కూడ ఇతరేంద్రియములును శరీరమును తమ తమ పనులకు లోపము లేకుండ నిలిచి యుండెనని తెలిపి, ప్రాణము శరీరమును వీడి పోవునపుడు మాత్రము మిగిలిన ఇంద్రియములన్నియు శిథిలమై నిరుపయోగములయ్యెనని తెలిపి, ఇట్లు శరీరేంద్రియాదులన్నిటి యొక్క స్థితులును, వాటి వ్యాపారములును ప్రాణాధీనములగుటచే ప్రాణము జ్యేష్ఠమైనదని చెప్పి, వాగాదుల వ్యాపారములెల్ల ప్రాణాధీనములని ప్రతిపాదించిన ఈ అంశమే "అథ హైనం వాగువాచ యదహం వసిష్ఠాస్మితం తద్వసిష్ఠోऽస్తి" (ఓ ప్రాణమా! నా యందు ఏ వసిష్ఠత్వము కలదో అది అని వాక్కు చెప్పెననియు, ఇట్లు వాగాదీంద్రియములచే తమయందుండు వసిష్ఠత్వాది గుణములు ప్రాణసంబంధములని చెప్పబడినది.)

కౌషీతకీ ఉపనిషత్తున కూడ ప్రాణోపాసనమునందు, ప్రాణము జ్యేష్ఠమని ప్రతిపాదించుటకై వాగాదులకు వసిష్ఠత్వాదులు కలవని, ప్రతిపాదించబడినది. "అథ హేమా దేవతాః ప్రజాపతిమ్ పితరమేత్యాబ్రువన్" ఇత్యాది వచనములచే వాగాదీంద్రియములను వానితో సంబంధించిన వసిష్ఠత్వాది గుణములును శరీరములును, ఇవి యన్నియు ప్రాణాధీనములగుటచే ప్రాణము జ్యేష్ఠమని ప్రతిపాదించబడినది. కాని, వాగాదీంద్రియముల యందుండు వసిష్ఠత్వాది గుణములు ప్రాణసంబంధమైనవని చెప్పబడలేదు. ఇంతమాత్రముచే స్వరూపభేదము కలుగనేరదు. ఏలనన, వసిష్ఠత్వాది గుణములతో కూడిన వాగాదింద్రియవ్యాపారములు ప్రాణాధీనములని ఉపపాదించుట

చేతనే వాగాదీంద్రియములందలి వసిష్ఠత్వాది గుణములకు ప్రాణమే హేతుభూతమని సిద్ధించుచున్నది. ప్రాణము, వాగాదింద్రియములందుండు వసిష్ఠత్వాదిగుణములకు హేతువగుటయే కదా వాగాదీంద్రియగతములగు వసిష్ఠత్వాది గుణములతో సంబంధించి యుండును. కావున కౌషీతకీ ఉపనిషత్తున ప్రాణోపాసనము నందును ప్రాణము వసిష్ఠత్వాది గుణములతో కూడి యుండుట చేతనే జ్యేష్ఠమని అంగీకరించబడుచున్నది. కావున, కౌషీతకీ ఉపనిషత్తున చెప్పబడిన ప్రాణోపాసన, ఛాందోగ్య, బృహదారణ్యముల కన్న వేఱు కాదని తెలియుచున్నది.

## 333. జ్యైష్ఠ్య శ్రైష్ఠ్యాది సామ్యే క్వచన సమధికం భాతి వాసిష్ఠ్యపూర్వమ్

**333. జ్యైష్ఠ్య శ్రైష్ఠ్యాది సామ్యే క్వచన సమధికం భాతి వాసిష్ఠ్యపూర్వమ్**

**తేనేత్వం రూపభేదాత్ బహునిగమగతా భిద్యతాం ప్రాణవిద్యా|**

**మైవం, వాగాదితత్తద్గుణ పరవశతావర్ణనస్యా విశేషాత్**

**వాగాద్యైః స్వస్వధర్మోపచరణమకృతం తావతా స్యాన్న భేదః||**

జ్యైష్ఠ్య శ్రైష్ఠ్యాది సామ్యే- ఛాందోగ్య, బృహదారణ్యక, కౌషీతకీ బ్రాహ్మణములందు, జ్యైష్ఠ్య, శ్రైష్ఠ్యాది గుణముల వలన కూడిన ప్రాణోపాసన యందు సామ్యమున్ననూ,

క్వచన- ఛాందోగ్య, బృహదారణ్యకములందు,

వాసిష్ఠ్య పూర్వమ్ సమధికం భాతి- వసిష్ఠత్వాది గుణ సమూహము అధికముగా ప్రాణమునకు సంబంధించినది కాన్పడును.

తేన- అందువలన

ఇత్థం రూపభేదాత్- ఈ విధమైన రూపభేదమున్న కారణమున అనగా వసిష్ఠత్వాది గుణయుక్తమైన ప్రాణము ఒకచో ఉపాస్యమై, వేఱొకచో జ్యేష్ఠ, శ్రేష్ఠగుణకమైన ప్రాణము ఉపాస్యమగుట చేత

ప్రాణవిద్యాభిద్యతామ్- ప్రాణవిద్య భిన్నభిన్నమని పరిగణించ బడవలెనను

సందేహము కల్గిన

మైవమ్- అది అయుక్తము.

వాగాది తత్తద్గుణ పరవశతా వర్ణనస్య అవిశేషాత్- వాక్కు, నేత్రము, శ్రోత్రము, మనస్సు అను ఇంద్రియముల తమ తమ గుణములైన వసిష్ఠత్వ, ప్రతిష్ఠాత్వ, సంపత్వ, ఆయతనత్వాది రూపములైన గుణములను ఏ వ్యత్యాసమూ లేకనే

పరవశతాయాః- ప్రాణమునకు అధీనమగుట చేత ఈయబడినదను ప్రతిపాదనము సమానముగా ఉండుట చేత ఈ విద్యావిషయమున వేఱ్వేఱు విద్యలుగా భావించనక్కర లేదు.

వాగాద్యైః- వాక్కు మొదలైన ఇంద్రియములచే

స్వస్వ ధర్మోపచరణమ్- తమ తమ గుణములను ప్రాణమునకు అన్వయించుట "యదాహం వసిష్ఠాస్మి త్వమ్ తద్వసిష్ఠోసి" ఇత్యాది రూపముల వలన ప్రాణమునకు సంబంధించి సమర్పణమ చేయుట

అకృతమ్- కౌషీతకీశాఖ యందు చేయబడలేదు.

తావతా- అంత మాత్రము చేత,

భేదో న స్యాత్- ప్రాణవిద్య యందు రూపభేదమున్నట్లు చెప్పరాదు. ఆయా గుణములు ప్రాణమునకు సంబంధించినవియూ, ప్రాణమునకు అధీనమైనవియూ మూడు ఉపనిషత్తుల యందునూ సమానముగా నున్నట్లు పరిగణించవలెను.

ఛాందోగ్య, బృహదారణ్యక, కౌషీతకీ బ్రాహ్మణములందు, జ్యైష్ఠ్య, శ్రైష్ఠ్యాది గుణముల వలన కూడిన ప్రాణోపాసన యందు సామ్యమున్ననూ, ఛాందోగ్య, బృహదారణ్యకములందు,

వసిష్ఠత్వాది గుణ సమూహము అధికముగా ప్రాణమునకు సంబంధించినదిగా కాన్పడును.

అందువలన ఈ విధమైన రూపభేదమున్న కారణమున అనగా వసిష్ఠత్వాది గుణయుక్తమైన ప్రాణము ఒకచో ఉపాస్యమై, వేఱొకచో జ్యేష్ఠ, శ్రేష్ఠగుణకమైన ప్రాణము ఉపాస్యమగుట చేత

ప్రాణవిద్య భిన్నభిన్నమని(అనగా ఛాందోగ్య, బృహదారణ్యకములలో చెప్పబడిన విద్య కౌషీతకీ శాఖలో చెప్పబడిన దాని కన్న భిన్నమని) పరిగణించ బడవలెనను

సందేహము కల్గిన

అది అయుక్తము. వాక్కు, నేత్రము, శ్రోత్రము, మనస్సు అను ఇంద్రియముల తమ తమ గుణములైన వసిష్ఠత్వ, ప్రతిష్ఠాత్వ, సంపత్వ, ఆయతనత్వాది రూపములైన గుణములు ఏ వ్యత్యాసమూ లేకనే ప్రాణమునకు అధీనమగుట చేత కౌషీతకీలో కూడ వసిష్ఠత్వాది గుణములతోనున్న ప్రాణమే జ్యేష్ఠముగను, శ్రేష్ఠముగను ఉపాసిమపబడునను ప్రతిపాదనము సమానముగా ఉండుట చేత ఈ విద్యావిషయమున వాటిని వేఱ్వేఱు విద్యలుగా భావించనక్కర లేదు. వాక్కు మొదలైన ఇంద్రియములచే

తమ తమ గుణములను ప్రాణమునకు అన్వయించుట "యదాహం వసిష్ఠాస్మి త్వమ్ తద్వసిష్ఠోసి" ఇత్యాది రూపముల వలన ప్రాణమునకు సంబంధించి అధీనమై యుండుట

కౌషీతకీశాఖ యందు చెప్పబడలేదు.

అంత మాత్రము చేత,

ప్రాణవిద్య యందు రూపభేదమున్నట్లు చెప్పరాదు. ఆయా గుణములు ప్రాణమునకు సంబంధించినవియూ, ప్రాణమునకు అధీనమైనవియూనని మూడు ఉపనిషత్తుల యందునూ సమానముగా నున్నట్లు పరిగణించవలెను.

ఇంతటితో "సర్వాభేదాధికరణము" ముగిసినది.

## ||ఆనందాద్యధికరణము||3-3-4||

## ||సూ.|| ఆనందాదయః ప్రధానస్య||3-3-11||

ప్రధానస్య- (ముఖ్యముగా ఉపాసింపబడు) పరబ్రహ్మము యొక్క

ఆనందాదయః- ఆనందాది గుణములన్నియు

అభేదాత్- ఉపాస్యమగు పరబ్రహ్మమొక్కటియే అగుట చేత

(సర్వవిద్యలయందునూ అనుసంధింపతగినవి).

పరవిద్యలందంతటను ఉపాస్యవస్తువగు పరబ్రహ్మమొక్కటియే యగుటచే ఆనందాది స్వరూపనిరూపకగుణములు అన్ని విద్యలందును అనుసంధేయములు.

||సూ.|| ప్రియశిరస్త్వాద్యప్రాప్తిరుపచయాపచయౌ హి భేదే||3-3-12||

ప్రియశిరస్త్వాద్యప్రాప్తిః- (పరబ్రహ్మ స్వరూపనిరూపకములు కాని) తైత్తిరీయోక్తములగు ప్రియశిరస్త్వాది గుణములు, పరవిద్యల యందంతటను ప్రాప్తించవు. ఏలననిన,

భేదే- పరబ్రహ్మమునకు అవయవభేదము కలదేని,

ఉపచయాపచయౌ- వృద్ధిక్షయములు,

(బ్రహ్మమునకు కలుగునని చెప్పినట్లగును).

## ||సూ.|| ఇతరేత్వర్ధసామాన్యాత్|| 3-3-13||

అర్ధ సామాన్యాత్- ఉపాస్య వస్తువగు బ్రహ్మము యొక్క స్వరూపము అన్ని విద్యల యందును ఒక్కటియే యగుటచే,

ఇతరే తు- ప్రియశిరస్త్వాది గుణముల కన్న వేఱైన ఆనందాది గుణములు (అనుసంధేయములు).

ఉపాస్య వస్తువైన బ్రహ్మస్వరూపము పరవిద్యలందంతటను ఒక్కటియే కనుక, తన్నిరూపకములైన ఆనందాది గుణములు మాత్రమే వాటి యందంతటను అనుసంధేయములు.

## ||సూ. ||ఆధ్యానాయ ప్రయోజనాభావాత్|| 3-3-14||

ఆధ్యానాయ- (శ్రుతి యందు ప్రియశిరస్త్వాదులచే బ్రహ్మమును వర్ణించుట) ధ్యానోపయోగమునకై (ఏలననిన),

ప్రయోజనాభావాత్- అట్లు వర్ణించుటకు మఱియొక ప్రయోజనమేమియు లేనందున

శ్రుతి యందు బ్రహ్మమును ప్రియశిరస్త్వాది గుణములచే, (అనగా శిరఃపాదాదులచే రూపణము చేసి) వర్ణించుటకు మఱియొక ప్రయోజనమేమియూ లేదు కావున అట్లు వర్ణించుట ధ్యానమునకేనని తెలియవలెను.

## ||సూ.|| ఆత్మ శబ్దాచ్చ|| 3-3-15||

ఆత్మ శబ్దాత్ చ- శ్రుతి యందు ఆత్మ  శబ్దమును ప్రయోగించుట వలన కూడ (ప్రియశిరస్త్వాదులచే బ్రహ్మమును నిరూపించుట ధ్యానోపయోగమునకే)

శ్రుతి యందు "ఆత్మ" శబ్ద ప్రయోగము వలన కూడ బ్రహ్మమును ప్రియశిరస్త్వాదులచే నిరూపించుట ధ్యానోపయోగమునకని తెలియుచున్నది.

## ||సూ.||ఆత్మగృహీతిరితరవదుత్తరాత్||3-3-16||

ఇతరవత్- ఇతర శ్రుతులందు వలెనే

(ప్రకృతమున)

ఆత్మగృహీతిః- ఆత్మ శబ్ద ప్రయోగము

(పరమాత్మ వాచకముగనేనని)

ఉత్తరాత్- రాబోవు శ్రుతి వలన తెలియుచున్నది.

ఇతర శ్రుతులందు వలెనే ఇచ్చటను "ఆత్మ" శబ్దము పరమాత్మ వాచకముగనే గ్రహింపబడినట్లు రాబోవు శ్రుతి వలన (తెలియుచున్నది).

అనగా, "ఆత్మాऽనందమయః"

అను శ్రుతి వాక్యములో "ఆత్మ" శబ్దము పరమాత్మనే చెబుతుంది. "ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ స ఈక్షత లోకాన్ను సృజై(ఐ. 1-1-1) వంటి ఇతర వాక్యముల యందునూ ఆత్మ శబ్దము పరమాత్మనే సూచించుచున్నది. "సోऽకామయ బహుస్యామ్" (తై. ఆ. 6-2) అను ఉత్తరవాక్యమునుండి ఇది స్పష్టమగుచున్నది.

## ||సూ.|| అన్వయాదితి చేత్ స్యాదవధారణాత్||3-3-17||

అన్వయాత్- పూర్వవాక్యముల ఆత్మ శబ్దము ఆత్మలు కానివి యగు ప్రాణమయాదులతో సంబంధించినందున

ఉత్తరాత్- ఉత్తరవాక్యము నుండి

నిశ్చేతుమ్- ఆత్మ శబ్దార్థమును నిశ్చయించుట

న శక్యతే- శక్యము కాదు.)

ఇతి చేత్- ఇట్లన్నచో

స్యాత్- శక్యమగును. (ఏలనన)

అవధారణాత్- పూర్వవాక్యము చేత పరమాత్మ బుద్ధి నిశ్చయింపబడుట వలన

పూర్వ వాక్యములందు ఆత్మ శబ్దము ఆత్మలు కాని ప్రాణమయాదుల వంటి జడ పదార్థములను తెలుపుచుండగా, అది పరమాత్మ వాచకమని తరువాతి వాక్యము వలన నెట్లు నిర్ణయింపగలమనిన, పూర్వవాక్యము ఉపాసకుని మనస్సున పరమాత్మ బుద్ధిని స్థిరపరచుచున్నది.

**విషయము-**

ఛాందోగ్య, బృహదారణ్యకములలో మాత్రము చెప్పబడిన వసిష్ఠత్వము మొదలైన గుణములతో కూడినదిగా, అనుసంధించకున్న ప్రాణమునకు జ్యేష్ఠత్వము, శ్రేష్ఠత్వము అను గుణములను అనుసంధించుట కుదరదు కనుక, కౌషీతకీ ఉపనిషత్తులో ప్రాణవిద్యాప్రకరణమున వసిష్ఠత్వాదులు లేకపోయిననూ వాటిని కూడ అనుసంధించుకొన వలసినదేనని వెనుకటి అధికరణమున నిరూపించబడినది. అదే విధముగా, ఏ గుణములను తెలిసికొనక, బ్రహ్మస్వరూపము తెలిసికొనుట సాధ్యము కాదో ఆ బ్రహ్మస్వరూపనిరూపకగుణములను అన్ని బ్రహ్మవిద్యల యందునూ అనుసంధించవలెనని ఈ అధికరణమున నిరూపించబడుచున్నది.

**పూర్వపక్షము-**

1. ఇతర విద్యల యందు చెప్పబడిన గుణములను, ఆ గుణములు బోధించని విద్యలలో అనుసంధించ నక్కరలేదు. అట్లు కాక, ఇతర విద్యలలో బోధించబడు గుణములనన్నిటినీ అనుసంధించవలెనన్న, బ్రహ్మ గుణములు అనంతములు కనుక, అది సాధ్యము కాదు. అట్లు కాక, అనుసంధించెదమనిన, బ్రహ్మ గుణములకు అవధి చెప్పినట్లగును. కనుక, ఏ విద్యలో ఏయే గుణములు చెప్పబడినవో, ఆయా గుణములే ఆ విద్యల యందు అనుసంధేయములగును.

2. అట్లు అనుసంధించవలసి వచ్చినపుడు, బ్రహ్మ యొక్క గుణములని చెప్పబడు "ప్రియశిరస్త్వము" (ప్రియమును శిరస్సుగా కల్గి యుండుట- తై. ఆనం.) మున్నగు గుణములు కూడా అనుసంధేయములే యగును. ఇట్లు చెప్పిన బ్రహ్మమునకు వృద్ధి, క్షయాది హేయగుణములనంగీరించ వలసి వచ్చును. ఇదియును అయుక్తము.

3. అట్లు కాక, ప్రియశిరస్త్వాదులు గుణములు కాదని వాదించిన, అట్లు గుణములు కానిచో అవి ఉపనిషత్తుల యందు ఏల పేర్కొనబడినవి అని ప్రశ్న వచ్చును. కనుక, వాటిని కూడ బ్రహ్మ గుణములుగనే అంగీకరించవలసి యుండును. దీనికి, సమాధానముగా, లేని విషయమును ఒక ప్రయోజనమునకై రూపకల్పన చేయబడి యుండవచ్చును కదా(ఆత్మానం రథినం విద్ధి-కఠ. 1-3-3- అని ఆత్మను రథికుని ఇత్యాదిగా రూపకల్పన చేసినట్లు) యనిన, ఆ ఉదాహరణమున ఆత్మను రథికునిగా సామ్యము చూపి, చివరకు జీవాత్మ చేరవలసిన స్థానము పరమపదమని చూపబడినది. అనగా, ఆ మంత్రములలో ఇంద్రియములు, విషయములు, మనస్సు, జ్ఞానము, ఆత్మ, శరీరము, పరమపురుషుడు ఇత్యాదులలో ఒకదానికి మఱియొకటి ఎట్లు వశమై యుండునో తెలుపుటకు అట్లు రూపకల్పన చేయబడినది. కాని, "ప్రియశిరస్త్వము" ఇత్యాదులను బ్రహ్మ గుణములుగా రూపకల్పనచేయుటకు అట్టి ప్రయోజనమేమియునూ కాన్పడదు. కనుక, ప్రియశిరస్త్వాది గుణములను పరబ్రహ్మ గుణములుగా స్వీకరించనగును.

4. లేకున్నచో, ఆయా మంత్రములలో "ఆత్మా" అను శబ్దమునకు, పరమాత్మ బోధించబడుట లేదని అర్థము చెప్పుకొనవలసి యుండును. కాని, అదే ఆనందమయప్రకరణమున "సోऽకామయ బహుస్యామ్..." ఇత్యాది వాక్యముల వలన అచ్చట పరమాత్మయే చెప్పబడుచున్నట్లు తెలియుచున్నది.

కనుక, ఒక విద్యలో చెప్పబడిన బ్రహ్మ గుణములను మాత్రమే ఆ విద్యలో అనుసంధించవలెను తప్ప ఇతర విద్యలలో చెప్పబడిన గుణములను చేర్చుకొని అనుసంధించనావశ్యకత లేదు.

సిద్ధాంతము-

1. "ఆనందో బ్రహ్మ" (తై. భృ. 6) , "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" తై. ఆనందవల్లి) మొదలైన బ్రహ్మస్వరూపనిరూపక లక్షణములైన ఆనందత్వము, సత్యత్వము, జ్ఞానత్వము, అనంతత్వము, అమలత్వము అనే గుణములతో బ్రహ్మస్వరూపమును తెలిసికొనవలెను కనుక, ఈ స్వరూపనిరూపకగుణములు అన్ని పరవిద్యల యందునూ అనుసంధించవలసినవేనని స్పష్టమగుచున్నది.

2. ఇక ప్రియశిరస్త్వాది గుణములు అన్ని విద్యలయందును అనుసంధించవలసినవి కావు. ఏలనన, ఈ గుణములు ప్రత్యేకముగా బ్రహ్మోపాసనా సౌలభ్యమునకై చెప్పబడినవి తప్ప స్వరూపనిరూపకములు కావు. తై. ఆనందవల్లిలో, "బ్రహ్మవిదాప్నోతి ఫలమ్" బ్రహ్మమును

ఉపాసించినవాడు గొప్ప ఫలమును పొందు చున్నాడు అని చెప్పబడి, ఆ బ్రహ్మమును ప్రియము, మోదము వంటి అంశములుగా విభజించి, శిరస్సు, పార్శ్వములు, పుచ్ఛము మున్నగు రూపములు కల్పించబడి, ఉపదేశింపబడుచున్నది. అన్నమయకోశమునుండి, ఆనందమయ కోశము వరకు కూడ, ఈ విధముగా చెప్పబడినది. ఈ విధముగా చెప్పుటకు కారణము ఉపాసనాసౌలభ్యమునకు తప్ప, బ్రహ్మకు పరిమితులను, వృద్ధి, క్షయములను కల్పించుటకును కాజాలదు. లేకున్న, బ్రహ్మమునకు, పరిచ్ఛిన్నత వంటి హేయగుణములనాపాదించినట్లగును. కనుక, ఇట్టి గుణములు అన్ని విద్యలకు వర్తించవు.

3. బ్రహ్మనిరూపకగుణములైన ఆనందాదులు బ్రహ్మతో సమానముగా ఆవిర్భవించునవియే యగును. కనుక, అవి అన్ని విద్యల యందును అనుసంధేయములే యగును. నిరూపిత స్వరూపము గల బ్రహ్మములో కాన్పడు గాంభీర్య, ఔదార్య, ఐశ్వర్య, సౌకుమార్యాది గుణములు బ్రహ్మమునకు ఎప్పుడూ వర్తించునవియే అయినను, బ్రహ్మతో ప్రతి పర్యాయము ఆవిర్భవించి, ప్రకాశించవు. కనుక, వాటిని అన్ని పరవిద్యలలో అనుసంధించుకొనవలసిన ఆవశ్యకత లేదు.

4. తైత్తిరీయ ఆనందవల్లిలో "అన్యోఽంతర ఆత్మాఽఽనందమయః" అను వాక్యమునను "ఆత్మా ఇదమేక ఏవాగ్ర ఆసీత్..." అను వాక్యమునను ఆత్మ శబ్దము పరమాత్మనే బోధించుచున్నదనుట స్పష్టము. తరువాతి వాక్యములైన "బహుస్యామ్ ప్రజాయేయ" మున్నగు వాక్యములు ఈ విషయమునే చెప్పుచున్నవి.

## 334. నానాశబ్దాదిభేదాత్ ఇతి ఖలు భిదురామ్ వక్ష్యతి బ్రహ్మవిద్యామ్

**334. నానాశబ్దాదిభేదాత్ ఇతి ఖలు భిదురామ్ వక్ష్యతి బ్రహ్మవిద్యామ్**

**రూపం విద్యాంతరస్య ప్రకరణపఠితం నాన్యదన్యత్ర యోజ్యమ్।**

**తస్మాత్ సత్యత్వ పూర్వాస్తదితర గుణవత్ స్యుర్వ్యవస్థాపనీయాః**

**మైవం బ్రహ్మస్వరూపావగతిరిహ యతస్తద్ధి సర్వాస్వపేక్ష్యమ్॥**

నానాశబ్దాది భేదాత్ ఇతి- సూత్రకారులు "నానా శబ్దాది భేదాత్" అను సూత్రముచే

బ్రహ్మవిద్యాంభిదురాం వక్ష్యతి ఖలు- బ్రహ్మోపాసనము గుణభేద కారణమున భిన్నమని చెప్పెదరు.

అన్యత్ విద్యాంతరస్య ప్రకరణ పఠితం అన్యత్ర న యోజ్యమ్- ఆ కారణమున ఆయా ప్రకరణముల ప్రకటితమైన రూపము కన్న వేఱైనదానిని ఇంకొక ఉపాసనమునకు సంబంధించిన ప్రకరణమున చెప్పబడిన గుణసమూహములో చేర్చుకొనకూడదు.

తస్మాత్- కనుక

సత్యత్వ పూర్వాః- సత్యత్వ, జ్ఞానత్వ, ఆనందత్వ, అనంతత్వ, అమలత్వాది గుణములు

తదితర గుణవత్- ఇతర గుణముల వలె

వ్యవస్థాపనీయా స్యుః- ఎక్కడెక్కడ ఏయే గుణములు విధించబడినవియో అచ్చటనే వర్తింపజేయవలెను. ఉదాహరణమునకు సద్విద్య యందు చెప్పబడిన గుణములను అచ్చటనే అన్వయించుకొనవలెను. ఇతర గుణములను అచ్చట చేర్చుకొనరాదు. అని ఇట్లు సందేహించిన

మైవమ్- అది అయుక్తము.

ఇహ- ఈ శాస్త్రమున

బ్రహ్మస్వరూపావగతిః యతః- ఏ గుణములచే బ్రహ్మస్వరూపజ్ఞానము కల్గునో

తత్- ఆ గుణ

సమూహము

సర్వాసు అపేక్ష్యమ్ హి- అన్ని బ్రహ్మోపాసనల యందును ఆవశ్యకముగా అపేక్షితమై యండును.

లోకమున వస్తువుల గుణములు రెండు విధములు. అవి- స్వరూపనిరూపక ధర్మములు, నిరూపిత స్వరూప విశేషణములు. "యం వినా యత్ నోపపద్యతే" అని చెప్పబడినట్లు "ఏది లేకున్న ఆ వస్తువే లేకపోవునో, ఏది యుండుట వలన ఆ వస్తువునకు అస్తిత్వము సిద్ధించునో దానిని ఆ వస్తు "స్వరూపము" అని చెప్పెదరు. అందువలన, సకల బ్రహ్మోపాసనములందునూ బ్రహ్మత్వసిద్ధికై ఈ స్వరూపనిరూపక ధర్మములు ఆవశ్యకముగా అనుసంధించబడవలసి యుండును. ఆయా ప్రకరణములు పఠించడునపుడు ఆ గుణముల అనుసంధించబడవలెనని భావము. ఈ శ్లోకమున, ఈ విషయమే చెప్పబడుచున్నది.

సూత్రకారులు "నానా శబ్దాది భేదాత్" అను సూత్రముచే బ్రహ్మోపాసనములు గుణభేద కారణమున భిన్నమని చెప్పెదరు. (శబ్దాదిభేదాధికరణమున సద్విద్యాది బ్రహ్మవిద్యలన్నియు శబ్ద, అభ్యాస, సంఖ్యా, గుణ, ప్రక్రియా, నామ భేదముల వలన విధింపబడిన ఉపాసనలు భిన్నములు అని చెప్పబడినది.) ఆ కారణమున ఆయా ప్రకరణముల ప్రకటితమైన రూపము కన్న వేఱైనదానిని ఇంకొక ఉపాసనమునకు సంబంధించిన ప్రకరణమున చెప్పబడిన గుణసమూహములో చేర్చుకొనకూడదు. కనుక సత్యత్వ, జ్ఞానత్వ, ఆనందత్వ, అనంతత్వ, అమలత్వాది గుణములు కూడ ఇతర గుణముల వలెనే ఎక్కడెక్కడ ఏయే గుణములు విధించబడినవియో అచ్చటనే వర్తింపజేయవలెను. ఉదాహరణమునకు సద్విద్య యందు చెప్పబడిన గుణములను అచ్చటనే

అన్వయించుకొనవలెను. ఇతర గుణములను అచ్చట చేర్చుకొనరాదు. అని ఇట్లు సందేహించిన అది అయుక్తము. ఈ శాస్త్రమున, ఏ గుణములచే బ్రహ్మస్వరూపజ్ఞానము కల్గునో

ఆ గుణ సమూహము అన్ని బ్రహ్మోపాసనల యందును ఆవశ్యకముగా అపేక్షితమై యండును. అనగా పరబ్రహ్మస్వరూపనిరూపక గుణములు అన్ని విద్యల యందును వర్తించునని భావము.

## 335. సత్యత్వం విశ్వహేతౌ బహువిధ చిదచిద్విక్రియా జాలహానేః

**335. సత్యత్వం విశ్వహేతౌ బహువిధ చిదచిద్విక్రియా జాలహానేః**

**జ్ఞానత్వం జ్ఞాతృభావాత్ స్వరబహుళతయా స్వప్రకాశత్వతశ్చ|**

**త్రిద్వ్యేకాభిస్తు సర్వం ప్రమితమిహ పరిచ్ఛిత్తిభిః బ్రహ్మణోऽన్యత్**

**తస్యాऽనంత్యం వియోగాత్ తిసృభిరపి సదా నిర్మలానందధామ్నః||**

విశ్వహేతౌ- జగత్కారణభూతమైన బ్రహ్మవస్తువు నందు

బహువిధ చిదచిత్ విక్రియాజాలహానేః- బహుప్రకారమైన చేతనాచేతనములకు సంబంధించి కాన్పడు స్వరూపవికారమైనను, స్వభావవికారమైనను లేకపోవుట చేత

సత్యత్వమ్- సత్యము అను ధర్మము అన్వర్థమైనది.

జ్ఞాతృభావాత్ జ్ఞానత్వమ్- "జ్ఞానము" అను ధర్మము, బ్రహ్మవస్తువు వృద్ధి, క్షయము కాని జ్ఞానమునకు ఆశ్రయమగుట వలన, బ్రహ్మవస్తువునకు కల్గును. అనగా, అసంకుచితమైన జ్ఞానమును ధర్మముగా పొందుట వలన ఈ విశేషణము బ్రహ్మవస్తువునకు కల్గును.

స్వప్రకాశత్వతశ్చ- జ్ఞాన శబ్దమునకు అర్థమైన స్వప్రకాశము బ్రహ్మవస్తువునందు ఉండుట వలననూ

స్వరబహుళతయా చ- అర్థభేద, కల్పనలకు అనుగుణమైన ప్రత్యయముల భేదకారణమున స్వరభేదము కల్గుట వలన కారణము ఎచ్చట స్వరభేదము అంగీకృతమో అచ్చట "బహుళం ఛందసి" అని చెప్పబడుచున్నదో ఆ కారణము వలననూ

ఇహ- ఈ లోకమున

బ్రహ్మణః అన్యత్ సర్వం తు- బ్రహ్మము కన్న వేఱైన అన్ని వస్తువులూ

త్రిద్వ్యేకాభిః పరిచ్ఛిత్తిభిః ప్రమితమ్- మూడు పరిచ్ఛేదములనైనను అథవా రెండు పరిచ్ఛేదములనైననూ అథవా ఒక పరిచ్ఛేదమునందైనను పరిచ్ఛిన్నమై యుండును. (మూడు పరిచ్ఛేదములు దేశ, కాల, వస్తు పరిచ్ఛేదములు. రెండు పరిచ్ఛేదములచే పరిచ్ఛిన్నమై

యుండుట యనగా పరమాణు రూపమైన జీవాణుత్వముచే సకలవస్తువుల యందును అంతర్యామిగా లేకుండుట, ఒక పరిచ్ఛేదము, అనగా కాలము నిత్యమై విభువై అంతర్యామిగా నుండని వస్తు పరిచ్ఛిన్నమై యుండుట). ఈ కారణములచే

సదా నిర్మలానందధామ్నః- అన్ని కాలములందును దుఃఖసంబంధము లేక అపరిచ్ఛిన్నమై ఆనందమునకు ఆశ్రయమైన బ్రహ్మమునకు

తిసృభిరపి వియోగాత్- సకల దేశములకూ సంబంధించుట వలన అన్ని కాలములకూ సంబంధించుట వలన అన్ని వస్తువుల యందునూ అంతర్యామిగా నుండుట వలన దేశ, కాల, వస్తు పరిచ్ఛేదములు లేకుండా

ఆనంత్యమ్- అనంతత్వము సిద్ధించును.

ఈ శ్లోకమున బ్రహ్మమునకు స్వరూపనిరూపకములైన సత్య జ్ఞానాది ధర్మములు పరమాత్మకు పరమాత్మకు ఎట్లు ఎల్లప్పుడు వర్తించునో నిరూపించుచున్నారు.

జగత్కారణభూతమైన బ్రహ్మవస్తువు నందు బహుప్రకారమైన చేతనాచేతనములకు సంబంధించి కాన్పుడు స్వరూపవికారమైనను, స్వభావవికారమైనను లేకపోవుట చేత సత్యము అను ధర్మము అన్వర్థమైనది. బ్రహ్మవస్తువు వృద్ధి, క్షయము కాని జ్ఞానమునకు ఆశ్రయమగుట వలన, జ్ఞానము అను ధర్మము బ్రహ్మవస్తువునకు వర్తించును. అనగా, అసంకుచితమైన జ్ఞానమును ధర్మముగా పొందుట వలన ఈ విశేషణము బ్రహ్మవస్తువునకు చెల్లును.

జ్ఞాన శబ్దమునకు అర్థమైన స్వప్రకాశము బ్రహ్మవస్తువునందు ఉండుట వలననూ అర్థభేద, కల్పనలకు అనుగుణమైన ప్రత్యయముల భేదకారణమున స్వరభేదము కల్గుట వలన కారణము ఎచ్చట స్వరభేదము అంగీకృతమో అచ్చట "బహుళం ఛందసి" అని చెప్పబడుచున్నదో ఆ కారణము వలననూ,

ఈ లోకమున బ్రహ్మము కన్న వేఱైన అన్ని వస్తువులును

మూడు పరిచ్ఛేదములనైనను అథవా రెండు పరిచ్ఛేదములనైననూ అథవా ఒక పరిచ్ఛేదమునందైనను పరిచ్ఛిన్నమై యుండును. (మూడు పరిచ్ఛేదములు అనగా దేశ, కాల, వస్తు పరిచ్ఛేదములు. రెండు పరిచ్ఛేదములచే పరిచ్ఛిన్నమై యుండుట యనగా పరమాణు రూపమైన జీవాణుత్వముచే సకలవస్తువుల యందును అంతర్యామిగా లేకుండుట, ఒక పరిచ్ఛేదము, అనగా కాలము నిత్యమై విభువై అంతర్యామిగా నుండని వస్తు పరిచ్ఛిన్నమై యుండుట). ఈ కారణములచే అన్ని కాలములందును దుఃఖసంబంధము లేక అపరిచ్ఛిన్నమై ఆనందమునకు ఆశ్రయమైన బ్రహ్మమునకు

సకల దేశములకూ సంబంధించుట వలన అన్ని కాలములకూ సంబంధించుట వలన అన్ని వస్తువుల యందునూ అంతర్యామిగా నుండుట వలన దేశ, కాల, వస్తు పరిచ్ఛేదములు లేకుండా అనంతత్వము సిద్ధించును.

ఇట్లు పరబ్రహ్మమునకు సత్య, జ్ఞాన, అనంతత్వములు ఎల్లప్పుడూ వర్తించును.

## 336. ఉక్తం జన్మాదిసూత్రే నను నిఖిలజగద్ధేతుతా బ్రహ్మలక్ష్మ్యే

**336. ఉక్తం జన్మాదిసూత్రే నను నిఖిలజగద్ధేతుతా బ్రహ్మలక్ష్మ్యే**

**స్యాత్ తేనైవ స్వరూపావగతిరిహ ముధా సత్యతాదీతి చేన్న|**

**హేతూరీశస్య హేత్వంతరగత వివిధావద్యవర్గ ప్రసంగే**

**శంకారూఢే క్రమేణేతరవిభజనతః తస్య సాఫల్యసిద్ధేః||**

నను- ఇట్లు శంకించవచ్చును

జన్మాదిసూత్రే- "జన్మాద్యస్య యతః" అను బ్రహ్మసూత్రమునందు

నిఖిల జగద్ధేతుతా- సమస్తమైన జగత్కారణత్వరూపము

బ్రహ్మలక్ష్మ- బ్రహ్మలక్షణమని అనగా ఇతరవ్యావర్తకమైన అసాధారణధర్మమని

ఉక్తమ్- చెప్పబడినది.

తేన్యేవ- ఆ లక్షణము చేతనే

స్వరూపావగతిః స్యాత్- బ్రహ్మ స్వరూపజ్ఞానము కల్గును. అందువలన

ఇహ- ఇచ్చట

సత్యతాది ముధా ఇతిచేత్- సత్యత్వము మొదలైన వాటిని లక్షణమని చెప్పుట నిరర్థకమే కదా! అని సందేహించిన,

న- అది అట్లు కాదు.

హేతోరిశస్య- జగత్కారణభూతుడైన పరమాత్మ

హేత్వంతరగత వివిధావద్య వర్గ ప్రసంగే శంకారూఢే- లోకసిద్ధమైన భిన్నకారణముల యందు ఏ విధమైన దోషముల సమూహములు సంభవించుట యందు, అవి బ్రహ్మకునూ కల్గవచ్చునను సందేహము ప్రాప్తమైనచో అనగా అచేతనమునందు కాన్పడు స్వరూపవికారము మొదలైనవి,

అచేతనముతో కూడిన చేతనమునందు కాన్పడు స్వభావవికారము, నిత్యులందు వారికన్న అతిశయమైన స్వరూపగుణాదులు బ్రహ్మవస్తువునకు యుండవచ్చునను సందేహము ప్రాప్తమైనచో,

క్రమేణ- సత్యం జ్ఞానమనంతం" అను పదములచే క్రమముగా ఆయా దోషములకు విరోధి అయిన ఆకారములను చెప్పుట చేత

ఇతరవిభజనతః- ఇతర తత్త్వములైన చేతనాచేతనముల కన్న భిన్నమైన బ్రహ్మవస్తువును వ్యావర్తించుటచే

తస్య- ఆ సత్యత్వాదుల

సాఫల్యసిద్ధేః- సఫలత్వము సిద్ధించుటచే అట్టి సందేహములు కల్గుటకు అవకాశము లేదు.

సత్యమను పదము, నిరుపాధిక సత్తాహేతువై బ్రహ్మమును తెలుపును. అందువలన, వికారమును పొందు అచేతనము, మఱియు అచేతనముతో కూడి యున్న చేతనులు వ్యావర్తనము పొందెదరు. అసంకుచితమైన, జ్ఞానస్వరూపమును జ్ఞానస్వభావమును బ్రహ్మము కల్గియుండునని చెప్పబడుట చేత బద్ధచేతనుల వలననూ ముక్తుల వలననూ వ్యావృత్తి కల్గును. "అనంత" పదము దేశ, కాల, వస్తువుల పరిచ్చేదము లేకపోవుటను చెప్పి స్వరూపముచే గుణముల అనంతత్వమును తెల్పును. అందువలన, ఈ మూడును సార్థకముగా బ్రహ్మ లక్షణములని స్పష్టము.

"జన్మాద్యస్య యతః" అను బ్రహ్మసూత్రమునందు సమస్తమైన జగత్కారణత్వరూపము

బ్రహ్మలక్షణమని అనగా ఇతరవ్యావర్తకమైన అసాధారణధర్మమని చెప్పబడినది.

ఆ లక్షణము చేతనే బ్రహ్మ స్వరూపజ్ఞానము కల్గును. అందువలన

ఇచ్చుట సత్యత్వము మొదలైన వాటిని లక్షణమని చెప్పుట నిరర్థకమే కదా! అని సందేహించిన, అది అట్లు కాదు. జగత్కారణభూతుడైన పరమాత్మ లోకసిద్ధమైన భిన్నకారణముల యందు ఏ విధమైన దోషములును సంభవించుట యందు, అవి బ్రహ్మకునూ కల్గవచ్చునను సందేహము ప్రాప్తమైనచో అనగా అచేతనమునందు కాన్పడు స్వరూపవికారము మొదలైనవి, అచేతనముతో కూడిన చేతనమునందు కాన్పడు స్వభావవికారము, నిత్యులందు వారికన్న అతిశయమైన స్వరూపగుణాదులు బ్రహ్మవస్తువునకు యుండవచ్చునను సందేహము ప్రాప్తమైనచో,

"సత్యం జ్ఞానమనంతం" అను పదములచే క్రమముగా ఆయా దోషములకు విరోధి అయిన ఆకారములను చెప్పుట చేత ఇతర తత్త్వములైన చేతనాచేతనముల కన్న భిన్నమైన బ్రహ్మవస్తువును వ్యావర్తించుటచే

ఆ సత్యత్వాదుల

సఫలత్వము సిద్ధించుటచే అట్టి సందేహములు కల్గుటకు అవకాశము లేదు. కనుక, జగత్కారణత్వమే కాక, సత్య, జ్ఞాన, అనంతత్వములు కూడ పరమాత్మకు స్వరూపనిరూపక ధర్మములే యగును.

## 337. నన్వాధ్యానం ప్రియాద్యైరపి భవతి శిరః పక్ష పుచ్ఛాదిరూపైః

**337. నన్వాధ్యానం ప్రియాద్యైరపి భవతి శిరః పక్ష పుచ్ఛాదిరూపైః**

**బాఢం తత్ర ప్రియాద్యైః తదవగతిరతస్తే తు సర్వానువృత్తాః।**

**పుచ్ఛాద్యంశో నిరంశే నభవతి నచ తద్దృష్టిరుత్కృష్టతత్త్వే**

**తస్మాత్ చిత్యాగ్నిరూప క్రమవదిహ కృతం రూపణం బ్రహ్మణిస్యాత్॥**

నను- ఇట్లు శంకించవచ్చును.

శిరః పక్ష పుచ్ఛాదిరూపైః- శిరస్సు, కుడి ఎడమ పక్షములు, పుచ్ఛము మొదలైన రూపములచే ప్రతిపాదితమైన

ప్రియాద్యైరపి- ప్రియ, మోద, ప్రమోద, ఆనందాది రూపములచే

అధ్యానమ్- బ్రహ్మవస్తువు యొక్క అనుధ్యానము

భవతి ఖలు- కల్గును. అందువలన, ప్రియశిరస్త్వాదులు బ్రహ్మము గూర్చి నియతమైన అనుసంధానమునకు అగును.

బాఢమ్- అట్లయినను, దాని

యందు అంగీకృతమైన అంశము ఇట్లుండును.

తత్ర- మీరు చెప్పిన ప్రియశిరస్త్వాది విషయముల నుండి

సర్వానువృత్తాః- సత్యత్వాదుల బోలు బ్రహ్మస్వరూపజ్ఞానము కల్గును.

అతః- ఈ కారణము వలన

తే తు- ఆ ఆనందాదులే

సర్వానువృత్తాః- సకల ఉపాసనములందునూ స్వరూపమును తెలుపు కారణము వలన చేర్చుకొనవలెను.

పుచ్ఛాద్యంశో నిరంశే న భవతి- పుచ్ఛ, శిరస్సు, పక్షాది అంశములు అంశరహితమైన బ్రహ్మ యందు యుండుట సంభవము కాదు.

ఉత్కృష్ట తత్త్వే తద్దృష్టిశ్చ న- ఉత్కృష్టమైన బ్రహ్మము నందు అపకృష్టమైన శిరస్సు మొదలైన వాటి దృష్టి ఎచ్చటనూ సంభవించదు.

తస్మాత్- ఆ కారణముచే

చిత్యాగ్ని రూప క్రమవత్- "మనసా అధీయంత, మనసా అచీయంత, మనస్యేషుగ్రహా అగృహ్యంత, మనసా అస్తువంత" అను మొదలైనవాటిచే చేయబడు మానసికమైన కల్పనాక్రమము వలె దీనిని తెలియవలెను.

ఇహ- తైత్తిరీయోపనిషత్తు నందలి ఆనందమయ విద్యా ప్రకరణముననూ

బ్రహ్మణి- పరమాత్మ యందు

రూపణమ్ కృతం స్యాత్- బుద్ధికి గోచరమగుటకు శిరస్సు మొదలైన రూపమున కల్పించబడినవి.

ఈ శ్లోకమున, ప్రియశిరస్త్వాది గుణములను కాక ఆనందాదిగుణములనే ఏల పరబ్రహ్మ స్వరూపనిరూపకములుగా పరిగణించవలెనో తెలియఁజేయుచున్నారు.

"శిరస్సు, కుడి ఎడమ పక్షములు, పుచ్ఛము మొదలైన రూపములచే ప్రతిపాదితమైన ప్రియ, మోద, ప్రమోద, ఆనందాది రూపములచే బ్రహ్మవస్తువు యొక్క అనుధ్యానము

కల్గును. అందువలన, ప్రియశిరస్త్వాదులచే బ్రహ్మము గూర్చి నియతమైన అనుసంధానము కలుగును". అని మీరు భావించిననూ,

మీరు చెప్పిన ప్రియశిరస్త్వాది విషయముల యందలి ప్రియ, మోద, ఆమోద, ఆనందాదుల వలన సత్యత్వాదుల వంటి బ్రహ్మస్వరూపజ్ఞానము కల్గును.

ఈ కారణము వలన

ఆ ఆనందాదులే

సకల ఉపాసనములందునూ స్వరూపమును తెలుపు కారణముగా గ్రహించవలెను.

పుచ్ఛ, శిరస్సు, పక్షాది అంశములు అంశరహితమైన బ్రహ్మ యందు యుండుట సంభవము కాదు. ఉత్కృష్టమైన బ్రహ్మము నందు అపకృష్టమైన శిరస్సు మొదలైన వాటి దృష్టి ఎచ్చటనూ సంభవించదు.

ఆ కారణముచే "మనసా అధీయంత, మనసా అచీయంత, మనస్యేషుగ్రహా అగృహ్యంత, మనసా అస్తువంత" అను మొదలైనవాటిచే చేయబడు మానసికమైన కల్పనాక్రమము వలె దీనిని తెలియవలెను.

తైత్తిరీయోపనిషత్తు నందలి ఆనందమయ విద్యా ప్రకరణముననూ

పరమాత్మ యందు బుద్ధికి గోచరమగుటకునై శిరస్సు మొదలైన రూపమున కల్పించబడినవి.

## 338. ఆనందత్వప్రధానం కచితదిహ విదుః సౌత్రమానందశబ్దమ్

**338. ఆనందత్వప్రధానం కచితదిహ విదుః సౌత్రమానందశబ్దమ్**

**ధర్మానందాభిధానం తదుభయవచనం వేతి పశ్యంతి కేచిత్|**

**జ్ఞానోక్తౌ చైతదేవం తదితరసమతా యావతా స్యాన్న శంక్యా**

**తావద్ధర్మానువృత్తిః బహుభజనపదే బ్రహ్మణి స్థాప్యతేऽత్ర||**

కతిచిత్- కొందరిచే

ఇహ- ఈ ప్రకరణమున

సౌత్రం ఆనందశబ్దమ్- "ఆనందాదయః ప్రధానస్య" అను సూత్రమున వచ్చు ఆనందశబ్దము

ఆనందత్వప్రధానమ్- భావప్రధానముగా స్వరూపగతమైన ఆనందరూపత్వ ఫలమైనదని

విదుః- తెలుపబడినది.

కేచిత్- మరి కొంతమంది

ధర్మానందాభిధానమ్- "తద్గుణసారత్వాత్" అను న్యాయముననుసరించి, ధర్మము అథవా గుణమైన ఆనందమును చెప్పుచున్నదని చెప్పెదరు. అథవా

తదుభయ వచనం వా ఇతి పశ్యం- ఆనందత్వము మఱియు ఆనందిత్వము అను రెండు విధములుగను కల్పించబడును.

అనగా ఆనందస్వరూపమై ఆనందమను ధర్మమును పొందినదని అభిప్రాయము. ఈ రెండవ పక్షమున కూడ

ఏతత్- జ్ఞానస్వరూపము మఱియు జ్ఞానధర్మత్వము అని

ఏవమ్- పైన చెప్పబడిన విధముగనే చెప్పబడును.

తదితర సమతా యావతా న శంక్యాస్యాత్- బ్రహ్మస్వరూపము యొక్క ప్రతిపత్తి యొక్క సందర్భమున బ్రహ్మ వ్యతిరిక్తమైన పదార్థముతో సమత్వము ఏ విశేషణము వలన కలుగదో అంత వరకూ

తావత్ ధర్మానువృత్తిః బహుభజనపదే- అన్ని బ్రహ్మవిద్యల యందు వేద్యమైన బ్రహ్మ యందు జ్ఞానపు ధర్మత్వము స్థాపించబడును. సత్యత్వ, జ్ఞానత్వ, ఆనందత్వ, అనంతత్వ, అమలత్వాది రూపములు భాష్యమున చెప్పబడినవి. కాని, జ్ఞానానందశబ్దములకు ఉభయార్థములు ఆచార్యాభిమతమని కాన్పడును. అందువలన ఇచ్చట అర్థవిరోధమేమియునూ లేదు.

ఈ శ్లోకమున, ఇచ్చట చెప్పబడిన, ఆనందాదులు, బ్రహ్మ స్వరూపమా లేక బ్రహ్మ గుణమా అను విషయము విచారింబడుచున్నది.

కొందరిచే ఈ ప్రకరణమున "ఆనందాదయః ప్రధానస్య" అను సూత్రమున వచ్చు ఆనందశబ్దము భావప్రధానముగా స్వరూపగతమైన ఆనందరూపత్వ ఫలమైనదని తెలుపబడినది.

మరి కొంతమంది "తద్గుణసారత్వాత్" అను న్యాయముననుసరించి, ధర్మము అథవా గుణమైన ఆనందమును చెప్పుచున్నదని చెప్పెదరు. అథవా ఆనందత్వము మఱియు ఆనందిత్వము అను రెండు విధములుగను భావించపచ్చును.

అనగా ఆనందస్వరూపమై ఆనందమను ధర్మమును పొందినదని అభిప్రాయము. ఈ రెండవ పక్షమున కూడ

జ్ఞానస్వరూపము మఱియు జ్ఞానధర్మత్వము అని

పైన చెప్పబడిన విధముగనే చెప్పబడును. బ్రహ్మస్వరూపము యొక్క ప్రతిపత్తి యొక్క సందర్భమున బ్రహ్మ వ్యతిరిక్తమైన పదార్థముతో సమత్వము ఏ విశేషణము వలన కలుగదో అంత వరకూ అన్ని బ్రహ్మవిద్యల యందు వేద్యమైన బ్రహ్మ యందు జ్ఞానము యొక్క ధర్మత్వము స్థాపించబడును. సత్యత్వ, జ్ఞానత్వ, ఆనందత్వ, అనంతత్వ, అమలత్వాది రూపములు శ్రీభాష్యమున చెప్పబడినవి. కాని, జ్ఞానానందశబ్దములకు ఉభయార్థములుగా ఆచార్యాభిమతమని కాన్పడును. అందువలన ఇచ్చట అర్థవిరోధమేమియునూ లేదు.

ఇంతటితో ఆనందాద్యధికరణము ముగిసినది.

(తైత్తిరీయోపనిషత్ లో బ్రహ్మానందవల్లిలో "బ్రహ్మవిదాప్నోతి పరమ్" అని, బ్రహ్మమును తెలిసికొనిన వాడు పరమపదమును పొందునని చెప్పబడి, ఆ బ్రహ్మమనగా తెలియఁజెప్పుటకు "సత్యమ్ జ్ఞానమనంతమ్ బ్రహ్మ" యని, బ్రహ్మస్వరూపమను నిర్వచించబడుతుంది. ఈ సందర్భమున, సృష్టిక్రమమును, పురుషుని చెప్పబడి, అదే సందర్భమున అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయకోశములు ప్రస్తావించబడును. ఇందు ఉపనిషత్తు ఈ ప్రతి కోశమును పక్షి ఆకారమున రూపకల్పన చేసి, పక్షికి తల, రెండు పక్షములు, ఆత్మభాగమైన మొండెము, పుచ్ఛ(తోక) భాగము ఉన్నట్లే, ప్రతి కోశమును ఈ 5 భాగములతో రూపకల్పన చేయబడును. ఇందులో బ్రహ్మ స్వరూపముగా చెప్పబడు "ఆనందమయకోశము" నకు కూడ, ప్రియము శిరస్సు, మోద, ప్రమోదములు పక్షములు, ఆనందము ఆత్మ, బ్రహ్మ పుచ్ఛము అని రూపకల్పన చేయబడును. ఈ విధమైన చిత్రీకరణ ధ్యానసౌలభ్యమునకు తప్ప, పరబ్రహ్మమునకు శరీరమున్నదనియూ, అందు అంశములు లేదా అవయవములుగా శిరస్సు, పుచ్ఛము ఇత్యాదులున్నవనియూ అర్థము చేసికొని,

పరబ్రహ్మోపాసనలన్నిటి యందు బ్రహ్మ శిరస్సు, పుచ్ఛము ఇత్యాదులు కల్గి యుండునని భావించరాదు. పరబ్రహ్మము యొక్క స్వరూపనిరూపకధర్మములైన ఆనంద, అమలత్వ, సత్య, జ్ఞాన, అనంతత్వములే అన్నిబ్రహ్మవిద్యల యందును వర్తించునని తెలియవలెను, కాని ప్రియమను బ్రహ్మశిరస్సు వంటి గుణములు ప్రత్యేకముగా చెప్పబడిన ఆ సందర్భమున తప్ప ఇతర సందర్భములలో చేర్చుకొనరాదు. అట్లుగాక, పరబ్రహ్మమునకు ఇట్లు అవయవములు, శరీరము ఇత్యాదులు వర్తింపజేసిన, అఖిలహేయప్రత్యనీకుడైన పరబ్రహ్మమునకు పరిమితి, ఆద్యంతములు ఇత్యాది దోషములు సంభవింపజేసినట్లగును. ఈ విషయమే ఈ అధికరణమున వివరించబడుచున్నది.)

## ||కార్యాఖ్యానాధికరణము||3-3-5||

## ||సూ.|| కార్యాఖ్యానాదపూర్వమ్||3-3-18||

కార్యాఖ్యానాత్- అప్రాప్తమైన దానిని చెప్పుటయే శాస్త్రమునకు సహజము కనుక

(ఇహ- ఇచ్చట)

అపూర్వమ్- అప్రాప్తమైనది (ఉదకము ప్రాణమునకు వస్త్రముగా అనుసంధానమేనని

విధీయతే- విధింపబడుచున్నది).

ప్రమాణాంతరములచే తెలియని విషయమును తెలియజేయుటచే కదా వేదములు సార్థకములగుచున్నవి. కావున, ఇచట ఇంతకు ముందు ప్రాప్తము కానిదగు ఉదకములు ప్రాణమునకు వస్త్రమను అనుసంధానము విధింపబడుచున్నది.

**విషయము/ సంశయము-**

సర్వాభేదాధికరణములో చెప్పబడినట్లు, ఛాందోగ్య, బృహదారణ్యకములలో, ప్రాణము ఉపాస్యముగా చెప్పబడి, ప్రాణమునకు వస్త్రముగా "ఉదకము" చెప్పబడుచున్నది. ఛాందోగ్యమున, "స హోవాచ కిమ్ మే వాసో భవిష్యతీత్యాప ఇతి హోచుః ...."('నాకు ఏది వస్త్రమగును' అని ముఖ్యప్రాణము ప్రశ్నించిన, ఉదకమే నని మిగిలిన ఇంద్రియములు సమాధానము చెప్పినవి). (కనుకనే, ఆహారమునకు ముందుగను, తరువాతను కూడ ఆచనము చేసి ఉదకమును స్వీకరించెదము. )

బృహదారణ్యకమున కూడ "కిమ్ మే వాసః", (నాకు వస్త్రము ఏది) అను ప్రశ్నకు "అపో వాసః" అని సమాధానము చెప్పబడినది.

"తద్విద్వాంసశ్శ్రోత్రియా అశిష్యన్త ఆచామన్త్యశిత్వాచ ఆచామన్త్యేతమేవ తదనమనగ్నం కుర్వన్తో మన్యన్తే"(బృ. 8-1-14) అనగా, "దాని వలన అంగములతో నున్న వేదములను అధ్యయనము చేసిన జ్ఞానులు ఆహారము స్వీకరించుటకు ముందు, తరువాత ఆచనము చేయుదురు" అని అర్థము. ఇచ్చట, ఆచనము ప్రత్యేక విధిగా చెప్పబడినదియా, లేక ప్రాణమునకు వస్త్రముగా ఉదకము అనుసంధింపబడవలెనని విధించబడినదియా యని సంశయము.

**పూర్వపక్షము-**

"అశిష్యన్నాచామేత్ అశిత్వా చాచామేత్" అని ఆచమన విషయమున "చేయవలెను" అని విధి లిజ్ ప్రత్యయము కాన్పడుచున్నది. "ఏతమేవ తదనమనగ్నమ్ కురుతే" అని ఉదకమునకు వస్త్రముగా భావించుట అను అనుసంధానములో విధిప్రత్యయము లేదు. కనుక, "ఆచామేత్" అను విధి లిజ్ ప్రత్యయబలము వలన ప్రాణవిద్యకు అంగముగా మఱి యొక ఆచమనము ఇచ్చట విధించబడినది తప్ప, ప్రాణమునకు వస్త్రముగా విధింపబడలేదు.

**సిద్ధాంతము-**

ఇచ్చట, "ప్రాణమునకు ఆచమనము చేయు ఉదకము వస్త్రమైనది." అను అనుసంధానమే విధించబడుచున్నది. కార్యమనబడు అప్రాప్తమైన వస్తువును విధించుటయే శాస్త్రశబ్ధమునకు స్వభావమగుటచే, ప్రాణమునకు ఉదకము వస్త్రముగా అనుసంధించబడవలెనని తెలియుచున్నది. భుజించుటకు ముందు, తరువాత కూడ ఆచమనము చేయవలెనని స్మృతి వలననూ ఆచారము వలననూ ఇది వరకు సిద్ధించినవియే. శాస్త్రము వెనుక సిద్ధించని అర్థమునే, విధించు స్వభావము కలది. కనుక, "ఆచమనము చేయు నీరు ప్రాణమునకు వస్త్రమైనది" అని అనుసంధించుటయే ఇచ్చట విధించబడుచున్నది అని గ్రహించవలెను. కనుకనే, ఛాందోగ్యమున, "తస్మాద్వా ఏతదశిష్యన్తః పురస్తాచ్చోపరిష్టాచ్చాద్భిః పరిదధతి" (ఛాం. 5-2-2) "ఉదకము ప్రాణమునకు వస్త్రముగా నుండుట వలననే ఆహారమును భుజించువారు ముందు, తరువాత కూడ ప్రాణమునకు నీటితో వస్త్రమును ధరింపఁజేయు చున్నారు" అని చెప్పబడినది. కనుక, ఆచమనము చేయబడు నీరు ప్రాణమునకు వస్త్రముగనే అనుసంధేయము.

### 339. ఆచామేదిత్య పూర్వాచమనమిహ విధేః ప్రాణవిద్యావతః స్యాత్

## 339. ఆచామేదిత్య పూర్వాచమనమిహ విధేః ప్రాణవిద్యావతః స్యాత్

## మైవం స్మృత్యాదిసిద్ధేః పరమనువిహితా ప్రాణవాస్తస్త్వదృష్టిః|

# భుంజీతేత్యాదినీత్యా విధిరపి ఘటతే ప్రాప్తధాత్వర్థనిష్ఠః

# ప్రాగుక్తా ప్రాణవిద్యా తదిదమవసరే చింతితం త్వంగమస్యాః||

ఇహ- ప్రాణవిద్యా ప్రకరణమున

ప్రాణవిద్యావతః- ప్రాణవిద్యానిష్ఠునకు

ఆచామేత్ ఇతి విధేః- "అశిష్యన్ ఆచామేత్" అను విధి యుండుట వలన స్మృత్యాచారముచే ప్రాప్తమైన ఆచమనము కన్ననూ, భిన్నమైన

అపూర్వాచమనమ్- మొదట ఒక ఆచమనము

స్యాత్- చేయవలయును అని అర్థము

మైవమ్- ఇట్లు సందేహించరాదు.

స్మృత్యాదిసిద్ధేః- భోజనమునకు అంగముగా ఆచనమును స్మృతుల యందు చెప్పబడుట సిద్ధమైన కారణమనను, మఱియొక ఆచనమును విధించుట పొందని కారణమునను

పరమనువిహితా ప్రాణవాసస్త్వదృష్టిః- ఆచమనము చేసిన జలమున ప్రాణమునకు వస్త్రమని అనుసంధించుట ఇచ్చట విధించబడినది.

భుంజీతేత్యాది నీత్యా- "స్నాత్వా భుంజీత" మున్నగు విధుల యందు స్నానమునకు విధి ఎట్లు విధించబడినదో అట్లే

ప్రాప్త ధాత్వర్థ నిష్ఠోऽపి- ప్రాప్తమైన విధిక్రియాపదము ఎట్లు అన్వయించునో అట్లే

విధిర్ఘటితే- అనుసంధానపరమైన అర్థమున విధియు సంభవించును. అట్లే

ఆచామేత్- "ఆచామేత్" అను క్రియాపదము యొక్క అర్థము ఆచమన జలమునందు ప్రాణవాసస్త్యము అనుసంధించబడినది.

ప్రాణవిద్యాప్రాగుక్తా- మొదటనే ప్రాణవిద్య ప్రతిపాదించబడినది.

అస్యాస్తదిదమంగం తు- ఆ ప్రాణవిద్యకు అంగమైన ఆచనీయమైన తీర్థమునందు వస్త్రానుసంధానరూపమైన అంగము

అవసరే చింతితమ్- ఈ సందర్భమున విచారము చేయబడినది. అందువలన, ఈ అధికరణము ఉపపన్నమైనది.

ప్రాణవిద్యా ప్రకరణమున

ప్రాణవిద్యానిష్ఠునకు

"అశిష్యన్ ఆచామేత్" అను విధి యుండుట వలన స్మృత్యాచారముచే ప్రాప్తమైన ఆచమనము కన్ననూ, భిన్నమైన మొదట  ఒక ఆచమనము చేయవలయును అని అర్థము" అని ఇట్లు సందేహించరాదు. భోజనమునకు అంగముగా ఆచనము స్మృతుల యందు చెప్పబడుట సిద్ధమైన కారణమనను, మఱియొక ఆచనమును విధించని కారణమునను

ఆచమనము చేసిన జలమున ప్రాణమునకు వస్త్రమని అనుసంధించుటయే ఇచ్చట విధించబడినది.

"స్నాత్వా భుంజీత" మున్నగు విధుల యందు స్నానమునకు విధి ఎట్లు విధించబడినదో, అట్లే ప్రాప్తమైన విధిక్రియాపదము  అన్వయించునట్లే

అనుసంధానపరమైన అర్థమున విధియు సంభవించును. అట్లే

"ఆచామేత్" అను క్రియాపదము ద్వారా ఆచమన జలమునందు ప్రాణవాసస్త్వము అనుసంధించబడినది.

మొదటనే ప్రాణవిద్య ప్రతిపాదించబడినది.

ఆ ప్రాణవిద్యకు అంగమైన ఆచనీయమైన తీర్థమునందు వస్త్రానుసంధానరూపమైన అంగము ఈ సందర్భమున విచారించబడుచున్నది. అందువలన, ఈ అధికరణము ఉపపన్నమైనది.

## 340. ఆదావంతే చ వాసః పరిధిరభిహితో మన్యతిశ్చాత్ర దృష్ట్యై

**340. ఆదావంతే చ వాసః పరిధిరభిహితో మన్యతిశ్చాత్ర దృష్ట్యై**

**సా చారాధ్యప్రియార్థా స్తుతిరిహ న భవేత్ గత్యలాభాభినంద్యా|**

**యుక్తశ్చాపూర్వభావాత్ పరిదధతిగిరా తద్విధానాభిసంధిః**

**ప్రాణశ్చారాధనీయః పరిహితవసనో యుజ్యతే సద్భిరద్భిః||**

అధికరణార్థము వెనుక శ్లోకమున చెప్పబడిననూ దానిని ఇంకనూ విశదపరచుటకు ఉక్తానుక్తమైన కారణవిశేషములు చేర్చబడి ఈ శ్లోకము అనుగ్రహించబడినది. ఉపక్రమోపసంహారముల యందు, వస్త్రమును ప్రాణమునకు వర్తింపజేయుట ఒక కారణము. అది ఇచ్చట వివరించబడుచున్నది. ఇచ్చట "మన్యతి" అను శబ్దప్రయోగము కలదు. ఇది దృష్టి విధి అనునది తెలుపబడినది.

అత్ర- ఈ విద్యాప్రకరణమున

ఆదౌ అంతే చ వాసః పరిధిః అభిహితః- "కిమ్ మే వాసః భవిష్యతి ఇతి ఆప ఇతి హోచుః" అని ఉపక్రమమునందును, "తస్మాద్వా ఏతత్ ఆశిష్యంతః పురస్తాత్ చ ఉపరిష్టాచ్చ అద్భిః పరిదధతి" అని ఉపసంహారముననూ వస్త్రమును అనుసంధించవలెనని చెప్పి

మన్యతిశ్చ- "ఏతమేవ తదనం అనగ్నన్ కుర్వంతో మన్యంతే" అని దృష్టివిధి ఇచ్చట చెప్పబడినది.

సా చ- ఆచమనీయమైన జలమున ప్రాణవాసస్త్వదృష్టి యైననూ

ఆరాధ్యప్రియార్థా- ఆచమనీయము ఎట్లు ఆరాధ్యదేవత ప్రీత్యర్థమో అట్లే ఆరాధ్యమైన ప్రాణదేవత ప్రీత్యర్థమని తెలియవలెను.

గత్యలాభాభినంద్యా- గత్యంతర లాభము లేని స్థలమున

స్తుతిరిహ న భవేత్- గ్రాహ్యమైన స్తుతి అప్రాప్తమైన అర్థసంభవము కల్గిన ఈ ప్రకరణమున స్తుతి కాజాలదు.

పరిదధతి గిరా- "అద్భిః పరిదధతి" అను వచనము వలన

అపూర్వభావాత్- మొదట తెలియకనే యున్నట్టి జలమున వస్త్రత్వానుసంధాన రూపమైన అర్థము ఇచ్చట యుండుట వలన

తద్విధానాభిసంధిశ్చ యుక్తః- జలమున ప్రాణవాసస్త్వానుసంధానమును విధించు అభిప్రాయము ప్రకృత ప్రకరణముననుసరించి యుక్తమే యగును.

అద్భిః ఆరాధనీయః- ఉపాసనానిష్ఠులచే పూజనీయమైన ప్రాణము

అద్భిః- ఆచమనీయమైన జలముచే

పరిహిత వసనః- వస్త్రమును కల్గునట్లు చేసి

యుజ్యతే- ఆరాధించుట యుక్తమైనదియే యగును.

ఆరాధ్యమైన ప్రాణదేవతకు వస్త్రప్రదానము చేయుట ప్రధానమైన అంగమని భావము.

ఈ విద్యాప్రకరణమున

"కిమ్ మే వాసః భవిష్యతి ఇతి ఆప ఇతి హోచుః" అని ఉపక్రమమునందును, "తస్మాద్వా ఏతత్ ఆశిష్యంతః పురస్తాత్ చ ఉపరిష్టాచ్చ అద్భిః పరిదధతి" అని ఉపసంహారముననూ వస్త్రమును అనుసంధించవలెనని చెప్పి

"ఏతమేవ తదనం అనగ్నన్ కుర్వంతో మన్యంతే" అని దృష్టివిధి ఇచ్చట చెప్పబడినది.

ఆచమనీయమైన జలమున ప్రాణవాసస్త్వదృష్టితో ఆచమనీయము ఎట్లు ఆరాధ్యదేవత ప్రీత్యర్థమో అట్లే ఆరాధ్యమైన ప్రాణదేవత ప్రీత్యర్థమని కూడ తెలియవలెను.

గత్యంతర లాభము లేని స్థలమున గ్రాహ్యమైన స్తుతి, అప్రాప్తమైన అర్థసంభవము కల్గిన ఈ ప్రకరణమున స్తుతి కాజాలదు. "అద్భిః పరిదధతి" అను వచనము వలన మొదట తెలియకనే యున్నట్టి జలమున వస్త్రత్వానుసంధాన రూపమైన అర్థము ఇచ్చట యుండుట వలన జలమున ప్రాణవాసస్త్వానుసంధానమును విధించు అభిప్రాయము ప్రకృత ప్రకరణముననుసరించి యుక్తమే యగును. ఈ విధముగా ఉపాసనానిష్ఠులచే పూజనీయమైన ప్రాణము

ఆచమనీయమైన జలముచే

వస్త్రమును కల్గునట్లు చేసి ఆరాధించుట యుక్తమైనదియే యగును.

ఆరాధ్యమైన ప్రాణదేవతకు వస్త్రప్రదానము చేయుట ప్రధానమైన అంగమని భావమని ఇచ్చట నిష్కర్షించబడుచున్నది.

ఇంతటితో "కార్యాఖ్యానాధికరణము" ముగిసినది.

## ||సమానాధికరణము||3-3-6||

## ||సూ.|| సమాన ఏవం చాభేదాత్||3-3-19||

సమానే ఏవమ్- అగ్ని రహస్యమునను, బృహదారణ్యకమునను మనోమయత్వాది గుణములు సమానమగుట చేతను,

అభేదాత్- తక్కినవశిత్వాదులు సత్యసంకల్పాదులతో అభిన్నములగుట వలనను

(రెండింట యందును చెప్పబడిన శాండిల్యవిద్యలో భిన్నత్వము లేదు.)

అగ్నిరహస్యమునను, బృహదారణ్యకమునను మనోమయత్వాది గుణములు సమానములే యగుట వలనను, బృహదారణ్యకమున పేర్కొనబడిన తక్కిన వశిత్వాది గుణములు అగ్నిరహస్యమున

చెప్పబడిన సత్యసంకల్పాది గుణములతో అభిన్నములగుట వలనను ఈ రెండు చోట్లను చెప్పబడిన శాండిల్యవిద్య ఒక్కటియే.

**విషయము-**

అగ్నిరహస్యమునను బృహదారణ్యకమునను కూడ చెప్పబడిన శాండిల్యవిద్యలు భిన్నములా, లేక అభిన్నములా అను విషయము ఈ అధికరణమున విచారించబడుచున్నది.

**పూర్వపక్షము-**

బృహదారణ్యకమున చెప్పబడిన శాండిల్యవిద్యలో సర్వవశిత్వ గుణము అగ్నిరహస్యమున చెప్పబడలేదు. కనుక ఈ రెండు శాండిల్యవిద్యలలో ఉపాస్యరూపభేదము కలదు కనుక, రెండింటిలో చెప్పబడిన శాండిల్యవిద్యలు భిన్నములే కావలెను.

**సిద్ధాంతము-**

మనోమయత్వము, భారూపత్వము, సత్యసంకల్పత్వము మొదలైన గుణములు రెండు శాండిల్యవిద్యలకును సమానముగనే యున్నవి. బృహదారణ్యకమున సర్వవశిత్వము మొదలైన గుణములు అధికముగా చెప్పబడినవి. కాని, ఈ గుణముల స్వరూపమును పరిశీలించిన, ఈ గుణములు కూడ వెనుక చెప్పబడిన సత్యసంకల్పత్వమను గుణమున అమరి యున్నట్లు తెలియుచున్నది. కనుక, ఈ రెండు విద్యల యందును భేదము లేదను విషయము స్పష్టమగుచున్నది.

## 341. స్థానద్వంద్వే వశిత్వప్రభృతవిరహితా వాజిభిః తద్యుతాచాऽ

**341. స్థానద్వంద్వే వశిత్వప్రభృతవిరహితా వాజిభిః తద్యుతాచాऽ**

**ధీతా శాండిల్యవిద్యా తదిహ భిదురతా కల్పనీయేతి చేన్న।**

**ఆరణ్యోక్తం వశిత్వాద్యపి ఖలు వితతిః సత్య సంకల్పతాయాః**

**సాధీతాగ్నే రహస్యేప్యధిక విరహతో నాత్ర విద్యైక్యబాధః॥**

స్థానద్వంద్వే- వాజసనేయ అగ్నిరహస్యము మఱియూ బృహదారణ్యకము ఈ రెండింటి యందును

వాజిభిః- శుక్లయజుశ్శాఖను అధ్యయనము చేయువారిచే

వశిత్వ ప్రభృతి  విరహితా తద్యుతాచ- ఒక చోట వశిత్వాది గుణములు లేకున్ననూ, మఱియొక చోట వశిత్వాది గుణములున్న

శాండిల్యవిద్యా అధీతా- శాండిల్యవిద్య అను బ్రహ్మోపాసనము చెప్పబడినది.

తత్- ఆ కారణము వలన

ఇహ- రెండు చోట్లను చెప్పబడిన శాండిల్యవిద్య యందు

భిదురతా కల్పనీయా- పరస్పర భిన్నమైన ఉపాసలను కల్పన చేయవలయును.

ఇతిచేత్- ఇట్లు సందేహించిన

న- అది అయుక్తము.

ఆరణ్యోక్తమ్- బృహదారణ్యకమున చెప్పబడిన

వశిత్వాద్యపి- వశిత్వాది గుణములు కూడ

సత్యసంకల్పతాయా వితతిః ఖలు- సత్యసంకల్పత్వరూపమైన గుణవిస్తరణ లేదా వివరణమే

 యగును.

సా- వశిత్వాది గుణములకు మూలభూతమైన సత్యసంకల్పత్వము

అధిక విరహతః- రూపభేదముండునట్లు చేయు గుణాధిక్యతను పొందకనే

అగ్నేఃరహస్యేऽపి- అగ్నిరహస్యబ్రాహ్మణముననను

అధీతా- సమామ్నాతమగుటవలన,

అత్ర- ఈ శాండిల్యవిద్యావిషయమున

విద్యైక్య బాధః న- ఒక్కటే ఉపాసనమును చెప్పినట్లు నిర్ణయించుటకు ఎట్టి బాధయు లేదు.

వాజసనేయ అగ్నిరహస్యము మఱియూ బృహదారణ్యకము ఈ రెండింటి యందును

శుక్లయజుశ్శాఖను అధ్యయనము చేయువారిచే

ఒక చోట వశిత్వాది గుణములు లేకున్ననూ, మఱియొక చోట వశిత్వాది గుణములున్న శాండిల్యవిద్య అను బ్రహ్మోపాసనము చెప్పబడినది. ఆ కారణము వలన రెండు చోట్లను చెప్పబడిన శాండిల్యవిద్య యందు

పరస్పర భిన్నమైన ఉపాసలను కల్పన చేయవలయును.

అని ఇట్లు సందేహించిన

అది అయుక్తము.

బృహదారణ్యకమున చెప్పబడిన వశిత్వాది గుణములు కూడ సత్యసంకల్పత్వరూపమైన గుణవిస్తరణ లేదా వివరణమే

యగును. వశిత్వాది గుణములకు మూలభూతమైన సత్యసంకల్పత్వము

రూపభేదములేకనే అగ్నిరహస్యబ్రాహ్మణముననుసమామ్నాతమగుటవలన,

ఈ శాండిల్యవిద్యా విషయమున రెంటి యందును

ఒక్కటే ఉపాసనమును చెప్పినట్లు నిర్ణయించుటకు ఎట్టి బాధయు లేదు.

### 342. శాఖైక్యేऽధ్యేతృభేదో న భవతి నగుణః కశ్చిదన్యో విధేయ

**342. శాఖైక్యేऽధ్యేతృభేదో న భవతి నగుణః కశ్చిదన్యో విధేయ**

**తస్మాదుక్తా విశేష శ్రవణమిహ పునః కిమ్ న విద్యాం విభింద్యాత్|**

**మైవం యద్యప్యనోక్తిర్నతు గుణవిధయే కల్పతేऽస్యాస్తథాపి**

**వ్యక్త్యై సౌకర్యతశ్చ వ్యసనసమసనస్యాయత స్త్వైక్య సిద్ధేః||**

శాఖైక్యే- అగ్నిరహస్య, బృహదారణ్యకములు ఒక్కటే శాఖగ చేరుట వలన

అధ్యేతృభేదో న భవతి- అధ్యయనము చేయు వ్యక్తి యందు భేదముండదు. అందువలన అధ్యయనము చేయువారు వేఱ్వేఱు కానందువలన ఒకే విద్య రెండు సార్లు చెప్పబడెనని చెప్పుటకు శక్యము కాదు. సమగ్రమైన శాఖను ఒక్కొక్కరూ అధ్యయనము చేయవలసి యుండును.

కశ్చిదన్యోగుణః న విధేయః- అందువలన వేఱొక గుణమను చెప్పుటకు మఱి యొక విద్య పునరుచ్చారణ చేయబడినదని చెప్పుటకు అవకాశము లేదు.

తస్మాత్- అందువలన

ఇహ- ఈప్రకరణమున

పునః ఉక్తా విశేష శ్రవణమ్- ఒక చోట చెప్పబడినదానినే మరల దానికన్న వేఱుగానున్నట్లు చెప్పుట

విద్యైం కిం న విభింద్యాత్- విద్యాభేదమును ఎట్లు స్థాపించక యుండును అనగా ఎట్లు ఇచ్చట భేదము లేక యుండును అని సందేహించుట

మైవమ్- అయుక్తము.

యద్యపి- వస్తుతః

అస్యాః అనూక్తిః- మొదట చెప్పబడిన విద్యనే స్థలాంతరమున పునరనువాదము చేయుట

గుణవిధయే నతు కల్పతే- గుణవిశేషమును విధించుటకు సంభవించక నున్ననూ

తథాపి- అట్లైననూ

వ్యసన సమసన న్యాయతః తు- "ఇష్టం హి విదుషామ్ లోకే సమాస వ్యాస ధారణౌ" అను న్యాయమునననుసరించి సంగ్రహ మఱియు విస్తార రూపముల చెప్పు న్యాయము వలె

వ్యక్త్యై సౌకర్యతశ్చ- ఉక్తార్థము అభివ్యక్తమైననూ, అధ్యయనము చేయువారు సుకరముగా గ్రహించుటకు అగునట్లుగా ఇట్లు రెండు చోట్లను ఈ విద్య నిరూపితమైనది.

ఐక్యసిద్ధేః- అందువలన రెండింటనూ చెప్పబడిన ఈ ఉపాసనాస్వరూపమున ఏకత్వము సిద్ధించును.

ఈ శ్లోకమున, ఒకే శాఖలో ఒకే విద్య రెండు పర్యాయములేల చెప్పవలనను సందేహమునకు సమాధానము కటాక్షించబడుచున్నది.

అగ్నిరహస్య, బృహదారణ్యకములు ఒక్కటే శాఖగ చేరుట వలన అధ్యయనము చేయు వ్యక్తి యందు భేదముండదు. అధ్యయనము చేయువారు వేఱ్వేఱు కానందువలన ఒకే విద్య రెండు సార్లు చెప్పబడెనని చెప్పుటకు శక్యము కాదు. సమగ్రమైన శాఖను ఒక్కొక్కరూ అధ్యయనము చేయవలసి యుండును. అందువలన వేఱొక గుణమను చెప్పుటకు మఱి యొక విద్య పునరుచ్చారణ చేయబడినదని చెప్పుటకు అవకాశము లేదు. అందువలన

ఈప్రకరణమున ఒక చోట చెప్పబడినదానినే మరల దానికన్న వేఱుగానున్నట్లు చెప్పుట విద్యాభేదమును ఎట్లు స్థాపించక యుండును అనగా ఎట్లు ఇచ్చట భేదము లేక యుండును అని సందేహించుట అయుక్తము.

వస్తుతః మొదట చెప్పబడిన విద్యనే స్థలాంతరమున పునరనువాదము చేయుట గుణవిశేషమును విధించుటకు సంభవించక నున్ననూ

"ఇష్టం హి విదుషామ్ లోకే సమాస వ్యాస ధారణౌ" అను న్యాయమునననుసరించి సంగ్రహ మఱియు విస్తార రూపముల చెప్పు న్యాయము వలె ఉక్తార్థము అభివ్యక్తమైననూ, అధ్యయనము చేయువారు సుకరముగా గ్రహించుటకు ఇట్లు రెండు చోట్లను ఈ విద్య నిరూపితమైనది. అందువలన రెండింటనూ చెప్పబడిన ఈ ఉపాసనాస్వరూపమున ఏకత్వమే సిద్ధించును.

## 343. ఛందోగైర్వాజిభిశ్చ స్ఫుట మనుపఠితా భాతి శాండిల్య విద్యా

**343. ఛందోగైర్వాజిభిశ్చ స్ఫుట మనుపఠితా భాతి శాండిల్య విద్యా**

**భేదాభేదావమర్శస్త్విహ కిమితి న సందర్శితో భాష్యకారైః|**

**తద్బ్రూమో యత్ర యత్రాధిక పరిపఠనం తత్ర తత్రాఽధికానామ్**

**అంతర్భావాదియుక్త్యా వధిక మనధికం వేతి సాధారణోక్తేః||**

ఛందోగైః వాజిభిశ్చ- ఛాందోగ్య, వాజసనేయ శాఖలను అనుసరించు వారిచే

శాండిల్యవిద్యా- శాండిల్యవిద్య

స్ఫుటం అనుపఠితా భాతి- స్పష్టముగా అధ్యయనము చేయుట కాన్పడును.

ఇహ- ఈ విషయమున

భాష్యకారైః- భాష్యకారులచే

భేదాభేదావమర్శతః- ఈ రెండు శాఖల యందును పఠితమైన ఈ బ్రహ్మోపాసన యందు భేదమున్నదియా లేక లేదా యను విచారము

కిం న సందర్శితః- ఏల తెలుపబడలేదు.

తద్బ్రూమః- ఈ సంశయమునకు పరిహారము ఈ విధముగా చెప్పబడును.

యత్ర యత్ర అధిక పరిపఠనమ్- వాజసనేయమునందైనను, ఛాందోగ్యమునందైనను ఎచ్చటెచ్చట వశిత్వాది గుణములు అధికముగా పరిపఠితమగుట కాన్పడునో

తత్ర తత్ర- అచ్చట

అధికానామ్- అధికముగా చెప్పబడిన గుణములు

అంతర్భాది యుక్త్యా- సత్యసంకల్పత్వాది గుణముల యందు అంతర్భావమును పొందుట యున్నప్పుడు

అధికమ్ అవధికమ్ వా ఇతి- అధిక, అల్పముల యందు

సాధారణోక్తేః- సాధారణముగా చెప్పబడిన యుక్తియే అచ్చట అన్వయించును.

ఒక తావున చెప్పబడిన అధికమైన గుణములు, వేఱొకచోట చెప్పబడిన సత్యసంకల్పత్వాది గుణముల యందు అంతర్భావమును పొందుట వలన ఈ విద్య ఒక్కటేనని

న్యాయసిద్ధమగుచున్నది. దానిని, విచారించ నక్కరలేదు. ఆ కారణము వలన ఇచ్చట, ఈ విద్య ఒక్కటియా, లేక వేఱ్వేఱా యను విచారము మరల చేయనక్కరలేదు.

ఛాందోగ్య, వాజసనేయ శాఖలను అనుసరించు వారిచే శాండిల్యవిద్య స్పష్టముగా అధ్యయనము చేయుట కాన్పడును.ఈ విషయమున భాష్యకారులచే ఈ రెండు శాఖల యందును పఠితమైన ఈ బ్రహ్మోపాసన యందు భేదమున్నదియా లేక లేదా యను విచారము

ఏల తెలుపబడలేదను సంశయమునకు పరిహారము ఈ విధముగా చెప్పబడును.

వాజసనేయమునందైనను, ఛాందోగ్యమునందైనను ఎచ్చటెచ్చట వశిత్వాది గుణములు అధికముగా పరిపఠితమగుట కాన్పడునో

అచ్చట అట్లు

అధికముగా చెప్పబడిన గుణములు సత్యసంకల్పత్వాది గుణముల యందు అంతర్భావమును పొంది యున్నప్పుడు అధిక, అల్పములని భేధమును చర్చించుటకు ఇచ్చట తావు లేదు. అనగా ఆ రెండు తావులను చెప్పబడిన విద్య ఒక్కటియేనను విషయము స్పష్టము.

ఇంతటితో సమానాధికరణము ముగిసినది.

## ||సంబంధాధికరణము|| 3-3-7||

## ||సూ.||సంబంధాదేవమన్యత్రాపి||3-3-20||

ఏవమ్-(వెనుక చెప్పబడిన) శాండిల్యవిద్యలో వలె

అన్యత్రాపి- ఇతరమగు సత్త్వవిద్యయందును

సంబంధాత్- ఏకవిద్యాసంబంధము వలన

అనగా విద్యలు ఒక్కటే కనుక రెండు తావులనూ చెప్పబడిన అహః, అహమ్ అను నామములు రెండు తావులను కలిపి చెప్పుకొన తగినవే యగును.

ఇది పూర్వపక్షసూత్రము.

అగ్నిరహస్య, బృహదారణ్యకములలోని శాండిల్యవిద్యలందు విద్యైక్యమును బట్టి, గుణోపసంహారమెట్లు ఆవశ్యకమో, అట్లే బృహదారణ్యకమున, ఆధిదైవత్వాధ్యాత్మములందు సత్త్వవిద్యైక్యమును బట్టి "అహః, అహమ్' అను నామద్వయానుసంధానము ఆవశ్యకమగును.

## ||సూ.|| న వా విశేషాత్||3-3-21||

విశేషాత్- (స్థానభేదమును బట్టి) ఉపాస్యవస్తుస్వరూపమున భేదమున్నందున

న వా- రెండు పేర్లను రెండు చోట్ల ప్రాప్తింపవు.

స్థానభేదమును బట్టి ఉపాస్యవస్తురూపమున భేదము కన్పడుచున్నందున, ప్రకృతమున విద్యైక్యము లేదు కావున, నీ రెండు నామములును ఉభయత్ర ప్రాప్తించవు.

## ||సూ.|| దర్శయతి చ||3-3-22||

దర్శయతి చ- (ఈ రెండు విద్యలకు మధ్య గుణములకు ఉపసంహారము లేదనియే) శ్రుతి కూడ తెలుపుచున్నది.

ఈ రెండు విద్యలకును మధ్య గుణములకు ఉపసంహారము లేదనియే శ్రుతి కూడ తెలుపుచున్నది.

విషయము-

బృహదారణ్యకమున సత్త్వవిద్య సందర్భమున, "సత్యం బ్రహ్మ" (బృ.7-4-2) అని మొదలిడి, "తద్యత్సత్యమసౌ స ఆదిత్యో య ఏష ఏతస్మిన్ మండలే పురుషో యశ్చాయం దక్షిణేऽక్షిన్ పురుషః" (బృ. 7-5-1) "ఈ సత్యబ్రహ్మమే ఈ ఆదిత్యమండలమునందలి సూర్యుడును, ఈ దేహమునందలి దక్షిణ నేత్రమునందలి పురుషుడును" అనుటచే వ్యాహృతి శరీరునిగా నుపాసింపవలెనని ఉపదేశించి పిదప, "తస్యోపనిషదహరిత్యధిదైవతమ్ (బృ. 7-5-3) ఆ సత్యబ్రహ్మమునకు అధిదైవతముగా ఆదిత్యమండలమున "అహః" అను రహస్యనామము కలదనియు,

"తస్యోపనిషదహమిత్యధ్యత్మమ్" అని అతనికి అధ్యాత్మమున అనగా కుడినేత్రమున "అహమ్" అను రహస్యనామము కలదనియు చెప్పి ఈ రహస్యనామములు ఉపాసనాంగములుగా నుపదేశింపబడినవి.

**సంశయము-**

ఈ శ్రుతి వాక్యములలో పైన చెప్పబడిన రెండు నామములలో నొకదానిని అధిదైవతముననూ, రెండవదానిని అధ్యాత్మముననూ అనుసంధించవలెనా లేక నీ రెండునామములను అధిదైవతమునను, అధ్యాత్మమునను కూడ సమానముగా ననుసంధించుకొనవచ్చునా యని సంశయము.

**పూర్వపక్షము-**

అధిదైవత, అధ్యాత్మములనెడు నీ రెండింటి యందును సత్యబ్రహ్మమే నుపాసింపబడుటచేత ఉపాస్యవస్తువునందు భేదము లేదు. మఱియు నీ రెండు తావులను సంయోగ, చోదనాదులు సహితము సమానములే. కనుక, ఇచ్చట విద్యైక్యము కలదు. అందువలన "అహః" "అహమ్" అను ఈ రెండు నామములను అధిదైవతమునను, అధ్యాత్మమునను సమానముగ అనుసంధించుకొన వచ్చును.

**సిద్ధాంతము-**

1. శాండిల్యవిద్య యందు వలె ప్రకృతమున విద్యైక్యము కలదనుకొని అందుచే "అహః", "అహమ్" అను రెండు నామములను రెండు తావులను తలచవలెనని చెప్పతగదు. ఏలనన, ప్రకృతమున ఉపాస్యవస్తువు అనగా సత్యబ్రహ్మమొక్కటియే యైనను దానిని ఒకచోట ఆదిత్యమండలమునను, మరొక చోట దక్షిణనేత్రమునను యుండునట్లుపాసింపవలెనని ఉపదేశింపబడుట చేత ఉపాస్యవస్తువగు సత్యబ్రహ్మ యొక్క స్థానమున భేదము కలదు. కనుక విద్యైక్యమున్నట్లు చెప్పజాలము. అగ్నిరహస్య, బృహదారణ్యకముల శాండిల్యవిద్య చెప్పినపుడు రెండింటి యందును హృదయమే స్థానముగ చెప్పబడుట చేత స్థానభేదము లేదు. కాని ఇచట స్థానభేదముండుట వలన, ఏ స్థానమున ఉపాసనాంగముగ నుపదేశింపబడిన నామధేయము నాస్థానముననే ననుసంధించుకొనవలెను.

2. "తస్యైతస్య తదేవరూపమ్ యదముష్య రూపమ్" అనగా ఈ ఆదిత్యపురుషుని రూపమెట్టిదియో, ఈ అక్షిపురుషుని రూపము కూడనట్టిదియేనని చెప్పు శ్రుతి వాక్యము హిరణ్యకేశాది రూప...

## 344. అక్ష్యాదిత్యోపలక్ష్యే భగవతి భజనం చోదనాదేరభేదాత్

**344. అక్ష్యాదిత్యోపలక్ష్యే భగవతి భజనం చోదనాదేరభేదాత్**

**ఏకం స్యాత్తేన నామ్నోరనియతిరితి న స్థానతో రూప భేదాత్|**

**స్థానం తత్స్వబుద్ధ్యై హ్యుపదిశతి న చేత్ స్యాన్న రూపాతిదేశః**

**తస్మాదర్కాక్షియోగాదహరహమితి తన్నామనీ స్థాపనీయే||**

అక్ష్యాదిత్యోపలక్ష్యే భగవతి భజనమ్- "తద్యత్ సత్యం అసౌ స ఆదిత్యః య ఏషః, ఏతస్మిన్ మండలే పురుషః, యశ్చాయం దక్షిణేక్షిన్" అని ఆరంభమై, తదనంతరము రహస్యనామము చెప్పునప్పుడు, ఒక తావున, "తస్యోపనిషత్ అహరిత్యధిదైవతమ్" అనియూ, మఱియొక తావున, "తస్యోపనిషత్ అహమిత్యధ్యాత్మమ్" అని బృహదారణ్యకమున, నేత్రము మఱియు ఆదిత్యమండలమునను పరమపురుషునందు విహితమైన ఉపాసనమున

చోదనాదేః అభేదాత్- చోదనము అథవా విధి ఇత్యాదుల యందు ఏ భేదమూ లేని కారణమున

ఏకమ్ స్యాత్- ఒక్కటే కావలెను.

తేన నామ్నోః అనీయతిః- ఆ కారణము వలన "అహః", "అహమ్" అని చెప్పబడిన రెండు రహస్య నామముల యందు అనుసంధానము ఏ భేదమునూ లేకయే రెండు తావులనూ అన్వయించును.

ఇతి- ఈ విధముగా సందేహించుట

న- అయుక్తము.

స్థానతో రూపభేదాత్- ఒక తావున అక్షి రూపమను స్థానమును, వేఱొక తావున ఆదిత్యమండల స్థానమునూ చెప్పబడుట చేత ఈ ఉపాసనల యందు రూపభేదము కలదు.

తత్స్వత్వ బుద్ధ్యైః- పరమాత్మ ఆయా స్థానముల అవస్థితుడై యుండునని ఉపాసించుటకే

స్థానం ఉపదిశతి- అక్షిరూప, ఆదిత్యరూపములను స్థానములు ఉపదేశించబడెను.

నచేత్- అట్లు కాని పక్షమున

రూపాతిదేశః న స్యాత్- ఉపాసనాస్వరూపము అట్లే యుండగా భిన్నముగా చెప్పుట నిరర్థకమగును. ఉపాసన యందు భేదమును అంగీకరించకున్న "తస్యై తస్యై తదేవరూపం యదముష్యరూపం" ఇత్యాది రూపాతిదేశముండరాదు.

తస్మాత్- ఆ కారణము వలన

అర్కాక్షి యోగాత్- ఆదిత్య మఱియు అక్షి - ఈ రూపములను కల్గిన స్థానభేదకారణమున

అహరహమితి- ఆదిత్య మండలాంతర్వర్తి అయిన పరమాత్మ ఉపాసనమునందు "అహః" యను నామమును, అక్షి యందున్న పరమాత్మోపాసనమున "అహమ్" అను నామమును

స్థాపనీయా- ఆ యా విద్యలకు చెందినవే యగును.

"తద్యత్ సత్యం అసౌ స ఆదిత్యః య ఏషః, ఏతస్మిన్ మండలే పురుషః, యశ్చాయం దక్షిణేక్షిన్" అని ఆరంభమై, తదనంతరము రహస్యనామము చెప్పునప్పుడు, ఒక తావున, "తస్యోపనిషత్ అహరిత్యధిదైవతమ్" అనియూ, మఱియొక తావున, "తస్యోపనిషత్ అహమిత్యధ్యాత్మమ్" అని బృహదారణ్యకమున, నేత్రము మఱియు ఆదిత్యమండలముననున్న పరమపురుషునందు విహితమైన ఉపాసనమున చోదనము అథవా విధి ఇత్యాదుల యందు ఏ భేదమూ లేని కారణమున ఒక్కటియే కావలెను. ఆ కారణము వలన "అహః", "అహమ్" అని చెప్పబడిన రెండు రహస్య నామముల యందు అనుసంధానము ఏ భేదమునూ లేకయే రెండు తావులనూ అన్వయించును".

అని ఈ విధముగా సందేహించుట అయుక్తము.

ఒక తావున అక్షి రూపమను స్థానమును, వేఱొక తావున ఆదిత్యమండల స్థానమునూ చెప్పబడుట చేత ఈ ఉపాసనల యందు రూపభేదము కలదు.

పరమాత్మ ఆయా స్థానముల అవస్థితుడై యుండునని ఉపాసించుటకే

అక్షిరూప, ఆదిత్యరూపములను స్థానములు ఉపదేశించబడెను. అట్లు కాని పక్షమున ఉపాసనాస్వరూపము అట్లే యుండగా భిన్నముగా చెప్పుట నిరర్థకమగును. ఉపాసన యందు భేదమును అంగీకరించకున్న "తస్యై తస్యై తదేవరూపం యదముష్యరూపం" ఇత్యాది రూపాతిదేశముండరాదు. ఆ కారణము వలన అనగా ఆదిత్య మఱియు అక్షి - ఈ రూపములను స్థానభేదకారణమున

ఆదిత్య మండలాంతర్వర్తి అయిన పరమాత్మ ఉపాసనమునందు "అహః" యను నామమును, అక్షి యందున్న పరమాత్మోపాసనమున "అహమ్" అను నామమును ఆ యా విద్యలకు చెందినవే యగును.

ఇంతటితో "సంబంధాధికరణము" ముగిసినది.

## ||సంభృత్యధికరణము|| 3-3-8||

## ||సూ.|| సంభృతిద్యువ్యాప్త్యపి చాతః|| 3-3-23||

సంభృతిద్యువ్యాప్తి అపి చ- శ్రేష్ఠమైన వీర్యతలను కల్గి యుండుట, ద్యులోకమున వ్యాపించి యుండుట వంటి గుణసమూహము

అతః- వెనుక చెప్పినట్లుగా ఒక సూచింపబడిన స్థానముతో సంబంధము కల్గినదని తెలియుట వలన

స్థానభేదమును బట్టి (ఉపసంహరించుకొనదగినవి)

వీర్య సంభరణ, ద్యులోకవ్యాప్తులను ఆయా స్థానభేదమును బట్టి యుపసంహరించుకొనవలెనే గాని, ప్రతితావునను ఉపసంహరించుకొనరాదు.

విషయము/ సంశయము-

వెనుక అధికరణమున, ఉపాస్యవస్తుస్థానము భిన్నమగుటచే, తద్వస్తు నామములు ఆయా విద్యలకే చెందునని చెప్పబడినది. అట్టి స్థానభేదము కారణముగా, సూచితమైన కొన్ని గుణములు, సూచితమైన కొన్ని విద్యల యందే అనుసంధేయములని ఇచ్చట నిర్ణయించబడుచున్నది.

"బ్రహ్మజ్యేష్ఠావీర్యా సంభృతాని బ్రహ్మాగ్రే జ్యేష్ఠం దివమాతతాన| బ్రహ్మ భూతానాం ప్రథమోతజజ్ఞే తేనార్హతి బ్రహ్మణా స్పర్ధితుమ్ కః"|(అనగా "బ్రహ్మము ప్రసిద్ధమైన వీర్యగుణము కల్గి యుండును. అనాదికాలముగా కీర్తింపదగిన బ్రహ్మము దేవలోకమును వ్యాపించి యున్నది. బ్రహ్మమే సమస్త భూతములందునూ శ్రేష్ఠతను కల్గి యున్నది. కనుక బ్రహ్మముతో ఎవరు పోటీ పడగలరు?") అని తైత్తిరీయము నందును, రాణాయణీయఖిలబుక్కులలోను చెప్పబడినది. ఈ వాక్యమున ఒక విద్యను ప్రారంభించకనే

1. ప్రసిద్ధమైన వీర్యము కల్గి యుండుటయు,

2. దేవలోకమును వ్యాపించి యుండుటయు

అను రెండు గుణములు బ్రహ్మమునకు చెప్పబడినవి.

ఈ గుణములు అన్ని విద్యల యందును చేర్చుకొన తగినవా లేక కొన్ని విద్యలకే సంబంధించినవియా అను సంశయము ఇచ్చట పరిహరించబడుచున్నది.

పూర్వపక్షము-

ఈ గుణములు ఏదైన నొక యుపాసనముతో సంబంధించినవిగా చెప్పబడక పోవుట చేత ఇవి అన్ని విద్యలకును వర్తించును.

సిద్ధాంతము-

వీర్య, సంభృత్యాదిగుణములు, ఏదైననొక యుపాసన మొనర్చునప్పుడు అనుసంధించవలసినవని శ్రుతి యందు చెప్పబడకున్ననూ, ఈ గుణముల నన్ని యుపాసనలందునూ అనుసంధించుకొనరాదు. కాని, స్థానభేదముననుసరించి, ఇట్టి స్థానముతో సంబంధించిన విద్య యందు ఈ గుణములు, అనుసంధేయులనియు, కావనియు నిర్ణయించవలెను. ఈ గుణములొక విద్యను గూర్చి చెప్పబడినవి కాదు. ఇవి యొక స్థానముతో సంబంధించినవని ఎట్లు నిర్ణయింపవలెననిన అది వాటి సామర్థ్యమును బట్టి నిర్ణయింపవలెను. ఎట్లనిన, ఈ శ్రుతి యందు, చెప్పబడిన ద్యువ్యాప్తి అను గుణమును హృదయాద్యల్ప స్థానములతో సంబంధించిన శాండిల్య, దహరాది విద్యలందు అనుసంధించు కొనుట అశక్యము. మఱియు, వీర్యసంభృతి యనబడు గుణము ద్యువ్యాప్తి యనబడు గుణముతో కూడ శ్రుతి యందు చెప్పబడుటచే అట్టి ద్యువ్యాప్తి అను గుణమును అనుసంధించుకొనదగిన విద్యల యందే దీనిని కూడ అనుసంధించుకొన వచ్చునే గాని, అల్పస్థానములతో సంబంధించిన విద్యల యందు దీని ననుసంధించుకొనుట అశక్యము. కనుక, ఉపాసకుడు, బ్రహ్మమును అల్పస్థానములలో ఉపాసించు విద్యలలో ఈ రెండు గుణములను కలుపుకొనరాదు.

## 345. సంభృత్యాదిర్గుణౌఘః ప్రకరణ పఠనాభావతః సర్వవిద్యా

**345. సంభృత్యాదిర్గుణౌఘః ప్రకరణ పఠనాభావతః సర్వవిద్యా**

**స్వన్వీయేతేతి చేన్న క్వచిదగతికతో లింగతః స్థాపితత్వాత్|**

**అల్పస్థానాసు విద్యాస్వఘటిత వపుషః స్వోచితస్థానవృత్తేః**

**ద్యువ్యాప్తే రేకమంత్రే సహపఠనవశాత్ తత్సమ స్థానినోఽన్యే||**

సంభృత్యాదిర్గుణౌఘః- తైత్తిరీయ రాణాయనీయ శాఖ యందు వచ్చు "బ్రహ్మజ్యేష్ఠా వీర్యా సంభృతాని", "బ్రహ్మాగ్రే జ్యేష్ఠం దివమాతతాన" ఇత్యాది శ్రుతివాక్యముల యందు పఠింపబడు జ్యేష్ఠ వీర్య సంభృత్యాది గుణసమూహము

ప్రకటన పఠనాభావతః- నిర్దిష్టమైన బ్రహ్మవిద్యాప్రకరణమున పఠింపక బడకుండుట వలన

సర్వ విద్యాసు- సమస్త బ్రహ్మవిద్యలందునూ

అన్వీయేత- అన్వయించుకొనవలెను.

ఇతి చేత్- ఇట్లనుట

న- అయుక్తము

అగతికతః లింగతః క్వచిత్ స్థాపితత్వాత్- ఆ లక్షణములకు భిన్నాన్వయము లేకుండుట వలన కొన్ని ఉపాసనావిశేషములందు స్థాపితమగుట చేత సమస్త బ్రహ్మోపాసనల యందును వాటి అన్వయము అశక్యము.

అల్పస్థానాసు విద్యాసు- హృదయాది అల్పస్థానము లందున్న బ్రహ్మోపాసనలందు

అఘటిత వపుషః- చేర్చుకొనుట అయుక్తమైన స్వరూపము కల్గి యుండుట వలన

స్వోచిత స్థాన వృత్తేః- బృహత్త్వాది విశేషణములకు ఉచితమైన, విపులమైన స్థానమున, విద్యమానమైన బ్రహ్మస్వరూపోపాసనముల యందు అన్వయింపబడుట వలన

ద్యు వ్యాప్తేః ఏకమంత్రే సహపఠనవశాత్- "దివమాతతాన" అని చెప్పబడిన సకల జగద్వ్యాప్తిరూపమైన గుణము కల్గిన ఒక మంత్రమున సహపఠితమైన కారణమున

అన్యే- జ్యేష్ఠ , వీర్య, సంభృతి మొదలైన గుణములు

తత్ సమస్థానినః- వాటితో కూడిన స్థానముల యందు అన్వయించును.

"తైత్తిరీయ రాణాయనీయ శాఖ యందు వచ్చు "బ్రహ్మజ్యేష్ఠా వీర్యా సంభృతాని", "బ్రహ్మాగ్రే జ్యేష్ఠం దివమాతతాన" ఇత్యాది శ్రుతివాక్యముల యందు పఠింపబడు జ్యేష్ఠ వీర్య సంభృత్యాది గుణసమూహము నిర్దిష్టమైన బ్రహ్మవిద్యాప్రకరణమున పఠింపక బడకుండుట వలన

సమస్త బ్రహ్మవిద్యలందునూ

అన్వయించుకొనవలెను" అని

ఇట్లనుట అయుక్తము

ఆ లక్షణములకు భిన్నాన్వయము లేకుండుట వలనను, కొన్ని ఉపాసనావిశేషములందు స్థాపితమగుట చేతను సమస్త బ్రహ్మోపాసనల యందును వాటి అన్వయము అశక్యము.

హృదయాది అల్పస్థానము లందున్న బ్రహ్మోపాసనములందు చేర్చుకొనుట అయుక్తమైన స్వరూపము కల్గి యుండుట వలన బృహత్త్వాది విశేషణములకు ఉచితమైన, విపులమైన స్థానమున, విద్యమానమైన బ్రహ్మస్వరూపోపాసనముల యందు అన్వయింపబడుట వలన "దివమాతతాన" అని చెప్పబడిన సకల జగద్వ్యాప్తిరూపమైన గుణము కల్గిన ఒక మంత్రమున సహపఠితమైన కారణమున

జ్యేష్ఠ , వీర్య, సంభృతి మొదలైన గుణములు వాటితో కూడిన స్థానముల యందే అన్వయించును.

అనగా, ఎచ్చట ద్యువ్యాప్తి పఠనముండునో అచ్చటనే ఈ గుణములు సంభవించును.

ఇంతటితో సంభృత్యాధికరణము ముగిసినది.

## ||పురుషవిద్యాధికరణము||3-3-9||

## ||సూ.|| పురుషవిద్యాయామపి చేతరేషామనామ్నానాత్||3-3-24||

పురుషవిద్యాయామపి చ- ఉభయత్ర పురుషవిద్య యను పేరొక్కటియే అయినను,

ఇతరేేషామ్ అనామ్నానాత్- ఒక తావున చెప్పబడిన గుణములు వేరొక చోట చెప్పబడకపోవుట చేత

(విద్యాభేదము కలదు)

ఛాందోగ్య, తైత్తిరీయ ఉపనిషత్తుల యందు రెండు చోట్లను పురుషవిద్య యనెడు పేరొక్కటియే అయినను, ఒక చోట చెప్పబడిన గుణములు వేఱొకచోట చెప్పబడక పోవుటచే అందు చెప్పబడిన పురుషవిద్యలకు భేదము కలదు.

విషయము/ సంశయము-

ఛాందోగ్య,తైత్తిరీయోపనిషత్తుల రెండింటి యందును "పురుషవిద్య" చెప్పబడినది. ఒకే పేరుతో నున్న ఈ రెండు విద్యలు ఒక్కటియా లేక భిన్నములా యను ఈ అధికరణమన చర్చించబడుచున్నది.

**పూర్వపక్షము-**

ఈ రెండు విద్యలకూ పేరు ఒక్కటి యగుటయే కాక, రెండింటిలోను పురుషుని అవయవములు యజ్ఞావయవములుగా రూపకల్పన చేయబడినవి కనుక రూపము కూడ ఒక్కటియే నని తెలియుచున్నది.తైత్తిరీయమున ఫలము చెప్పకపోవుట వలన "ప్ర హ షోడశం వర్షశతం జీవతి"(ఛాం.3-16-7) "పదునారు వందల వత్సరములు ఈ ఉపాసకుడు సుఖముగా జీవించును

అను ఫలము రెండింటి యందును చెప్పబడుట వలన ఫలసంయోగము కూడ ఒక్కటే యగును. ఈ విధముగా, నామ, రూప, ఫలసంయోగములు ఒక్కటే యగుట వలన, రెండు తావులను, పురుషవిద్యలు ఒక్కటే కావలెను. కనుక, ఒకదానిలో చెప్పబడని గుణములను వేఱొకదానియందు అనుసంధించుకొనవలెను.

**సిద్ధాంతము-**

1.ఈ విద్యలలో ఒకదానిలో చెప్పబడిన గుణములు వేఱొక దానియందు చెప్పబడక పోవుట వలన ఆ రెంటినీ భిన్నములుగనే భావించవలెను.

2. "యత్ సాయం ప్రాతర్ మధ్యం దినం చ తాని సవనాని"(త్రై.నా. 52)"సాయంకాల, ఉదయ, మధ్యాహ్నములను సవనత్రయముగా భావించుమని తైత్తిరీయమున చెప్పబడినది. ఛాందోగ్యమున నట్లు కాక పురషుని ఆయుస్సును మూడు భాగములుగా విభజించి దానిని సవనత్రయముగా భావించుమనిరి. ఇట్లు భేదమున్నది.

3. ఛందోగులు భోజనేచ్ఛాదులను దీక్షాదులుగా భావించిరి. తైత్తిరీయులు అట్లు కాదు.

4. తైత్తిరీయమున ఉపదేశింపబడిన, యజమానపత్న్యాది భావనము ఛాందోగ్యమున వేఱొక విధముగా చెప్పబడినది.

5. తైత్తిరీయమున "బ్రహ్మణే త్వా మహస ఓమిత్యాత్మానం

యుంజీత" అను వాక్యమున బ్రహ్మవిద్యను ఉపదేశించి, "బ్రహ్మణో మహిమానమాప్నోతి" అను వాక్యమున అట్టి బ్రహ్మవిద్యకు పరబ్రహ్మ మహిమను పొందుటయే ఫలమని చెప్పి, "తస్యైవం విదుషః" అను

వాక్యమున నట్టి బ్రహ్మవిద్యానిష్ఠుని గూర్చి ఉపదేశించిన పురుషవిద్య వాని యందు యజ్ఞత్వభావనయేనని తెలుపుచున్నది. అనగా, బ్రహ్మవిద్యకు ఫలనిర్దేశము చేయకయే ఉపదేశింపబడిన పురుషవిద్య అంగమని తెలియుచున్నది. ఛాందోగ్యమన పురుషవిద్యకు ఫలము సంపూర్ణారోగ్యమని చెప్పబడినది.

పై కారణముల వలన, ఈ రెండింటి యందు భేదము కలదు. కనుక నిచట విద్యాభేదము కలదనుట సిద్ధము. కావున ఒక తావున చెప్పబడిన గుణములను వేఱొక తావున అనుసంధించరాదు.

## 346. ఆఖ్యద్రైక్యాదభేదః పురుష విషయయోః విద్యయోరిత్యయుక్తమ్

## 346. ఆఖ్యద్రైక్యాదభేదః పురుష విషయయోః విద్యయోరిత్యయుక్తమ్

**యజ్ఞాద్యాకారక్లృప్తేరిహ విషమతయా రూపభేద ప్రసిద్ధేః|**

**తాదర్థ్యాత్ తైత్తిరీయే పరభజనఫలం ముక్తిరత్రాऽప్యనోక్తా**

**ఛాందోగ్యేపూర్ణమాయుః ఫలమితి తు తయోర్భాతి సంయోగభేదః||**

పురుషవిద్యయోః- ఉపాసకపురుషుని శరీరాత్మ గుణాది విషయమున తైత్తిరీయమున వచ్చు "తస్యైవం విదుషో యజ్ఞస్యాత్మా యజమానః" అని ప్రారంభమై "బ్రహ్మణో మహిమానమిత్యుపనిషత్" అను ముగింపబడు "పురుషవిద్య" యను పేరు గల

ఆఖయాద్రైక్యాత్ అభేదః- రెండు ఉపాసనములందునూ "పురుషవిద్య" అను పేరు ఒక్కటేయగుట వలన వాటి రెండింటి యందును భేదము లేదు. ఆ రెండు విద్యలూ ఒక్కటే

ఇత్యయుక్తమ్- అని ప్రతిపాదించుట అయుక్తము.

ఇహ- ఈ రెండు స్థలముల యందును

యజ్ఞాద్యాకార క్లృప్తేః- యత్ప్రాయం ప్రాతః మాధ్యందినం చ తాని సవనాని" అని దినమును మూడు సవనములుగా చేసిన విధానమునను, తైత్తిరీయమునందు పురుషుని ఆయుస్సును మూడు భాగములుగా విభాగము చేసి వాటిని సవనములుగా చేసిన విధానముననూ

విషమతయా- వ్యత్యాసముండుట వలన ఈ రెండునూ భిన్నములగుట చేత

రూపభేదప్రసిద్ధేః- ఈ రెండు ఉపాసనల రూపమున భేదము ప్రసిద్ధమగుట చేత ఈ రెండునూ వేఱ్వేఱు ఉపాసనములు.

తైత్తిరీయే తాదర్థ్యాత్- తైత్తిరీయశాఖ యందు చెప్పబడిన పురుషవిద్య వెనుక అనువాకమున "ఓం ఇత్యాత్మానం యుంజేత" అని ప్రతిపాదించబడిన బ్రహ్మవిద్యకు శేషమగుట చేత

పరభజన ఫలమ్- వెనుక అనువాకమున చెప్పబడిన పరమాత్మోపాసనమునకు ఫలమైన

ముక్తిరత్రాప్యనోక్తా- ముక్తి కూడ ఈ అంగవిద్య యందు అనువాదము చేయబడినది. అంగికి ఏ ఫలమో అదే ఫలము అంగమునకూ వర్తించును.

ఛాందోగ్యేతు పూర్ణమాయుః ఫలు- ఛాందోగ్యోపనిషత్ నందు "ప్ర హ షోడశం వర్ష శతం జీవతి" అని పూర్ణాయుస్సు పురుషవిద్యకు ఫలముగా ప్రతిపాదించబడినది.

ఇతి- ఈ క్రమమున

తయోః సంయోగభేదః భాతి- ఫలసంబంధిత భేదము ఈ రెండు యుపాసనములందును స్పష్టము. ఛాందోగ్య

పురుషవిద్యకు పూర్ణమైన ఆయుఃప్రాప్తి ఫలము. తైత్తిరీయ పురుషవిద్యకు బ్రహ్మవిద్య అంగమగుట చేత, బ్రహ్మప్రాప్తియే ఫలము. ఇట్లు రూపమునను, సంయోగమునను, ఫలమునను భేదముండుట వలన ఈ రెండువిద్యలును భిన్నములే అగును.

ఉపాసకపురుషుని శరీరాత్మ గుణాది విషయమున తైత్తిరీయమున వచ్చు "తస్యైవం విదుషో యజ్ఞస్యాత్మా యజమానః" అని ప్రారంభమై "బ్రహ్మణో మహిమానమిత్త్యుపనిషత్" అను ముగింపబడు "పురుషవిద్య" యను పేరు గల

రెండు ఉపాసనములందునూ "పురుషవిద్య" అను పేరు ఒక్కటేయగుట వలన వాటి రెండింటి యందును భేదము లేదు. ఆ రెండు విద్యలూ ఒక్కటే నని ప్రతిపాదించుట అయుక్తము.

ఈ రెండు స్థలముల యందును యత్సాయం ప్రాతః మాధ్యందినం చ తాని సవనాని" అని దినమును మూడు సవనములుగా చేసిన విధానమునను, తైత్తిరీయమునందు పురుషుని ఆయుస్సును మూడు భాగములుగా విభాగము చేసి వాటిని సవనములుగా చేసిన విధానమునను వ్యత్యాసముండుట వలన ఈ రెండునూ భిన్నములగుట చేత

ఈ రెండు ఉపాసనల రూపమున భేదము ప్రసిద్ధమగుట చేత ఈ రెండునూ వేఱ్వేఱు ఉపాసనములు.

తైత్తిరీయశాఖ యందు చెప్పబడిన పురుషవిద్య వెనుక అనువాకమున "ఓం ఇత్యాత్మానం యుంజేత" అని ప్రతిపాదించబడిన బ్రహ్మవిద్యకు శేషమగుట చేత

వెనుక అనువాకమున చెప్పబడిన పరమాత్మోపాసనమునకు ఫలమైన

ముక్తియు ఈ అంగవిద్య యందు అనువాదము చేయబడినది. అంగికి ఏ ఫలమో అదే ఫలము అంగమునకూ వర్తించును.

ఛాందోగ్యోపనిషత్ నందు "ప్ర హ షోడశం వర్ష శతం జీవతి" అని పూర్ణాయుస్సు పురుషవిద్యకు ఫలముగా ప్రతిపాదించబడినది.

ఈ క్రమమున ఫలసంబంధిత భేదము ఈ రెండు యుపాసనములందును స్పష్టము. ఛాందోగ్య

పురుషవిద్యకు పూర్ణమైన ఆయుఃప్రాప్తి ఫలము. తైత్తిరీయ పురుషవిద్యకు అది బ్రహ్మవిద్యకు అంగమగుట చేత, బ్రహ్మప్రాప్తియే ఫలము. ఇట్లు రూపమునను, సంయోగమునను, ఫలమునను భేదముండుట వలన ఈ రెండువిద్యలును భిన్నములే అగును.

## 347. స్పష్టే రూపాదిభేదే పఠసముపనతో నామసామ్యాదిమాత్రాత్

## 347. స్పష్టే రూపాదిభేదే పఠసముపనతో నామసామ్యాదిమాత్రాత్

## పుం విద్యాపూర్వపక్షో మృదురితి విఫలాऽధి క్రియైషేతి చేన్న।

## అన్యై వ న్యాసవిద్యాప్రకరణ పఠితా తద్విధాన ప్రధానే

## త్యస్యా తంత్రాదిసిద్ధ్యై విభజన మనయోరిత్యతీవార్థవత్వాత్॥

రూపాది భేదే స్పష్టే- వెనుక శ్లోకమున చూపబడినట్లే ఈ రెండు పురుషవిద్యల యందునూ రూప, ఫలాదుల యందు భేదము స్పష్టముగా నుండుట వలన

నామసామ్యాదిమాత్రాత్-"పురుష విద్య" యను రెండింటికినీ సమానమైన మాత్రమున

హఠసముపనతః- బలాత్కారముగా కల్పన చేయబడిన

పుంవిద్యా పూర్వపక్షో- ఈ రెండు విద్యలు భిన్నములా, లేక అభిన్నములా అను విషయమున నిష్కర్షమును చేయు పూర్వపక్షము

మృదుః ఇతి- దృఢమైన కారణము లేనిది.

ఏపా అధిక్రియా విఫలా- ఈ అధికరణ రచన నిష్ఫలమైనది

ఇతి చేత్- అని సందేహించిన

న- అది అయుక్తము.

న్యాసవిద్యా అన్యైవ ప్రకరణపఠితా తద్విధాన ప్రధానా- ఇచట రెండు విద్యలు చెప్పబడినవి. వాటి యందు న్యాసవిద్య "బ్రహ్మణే త్వా మహస ఓం ఇతి ఆత్మానం యుంజీత" అని మొదట ప్రతిపాదించబడినది. రెండవదైన పురుష విద్యను ఈ విద్యాప్రకరణమున ప్రతిపాదించునపుడు ఈ పురుష విద్య మొదట చెప్పబడిన న్యాసవిద్యకు శేషభూతమైనదియో, అథవా వేఱుగా స్వతంత్రమైన విద్యయో అను విషయమున

అన్యైవ ఇతి అస్వాతంత్ర్యాది సిద్ధ్యై- పురుష విద్య స్వతంత్రమైనది కాదు అనుటకు అది ప్రధానమైన ఉపాసన కాకపోవుట వలన అంగి అయిన న్యాసవిద్యకు ఫలమైన బ్రహ్మప్రాప్తిని తెలుపుటకు

అనయోః విభజనమ్ ఇతి అతీవ అర్థవత్వాత్- ఈ రెండు విద్యల యందు భేదమును సమర్థించుటచేత ఈ ప్రకరణము అత్యంత ప్రయోజకమైనది.

సూత్రకారులు పురుషవిద్యాధికరణమును రచించుట వ్యర్థమనుపూర్వపక్షాభిప్రాయమునకు సమాధానము ఈ శ్లోకమున కటాక్షించుచున్నారు. ఛాందోగ్య పురుషవిద్యకూ, తైత్తిరీయ పురుషవిద్యకూ భేదముండుట స్పష్టము. రూప, ఫలసంయోగములందు భేదము కాన్పడుచున్నది కదా. అందువలన, ఈ అధికరణరచన వ్యర్థము. ఈ అధికరణమున పూర్వపక్షము కడు దుర్బలమని పూర్వపక్షి అభిప్రాయము. దీనికి,సమాధానము ఈ శ్లోకమున ననుగ్రహింపబడినది. ఈ అధికరణరచనోద్దేశ్యము తైత్తిరీయ పురుషవిద్య, దానికి మొదట ప్రతిపాదించిన న్యాసవిద్యకు అంగమైనదని తెల్పుటకునై కటాక్షింపబడినది. న్యాసవిద్య ప్రధానమైనది. దానికి అంగమైనది పురుషవిద్య. అందువలన,ప్రధానమైన ఉపాసనమునకు ఎట్టి ఫలమో, అదే అంగమునకూ ఫలమగును. ఆ న్యాసవిద్యావిధికై ఈ ప్రకరణము ఉద్భవించినది.

వెనుక శ్లోకమున చూపబడినట్లే ఈ రెండు పురుషవిద్యల యందునూ రూప, ఫలాదుల యందు భేదము స్పష్టముగా నుండుట వలన "పురుష విద్య" యను రెండింటికినీ సమానమైన మాత్రమున బలాత్కారముగా కల్పన చేయబడిన

ఈ రెండు విద్యలు భిన్నములా, లేక అభిన్నములా అను విషయమున నిష్కర్షమును చేయు పూర్వపక్షము దృఢమైన కారణము లేనిది.

కనుక ఈ అధికరణ రచన నిష్ఫలమైనది అని సందేహించిన అది అయుక్తము.

ఇచట రెండు విద్యలు చెప్పబడినవి. వాటి యందు న్యాసవిద్య "బ్రహ్మణీ త్వా మహస ఓం ఇతి ఆత్మానం యుంజీత" అని మొదట ప్రతిపాదించబడినది. రెండవదైన పురుష విద్యను ఈ విద్యాప్రకరణమున ప్రతిపాదించునపుడు ఈ పురుష విద్య మొదట చెప్పబడిన న్యాసవిద్యకు శేషభూతమైనదియా, అథవా వేఱుగా స్వతంత్రమైన విద్యయా అను ప్రశ్న వచ్చును.

పురుష విద్య స్వతంత్రమైనది కాదు అనుటకు అది ప్రధానమైన ఉపాసన కాకపోవుట వలన అంగి అయిన న్యాసవిద్యకు ఫలమైన బ్రహ్మప్రాప్తిని తెల్పుటకు ఈ రెండు విద్యల యందు గల భేదమును సమర్థించుటచేత ఈ ప్రకరణము అత్యంత ప్రయోజనకరమైనది.

అనగా, తైత్తిరీయమునందు రెండు విద్యలు చెప్పబడియున్నవి. "బ్రహ్మణే త్వా మహస ఓమితి ఆత్మానం యుంజీత" అను ముందు అనువాకమున చెప్పబడిన న్యాసవిద్య యొకటి. మఱి యొకటి "తస్యైవం విదుషః" అని ప్రారంభమై చెప్పబడిన పురుష విద్య. ఈ పురుషవిద్య ముందరి అనువాకములో చెప్పబడిన న్యాసవిద్యాశేషభూతము. కనుక, బ్రహ్మవిద్యాఫలమైన బ్రహ్మప్రాప్తి(అంగి ఫలము) పురుషవిద్యకు (అంగమునకు) కూడ వర్తించునని తైత్తిరీయమున చెప్పబడినది. కనుక, తైత్తిరీయమున చెప్పబడిన న్యాసవిద్యకు పురుషవిద్య శేషభూతమైనది అను విషయము నిర్ణయించుటకై ఈ అధికరణము ఉద్భవించినది. ఛాందోగ్యమున చెప్పబడిన పురుషవిద్య బ్రహ్మవిద్యకు అంగము కాదు. ఆయుఃప్రాప్తియే అచ్చట చెప్పబడిన స్వతంత్రమైన విద్యగా అచ్చట ప్రస్తావించబడినది. కనుక, ఈ రెండింటికిని భేదము సిద్ధించుచున్నదని భావము.

## 348. యద్ర్యేవం యజ్ఞదృష్టిః పరవిది పురుషే చోద్యతే సానుబంధే

**348. యద్ర్యేవం యజ్ఞదృష్టిః పరవిది పురుషే చోద్యతే సానుబంధే**

**యజ్ఞస్యాఽనంగభూతం కథమిహ వివిధం కల్ప్యతే తత్ర తత్ర।**

**తస్మాత్ ప్రక్రాంత విద్యాస్తుతిరియముచితేత్యాహురేకేఽన్యథాన్యే**

**తిష్యత్వేతద్విధాపి ప్రకృత సుఘటితా సంప్రదాయస్తు చింత్యః॥**

సానుబంధే పరవిది పురుషే- శ్రద్ధా, శరీర, ఉరః, వేదిః ఇత్యాదిగా తన శరీరము, తదనుబంధితవర్గములతో కూడి న్యాసవిద్యానిష్ఠునికి ఇచ్చట చెప్పబడిన రీతిలో

ఏవం యజ్ఞదృష్టిః చోద్యతే యది- ఆ అనువాకమున చెప్పబడిన రీతిలో యజ్ఞదృష్టిని చేయవలెనని విధించబడినది. ఇట్లు అంగీకరించిన,

ఇహ- ఇచ్చట

తత్ర తత్ర యజ్ఞస్య అనంగభూతమ్ వివిధం కథం కల్పతే- ఈ అనువాకమున "యేఽర్ధమాసాశ్చ మాసాశ్చ తే చాతుర్మాస్యాని, య ఋతవః తే పశుబంధాః యే సంవత్సరాశ్చ పరివత్సరాశ్చ తే అహర్గణాః" ఇత్యాది వచనముల యందు యజ్ఞమునకు అంగమైన చాతుర్మాస్య, పశుబంధ అహీన, యాగాది రూపమైన నానావిధమైన వస్తువులను ఎట్లు కల్పన చేయవచ్చును?

తస్మాత్- యజ్ఞమునకు అనంగమైనదానిని కల్పన చేయుట వలన

ఇయం ప్రక్రాంత విద్యాస్తుతిః ఉచితా ఇతి ఏకే ఆహుః- పూర్వానువాకమున ప్రతిపాదించబడిన న్యాసవిద్య యందు నిష్ఠుడైన పురుషునికి ఏ అంగముల అపేక్షయూ యుండదని ఆతనిని ప్రశంస చేయుటకే వచ్చినదని కొందరు చెప్పెదరు.

అన్యే అన్యథా- మఱి కొందరు శ్రుతి అపర్యనుయోజ్యమగుటచేతఅదే విధముగా యజ్ఞాంతరముండునని విశ్వసించవలెను. కనుక ఇది న్యాసవిద్యకు అంగమైన విద్య యని చెప్పెదరు.

ఏతత్ తిష్యతు ద్విధాపి ప్రకృత సుఘటితా- ఈ పక్షమున బలాబలములను విచారించనవసరము లేదు. ప్రకృతమున, రెండు పక్షములునూ భాష్యమున రచింపబడిన అధికరణప్రకారమునకు చెందినవియే.

సంప్రదాయస్తు చింత్యః- అసంప్రదాయకమైన పక్షము గ్రాహ్యము కాదు. సంప్రదాయానుసారమే స్వీకరించవలసి యుండును.

ఈ శ్లోకమున, తైత్తిరీయమునందు "తస్యైవం విదుషో" (అనగా ఆ విద్వాంసుని యజ్ఞముగా రూపకల్పన చేయబడిన న్యాసవిద్యకు ఆత్మ యజమాని, దైవభక్తి ధర్మపత్ని....) అను అనువాకమున చేయబడిన యజ్ఞకల్పన విషయమై యున్న రెండు అభిప్రాయములను ప్రస్తావించుచున్నారు. మొదటి పక్షమున ఈ అనువాకము న్యాసవిద్య స్తుతిరూపమని చెప్పెదరు. అనగా, న్యాసవిద్య

దానిని అనుష్ఠించువారికి ఇతరవిద్యలను అంగముగా అపేక్షించక ఫలమిచ్చును కనుక దాని ఉత్కృష్టత తెలుపుటకే పురుషవిద్య అయినందున అది స్తుతిపరమని అర్థము చెప్పెదరు.

రెండవ పక్షమున అది శ్రుతిసిద్ధమగుటచేత అనగా, శ్రుతియే అంగియైన కొన్నిటిని అంగములుగా చేర్చి చెప్పుటచే, దీనిని న్యాసవిద్యకు అంగముగనే స్వీకరించవలెనని భావించెదరు.

ఈ రెండు పక్షములును భాష్యకార సిద్ధాంతమునకు తగినవే యగును. ఇందు మొదటి పక్షము యుక్తియుక్తముగా నుండుటచే, దానినే పరిగ్రహించవలెనని నయనాచార్యులు అభిప్రాయము తెలిపి యున్నారు. "నిక్షేపరక్ష" యందు న్యాసవిద్యను ప్రస్తావించునప్పుడు ఈ రెండు పక్షముల యుక్తాయుక్తావిమర్శ ప్రస్తావించబడినది.

శ్రద్ధా, శరీర, ఉరః, వేదిః ఇత్యాదిగా తన శరీరము, తదనుబంధితవర్గములతో కూడి న్యాసవిద్యానిష్ఠునికి ఇచ్చట చెప్పబడిన రీతిలో

ఆ అనువాకమున చెప్పబడిన రీతిలో యజ్ఞదృష్టిని చేయవలెనని విధించబడినది. ఇట్లంగీకరించిన ఇచ్చట

ఈ అనువాకమున "యేఽర్ధమాసాశ్చ మాసాశ్చ తే చాతుర్మాస్యాని, య ఋతవః తే పశుబంధాః యే సంవత్సరాశ్చ పరివత్సరాశ్చ తే అహర్గణాః" ఇత్యాది వచనముల యందు యజ్ఞమునకు అంగమైన చాతుర్మాస్య, పశుబంధ అహీన, యాగాది రూపమైన నానావిధమైన వస్తువులను ఎట్లు కల్పన చేయవచ్చును?

యజ్ఞమునకు అనంగమైనదానిని కల్పన చేయుట వలన పూర్వానువాకమున ప్రతిపాదించబడిన న్యాసవిద్య యందు నిష్ఠుడైన పురుషునికి ఏ అంగముల అపేక్షయూ యుండదని తత్ప్రశంస్థముననే, ఈ ప్రకరణము వచ్చినదని కొందరు చెప్పెదరు.

మఱి కొందరు శ్రుతి అపర్యనుయోజ్యమగుటచేతఅదే విధముగా యజ్ఞాంతరముండునని విశ్వసించవలెను. కనుక ఇది న్యాసవిద్యకు అంగమైన విద్య యని చెప్పెదరు.

ఈ పక్షమున బలాబలములను విచారించనవసరము లేదు. అని వారి అభిప్రాయము.

ప్రకృతమున, ఈ రెండు పక్షములునూ భాష్యమున రచింపబడిన అధికరణప్రకారము యుక్తములే యగును.

ఇంతటితో "పురుషవిద్యాధికణము" ముగిసినది.

## ||వేధాద్యధికరణము|| 3-310||

## ||సూ.|| వేధాద్యర్థభేదాత్||3-3-25||

వేధాద్యర్థభేదాత్- "శుక్రం ప్రవిధ్య" మొదలైన వాటి వలెనే

("శం నో మిత్రః" వంటి మంత్రములలో) వేరు అర్థము కనబడుట వలన( అవి కూడ విద్యకు అంగము కాదు).

భిన్న, భిన్న శాఖల వారిచే ఉపనిషదారంభమున చెప్పబడిన "శుక్రం ప్రవిధ్య" ఇత్యాది వాక్యములకు ప్రవర్గ్యాది కర్మలకును అభిచార అధ్యయనాదుల వినియోగింపబడుటచే నవి బ్రహ్మవిద్య అంగములు కావు.

వెనుకటి అధికరణమున న్యాసవిద్యను అనుసరించి చెప్పుట వలన పురుషవిద్య, న్యాసవిద్యకు అంగమను విషయము ప్రస్తావించబడినది. అదే విధముగా, ఉపనిషత్తుల ప్రారంభమున చెప్పబడు "శుక్రం ప్రవిధ్య", "శం నో మిత్రః" అను మంత్రములు విద్యననుసరించి చెప్పబడి యుండుట వలన విద్యకు అంగములా, కాదా అను విషయము ఈ అధికరణమున విచారించబడుచున్నది .

**పూర్వపక్షము-**

పై మంత్రములలో, "శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య" అని శుక్ల, హృదయాదులను ఛేదించుటకు చెప్పబడుఅభిచారకర్మములలో వినియోగపడుట చూచెదము. అటులనే, ప్రవర్గ్యకర్మముల జ్యోతిష్టోమమునకు ఈ మంత్రములు వినియోగపడును. అయినను, "శం నో మిత్రః(తై. శీ. 1), సహ నావవతు"(తై. ఆ. 1) ఇతర విషయమున వినియోగించబడలేదు. కనుక, అవి ఆ విద్యను అనుసరించి చెప్పుట వలన విద్యకు సంబంధించి దానిని చెప్పుట వలన, పురుషవిద్య వలెనే ఆయా ఉపనిషత్తుల యందు చెప్పబడు విద్యలకు అంగముగా పరగణించవలెను. కనుక, ఆయా ఉపనిషత్తులలో, చెప్పబడు విద్యలలో ఈ మంత్రములు చేర్చుకొనదగినవే.

**సిద్ధాంతము-**

"శుక్రం ప్రవిధ్య" అను మంత్రమున శుక్రాదులను ఛేదించుట చెప్పబడుట వలన, అది అభిచార కర్మకు సంబంధించినదని తెలియుచున్నది. అదే విధముగా "ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి"(త్తై. శీ. 1), "తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై"(త్తై. ఆ. భృ. 1) అను మంత్రములు వేదాధ్యయనము గూర్చి చెప్పుచుండుట వలన, ఆ వేదాధ్యయనమునకు అంగమని తెలియుచున్నది. కనుక, వాటిిని విద్యాంగముగా పరిగణించ సాధ్యము కాదు. ఎట్లనిన, "హృదయం ప్రవిధ్య", "శుక్రం ప్రవిధ్య" అను మంత్రభాగములు హృదయభేదనము, శుక్రభేదనము అనబడు అభిచారకర్మలకు సంబంధించినవి అని తెలియుచున్నది. దానితో బాటు చదువబడు "శం నో మిత్రః" ఇత్యాది ఉపనిషదారంభమున చదువబడు మంత్రములు వేదాధ్యయనమునకు తప్ప, విద్యాంగములుగా పరిగణించరాదు.

### 349. యుజ్యేరన్ బ్రహ్మవిద్యాపరిసరపఠితాః శం న ఇత్యాది మంత్రాః

## 349. యుజ్యేరన్ బ్రహ్మవిద్యాపరిసరపఠితాః శం న ఇత్యాది మంత్రాః

## తాదర్థ్యాత్ సర్వవిద్యాస్వితి న తదుదితాధీతి శేషత్వ లింగాత్|

## నో చేదన్యేఽపితద్వత్ సవిధపఠనతః సంతు శుక్రం ప్రవిధ్యేత్

## ఏవం ప్రాయాః తదర్థా న చ ఘటత ఇదం లింగతోదుర్బలత్వాత్||

బ్రహ్మవిద్యాపరిసరపఠితాః- "బ్రహ్మవిదాప్నోతి పరమ్" ఇత్యాది బ్రహ్మవిద్యకు సంబంధితముగా పఠితములైన

శం న ఇత్యాది మంత్రాః- "శన్నో మిత్రం శం వరుణః" ఇత్యాది మంత్రములు

తాదర్థ్యాత్- సన్నిధిబలముచే, బ్రహ్మవిద్యకు శేషమై యండుట వలన

సర్వవిద్యాసు యుజ్యేరన్- వాటికి సంబంధించిన సమస్త బ్రహ్మవిద్యల యందు అనుసంధించబడి యుండును.

ఇతి న- ఇట్లు సందేహించిన అది అయుక్తము.

తదుదితాధీతి శేషత్వ లింగాత్- పైన చెప్పిన మంత్రములు "తేజస్వీ నావధీతమస్తు" అని అధ్యయనము తేజస్వి కావలెనని చేయు ప్రార్థనానుసారముగా యుండు "నమో బ్రహ్మణే" అను వేదనమస్కారరూపమగుటచే ఇట్లు అధ్యయనమునకు శేషమైన లక్షణము యుండుట వలన అవి ఉపాసనకు సంబంధించినవి కాదు.

నో చేత్- అట్లు కాక ఉపాసనమునకు శేషమని అంగీకరించిన

శుక్రం ప్రవిధ్య ఇతి ఏవం ప్రాయాః అన్యేఽపి- "శుక్రం ప్రవిధ్య" ఇత్యాది ఇతర మంత్రములు,

తద్వత్ సవిధ పఠనతః తదర్థాః సంతు- "శన్నో మిత్రః" ఇత్యాది మంత్రముల వలెనే బ్రహ్మవిద్యాసమీపమున పఠనము చేయబడు కారణము చేతనే విద్యకు శేషభూతము కావలెనని భావించవలసి వచ్చును.

ఇదం న ఘటతే చ- "శుక్రం ప్రవిధ్య" ఇత్యాది మంత్రములు బ్రహ్మవిద్యకు అంగమని కల్పించుట అయుక్తము. ఏలనన, "శత్రువు యొక్క శుక్రధాతువును భేదించుము, శత్రువు యొక్క హృదయమును కాల్చుము" మొదలైనట్టి పరదుఃఖమునకు ప్రార్థన చేయు కర్మములు బ్రహ్మవిద్యకు విరోధించును. అందువలన, దానిని స్వీకరించుట అయుక్తము. కనుక

లింగతో దుర్బలత్వాత్- బ్రహ్మవిద్యకు సమీపమున నుండునను లక్షణమునకు దౌర్బల్యముండుటచే అది సంభవించదు. అనగా, ఆ మంత్రములు బ్రహ్మవిద్యకు అంగములు కానేరవు.

"బ్రహ్మవిదాప్నోతి పరమ్" ఇత్యాది బ్రహ్మవిద్యకు సంబంధితముగా పఠితములైన

శం న ఇత్యాది మంత్రాః- "శన్నో మిత్రం శం వరుణః" ఇత్యాది మంత్రముల సన్నిధిబలముచే, బ్రహ్మవిద్యకు శేషమై యండుట వలన వాటికి సంబంధించిన సమస్త బ్రహ్మవిద్యల యందు అనుసంధించబడి యుండునని ఇట్లు సందేహించిన అది అయుక్తము.

పైన చెప్పిన మంత్రములు "తేజస్వీ నావధీతమస్తు" అని అధ్యయనము తేజస్వి కావలెనని చేయు ప్రార్థనానుసారముగా యుండు "నమో బ్రహ్మణే" అను వేదనమస్కారరూపమగుటచే ఇట్లు అధ్యయనమునకు శేషమైన లక్షణము యుండుట వలన అవి ఉపాసనకు సంబంధించినవి కాదు.

అట్లు కాక ఉపాసనమునకు శేషమని అంగీకరించిన "శుక్రం ప్రవిధ్య" ఇత్యాది ఇతర మంత్రములు, "శన్నో మిత్రః" ఇత్యాది మంత్రముల వలెనే బ్రహ్మవిద్యాసమీపమున పఠనము చేయబడు కారణము చేతనే బ్రహ్మవిద్యకు శేషభూతము కావలెనని భావించవలసి వచ్చును.

"శుక్రం ప్రవిధ్య" ఇత్యాది మంత్రములు బ్రహ్మవిద్యకు అంగమని కల్పించుట అయుక్తము. ఏలనన, "శత్రువు యొక్క శుక్రధాతువును భేదించుము, శత్రువు యొక్క హృదయమును కాల్చుము" మొదలైనట్టి పరదుఃఖమునకు ప్రార్థన చేయు కర్మములు బ్రహ్మవిద్యకు విరోధించును. అందువలన, దానిని స్వీకరించుట అయుక్తము. కనుక కేవలము బ్రహ్మవిద్యకు సమీపమున నుండునను లక్షణమాత్రమున అది సంభవించదు. అనగా, ఆ మంత్రములు బ్రహ్మవిద్యకు అంగములు కానేరవు.

ఇంతటితో "వేధాధ్యధికరణము" ముగిసినది.

## ||హాన్యధికరణము||3-3-11||

## || హానౌ తు ఉపాయనశబ్దశేషత్వాత్ కుశాచ్ఛందస్తుత్యుపగానవత్తదుక్తమ్||3-3-26||

హానౌ తు- (పుణ్యపాపములు ఉపాసకుని వదలిపోయినవని చెప్పు) హానివాక్యమును మాత్రమో(పుణ్యపాపములు ఇతరులకు చేరునను చెప్పు ఉపాయన) వాక్యమును మాత్రమో చెప్పునపుడు, చెప్పబడనటువంటి వేఱొక దానిని కూడ చేర్చుకొనవలెను.

ఉపాయనశబ్దశేషత్వాత్- ఉపాయన వాక్యము హానివాక్యమునకు శేషముగా నుండుట వలన

కపశాచ్ఛందస్తుత్యుపగానవత్- కుశా, ఛందస్సు, స్తుతి, ఉపగానము అను వాటి విషయమున (ఒకచో చెప్పబడిన వాక్యము వేఱొక చోట శేషముగా తీసికొనబడుట) వలెనే

తదుక్తమ్- పూర్వమీమాంస యందు ఈ విషయము చెప్పబడినది.

హానమును గాని, ఉపాయనమును గాని దేనినైన నొక్కదానిని మాత్రము ఒక్క విద్య యందు అనుసంధించు కొనవలెనను పూర్వపక్షము అయుక్తము. ఏలనన, కుశాచ్ఛందస్తుత్యుపగానములందు ఒక శాఖ యందు పఠింపబడిన వాక్యము శేషమగుటచే హానమును అనుసంధించుకొను తావున ఉపాయనము సహితము అనుసంధించుకొనవలెనని పూర్వమీమాంస యందు చెప్పబడినది.

విషయము/ సంశయము-

వెనుకటి అధికరణమున, "బ్రహ్మ విద్యను అనుసరించి చెప్పబడు కొన్ని మంత్రములు ఆ విద్యకు అంగములు కావు" అని నిర్ణయించబడినది. అదే విధముగా, బ్రహ్మోపాసనమును విధించు వాక్యములకు దగ్గరలో చెప్పబడు కొన్ని విషయముల గూర్చి ఈ అధికరణమున పరిశీలించబడుచున్నది. అనగా, పరమాత్మవస్తువును చేరు ఉపాసకునిపుణ్యపాపములు ఆతనిని విడచి పోవునని రెండు శాఖల యందు చెప్పబడినది. వేఱొక శాఖలో ఆతని పుణ్యపాపములు ఇతరులకు చేరునని చెప్పబడినది. అనగా

1. పరమపదమును పొందు ఉపాసకుని వదలి పుణ్యపాపములు పోవుట యను హాని,

2. అవి మఱి కొంతమందికి చేరుట అను ఉపాయనము అనునవి చెప్పబడినది.

ఎట్లనిన, ఛాందోగ్యమున, "అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చంద్ర ఇవ రాహోర్ముఖాత్ ప్రముచ్య|

ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవాని"(ఛాం. 8-13-1) "అశ్వము తన రోమములు వదల్చుకున్నట్లు పాపములను వదలి చంద్రుడు రాహుముఖము నుండి విడిపించుకున్నట్లు శరీరము నుండి విడుదల పొంది@ నిత్యమైన పరమపదమును నేను పొందగలను")

ముండకోపనిషత్తులో "తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనం సామ్యముపైతి"(ఎప్పుడు పరమపురుషుని చూచునో అప్పుడు ఉపాసకుడు పుణ్యపాపములు వదలి, శరీరసంబంధము లేనివాడై, ఆ పరమపురుషునితో సమానమైన స్థితిని పొందును" అని పుణ్యపాపములను వదలుట అను "హాని" చెప్పబడినది. శాట్యాయన శాఖలో "తస్య పుత్రా దాయముపయాంతి సుహృదస్సాధుకృత్యాం ద్విషంతః పాపకృత్యామ్"(మోక్షమును పొందు ఆ ఉపాసకుని పుత్రులు అతని ఆస్తిని పొందెదరు. పాప, పుణ్యములు క్రమముగా శత్రువులును, మిత్రులును పొందెదరు." అని పాప, పుణ్యములు ఇతరులకు చేరుట యను ఉపాయనము చెప్పబడినది. కౌషీతకీ లో "త్వత్సుకృతదుష్కృతే ధూమతే తస్యప్రియా జ్ఞాతయః సుకృతముపయంతి అప్రియా దుష్కృతమ్"(ఉపాసకుడు శరీరమును వదలునపుడు పుణ్యపాపములను వదలుచున్నాడు. వాని ప్రియులు, అప్రియులు వాని పుణ్యపాపములను పొందెదరు. ) అని హాని, ఉపాయనము రెండునూ చెప్ప బడినవి. హాని, ఉపాయనము అనునవి ఈ రెండును ఒక్కొక్క విద్య యందు చెప్పబడిననూ, బ్రహ్మవిద్యలను అనుష్ఠించు అందరకునూ ఆ రెండునూ ఆవశ్యకము కనుక, అన్ని విద్యలకూ వాటిని అంగమనియే పరిగణించవలెను. ఇక, అన్ని విద్యల యందునూ కౌషీతకీ లో చెప్పబడినట్లు హాని, ఉపాయనములు అను రెండింటినీ విచారించ వలయునా, రెండునూ చెప్పబడిన కౌషీతకీలో మాత్రము రెండింటినీ పరిగ్రహించి, అట్లుకాక, ఒక్కటి మాత్రమే చెప్పబడిన చోట్ల అర్థానిని మాత్రమే పరిగ్రహించవలయునా అను సంశయము ఈ అధికరణమున పరిష్కరించబడుచున్నది.

**పూర్వపక్షము-**

ఏయే శాఖల యందు ఎట్లు చెప్పబడియున్నదో, ఆయా శాఖల యందు ఆ విద్యల యందు చెప్పబడినట్లే పరిగ్రహించవలెను. అనగా, కౌషీతకీ లో రెండిటినీ చెప్పి, మిగిలిన వాటిలో ఒక్కటే చెప్పుట వలన, ఆ చెప్పిన దానినే విచారించిన చాలునని తెలియుచున్నది.

**సిద్ధాంతము-**

కొన్ని శాఖలలో హాని, కొన్ని శాఖలలో ఉపాయనము చెప్పబడిననూ, ఆ రెండింటినీ అన్ని విద్యల యందునూ విచారించుటయే యుక్తము. ఏలనన, ఉపాయనమును చెప్పు వాక్యము హాని వాక్యమునకు శేషమై యున్నది.

కాని, "ఒక శాఖలో చెప్పబడినవి వేఱొక శాఖలో వాటికెట్లు శేషమని, అనగా అంగమని చెప్పనగును?" అని ఒక సంశయము కలుగ వచ్చును. ఇందులకు, భాష్యకారులు, పూర్వమీమాంస యందలి

నాలుగు దృష్టాంతములను చూపి, తదనుసారముగా, అట్లు గ్రహించుట ఆంగీకారయోగ్యమేనని నిరూపించి యున్నారు.

కనుక, హాని, ఉపాయనములలో ఒక్క దానినే ప్రస్తావంచిననూ, రెండింటినీ ఆయా విద్యలలో పరిగ్రహించ వలెనని తెలియుచున్నది.

### 350. శాఖే ద్వే ముక్తిభాజః క్వచన కథయతః పుణ్యపాప ప్రహాణమ్

**350. శాఖే ద్వే ముక్తిభాజః క్వచన కథయతః పుణ్యపాప ప్రహాణమ్**

**బ్రూతేऽన్యే తత్రప్రవేశం ప్రియతదితరయోః దాయ సంక్రాంతి కాలే|**

**హానం చోపాయనం చ క్వచిదితి పృథగామ్నాత సంపర్కసిద్ధిః**

**వాక్యం శాఖాంతరస్థం భవతి హి విహితాకాంక్షయా వాక్యశేషమ్||**

ద్వే శాఖే- "అశ్వ ఇవ రోమాణి విధూయ పాపమ్", "తథా విద్వాన్ పుణ్యపాపే విధూయ" అని సామ, అధర్వణ అను రెండు శాఖల యందు

ముక్తిభాజః- ముక్తిని పొందు పురుషుని

పుణ్యపాప ప్రహాణమ్- పుణ్య, పాపముల త్యాగము

క్వచన- ఎవరికి చేరునని నిర్దేశించబడకనే

కథయతః- చెప్పబడును.

అన్యా- శాఠ్యాయన శ్రుతి

దాయ

సంక్రాంతి కాలే- పిల్లలకు దాయభాగమునిచ్చి, చనిపోవు కాలమున

ప్రియతదితరయోః తత్రప్రవేశం బ్రూతే- "తస్య పుత్రాః దాయముపయంతి, సుహృదః సాధుకృత్యాం ద్విషంతః పాపకృత్యాం" అని మిత్రులు, శత్రువుల యందు పుణ్యపాపముల ప్రవేశమును క్రమముగా ప్రతిపాదించును.

క్వచిత్- కౌషీతకీశాఖ యందు

హానమ్ చ ఉపాయనం చ- "తత్సుకృత దుష్కృతే ధూమతే", "తస్యప్రియాః జ్ఞాతయః సుకృతముపయంతి అప్రియాః దుష్కృతమ్" అని ముక్తుని వదలి పాప, పుణ్యములు మిత్రులకు, శత్రువులకు

పృథగామ్నాత సంపర్కసిద్ధిః- వేఱ్వేఱుగా చేరుట విధించుట వలన వారికి ఆ పుణ్యపాపములు సిద్ధించును.

శాఖాంతరస్థం వాక్యమ్- ఇతర శాఖ యందున్న వాక్యము

విహితాకాంక్షయా- తాను విధించిన అర్థపు ఆకాంక్షను అనుసరించి

వాక్య శేషం భవతి- ఆ వాక్యార్థస్వరూపమునకు శేషముగా ఏర్పడునని పూర్వ మీమాంస యందు ప్రసిద్ధమైనది.

"అశ్వ ఇవ రోమాణి విధూయ పాపమ్", "తథా విద్వాన్ పుణ్యపాపే విధూయ" అని సామ, అధర్వణ అను రెండు శాఖల యందు ముక్తిని పొందు పురుషునికి పుణ్య, పాపముల త్యాగముఎవరికి చేరునని నిర్దేశించబడకనే చెప్పబడినది.

శాట్యాయన శ్రుతి

పిల్లలకు దాయభాగమునిచ్చి, చనిపోవు కాలమున "తస్య పుత్రాః దాయముపయంతి, సుహృదః సాధుకృత్యాం ద్విషంతః పాపకృత్యాం" అని మిత్రులు, శత్రువుల యందు పుణ్యపాపముల ప్రవేశమును క్రమముగా ప్రతిపాదించుచున్నది.

కౌషీతకీశాఖ యందు "తత్సుకృత దుష్కృతే ధూమతే", "తస్యప్రియాః జ్ఞాతయః సుకృతముపయంతి అప్రియాః దుష్కృతమ్" అని ముక్తుని వదలి పాప, పుణ్యములు మిత్రులకు, శత్రువులకు వేఱ్వేఱుగా చేరుట విధించుట వలన వారికి ఆ పుణ్యపాపములు సిద్ధించునని తెలియుచున్నది.

అట్లైన, వేఱొక శాఖ నుండి ఈ విషయమై అర్థమును పరిగ్రహించవచ్చునా యనిన, ఇతర శాఖ యందున్న వాక్యము తాను విధించిన అర్థపు ఆకాంక్షను అనుసరించి

ఆ వాక్యార్థస్వరూపమునకు శేషముగా ఏర్పడునని పూర్వ మీమాంస యందును ప్రసిద్ధమైనది. కనుక, అట్లు స్వీకరించుట దోషము కాదు.

పూర్వమీమాంస యందు ఇందులకు నాల్గు దృష్టాంతములు చూబడుచున్నవి.

1."కుశా" అని ఒక శాఖలో చెప్పబడినప్పుడు, ఆ సమిధలు ఏ వృక్షము నుండి గ్రహించవలెనని తెలుసుకొనుటకు, వేఱొక శాఖలో "ఔదుంబర్యాః కుశాః" అని చెప్పుట వలన, మొదటి వాక్యమునకు ఇది వాక్యశేషమగుచున్నది.

2. "దేవాసురాణాం ఛందోభిః" అను వాక్యార్థమును పూరించునది "దేవచ్ఛంధాంసి పూర్వమ్" అను శాఖాంతర వాక్యము.

("దేవాసురాణామ్ ఛందోభిః" అను వాక్యమున దేవఛందస్సును ముందు చెప్పవలెనా, అసుర ఛందస్సు ముందు చెప్పవలెనా అను సంశయమునకు, సమాధానము వేఱొక శాఖలో "దేవచ్ఛందాంసి పూర్వమ్" అని చెప్పబడినది.

3."షోడశినః స్తోత్రం ఉపాకరోతి" అను వాక్యమున, "ఎప్పుడు" ఈ స్తోత్రమును చేయవలెను అను ఆకాంక్షను శాఖాంతరమునందున్న "సమయా విహితే సూర్యే" అనగా "సూర్యుడు అస్తమించుచున్నపుడు" అను వాక్యముచే స్పష్టమగును.

4.అట్లే "ఋత్విజః ఉపగాయంతి" అని(ఋత్విక్కులు ఉపగానము చేయుదురు) అని సామాన్యముగా చెప్పబడు ఋషివాక్యమునకు "అధ్వర్యు కాని ఋత్విక్కులే ఉపగానము చేయవలెను" అని "సాధ్వర్యురుపగాయతే" అను వాక్యము పూర్వవాక్యమునకు శేషముగా అర్థపూర్తిని కలుగఁజేయును.

ఇట్లు, ఒక శాఖలో నున్న వాక్యములకు, వేఱొక శాఖలోని వాక్యములచే అర్థపూర్తి కల్పించుట పూర్వమీమాంస యందు ప్రసిద్ధమే కనుక, ప్రకృతమున కూడ, ఒక శాఖలో పుణ్యపాపములు పోవునని మాత్రమే చెప్పబడి, వేఱొక శాఖలో ఆ మృతి చెంది ముక్తుడగుచున్న జీవుని పుణ్యపాపములు వాని మిత్రులకు, శత్రువులకు సంక్రమించునని చెప్పబడినప్పుడు, "అనుక్తమ్ అన్యతో గ్రాహ్యమ్" అనినట్లు, ఒక శాఖలో వాక్యపు అర్థపూర్తి వేఱొక శాఖ నుండు వాక్యార్థముచే గ్రహించనగును.

### 351. ఇత్థం బ్రహ్మజ్ఞకర్మత్యజనమితర సంక్రాంతి సంపృక్తమస్తు

**351. ఇత్థం బ్రహ్మజ్ఞకర్మత్యజనమితర సంక్రాంతి సంపృక్తమస్తు**

**స్వాచ్ఛింతాయాం వ్యవస్థా పృథగనుపఠనాదిత్యసత్ క్లృప్తిదోస్థ్యాత్|**

**సర్వేషాం ముక్తిభాజాం ద్వితయమపి యథోపాస్తి సాధ్యం సమానమ్**

**తచ్చింతాసౌ తథా తన్మహిమ విద ఇతి స్వాపనీయోభయత్ర||**

ఇత్థమ్- మొదట చెప్పబడిన న్యాయము వలెనే,

బ్రహ్మజ్ఞకర్మత్యజనమ్- బ్రహ్మోపాసకుల సుకృత, దుష్కృతరూపమైన కర్మల పరిత్యాగము

ఇతర సంక్రాంతి సంపృక్తమ్- ఇతర మిత్రులకు, శత్రువులకు సంక్రమించుట చేత వారికి, సంబంధించినదే కావచ్చును.

పృథక్ అనుపఠనాత్ చింతాయామ్ వ్యవస్థాస్యాత్- కొన్ని చోట్ల త్యాగము, మఱి కొన్ని తావుల సంక్రమించుటయు, ఇంకను కొన్ని చోట్ల సుకృత, దుష్కృత కర్మల త్యాగము, మఱియు మిత్రులకు, శత్రువులకు అవి సంక్రమించును అనియు ఇట్లు పలు విధముల చెప్పుట చేత వీటిని విచారించునపుడు వికల్పము కలుగవచ్చును. అనగా, కొన్ని తావుల కేవలము త్యాగము మాత్రము, కొన్ని చోట్ల కేవలము ఉపాయనము మాత్రము, మఱి కొన్ని చోట్ల రెండునూ కూడ కావచ్చును.

ఇత్యసత్- ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలనన

క్లుప్తి దౌస్థ్యాత్- వేఱు రూపమున కల్పన చేయుట న్యాయము కాకపోవుట వలన అది సరి కాదు.

ముక్తి భాజాం సర్వేషామ్- అందరు ముముక్షువులకూ

యథోపాస్తి- ఉపాసనానుగుణముగా

ద్వితీయమపి సాధ్యం సమానమ- యథాక్రతున్యాయముచే సుకృత, దుష్కృతముల హానము(పోవుట) మఱియు, మిత్ర, శత్రువులచే ఉపాదానము(గ్రహింపబడుట) అను రెండు ఫలములునూ సమానమగును.

తన్మహివిదః- బ్రహ్మజ్ఞుల మహిమను తెలిసిన

తచ్చింతా అసౌ- ఉపాసనమునకు అధికారి అయిన వాని హానోపాయన విచారము

తథేతి ఉభయత్ర స్థాపనీయా- అట్లు సమానమైన కారణమున ఈ రెండింటినీ ఆలోచించవలెను. ముక్తిని అపేక్షించు ఉపాసకులందరూ ఉపాసనము వలన సిద్ధించు ఈ రెండింటినీ సమానముగా స్థాపించవలెను.

మొదట చెప్పబడినట్లే, బ్రహ్మోపాసకుల సుకృత, దుష్కృతరూపమైన కర్మల పరిత్యాగమును, అవి ఇతర మిత్రులకు, శత్రువులకు సంక్రమించునని చెప్పబడుట చేతను అవి వారికి, సంబంధించవచ్చును. కాని, కొన్ని చోట్ల త్యాగము మాత్రమే చెప్పి, మఱి కొన్ని తావుల ఇతరులకు సంక్రమించుటయును చెప్పి, ఇంకను మఱి కొన్ని చోట్ల సుకృత, దుష్కృత కర్మల త్యాగమును, మఱియు మిత్రులకు, శత్రువులకు అవి సంక్రమించుటయను కూడ చెప్పి, ఇట్లు పలు విధముల చెప్పబడుట చేత వీటిని విచారించునపుడు వీనిని వివిధ వికల్పములుగా గ్రహించవచ్చును. అనగా, కొన్ని తావుల కేవలము త్యాగము మాత్రము, కొన్ని చోట్ల కేవలము ఉపాయనము మాత్రము, మఱి కొన్ని చోట్ల రెండునూ కూడ కావచ్చును కదా.

అని ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలనన

అది శ్రుతివిరుద్ధమగును. అందరు ముముక్షువులకూ ఉపాసనానుగుణముగా యథాక్రతున్యాయముచే సుకృత, దుష్కృతముల హానము(పోవుట) మఱియు, మిత్ర, శత్రువులచే ఉపాదానము(గ్రహింపబడుట) అను రెండు ఫలములునూ సమానమగును, తప్ప తత్పలము

కొంతమందికి ఒక విధముగను, మఱి కొంతమందికి వేఱొక విధముగను యుండునట్లు శ్రుతి విధించదు.

బ్రహ్మజ్ఞుల మహిమను తెలిసిన ఉపాసనమునకు అధికారి అయిన వాని హానోపాయన విచారము అట్లు సమానమైన కారణమున ఈ అన్ని తావులను చెప్పబడిన విషయములను సమీకరించుకొని ఆలోచించవలెను. ముక్తిని అపేక్షించు ఉపాసకులందరూ ఉపాసనము వలన సిద్ధించు ఈ హానోపాయనముల విషయమై వేఱ్వేఱు శాఖలలో చెప్పబడినది సమన్వయించుకొని గ్రహించవలెను.

### 352. కర్త్రా తేనైవ భోగ్యం శుభమితరదపి స్థాపితం కర్మకాండే

**352. కర్త్రా తేనైవ భోగ్యం శుభమితరదపి స్థాపితం కర్మకాండే**

**తస్మాత్ బ్రహ్మజ్ఞకర్మ ద్విషతి సుహృది వా నాపతేదిత్యయుక్తమ్।**

**విద్యామాహాత్మ్యతో యత్ విగళతి విదుషః కర్మ తత్సాధ్యతుల్యమ్**

**విద్యత్రత్వద్వేష భక్త్యోః ఫలమితి కథనే వాక్య తాత్పర్యసిద్ధేః॥**

కర్మకాండే- కర్మకాండమునందు

"శాస్త్ర ఫలం ప్రయోక్తరి" ఇత్యాదులననుసరించి

శుభం ఇతరదపి- పుణ్యమో, పాపమో అయిన కర్మమును

తేనైవ కర్త్రా- ఏమేమి ఎవరు చేయునో వాని చేతనే

భోగ్యమ్ స్థాపితమ్- దాని ఫలము అనుభవించవలెనను సిద్ధాంతము చేయబడినది.

తస్మాత్- ఆ కారణము వలన అనగా ఒకరు చేసిన కర్మమును వేఱొకరు అనుభవించుట కుదరని కారణమున

బ్రహ్మజ్ఞ కర్మ- బ్రహ్మోపాసకుడు చేసిన పుణ్య, పాప రూపమైన కర్మలు

ద్విషతి సుహృది నాపతేత్- బ్రహ్మోపాసకుల ద్వేషులకైనను, అథవా వారి మిత్రులకైనను గాని, సంక్రమించదు.

ఇతి అయుక్తమ్- అని ఇట్లు సందేహించుట అయుక్తము.

విదుషః-విద్యామాహాత్మ్యతో- ఒక బ్రహ్మవేత్తకు ఉపాసనాసామర్థ్యముచే

యత్కర్మవిగళతి- పాపరూపమైన ఏ కర్మ నాశమగునో

తత్సాధ్య తుల్యమ్- అందువలన కల్గు సమానమైన ఫలము

విద్వత్ ప్రద్వేష భక్త్యోః ఫలం ఇతి- బ్రహ్మోపాసకుని ద్వేషించుటయూ, ఆతని యందు ప్రీతి కల్గి యుండుటయూ ఇత్యాదుల ఫలమని

కథనే- ప్రతిపాదించుట యందు

వాక్య తాత్పర్య సిద్ధేః- ఈ వాక్యము యొక్క తాత్పర్యము సిద్ధించుట వలన చేయబడిన పుణ్య-పాపరూపమైన కర్మములకు ఫలము సిద్ధమని సమర్థితమైనది.

కర్మకాండమునందు

"శాస్త్ర ఫలం ప్రయోక్తరి" ఇత్యాది వాక్యములననుసరించి

పుణ్యమో, పాపమో అయిన కర్మమును ఏమేమి ఎవరు చేయునో వాని చేతనే

దాని ఫలము అనుభవించవలెనను సిద్ధాంతము చేయబడినది, కనుక అనగా ఒకరు చేసిన కర్మమును వేఱొకరు అనుభవించుట కుదరని కారణమున

బ్రహ్మోపాసకుడు చేసిన పుణ్య, పాప రూపమైన కర్మలు బ్రహ్మోపాసకుల ద్వేషులకైనను, అథవా వారి మిత్రులకైనను గాని, సంక్రమించదు.

అని ఇట్లు సందేహించుట అయుక్తము. (అనగా ఈ సందర్భమున, ఒకరు చేసిన కర్మమునకు ఫలము వేఱొకరు అనుభవించుట అసమంజసమని భావించరాదు)

ఒక బ్రహ్మవిద్యావేత్తకు తన ఉపాసనాబలముచే పుణ్యపాపరూపమైన ఏ కర్మ నాశమగునో అందువలన కల్గు సమానమైన ఫలము

బ్రహ్మోపాసకుని ద్వేషించుటయూ, ఆతని యందు ప్రీతి కల్గి యుండుటయూ కల్గి యుండు ఆయామిత్రులకు, శత్రువులకు లభించు ఫలమని

ఈ వాక్యము యొక్క తాత్పర్యము. కనుక, ఆ బ్రహ్మవిద్యోపాసకుని శేషపుణ్యపాపఫలములు ఇతరులకు సంక్రమించుననుట అయుక్తము కానేరదు.

ఇంతటితో హాన్యధికరణము ముగిసినది.

## ||సాంపరాయాధికరణము||3-3-12||

## ||సూ.|| సాంపరాయే తర్తవ్యాభావాత్తథా హ్యన్యే||3-3-27||

సాంపరాయే-దేహము నుండి జీవుడు బయల్వెడలు సమయమున,

(సుకృత దుష్కృతే- బ్రహ్మవేత్తను పుణ్యపాపములు

హీయేతే- విడచుచున్నవి) ఏలననగా

తర్తవ్యాభావాత్- తరువాత వాని వలన పొందవలసిన సుఖదుఃఖభోగములు మఱేమియును లేకపోవుట వలన

తథాహి - అట్లే కదా

అన్యే - ఇతర శాఖల వాక్యములు(చెప్పుచున్నవి).

దేహమునుండి జీవుడు బయల్వెడలిన తరువాత పుణ్యపాపముల వలన బ్రహ్మవేత్త పొందవలసిన సుఖదుఃఖాదులేమియును లేనందున, దేహవియోగకాలముననే అవి ఆతనిని వదలుచున్నవని తెలియుచున్నది. కొందరు ఇతరశాఖల వాక్యములు కూడ ఇట్లే బోధించుచున్నవి.

## ||సూ.|| ఛందత ఉభయావిరోధాత్||3-3-28||

ఉభయావిరోధాత్- శ్రుతులకును వస్తుస్థితికిని విరోధము లేక,

ఛందతః- ఇష్టానుగుణముగా, పదములనన్వయించుకొన వచ్చును.

శ్రుతులకును, వస్తు స్థితికిని పరస్పరవ్యతిరేకత లేనియట్లు, ఇష్టానుగుణముగ పదములనన్వయించుకొన వచ్చును.

## ||సూ.||గతేరర్థవత్త్వముభయథాన్యథా హి విరోధః||3-3-29||

ఇది పూర్వపక్షసూత్రము.

ఉభయథా- రెండు పక్షములను

కర్మ క్షయమైన తరువాతనే

గతేః- అర్చిరాది మార్గ గమనమును తెల్పు శ్రుతులకు

అర్థవత్త్వమ్- సార్థక్యము లభించును. హి- ఏలననగా

అన్యథా- అట్లు కాకున్న

విరోధః- విరోధము ( సూక్ష్మశరీరము కూడ నశించిపోవును కనుక శరీరము లేని జీవాత్మ అర్చిరాది మార్గమున వెళ్ళుటయే) కుదరక పోవును.

సుకృత, దుష్కృతములలో కొంతభాగము దేహవియోగకాలముననను, మిగిలినవి తరువాతను నశించునని ఇట్లు ఉభయత్ర కర్మక్షయమైననే అర్చిరాది గమనము విధించునట్టి శ్రుతి సార్థకమగును. అట్లు కాకున్న దేహవియోగ కాలముననే కర్మము నిశ్శేషముగా నశించునేని, అట్టి జీవునికి అర్చిరాదిమార్గ గమనమే అసంభవమగును.

## || సూ.|| ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేః లోకవత్||3-3-30||

ఉపపన్నః- శరీర వియోగసమయముననే సమస్త కర్మలును నిశ్శేషమగుట అసంభవము. ఏలనన

తల్లక్షణార్థోపలబ్ధేః- అట్టి శరీరము వలన కలుగవలసిన కార్యములు జరుగుచున్నట్లు కన్పడుటచే, ఎట్లనిన

లోకవత్- లోకవ్యవహారము వలన(పంటకు నీరు ఇచ్చిన చెఱువు పంట పండిన తరువాత స్నానాదులకు ఉపయోగపడు విధమున, కర్మానుభవమునకు కల్గిన సూక్ష్మశరీరము కర్మ వదలిపోయిన పిదప కూడ బ్రహ్మవిద్యామాహాత్మ్యమున ముక్తుడు అర్చిరాదిమార్గమున పోవుటకుపకరించును).

శరీరవియోగ సమయమున సమస్తకర్మలు నిశ్శేషముగ నశించుట సంభవమే. ఏలనన, శరీరము వలన కావలసిన కార్యములు జరుగుచున్నట్లే, లోకమున దృష్టాంతములు (పంటనీటి చెఱువు పిదప త్రాగుటకు కూడ ఉపయోగపడినట్లు) చూచుచున్నాము.

## ||సూ.|| యావదధికారమవస్థితిరాధికారికాణామ్||3-3-31||

అధికారికాణామ్- ఒక

కార్యమున నియమింపబడిన

వారికి

యావదధికారమ్- ఆ కార్యము పూర్తి యగు వరకును

అవస్థితిః- కర్మముండును.(అంత వరకూ అర్చిరాదిగతి లేదు).

ఒక కార్యవిశేషమున నియమింపబడిన వశిష్ఠాది అధికారపురుషుల విషయమున, ఆ కార్యము ముగియువరకును, వారి కర్మములు నశించవు.

విషయము/ సంశయము-

పుణ్యపాపములు ఉపాసకుని వీడిపోవునని వెనుక అధికరణమున చెప్పబడినది. . అటులయిన, ఆ వీడిపోవుట ఎప్పుడు జరుగునను విషయము ఈ అధికరణమున విచారించబడుచున్నది. అనగా, ఉపాసకుని పుణ్యపాపమల యందు ఒక భాగము దేహమును వీడి పోవునప్పుడును, మిగిలిన భాగము పరమపదమునకు పోవు మార్గమున వదలి పోవుచున్నవా, లేక దేహమును వీడిన క్షణముననే ఈ పుణ్యపాపములు కూడ సంపూర్ణముగా వదలిపోవుచున్నవా అను సంశయము ఈ అధికరణమున పరిష్కరింపబడుచున్నది.

పూర్వపక్షము-

1.కౌషీతకీ ఉపనిషత్తున, "స ఏతమ్ దేవయానం పంథానమ్ ఆపద్య అగ్నిలోకమాగచ్ఛతి(ఆ బ్రహ్మోపాసకుడు అర్చిరాదిగతిలో వెళ్ళుట ప్రారంభించి మొదట అగ్ని లోకమునకు వచ్చును."

అని ప్రారంభించి "స ఆగచ్ఛతి విరజా నదీమ్| తాం మనసాత్యేతి తత్ సుకృత దుష్కృతే మతే(అతడు విరజానదికి వచ్చుచున్నాడు, దానిని సంకల్పముచే దాటుచున్నాడు, పుణ్యపాపములను పోగొట్టుకొనుచున్నాడు) అని చెప్పబడినది. ఈ వాక్యము వలన, ఉపాసకుని, పుణ్యపాపములు పరమపదము పోవు మార్గముననే వదలిపోవుచున్నవని తెలియుచున్నది.

2.ఛాందోగ్యమున "అశ్వ ఇవ రోమాణి ....బ్రహ్మలోకమభిసంభవామి" (అశ్వము తన రోమములను దులుపుకుంటున్నట్లును, చంద్రుడు రాహుముఖము నుండి విడి వడినట్లుగను శరీరమును వదలి, భాగ్యశాలి యైన నేను నిత్యమైన బ్రహ్మలోకమును పొందుచున్నాను. ) అని చెప్పబడినది. దీని వలన దేహమును వదలి వెళ్ళిన వెంటనే పుణ్యపాపములు వదలిపోవుచున్నవని తెలియుచున్నది. అనగా కొన్ని

సందర్భములలో కొంత భాగము దేహత్యాగసమయముననే పుణ్యపాపములు వీడిపోవునని తెలియుచున్నది.

3. శాట్యాయన శాఖలో "సుహృదః సాధుకృత్యాం, ద్విషంతః పాపకృత్యామ్"(ఆ ఉపాసకుని పుణ్యమును స్నేహితులును, పాపములు శత్రువులునూ పొందుచున్నారు.) అని చెప్పబడినది.

4. పై వాక్యముల వలన పుణ్యపాపములలో ఒక భాగము దేహమును దేహమును వదలి ఉపాసకుడు వెళ్ళునపుడును, మిగిలిన భాగము పరమపదము వెళ్ళు మార్గమునను వదలి పోవునని తెలియు చున్నది.

5. అట్లు కాక,దేహమును వదలి పోవునపుడే పుణ్యపాపములన్నియూ పోవుననిన, కర్మ వలన ఏర్పడిన సూక్ష్మశరీరము కూడ నశించవలసి యుండును. ఇట్లు సూక్ష్మశరీరము కూడ నశించిన పిదప శరీరము నందలి ఆత్మ అర్చిరాదిమార్గమున వెళ్ళుట సాధ్యము కాదు. కనుక, ఇట్లు శరీరమును వదలి పోవునపుడు ఉపాసకుని కర్మలు సంపూర్ణముగా వదలిపోవునని చెప్పుట కుదరదు కనుక, కర్మల యందు ఒక భాగము దేహత్యాగ సమయమునను తరువాత మఱియొక భాగమును వదలిపోవునని చెప్పుకొనవలసి యుండును.

సిద్ధాంతము-

1. దేహమును వదలి పోవునపుడే ఉపాసకుని పాపపుణ్యములు పూర్తిగా ఆతనిని వదలిపోవుచున్నవి. అతడు దేహమను వదలిన పిదప బ్రహ్మానుభవమును తప్ప, కర్మానుభవమును

అనుభవించవలసిన పని లేదు. ఈ విషయమే "ఏష సంప్రసాదో అస్మాత్ శరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణ అభినిష్పద్యతే"(ఛాం. 8-12-2) యందు ఈ దేహమును వదలి, పరంజ్యోతిని చేరి, తన స్వరూపప్రకాశమును పొందుచున్నట్లు శ్రుతి యందు చెప్పబడినది.

2.కౌషీతకీ ఉపనిషత్ లో "ఏతం దేవయానం పంథానమాపద్య తత్ సుకృత దుష్కృతే ధూమతే" అనగా "ఉపాసకుడు అర్చిరాది మార్గమున ప్రయాణమునారంభించి, పుణ్యపాపములను పోగొట్టుకొనుచున్నాడు" అని అర్థము చేసికొనవలెను. అనగా, దేహత్యాగసమయముననే పుణ్యపాపములు వదలిపోవుచున్నవని అర్థము.ఇట్లు, శ్రుతివాక్యములలో ముందు చెప్పబడిన వాక్యమును తరువాత అన్వయము చేసికొని సందర్భోచితముగా అర్థము చేసికొనుటయే సమంజసము.

3. కర్మలు లేక సూక్ష్మశరీరముండుటకు సాధ్యము కాదు కనుక, కర్మఫలములతోనే జీవుడు అర్చిరాదిమార్గమన ప్రయాణించుటను వాదము అయుక్తము. కర్మ లేకున్ననూ శరీరముండవచ్చును. ముక్తుడు పరంజ్యోతిస్వరూపుడైన పరమాత్మను పొంది "స స్వరాట్ కామచారో భవతి.."(ఆ ముక్తుడు కర్మవశ్యుడు కాక, అన్ని లోకముల యందును స్వేచ్ఛగా సంచరించును") అని చెప్పబడుట వలన, ముక్తాత్మకు కూడ శరీరముండును. తన బ్రహ్మవిద్యోపాసనామహాత్మ్యము వలన, ఉపాసకుడు, సూక్ష్మశరీరముతో అర్చిరాది మార్గమున ప్రయాణించును. అయితే, ఈ సూక్ష్మశరీరము కర్మానుభవమునకు కదా, కర్మఫలమే లేకున్న శరీరమెట్లు సంభవము? అను ప్రశ్నకు సమాధానముగా లోకమున నొక దృష్టాంతమును చూడవచ్చును. పంటచేలకుపయోగపడు చెఱువే, ఆ పండిన పంట ననుభవించునపుడు త్రాగుటకు నీరుగా కూడ ఉపకరించును కదా. కనుక, కర్మఫలములు తొలగినను, జీవుడు సూక్ష్మశరీరము కల్గి యుండుటకు అభ్యంతరము లేదు.

4. ఇచ్చట

గ్రహించవలసినది, అర్చిరాది మార్గప్రయాణ యోగమెవరికి కల్గునో వారికి మాత్రమే దేహత్యాగమైనచో కర్మఫలములు తొలగిపోవును. కాని, కొంతమంది అధికారపురుషులకు, వారి వారి పదవులకు కారణమైన కర్మానుభవము పూర్తి కాక యుండినచో ఆ పదవీకాలమున్నంతవరకూ వారికి అర్చిరాదిగతి యోగము కలుగదు. అనగా, అర్చిరాదియోగము కల్గిన వారికి తప్ప మిగిలిన జ్ఞానులందరకూ దేహత్యాగసమయమున కర్మఫలములు వీడిపోవుట జరుగదు.

## 353. కర్మోద్ధోతిర్ముముక్షోః క్వచిదుపనిషది శ్రూయతే సాంపరాయే

**353. కర్మోద్ధోతిర్ముముక్షోః క్వచిదుపనిషది శ్రూయతే సాంపరాయే**

**మార్గోన్యస్యాం ద్విధైవం శకలశ ఇహ తచ్చింతనం చాస్తు మాభూత్|**

# న హ్యుక్తం కర్మసాధ్యం పథి ఫలమథ గత్యర్థ దేహానువృత్తిమ్

# ముక్త్యైవిద్యేవకుర్యాధఘహతివచనే పాశతోర్థోబలీయాన్||

ఉపాసకుని సుకృత-దుష్కృతముల త్యాగమును వాటి ఉపాయనమును అన్ని బ్రహ్మోపాసనముల యందును విచారించవలెనని, వెనుక నిశ్చయించ బడినది. ఆ పుణ్యపాపముల త్యాగము దేహవియోగసమయమున సంభవించునో అథవా దేహోత్క్రమణమైన పిదప మార్గమున సంభవించునో అథవా రెండు సందర్భములనూ కొలది కొలదిగా సంభవించునో యను విషయము ఇచ్చట విచారించబడి, దేహవియోగసమయముననే సుకృత దుష్కృతములు నిశ్శేషముగా పరిత్యక్తమగునని ఇందు నిశ్చయించబడుచున్నది.

క్వచిదుపనిషది- కొన్ని ఉపనిషత్తుల యందు అనగా ఛాందోగ్యమున "అశ్వ ఇవ రోమాణి విధూయ పాపమ్" అని ప్రారంభించి, "ధూత్వా శరీరం బ్రహ్మలోకం అభిసంభవామి" అను వాక్యమున

ముముక్షోః- మోక్షోపాసకునికి

కర్మోద్యోతిః- సమస్త కర్మనివృత్తి

సాంపరాయే శ్రూయతే- దేహవియోగకాలముననేనని చెప్పబడినది.

అన్యస్యామ- అన్యమైన కౌషీతకీ ఉపనిషత్తు నందు

మార్గే- దేవయానమార్గమునందు "సః ఆగచ్ఛతి విరజాం నదీమ్ తాం మనసాత్యేతి తత్సుకృత దుష్కృతే ధూమతే" అను వాక్యమున బ్రహ్మలోక మార్గమున కర్మముల నివృత్తి జరుగునని చెప్పబడినది.

ఇహ- అందువలన, ఇచ్చట

తచ్చింతనమ్ చ శకలశః విధేయమస్తు- ఉపాసకుడు చేయు చింతన కూడ రెండు విధములుగా కొన్ని కర్మముల నివృత్తి దేహవియోగ సమయముననూ, మఱి కొన్ని కర్మల వినాశము మార్గమధ్యముననూ- ఇట్లు రెండు విధములుగా సంభవించవచ్చును. అని,

మాభూత్- ఇట్లు సందేహించుట యుక్తము కాదు.

ఏలనన,

పథి- బ్రహ్మలోకమునకు పోవు మార్గమున

కర్మసాధ్యమ్- కర్మ వలన పొందవలయు ఏ విధమైన

ఫలమ్- సుఖ-దుఃఖరూపమైన ఫలము

నోక్తమ్ హి- శ్రుతి యందు చెప్పబడలేదు. ఇట్లు చెప్పినచో, ఆ ఫలమునిచ్చుటకు కర్మవిశేషము అనువర్తించునని చెప్పవలసి యుండును. మార్గమధ్యమున అట్టి ఫలమేమియూ సంభవించని కారణమున, దేహవియోగ కాలముననే నిశ్శేషముగా కర్మము సమస్తమునూ నాశమగును. అట్లైన మార్గగమనమునకు ఏది ఆధారమగునని ప్రశ్నించిన,

అథ ముక్త్యై- దేహవియోగకాలముననే నిశ్శేషముగా కర్మ నాశనమైన తరువాత కల్గు యుక్తిరూపమైన ఫలలాభమునకు

గత్యర్థ దేహానవృత్తిమ్- అర్చిరాది యందు సంచరించుటకు ఆవశ్యకమైన సూక్ష్మదేహానువృత్తిని

విద్యైవ కుర్యాత్- ఆ ఉపాసనయే తన సామర్థ్యముచే సంభవింపఁజేయును.

అఘహతి వచనే- కౌషీతకీశ్రుతి యందు "సుకృత దుష్కృతే ధూమతే" అను కర్మనివృత్తి వాక్యమున

పాఠతః అర్థో బలీయాన్- పాఠక్రమము కన్న అర్థక్రమము బలీయమైనది కనుక, "సుకృత దుష్కృత ధూమతే" అని మొదట అన్వయించుకొని, అనంతరము "సః ఏనమ్ దేవయానమ్ పంథానమాపద్య" అన పఠించవలెను.

కొన్ని ఉపనిషత్తుల యందు అనగా ఛాందోగ్యమున "అశ్వ ఇవ రోమాణి విధూయ పాపమ్" అని ప్రారంభించి, "ధూత్వా శరీరం బ్రహ్మలోకం  అభిసంభవామి" అను వాక్యమున మోక్షోపాసకునికి

సమస్త కర్మనివృత్తి

దేహవియోగకాలముననేనని చెప్పబడినది.  కౌషీతకీ ఉపనిషత్తు నందు "సః ఆగచ్ఛతి విరజాం నదీమ్ తాం మనసాత్యేతి తత్సుకృత దుష్కృతే ధూమతే" అను వాక్యమున బ్రహ్మలోక మార్గమున కర్మముల నివృత్తి  జరుగునని చెప్పబడినది. అందువలన, ఇచ్చట

ఉపాసకునికి కర్మవియోగము కూడ రెండు విధములుగా, అనగా కొన్ని కర్మముల నివృత్తి దేహవియోగ సమయముననూ, మఱి కొన్ని కర్మల వినాశము మార్గమధ్యముననూ- ఇట్లు రెండు విధములుగా సంభవించవచ్చును. అని ఇట్లు సందేహించుట యుక్తము కాదు.

ఏలనన, బ్రహ్మలోకమునకు పోవు మార్గమున కర్మ వలన పొందవలయు ఏ విధమైన

ఫలమ్- సుఖ-దుఃఖరూపమైన ఫలము  శ్రుతి యందు చెప్పబడలేదు. ఇట్లు చెప్పినచో, ఆ ఫలమునిచ్చుటకు కర్మవిశేషము అనువర్తించునని చెప్పవలసి యుండును. మార్గమధ్యమున అట్టి ఫలమేమియూ సంభవించని కారణమున, దేహవియోగ కాలముననే నిశ్శేషముగా కర్మము సమస్తమునూ నాశమగును. అట్లైన మార్గగమనమునకు ఏది ఆధారమగునని ప్రశ్నించిన, దేహవియోగకాలముననే నిశ్శేషముగా కర్మ నాశనమైన తరువాత కల్గు అర్చిరాది యందు సంచరించుటకు ఆవశ్యకమైన సూక్ష్మదేహానువృత్తిని

ఆ ఉపాసనయే తన సామర్థ్యముచే సంభవింపఁజేయును.

కౌషీతకీశ్రుతి యందు "సుకృత దుష్కృతే ధూమతే" అను కర్మనివృత్తి వాక్యమున పాఠక్రమము కన్న అర్థక్రమము బలీయమైనది కనుక, "సుకృత దుష్కృత ధూమతే" అని మొదట అన్వయించుకొని, అనంతరము "సః ఏనమ్ దేవయానమ్ పంథానమాపద్య" అన పఠించవలెను. ఇట్లు శ్రుతివాక్యములను సందర్భోచితముగా అన్వయించుకొనుటయే సమంజసము.

## 354. నిశ్శేషం కర్మ నశ్యేదిహ యది విదుషః స్థూలదేహాంతమాత్రే

**354. నిశ్శేషం కర్మ నశ్యేదిహ యది విదుషః స్థూలదేహాంతమాత్రే**

**విశ్రామ్యేత్తస్య తావచ్చిరమితి హి వచో నాఽర్థవత్వం గతేః స్యాత్|**

**గత్వాసంపద్య చావిర్భవనమితి న సంబోభవీతీత్యయుక్తమ్**

**స్యాత్థీసంకోచమాత్ర స్థితికృదనుగతః సూక్ష్మ సంస్కారయోగః||**

ఉపాసకునికి నిశ్శేషముగా కర్మము ఇచ్చటనే నాశనమైనచో, అప్పుడే అతడు ముక్తుడు కావలెను. అట్లైన అర్చిరాదిమార్గమున పోవుటవలన, ఎట్టి ప్రయోజనమును ఉండదు కదా. అర్చిరాదిగమనము లేనేలేదని చెప్పుటకు కాదు. ఏలనన, "పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణ అభినిష్పద్యతే" అను శ్రుతి అర్చిరాది మార్గమున, పోయి పరమపురుషుని పొందిన పిదప మోక్షమును తెలుపుచున్నది. అందువలన, స్థూలదేహము పరిత్యజించిన సమయముననే నిశ్శేషముగా కర్మనాశమెట్లగును! ఇట్లు ఆక్షేపించిన, దానికి సమాధానము ఈ శ్లోకమున కటాక్షించుచున్నారు .

విదుషః- బ్రహ్మోపాసకునికి

కర్మ ఇహ నిశ్శేషం నశ్యేద్యది- పుణ్యపాపరూపమైన కర్మము స్థూలశరీరవియోగకాలముననే నాశనమైనచో, అప్పుడు

తస్య తావచ్చిరమితి వచః స్థూలదేహాంత మాత్రే హి విశ్రామ్యేత్- "తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే" అను ఛాందోగ్య వాక్యమున, "మోక్షము ఎప్పుడు సంభవించును" అను విషయము చెప్పు వాక్యము ప్రకారము, అది స్థూలదేహావసానమున కలుగవలెను. అట్లైన బ్రహ్మలోక మార్గమున, కల్గు ఆలస్యమును అది సహించదు అని చెప్పినట్లగును. అట్లే కానిమ్మని చెప్పుటకు కుదరదు.

గతేః అర్థవత్వమ్ నస్యాత్- ఇట్లు ఆలస్యాభావమును అంగీకరించిన, అర్చిరాది మార్గమున, సంచరించి పోవుటవలన ఏ ప్రయోజనమును యుండదు. అర్చిరాది మార్గగమనమునకు ముందే ముక్తి కల్గుట సంభవించినప్పుడు ఆ మార్గగమనము నిరర్థకమగును.

గత్వా సంపద్య చ ఆవిర్భవనమితి న సంబోభవీతి- అర్చిరాది మార్గమున పోయి పరంజ్యోతి అయిన పరమాత్మను పొంది యున్నవానికి స్వాభావికమైన జ్ఞానావిర్భావరూపమైన మోక్షము అని తెలుపు శ్రుతి వచనము సంగతము కాదు.

ఇత్యయుక్తమ్- ఇట్లు చెప్పుట అయుక్తము.

ధీ సంకోచ మాత్ర స్థితికృత్- జ్ఞానసంకోచమునకు మాత్రము కారణమైన

సూక్ష్మ సంస్కార యోగః- సూక్ష్మ కర్మశేషము

అనుగతః స్యాత్- అనువర్తించును. ఇది ఎట్లు సమర్థనీయమనిన, "స్వేన రూపేణ అభినిష్పద్యతే" అను శ్రుతివాక్యముచే ఈ విషయము సిద్ధించుచున్నది. పరమాత్మను, పొందువరకు, జ్ఞానసంకోచమను అభిప్రాయము ఇచ్చట తెలియుచున్నది. అందువలన, అసంకుచితమైన , బ్రహ్మానుభవరూపమైన మోక్షసిద్ధి "బ్రహ్మమును పొందినవానికే" నని సిద్ధమగుచున్నది.

బ్రహ్మోపాసకునికి  పుణ్యపాపరూపమైన కర్మము స్థూలశరీరవియోగకాలముననే నాశనమైనచో, అప్పుడు "తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే" అను ఛాందోగ్య వాక్యమున, "మోక్షము ఎప్పుడు సంభవించును" అను విషయము చెప్పు వాక్యము ప్రకారము, అది స్థూలదేహావసానమున కలుగవలెను. అట్లైన బ్రహ్మలోక మార్గమున, కల్గు ఆలస్యమును అది సహించదు అని చెప్పినట్లగును. అట్లే కానిమ్మని చెప్పుటకునూ కుదరదు. ఇట్లు ఆలస్యాభావమును అంగీకరించిన, అర్చిరాది మార్గమున, సంచరించి పోవుటవలన ఏ ప్రయోజనమును యుండదు. అర్చిరాది మార్గగమనమునకు ముందే ముక్తి కల్గుట సంభవించినప్పుడు ఆ మార్గగమనము నిరర్థకమగును. అర్చిరాది మార్గమున పోయి పరంజ్యోతి అయిన పరమాత్మను పొంది యున్నవానికి స్వాభావికమైన జ్ఞానావిర్భావరూపమైన మోక్షము అని తెల్పు శ్రుతి వచనము సంగతము కాదు.

అని ఇట్లు చెప్పుట అయుక్తము.

జ్ఞానసంకోచమునకు మాత్రము కారణమైన సూక్ష్మ కర్మశేషము అనువర్తించును. ఇది ఎట్లు సమర్థనీయమనిన, "స్వేన రూపేణ అభినిష్పద్యతే" అను శ్రుతివాక్యముచే ఈ విషయము సిద్ధించుచున్నది. పరమాత్మను, పొందువరకు, జ్ఞానసంకోచముండునను అభిప్రాయము ఇచ్చట తెలియుచున్నది. అందువలన, అసంకుచితమైన , బ్రహ్మానుభవరూపమైన మోక్షసిద్ధి "బ్రహ్మమును పొందినవానికే" సిద్ధించునని తెలియుచున్నది.

ఇంతటితో "సాంపరాయాధికరణము" ముగిసినది.

## ||అనియమాధికరణము||3-3-13||

## ||సూ.|| అనియమస్సర్వేషామవిరోధశ్శబ్దానుమానాభ్యామ్||3-3-32||

సర్వేషామ్- బ్రహ్మవిద్యానిష్ఠులందరకును అర్చిరాది గలదు.

అనియమః- ఉపకోసల విద్యానిష్ఠులకే యనెడు నియమము లేదు. ఏలనన

శబ్దానుమానాభ్యామ్- శ్రుతిస్మృతులను బట్టియును ఈ విషయమున

అవిరోధః- విరోధము లేదు కదా!

వివిధ బ్రహ్మవిద్యలలో దేనిననుష్ఠించినను, అర్చిరాది గమనము పొందబడును. ఉపకోసలవిద్యానిష్ఠులకే అది కలుగునను నియమము లేదు. ఇందు శ్రుతి, స్మృతి విరోధము లేదు కదా!

**విషయము/ సంశయము-**

వెనుకటి అధికరణమున అర్చిరాదిగతిని గూర్చి ప్రస్తావించబడినది. ఈ అధికరణమున, అర్చిరాదిగతి ఉపకోసలవిద్య వంటి కొన్ని బ్రహ్మవిద్యలలోనే చెప్పబడుట వలన, అట్టి కొన్ని విద్యలను ఆశ్రయించినవారికే అర్చిరాదిగతి గమనముచే పరమాత్మను పొందుట చెప్పబడినదియా, లేక ఏ బ్రహ్మవిద్యను ఆశ్రయించిన వారైనను అర్చిరాది గమనార్హత కల్గి పరమాత్మను పొందెదరా యను సంశయము ఈ అధికరణమున పరిష్కరించబడుచున్నది.

**పూర్వపక్షము-**

ఏ బ్రహ్మవిద్యలలో అర్చిరాదిగతి చెప్పబడినదో ఆ విద్యల కన్న వేరైన బ్రహ్మవిద్యలను అనుష్ఠానము చేయువారు కూడ అర్చిరాదిగతి ద్వారా పరమాత్మను పొందెదరనుటకు ప్రమాణము లేదు. కనుక, శ్రుతులలో ప్రస్తావించబడిన ఉపకోసలాది విద్యానిష్ఠులే అర్చరాదిగమనమున పరమాత్మను పొందగలరు.

**సిద్ధాంతము-**

ఏ బ్రహ్మవిద్యను అనుష్ఠించినవారైనను, అర్చిరాది గమనమున పరమాత్మను పొందెదరు. బృహదారణ్యకమున, "య ఏవమేతద్విదుః యే చామీ అరణ్యే శ్రద్ధాం సత్యముపాసతే తేఽర్చిషమభిసంభవంతి"(ఏ పంచాగ్నివిద్యానిష్ఠులు ఈ విధముగా వారి ఆత్మను బ్రహ్మాత్మకముగా ఉపాసించుచున్నారో, అరణ్యములలోనుండి శ్రద్ధతో "సత్య"మనబడు పరమాత్మను తమ ఆత్మకు అంతర్యామిగా ఉపాసించుచున్నారో వారు అర్చిరాదిగతిని పొందెదరని చెప్పబడినది. అట్లే, ఛాందోగ్యమున కూడ, "తద్య ఇత్థం విదుర్యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే, తేఽర్చిషమభిసంభవంతి"(ఏ పంచాగ్నివిద్యానిష్ఠులు తమ ఆత్మను బ్రహ్మాత్మకముగా

ఉపాసించెదరో, ఏ బ్రహ్మవిద్యోపాసకులు అరణ్యమున నుండి శ్రద్ధతో "తపః" అనబడు పరమాత్మను ఉపాసించెదరో వారిరువురునూ అర్చిరాదిగతిని పొందెదరు" అని అందరు బ్రహ్మోపాసకులకునూ అర్చిరాదిగతి చెప్పబడినది. ఇట్లు శ్రుతి, స్మృతులలో అర్చిరాదిగతి అన్ని బ్రహ్మవిద్యలకూ సామాన్యముగనే చెప్పబడినది. కనుక, అర్చిరాది గతిని కేవలము ఉపకోసలాదులను అనుష్ఠించిన వారే కాక, ఏ బ్రహ్మవిద్యోపాసకుడైనను పొందగలడని తెలియుచున్నది.

## 355. పంథాః స్యాదర్చిరాదిః ఫలమిహ సకల బ్రహ్మ విద్యాసు మా వా

**355. పంథాః స్యాదర్చిరాదిః ఫలమిహ సకల బ్రహ్మ విద్యాసు మా వా**

**ప్రారభ్యాఽధీతియోగాత్ ప్రకరణనియతా తస్య చింతేతి చేన్న।**

**సర్వాసాం తద్య ఇత్థం విదురితి వచసాత్రాథయే చేతి చోక్త్యా**

**మార్గే సాధారణేఽస్మిన్ తదనుసరణతః తద్వదేవాస్య చింతా॥**

ఉపనిషత్తుల యందు కొంతమంది బ్రహ్మోపాసకులకు అర్చిరాది మార్గగమనము, స్పష్టముగా విధించబడినది. దీనికి, ఉపకోసలవిద్య, పంచాగ్నివిద్య ఉదాహరణములు. ఎచ్చట విధించబడినదియో, అట్టి బ్రహ్మవిద్యావేత్తలకు మాత్రమే అర్చిరాదిమార్గగమనము వర్తించునా, లేక, సమస్త బ్రహ్మవిద్యానిష్ఠులకునూ అర్చిరాదిగమనము వర్తించునా యను సందేహమును ఇచ్చట పరిహరించబడి, సమస్తబ్రహ్మవిద్యా నిష్ఠులకునూ, అర్చిరాదిగమనము లభ్యమగునని నిశ్చయించబడుచున్నది.

ఫలమ్ అర్చిరాదిః పంథాః- బ్రహ్మోపాసనకు ఫలమైన అర్చిరాదిమార్గము

ఇహ- ఇచ్చట ఉపనిషత్తునందు చెప్పబడిన,

సకల బ్రహ్మవిద్యాసు- సమస్త బ్రహ్మవిద్యానిష్ఠులకును

స్యాత్- కల్గునా

మా వా- లేక కలుగదా అను విషయమున, ఏయే ప్రకరణముల చెప్పబడినదియో అచట మాత్రమే వర్తించి, మిగిలిన తావుల వర్తించదా అను సందేహము కలుగవచ్చును.

ప్రారభ్య అధీతి యోగాత్- అర్చిరాది ప్రస్తావనము ప్రారంభించి, ఏ ప్రకరణమున

ప్రకరణ నియతా- విధించబడినదియో, అచట మాత్రమే నియతముగా చెప్పబడుట వలన,

తస్య చింతా- అర్చిరాదిమార్గవిచారమును ఆయా తావులనే ఉపాసకులు చేయవలెను

ఇతిచేత్- అని ఇట్లు పూర్వపక్షము చెప్పుట

న- అయుక్తము.

తద్య ఇత్థం విదుః ఇతి- ఛాందోగ్యమున పంచాగ్నివిద్యను చెప్పునపుడు పంచాగ్నివిద్య యందు నిష్ఠులైన వారి పరామర్శ చేయబడి,

అత్ర అథ యేచ ఇత్యుక్త్యా చ- "యేచ ఇమే అరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే" అను శ్రద్ధాపూర్వకమైన "తపః" శబ్దవాచ్యమైన పరబ్రహ్మోపాసకులందరనూ పరామర్శ చేయు వాక్యముచే

అస్మిన్ మార్గే సాధారణే తదనుసరణతః అస్య చింతా తద్వదేవ- ఈ అర్చిరాది మార్గము సమస్త బ్రహ్మోపాసకులకునూ సామాన్యమైనదని అంగీకారించవలసి యండుట వలన, ఈ అర్చిరాది మార్గవిచారము సమస్తబ్రహ్మోపాసకులకునూ సామాన్యముగా అన్వయించునని నిశ్చయమగుచున్నది.

బ్రహ్మోపాసనకు ఫలమైన అర్చిరాదిమార్గము ఇచ్చుట ఉపనిషత్తునందు చెప్పబడిన, సమస్త బ్రహ్మవిద్యానిష్ఠులకును

కల్గునా లేక కలుగదా అను విషయమున, ఏయే ప్రకరణముల చెప్పబడినదియో అచట మాత్రమే వర్తించి, మిగిలిన తావుల వర్తించదా అను సందేహము కలుగవచ్చును. అర్చిరాది ప్రస్తావనము ప్రారంభించి, ఏ ప్రకరణమున విధించబడినదియో, అచట మాత్రమే నియతముగా చెప్పబడుట వలన, "అర్చిరాదిమార్గవిచారమును ఆయా తావులనే ఉపాసకులు భావించవలెను" అని ఇట్లు పూర్వపక్షము చెప్పుట అయుక్తము. ఛాందోగ్యమున పంచాగ్నివిద్యను చెప్పునపుడు పంచాగ్నివిద్య యందు నిష్ఠులైన వారి పరామర్శ చేయబడి, "యేచ ఇమే అరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే" అను శ్రద్ధాపూర్వకమైన "తపః" శబ్దవాచ్యమైన పరబ్రహ్మోపాసకులందరనూ పరామర్శ చేయు వాక్యముచే

ఈ అర్చిరాది మార్గము సమస్త బ్రహ్మోపాసకులకునూ సామాన్యమైనదని అంగీకారించవలసి యండుట వలన, ఈ అర్చిరాది మార్గవిచారము సమస్తబ్రహ్మోపాసకులకునూ సామాన్యముగా అన్వయించునని నిశ్చయమగుచున్నది.

### 356. హేయోపాదేయ మార్గద్వితయముపదిశన్ ముక్తిదాతా ముముక్షోః

**356. హేయోపాదేయ మార్గద్వితయముపదిశన్ ముక్తిదాతా ముముక్షోః**

**యోగీ యః కశ్చనైతత్సరణియుగలవిన్ముహ్యతే నేత్యగాయత్|**

**తస్మాదస్మాద్యశాధీత్యవిశద విశదీ కర్తృవాక్యావమర్శాత్**

**బ్రహ్మప్రాప్త్యర్థకృత్స్న ప్రణిహితవిహితం మార్గచింతా విధానమ్||**

ముక్తిదాతా- "అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి" అని భరవస నిచ్చి మఱియూ, "మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే" అని కంఠోక్తిగా ఉద్ఘాటించినవాడునూ, తనను ఆశ్రయంచిన వారికందరకునూ మోక్షమునిచ్చుటకు ఉద్యుక్తుడై యుండువాడునూ అయిన పార్థసారధి "శ్రీకృష్ణుడు"

ముముక్షోః- ముక్తిని కోరెడు బ్రహ్మోపాసకునికి

హేయోపాదేయ మార్గద్వితయముపదిశన్- ధూమాదిమార్గము హేయమనియూ, అర్చిరాది మార్గము ఉపాదేయమనియూ తెల్పి

యః కశ్చన యోగీ ఏతత్సరణి యుగలవిత్ న ముహ్యతే ఇత్యగాయత్- "నైతే సృత పార్థజానన్ యోగీముహ్యతి కశ్చన" అను వాక్యముచే ఈ రెండు మార్గములునూ ఏ యోగి చింతించునో నాతడు మోహవశ్యుడు కాడు అని భగవద్గీత యందు చెప్పియున్నాడు.

తస్మాత్- ఆ కారణము వలన

అస్మాదృశా ధీత్యవిశద విశధీకర్తృ వాక్యావమర్శాత్- మనవంటి జనులకు అధ్యయనమునందు స్పష్టము కాని విషయములను విశదముగా తెలుపు వాక్యముల పరిశీలనచేత

బ్రహ్మప్రాప్త్యర్థ కృత్స్న ప్రణిహిత విహితమ్- పరబ్రహ్మమును పొందుటకు అనుసరించుటకుపయుక్తమైన మార్గవిచారమును చేయుటకు మార్గచింతనావిధానము విధించబడినది. ఇచట కేవలము మార్గచింతన . మాత్రమే విధించబడలేదు. కాని, బ్రహ్మప్రాప్తికి ఉపయుక్తమైనదేమియో, ఏది ప్రామాణికముగా లభ్యమగునో అవి యన్నియూ "ఆప్రయాణాత్" అనినట్లు,ో "శరీరత్యాగము వరకునూ చింతన చేయుచునే యండవలెను" అని భావము.

దేహావసానమున, సర్వకర్మక్షయమును, పుణ్యపాపములు ప్రియులకూ, అప్రియులకూ పోయి చేరు విషయమును,అర్చిరాదిమార్గమును, విరజాతరణమును, పరబ్రహ్మప్రాప్తియు- ఇవి యన్నియూ ఉపాయానుష్ఠానఫలమగుట చేత ఉపాయదేశముననే చింతనీయమని భావము.

"అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి" అని భరవస నిచ్చి మఱియూ, "మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే" అని కంఠోక్తిగా ఉద్ఘాటించినవాడునూ, తనను ఆశ్రయంచిన వారికందరకునూ మోక్షమునిచ్చుటకు ఉద్యుక్తుడై యుండువాడునూ అయిన పార్థసారధి "శ్రీకృష్ణుడు" ముముక్షువైన అనగా ముక్తిని కోరెడు బ్రహ్మోపాసకునికి ధూమాదిమార్గము హేయమనియూ, అర్చిరాది మార్గము ఉపాదేయమనియూ తెల్పి "నైతే సృత పార్థజానన్ యోగీముహ్యతి కశ్చన" అను వాక్యముచే ఈ రెండు మార్గములునూ ఏ యోగి చింతించునో నాతడు మోహవశ్యుడు కాడు అని భగవద్గీత యందు చెప్పియున్నాడు. ఆ కారణము వలన మనవంటి జనులకు అధ్యయనమునందు స్పష్టము కాని విషయములను విశదముగా తెలుపు వాక్యముల పరిశీలన చేత

పరబ్రహ్మమును పొందుటకు అనుసరించుటకుపయుక్తమైన మార్గవిచారమును చేయుటకు తన్మార్గచింతనావిధానము విధించబడినది. ఇచట కేవలము మార్గచింతన మాత్రమే

విధించబడక, బ్రహ్మప్రాప్తికి ఉపయుక్తమైనదేమియో, ఏది ప్రామాణికముగా లభ్యమగునో అవి యన్నియూ "ఆప్రయాణాత్" అనినట్లు, "శరీరత్యాగము వరకునూ చింతన చేయుచునే యుండవలెను" అని భావము.

## 357. హానాదేరర్చిదేరపి కిమభిహితం చింతనం సూత్రకారైః

**357. హానాదేరర్చిదేరపి కిమభిహితం చింతనం సూత్రకారైః**

**విద్యాంగత్వాది సిద్ధ్యై యది భవతు తదానంతరే పాద ఏతత్|**

**మైవం, విద్యాంగతాయామపి భజనమివేదం చ ధీత్వావిశేషాత్**

**కర్మాదిభ్యో విభక్తం కథయితుమిహ తత్సూత్రణం స్థానపాతి||**

ఇచ్చట, ఈ ప్రకరణమున, పుణ్యపాపముల హానోపాదానములను చెప్పుట ఈ పాదవిషయమునకు అసంగతమను సంశయము పరిహరించబడుచున్నది.

సూత్రకారైః- వేదాంత సూత్రకారులైన మహర్షి బాదరాయణులచే

హాన ఆదేః అర్చిరాదేః అపి- దేహావసానమున సంభవించు కర్మనాశమును, ఆ శేషకర్మఫలము ప్రియాప్రియులకు పోయి చేరు విషయమును అర్చిరాదిమార్గము

యొక్క

చింతనం కిం అభిషతమ్- చింతనము ఏల చెప్పబడినది. అనగా

తదా అనంతరే పాదే ఏతద్భవతు- అట్లు గాక విద్యాంగములను విమర్శ చేయు ఈ అధ్యాయపు నాల్గవ పాదముననే ఈ విషయము చెప్పి యుండవచ్చును కదా! ఈ పాదమున, విద్యాంగముల చింతన చేయబడలేదు. కనుక, తరువాత అంగపాదమున, చింతన చేయుట యుక్తము. ఇచ్చట చేయుట అసంగతము.

మైవమ్-

అని ఇట్లు సంశయించుట అయుక్తము.

విద్యాంగతాయామపి- హానోపాదానచింతన కూడ విద్యాంగమే అయిననూ,

భజనమివ ఇదంచ- ఉపాసన వలెనే చింతనయూ

ధీత్వావిశేషాత్- జ్ఞానరూపమగుట చేత ఉపాసనకు సమముగా

కర్మాదిభ్యోవిభక్తమ్- కర్మాదుల కన్న విలక్షణముగా యుండునని

కథయితుమ్- నిరూపించుటకు

ఇహతత్ సూత్రణమ్- ఈ తృతీయపాదముననే ఈ ప్రకరణమును చేర్చుట

స్థాన పాతి- సంగతమై యున్నది.

వేదాంత సూత్రకారులైన మహర్షి బాదరాయణులచే దేహావసానమున సంభవించు కర్మనాశమును, ఆ శేషకర్మఫలము ప్రియాప్రియులకు పోయి చేరు విషయమును అర్చిరాదిమార్గము

యొక్క చింతనమును ఏల చెప్పబడినది. అనగా అట్లు గాక విద్యాంగములను విమర్శ చేయు ఈ అధ్యాయపు నాల్గవ పాదముననే ఈ విషయము చెప్పి యుండవచ్చును కదా! ఈ పాదమున, విద్యాంగముల చింతన చేయబడలేదు. కనుక, తరువాత అంగపాదముననే, ఈ విషయవిచారము చేయుట యుక్తము. ఇచ్చట చేయుట అసంగతము, అని ఇట్లు సంశయించుట అయుక్తము. హానోపాదానచింతన కూడ విద్యాంగమే అయిననూ, ఉపాసన వలెనే చింతనయూ జ్ఞానరూపమగుట చేత ఉపాసనకు సమముగా

కర్మాదుల కన్న విలక్షణముగా యుండునని నిరూపించుటకు

ఈ తృతీయపాదముననే ఈ ప్రకరణమును చేర్చుట

సంగతమై యున్నది.

ఇంతటితో అనియమాధికరణము ముగిసినది.

## ||అక్షరధ్యధికరణము||3-3-14||

## ||సూ.|| అక్షరధియాం త్వవరోధస్సామాన్యతద్భావాభ్యామౌపసదవత్తదుక్తమ్||3-3-33||

అక్షరధియామ్- అక్షరబ్రహ్మ సంబంధులుగా చెప్పబడిన అస్థూలత్వాది ధర్మములకు,

ఔపసదవత్- ఉపసద్వాంగాంగ మంత్రములు వలె

అవిరోధః తు- బ్రహ్మవిద్యలన్నింటి యందును ఉపసంగ్రహము

స్యాత్- కల్గును.(ఏలనన)

సామాన్యతద్భావాభ్యామ్- అన్ని

ఉపాసనముల యందును ఉపాసింపబడు అక్షరపరబ్రహ్మము

ఒక్కటియే అగుట చేతను, ఆ ధర్మములు బ్రహ్మస్వరూపముతో నెప్పుడును ఉండునవగుట చేతను

తత్- అది

ఉక్తమ్- (పూర్వమీమాంస యందు చెప్పబడినది).

అక్షరపరబ్రహ్మమునకు సంబంధించినవిగ చెప్పబడిన అస్థూలాది ధర్మములు అన్ని ఉపాసనములందును ఉపాసింపబడదగినవి. ఏలనన, అన్ని ఉపాసనములందును ఉపాసింపబడు పరబ్రహ్మమొక్కటియే. మఱియును, ఆ ధర్మములచే పరబ్రహ్మము యొక్క స్వరూపమును తెలియునపుడు దానితో సంబంధించి యుండునవిగా తెలియవచ్చునవి. ఉపసద్యాంగాగములగు మంత్రములకు వలెనే ఈ సందర్భమున కూడ నెఱుగవలెను. ఈ విషయము, పూర్వమీమాంస నందలి మొదటి కాండము నందు చెప్పబడినది.

## ||సూ.|| ఇయదామననాత్||3-3-34||

ఆమననాత్- ధ్యానమును బట్టి

ఇయత్- ఇంత మాత్రమే అనుసంధింపవలసినదిగా తెలియుచున్నది.

ఇంతమాత్రమే అనుసంధింపవలయునని ధ్యానమును బట్టి తెలియుచున్నది.

**విషయము-**

వెనుక అధికరణమున, సమస్తబ్రహ్మోపాసకులకూ అర్చిరాదిగతి యండునని నిష్కర్షించబడినది. బృహదారణ్యకమున "అస్థూలమనణ్వహ్రస్వమదీర్ఘమలోహితమస్నేహమచ్ఛాయమతమోऽవాయ్వనాకాశమసంగమరసమగంధమచక్షుష్కమశ్రోత్రమవాగమనోऽతేజస్కమప్రాణమసుఖమసూత్రమనంతరమబాహ్యమ్" అని పరమాత్మ గుణములు చెప్పబడినవి. ఈ అస్థూలాది అన్ని బ్రహ్మవిద్యల యందునూ అనుసంధించదగినవే నని ఈ అధికరణమున నిరూపింబడు చున్నది.

**పూర్వపక్షము-**

ఏ విద్యల యందు "అస్థూలత్వాది గుణములు" చెప్పబడినవియో, ఆ విద్యల యందే అవి అనుసంధేయములు. ఏలననగా, ఒక విద్యలో, రూపముగా చెప్పబడిన గుణములను వేఱొక విద్య యందు అనుసంధించు కొనవలెననుటకు, "ఆనందాదిగుణముల" వలె, ఈ గుణములను స్వరూపనిరూపక గుణములుగా చెప్పఁజాలము.

**సిద్ధాంతము-**

1.అక్షరబ్రహ్మ విషయమున చెప్పబడిన, అస్థూలత్వాది గుణములు అన్ని బ్రహ్మవిద్యల యందునూ అనుసంధేయములు. ఏలనన, అక్షరబ్రహ్మము అన్ని విద్యలకునూ సామాన్యమైనది. అస్థూలత్వాది గుణములు బ్రహ్మస్వరూపమును తెలిసికొనుటకు ఆవశ్యకమైనవి. ఆనందాదిగుణములు జీవాత్మకు కూడ నుండుట వలన, కేవలము, ఆనందాది గుణములచే పరబ్రహ్మమును తెలిసికొనుట సాధ్యము కాదు. ఈ చేతనాచేతనములతో కూడి యున్న లోకస్వభావమునకు ప్రత్యనీకము బ్రహ్మము. కనుక, చేతనాచేతనవిలక్షణత్వము నిరూపించుటకు "అస్థూలత్వాది గుణములు" కలవానిగా పరబ్రహ్మమును అనుసంధించవలసి యుండును.

2. జామదగ్న్యచతురాత్కపురోడాశ్యపసత్తునకు, గుణమైన "అగ్నిర్వై హోత్రం వేః" అను మంత్రము సామవేదమున చెప్పబడినది. దానికి, ఉచ్చైస్స్వరము తగినది. కాని, వెనుక చెప్పిన ఉపసత్, యజుర్వేదమునకు చెందినది కనుక, దాని అంగమైన ఈ మంత్రమును ఉపాంశుమంత్రముతో అనుసంధించుటయే యుచితమని నిశ్చయించబడి, ఆ విధముగనే అనుష్ఠించబడుచున్నది. ఇదే విధముగా, ప్రధానమైన పరమాత్మ స్వరూపనిరూపక గుణములైన అస్థూలత్వాది గుణములు కొన్ని విద్యలలో మాత్రమే చెప్పబడినను, అన్ని విద్యల యందునూ అనుసంధేయములే యగును.

అనగా, మంత్రము ఒక వేదములో చెప్పబడినది. అనుష్ఠేయార్థప్రకాశకమైన ఆ మంత్రమును, అనుసంధించవలసిన క్రియ వేఱొక వేదమునందు చెప్పబడినది. అచ్చట విహితమైన మంత్రము యొక్క స్వరమును అనుసంధించవలెనా లేక ప్రధానకర్మము యొక్క స్వరమును అనుసంధించవలెనా అను శంక రాగా అంగమునకును, ప్రధానమునకును విధింపబడిన వేదముల స్వరము గురించి విరోధము వచ్చినచో, ప్రధానమునసరించి, వేదసంబంధమైన స్వరమును స్వీకరించవలెనని చెప్పబడినది. కనుక, మంత్రము సామవేదమే అయినను ఉపాంశుస్వరముతోడనే అనుసంధింపబడవలనని పూర్వమీమాంస యందు చెప్పబడినది. అదే వి ధముగా ప్రకృతమున కూడ, అస్థూలాదిగుణములు సర్వత్ర అనుసంధేయములని సిద్ధాంతము.

3.కనుక పరమాత్మ స్వరూపము చేతనాచేతనముల కన్న విలక్షణమైనదని చెప్పు గుణములేవి అయినను, అవి అన్ని విద్యల యందును అనుసంధేయములే యగును.

ఇతరములైన నిరూపితస్వరూపవిశేషణములు ఆయా విద్యలలో మాత్రమే అనుసంధేయములని తెలియవలెను.

### 358. యస్యామస్థూలతాది ప్రపఠితముచితం చింతనం తస్య తస్యామ్

## 358. యస్యామస్థూలతాది ప్రపఠితముచితం చింతనం తస్య తస్యామ్

## నాన్యస్యాం మానహానేః న యది నియమనం కస్య కుత్రేతి చేన్న|

## హేతుత్వేన్వేయదోషవ్యపనయనమిహ బ్రహ్మ విద్యాసు సర్వా

## స్వానందాధి క్రియోక్త క్రమ నియమిత మిత్యస్య సార్వత్రికత్వాత్||

యస్యామస్థూలతాది ప్రపఠితమ్- గార్గిబ్రాహ్మణమున, పఠితమైన "అస్థూలం అనణు అహ్రస్వం అదీర్ఘమ్" ఇత్యాది గుణముల

తస్య చింతనం తస్యాం ఉచితమ్- ఆయా చింతన ఆ బ్రహ్మోపాసనమునందే వర్తించుననుట యుక్తము.

న అన్యస్యామ్- ఇతర బ్రహ్మోపాసనముల యందు అస్థూలాదుల చింతన అనుచితము. ఏలనన

మానహానేః- దానికి ప్రమాణము లేని కారణమున ఏ ఉపాసనాప్రకరణమునందు ఏ గుణసమూహమును చింతించవలెనని ఆమ్నాతమైనదియో(చెప్పబడినదియో) ఆ ఉపాసన యందు ఆ గుణములను చింతించుట ప్రమాణ పురస్సరమైనది. వాటిని ఇతర ఉపాసనల యందు చేర్చుకొనుటకు ప్రమాణము లేదు.

న యది కుత్ర నియమనమ్- ఇట్లు ప్రకరణవ్యవస్థను అంగీకరించకున్న సమస్త గుణములను అన్ని బ్రహ్మవిద్యల యందునూ అనుసంధించ వలసి వచ్చును. అట్లైన, ఏ బ్రహ్మవిద్య యందు ఏ గుణములను అనుసంధించ వలెనను విధి-విధానమే సిద్ధించదు.

ఇతి చేత్ న- అని ఇట్లు శంకించుట అయుక్తము.

ఇహ- ఈ బ్రహ్మవస్తువిషయమున,

హేతుత్వేన్వేయ దోషవ్యపనయనమ్- నిమిత్తోపాదనారూపముల

నారోపించబడు స్థూలత్వ, అణుత్వాది దోషముల నిషేధము

సర్వాసు బ్రహ్మ విద్యాసు- అన్ని బ్రహ్మోపాసనల యందును

ఆనందాది క్రియోక్త క్రమ- "ఆనందాదయః ప్రధానస్య" అను సూత్రమున చెప్పబడిన క్రమానుసారము,

నియమితితి- బ్రహ్మస్వరూపజ్ఞానము వ్యవస్థాపితమైనదను కారణమున,

అస్య- అస్థూలత్వాది గుణసమూహము యొక్క

సార్వత్రికతాత్- అన్ని బ్రహ్మవిద్యలకును అనువృత్తమై యుండును.

గార్గిబ్రాహ్మణమున, పఠితమైన "అస్థూలం అనణు అహ్రస్వం అదీర్ఘమ్" ఇత్యాది గుణముల

ఆయా చింతన ఆ బ్రహ్మోపాసనమునందే వర్తించుననుట యుక్తము. ఇతర బ్రహ్మోపాసనముల యందు అస్థూలాదుల చింతన అనుచితము. ఏలనన అట్లు చెప్పుటకు ప్రమాణము లేదు. ఏ ఉపాసనాప్రకరణమునందు ఏ గుణసమూహమును చింతించవలెనని ఆమ్నాతమైనదియో(చెప్పబడినదియో) ఆ ఉపాసన యందు ఆ గుణములను చింతించుటయే ప్రమాణ పురస్సరమైనది. వాటిని ఇతర ఉపాసనల యందు చేర్చుకొనుటకు ప్రమాణము లేదు.

ఇట్లు ప్రకరణవ్యవస్థను అంగీకరించకున్న, సమస్త గుణములను అన్ని బ్రహ్మవిద్యల యందునూ అనుసంధించ వలసి వచ్చును. అట్లైన, ఏ బ్రహ్మవిద్య యందు ఏ గుణములను అనుసంధించ వలెనను విధి-విధానమే సిద్ధించదు". అని ఇట్లు శంకించుట అయుక్తము.

ఈ బ్రహ్మవస్తువిషయమున, నిమిత్తోపాదనారూపముల

నారోపించబడు స్థూలత్వ, అణుత్వాది దోషముల నిషేధము అన్ని బ్రహ్మోపాసనల యందును వర్తించును.

ఆనందాద్యధికరణమున "ఆనందాదయః ప్రధానస్య" అను సూత్రవిషయమున, ఆనందాది గుణములు అన్ని బ్రహ్మవిద్యల యందునూ అనుసంధేయములని చెప్పబడినది. అదే విధముగా,

అస్థూలత్వాది గుణసమూహమును కూడ సార్వత్రికముగా పరిగణించవలెనని భావము .

## 359. సత్యత్వాద్యైః స్వరూపావగతిరభిహితా సర్వవిద్యానువృత్యా

**359. సత్యత్వాద్యైః స్వరూపావగతిరభిహితా సర్వవిద్యానువృత్యా**

**భూయస్తత్తుల్యధర్మేష్వధికరణమిదం స్యాద్వృథైవేతి చేన్న|**

**కైశ్చిత్ జ్ఞాతస్వరూపే క్వచిదితరగతం కించిదన్యన్నిషేధ్యమ్**

**వ్యావృత్త్యా న స్వరూపావగతిరత ఇతి ప్రేక్షణస్యాऽపి రోధాత్||**

సర్వవిద్యానువృత్త్యా- అన్ని బ్రహ్మోపాసనములందునూ అనుసంధించవలెనని చెప్పబడిన

సత్యత్వాదేః- సత్యత్వ, జ్ఞానత్వ, అనంతత్వ, ఆనందత్వ, అమలత్వాది గుణములచే

స్వరూపావగతిః అభిహితా- బ్రహ్మస్వరూపజ్ఞానము "ఆనందాదయః ప్రధానస్య" అను అధికరణమున చెప్పబడినది.

భూయః- మఱియు

తత్తుల్యధర్మేషు-

దానికి సమానమైన అస్థూలత్వాదిగుణముల యందు ప్రవృత్తమైన

ఇదమధికరణమ్- ఈ అధికరణము

వృథైవ స్యాత్- వ్యర్థమై యుండును

ఇతి చేత్- ఇట్లు సందేహించిన

న- అది అయుక్తము

కైశ్చిత్ జ్ఞాతస్వరూపే- కొన్ని విశేషములచే స్వరూపము తెలియ వచ్చిననూ

క్వచిత్ ఇతరగతమ్- కొన్ని ధర్మిల యందు(అనగా

వస్తువుల యందు) ఇతర వస్తువుల యందున్న ఇతర గుణములు నిషేధించవలసి వచ్చును.

అతః వ్యావృత్యా- ఇతర గుణములకు వ్యావృత్తి సంభవించుట వలన

న స్వరూప అవగతిః ఇతి- స్వరూపజ్ఞానము కలుగదను

ప్రేక్షణస్య రోధాదపి-

మందబుద్ధి కలవాని ఉత్ప్రేక్షను విరోధించుట వలన ఇది సఫలమైనది.

విధిరూపముననను, నిషేధరూపముననూ ఒక వస్తుస్వరూపమును తెలిసికొనవచ్చును. ముందుగా, "సత్యం జ్ఞానం అనంతమ్" అను శ్రుతి మూలక విధిరూపమున వస్తుస్వరూపము తెలుపబడినది. అనంతరము నిషేధరూపమున, తెలుపునపుడు అత్యంతము తెలియరాని వస్తువును తెలుపబడలేదు. అందువలన, ఈ వాక్యముచే బ్రహ్మవస్తుగుణశూన్యత్వము స్థాపితమగుట లేదు. అనగా, బ్రహ్మ నిర్గుణుడు కాదను విషయము స్థాపితమగుచున్నది.

అన్ని బ్రహ్మోపాసనములందునూ అనుసంధించవలెనని చెప్పబడిన సత్యత్వ, జ్ఞానత్వ, అనంతత్వ, ఆనందత్వ, అమలత్వాది గుణములచే బ్రహ్మస్వరూపజ్ఞానము "ఆనందాదయః ప్రధానస్య" అను అధికరణమున చెప్పబడినది.

మరల దానికి సమానమైన అస్థూలత్వాదిగుణముల యందు ప్రవృత్తమైన

ఈ అధికరణము

వ్యర్థము కదా అని ఇట్లు సందేహించిన అది అయుక్తము. కొన్ని విశేషములచే స్వరూపము తెలియ వచ్చిననూ

కొన్ని ధర్మిల యందు(అనగా

వస్తువుల యందు) ఇతర వస్తువుల యందున్న ఇతర గుణములు నిషేధించవలసి వచ్చును. ఇతర గుణములకు వ్యావృత్తి సంభవించుట వలన

స్వరూపజ్ఞానము కలుగదను

మందబుద్ధులను విరోధించుటకు ఈ అధికరణము ఆవశ్యకమైనది.

అనగా, ఒక వస్తువును తెలిసికొనవలెనన్న దాని అసాధారణ ధర్మముల వలన తెలిసికొన వలెను. ఆనందాది ధర్మములు ప్రత్యగాత్మలో కూడ నున్నవి కనుక, కేవల ఆనందాదులు బ్రహ్మమునకు అసాధారణధర్మములు కానేరవు. హేయప్రత్యనీకత్వవిశేషానందాదులే బ్రహ్మమునకు అసాధారణధర్మముగా చెప్పనగును.

ప్రత్యగాత్మ స్వతః హేయప్రత్యనీకమైననూ, హేయసంబంధమును పొందుటకు దానికి అవకాశమున్నది. పరబ్రహ్మవిషయమున అట్టి అవకాశము లేదు.

స్థూలత్వాదులు హేయప్రత్యనీకతకు విపరీతధర్మములు. కనుక, అస్థూలాది ధర్మములు బ్రహ్మమునకు జీవాత్మ నుండి వ్యావృత్తి తెలుపుచున్నవి.

లక్షణము రెండు విధములుగా చెప్పబడును. ఒక విశేషముతో, అన్ని అలక్ష్యముల నుండి వ్యావృత్తిని చెప్పుట ఒక పక్షము. అనేక విశేషణములతో బుద్ధిలో వరుసగా కల్గిన అలక్ష్యవ్యావృత్తిని అదే క్రమమున చేసి, లక్ష్యస్వరూపమును నిరూపించి చెప్పుట వేఱొక పక్షము. ప్రకృతమున భాష్యకారులు ఈ విధముగనే బ్రహ్మస్వరూపనిరూపణము అనుగ్రహించుచున్నారు. అనగా, వస్త్వంతరములలోనున్న దోషములు బ్రహ్మమునకు వచ్చునని శంకించి, సత్య, జ్ఞాన, అనంత, ఆనంద, అమలత్వపదములతో ఆయా దోషములు క్రమముగా వ్యావర్తింపబడినవి. ఇట్లు ముందుగా ఆనందాదులచే బ్రహ్మాధిక్యత స్థాపించబడి, అమలత్వాదులచే ఇతరవ్యావృత్తి నిరూపించబడినది అని భావము. కనుక, పైన చెప్పబడిన గుణములు వేఱ్వేఱు విద్యలలో చెప్పబడినను, సార్వత్రికముగా అనుసంధేయములే యగును.

## 360. వ్యావర్త్యానంత్యతః తద్వ్యదసనమపి హి స్యాదనంతం తతస్త

**360. వ్యావర్త్యానంత్యతః తద్వ్యదసనమపి హి స్యాదనంతం తతస్త**

**చ్చింతా కించిజ్ఞసాధ్యా జలధితరణవన్నోపదిశ్యేత మైవమ్।**

**తత్తత్సామాన్యధర్మానుగతి కబళితాశేషభేదోపదేశే**

**తాదృక్చింతోపపత్తేరనవమమితి వా గృహ్యతాం సంగృహీతిః॥**

వ్యావృత్యానంత్యతః- భిన్నత్వముచే బ్రహ్మ వ్యావృత్తి విషయమున అట్టి వ్యావృత్తులకు కూడ అంతము లేకపోవుట చేత

తద్వ్యదసనమపి- వాటి కన్న వేఱైనదని చెప్పుట కూడ

అనంత స్యాత్- అనంతములే యగును.

తతః- ఆ కారణముచే

తచ్చింతా- అట్లు వ్యావృత్తివిచారము

జలధితరణవత్- సముద్రమును దాటినట్లు

కించిజ్ఞ సాధ్యా- అల్పజ్ఞులచే అలవికాదని భావించి

నోపదిశ్యేత- ఉపదేశించరాదు.

మైవం- ఇట్లు సందేహించుట అయుక్తము.

తత్తత్ సామాన్యధర్మనుగతి- ద్రవ్యత్వ, గుణత్వ, కర్మత్వాది సామాన్యధర్మముల స్వీకారముచే

కబళితాశేషభేదోపదేశే- అనంతమైన వ్యక్తులచే నిరాకరణము ఎట్లు లోకమున కాన్పడదో

తాదృక్- అదే విధముగా ఇచ్చుట కూడ

చింతోపపత్తేః- సామాన్యమైన ధర్మములలో గొప్పదైన సమస్తవ్యక్తులును సంగృహీతులై

అశేషమైన భేదమును చెప్పుట సిద్ధించును. సామాన్యమైన

ధర్మత్వాదుల నిరాకరణముచే ఆ సామాన్యమున ప్రత్యేకులైన అనంతవ్యక్తుల నిరాకరణము వలెనే ఆయా గుణ, ద్రవ్య, కర్మములలో అంతర్గతమైన అందరు వ్యక్తులునూ నిరాకృతులైనట్లే ఇచ్చట బ్రహ్మమునకునూ, మిగిలిన అందరకునూ నిఖిల భేదమును సాధించుట యుక్తియుక్తమైనది" అని

అభిప్రాయము .

అనవమం ఇతి వా- "అనవమం బ్రహ్మ" అను ఒక విశేషణముచే సమస్తదోషములను నిషేధించిన రీతిలో ఇచ్చట

గృహ్యతామ్ సంగృహీతిః- "అస్థూలమనణు" అని సంగ్రహించి చెప్పుట యుక్తమైనదని అంగీకరించవలెను.

బృహదారణ్యకమున, గార్గి- యాజ్ఞవల్క్యుల సంవాదమున, "ఏతద్వై తదక్షరం బ్రాహ్మణా అభివదంతి అస్థూలం, అనణు, అహ్రస్వం, అదీర్ఘం, అలౌకికం, అచ్ఛాయం, అతమః, అవాయు, అనాకాశం, అసంగం, అరసం, అగంధం, అచక్షుష్కం,అశ్రోత్రం, అవాక్, అమనః, అతేజస్కం, అప్రాణం, అసుఖం, అమాత్రం, అనంతరం, అబాహ్యం, న తత్ అశ్నాతి కించన ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే తిష్ఠతి, గార్గి, సూర్యాచంద్రమసౌ తిష్ఠతి" అను వాక్యమున్నది. అనగా ఇచ్చట బ్రహ్మము స్థూల, హ్రస్వాదుల కన్న భిన్నమైనది అని ఇచ్చట చెప్పబడుచున్నది. ఇట్లు తక్కిన పదార్థములతో భిన్నత్వమును చెప్పవలెనన్న, అట్లు చెప్పబడు విశేషణములు కూడ అనంతములే యగును. కనుక, అట్లు చెప్పుట అసంగతము కనుక, ఆ విధముగా చెప్పుట అయుక్తము కదా యను సంశయమును ఈ శ్లోకమున పరిష్కరించుచున్నారు.

ద్రవ్యత్వ, గుణత్వ, కర్మత్వాది సామాన్యధర్మముల స్వీకారముచే అనంతమైన వ్యక్తుల క్రోడీకరణము ఎట్లు చేయుదుమో,

అదే విధముగా ఇచ్చట కూడ

సామాన్యమైన ధర్మములతో ముఖ్యమైన సమస్తవస్తువులు/ వ్యక్తులు సంగృహీతులై

అశేషమైన భేదము/ వ్యావృత్తి చెప్పబడుచున్నది. సామాన్యమైన

ధర్మత్వాదుల నిరాకరణముచే ఆ సామాన్యధర్సంబంధితమైన అనంతవ్యక్తుల నిరాకరణము వలెనే ఆయా గుణ, ద్రవ్య, కర్మములలో అంతర్గతమైన అందరు వ్యక్తులునూ నిరాకృతులైనట్లే ఇచ్చట బ్రహ్మమునకునూ, మిగిలిన అందరకునూ నిఖిల భేదమును సాధించుట యుక్తియుక్తమైనది" అని

అభిప్రాయము.

"అనవమం బ్రహ్మ" అను ఒక విశేషణముచే సమస్తదోషములను నిషేధించిన రీతిలో ఇచ్చట

"అస్థూలమనణు" అని ఈ విధముగా సంగ్రహించి చెప్పుట యుక్తమైనదని అంగీకరించవలెను.

ఇంతటితో అక్షరధ్యధికరణము ముగిసినది.

## ||అంతరత్వాధికరణము||3-3-15||

## ||సూ.||అంతరా భూతగ్రామవత్స్వాత్మనోऽన్యథాభేదానుపపత్తిరితి చేన్నోపదేశవత్||3-3-35||

అంతరా- సర్వాంతరాత్మయనుట

భూతగ్రామవత్- పృథివ్యాదిభూతసముదాయముతో చేరి యున్నట్టి

స్వాత్మనః- వారి వారి ఆత్మలనుగూర్చి చెప్పబడినది.

అన్యథా- అట్లు కాకున్న

భేదానుపపత్తిః- ప్రతివచనములకు భేదము సిద్ధించదు.

ఇతి చేత్- ఇట్లు సందేహించిన

న- అది అయుక్తము

ఉపదేశవత్- సద్విద్యాద్యుపదేశముల వలెనే అని తెలియవలెను.

(ఉషస్త-యాజ్ఞవల్క్యసంవాదమున) ప్రథమప్రతివచనమున సర్వాంతరాత్మగా చెప్పబడినది పృథివ్యాది భూతసంబంధి అయిన, జీవుడేనని యెఱుగవలెను. అట్లు కాకున్న, ప్రతి వచనములకు భేదము సంభవించదు. అని ఇట్లన్నచో, నది అయుక్తము. సద్విద్యాద్యుపదేశములందు వలెనే ప్రకృతమున యెఱుంగవలెను.

## ||సూ.|| వ్యతిహారో విశింషంతి హీతరవత్|| 3-3-36||

విశింషంతి హి- రెండు ఆశన విద్యల యందును సర్వాంతర్యామి అయిన

ఒక్క పరమాత్మ వస్తువే యాజ్ఞవల్క్యుల సమాధానముల) విశేషించబడినవి (కనుక)

వ్యతిహారః- ఉషస్తకహోళుల మధ్య విద్యాభేదములు(సమాధానములననుసరించి చేయదగినవి)

ఇతరవత్- సద్విద్యలో వలెనే

ఇచట విద్యాభేదము లేదు. ప్రశ్న, ప్రతివచనములు ఒకే విధముగా నుండుట చేతను, అర్థవిషయములు ఒకే విధముగానుండుట చేతను, ఒకే ఒక విధిప్రత్యయముండుట చేతను, ఇవి యన్నియును ఒకే వాక్యమని తెలియచున్నది.

## ||సూ.|| సైవ హి సత్యాదయః||3-3-37||

సైవ- మొదట చెప్పబడిన పరదేవతయే తరువాతను చెప్పబడుచున్నది.

హి- ఏలనన

సత్యాదయః- మొదట చెప్పబడిన సత్యాదులే తరువాత కూడ చెప్పబడుచున్నవి.

మొదట చెప్పబడిన పరదేవతయే తరువాత కూడ చెప్పబడుచున్నది. ఏలనన, మొదటి పర్యాయము చెప్పబడిన సత్యాదిగుణములే తరువాత కూడ చెప్పబడుచున్నవి కదా!

విషయము/ సంశయము-

బృహదారణ్యకమున, యాజ్ఞవల్క్య-ఉషస్త సంవాదమును, యాజ్ఞవల్క్య-కహోళ సంవాదమును కలవు.

(యాజ్ఞవల్క్యులను, జనకుని సభలోనుండు మహర్షులు కర్మకాండ విషయమున అనేకముగా ప్రశ్నించిన పిదప, బ్రహ్మకాండ విషయమై, ఉషస్తుడను చాక్రాయణుడు యాజ్ఞవల్క్యుని ప్రశ్నించును).

యాజ్ఞవల్క్య- ఉషస్త సంవాదమున, ఉషస్తుడు"యత్సాక్షాదపరోక్షాత్ బ్రహ్మ య ఆత్మా సర్వాంతరః తం మే వ్యాచక్ష"(బృ .5-4-1) అనగా, "ప్రత్యక్షముగా కనబడునది, సాక్షాద్బ్రహ్మమై అన్నింటి యందు ఆత్మ అయి యుండునది ఏదియో దానిని నాకు చూపుము" అని ప్రశ్నించును, దానికి

యాజ్ఞవల్క్యుడు "యః ప్రాణేన ప్రాణితి, స త ఆత్మా సర్వాంతరో యోऽపానేనాపానితి స త ఆత్మా సర్వాంతరః" (బృ.5-4-1) అనగా "ఎవడు ప్రాణము వలన ప్రాణనము చేయుచున్నాడో, వాడే సర్వాంతర్యామి అయిన నీ ఆత్మ, ఎవడు అపానము వలన అపానము చేయుచున్నాడో వాడే సర్వాంతర్యామి అయిన నీ ఆత్మ" అని ప్రత్యుత్తరమిచ్చును. దీనితో తృప్తినందని ఉషస్తుడు మరల ప్రశ్నించుట వలన యాజ్ఞవల్క్యుడు దానికి ప్రత్యుత్తరమిచ్చుచూ, "న దృష్టేః ద్రష్టారం పశ్యేః, ....ఏషత ఆత్మా సర్వాంతరోऽతోన్యదార్తమ్"(బృ. 5-4-2) అనగా "నేను చెప్పిన సర్వాంతర్యామి అయిన ఆత్మను చూచినవానిగా, వినినవానిగా, మననము చేయుచున్నవానిగా, తెలుసుకొనిన వానిగా, నీవెఱిగిన జీవాత్మగా భావించకుము. జీవాత్మవైన నీకును, తక్కిన సమస్తమునకూ కూడ ఆత్మ అయి యున్నవాడు పరమాత్మయే. అతనికన్న, వేరైన జీవుడు దుఃఖభాగుడు" అని వివరించేడు.

తరువాత చెప్పబడిన కహోళ-యాజ్ఞవల్క్య సంవాదమున, "యదేవ సాక్షాదపరోక్షాత్ బ్రహ్మ య ఆత్మా సర్వాంతరః తం మే వ్యాచక్ష్వ" అని అదే ప్రశ్నను కహోళుడు ప్రశ్నించగా, యాజ్ఞవల్క్యుడు "యోऽశనాయాపిపాసే శోకం మోహం జరాం మృత్యుమత్యేతి ఏవం వై తమాత్మానం విదిత్వా బ్రాహ్మణా పుత్రేషణాయాశ్చ విత్తేషణాయాశ్చ లోకేషణాయాశ్చ వ్యుత్థాయ"(బృ. 5-5-1) అను శ్రుతి వాక్యమున "ఈ పరమాత్మ కన్న భిన్నముగా జీవుడుండును" అని చెప్పబడినది.

పైన చెప్పబడిన ఉషస్త, కహోళ ప్రశ్నలు రెండునూ ఒక్కటియేనా లేక భిన్నమైనవియా అని ప్రకృత సంశయము.

పూర్వపక్షము-

1.పైన చెప్పబడిన వాటిలో, ప్రశ్న ఒక్కటిగా కాన్పడిననూ, సమాధానము భిన్నముగా నున్నట్లు తెలియుచున్నది. ఉషస్త ప్రశ్నకు సమాధానము నందు, ప్రాణనము(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు) మొదలైన కార్యములను చేయువాడే అన్నింటికినీ అంతరాత్మ" అని జీవుడు ఉపాస్యుడుగా చెప్పబడుచున్నాడు. కహోళ ప్రశ్నకు సమాధానముగా ఆకలి, దప్పిక మున్నగు వాటిని నశింపజేయు వానిగా చెప్పబడుట వలన, జీవుని కన్న భిన్నమైన పరమాత్మ ఉపాస్యునిగా చెప్పబడుచున్నాడు. ఇట్లు రెండు విద్యల యందును ఉపాస్యరూపము భిన్నముగా తెలియుచున్నది. కనుక

ఈ రెండు విద్యలును భిన్నములే కావలెను.

2. ఉషస్తప్రశ్నలో "సర్వాంతరః" అని సర్వాంతర్యామిగా చెప్పుట జీవుని విషయమున కుదరదనిన, పంచభూతములకును అంతర్యామిగా నుండుట చేత ఇచ్చట సర్వాంతరుడుగా చెప్పబడుట చేత, అభ్యంతరము లేదు. ఇట్లు, సర్వాంతరత్వమును సూచించక, సర్వాంతరుడు పరమాత్మయేనని చెప్పుకొనిన, ఉషస్త, కహోళ ప్రశ్నల సమాధానములు భిన్నములు కానేరవు.

3. ప్రాణాపానాది క్రియలు పరమాత్మకు వర్తించవు. కనుక, అచ్చట జీవునే పరిగణించవలెను. కహోళ ప్రశ్నలో మాత్రము ఆకలి, దప్పిక మున్నగునవి నశింపఁజేయువానిగా చెప్పబడుట వలన, అచ్చట మాత్రము పరమాత్మసంబంధము పరిగణించవలసి వచ్చును. ఇట్లు ఈ విద్యలు రెండునూ భిన్నములేనని తెలియుచున్నది.

4. ఈ రెండు ప్రశ్నల యందునూ, పృచ్ఛకులు భిన్నులే కాని ఒక్కరు కాదు. అందువలన కూడా ఈ విద్యలు భిన్నములే కావలెను.

సిద్ధాంతము-

పైన చెప్పబడిన ప్రశ్న, సమాధానములు వేఱు కాదు. ప్రశ్న "యదేవ సాక్షాదపరోక్షాత్ బ్రహ్మ య ఆత్మా సర్వాంతరః తం మే వ్యాచక్ష" అని రెండు విద్యల యందునూ, ఒకే విధముగా నున్నది. "సాక్షాద్బ్రహ్మ" అనుట వలన, ఇచ్చట పరబ్రహ్మమే చెప్పబడుచున్నదనియూ, బ్రహ్మ శబ్దము ఔపచారికముగా ఏ జీవాత్మను గురించియో వర్తించదనియూ తెలియుచున్నది. అంతే కాక, ఈ బ్రహ్మ అపరోక్షముగా కూడ అని చెప్పబడినది. అన్ని దేశముల యందును, అన్ని కాలములందును యుండు పరబ్రహ్మమునకే ఇది విశేషణముగా కుదురుతుంది. "సత్యమ్ జ్ఞానమనంతమ్ బ్రహ్మ" (తై. 1-1) అను వాక్యమున కూడ, ఈ బ్రహ్మము అన్ని దేశముల యందును యుండు అనంతుడే అని చెప్పబడుట వలన, అపరోక్షత్వము పరబ్రహ్మమునకే తగి యుంటుంది. బృహదారణ్యకములో "యః పృథివ్యాం తిష్ఠన్ ..." అను వాక్యమున సర్వాంతర్యామిగా చెప్పబడిన పరమాత్మకే ఈ ప్రశ్నలలో చెప్పబడిన సర్వాంతరత్వము కుదురుతుంది. కనుక, ఉషస్త, కహోళ ప్రశ్నలు రెండింటి యందును సమాధానములు పరమాత్మని గురించినవియే యగును. అనగా, ప్రాణాది క్రియలు చేయుచున్నట్లు చెప్పిన వాక్యములు కూడ పరమాత్మకే వర్తిస్తాయి. సహజముగా, సమస్తజీవులకూ ప్రాణనాదిక్రియలు చేయించు ప్రయోజనకర్త పరమాత్మయే కదా! నిద్రించునపుడు జీవునికి ప్రాణనకర్తృత్వము కుదరదనునది విదితమే. అంతే కాక ఇచ్చట సమాధానమున, "న దృష్టేః...." అను వాక్యము వలన ఇచ్చట జీవాత్మ భావింపబడలేదని స్పష్టమగుచున్నది. కనుక "కో హ్యేవాన్యాత్ కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనందో న స్యాత్" (తై. 7-1) వంటి చోట్ల సమస్తజీవులకూ ప్రాణనమునకు కారణమైన వాడు పరమాత్మయేనని చెప్పబడుట చేత ఇచ్చట చెప్పబడునది పరమాత్మయేనని తెలియుచున్నది. ఈ విధముగా మొదటి ప్రశ్నలో సమాధానమున పరమాత్మయే చెప్పబడినట్లు స్పష్టమగుచున్నది. రెండవ ప్రశ్న యందు పరమాత్మయే చెప్పబడుచున్నట్లు పూర్వపక్షముననే అంగీకరించబడినది. అనగా దప్పిక, దాహము ఇత్యాదులు నశింపఁజేయునది పరమాత్మయే కదా.

2. అట్లైన, "ఒకే విషయమై రెండు పర్యాయములు ఈ ప్రశ్న సమాధానములు ఎందుకు చెప్పబడినవి" అని సంశయము కలుగవచ్చును. ఈ విషయమున ఒక దృష్టాంతము కలదు. ఛాందోగ్యమున సద్విద్యా ప్రకరణమున, "భగవాంస్త్వేవ మే తద్బ్రవీత్"(ఛాం.6-1-6),"భూయ ఏవ మా భగవాన్ విజ్ఞాపయతు" (ఛాం.6-5-4) అను ప్రశ్నయూ, "ఏషోऽణిమా ఐతదాత్మ్యమిదం సర్వమ్ తత్ సత్యమ్"(ఛాం. 6-9-4,6-10-3, 6-11-3) అను సమాధానము మరల మరల ఆవృత్తమగుట వలన బ్రహ్మమునకు అనేకమాహాత్మ్యములు ప్రకటితమగుట కాన్పడుచున్నది. ప్రకృతమున కూడ ఇదే విధముగా ఆవృత్తమైనట్లు పరిగణించవలసి యుంటుంది.

3. ఉషస్త, కహోళ ప్రశ్నల యందు విద్యాభేదము లేదు. ముందుగా, ఉషస్తుడు ప్రశ్నించిన బ్రహ్మమునే కహోళుడు కూడ ప్రశ్నించేడు. రెండు ప్రశ్నలకూ సమాధానములు కూడ బ్రహ్మను గూర్చియే చెప్పబడినవి. కనుక వీటి యందు విద్యాభేదము లేదు.

## 361. సూత్ర స్వారస్య లాభాత్ ప్రథమ మసుభృతః పూర్వపక్షేనివేశః

**361. సూత్ర స్వారస్య లాభాత్ ప్రథమ మసుభృతః పూర్వపక్షేనివేశః**

**సిద్ధాంతే బ్రహ్మణశ్చేత్యధికరణ గతిస్తోక శంకాపనుత్త్యై|**

**సాక్షాద్బ్రహ్మేతి వాక్యద్వయమవమృశతామన్యశంకైవ నస్యా**

**దిత్యాలోచ్యాథభాష్యే పరవిషయతయా పూర్వపక్షోప్యుపాత్తః||**

సూత్రస్వారస్యలాభాత్- "భూతగ్రామవత్ స్వాత్మనః..." అను సూత్రమున జీవవాచక పదము కాన్పడుట వలన

ప్రథమమ్ పూర్వపక్షే అసుభృతః నివేశః- పూర్వపక్షమున మొదట ప్రథమప్రయోజనమునందు జీవాత్మ నివేశమును భాష్యకారులు ప్రతిపాదించిరి. అనగా, జీవపరముగా, పూర్వపక్షపు వివరణమును ప్రసాదించిరి అని భావము.

సిద్ధాంతే చ- ఆ విధముగనే సిద్ధాంతమునందు

బ్రహ్మణో నివేశః- బ్రహ్మము గూర్చి ఉల్లేఖనము చేసి యున్నారు. అనగా, బ్రహ్మపరముగా సిద్ధాంతమును చేసియున్నారు.

ఇత్యధికరణగతిః- ఇట్లు అధికరణ కల్పన కూడ

తోక శంకావనుత్త్యైః- మందులైన వారి సందేహనివృత్తికై అనగా (పూర్వపక్ష దుర్బలత్వకారణము వలన అని భావము) చేయబడినది.

సాక్షాద్బ్రహ్మేతి- "యత్సాక్షాత్ అపరోక్షాత్ బ్రహ్మ" అని

వాక్యద్వయం అవమృశతామ్- ఉషస్తుని ప్రశ్న యందునూ "యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ" అను కహోళుని ప్రశ్న యందునూ పరమాత్మకు అసాధారణ విశేషణమైన "బ్రహ్మ" పదముతో కూడి యున్నదేమని

పర్యాలోచన చేయువారికి

అన్యశంకైవ న స్యాత్ ఇత్యాలోచ్య- వాక్యము జీవపరమైనదను సందేహమే రాజాలదు అని ఆలోచించి,

అథ భాష్యే పరవిషతయా పూర్వపక్షః ఉపాత్తః- భాష్యకారులచే పరమాత్మ విషయమై ప్రశ్నద్వయమును అంగీకరించి, రూపభేదముచే విద్యాభేదమే కలుగునని పూర్వపక్షముచే ప్రస్తావించబడినది.

ఈ అధికరణమున, "భూతగ్రామవత్స్వాత్మనః..." అను జీవవాచకపదము సూత్రములో నుండుటచే, జీవపరముగా పూర్వపక్షము చేయుటచే సూత్రస్వారస్యము లభించుచున్నదని భావించినవారై, భాష్యకారులు, మొదటి యోజనలో జీవుడు చెప్పబడుచున్నట్లు పూర్వపక్షమును కటాక్షించేరు. తదుపరి, బ్రహ్మపరముగా సిద్ధాంతమును అనుగ్రహించేరు. సూత్రస్వారస్యమును, దృష్టిలో నుంచుకొని, ఈ విధముగా పూర్వపక్షమును చెప్పుట అసంగతమని చెప్పుట అసారమైన వాదము. ఏలననగా, "యత్ సాక్షాత్ అపరోక్షాత్ బ్రహ్మ" అని ఉషస్తుడు ప్రశ్నించేడు. కహోళుడు "యదేవ సాక్షాత్ అపరోక్షాత్" అని ప్రశ్నించేడు. ఇట్లు బ్రహ్మశబ్దమునకు, విశేషణముగా "సాక్షాత్" "అపరోక్షాత్" అను పదములను చేర్చి ప్రశ్నించుట వలన జీవపరముగా పూర్వపక్షము చెప్పుటలో స్వారస్యమేమియును లేదని, భాష్యకారులు తదనంతరము అనగా రెండవ యోజనలో రూపభేదముండుటచే విద్యాభేదమును చెప్పి పూర్వపక్షమును చేసి, రూభేదము లేనందున విద్యాభేదము లేదని సిద్ధాంతమున ప్రసాదించిరి అని గ్రహించవలెను.

### 362. యత్ సాక్షాదిత్యముష్మిన్ శ్రుతిశిరసి పరం బ్రహ్మ వేద్యం యదేవే

**362. యత్ సాక్షాదిత్యముష్మిన్ శ్రుతిశిరసి పరం బ్రహ్మ వేద్యం యదేవే**

**తేృత స్మింశ్చాऽస్త్వథాపి ప్రతివచన భిదా తత్రరూపం భినత్తి|**

**విద్యాభిత్ ప్రష్టృభేదోప్యయమితి యది నానోద్య భూయోనుయోగాత్**

**పశ్చాదుక్తశ్చ దోషాత్యయ ఇహ న భిదాం సౌతి సాధారణత్వాత్||**

యత్ సాక్షాత్ ఇత్యముష్మిన్- "యత్సాక్షాత్ అవరోక్షాద్బ్రహ్మ" అను వాక్యమునను

యదేవేత్యేతస్మిన్నోశ్చ శ్రుతిశిరసి- "యదేవ సాక్షాత్" అను ఉపనిషద్వాక్యమునను,

పరంబ్రహ్మ- పరబ్రహ్మమే

వేద్యమస్తు- ఉపాస్యమైన వస్తువు కావచ్చును.

అథాపి- అయిననూ,

ప్రతివచనభిదా- ప్రత్యుత్తరమున నున్న భేదము వలన

తత్రరూపం భినత్తి- ఈ రెండు ఉపాసనల యందునూ రూపభేదకారణమున విద్యాభేదము కల్గును.

ప్రష్టృభేదోపి- మొదట ప్రశ్నించిన ఉషస్తుడు అనంతరము ప్రశ్నించిన కహోళుడు వేఱ్వేఱు అగుట వలన కూడ

విద్యాభిత్- ఈ ఉపాసనములు వేఱ్వేఱు అని నిశ్చయించబడును.

ఇతి యది- అని ఇట్లు సందేహించిన

న- అది అయుక్తము.

అనూద్య- "యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ" అని ఉషస్తుడు ప్రశ్నించుటనే చెప్పి అనువాదము చేసి మరల

భూయః అనుయోగాత్- కహోళునికి ఉత్తరమును చెప్పుట వలన ఇవి రెండునూ వేఱ్వేఱు విద్యలు కాదు.

పశ్చాదుక్తశ్చ- ఆకలి, దప్పికలను అతిక్రమించిన వానిగా రెండవ సారి చెప్పుట

దోషాత్యయశ్చ- దోషములను అతిక్రమించినట్లు నిరూపించుట

సాధారణత్వాత్- వెనుక, అధికరణమున చెప్పబడిన అమలత్వమను దాని యందు అంతర్గతమైనదానినే చెప్పుట వలనను, మఱియూ సర్వోపాసనల యందునూ సాధారణమగుట వలననూ

నభిదాం సౌతి- ఈ రెండు ఉపాసనలయందునూ భేదము లేదు. అందువలన ఈ ఉపాసనైక్యత ఇచ్చట సిద్ధించుచున్నది. ప్రశ్నించినవారు వేఱ్వేరైనను ఉపాసన యందు భేదము లేదు.

"యత్సాక్షాత్ అవరోక్షాద్బ్రహ్మ" అను వాక్యమునను, "యదేవ సాక్షాత్" అను ఉపనిషద్వాక్యమునను,

పరబ్రహ్మమే ఉపాస్యమైన వస్తువు కావచ్చును. అయిననూ, ప్రత్యుత్తరమున నున్న భేదము వలన ఈ రెండు ఉపాసనల యందునూ రూపభేదకారణమున విద్యాభేదము కల్గును. మొదట ప్రశ్నించిన ఉషస్తుడును అనంతరము ప్రశ్నించిన కహోళుడును వేఱ్వేఱు అగుట వలన కూడ ఈ

ఉపాసనములు వేఱ్వేఱు అని నిశ్చయించబడును. అని ఇట్లు సందేహించిన అది అయుక్తము. "యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ" అని ఉషస్తుడు ప్రశ్నించుటనే చెప్పి అనువాదము చేసి మరల కహోళునికి ఉత్తరమును చెప్పుట వలన ఇవి రెండునూ వేఱ్వేఱు విద్యలు కాదు అని

తెలియుచున్నది. ఆకలి, దప్పికలను అతిక్రమించిన వానిగా రెండవ సారి చెప్పుట

దోషములను అతిక్రమించినట్లు నిరూపించుటయే అగును, వెనుక, అధికరణమున చెప్పబడిన అమలత్వమనుదాని యందు అంతర్గతమైనదానినే చెప్పుట వలనను, మఱియూ నది సర్వోపాసనల యందునూ సాధారణమగుట వలననూ

ఈ రెండు ఉపాసనలయందునూ భేదము లేదు. అందువలన ఈ ఉపాసనైక్యత ఇచ్చట సిద్ధించుచున్నది. ప్రశ్నించినవారు వేఱ్వేరైనను ఉపాసన యందు భేదము లేదనియే తెలియవలెను.

## 363. సద్విద్యాయాం యథాహి ప్రతివచనభిదా ప్రశ్నభేదానుసారాత్

# 363. సద్విద్యాయాం యథాహి ప్రతివచనభిదా ప్రశ్నభేదానుసారాత్

# విద్యైకత్వే విశేష్యం ప్రకటయతి పరాం దేవతామేవమత్ర|

# తేనోషస్తః కహోళశ్రుతమపి సచ తత్సంశ్రుతం సంకలయ్య

# ధ్యాయేతాం బ్రహ్మ సర్వాంతరమితి ఫలవత్ తత్ర సబ్రహ్మచర్యమ్||

విద్యైకత్వే- ఉపక్రమ, ఉపసంహారాదుల పరామర్శ వలన, ఒకే సద్విద్య ప్రతిపాదించబడిననూ,

యథా సద్విద్యాయామ్- ఎట్లు ఆ సద్విద్య నిరూపణ యందు

ప్రశ్నభేదానుసారాత్- వేఱ్వేఱు ప్రశ్నలననుసరించి

ప్రతివచనభిదా- ఉత్తరములందున్న

భేదము

పరాం దేవతాం విశేష్యం ప్రకటయతిహి- ఆ సమస్తవిశేషణములతో కూడిన ఒకే పరదేవతను విశేష్యముగా ప్రకాశింపఁజేయునో

ఏవం అత్ర- అదే విధముగా ఇచ్చటనూ, సర్వాంతరమైన బ్రహ్మమే ప్రతిపాదితమైనది.

తేన- ఈ విధముగా నుండుట వలన

ఉషస్తః- ఉషస్తుడు

కహోళశ్రుతమపి- కహోళుని ప్రశ్నకు చెప్పబడిన అంశములను

సంకలయ్య- కలిపికొని

బ్రహ్మ సర్వాంతరం ఇతి ధ్యాయేతామ్- సర్వాంతరత్వగుణవిశిష్టమని బ్రహ్మను ఉపాసించవలెను.

తత్రసబ్రహ్మచర్యమ్ ఫలవత్- సహపాఠిత్వము ఫలప్రదమైనది. ఎట్లు, అనేక విద్యార్థులు గురువు వద్ద అధ్యయనము చేయునపుడు ప్రత్యేక ప్రత్యేకముగా ప్రశ్నించినపుడు, గురూపదేశములు వేఱ్వేఱు అయిననూ, అవి అన్నియూ ఒకే తత్త్వము యొక్క వివరణములుగా అందరకూ బోధనాప్రధానమగునో అట్లే ఉషస్త, కహోళుల ప్రశ్నల ఉత్తరములు ఒకే బ్రహ్మమును విశేషించుట వలన సర్వాంతర్యామి అయిన బ్రహ్మమును ఆ సమస్తవిశేషణములతో కలిపియే ధ్యానము చేయవలెను.

ఉపక్రమ, ఉపసంహారాదుల పరామర్శ వలన, ఒకే సద్విద్య ప్రతిపాదించబడిననూ,

ఎట్లు ఆ సద్విద్య నిరూపణ యందు వేఱ్వేఱు ప్రశ్నలననుసరించి ఉత్తరములందున్న

భేదము ఆ సమస్తవిశేషణములతో కూడిన ఒకే పరదేవతను విశేష్యముగా ప్రకాశింపఁజేయునో

అదే విధముగా ఇచ్చటనూ, సర్వాంతరమైన బ్రహ్మమే ప్రతిపాదితమైనది. ఈ విధముగా నుండుట వలన ఉషస్త, కహోళుర ప్రశ్నలకు చెప్పబడిన అంశములను

కలిపికొని సర్వాంతరత్వగుణవిశిష్టమనియే బ్రహ్మను ఉపాసించవలెను.

అట్టి సహపాఠిత్వమే ఫలప్రదమైనది. ఎట్లు, అనేక విద్యార్థులు గురువు వద్ద అధ్యయనము చేయునపుడు ప్రత్యేక ప్రత్యేకముగా ప్రశ్నించినపుడు, గురూపదేశములు వేఱ్వేఱు అయిననూ, అవి అన్నియూ ఒకే తత్త్వము యొక్క వివరణములుగా అందరకూ బోధనాప్రధానమగునో అట్లే ఉషస్త, కహోళుల ప్రశ్నల ఉత్తరములు ఒకే బ్రహ్మమును విశేషించుట వలన సర్వాంతర్యామి అయిన బ్రహ్మమును ఆ సమస్తవిశేషణములతో కలిపియే ధ్యానము చేయవలెనని భావము.

ఇంతటితో "అంతరత్వాధికరణము" ముగిసినది.

## ||కామాద్యధికరణము||3-3-16||

## ||సూ|| కామాదీతరత్ర తత్ర చాయతనాదిభ్యః||3-3-38||

ఆయతనాదిభ్యః- ఆయతనాదులను బట్టి(హృదయమును ఆయతనముగా కల్గి యుండుట ఇత్యాదులను బట్టి)

ఇతరత్ర తత్ర చ- బృహదారణ్యక, ఛాందోగ్యములలో

కామాది- సత్యకామాది విశిష్టమగు బ్రహ్మయే ఉపాస్యవస్తువు.

ఆయతనాదులను బట్టి, బృహదారణ్యక, ఛాందోగ్యముల సత్యకామాదివిశిష్టమగు బ్రహ్మమే ఉపాస్యవస్తువుగా తెలియఁజేయుటచే నిందు ఉపాసనాస్వరూపమున భేదము లేదు.

## || సూ.||ఆదరాత్ లోపః||3-3-39||

ఆదరాత్- సత్యకామత్వాదులను ఆదరముతో ఉపదేశించినందున

ఆలోపః- ఉపాసనములందు లోపింపగూడదు.

శ్రుతులు సత్యకామత్వాదులను ఆదరముతో నుపదేశించుటచే వాటిని ఉపాసనములందు లోపింపదగదు.

## ||సూ.|| ఉపస్థితేఽతస్తద్వచనాత్||3-3-40||

ఉపస్థితే- జీవుడు బ్రహ్మమును పొందగా

అతః- అట్లు పొందుట వలన కల్గు ఫలముగ పితృలోకాది సంచారము శ్రుతుల యందు చెప్పబడినది.

విషయము/ సంశయము-

విశేష్యము వేరు కాని తావుల విద్యలు ఒక్కటేనని వెనుక నిర్ణయించబడినది. అట్లైన, విశేష్యము భిన్నమైనచో, విద్యలు కూడ భిన్నములే యగునా యని సంశయము. ఏలనన, ఛాందోగ్యమున "దహరోऽస్మిన్ అంతర ఆకాశః తస్మిన్ యదంతః తదన్వేష్టమ్"(ఛాం. 8-1-1) అని ప్రారంభించి ఒక విద్య యున్నది. బృహదారణ్యకమున "య ఏషో అంతర్హృదయ ఆకాశః తస్మిన్ శేతే సర్వస్య వశీ సర్వస్యేశానః"(బృ. 6-4-22) అని మొదలు పెట్టి ఒక విద్య చెప్పబడుచున్నది. ఈ రెండునూ వేర్వేరు విద్యలా లేక ఒక్కటే విద్యయా యను సంశయము ఈ అధికరణమున పరిష్కరింపబడుచున్నది.

పూర్వపక్షము-

ఈ రెండు తావులను, రూపములు భిన్నములగుట వలన, విద్యలు కూడ భిన్నములే కావలెను. ఛాందోగ్యమున, అపహతపాప్మత్వాది గుణములతో నున్న ఆకాశము ఉపాస్యము. బృహదారణ్యకమున, ఆకాశములో శయనించిన వాడై వశిత్వాది గుణములతో నున్నతడు ఉపాస్యుడు. ఈ విధముగా, రూపము వేఱు కనుక విద్యలు కూడ భిన్నములే కావలెను.

సిద్ధాంతము-

1. ఛాందోగ్య, బృహదారణ్యకములలో, రెండు తావులను కూడ, సత్యకామత్వాదులే రూపమగును. వశిత్వము కూడ ఛాందోగ్యములో చెప్పబడినను, సత్యసంకల్పత్వపు విశేషణమే కనుక, భిన్నత్వము లేదు. ఫలము కూడ రెండింటి యందు బ్రహ్మప్రాప్తిగనే చెప్పబడినది. "చోదనా" అను విధి కూడ ఒక్కటిగనే యున్నది. "ఆఖ్య" అనబడు పేరు కూడ రెండింటి యందును "దహరవిద్యయే". కనుక రెండు విద్యలును ఒక్కటియే కావలెను.

2. "పరంజ్యోతిరుపసంపద్య

స్వేనరూపేణ అభినిష్పద్యతే స ఉత్తమ పురుషః స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వా ....తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి" (ఛాం. 8-12-2,3) (పరంజ్యోతిని పొంది, స్వరూపావిర్భావము ముక్తుడు పొందుచున్నాడు. ముక్తుని వలన, పొందదగిన ఆ పరంజ్యోతి పురుషోత్తముడు. ఆ ముక్తుడు పరమాత్మను అన్ని విధముల అనుభవించుచున్నాడు. అన్ని లోకముల యందును అతడు తన ఇష్ట ప్రకారము సంచరించుచున్నాడు.). అను వాక్యమున, బ్రహ్మమును పొందిన ముక్తుని విషయమున, ఆ ముక్తి పొందుట వలన, అతడు సమస్త లోకముల యందును ఇష్టప్రకారమును సంచరించుచున్నట్లు చెప్పబడినది. ఇట్లు సర్వ లోక సంచారము ముక్తుడు అనుభవించు ఫలమే తప్ప, సాంసారిక ఫలము కాదు. కనుక, సత్య కామత్వము

మొదలైనవి మోక్షమును పొందవలెనను ఉపాసకుని వలన ఆయా ఉపాసనల యందు అనుసంధించదగినవియే యగును.

కనుక ఈ రెండు విద్యల యందును భేదము లేదు.

364. ఆకాశం తాండినస్తచ్చయితమధి జగుర్వాజినస్తేన విద్యా

భిద్యేతాత్రేతి చేన్న ద్వివిధ ఇహ యతో బ్రహ్మనిర్దేశ ఏషః|

సర్వాధారత్వపూర్వైః పరతర విషయః సామగాకాశశబ్దో

విశ్వేశాధారతోక్త్యా సుషిర విషయతాన్యత్ర రూపం తు నాన్యత్||

తాండినః- ఛందోగులు

ఆకాశమ్- "అథయదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోస్మిన్ న అంతరాకాశః" అని ఆకాశము ధ్యేయముగా ప్రతిపాదించెదరు.

వాజినః- వాజసనేయులు

తచ్చయితమధిజగుః- "స వా ఏష మహానజ ఆత్మా యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు య ఏషః అంతర్హృదయ ఆకాశః తస్మిన్ శేతే సర్వస్య వశీ సర్వస్య ఈశానః" అని ఆ హృదయాకాశమున శయనించు పురుషుని ధ్యానము చేయవలెనని చెప్పెదరు.

తేన- ఇట్లు ఈ రెండింటి యందును భేదముండుట వలన,

అత్ర విద్యా భిద్యేత- ఈ రెండు శాఖల యందు, ప్రతిపాదితమైన దహరవిద్యలు భిన్నములు.

ఇతిచేత్- అని ఇట్లు శంకించుట

న- అయుక్తము.

యతః-ఏలనన

ఇహ- ఈ రెండు

వాక్యములందును,

ద్వివిధః బ్రహ్మనిర్దేశః ఏషః- ఒకే బ్రహ్మనిర్దేశము రెండు రూపముల అనగా ఒక తావున ఆకాశమనియూ, ఇంకొక చోట ఆకాశములో శయనించి యున్న వానిగను యుండుట వలన ఇవి వేఱ్వేఱు ఉపాసనములు కాదు. అందువలన, ఇచ్చట విద్యాభేదము లేదు.

సామగాకాశశబ్దః- సామవేదమునకు సంబధించిన ఉపనిషత్తుచే మొదట ఉదాహృతమైన ఆకాశశబ్దము

సర్వాధారత్వపూర్వైః- "ఉభే అస్మిన్ ద్యావా పృథివీ అంతరేవ సమాహితే" అని ఆ ఆకాశమంతటికీ ఆధారమని చెప్పబడిన

పరతరవిషయ- పరమాత్మ విషయమే అగును.

అన్యత్ర- వేఱొకటైన వాజసనేయము నందు

విశ్వేశాధారతోక్త్యా- లోకేశ్వరుడైన పరమాత్మ సర్వాధారత్వాది గుణములను చెప్పుట వలన

సుషిర విషయతా- "తస్యాంతే సుషిరం సూక్ష్మం" అని చెప్పబడిన సూక్ష్మమైన సుషిరపరమైనది.

రూపంతు అన్యత్ న- ధ్యేయమైన బ్రహ్మవస్తుగుణాదుల యందు ఏకరూపమగుట వలన ఇచట విద్యాభేదము లేదు.

ఛందోగులు "అథయదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోస్మిన్ న అంతరాకాశః" అని ఆకాశము ధ్యేయముగా ప్రతిపాదించెదరు. వాజసనేయులు "స వా ఏష మహానజ ఆత్మా యోऽయం విజ్ఞానమయః ప్రాణేషు య ఏషః అంతర్హృదయ ఆకాశః తస్మిన్ శేతే సర్వస్య వశీ సర్వస్య ఈశానః" అని ఆ హృదయాకాశమున శయనించు పురుషుని ధ్యానము చేయవలెనని చెప్పెదరు. ఇట్లు ఈ రెండింటి యందును భేదముండుట వలన, ఈ రెండు శాఖల యందు, ప్రతిపాదితమైన దహరవిద్యలు భిన్నములు.

అని ఇట్లు శంకించుట అయుక్తము ఏలనన ఈ రెండు

వాక్యములందును, ఒకే బ్రహ్మనిర్దేశము రెండు రూపముల అనగా ఒక తావున ఆకాశమనియూ, ఇంకొక చోట ఆకాశములో శయనించి యున్న వానిగను యుండుట వలన ఇవి వేఱ్వేఱు ఉపాసనములు కాదు. అందువలన, ఇచ్చుట విద్యాభేదము లేదు. సామవేదమునకు సంబధించిన ఛాందోగ్యోపనిషత్తుచే మొదట ఉదాహృతమైన ఆకాశశబ్దము

"ఉభే అస్మిన్ ద్యావా పృథివీ అంతరేవ సమాహితే" అని ఆ ఆకాశమంతటికీ ఆధారమని చెప్పబడిన పరమాత్మ విషయమే అగును.

వేఱొకటైన వాజసనేయము నందు లోకేశ్వరుడైన పరమాత్మ సర్వాధారత్వాది గుణములను చెప్పుట వలన "తస్యాంతే సుషిరం సూక్ష్మం" అని చెప్పబడిన సూక్ష్మమైన సుషిరపరమైనది. అందు శయనించు పరమాత్మపరమైనది.

ధ్యేయమైన బ్రహ్మవస్తుగుణాదుల యందు ఏకరూపమగుట వలన ఇచట విద్యాభేదము లేదు.తాండినః- ఛందోగులు

ఆకాశమ్- "అథయదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోస్మిన్ న అంతరాకాశః" అని ఆకాశము ధ్యేయముగా ప్రతిపాదించెదరు.

వాజినః- వాజసనేయులు

తచ్చ్రయితమధిజగుః- "స వా ఏష మహానజ ఆత్మా యోऽయం విజ్ఞానమయః ప్రాణేషు య ఏషః అంతర్హృదయ ఆకాశః తస్మిన్ శేతే సర్వస్య వశీ సర్వస్య ఈశానః" అని ఆ హృదయాకాశమున శయనించు పురుషుని ధ్యానము చేయవలెనని చెప్పెదరు.

తేన- ఇట్లు ఈ రెండింటి యందును భేదముండుట వలన,

అత్ర విద్యా భిద్యేత- ఈ రెండు శాఖల యందు, ప్రతిపాదితమైన దహరవిద్యలు భిన్నములు.

ఇతిచేత్- అని ఇట్లు శంకించుట

న- అయుక్తము.

యతః-ఏలనన

ఇహ- ఈ రెండు

వాక్యములందును,

ద్వివిధః బ్రహ్మనిర్దేశః ఏషః- ఒకే బ్రహ్మనిర్దేశము రెండు రూపముల అనగా ఒక తావున ఆకాశమనియూ, ఇంకొక చోట ఆకాశములో శయనించి యున్న వానిగను యుండుట వలన ఇవి వేఱ్వేఱు ఉపాసనములు కాదు. అందువలన, ఇచ్చుట విద్యాభేదము లేదు.

సామగాకాశశబ్దః- సామవేదమునకు సంబధించిన ఉపనిషత్తుచే మొదట ఉదాహృతమైన ఆకాశశబ్దము

సర్వాధారత్వపూర్వైః- "ఉభే అస్మిన్ ద్యావా పృథివీ అంతరేవ సమాహితే" అని ఆ ఆకాశమంతటికీ ఆధారమని చెప్పబడిన

పరతరవిషయ- పరమాత్మ విషయమే అగును.

అన్యత్ర- వేఱొకటైన వాజసనేయము నందు

విశ్వేశాధారతోక్త్యా- లోకేశ్వరుడైన పరమాత్మ సర్వాధారత్వాది గుణములను చెప్పుట వలన

సుషిర విషయతా- "తస్యాంతే సుషిరం సూక్ష్మం" అని చెప్పబడిన సూక్ష్మమైన సుషిరపరమైనది.

రూపంతు అన్యత్ న- ధ్యేయమైన బ్రహ్మవస్తుగుణాదుల యందు ఏకరూపమగుట వలన ఇచట విద్యాభేదము లేదు.

365. ఛందోగానాముపాస్యం ప్రథితమిహ గుణైః అష్టభిః బ్రహ్మ జుష్టమ్

తచ్చాన్యేషాం వశిత్వప్రభృతి ఘటిత మిత్యస్తు రూపే తు భేదః।

మైవం, యత్తద్వశిత్వాద్యపి తదిహ భిదా సత్యసంకల్పతాయాః

ఇత్యైకార్థ్యం నిరూఢం పరమపి దహరోపాసనం తద్వదూహ్యమ్॥

ఇహ- ఈ దహరవిద్య యందు

అష్టభిః గుణైః జుష్టమ్ బ్రహ్మ- అపహతపాప్మత్వాది అష్టగుణవిశిష్టమైన బ్రహ్మము

ఛందోగానాం ఉపాస్యం ప్రథితమ్- ఛందోగులచే ఉపాస్యమని ప్రసిద్ధమైనది.

అన్యేషామ్- వాజసనేయులు కూడ

తచ్చ- ఆ బ్రహ్మము

వశిత్వ ప్రభృతి ఘటితమ్- వశిత్వాదిగుణములచే యుక్తమై ఉపాస్యమైనది.

ఇతి రూపేతు భేదః అస్తు- అందువలన ఉపాస్యమైన బ్రహ్మరూపమున భేదము అంగీకరించవలెను. ఇట్లు సందేహించుట

మైవమ్- అయుక్తము.

యత్తద్వశిత్వాది- వాజసనేయమున పఠితమైన వశిత్వాది గుణములు

తదపి ఇహ- కూడ ఛాందోగ్యమున ప్రతిపాదించబడిన

సత్య సంకల్పతాయాఃభిదా- సత్య సంకల్పత్వమను గుణప్రకారభేదమే యగును.

ఇతి ఐకార్థ్యం నిరూఢమ్- ఇట్లు ఛాందోగ్య, వాజసనేయ వాక్యద్వయమున ఒకే గుణప్రతిపాదన దృఢముగా నిష్కర్షించబడినది.

పరం దహరోపాసనమపి- తైత్తిరీయమున, "దహరం విపాప్మం పరవేశ్మ భూతమ్" ఇత్యాది వాక్యముల ప్రతిపాదితమైన దహరోపాసనమును

తద్వదూహ్యమ్- ఛాందోగ్య, వాజసనేయవాక్య నిర్వాహమున ఒకే విద్య యని నిర్ణయించవలెను.

ఈ దహరవిద్య యందు

అపహతపాప్మత్వాది అష్టగుణవిశిష్టమైన బ్రహ్మము

ఛందోగులచే ఉపాస్యమని ప్రసిద్ధమైనది. వాజసనేయులకు కూడ ఆ బ్రహ్మమే వశిత్వాదిగుణములచే యుక్తమై ఉపాస్యమైనది. అందువలన ఉపాస్యమైన బ్రహ్మరూపమున భేదము అంగీకరించవలెను. అని ఇట్లు సందేహించుట అయుక్తము. వాజసనేయమున పఠితమైన వశిత్వాది గుణములు కూడ ఛాందోగ్యమున ప్రతిపాదించబడిన సత్య సంకల్పత్వమను గుణమునకు ప్రకారభేదమే యగును.

ఇట్లు ఛాందోగ్య, వాజసనేయ వాక్యద్వయమున ఒకే గుణప్రతిపాదన దృఢముగా నిష్కర్షించబడినది. తైత్తిరీయమున, "దహరం విపాప్మం పరవేశ్మ భూతమ్" ఇత్యాది వాక్యముల ప్రతిపాదితమైన దహరోపాసనమును ఛాందోగ్య, వాజసనేయవాక్య నిర్వాహమున చేయబడినట్లే అది ఒకే విద్య యని నిర్ణయించవలెను.

## 366. నన్వాకాశో గుణాఢ్యైః పర ఇతి దహరాధిక్రియాయాంపురోక్తమ్

**366. నన్వాకాశో గుణాఢ్యైః పర ఇతి దహరాధిక్రియాయాంపురోక్తమ్**

**తస్మాన్నాఽన్యార్థశంకేత్యధికరణమిదం నోజ్జిహీతేతి చేన్న|**

**వ్యోమాతీతం నిమిత్తం దహరమిదముపాదాన మిత్యుద్ధృణంతః**

**పూర్వం క్షిప్తాః ప్రసంగాత్ పునరపి గమితాశ్ఛిన్న మూలత్వమత్ర||**

దహరాధికరణమున, దహరవాక్యమును వెనుక నిరూపించునపుడు, ఇచ్చట ఆ దహరోల్లేఖనము ఏల ప్రస్తావించబడినది అని ఆక్షేపించి, దానికి పరిహారము చెప్పుచున్నారు. అష్టగుణములతో కూడిన పరమపురుషుడే దహరాకాశమని మొదటే సిద్ధాంతమునందు కృపఁజేసి యున్నారు. అందువలన, ఈ అధికరణము అయుక్తము అని ఆక్షేపము. దానికి సమాధానము ఈ శ్లోకమున కటాక్షించబడుచున్నది.

పురా- ప్రథమాధ్యాయపు మూడవ పాదమున

దహరాధిక్రియాయామ్- దహరాధికరణమున

గుణాఢ్యైః ఆకాశః పరః ఇత్యుక్తం నను- పరమాత్మకు అసాధారణమైన గుణములచే విశిష్టమైన దహరాకాశము పరమాత్మయే నని చెప్పబడినది కదా.

తస్మాత్- ఆ కారణముచే

అన్యార్థశంకా న ఇతి- పరమాత్మ కన్న వ్యతిరిక్తమైన విషయము చెప్పబడినదను సందేహము లేని కారణమున

ఇదమధికరణమ్- ఈ అధికరణము

నోజ్జీహీత ఇతి చేత్- ప్రస్తావించుటకు అవకాశము లేదు అనిన

న- అది కుదరదు.

దహరమిదముపాదానం నిమిత్తం వ్యోమాతీతం ఇతి- దహరాకాశ శబ్దముచే చెప్పబడు పరమపురుషుడు ఉపాదాన కారణము. నిమిత్తకారణము దహరాకాశముచే చెప్పబడు వ్యోమము కన్న అతీతమైనట్టి, పైన చెప్పబడినదేదైనను ఒక వస్తువు యని

ఉద్గృణంతః- చెప్పు వ్యోమాతీతవాదులు

పూర్వంక్షిప్తాః-

దహరాధికరణమున నిరాకృతులైరి.

పునరపి అత్ర ప్రసంగాత్- మఱియు ఈ అధికరణమున దహర, ఛాందోగ్య, బృహదారణ్యముల యందు చెప్పబడిన, ఉపాసనము ఒక్కటి యేనా లేక వేఱ్వేఱా అని విచారించు సందర్భమున

ప్రసంగాత్ భిన్న మూలత్వమ్ గమితాః- ప్రయోజన భేదమును పొందుట వలన వాటిని మరల నిరాకరించుట అయినది. ఇచ్చట ప్రయోజనమున భేదముండుట వలన పునరుక్తి లేదు. ఈ ప్రసంగమున, వెనుక నిరాకరింపబడిన వ్యోమాతీతవాదము పునః నిరాకృతమైనది. అనగా, ఈ అధికరణమున వ్యోమాతీతుడు ఆకాశశబ్దముచే చెప్పబడు భగవానుని కన్న పరమైన వేఱొకటి యున్నదను చెప్పు పక్షము నిరసించబడినది.

ప్రథమాధ్యాయపు మూడవ పాదమున దహరాధికరణమున

పరమాత్మకు అసాధారణమైన గుణములచే విశిష్టమైన దహరాకాశము పరమాత్మయే నని చెప్పబడినది కదా. ఆ కారణముచే పరమాత్మ కన్న వ్యతిరిక్తమైన విషయము చెప్పబడినదను సందేహము లేని కారణమున ఈ అధికరణము ప్రస్తావించుటకు అవకాశము లేదు అనిన

అది కుదరదు. దహరాకాశ శబ్దముచే చెప్పబడు పరమపురుషుడు ఉపాదాన కారణము. నిమిత్తకారణము దహరాకాశముచే చెప్పబడు వ్యోమము కన్న అతీతమైనట్టి, పైన చెప్పబడినదేదైనను ఒక వస్తువు యని చెప్పు వ్యోమాతీతవాదులు

దహరాధికరణమున నిరాకృతులైరి. మఱియు ఈ అధికరణమున దహర, @ఛాందోగ్య, బృహదారణ్యముల యందు చెప్పబడిన, ఉపాసనము ఒక్కటి యేనా లేక వేఱ్వేఱా అని విచారించు సందర్భమున

ప్రయోజన భేదమును పొందుట వలన, ఆయా విద్యైక్యతను నిర్ణయించు సందర్భమున వాటిని మరల నిరాకరించుట అయినది. ఇట్లు ఇచ్చట ప్రయోజనమున భేదముండుట వలన పునరుక్తి లేదు. ఈ ప్రసంగమున, వెనుక నిరాకరింపబడిన వ్యోమాతీతవాదము పునః నిరాకృతమైనది. అనగా, ఈ అధికరణమునను వ్యోమాతీతుడు ఆకాశశబ్దముచే చెప్పబడు భగవానుని కన్న పరమైన వేఱొకటి/ వేఱొకడు యుండునను చెప్పు పక్షము నిరసించబడినది.

ఇంతటితో కామాద్యధికరణము ముగిసినది.

## ||తన్నిర్ధారణానియమాధికరణము||3-3-17||

## ||సూ.|| తన్నిర్ధారణానియమస్తద్దృష్టేః పృథగ్ఘ్యప్రతిబన్ధః ఫలమ్||3-3-41||

తన్నిర్ధారణానియమః- ఉద్గీథాద్యుపాసనములు కర్మములతోనే నియతముగ అనుష్ఠింపవలసినవను నియమము లేదు.

తద్దృష్టేః- అట్లు శ్రుతుల యందు కన్పించుచున్నది.

హి- ఏలననగ

పృథక్- కర్మఫలము కన్న వేఱుగా

అప్రతిబంధః ఫలమ్- కర్మ ఫలములకు ప్రతిబంధకము కలుగకుండ చేయుట యనెడు వేఱొక ఫలము ఉద్గీథాద్యుపాసనములకు కలదు కదా!

ఉద్గీథాద్యుపాసనలు కర్మలతో కూడనే అనుష్ఠింప వలసినవనెడు నియమము లేదు. శ్రుతులందట్లు కన్పించుచున్నది. ఏలనన, కర్మఫలములకు ప్రతిబంధకము లేకుండ జేయుట అనబడెడు ఫలము ఉద్గీథాద్యుపాసనములకు ప్రత్యేకముగ విధింపబడినది.

విషయము/ సంశయము-

ఉపాసనలు కర్మాంగములగుటచే, కర్మలతో కూడ నియతముగా నాచరింపవలసినవియా, అట్టి ఆవశ్యకత లేదా అని సంశయము.

**పూర్వపక్షము-**

యజ్ఞాదికర్మల యందు ఉపయోగపడు జిహ్వాదుల ద్వారా ("యస్యపర్ణమయీ" అను వాక్యమున విధింపబడిన జుహువు యొక్క పర్ణతను యాగమునకు అంగముగా నున్న జుహువు ద్వారా యాగమునకు నియతమైన అంగమైనట్లు, ఉద్గీథోపాసనము కూడ యాగమునకు అంగమైన ఉద్గీథమును విషయముగా కల్గినదే కనుక, ఉద్గీథము ద్వారా నియతమైన అంగమేనని చెప్పుకొనవలెను. ఈ విషయమై ఒక ఆక్షేపము ఈ క్రింద నీయబడుచున్నది.

"యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" (ఛాం. 1-1-10) అనగా "ఉద్గీథోపాసనముతో నున్న యాగమును చేసినట్లైన అదియే వీర్యత అధికముగా నున్నదిగా నగును" అని యాగఫలమైన స్వర్గము కన్న వేరైన వీర్యాధిక్యత కల ప్రత్యేకమైన ఫలము చెప్పబడుట వలన ఆ ఫలమును కోరినవాడే ఉద్గీథోపాసన చేయవలసి యుండును. అట్లు కానిచో చేయనవసరము లేదని స్పష్టము, కనుక, ఉద్గీథోపాసనము యాగమునకు నియతమైన అంగము కాదని తెలియుచున్నది.

కాని ఈ ఆక్షేపము నిలవదు. "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" అను వాక్యమున "గోదోహనేన ప్రణయేత్" అనగా "కంచు పాత్ర యందు నీరు తేవలెను" అను విధిప్రత్యయము వలన యాగఫలమైన స్వర్గము కన్న వేఱు ఫలమైన పశువనే ఫలము చెప్పబడినది. కనుక, అచ్చట నియమము లేదు అని స్పష్టము. ఇచ్చట మాత్రము "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" అని నపుడు "కుర్యాత్" అను విధిప్రత్యయము లేదు కనుక "వీర్యవత్తరమైనది" అని చెప్పుట ఉద్గీథోపాసనమును కీర్తించుటకు ఏర్పడిన అర్థవాదవాక్యమేనని సిద్ధించినది. "యస్య పర్ణమయీ జుహుర్భవతి న స పాపం శ్లోకం శ్రుణోతి" అనినపుడు చెప్పబడిన అపాపశ్లోకశ్రవణము పర్ణతకు ఫలమైనదనుటలో ప్రమాణము లేదు కనుక, అది అర్థవాదవాక్యమైనట్లే "వీర్యవత్తరం భవతి" అనుట కూడ, అర్థవాదవాక్యమేనని గమనించునది. కనుక, ఇచ్చట యాగఫలము కన్న వేఱైన ఫలసిద్ధి లేదు. కనుక, మొదట చెప్పబడినట్లు యాగమునకు ఉద్గీథోపాసనము నియతమైన అంగముగా గ్రహించవలెను.

**సిద్ధాంతము-**

వేదవాక్యమున ఉద్గీథోపాసనమునకు అనియమము గమనార్హము. "తేన ఉభౌ కురుతో యశ్చైతత్ ఏవం వేద యశ్చ న వేద" (ఛాం. 1-1-10) (ఉద్గీథోపాసనమును తెలిసికొని చేయువాడును, దానిని చేయని వాడునూ ఇద్దరూ ప్రణవముతో యాగము చేయుచున్నారు.) అని ఉద్గీథోపాసనునకు అనియమతను వేదవాక్యము చెప్పుచున్నది. కనుక, యాగమునందు అంగముగా ఉద్గీథోపాసనమును గ్రహించవలెనను నియమము లేదు అని తెలియుచున్నది. నియమమున్నదనిన, వెనుక చెప్పిన వాక్యమున ఉద్గీథోపాసనము చేయని వారును యాగమననుష్ఠించుచున్నట్లు చెప్పుటకు కుదరదు. ఈ విధముగా, ఉద్గీథోపాసనము యాగమునకు అంగము కాదని స్పష్టమైనపుడు యాగఫలము దానికి ఫలము కాదని స్పష్టమగుచున్నది. కనుక,

"ఓమిత్యేకాక్షరమ్ ఉద్గీథముపాసీత"(ఛాం. 1-1-1) అని విధించ బడిన ఉద్గీథాంగమైన ప్రణవోపాసనకు ఫలమేమనిన, "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" (ఛాం.1-1-10) అను అర్థవాదవాక్యమే వీర్యవత్తరత్వమనెడు ఫలమును విధించుచున్నది" అని తెలియు చున్నది. ఉదాహరణమునకు- "రాత్రీరుపేయాత్" అను రాత్రి సత్రయాగము వేదమున విధింపబడినది. దీనికి, ఫలమేమనిన, "ప్రతితిష్ఠంతి హవా ఏతే య ఏతా రాత్రీరుపయాంతి" "ఈ రాత్రి సత్రయాగమును చేయువారు, ప్రతిష్ఠింపబడుదురు" అను అర్థవాదవాక్యమున చెప్పబడిన, ప్రతిష్ఠ యను ఫలము ఈ యాగమునకు ఫలముగా విధించబడుచున్నట్లు పూర్వమీమాంసకులచే నిర్ణయించబడినది. అదే విధముగా, ఇచ్చట కూడ, ఉద్గీథోపాసనమునకు వీర్యవత్తరత్వమే ఫలమని నిశ్చయించవచ్చును. కనుక, యాగఫలమైన స్వర్గము కన్న వేఱైన వీర్యవత్తరత్వమను ఫలము ఉద్గథోపాసనమునకు సంభవించుట వలన, "గోదోహనేన పశుకామం ప్రణయేత్" అనినట్లే, వీర్యవత్తరత్వమను ఫలమునందు కోరిక యున్న యెడల, ఉద్గీథోపాసనముతో యాగమును చేయవలెననియూ, ఆ ఫలమును కోరని వాడు ఆ ఉపాసనము లేకనే యాగమును చేయవలెననియూ చెప్పుకొనవలెనని తెలియుచున్నది. యాగమునకు వీర్యవత్తరత్వము అనగా బలిష్ఠమైన కర్మము వలననే, తన ఫలమైన స్వర్గము ఆటంకము లేకనే యుండును. ఒక బలవత్తరమైన కర్మము ఒక నిర్దేశించిన కాలమునకు ఆతనికి స్వర్గము రాకుండునట్లు ఆటంకపరచుటయే ఈ ఉద్గీథోపాసనమును పోగొట్టి స్వర్గప్రాప్తి శీఘ్రముగా కలుగఁజేయునని భావము.

## 367. ఉద్గీథాదౌ క్రియాంగే భజనమపి భవేత్ పర్ణతాద్యుక్త నీత్యా

**367. ఉద్గీథాదౌ క్రియాంగే భజనమపి భవేత్ పర్ణతాద్యుక్త నీత్యా**

**కర్మాంగం తత్ఫలోక్తి స్త్విహ నుతిరితి గోదోహనన్యాయభగ్నమ్।**

**స్వర్గాదీనాం ఫలత్వం క్రతుషు తదధికోహ్యత్ర వీర్యాతిరేకః**

**పర్ణత్వాదౌ న వాక్యం వదతి కరణతాం కర్మ చాహోనుపాస్తౌ॥**

క్రియాంగే- యజ్ఞమునకు అంగభూతమైన

ఉద్గీథాదౌ భజనమపి- ఉద్గీథాది ఉపాసనములును కూడ

పర్ణతాద్యుక్త నీత్యా- "యస్య పర్ణమయీ జుహూర్భవతి" అని చెప్పబడిన యజ్ఞముతో అవ్యభిచరితమైన సంబంధము కల పర్ణాదులెట్లు యాగమునకంగమో, అట్లే

కర్మాంగం భవేత్- కర్మమునకు అంగమే యగును.

ఇహ- "యదేవ విద్యయా కరోతి, శ్రద్ధయోపనిషదా" అని చెప్పబడిన వాక్యమున

తత్ఫలోక్తిస్తు- ఉపాసనఫలోక్తి అయిననూ

నుతిరితి- అంగభూతమైన ఉపాసనాస్తుతి యని చెప్పబడును.

గోదోహన న్యాయ భగ్నమ్- "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" అని యజ్ఞఫలము కన్న వేఱైన పశురూపమైన ఫలప్రాప్తికై గోదోహనపాత్ర యందు జలమును తెచ్చుట వలన యజ్ఞఫలము కన్న వేఱైన ఫలము కన్పడుట యందు ఏ నియమమున్నదియో ఆ నియమముచే నిరసించబడుచున్నది.

పూర్వపక్షమున, ఉద్గీథోపాసనము యజ్ఞమునకు అంగమని చెప్పెదరు. "యదేవ విద్యయా కరోతి" అని చెప్పబడు వాక్యము ప్రశంసా వాక్యము. అందువలన, ఉద్గీథోపాసనమునకు యజ్ఞఫలము కన్న వేఱైన ఫలముండదని చెప్పెదరు. సిద్ధాంతమున దీనిని నిరసించుచున్నారు. పశుకాముడైన వాడు గోదోహనపాత్రమున నీటిని తెచ్చును. ఆ శ్రుతి వలన నీటిని గోదోహనపాత్రమున తెచ్చుటకు యజ్ఞఫలము కన్న వేఱైన పశుప్రాప్తి ఫలమైనది. ఈ న్యాయము వలెనె ఉద్గీథోపాసనకు ఫలము, వేఱొక యజ్ఞమునకు ఫలము కన్న భిన్నమే యగును. అందువలన, "ఉద్గీథోపాసన యాగమునకు అంగము కాదు." అని తెలియుచున్నది.

క్రతుషు స్వర్గాదీనామ్ ఫలత్వమ్- జ్యోతిష్టోమాది యాగములకు స్వర్గాది ఫలములు లభించుట సర్వసమ్మతము.

అత్ర- ఈ ఉద్గీథాది ఉపాసన యందు

వీర్యాతీరేకః-

శ్రుతమైన వీర్యవత్తమత్వము

తదధికోహి- యాగఫలము కన్ననూ వేఱైనది.

పర్ణత్వాదౌ- పర్ణమయమైన జుహువును పొందుటయు

కరణతామ్- అపాప శ్లోకశ్రవణరూపమైన ఫలమునకు కారణమగుటను

వాక్యమ్- యస్య పర్ణమయీ జుహూర్భవతి న స పాపం శ్లోకం శృణోతి" అను వాక్యము

న వదతి- ప్రతిపాదించబడదు.

కించ అనువాస్తౌ చ కర్మ- మరేమనిన, ఉపాసన యున్ననూ లేకున్ననూ ఉద్గీథరూప కర్మానుష్ఠానమును శ్రుతి "తేన ఉభౌ కురుతః", "యచ్చైతదేవం వేద, యశ్చ న వేద" అని ఉపాసన లేని తావునను, కర్మానుష్ఠానముననూ చూపును. ఇందు వలన ఉద్గీథోపాసన కర్మమునకు అంగము కాదని తెలియుచున్నది.

అనగా, ఉద్గీథోపాసనమునకు క్రతుఫలమైన స్వర్గాదుల కన్న, యాగమునకు వీర్యవతతరత్వరూపాన్యఫలమునకు సాధనమగుటచే, అది పురుషార్థము కనుక, గోదోహనములో జలములను తీసికొనివచ్చుట వలె ఉపాసనమును యాగములలో తప్పక అనుష్ఠించవలసన

అవసరము లేదు. వీర్యవత్తరత్వము కర్మఫలమునకు ఆటంకములు లేకుండా చేయవలెను. యాగము యొక్క ఫలమైన స్వర్గము వెంటనే లభించక, కొన్న ప్రబలమైన పాపవిశేషములను సిద్ధింపఁజేయుచున్నది. అట్టి ప్రతిబంధకములు లేకుండ చేయుటకే వీర్యవత్తరత్వము. ఇట్లు అప్రతిబంధమనునది స్వర్గఫలము కన్న భిన్నమే యగును. దీనిని సూత్రకారులు అప్రతిబంధఫలమని ప్రసాదించి యున్నారు. "యదేవ విద్యయా కరోతి" అననది ప్రధానమైన యాగమునకు శేషముగా చెప్పబడలేదు. కర్మలు ఆలస్యము లేకుండ ఫలమను ఇచ్చుటకు సాధనమగును. కనుక, "విద్యయా కరోతి" అనునది ఉపపన్నమగుచున్నది.

యజ్ఞమునకు అంగభూతమైన ఉద్గీథాది ఉపాసనములును కూడ "యస్య పర్ణమయీ జుహూర్భవతి" అని చెప్పబడిన యజ్ఞముతో అవ్యభిచరితమైన సంబంధము కల పర్ణాదులెట్లు యాగమునకంగమో, అట్లే కర్మమునకు అంగమే యగును.

"యదేవ విద్యయా కరోతి, శ్రద్ధయోపనిషదా" అని చెప్పబడిన వాక్యమున ఉపాసనఫలోక్తి అయిననూ

అంగభూతమైన ఉపాసనాస్తుతి యని చెప్పబడును. "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" అని యజ్ఞఫలము కన్న వేఱైన పశురూపమైన ఫలప్రాప్తికై గోదోహనపాత్ర యందు జలమును తెచ్చుట వలన యజ్ఞఫలము కన్న వేఱైన ఫలము కన్పడుట యందు ఏ నియమమున్నదియో ఆ నియమముచే నిరసించబడుచున్నది.

పూర్వపక్షమున, ఉద్గీథోపాసనము యజ్ఞమునకు అంగమని చెప్పెదరు. "యదేవ విద్యయా కరోతి" అని చెప్పబడు వాక్యము ప్రశంసా వాక్యము. అందువలన, ఉద్గీథోపాసనమునకు యజ్ఞఫలము కన్న వేఱైన ఫలముండదని చెప్పెదరు. సిద్ధాంతమున దీనిని నిరసించుచున్నారు. పశుకాముడైన వాడు గోదోహనపాత్రమున నీటిని తెచ్చును. ఆ శ్రుతి వలన నీటిని గోదోహనపాత్రమున తెచ్చుటకు యజ్ఞఫలము కన్న వేఱైన పశుప్రాప్తి ఫలమైనది. ఈ న్యాయము వలెనె ఉద్గీథోపాసనకు ఫలము, వేఱొక యజ్ఞమునకు ఫలము కన్న భిన్నమే యగును. అందువలన, "ఉద్గీథోపాసన యాగమునకు అంగము కాదు." అని తెలియుచున్నది. జ్యోతిష్టోమాది యాగములకు స్వర్గాది ఫలములు లభించుట సర్వసమ్మతము. ఈ ఉద్గీథాది ఉపాసన యందు శ్రుతమైన వీర్యవత్తమత్వము యాగఫలము కన్ననూ వేఱైనది. పర్ణమయమైన జుహువును పొందుటయు ఆపాప శ్లోకశ్రవణరూపమైన ఫలమునకు కారణమగుటను

యస్య పర్ణమయీ జుహూర్భవతి న స పాపం శ్లోకం శృణోతి" అను వాక్యము

ప్రతిపాదించబడదు. మరేమనిన, ఉపాసన యున్ననూ లేకున్ననూ ఉద్గీథరూప కర్మానుష్ఠానమును శ్రుతి "తేన ఉభౌ కురుతః", "యచ్చైతదేవం వేద, యశ్చ న వేద" అని ఉపాసన లేని తావునను, కర్మానుష్ఠానముననూ చూపును. ఇందు వలన ఉద్గీథోపాసన కర్మమునకు అంగము కాదని తెలియుచున్నది.

## 368. ఉద్గీథే ప్రాణదృష్టౌ క్రతుఘటిత ఫలాదన్యదుక్తం ఫలం తత్

**368. ఉద్గీథే ప్రాణదృష్టౌ క్రతుఘటిత ఫలాదన్యదుక్తం ఫలం తత్**

**స్వీకృత్య ప్రాగ్విచారః స్థిత ఇతి విహతః పూర్వపక్షోత్ర మైవమ్|**

**అత్రత్యేనంగ భావే స్థిరనిహితధియః తత్ర విద్యైక్యశంకా**

**త్యక్త్వాంగానంగ భావౌ పృథగపృథగితి స్యాచ్చ పూర్వత్ర చింతా||**

ఉద్గీథే- ఉద్గీథావయవమైన ప్రణవమున

ప్రాణదృష్టౌ- ప్రాణమని భావనచే ఉపాసించుట యందు

క్రతు ఘటిత ఫలాత్- యజ్ఞమునకు సంబంధించిన ఫలము కన్నను వేఱైన

అన్యత్ ఫలం ఉక్తమ్- వేఱొక ఫలము చెప్పబడినది, అనగా శత్రుపరిభవరూపమైన ఫలము చెప్పబడినది.

తత్స్వీకృత్య- దానిని, అంగీకరించి

ప్రాక్- వెనుక "అన్యథాత్వం శబ్దాదితి చేన్న" అను సూత్రమునందు (అన్యథాత్వాధికరణమున)

విచారః- భేదాభేదవిచారము

స్థితః- చేయబడినది.

ఇతి- ఇట్లున్నను అనగా ఉద్గీథోపాసనకూ యజ్ఞ ఫలమునకు భిన్నమైన ఫలమను అంశమును అంగీకారించి విచారించుట వలన

అత్ర- ఈ అధికరణమున,

పూర్వపక్షః- ఉద్గీథోపాసనకు యజ్ఞఫలము కన్న వేఱైన ఫలము లేదని చెప్పెడు పూర్వపక్షము

విహతః- విరుద్ధమైనది. అనగా

, ఈ పూర్వపక్షమునకు అవకాశము లేదు. ఇట్లు సందేహించిన

మైవమ్- అది అయుక్తము.

అత్రత్యే అనంగభావే- ఈ అధికరణమున నున్న "ఉద్గీథోపాసన యజ్ఞమునకు అంగము కాదు." అనునది

స్థిరనిహతధియః- ఎవరియందు స్థిరమగునో వారికి

తత్ర- ఆ వెనుక అధికరణమున

విద్యైక్య శంకా- ఉపాసనలు రెండునూ, ఒక్కటియో రెండో అను సందేహము పరిహృతమైనది.

అంగానంగభావౌ త్యక్త్వా చ- ఇచ్చట ఉపాసన కర్మమునకు అంగమే కాదను భావము కాక

పూర్వత్ర పృథగపృథగితి- వెనుక అధికరణమున రెండు ఉపాసనల యందు భేద, అభేదములను

చింతా సర్వత్ర స్యాత్- విచారమే ఎల్లెడ యుండును.

ఉద్గీథావయవమైన ప్రణవమున ప్రాణమని భావనచే ఉపాసించుట యందు యజ్ఞమునకు సంబంధించిన ఫలము కన్నను వేఱైన ఇంకొక ఫలము చెప్పబడినది, అనగా శత్రుపరిభవరూపమైన ఫలము చెప్పబడినది. దానిని, అంగీకరించి వెనుక "అన్యథాత్వం శబ్దాదితి చేన్న" అను సూత్రమునందు (అన్యథాత్వాధికరణమున)

భేదాభేదవిచారము

చేయబడినది. అనగా ఆ రెండు విద్యలూ భిన్నములు అని నిష్కర్షించబడినది. ఇట్లున్నను అనగా ఉద్గీథోపాసనకూ యజ్ఞ ఫలమునకు భిన్నమైన ఫలమను అంశమును అంగీకారించి విచారించుట వలన ఈ అధికరణమున, ఉద్గీథోపాసనకు యజ్ఞఫలము కన్న వేఱైన ఫలము లేదని చెప్పెడు పూర్వపక్షము విరుద్ధమైనది. అనగా ఈ పూర్వపక్షమునకు అవకాశము లేదు. అని ఇట్లు సందేహించిన అది అయుక్తము. ఈ అధికరణమున "ఉద్గీథోపాసన యజ్ఞమునకు అంగము కాదు." అను విషయము ఈ అధికరణమున చెప్పబడినది. వెనుక అధికరణమున రెండు ఉపాసనల యందు భేద, అభేదములు చర్చించబడి, రెండు విద్యలూ భిన్నములని చెప్పబడినది. ఇట్లు ఈ రెండు అధికరణములును భిన్నాంశములనే బోధించుచున్నవి.

ఇంతటితో "తన్నిర్ధారణానియమాధికరణము" ముగిసినది.

## || ప్రదానాధికరణము|| 3-3-18||

## ||సూ.|| ప్రదానవదేవ తదుక్తమ్|| 3-3-42||

ప్రదానవత్ ఏవ- "ఇంద్రాయ రాజ్ఞే, ఇంద్రాయ అధిరాజాయ, ఇంద్రాయ స్వరాజ్ఞే అను మూడు తావుల, పురోడాశప్రదానము వలెనే పరమాత్మోపాసనము "ఏతామ్ శ్చ సత్యాన్ కామాన్" అనినప్పుడు ఆవృత్తి చేయబడవలెను.

తదుక్తమ్- ఈ విషయము "నానా వా పృథక్త్వాత్" అను సంకర్షకాండలో అనగా పూర్వమీమాంసలో చెప్పబడినది.

పురోడాశనప్రదానము వలెనే గుణోపాసన సందర్భమునను పరమాత్మోపాసనము మరల చేయవలసినదియే. ఈ విషయము పూర్వమీమాంస యందు చెప్పబడినది.

విషయము/ సంశయము-

ఛాందోగ్యమున దహరవిద్యాప్రకరణమున "తద్య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాన్"(ఛాం. 8-1-6) అను వాక్యమున దహరాకాశమనబడు పరమాత్మను గూర్చిన ఉపాసనము చెప్పబడి అచటనే "సత్యాన్ కామాన్" అనుటచే, సత్యకామాది గుణములను గూర్చిన ఉపాసనము కూడ ప్రత్యేకముగా విధించబడినది.

ఈ గుణములను ఉపాసించునపుడును తద్గుణవిశిష్టునిగ దహరాకాశమనబడు పరమాత్మను సహితము మరల ఉపాసింపవలెనా! లేదా! అనునది సంశయము.

**పూర్వపక్షము-**

అన్ని విద్యల యందును పరమాత్మోపాసనముల యందు ఆయన స్వరూప నిరూపకధర్మములైన సత్యత్వ, జ్ఞానత్వాదుల వంటి వాటితో నున్న ఆ పరమాత్మ యొక్క స్వరూపము ఉపాసింపబడినట్లు ఇచ్చట కూడ, "ఆత్మానమనువిద్య వ్రజంతి" అని స్వరూపోపాసనము విధింపబడినది. ఈ స్వరూపోపాసనము ఒక్క పర్యాయమే చేయఁదగును, కనుక, "ఏతాంశ్చ సత్యాన్ కామాన్" అని గుణోపాసనను విధించునపుడు ఇతఃపూర్వము సిద్ధమైన గుణి యగు బ్రహ్మ యొక్క ఉపాసనము మరల చేయనవసరము లేదు. "ఏతాంశ్చ సత్యాన్ కామాన్" అను గుణోపాసనమే విధింపబడుట వలన, ఈ ఉపాసనలయందు గుణి అయిన పరమాత్మను చేర్చుకొనకనే "అపహతపాప్మత్వా'ది గుణముల ఉపాసనమే చేయవలెనని స్పష్టము.

**సిద్ధాంతము-**

సత్యత్వాది గుణములతో నున్న పరమాత్మ స్వరూపోపాసనము ఇదివరకనే చేయబడిననూ, అపహతపాప్మత్వాది గుణములతోనున్న అస్వరూపోపాసనము భిన్నము కనుక మరల చేయతగినదియే యగును. "ఇంద్రాయ రాజ్ఞే పురోడాశమేకాదశకపాలం నిర్వపేత్",

"ఇంద్రాయాధిరాజాయ", "ఇంద్రాయాధిరాజాయ", "ఇంద్రాయ స్వరాజ్ఞే"(తైత్తిరీయ సంహిత 2-3-6), అని విధించ బడినపుడు హవిస్సునకు ఉద్దేశ్యుడైన ఇంద్రుడు ఒక్కడే అయినను, "రాజ్ఞే", "అధిరాజాయ", "స్వరాజ్ఞే", అను విశేషణాధికార భేదము వలన, ఉద్దేశ్యాకారము వేఱగుట వలన ఉద్దేశ్యమునూ భిన్నమగుచున్నది. కనుక, ఇవి మూడు యాగములుగనే, గ్రహింపబడి, హవిఃప్రదానము ఆవృత్తి చేయబడుచున్నది. అదే విధముగా, ఇచ్చట కూడ, ఉపాస్యాకారము భిన్నమగుట వలన ఉపాస్యము కూడ వేఱగుటచే గుణోపాసనలలో పరమాత్మ స్వరూపోపాసనము ఆవృత్తి చేయబడవలెను. హవిఃప్రదానావృత్తి విషయము పూర్వమీమాంస యందు "సంకర్షకాండము" అను దేవతాకాండమున, "నానా దేవతా పృథక్త్వాత్" అను సూత్రమున ప్రస్తావించబడినది. ద్రవ్యములు భిన్నములగుట వలననూ విశేషణముల భిన్నత్వము చేత దేవతలు కూడ వేఱగుట వలనను, మూడు ద్రవ్యదేవతాసంబంధముల వలన కల్పించబడిన మూడు యాగములును వేఱగుట వలనను, ఆయా దేవతలను ఉద్దేశించి హవిఃప్రదానము ఇందు వరుసగా చేయబడవలెనని తెలియుచున్నది. కనుక, అపహతపాప్మత్వాది గుణములలో ఒక్కొక్క గుణమును ఉపాసించు నపుడు, గుణి కూడా ఆవృత్తి చేయబడవలెనని తెలియుచున్నది.

## 369. కామానేత్వాంశ్చ సత్యానితి వచనబలాత్ ధర్మ్యుపాస్తేః విభక్తా

**369. కామానేత్వాంశ్చ సత్యానితి వచనబలాత్ ధర్మ్యుపాస్తేః విభక్తా**

**ధర్మోపాస్తిః తదర్థం గుణిపరిగణనం తంత్రతోస్త్విత్యయుక్తమ్|**

**తత్తద్వై శిష్ట్యభేదాత్ ప్రతివిధి గుణినః చింతనావృత్తిరర్థ్యా**

**రాజత్వాద్యైః పృథక్త్వాత్ భవతి హి హవిషో దానమావృత్తమింద్రే||**

ఏతాంశ్చ సత్యకామాన్ ఇతి వచనబలాత్- దహరవిద్య యందు "తద్యే ఇహ ఆత్మాన మనువిద్య వ్రజంతి ఏతాంశ్చ సత్యాన్ కామాన్" అను వాక్యమున "ఆత్మానమనువిద్య" అని దహరాకాశవాచ్యుడైన పరమాత్మోపాసనమును విధించిన అనంతరము "ఏతాంశ్చ సత్య కామాన్" అని గుణోపాసనమును విధించిన శ్రుతివాక్యపు బలముచే

ధర్మోపాస్తిః- ధర్మమైన సత్యకామశబ్దముచే చెప్పబడిన అపహతపాప్మత్వాది గుణాష్టకోపాసనము

ధర్మ్యుపాస్తేః- ఆత్మానమనువిద్య అని చెప్పబడిన ఈ ధర్మములకు ఆశ్రయమైన పరమాత్మోపాసనము కన్న

విభక్తా- వేఱైన

తదర్థమ్- ధర్మముల ఉపాసనమునకై

గుణిపరిగణనమ్- గుణముల ఆశ్రయభూతుడైన పరమాత్మ చింతన

తంత్రతః అస్తు- ఒకే ఒక సారి కావలెను. అనగా, గుణోపాసన చేయునపుడు పునః ధర్మి అయిన పరమాత్మోపాసనము దానియందు ఆవశ్యకత లేదు. ఏలననగా, ఒక పర్యాయమే ధర్మి అయిన పరమాత్మోపాసనము చేయుట సమంజసము.

ఇత్యయుక్తమ్- అని ఇట్లనుట అయుక్తము.

తత్తద్వైశిష్ట్యభేదాత్- అపహతపాప్మత్వాది గుణములతో విశిష్టుడైన పరమాత్మ ఉపాసనమునందు ఆయా గుణములతో కూడిన, అట్లే భిన్నమై యుండుట వలన అనగా అపహతపాప్మత్వ విశిష్టుడైన పరమాత్మ, విజరుడైన పరమాత్మ, విమృత్యువైన పరమాత్మ అని ఉపాసించునపుడు, ధర్మి విశిష్టాకారమున భేదముండుట వలన

ప్రతి విధి- ఒక్కొక్క గుణముతో విశిష్టమైన బ్రహ్మోపాసనమును విధించుట వలన

గుణినః- ఆ గుణములకు ఆశ్రయుడైన పరమాత్మ యొక్క

చింతనావృత్తిః- పునః పునః ఉపాసన యొక్క ఆవృత్తి

అర్థ్యా- ప్రయోజనకారియే అయినది. అందువలన "ఏతాంశ్చ సత్యాన్ కామాన్" అనునపుడు విధించబడిన గుణవిశిష్టుని అనుసంధానమున గుణి అయిన పరమాత్మ యొక్క అనుసంధానమును ఒక్కొక్క సారి వేఱ్వేఱుగా చేయుట ఆవశ్యకమైనది.

రాజత్వాద్యైః- "ఇంద్రాయ రాజ్ఞే పురోడాశం ఏకాదశ కపాలం నిర్వపేత్" "ఇంద్రాయ అధిరాజాయ, ఇంద్రాయ స్వరాజ్ఞే", ఇత్యాది ధర్మముల కారణముగా

పృథక్త్వాత్-

ఆ విశేషణములతో కూడిన ఇంద్రుని యందు భేదముండుట వలన

ఇంద్రే- ఒక్కడైన ఇంద్రునికి

హవిషోదానమ్- పురోడాశమను హవిస్సమర్పణము

ఆవృత్తం భవతి హి- అనేక సార్లు చేయబడును కదా, అట్లే ఇచ్చట కూడ అని తెలిసికొన వలెను.

వెనుక చెప్పబడినట్లు, సత్యత్వాది గుణములతోనున్న పరమాత్మ స్వరూపోపాసనము ఇదివరకు చేయబడిననూ, అపహతపాప్మత్వాది గుణములతోనున్న పరమాత్మోపాసనము భిన్నము కనుక, మరల చేయవదగినదియే యగునని సోదాహరణముగా ఈ శ్లోకమున వివరించుచున్నారు.

దహరవిద్య యందు "తద్యే ఇహ ఆత్మాన మనువిద్య వ్రజంతి ఏతాంశ్చ సత్యాన్ కామాన్" అను వాక్యమున "ఆత్మానమనువిద్య" అని దహరాకాశవాచ్యుడైన పరమాత్మోపాసనమును విధించిన అనంతరము "ఏతాంశ్చ సత్య కామాన్" అని గుణోపాసనమును విధించిన శ్రుతివాక్యపు బలముచే ధర్మమైన సత్యకామశబ్దముచే చెప్పబడిన అపహతపాప్మత్వాది గుణాష్టకోపాసనము

"ఆత్మానమనువిద్య" అని చెప్పబడిన ఈ ధర్మములకు ఆశ్రయమైన పరమాత్మోపాసనము కన్న వేఱైన

ధర్మముల ఉపాసనమునకై

గుణముల ఆశ్రయభూతుడైన పరమాత్మ చింతన ఒకే ఒక సారి కావలెను. అనగా, గుణోపాసన చేయునపుడు పునః ధర్మి అయిన పరమాత్మోపాసనము దానియందు ఆవశ్యకత లేదు. ఏలననగా, ఒక పర్యాయమే ధర్మి అయిన పరమాత్మోపాసనము చేయుట సమంజసము. అని ఇట్లనుట అయుక్తము.

అపహతపాప్మత్వాది గుణములతో విశిష్టుడైన పరమాత్మ ఉపాసనమునందు ఆయా గుణములతో కూడిన, అట్లే భిన్నమై యుండుట వలన అనగా అపహతపాప్మత్వ విశిష్టుడైన పరమాత్మ, విజరుడైన పరమాత్మ, విమృత్యువైన పరమాత్మ అని ఉపాసించునపుడు, ధర్మి విశిష్టాకారమున భేదముండుట వలన

ఒక్కొక్క గుణముతో విశిష్టమైన బ్రహ్మోపాసనమును విధించుట వలన ఆ గుణములకు ఆశ్రయుడైన పరమాత్మ యొక్క పునః పునః ఉపాసన యొక్క ఆవృత్తి ప్రయోజనకారియే అగును. అందువలన "ఏతాంశ్చ సత్యాన్ కామాన్" అనునపుడు విధించబడిన గుణవిశిష్టుని అనుసంధానమున గుణి అయిన పరమాత్మ యొక్క అనుసంధానమును ఒక్కొక్క సారి వేఱ్వేఱుగా చేయుట ఆవశ్యకమైనది. "ఇంద్రాయ రాజ్ఞే పురోడాశం ఏకాదశ కపాలం నిర్వపేత్" "ఇంద్రాయ అధిరాజాయ, ఇంద్రాయ స్వరాజ్ఞే", ఇత్యాది ధర్మముల కారణముగా ఆ విశేషణములతో కూడిన ఇంద్రుని యందు భేదముండుట వలన

ఒక్కడైన ఇంద్రునికి పురోడాశమను హవిస్సమర్పణము

అనేక సార్లు చేయబడును కదా, అట్లే ఇచ్చట కూడ అని తెలిసికొన వలెను.

## 370. తత్తద్భోగ ప్రగీతేర్గుణఘటిత పరోపాసనా భోగహేతుః

**370. తత్తద్భోగ ప్రగీతేర్గుణఘటిత పరోపాసనా భోగహేతుః**

**ముక్తిశ్చ స్యాత్ క్రమాదిత్య సదగుణవచస్యాన్యపర్యాభిధానాత్**

**శాస్త్రేస్మిన్నాసమాప్తేః క్వ ఫలమభిహితం నిర్గుణోపాస్తి సాధ్యమ్**

**నోచ్చాస్త్రం చ ప్రకల్ప్యం గుణనియమనతః ఖ్యాతి మాంశ్చైషపాదః||**

తత్తద్భోగ ప్రగీతేః గుణఘటత పరోపాసనా భోగహేతుః- "జక్షత్" క్రీడన్, "రమమాణః స్త్రీభిర్వాయానైర్వా", ఇత్యాది వాక్యములతో గుణయుక్తమైన పరమాత్మోపాసన వేత్త్వైత్రిన భోగములను అనుభవించుటకు కారణమగును.

ముక్తిశ్చ క్రమాత్ స్యాత్- నిశ్శేషముగా అవిద్యా నివృత్తియై, నిర్గుణమైన స్వస్వరూపానుభవరూపమైన మోక్షము ముందు కాలమున క్రమముగా కలుగును.

ఇత్యసత్- ఇట్లు కల్పించి చెప్పుట అయుక్తము.

అగుణవచస్య అన్యపర్యాభిధానాత్- "నేహ నానాస్తి", "అథాతో ఆదేశః నేతి నేతి" ఇత్యాది నైర్గుణ్యవచన నిరాకరణము ఉభయలింగాధికరణమున హేయ గుణనిషేధపరమైనదని స్థాపింపబడినది.

అందువలన, నిర్గుణమైన వస్తువే లేదనిన తరువాత నిర్గుణబ్రహ్మోపాసనమైనను, నిర్గుణబ్రహ్మప్రాప్తి యైనను ఎట్లు సంభవించును.

అస్మిన్ శాస్త్రే- ఈ శారీరక శాస్త్రమున

ఆ సమాప్తేః- "అథాతో బ్రహ్మ జిజ్ఞాసా" అని ప్రారంభమై "అనావృత్తిః శబ్దాత్ అనావృత్తిః శబ్దాత్" అను చివరి సూత్రము వరకు నున్న సూత్రములందు నిర్గుణ బ్రహ్మోపాసన యైనను,

నిర్గుణోపాస్తి సాధ్యం ఫలమ్ క్వాభిహితమ్- అందువలన లభించు ఫలమైనను నిర్గుణోపాసనమును ఇట్లే చేయవలెనను విధానమైనను ఏ సూత్రమునందు చెప్పబడినది? శాస్త్రమున లేకపోవచ్చును. అయినను సంప్రదాయపరంపరచే అట్లు అంగీకరించవలెను అనిన

న ఉచ్చాస్త్రమ్ చ ప్రకల్ప్యమ్- అతీంద్రియమైన విషయమున శాస్త్రమును వదలి కేవలము స్వబుద్ధిచే కల్పన చేయుట శిష్ట జనులకు సమ్మతము కాదు.

గుణ నియమనత ఏష పాదశ్చ ఖ్యాతిమాన్- బ్రహ్మాస్త్రము వంటి ఈ పాదమే చాలును. కనుకనే, ఇది భగవంతుని గుణములను అన్నింటినీ నిరూపించు పాదమైన గుణోపసంహార పాదమని ప్రసిద్ధమైనది. ఈ పాదమున గుణనిషేధమును చేయు వచనము దోషయుక్తమైనది. కనుక పరబ్రహ్మము నిర్గుణమని చెప్పుట అన్ని విధముల అయుక్తమే యగును.

ఈ శ్లోకమున, ఈ పాదమున నిర్గుణబ్రహ్మ ప్రస్తావనము అసంగతమని నిష్కర్షించబడుచున్నది.

"జక్షత్" క్రీడన్, "రమమాణః స్త్రీభిర్వాయానైర్వా", ఇత్యాది వాక్యములతో గుణయుక్తమైన పరమాత్మోపాసన వేత్త్వైత్రిన భోగములను అనుభవించుటకు కారణమగును. అట్లు నిశ్శేషముగా అవిద్యా నివృత్తియై, నిర్గుణమైన స్వస్వరూపానుభవరూపమైన మోక్షము తరువాత కాలమున క్రమముగా కలుగును. అని ఇట్లు కల్పించి చెప్పుట అయుక్తము.

"నేహ నానాస్తి", "అథాతో ఆదేశః నేతి నేతి" ఇత్యాది నైర్గుణ్యవచన నిరాకరణము ఉభయలింగాధికరణమున హేయ గుణనిషేధపరమైనదని స్థాపింపబడినది.

అందువలన, నిర్గుణమైన వస్తువే లేదనిన తరువాత నిర్గుణబ్రహ్మోపాసనమైనను, నిర్గుణబ్రహ్మప్రాప్తి యైనను ఎట్లు సంభవించును.

ఈ శారీరక శాస్త్రమున

"అథాతో బ్రహ్మ జిజ్ఞాసా" అని ప్రారంభమై "అనావృత్తిః శబ్దాత్ అనావృత్తిః శబ్దాత్" అను చివరి సూత్రము వరకు నున్న సూత్రములందు నిర్గుణ బ్రహ్మోపాసన యైనను,

అందువలన లభించు ఫలమైనను నిర్గుణోపాసనమును ఇట్లే చేయవలెనను విధానమైనను ఏ సూత్రమునందు చెప్పబడినది? శాస్త్రమున లేకపోవచ్చును. అయినను సంప్రదాయపరంపరచే అట్లు అంగీకరించవలెను అనిన అతీంద్రియమైన విషయమున శాస్త్రమును వదలి కేవలము స్వబుద్ధిచే కల్పన చేయుట శిష్ట జనులకు సమ్మతము కాదు.

ఈ విషయము నిరూపించుటకు బ్రహ్మాస్త్రము వంటి ఈ పాదమే చాలును. కనుకనే, ఇది భగవంతుని గుణములను అన్నింటినీ నిరూపించు పాదమైన గుణోపసంహార పాదముగా ప్రసిద్ధమైనది. ఈ పాదమున గుణనిషేధమును చేయు వచనము దోషయుక్తమైనది. కనుక పరబ్రహ్మము నిర్గుణమని చెప్పుట అన్ని విధముల అయుక్తమే యగును.

## 371. ప్రత్యేకం మేలనాద్వా దహర గుణగణేప్యత్ర సంచిత్యమానే

**371. ప్రత్యేకం మేలనాద్వా దహర గుణగణేప్యత్ర సంచిత్యమానే**

**గుణ్యావృత్త్యర్థలబ్ధేః కథమిహ తదనావృత్తి శంకేతి చేన్న|**

**బుద్ధ్యారోహే గుణానాం యదవధి గుణినో రూపమర్థ్యం తతోన్యత్**

**విద్యైకాంతం తదావృత్త్యనుఘటితతదావృత్తి చింతాప్రవృత్తేః||**

ఈ అధికరణమున గుణములతో గుణిని ధ్యానించవలెనని నిశ్చయించుటకు ఏ పూర్వపక్షమును చెప్పబడినదియో దానిని ఆక్షేపించి దానికి సమాధానమును చెప్పుచున్నారు.

అత్ర- ఈ దహరవిద్య యందు అపహతపాప్మా, విజరః" అని

ప్రత్యేకం మేలనాద్వా దహరగుణగణే సంచిత్యమానే అపి- వేఱ్వేఱుగా ఆయా గుణములతో విశిష్టమైన పరమాత్మను అనుసంధించుట యందు "ఏతాంశ్చ సత్యాన్ కామాన్" అని చెప్పినట్లు ఆ గుణవిశిష్టమైన విధముగా చేర్చుకొని అనుసంధానము చేయు పక్షమున

గుణ్యావృత్యర్థలబ్ధేః ఇహ తదనావృత్తి శంకా కథమ్- గుణిని వదలి గుణానుసంధానము అసంభవమైన కారణముగా బ్రహ్మానుసంధానము స్వయముగా సిద్ధించును. అందువలన, గుణి యొక్క అనుసంధానము కాకూడదు అను సందేహము ఎట్లు కలుగును. కనుక, ఈ అధికరణమున పూర్వపక్షోత్థానమే కాలేదు.

ఇతి చేత్ న- అని ఇట్లు సందేహించిన అది అయుక్తము.

గుణానాం బుద్ధ్యారోహే- గుణములను బుద్ధిచే విషయీకరించునపుడు

యదవధిగుణినో రూపం అర్థ్యమ్- ఆ గుణి రూపము ఎంతవరకు అవధి కల్గి యున్నదియో అనగా, సత్యత్వ, జ్ఞానత్వ, అనంతత్వాది గుణసంధానమున ఆ గుణి రూపము స్వయముగా సిద్ధించును. కాని,

తతోన్యత్ విద్యైకాంతమ్- దానికన్న వేఱైన ఆ విద్యకు విశేషముగా అన్వయించు స్థాన, రూపాదులు

తదవృత్యనుఘటిత తదావృత్తి చింతాప్రవృత్తేః- అట్టి స్థానము మఱియు రూపమును పొందిన పరమాత్మ అనుసంధానావృత్తిచే కల్గుట వలన సమస్త ఉపాసనములకూ సాధారణమైన సామాన్య గుణముల కన్న వేఱైన ఆ ఉపాసనమునకు నియతమైన విశేషణములతో కూడిన బ్రహ్మచింతనావృత్తి ఆవశ్యకము. అనగా సత్యత్వాది గుణములు అన్నింటను సర్వసామాన్యము కాగా, కొన్ని విద్యలయందు ప్రత్యేకముగా చెప్పబడినవి ఆయా విద్యల యందు అనుసంధేయములగును.

ఈ దహరవిద్య యందు అపహతపాప్మా, విజరః" అని

వేఱ్వేఱుగా ఆయా గుణములతో విశిష్టమైన పరమాత్మను అనుసంధించుట యందు "ఏతాంశ్చ సత్యాన్ కామాన్" అని చెప్పినట్లు ఆ గుణవిశిష్టమైన విధముగా చేర్చుకొని అనుసంధానము చేయు పక్షమున గుణిని వదలి గుణానుసంధానము అసంభవమైన కారణముగా బ్రహ్మానుసంధానము స్వయముగా సిద్ధించును. అందువలన, గుణి యొక్క అనుసంధానము కాకూడదు అను సందేహము కలుగుటకవకాశము లేదు కదా. కనుక, ఈ అధికరణమున పూర్వపక్షోత్థానమే కాలేదు,

అని ఇట్లు సందేహించిన అది అయుక్తము. గుణములను బుద్ధిచే విషయీకరించునపుడు

ఆ గుణి రూపము ఎంతవరకు అవధి కల్గి యున్నదియో అంతవరకూ ఆ గుణి రూపము సిద్ధించును. అనగా, సత్యత్వ, జ్ఞానత్వ, అనంతత్వాది గుణసంధానమున ఆ గుణి రూపము స్వయముగా సిద్ధించును. కాని, దానికన్న వేఱైన ఆ విద్యకు విశేషముగా అన్వయించు స్థాన, రూపాదులు అట్టి స్థానము మఱియు రూపమును పొందిన పరమాత్మ అనుసంధానావృత్తిచే కల్గుట వలన సమస్త ఉపాసనములకూ సాధారణమైన సామాన్య గుణముల కన్న వేఱైన ఆ ఉపాసనమునకు నియతమైన విశేషణములతో కూడిన బ్రహ్మచింతనావృత్తి ఆవశ్యకము. అనగా సత్యత్వాది గుణములు అన్నింటను సర్వసామాన్యము కాగా, కొన్ని విద్యలయందు ప్రత్యేకముగా చెప్పబడినవి ఆయా విద్యల యందు అనుసంధేయములగును.

ఇంతటితో "ప్రదానాధికరణము ముగిసినది".

## ||లింగభూయస్త్వాధికరణము|| 3-3-19||

## ||సూ.|| లింగభూయస్త్వాద్ధి బలీయస్తదపి|| 3-3-43||

లింగభూయస్త్వాత్- అనేక చిహ్నములుండుట వలన, 'సహస్రశీర్షం' ఇత్యాది వాక్యము పరవిద్యల యందన్నిటి యందును ఉపాస్యమగు వస్తువు యొక్క స్వరూపమును నిరూపించునది.

హి- ఏలననగా

తత్- చిహ్నము

బలీయః- ప్రకరణము కన్న ఎక్కువ బలము కలది

తదపి- ఈ విషయము కూడ పూర్వమీమాంసమున చెప్పబడినది.

అనేకములైన చిహ్నములుండుట చేత 'సహస్ర శీర్షం' ఇత్యాది తైత్తిరీయ వాక్యము పరవిద్యలందన్నింటను ఉపాస్యవస్తువైన పరమాత్మ యొక్క స్వరూపమును నిర్ణయించునది. ప్రకరణము కంటెను చిహ్నము బలమైనది కదా. ఈ విషయము పూర్వమీమాంస యందు కూడ చెప్పబడినది.

విషయము / సంశయము-

'సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం విశ్వం నారాయణం దేవం అక్షరం పరమం పదమ్'(తై. నా.13) అని ప్రారంభించి "సోఽక్షరః పరమఃస్వరాట్" అను పర్యంతము హృదయాంతర్వర్తి అయిన పరమాత్మను వర్ణించుచు తైత్తిరీయమున వేఱొక దహరవిద్య చెప్పబడినది.

ఇక, ఈ తైత్తిరీయమున చెప్పబడిన దహరవిద్య ఇతర దహర విద్యలతో నొకటి యగుటచే, ఈ పై వాక్యమునందలి ఉపాస్యవస్తువిట్టిదని అట్టి ఉపాస్య వస్తువిట్టిదని అట్టి ఉపాస్య వస్తువు యొక్క స్వరూప విశేషము నిరూపించుచున్నదా లేక ఉపనిషత్తులన్నింటి యందును ఉపదేశింపబడిన

పరవిద్యల యందలి ఉపాస్య వస్తువిట్టిదని అట్టి ఉపాస్యవస్తువు యొక్క స్వరూప విశేషమును నిరూపించుచున్నదా యని సంశయము.

**పూర్వపక్షము-**

'సహస్రశీర్షమ్' అని మొదలగు నారాయణానువాకము, దాని ముందు అనువాకమున చెప్పబడిన దహరవిద్యలో ఉపాస్యవస్తువు నారాయణుడే అని నిర్ణయించుటకే ఏర్పడినది. ఏలననగా, ెండు అనువాకములును ఒకే ప్రకరణముగా నున్నది. ముందు అనువాకమున దహరవిద్యయే ప్రస్తావించబడినదనునది "దహ్రం విపాప్మం పరవేశ్మభూతం యత్పుండరీకం పురమధ్యస్థం| తత్రాపి దహ్రం గగనం విశోకః తస్మిన్ యదంతః తదుపాసితవ్యమ్"(తై.నా. 10-23) అనగా పరమాత్మ వస్తువు ఉండెడు స్థానమైన, ఉపాసకుని శరీరమధ్యమున నుండెడిదియును, అతి సూక్ష్మమైనదియును, పాపము లేనిదియూ, పరమాత్మకు స్థానమైనదియూ అయినను హృదయపుండరీకమున దానికన్న చిన్నదై అపహతపాప్మత్వాది గుణములు కల్గినదియూ అయిన ఆకాశము వలె అపరిచ్ఛిన్నమైన పరమాత్మయూ దాని యందలి గుణములును ఉపాస్యములు." అను వాక్యము వలన స్పష్టము. "పద్మకోశం ప్రతీకాశం హృదయంచాప్యధోముఖం| అధోనిష్ట్యావితస్త్యాన్తు నాభ్యాముపరి తిష్ఠతి" (తై. నా. 11) అనగా తలక్రిందుగా నుండు కమలము వంటి హృదయము, కంఠసంధికి దిగువభాగమనను, నాభికి పై భాగమునను, ఒక పిడికిలి పరిమాణమున నున్నది. ఈ వాక్యము వలన నారాయణానువాకము దహర విద్య యందు ఉపాస్యమైన వస్తువును నిర్ణయించుటకే

ఏర్పడినదను విషయము దృఢీకరించుచున్నది.

**సిద్ధాంతము-**

ఈ అనువాకమున, అన్ని పరవిద్యలయందునూ అక్షర, శివ, శంభు, పరబ్రహ్మము, పరంజ్యోతి, పరతత్త్వము, పరమాత్మ వంటి శబ్దమల వలన అచ్చటచ్చట సూచింపబడు ఉపాస్యవస్తువు ఇచ్చట ఆయా శబ్దములతో అనువదించబడి, ఆ పదములు నారాయణునినే సూచించుచున్నట్లు తెలియుచున్నది. నారాయణుడే అన్ని విద్యల యందును ఉపాస్యుడై అస్థూలత్వాదులతో నున్న ఆనందాది గుణములు కలవాడైన పరమాత్మ యని దేవతావిశేషమును నిర్ణయించుటలో ఈ వాక్యములు ముఖ్య లింగములుగా, అనగా చిహ్నములుగా అయినవి. ప్రకృత సూత్రమున లింగశబ్దమునకు చిహ్నమని అర్థము. శ్రుతి, లింగము, వాక్యము, ప్రకరణము, స్థానము, సమాఖ్య అనునవి వరుసగా నున్నపుడు, తరువాతది ముందుదానికన్న తక్కువ బలము కలదిగా నండునని శాస్త్రోక్తము. "పద్మకోశప్రతీకాశమ్" అను మంత్రమున హృదయపుండరీకము గూర్చి వివరముగా చెప్పబడినది. "దహరవిద్యలో ఉపాస్యమగు వస్తువు ఏది" అను దానిని నిర్ణయించుటకే నారాయణానువాకమేర్పడినదను విషయము చెప్పు పూర్వపక్షము అయుక్తమే యగును. ప్రకరణము

కన్న ప్రబలమైన వాక్యముల వలన, "ఈ 11వ అనువాకము అన్ని విద్యల యందునూ ఉపాస్యమైన వస్తువు ఏది అనుదానిని

నిర్ణయించుటకేర్పడినదనిన, "పద్మకోశం ప్రతీకాశమ్" అను వాక్యము దహరవిద్య యందునూ ఉపాస్యుడు నారాయణుడే అని చెప్పుట ద్వారా ఈ విషయమే దృఢపరచబడుచున్నదని చెప్పుకొనవచ్చును. "సహస్రశీర్షమ్" అని ద్వితీయావిభక్తిలో చెప్పబడుట వలన, ముందు అనువాకముతో నున్న ఉపాసనతో ఈ ద్వితీయావిభక్తితో నున్న పదము చేరుచున్నది. "సహస్రశీర్షమ్ ఉపాసీత" అని ముందు అనువాకమున లేదు. "ఉపాసితవ్యమ్" అనియే యున్నది. అది "సహస్రశీర్షమ్" అను ద్వితీయావిభక్తి ప్రథమావిభక్త్యర్థముననే చెప్పబడుచున్నది అని స్పష్టము. కనుక, పరబ్రహ్మమును ఉపాసించునట్లు విధించు అన్ని విద్యల యందునూ ఉపాస్యము నారాయణుడనబడు పరబ్రహ్మమేనని ఈ 11వ అనువాకము వలన చూపబడుచున్నదను విషయము స్పష్టమగుచున్నది.

## 372. ప్రక్రాంతా దహ్రవిద్యా ప్రకటముపరి చ జ్ఞాయతే తైత్తిరీయే

**372. ప్రక్రాంతా దహ్రవిద్యా ప్రకటముపరి చ జ్ఞాయతే తైత్తిరీయే**

**తస్మాదూర్ధ్వానువాకః ప్రకృతవిషయ నిర్ధారణార్థోస్తు మైవమ్|**

**తత్రద్విద్యోదితైస్త్రైః పరమిహ పురుషం ప్రత్యభిజ్ఞాప్యశబ్దైః**

**తస్మిన్ నారాయణత్వం వదదధికబలం ప్రక్రియాతో హి వాక్యమ్||**

అన్ని బ్రహ్మవిద్యలందును ఉపాస్యుడు నారాయణుడా లేదా దహరవిద్య యందు మాత్రము ఉపాస్యుడు నారాయణుడా? నారాయణానువాకమున అన్ని బ్రహ్మోపాసనములందును ఉపాస్యుడు నిర్ధారించబడెనా లేక దహర విద్య యందు మాత్రమే ఈ విషయము నిర్ధారించబడినదియా అను విషయము ఈ అధికరణమున విచారించబడి, అన్ని బ్రహ్మోపాసనముల యందును, నారాయణుడే ప్రతిపాద్యుడను విషయము నిష్కర్షించబడుచున్నది.

తైత్తిరీయే దహరవిద్యాప్రక్రాంతా- తైత్తిరీయ ఉపనిషత్తు యందు, "అణోరణీయాన్" అను అనువాక్యమున, దహరం విపాప్మం పరవేశ్మభూతమ్" మొదలైన శ్రుతివాక్యములచే దహరవిద్యాప్రసక్తి యున్నది.

ఉపరి చ ప్రకటం జ్ఞాయతే- "సహస్ర శీర్షమ్" మొదలైనవాటి తరువాత అనువాకమున "పద్మకోశ ప్రతీకాశమ్", "హృదయం చాప్యధోముఖమ్" మొదలైన వాక్యములందు స్పష్టముగా దహరవిద్య తెలియవచ్చును.

తస్మాదూర్ధ్వానువాకః- అందువలన తరువాత వచ్చు "సహస్రశీర్షమ్" అను అనువాకము

ప్రకృతవిషయనిర్ధారణార్థః అస్తు- ప్రకృతమైన దహరవిద్య యందు విషయమైన దేవతావిశేషమైన నారాయణునినే నిర్ధారించవచ్చును అని

మైవమ్- ఇట్లు సందేహించుట అయుక్తము.

ఇహ- "సహస్రశీర్షమ్" అను ఈ అనువాకమున

తత్తత్ విద్యోదితైః- ఆయా ఉపనిషత్తుల యందు చెప్పబడిన

తైః శబ్దైః- ఉపాస్యమును సూచించు అక్షర, శివ, శంభు, పరబ్రహ్మ, పరంజ్యోతి, పరతత్వ, పరమాత్మ మొదలైన శబ్దములచే

పరంపురుషమ్- ఆయా ఉపాసనల యందు ఉపాస్యునిగా చెప్పబడిన పరమాత్మను

ప్రత్యభిజ్ఞాప్య- అతడే ఇతడు అను బుద్ధి కల్గునట్లు చేసి

తస్మిన్- ఆ సర్వ విద్యోపాస్యుడైన పరమాత్మ యందు

నారాయణత్వం వదత్- నారాయణత్వమును విధించి అన్ని ఉపాసనములందునూ పరమాత్మ అయిన నారాయణుడే ఉపాస్యుడు అని నిర్ధారించబడినది.

వాక్యమ్- "నారాయణం పరంబ్రహ్మ తత్త్వమ్ నారాయణః పరః" అను వాక్యము

ప్రక్రియాతః- ప్రకరణము కన్ననూ

అధిక బలం హి- ప్రబలమని ప్రసిద్ధమే కదా! కర్మకాండమున చెప్పబడిన శ్రుతి, లింగ, వాక్య, ప్రకరణ, స్థాన, సమాఖ్యల యందు, సమవాయే పారదౌర్బల్యమ్ అర్థ విప్రకర్షాత్" అను సూత్రమును అనుసరించి ఈ విషయము నిర్ధారించబడుచున్నది.

వెనుక ప్రస్తుతమైన దహర విద్యకే ప్రత్యేకమైనదిగా ఆ విద్యలో ఉపాసించ వలసిన దేవతా విశేషమును నిర్ణయించుచున్నదా లేక సమస్త వేదాంతములందును చెప్పబడిన అన్ని పర విద్యలలో ఉపాస్య విశేషము నిర్ణయింపబడు చున్నదా యను సంశయము ఇందు పరిష్కరించ బడుచున్నది.

తైత్తిరీయ ఉపనిషత్తు యందు, "అణోరణీయాన్" అను అనువాక్యమున, దహరం విపాప్మం పరవేశ్మభూతమ్" మొదలైన శ్రుతివాక్యములచే దహరవిద్యాప్రసక్తి యున్నది. "సహస్ర శీర్షమ్" మొదలైనవాటి తరువాత అనువాకమున "పద్మకోశ ప్రతీకాశమ్", "హృదయం చాప్యధోముఖమ్" మొదలైన వాక్యములందు స్పష్టముగా దహరవిద్య తెలియవచ్చును. అందువలన తరువాత వచ్చు "సహస్రశీర్షమ్" అను అనువాకము

ప్రకృతమైన దహరవిద్య యందు విషయమైన దేవతావిశేషమైన నారాయణునినే నిర్ధారించవచ్చును అని

ఇట్లు సందేహించుట అయుక్తము.

ఇహ- "సహస్రశీర్షమ్" అను ఈ అనువాకమున ఆయా ఉపనిషత్తుల యందు చెప్పబడిన

ఉపాస్యమును సూచించు అక్షర, శివ, శంభు, పరబ్రహ్మ, పరంజ్యోతి, పరతత్వ, పరమాత్మ మొదలైన శబ్దములచే ఆయా ఉపాసనల యందు ఉపాస్యునిగా చెప్పబడిన పరమాత్మను

అతడే ఇతడు అను ప్రత్యభిజ్ఞబుద్ధి కల్గునట్లు చేసి ఆ సర్వ విద్యోపాస్యుడైన పరమాత్మ యందు నారాయణత్వమును విధించి అన్ని ఉపాసనములందునూ పరమాత్మ అయిన నారాయణుడే ఉపాస్యుడు అని నిర్ధారించబడినది. "నారాయణం పరంబ్రహ్మ తత్త్వమ్ నారాయణః పరః" అను వాక్యము ప్రకరణము కన్ననూ ప్రబలమని ప్రసిద్ధమే కదా! కర్మకాండమున చెప్పబడిన శ్రుతి, లింగ, వాక్య, ప్రకరణ, స్థాన, సమాఖ్యానామ్ సమవాయే పారదౌర్బల్యమ్ అర్థ విప్రకర్షాత్" అను సూత్రమును అనుసరించి ఈ విషయము నిర్ధారించబడుచున్నది.

### 373. వాక్యైః సర్వార్థతాయాం దహర భజనమప్యత్ర భాగీతి సార్థః

**373. వాక్యైః సర్వార్థతాయాం దహర భజనమప్యత్ర భాగీతి సార్థః**

**తల్లింగోపేతభాగో న చ బహుభిరలం యోద్ధుమేకం గతార్థమ్|**

**నైకస్యాస్యోపకుర్యాత్ ప్రకరణమలసం కిం చ సర్వోపజీవ్యే**

**తత్త్వే తాత్పర్యమత్ర స్ఫుటమితి వితథా తత్పరిత్యాగ క్లృప్తిః||**

తల్లింగోపేత భాగః సార్థః- దహరవిద్యకు శేషముగా ఉపపాదింపబడిన లక్షణములున్న వాక్యములు అర్థయుక్తమైనవి.

గతార్థమ్ ఏకమ్ బహుభిః యోద్ధుమ్ చ న అలమ్- ఇట్లు కృతార్థమైన కారణమున ఆ లక్షణములు తత్పరమైన అనేక వాక్యములతో పోటి పడుటకు సమర్థమైన వాదము కాదు.

అలసం ప్రకరణమ్ ఏకస్య ఆస్యనోపకుర్యాత్- ప్రకరణము కూడ స్వభావతః దుర్బలమైన కారణమున లింగమునకు ఉపకరించుటకు ప్రవర్తించదు

కించ సర్వోపజీవ్యే తత్త్వే తాత్పర్యమ్ అత్ర స్ఫుటం ఇతి- "సహస్ర శీర్షం పురుషమ్" అని పురుషసూక్తమును గుర్తు తెచ్చు సమస్త ఉపాసనములకూ విధింపబడు అక్షరము, శివ మొదలైన శబ్దములతో కూడిన అనేక వాక్యములచే స్ఫుటముగా ప్రతిపత్తి కల్గిన కారణముగా

తత్పరిత్యాగ క్లృప్తిః వితథా- దానిని పరిత్యజించవలెననుటయూ విరుద్ధమే యగును. అందువలన అనేక ప్రమాణముల బలముచే ఇచ్చట అన్ని బ్రహ్మవిద్యల యందు ఉపాస్యుడైన దైవము నారాయణుడే యని సిద్ధమైనది.

దహరవిద్యకు శేషముగా ఉపపాదింపబడిన లక్షణములున్న వాక్యములు అర్థయుక్తమైనవి. ఇట్లు కృతార్థమైన కారణమున ఆ లక్షణములు తత్పరమైన అనేక వాక్యములతో పోటి పడుటకు సమర్థమైన వాదము కాదు. ప్రకరణము కూడ స్వభావతః దుర్బలమైన కారణమున లింగమునకు ఉపకరించుటకు ప్రవర్తించదు. "సహస్ర శీర్షం పురుషమ్" అని పురుషసూక్తమును గుర్తు తెచ్చు సమస్త ఉపాసనములకూ విధింపబడు అక్షరము, శివ మొదలైన శబ్దములతో కూడిన అనేక వాక్యములచే స్పుటముగా ప్రతిపత్తి కల్గిన కారణముగా దానిని పరిత్యజించవలెననుటయూ విరుద్ధమే యగును. అందువలన అనేక ప్రమాణముల బలముచే ఇచ్చట అన్ని బ్రహ్మవిద్యల యందు ఉపాస్యుడైన దైవము నారాయణుడే యని సిద్ధమైనది.

### 374. ఆత్మైక్యమ్ దేవతైక్యమ్ త్రికసమధిగతా తుల్యతైక్యమ్ త్రయాణా

## 374. ఆత్మైక్యమ్ దేవతైక్యమ్ త్రికసమధిగతా తుల్యతైక్యమ్ త్రయాణా

## మన్యత్రైశ్వర్యమిత్యాద్యనిపుణ ఫణితీరాద్రియంతే న సంతః|

## త్రయ్యన్తైరేక కంఠైః తదనుగుణ మను వ్యాసముఖ్యోక్తిభిశ్చ

## శ్రీమాన్ నారాయణో నః పతిరఖిలతనుః ముక్తిదోముక్తభోగ్యః||

వెనుక చెప్పబడిన శ్రీమన్నారాయణపరత్వము ఈ శ్లోకమున నానావిధములైన పరపక్షముల నిరాకరణపూర్వకముగా ఈ శ్లోకమున నిరూపించబడుచున్నది.

ఆత్మైక్యమ్- సమస్త చేతనాచేతనాత్మకమైన ప్రపంచమునకును, పరమాత్మకును ఐక్యమును చెప్పెడు యాదవ ప్రకాశక, భాస్కర మతములును,

దేవతైక్యమ్- సమస్త దేవతలకును పరమాత్మకును అన్యోన్యైక్యత చెప్పెడు మతములును,

త్రికసమధిగతా- ప్రసిద్ధమైన బ్రహ్మ, విష్ణు, రుద్ర రూపమైన మూర్తిత్రయము కన్న పరమాత్మ గొప్పదను చెప్పెడు మతమును,

తుల్యతా ఐక్యమ్ త్రయాణామ్- త్రిమూర్తులు అందరూ సమానమని చెప్పెడు మతమును,

అన్యత్రైశ్వర్యమ్- విష్ణువు కన్న భిన్నులైన రుద్రుడు లేదా చతుర్ముఖాదులకు ఈశ్వరత్వము చెప్పెడు మతమును,

ఇత్యాది- మొదలైన

అనిపుణ ఫణితీః- నిర్గుణమైన బ్రహ్మమే తత్త్వమనియూ, తద్భిన్నమైన తత్త్వము ఏమియును లేదనియూ చెప్పెడు వారలును, ఇట్లు ప్రజ్ఞ లేనివారు చెప్పెడు పలుకులను

సంతః న ఆద్రియంతే- సత్సంప్రదాయ పరులు ఆదరించరు.

ఏక కంఠైః త్రయ్యంత్తైః- వేదాంతములన్నియూ ఏక కంఠముతో ఘోషించుట వలన

తదనుగుణ- తదనుగుణముగా

మను వ్యాస ముఖ్యోక్తిభిశ్చ- మనువు, వేదవ్యాసుడు ఇత్యాదుల శ్రీసూక్తుల చేత

శ్రీమన్నారాయణః- అన్ని అవస్థల యందునూ లక్ష్మీవిశిష్టుడైన పురుషోత్తముడు శ్రీమన్నారాయణుడే

నః పతిః- మనకు స్వామియై

అఖిల తనుః- తన కన్న వేరైన సమస్తమునూ తన శరీరముగా కల వాడునూ

ముక్తిదః- మోక్షప్రదాతయునూ

ముక్త భోగ్యః- ముక్తులచే అనుభవించబడు వాడునూ అయిన పరమాత్మయే నని స్పష్టమగుచున్నది.

సమస్త చేతనాచేతనాత్మకమైన ప్రపంచమునకును, పరమాత్మకును ఐక్యమును చెప్పెడు యాదవ ప్రకాశక, భాస్కర మతములును, సమస్త దేవతలకును పరమాత్మకును అన్యోన్యైక్యత చెప్పెడు మతములును, ప్రసిద్ధమైన బ్రహ్మ, విష్ణు, రుద్ర రూపమైన మూర్తిత్రయము కన్న పరమాత్మ గొప్పదను చెప్పెడు మతమును, త్రిమూర్తులు అందరూ సమానమని చెప్పెడు మతమును, విష్ణువు కన్న భిన్నులైన రుద్రుడు లేదా చతుర్ముఖాదులకు ఈశ్వరత్వము చెప్పెడు మతమును, నిర్గుణమైన బ్రహ్మమే తత్త్వమనియూ, తద్భిన్నమైన తత్త్వము ఏమియును లేదనియూ చెప్పెడు వారలును ----ఇత్యాదిగా ఇట్లు ప్రజ్ఞ లేనివారు చెప్పెడు పలుకులను

సత్సంప్రదాయ పరులు ఆదరించరు. వేదాంతములన్నియూ ఏక కంఠముతో ఘోషించు ప్రకారము తదనుగుణముగా మనువు, వేదవ్యాసుడు, పరాశరుడు, ఆళ్వారాదులు ఇత్యాదుల శ్రీసూక్తుల చేతను

ఎల్లప్పుడును లక్ష్మీవిశిష్టుడైన పురుషోత్తముడును, మనకందరకూ స్వామియై,

తన కన్న వేరైన సమస్తమునూ తన శరీరముగా కల వాడునూ

మోక్షప్రదాతయునూ

ముక్తులచే అనుభవించబడు వాడునూ అయిన శ్రీమన్నారాయణుడే పరమాత్మ యని స్పష్టమగుచున్నది.

ఇంతటితో లింగభూయస్త్వాధికరణము ముగిసినది.

## ||పూర్వ వికల్పాధికరణము||3-3-20||

## ||పూ.సూ.||పూర్వ వికల్పః ప్రకరణాత్ స్యాత్ క్రియా మానసవత్||3-3-44||

ప్రకరణాత్- ప్రకరణము వలన

పూర్వ వికల్పః- మనశ్చితాదికము పూర్వోక్త క్రియ యొక్క ప్రకారాంతము (అగుటచేత నది)

మానసవత్- ద్వాదశ రాత్రక్రతువున దశమ దివసమున చేయబడు మానసగ్రహము వలె

క్రియా- క్రియా శేషము

(స్యాత్- అగును)

ప్రకరణసామర్థ్యము వలన మనశ్చితాదులు పూర్వోక్త క్రియామయాగ్నికి ప్రకారాంతములు కావున నవి ద్వాదశ రాత్రక్రతువు నందు దశమదివసమున చేయబడు మానస గ్రహము వలె క్రియావిశేషములు. (ఇది పూర్వపక్షసూత్రము).

## ||పూ. సూ. ||అతిదేశాచ్చ||3-3-45||

అతి దేశాచ్చ- అతి దేశము వలన

అతి దేశము వలన కూడ మనశ్చితాదులు క్రియా రూపములని తెలియుచున్నది(ఇదియును పూర్వపక్షసూత్రము).

## ||సూ.|| విద్యైవ తు నిర్ధారణాద్దర్శనాచ్చ||3-3-46||

తు- పూర్వపక్షము అయుక్తము.

నిర్ధారణాత్- శ్రుతి యందలి నిర్ధారణము వలనను,

దర్శనాచ్చ- అట్లు కన్పించుచున్నందున

విద్యైవ- మనశ్చితాదులు

విద్యాత్మకములే

మనశ్చితాది అగ్నులు విద్యాత్మకములు గాని క్రియా విశేషములు కావు. శ్రుతి ఇట్లు నిర్ధారణము చేయు చున్నది.

## ||సూ.||శ్రుత్యాదిబలీయస్త్వాచ్చ న బాధః||3-3-47||

శ్రుత్యాది బలీయస్త్వాచ్చ- శ్రుతి లింగ వాక్యములకు ప్రాబల్యముండుట వలన

బాధః- (మనశ్చితాదులు విద్యాత్మకములగుటకు) హాని

న- లేదు.

శ్రుతి, లింగ, వాక్యములు బలీయములగుటచే మనశ్చితాదులు విద్యాత్మకములగుటకు ఎట్టి హానియును లేదు.

## ||సూ.|| అనుబంధాదిభ్యః ప్రజ్ఞాంతరపృథక్త్వవద్దృష్టశ్చ తదుక్తమ్||3-3-48||

(అయమ్- ఉపాసనాత్మకమగు క్రతువు

క్రియామయాత్క్రతోః- కర్మాత్మకమగు క్రతువు కన్న

పృథక్త్వేన- వేరైనదిగా)

ప్రజ్ఞాంతర పృథక్త్వవత్- ఇతరములైన దహరోపాసనాదులు వేరయినట్లు

అనుబందాదిభ్యః-అనుబంధములైన స్తోత్ర, శస్త్రాదులను బట్టి తెలియుచున్నది.

దృష్టః- విధి ఊహింపబడునట్లు కన్పించుచున్నది.

తదుక్తమ్- ఇట్లు పూర్వ మీమాంస యందు చెప్పబడినది.

దహరోపాసనాదుల వలెనే ఉపాసనాత్మకమగు క్రతువు కర్మాత్మకమగు క్రతువు కన్నను వేరయినదిగా గ్రహ, స్తోత్ర, శస్త్రాది అనుబంధములను బట్టి తెలియుచున్నది. అందుచే విధి ఊహింపబడునట్లు కన్పించుచున్నది. ఈ విషయమును గూర్చి పూర్వమీమాంస యందు చెప్పబడినది.

## ||సూ.|| న సామాన్యాదప్యుపలబ్ధేః మృత్యువన్న హి లోకాపత్తిః||3-3-49||

న- అతిదేశ మాత్రమున అవాంతర వ్యాపారమును అట్లు అతిదేశింపబడిన దానితో సాటికాదగదు....

విషయము| సంశయము:

వెనుకటి అధికరణమున "నారాయణానువాకము దహరవిద్యకు శేషము" అను వాదము ఖండింబడినది. ఈ అధికరణమున "మనశ్చిత్" "మొదలైన అగ్నులు క్రియామయమైన యజ్ఞమునకు శేషము" అను వాదము ఖండించబడుచున్నది.

**పూర్వపక్షము:**

మనశ్చిత్ మొదలైన అగ్నులు క్రియామయమైన యజ్ఞమునకు శేషములే యగును. ముందు చెప్పబడు క్రియామయమైన ఇష్టకచితాగ్నితో వీనికి వికల్పము చెప్పుటయే యుక్తము. కనుక ఇవి కూడ క్రియామయమైనవియే. మనోమయమైన గ్రహము, పాత్రము, దానికి సంబంధించిన స్తోత్రము, శస్త్రము ఇత్యాదులన్నియును వెనుక చెప్పబడిన ద్వాదశాహయజ్ఞమునకు అంగము కనుక క్రియామయమైనట్లే, మానసమైన మనశ్చిత్ మొదలయిన అగ్నులు కూడ క్రియామయమైన క్రతువుతో చేరినవి కనుక క్రియామయమైనవి. "అసద్వా ఇదమగ్ర ఆసీత్" అని మొదలు పెట్టి ఇష్టకచితమైన అగ్ని ప్రకృతమైనందున, అది కూడ క్రియామయ యజ్ఞముతో చేరి యుండుట వలన ఆ ప్రకరణమున నున్న మనశ్చిత్ మొదలయిన అగ్నులు కూడ ఇష్ట...

**సిద్ధాంతము-**

మనశ్చిత్ మొదలైన అగ్నులు విద్యామయమైన యాగమునకు అంగములే. నిర్ధారణము, దర్శనము అను రెండు కారణముల వలన ఈ విషయము నిశ్చయించబడుచున్నది. "తే హైతే విద్యాచిత ఏవ" (ఈ మనశ్చిత్ మొదలైనవి విద్యామయ యాగమునకు అంగములే). అని "ఏవ" కారముతో నిర్ధారణము చేయబడుట వలన ఈ విషయము స్పష్టము.

"యత్కించ యజ్ఞే కర్మ క్రియతే యత్కించ యజ్ఞియం కర్మ మనసైవ తేషు మనోమయేషు మనశ్చిత్సు మనోమయమక్రియత" (ఈ యజ్ఞమునకు అంగముగా చేయబడునవి ఏవి అయినను అంగి అయిన యాగము కూడ మనస్సుచే రూపకల్పన చేయబడునవియై, మనోమయమైనవియై మనస్సునందు చయనము చేయబడునవిగనే యున్నవి.) అను వాక్యమున ఈ మనశ్చిత్ మొదలైన అంగములకు అంగి అయిన యాగము కూడ చెప్పబడినదియే అగును. కనుక ఈ "మనశ్చిత్" మొదలైన అగ్నులు విద్యామయమైన ఒక యాగమునకు అంగములేనని తెలియుచున్నది.

"శ్రుతి లింగ వాక్య ప్రకరణ స్థాన సమాఖ్యానామ్ పారదౌర్బల్యమ్ అర్థవిప్రకర్షాత్" (శ్రుతి లింగము వాక్యము ప్రకరణము స్థానము సమాఖ్య అను వాటిలో ముందు దాని కన్న తరువాతది దుర్బలమైనది) అను న్యాయము ప్రకారము శ్రుతి లింగ వాక్యములు ప్రకరణము కన్న బలిష్ఠములైనవి. ఇచ్చట శ్రుతి లింగ వాక్యములచే "మనశ్చిత్" మొదలైన అగ్నులు విద్యామయమైన యాగమునకు అంగముగా నున్నవేనని నిర్ణయించబడినది.

ఇష్టకచితాగ్నిని అంగముగా కలిగిన క్రియామయమైన యాగము కన్న విద్యామయయాగము అనుబంధాది కారణముల వలన భిన్నమని తెలియుచున్నది. అనుబంధములనగా యజ్ఞమునకు చేరి యున్న గ్రహము, స్తోత్రము, శస్త్రము ఇత్యాదులు.

అంతియ గాక, "తేషామేకైక ఏవ తావాన్ యావానసౌ పూర్వః అగ్ని రహస్యమ్" అను వాక్యమున ఇష్టకచితాగ్నికి సంబంధితమైన వీర్యము మనశ్చిదాదులకునూ యున్నదని అతిదేశము చేయుట వలన రెండింటికినీ అన్ని క్రియలందునూ ఐక్యమును భావించుట సాధ్యము కాదు. "స ఏష ఏవ మృత్యుః య ఏష ఏతస్మిన్ మండలే పురుషః" (ఈ సూర్య మండలమున ఏ పురుషుడు ఉన్నాడో, అతడే మృత్యువగుచున్నాడు.) అను వాక్యమున సంహర్త అయి యుండుట మున్నగు కొన్ని ఐక్యతలతో సూర్యమండల పురుషుడు యముడు అయినట్లుగా అతిదేశము చేయబడినది. ఈ విధముగా అతిదేశము చేయుట వలన సూర్యమండల పురుషునికి యముని వలె యమలోక ప్రాప్తి చెప్పబడుట లేదు కదా. అటులనే ఇష్టకచితాగ్ని వీర్యము మనశ్చితాగ్నులకు కూడ యుండునని అతిదేశము చేయుట వలన ఇష్టకచిత్ వలెనే మనశ్చిత్ ఇత్యాదులు కూడా క్రియామయమైన యాగమునకు అంగమనియే భావము కదా!

అగ్ని రహస్యమున మొదటి బ్రాహ్మణముననే కాక, తరువాతి బ్రాహ్మణమున కూడా మనశ్చిదాదులను చెప్పెడు శబ్దము విద్యామయ యాగమును చెప్పునవి యనియే తెలియుచున్నది.

కనుక, మనశ్చిదాది అగ్నులు క్రియామయమైన యాగమునకు అంగము కావు, విద్యామయ యాగమునకే అంగములని తెలియుచున్నది.

## 375. అంగం పూర్వప్రసక్తేష్టకచిత సముపస్థా పితస్య క్రతోస్యాత్

**375. అంగం పూర్వప్రసక్తేష్టకచిత సముపస్థా పితస్య క్రతోస్యాత్**

**బుద్ధ్యాత్మాగ్నిః మనశ్చిత్ ప్రభృతిరపి యథా మానసమ్ ద్వాదశాహే|**

**తద్వీర్యస్యాతిదేశాదితి న సదుదితోహ్యత్ర విద్యాత్మకోఽంగీ**

**శ్రుత్యాద్యైరేవ తస్మిన్నుపకృతి సమతా బోధనార్థోఽతిదేశః||**

వాజసనేయక అగ్నిరహస్యమున, "మనశ్చితః, వాక్చితః, ప్రాణచితః, చక్షుశ్చితః, శ్రోత్రచితః, కర్మచితః" అను మనశ్చిదాది అగ్నులు చెప్పబడినవి.

తత్ర ద్వాదశాహే మానసమ్ యథా- పండ్రెండు దినముల యందు నడచు క్రియారూపమైన క్రతు విశేషము నందు పదియవ దివసమున విశేషముగా చేయబడు గ్రహణ, ఆసాదన, హవన, ఆహరణ, ఉపాహ్వాన, భక్షణ ఇత్యాది రూపమైన క్రియలు మనస్సు వలననే చేయబడుట చేత మానసమైనది ఎట్లు మనస్సునకు సంబంధించినదియో అట్లే

బుద్ధ్యాత్మా మనశ్చిత్ ప్రభృతిః అగ్నిరపి- అదే విధముగా మనోకాల్పనిక రూపమైన మనశ్చిదాది అగ్ని మున్నగునవి

పూర్వప్రసక్తేష్టక చిత్-సముపస్థాపితస్య క్రతోః అంగం స్యాత్- దీనికి వెనుక ప్రకరణమున చెప్పబడిన ఇష్టకచితమైన అగ్నితో విడదీయరాని సంబంధము కల్గి యుండుట వలన బుద్ధ్యాత్మకమైన మనశ్చితమైన అగ్నులునూ యజ్ఞమునకు అంగములగును. ఏలననగా

తద్వీర్యస్య అతిదేశాత్- "తేషామ్ ఏకైక ఏవ తావాన్ యావాన్ అసౌ పూర్వః" అను వాక్యముచే క్రియామయమైన ఇష్టకచితమైన అగ్నుల సామర్థ్యము అతిదేశము చేయబడుట చేత ఈ మనశ్చితాదులు యజ్ఞమునకు అంగమగును.

ఇతి చేత్ న- ఇట్లు సందేహించుట అయుక్తము.

అత్రైవ- ఈ మనశ్చితాది అగ్ని ప్రకరణముననే

శ్రుత్యాద్యైః- "విద్యయా హైవైత ఏవమ్ విదః చితా భవంతి" అను వాక్యముచే

విద్యాత్మకః అంగిః ఉదితోహి- జ్ఞానాత్మకమైన యజ్ఞరూపమైనదే అంగి లేదా ప్రధానమైనది అని స్పష్టము. అందువలన ఈ ప్రకరణమున సిద్ధమైన విద్యామయమైన యజ్ఞమును తప్ప వేరొక ప్రకరణమున చెప్పబడిన క్రియామయమైన యజ్ఞమునకు

మనశ్చిదాదులను, అంగమని చెప్పుట అయుక్తము.

తస్మిన్- ఈ మనశ్చితాది అగ్నుల యందు

అతిదేశః- "తేషాం ఏకైక ఏవ" ఇత్యాదులచే ఇష్టకచితమైన అగ్ని యొక్క సామర్థ్యమునకు సమమైన సామర్థ్యమును అతిదేశము చేయుట

ఉపకృతి సమతా చోదనార్థః- ఇష్టకచితమైన అగ్ని అంగమైన క్రియామయమైన యజ్ఞమునకు ఎట్లు ఉపకరించునో అట్లే ఈ మనశ్చితాది అగ్నులు అంగి అయిన విద్యామయక్రతువునకు ఉపకరించునని అభిప్రాయము. అందువలన, మనశ్చితాది అగ్నులు విద్యామయమైన క్రతువునకు ఉపకారకములే యగును.

పంన్రెండు దినముల యందు నడచు క్రియారూపమైన క్రతు విశేషము నందు పదియవ దివసమున విశేషముగా చేయబడు గ్రహణ, ఆసాదన, హవన, ఆహరణ, ఉపాహ్వాన, భక్షణ ఇత్యాది రూపమైన క్రియలు మనస్సు వలననే చేయబడుట చేత మానసమైనది ఎట్లు మనస్సునకు సంబంధించినదియో అట్లే

మనోకాల్పనిక రూపమైన మనశ్చిదాది అగ్ని మున్నగునవి దీనికి వెనుక ప్రకరణమున చెప్పబడిన ఇష్టకచితమైన అగ్నితో విడదీయరాని సంబంధము కల్గి యుండుట వలన బుద్ధ్యాత్మకమైన మనశ్చితమైన అగ్నులునూ యజ్ఞమునకు అంగములగును. ఏలననగా

"తేషామ్ ఏకైక ఏవ తావాన్ యావాన్ అసౌ పూర్వః" అను వాక్యముచే క్రియామయమైన ఇష్టకచితమైన అగ్నుల సామర్థ్యము అతిదేశము చేయబడుట చేత ఈ మనశ్చితాదులు యజ్ఞమునకు అంగమగునని తెలియుచున్నది కదా యని ఇట్లు సందేహించుట అయుక్తము.

ఈ మనశ్చితాది అగ్ని ప్రకరణముననే "విద్యయా హైవైత ఏవమ్ విదః చితా భవంతి" అను వాక్యముచే జ్ఞానాత్మకమైన యజ్ఞరూపమైనదే అంగి లేదా ప్రధానమైనది అని స్పష్టము. అందువలన ఈ ప్రకరణమున సిద్ధమైన విద్యామయమైన యజ్ఞమును తప్ప వేరొక ప్రకరణమున చెప్పబడిన క్రియామయమైన యజ్ఞమునకు

మనశ్చిదాదులను, అంగమని చెప్పుట అయుక్తము. ఈ మనశ్చితాది అగ్నుల యందు

"తేషాం ఏకైక ఏవ" ఇత్యాదులచే ఇష్టకచితమైన అగ్ని యొక్క సామర్థ్యమునకు సమమైన సామర్థ్యమును అతిదేశము చేయుట ఇష్టకచితమైన అగ్ని అంగమైన క్రియామయమైన యజ్ఞమునకు ఎట్లు ఉపకరించునో అట్లే ఈ మనశ్చితాది అగ్నులు అంగి అయిన విద్యామయక్రతువునకు ఉపకరించునని అభిప్రాయము. అందువలన, మనశ్చితాది అగ్నులు విద్యామయమైన క్రతువునకు ఉపకారకములే యగును.

## 376. కల్ప్యేహ్యత్ర క్రియాత్మా క్రతురపి తదపి ప్రాగుపాత్తాంగశక్త్యా

**376. కల్ప్యేహ్యత్ర క్రియాత్మా క్రతురపి తదపి ప్రాగుపాత్తాంగశక్త్యా**

**వాక్యస్తైశ్చాను బంధైరిహ సముపసతో భాతి విద్యామయస్తు|**

## దూరస్థాకృష్టయోగాత్ స్వవచనపఠితాకృష్టయోగో లఘీయాన్

## అప్రాప్తేऽర్థే విధిత్వమ్ హ్యనువదనసమేऽప్యాశ్రితం తద్వదత్ర||

అత్ర క్రియాత్మా క్రతురపి కల్ప్యోహి- ఈ ప్రకరణమున క్రియారూపమున యజ్ఞము కూడా కాల్పనీయమే యగును.

తదపి- అట్లు కల్పన చేయుట కూడ

ప్రాగుపాత్త అంగశక్త్యా- మొదట ఉదాహృతమైన ఇష్టక చితాగ్ని రూపమైన క్రతువునకు అంగమైన శక్తి చేతనే యగును. కాని ఇది శ్రుతి ప్రోక్తము కాదు.

విద్యామయస్తు- విద్యారూపమైన క్రతువైననూ

వాక్యస్థైః- స్వవాక్యముల వలననూ

అనుబంధైః- శ్రుత్యాది అనుబంధముల చేతనూ

ఇహ- ఈ ప్రకరణమునందే

సముపనతో భాతి- బాగుగా సంబంధము కాన్పడును.

దూరస్థాకృష్టయోగాత్- ఇతర ప్రకరణమున నున్న అంగము ఇత్యాదులతో కూడి

యోగాత్- అంగి అను సంబంధరూపమునందు పొందినట్టి

స్వవచన పఠితా కృష్టయోగః- స్పష్టముగా నిరూపించబడిన శ్రుతి, అంగ వాక్యములచే కూడిన విద్యామయమూ, అంగియూ అయిన యజ్ఞసంబంధము

లఘీయాన్- బుద్ధి సౌకర్యాదులచే న్యాయమైనది.

అప్రాప్తేర్థేర్విధిత్వమ్ అనువదనసమే అపి ఆశ్రితమ్ హి- అర్థము భిన్నప్రమాణముచే తెలియ వచ్చిననూ అనువాదరూపమైన ఒక వాక్యమున "ఉపరిహ దేవేభ్యో ధారయతి" ఇత్యాది వాక్యముల యందు ఎట్లో అట్లే విధి రూపత్వమును శాస్త్రజ్ఞులు అంగీకరించెదరు.

తద్వదత్ర- అట్లే ఇచ్చటనూ విధిప్రత్యయము కాన్పడకున్ననూ వాక్యము విధిరూపమైన అర్థమునిచ్చు సామర్థ్యమును పొందునని అంగీకరించవలెను.

ఈ ప్రకరణమున క్రియారూపమున యజ్ఞము కూడా కాల్పనీయమే యగును.

అట్లు కల్పన చేయుట కూడ

మొదట ఉదాహృతమైన ఇష్టక చితాగ్ని రూపమైన క్రతువునకు అంగమైన శక్తి చేతనే యగును. కాని ఇది శ్రుతి ప్రోక్తము కాదు. విద్యారూపమైన క్రతువైననూ

స్వవాక్యముల వలననూ

శ్రుత్యాది అనుబంధముల చేతనూ ఈ ప్రకరణమునందే

బాగుగా సంబంధము కల్గియే కాన్పడును. ఇతర ప్రకరణమున నున్న అంగము ఇత్యాదులతో కూడి అంగి అను సంబంధరూపమునందు పొందినట్టి స్పష్టముగా నిరూపించబడిన శ్రుతి, అంగ వాక్యములచే కూడిన విద్యామయమూ, అంగియూ అయిన యజ్ఞసంబంధము

బుద్ధి సౌకర్యాదులచే న్యాయమైనది. అర్థము భిన్నప్రమాణముచే తెలియ వచ్చిననూ అనువాదరూపమైన ఒక వాక్యమున "ఉపరిహ దేవేభ్యో ధారయతి" ఇత్యాది వాక్యముల యందు ఎట్లో అట్లే విధి రూపత్వమును శాస్త్రజ్ఞులు అంగీకరించెదరు.

అట్లే ఇచ్చటనూ విధిప్రత్యయము కాన్పడకున్ననూ వాక్యము విధిరూపమైన అర్థమునిచ్చు సామర్థ్యమును పొందునని అంగీకరించవలెను.

ఇంతటితో పూర్వవికల్పాధికరణము ముగిసినది.

## ||శరీరేభావాధికరణము||3-3-21||

## ||పూ.సూ.||ఏక ఆత్మనశ్శరీరే భావాత్||3-3-51||

(జ్ఞాతృత్వాది- జ్ఞాతృత్వాది రూపమే

అను సంధాతవ్యమ్- ఉపాసనమును అనుష్ఠించు సమయమున ననుసంధింపవలసినది అని)

ఏకే- కొందరు

(మన్యంతే- తలచు చున్నారు. ఏలననగా)

శరీరే- శరీరమునందలి

ఆత్మనః- ఉపాసకుని ఆత్మ

భావాత్- అట్టిదగుట వలన

శరీరమున నుండెడు ఉపాసకుని ఆత్మ జ్ఞాతృత్వాది స్వరూపము కలదగుటచే అది అట్టిదిగనే ఉపాసనము ననుష్ఠించునపుడు అనుసంధించుకొన వలసినదని కొందరు తలచుచున్నారు. (ఇది పూర్వపక్ష సూత్రము).

## ||సూ.|| వ్యతిరేకస్తద్భావ భావిత్వాన్న తూపలబ్ధివత్||3-3-52||

తు- పూర్వ పక్షము అయుక్తము.

వ్యతిరేకః- (ఈ ఆత్మకు సంసారదశ కన్న మోక్షదశలో అపహతపాప్మత్వము వంటి) వ్యతిరేకత

(అనుసంధాతవ్యః- తలచుకొన దగినది. ఏలనన)

తద్భావ భావిత్వాత్- అట్టి స్వరూపమునే కదా ఇతడు పొంద బోవునది. ఎట్లనిన

ఉపలబ్ధివత్- బ్రహ్మోపలబ్ధి వలెనే

బ్రహ్మోపలబ్ధి యథావస్థిత బ్రహ్మస్వరూప విషయకమైనట్లు ఆత్మోపలబ్ధియును యథావస్థిత ఆత్మస్వరూపవిషయికమైనది గాన, ఆత్మకు ఇప్పుడుండు స్వరూపము కంటెను వేరైనదగు అపహతపాప్మత్వాది స్వరూపమే ఉపాసించు సమయమున అనుసంధించుకొన వలసినది, ఏలనన అట్టి స్వరూపమునే ఈ ఆత్మ పొందబోవు చున్నాడు.

**విషయము| సంశయము:**

వెనుక లింగభూయస్త్వాధికరణమున సమస్త ఉపాసనములందును నారాయణుడే ఉపాస్యుడని నిరూపించబడినది. ఈ అధికరణమున ఈ శరీరమున నున్న జీవాత్మ ఉపాసనావిషయము తెలియఁజేయబడుచున్నది.

**పూర్వపక్షము:**

జ్ఞాతృత్వాది స్వరూపునిగా ఉపాసకుడు తనను అను సంధించుకొనవలెను. సాధన దశ యందు అపహతపాప్మత్వాదులు ఇంకను ఆవిర్భావము కావు. అపహతపాప్మత్వాదులు ఫలదశ యందే

ఆవిర్భవించును కనుక, అట్టి స్వరూపమును అనుసంధించ నక్కర లేదు. కాని, ఇట్లు చెప్పిన "యథా క్రతురస్మిన్ తథేతః ప్రేత్య భవతి" (ఉపాసకుడు ఎట్లు ఉపాసించునో, అట్లే మోక్షమున ఫలమును పొందును) అను శ్రుతి వాక్యమును ఎట్లు అర్థము చేసికొనవలెననిన, ఈ వాక్యము పరమాత్మను గూర్చి తప్ప జీవాత్మ గూర్చి అన్వయించుకొన రాదని తెలిసికొన వలెను.

**సిద్ధాంతము:**

పరిచ్ఛిన్నమైన జ్ఞాతృత్వాదులు కలవానిగా జీవాత్మను ఉపాసించిన అట్టి పరిచ్ఛిన్నమైన మోక్షఫలమే ప్రాప్తము కావలసి వచ్చును. జీవాత్మ మోక్షస్థితి యందు అపహతపాప్మత్వాదుల కల్గియే యుండును. కనుక, తత్క్రతు న్యాయమును అనుసరించి అపహతపాప్మత్వాదుల సహితజీవాత్మగనే సాధనదశలో జీవాత్మోపాసనము చేయవలసి యుండును.

## 377. తత్కాలాకారిణః స్యాదహమితి భజనే కంచుకస్యాత్మనో ధీ

**377. తత్కాలాకారిణః స్యాదహమితి భజనే కంచుకస్యాత్మనో ధీ**

**రాసత్తేర్మాముపాస్యేత్యుదితవదితి చేన్నాఽన్యథాసన్నికర్షాత్|**

**శుద్ధోహ్యత్మాఽత్ర సాధ్యః ఫలమతిరవినాభావినీ బోధ్యకృత్యే**

**బుద్ధ్యాసన్నేఽంతరంగే సతి విధినియతా తత్క్రతున్యాయ సిద్ధిః||**

అహమితి భజనే- "త్వమ్ వా అహమస్మి భగవో దేవతే" మున్నగు వాక్యముల యందు విధించబడిన అహంగ్రహణ ఉపాసన యందు

కంచుకస్య ఆత్మనః- కవచము వలె భగవంతునికి శరీరభూతమైన జీవాత్మ విషయమై

తత్కాలాకారిణో ధీః స్యాత్- ఉపాసన కాలమున ఏ ఆకారమున్నదియో ఆ ఆకారపు అనుసంధానమే కావలెను.

ఆసత్తేః- ఏలననగా ఉపాసన దశయందున్న ఆకారము సన్నిహితమై యుండును.

మాముపాస్య ఇత్యుదితవత్- ప్రతర్దన విద్య యందు ఇంద్రుడు ప్రతర్దనునికి చెప్పినట్లు "మాముపాస్వ" , "నన్ను ఉపాసన చేయుము" అని ఆ ఇంద్రుని ఉపాసనము చెప్పబడినట్లే, అనగా ముక్తి కాలమున నున్న రూప విశిష్టుడైన ఇంద్రుడు ఎట్లు చెప్పబడలేదో అట్లే అని

ఇతి చేత్- ఇట్లు సందేహించిన

న- అది అయుక్తము. "త్వమ్ వా అహమస్మి" అని భగవదుపాసనము చేయునపుడు "అహమ్" అను బుద్ధి ఆ కాలమున నున్న ఆకారముతో నున్న ఆత్మ యందు అన్వయించుట వలన "అహమ్" అనునది కర్తృత్వ, భోక్తృత్వములతో కూడిన ఆత్మ స్వరూపము యొక్క అనుసంధానము కావలెను.

అన్యథా సన్నికర్షాత్- ప్రకారాంతరము వలన సన్నికర్షముండుట చేత

శుద్ధః అత్ర ఆత్మా హి- ఈ మోక్షసాధన ప్రకరణమునందు అపహతపాప్మత్వాది గుణాష్టక విశిష్టుడై పరిశుద్ధరూపమునందున్న ఆత్మ స్వరూపము ఫలించవలెనను బుద్ధి సన్నిహితమై యుండును.

భోద్ధృకృత్యే- ఉపాసకునకు కర్తవ్యమని విధించబడిన ఉపాసన యందు

ఫలమతిః అవినాభావినీ- ఫలదశకు అనుసంధానము చేయుట విడివడక యుండును. అనగా ఏ బుద్ధిచే ఉపాసనము చేయబడునో ఫలము అదే విధముగా నుండును.

బుద్ధ్యాసన్నే- ఫలదశ యందు జ్ఞానమున్నపుడు

అంతరంగే- వ్యవధానము లేక సిద్ధించు బుద్ధి

సతి- శ్రేష్ఠమైన ఆత్మ శుద్ధ స్వరూపము నందున్నపుడు

తత్క్రతు న్యాయసిద్ధిః- ఉపాసన ఎట్లు చేయబడెనో ఫలమును అట్లే కల్గును అను తత్క్రతున్యాయమును అనుసరించియే

విధి నియతా- పైన చెప్ప బడిన శ్రుతి వలన సిద్ధమగును. అనగా అపరిశుద్ధమైన స్వరూపోపాసనము ఇచ్చుట చెప్పబడుట లేదు.

"త్వమ్ వా అహమస్మి భగవో దేవతే" మున్నగు వాక్యముల యందు విధించబడిన "అహంగ్రహణ ఉపాసన" యందు కవచము వలె భగవంతునికి శరీరభూతమైన జీవాత్మ విషయమై ఉపాసన కాలమున ఏ ఆకారమున్నదియో ఆ ఆకారపు అనుసంధానమే చేయవలెను. ఏలననగా ఉపాసన దశయందున్న స్వరూపము సన్నిహితమై యుండును.

ప్రతర్ధన విద్య యందు ఇంద్రునిచే ప్రతర్ధనునికి "మాముపాస్వ" , "నన్ను ఉపాసన చేయుము" అని ఆ ఇంద్రుని ఉపాసనము చెప్పబడినట్లే, అనగా ముక్తి కాలమున నున్న రూప విశిష్టుడైన ఇంద్రుడు అచ్చుట ఎట్లు చెప్పబడలేదో అట్లే అని

ఇట్లు భావించిన అది అయుక్తము. "త్వమ్ వా అహమస్మి" అని భగవదుపాసనము చేయునపుడు "అహమ్" అను బుద్ధి ఆ కాలమున నున్న ఆకారముతో నున్న ఆత్మ యందు అన్వయించుట వలన "అహమ్" అనునది కర్తృత్వ, భోక్తృత్వములతో కూడిన ఆత్మ స్వరూపము యొక్క అనుసంధానము కావలెను. ప్రకారాంతరము వలన సన్నికర్షముండుట చేత

ఈ మోక్షసాధన ప్రకరణమునందు అపహతపాప్మత్వాది గుణాష్టక విశిష్టుడై పరిశుద్ధరూపమునందున్న ఆత్మ స్వరూపము ఫలించవలెనను బుద్ధి సన్నిహితమై యుండును.

ఉపాసకునకు కర్తవ్యమని విధించబడిన ఉపాసన యందు ఫలదశకు అనుసంధానము చేయుట అవినాభావమై యుండును. అనగా ఏ బుద్ధిచే ఉపాసనము చేయబడునో ఫలము అదే విధముగా నుండును. ఫలదశ యందు జ్ఞానమున్నపుడు వ్యవధానము లేక సిద్ధించు బుద్ధి శ్రేష్ఠమైన ఆత్మ శుద్ధ స్వరూపము నందున్నపుడు ఉపాసన ఎట్లు చేయబడెనో ఫలమును అట్లే కల్గును అను తత్క్రతున్యాయమును అనుసరించియే

పైన చెప్ప బడిన శ్రుతి వలన సిద్ధమగును. అనగా అపరిశుద్ధమైన స్వరూపోపాసనము ఇచ్చట చెప్పబడుట లేదు.

378.కర్తుర్భోక్తృత్వమాత్రమ్ గణయితుముచితమ్ దృష్టభోగార్థయత్నే

## 378.కర్తుర్భోక్తృత్వమాత్రమ్ గణయితుముచితమ్ దృష్టభోగార్థయత్నే

## స్వర్గాద్యర్థేన్యదేహానుగతిరపి పరం స్వాధికారానువిద్ధా|

## ముక్త్యర్థే ప్రాప్త్యవస్థా ప్రణిధికథనతః తత్క్రతున్యాయ వాచామ్

## తదుక్త్యోపాస్యరూపమ్ విషయ ఇతి కుతోఽతిప్రసంగాదిశంకా||

దృష్ట భోగార్థ యత్నే- ప్రత్యక్షముగా కాన్పడు ఐహిక సుఖముల ప్రాప్తి కొరకు చేయు ప్రయత్నమున

కర్తుః భోక్తృత్వ భావమ్- ఆ కాలమున ఆ కర్మములను ఆచరించిన జీవాత్మకు ఫలమును అనుభవించు శక్తిని

గణయితుమ్ ఉచితుమ్- చింతించుట యుక్తము. అందు వలన ఆయా ఆకారములతో అనుష్ఠానము చేయుట వలన ఆ సాధనానుష్ఠాము సిద్ధించును.

స్వర్గాద్యర్థే అన్యదేహానుగతిరపి- లోకాంతర, దేహాంతరములతో కూడిన స్వర్గాదిఫలములకై సాధనానుష్ఠానము చేయు దశయందు దేహాంతరప్రాప్తికై సాధకమైన నిత్యత్వాదిధర్మానుసంధానము

పరం స్వాధికారానువిద్ధా- అధికారనియతమైనది.

ముక్త్యర్థే ప్రాప్యవస్థాప్రణిధి కథనతః- మోక్షమునకై సాధనానుష్ఠానములను చేయు దశ యందు ముందు ప్రాప్తించు అవస్థావిచారమును చేయవలెనని శ్రుతి విధించి యుండుట వలన

తత్క్రతున్యాయవాచామ్- తత్క్రతున్యాయమును తెలుపు శ్రుతులకు

తదుక్త్యోపాస్య రూపం విషయః- అట్టి ప్రాప్తి దశ యందు సంభావితమగు ఆకారవిశిష్టమైన ఉపాస్య స్వరూపము విషయమై యుండును.

ఇతి కుతః అతి ప్రసంగాది శంకా- ఇట్లే జీవాత్మకు ఆయా ఫలప్రాప్తికి అనుగుణమైన సాధనానుష్ఠానదశ యందు ప్రమాణసిద్ధమైన ఆయా రూపము వ్యవస్థితమై యుండుట వలన ఇచ్చట అతి ప్రసంగమునకు అవకాశము లేదు. అందువలన ఉపాసన దశ యందు ప్రాప్యావస్థ యొక్క అనుసంధాననియమముననే ఉపాసనము చేయవలసి యుండును.

ప్రత్యక్షముగా కాన్పడు ఐహిక సుఖముల ప్రాప్తి కొరకు చేయు ప్రయత్నమున ఆ కాలమున ఆ కర్మములను ఆచరించిన జీవాత్మకు ఫలమును అనుభవించు శక్తి విషయమై చింతించుట యుక్తము. అందు వలన ఆయా ఆకారములతో అనుష్ఠానము చేయుట వలన అట్టి సాధనానుష్ఠాము సిద్ధించును. లోకాంతర, దేహాంతరములతో కూడిన స్వర్గాదిఫలములకై సాధనానుష్ఠానము చేయు దశయందు దేహాంతరప్రాప్తికై సాధకమైన నిత్యత్వాదిధర్మానుసంధానము అధికారనియతమైనది.

మోక్షమునకై సాధనానుష్ఠానములను చేయు దశ యందు అట్టి ముందు ప్రాప్తించు అవస్థావిచారమునే చేయవలెనని శ్రుతి విధించి యుండుట వలన తత్క్రతున్యాయమును తెలుపు శ్రుతులకు

అట్టి ప్రాప్తి దశ యందు సంభవించు ఆకారవిశిష్టమైన ఉపాస్య స్వరూపము విషయమై యుండును. ఇట్లే జీవాత్మకు ఆయా ఫలప్రాప్తికి అనుగుణమైన సాధనానుష్ఠానదశ యందు ప్రమాణసిద్ధమైన ఆయా రూపము వ్యవస్థితమై యుండుట వలన ఇచ్చట అతి ప్రసంగమునకు అవకాశము లేదు. అందువలన ఉపాసన దశ యందు ప్రాప్యావస్థ యొక్క అనుసంధాననియమముననే ఉపాసనము చేయవలసి యుండును.

## 379. విద్యాభేదేషు వేద్యాకృతి విషమతయా యావదుక్తేఽపి చింత్యే

**379. విద్యాభేదేషు వేద్యాకృతి విషమతయా యావదుక్తేఽపి చింత్యే**

**ప్రాప్యం సర్వోపపన్నం ఖలు తదిహ కథం ప్రాప్య చింతానిషేధః।**

**తస్మాద్బద్ధస్య చింతాస్త్వితి న కలుషితో నహ్యహంశబ్దముఖ్యః**

**ప్రాజాపత్యాత్తు వాక్యాదకలుషదశయా భావనీయత్వసిద్ధిః॥**

విద్యాభేదేషు- సద్విద్య, అక్షరవిద్య, దహరవిద్య మున్నగు ఉపాసనావిశేషముల యందు

వేద్యాకృతి విషమతయా- ఉపాసన చేయవలసిన ఆకారములు మరియు గుణములు వేర్వేరగుటవలన

చింత్యేపి- బ్రహ్మోపాసనము సిద్ధమైనను

సర్వోపపన్నమ్- చింతితమైన లేదా అచింతితమైన గుణముల భేదము లేక ఉభయవిభూతి విశిష్టుడైన పరబ్రహ్మము

ప్రాప్యమ్ ఖలు- ప్రాప్యమనునది సిద్ధమైనది.

తదిహ- ఆ కారణముచే ఈ విషయమున

ప్రాప్య చింతా నిషేధః కథమ్- ప్రాప్యమైన చింతనము నిషేధితమెట్లగును. పైన చెప్పినట్లు సర్వవస్తు విశిష్టమై పరబ్రహ్మరూపమైన ప్రాప్యమునందు అంతర్గతమైన జీవుని బద్ధరూపము యొక్క చింతానిషేధము ఎట్లు చేయనగును.

తస్మాత్ బద్ధస్య చింతా అస్తు- ప్రాప్యమైన బ్రహ్మ యందు అంతర్గతమై యుండుట వలన బద్ధరూపుడు ఉపాస్యవిశేషుడై చింతించబడును.

ఇతి న- అని తలచుట అయుక్తము.

కలుషితః- కర్మ బద్ధుడైన జీవుడు

అహమ్ శబ్ద ముఖ్యో నహి- "అహమ్" అను శబ్దమునకు ముఖ్యార్థము కాదు. కలుషితస్వరూపము స్వాభావికము కాదు.స్వాభావికమైన అపహతపాప్మత్వాదిస్వరూప విశిష్టుడే "అహమ్" శబ్దమునకు ముఖ్యార్థము. అందువలన నాతనినే అనుసంధానము చేయవలెను. అనగా ఉపాసించవలెను.

ప్రాజాపత్యాద్వాక్యాత్తు- ప్రజాపతి పలికిన "అపహత పాప్మా విజరః" మున్నగు వాక్యములచే

అకలుషదశయా- ముక్తి కాలమున నుండు గుణాష్టకవిశిష్టమైన ఆకారముచే

భావనీయత్వ సిద్ధిః- జీవాత్మ యొక్క చింతనీయస్వరూపము సిద్ధించును.

సద్విద్య, అక్షరవిద్య, దహరవిద్య మున్నగు ఉపాసనావిశేషముల యందు ఉపాసన చేయవలసిన ఆకారములు మరియు గుణములు వేర్వేరగుటవలన

బ్రహ్మోపాసనము సిద్ధమైనను

చింతితమైన లేదా అచింతితమైన గుణముల భేదము లేక ఉభయవిభూతి విశిష్టుడైన పరబ్రహ్మము ప్రాప్యమను విషయము సిద్ధమైనది. ఆ కారణముచే ఈ విషయమున ప్రాప్యమైన చింతనము నిషేధితమెట్లగును. పైన చెప్పినట్లు సర్వవస్తు విశిష్టమై పరబ్రహ్మరూపమైన ప్రాప్యమునందు అంతర్గతమైన జీవుని బద్ధరూపము యొక్క చింతానిషేధము ఎట్లు చేయనగును?

ప్రాప్యమైన బ్రహ్మ యందు అంతర్గతమై యుండుట వలన బద్ధరూపుడే ఉపాస్యవిశేషుడై చింతించబడును.

అని తలచుట అయుక్తము.

కర్మ బద్ధుడైన జీవుడు "అహమ్" అను శబ్దమునకు ముఖ్యార్థము కాదు. కలుషితస్వరూపము స్వాభావికము కాదు. స్వాభావికమైన అపహతపాప్మత్వాదిస్వరూప విశిష్టుడే "అహమ్" శబ్దమునకు

ముఖ్యార్థము. అందువలన నాతనినే అనుసంధానము చేయవలెను. అనగా ఉపాసించవలెను. ప్రజాపతి పలికిన "అపహత పాప్మా విజరః" మున్నగు వాక్యములచే  ముక్తి కాలమున నుండు గుణాష్టకవిశిష్టమైన ఆకారముచేతనే జీవాత్మ యొక్క చింతనీయస్వరూపము సిద్ధించును.

ఇంతటితో "శరీరేభావాధికరణము" ముగిసినది.

## ||అంగావబద్ధాధికరణము||3-3-22||

## ||సూ.|| అంగావబద్ధాస్తు న శాఖాసు హి ప్రతివేదమ్||3-3-53||

తు- పూర్వపక్షమయుక్తము.

అంగావబద్ధాః- ఉద్గీథాద్యంగములతో సంబంధించిన ఉపాసనములు

న- ఆయా శాఖలతో మాత్రము సంబంధించనవని చెప్పతగదు. హి- ఏలననగా

ప్రతివేదమ్- ప్రతి వేదమునను

శాఖాసు- సర్వ శాఖల యందును ఉద్గీథజాతికి

సంబధ్యతే- సంబంధించినవి యుండును.

ఉద్గీథాద్యంగములతో సంబంధించిన ఉపాసనములు వేదములందలి అన్ని శాఖలతోను సంబంధించినవి అగుటచేత అవి ఏయే శాఖల యందు పఠింపబడుచున్నవో ఆ శాఖతో మాత్రమే సంబంధించినవని చెప్పతగదు.

## ||సూ|| మంత్రాదివద్వాఽవిరోధః|| 3-3-54||

మంత్రాదివద్వా- (ఒక్కొక్క శాఖ యందును ఒకే కర్మకు అంగముగా చెప్పబడిన మంత్రము మున్నగునవి

(అన్ని శాఖల యందును ఉన్న ఆ కర్మమునకు అంగమగుట) వలెనే

అవిరోధః (ఇచ్చట కూడ) విరోధము లేదు.

ఒక్కొక్క శాఖ యందునూ ఒకే కర్మకు అంగముగా చెప్పబడిన మంత్రాదులు అన్ని శాఖల యందునూ ఆ కర్మమునకు అంగమగుట వలెనే ఇచ్చటనూ విరోధము లేదు.

**విషయము| సంశయము:**

వెనుక అధికరణమున, ఎచ్చట పరమాత్మోపాసనమున్నదో, అచ్చట ప్రకృతి సంబంధము పోయి జీవాత్మోపాసనము కలదని నిర్ణయించబడినది. అటులనే, ఏయే శాఖలలో చెప్పబడిన ఉపాసనములలో ఉద్గీథసంబంధము కలదో అచ్చట ఉద్గీథోపాసనముండునని ఈ అధికరణమున నిరూపించబడుచున్నది.

**పూర్వపక్షము:**

"ఉద్గీథముపాసీత" అని చెప్పబడు ఉద్గీథశబ్దము, ఆయా శాఖలలో స్వరభేదములుండుట వలన ఆయా స్వరములతో నున్న ఆ ప్రత్యేకమైన ఉద్గీథమునే సూచించును. ఉదాహరణమునకు, "గోవును కొనిరమ్ము" అని చెప్పినపుడు, ఏ గోవును గురించి చెప్పబడుచున్నదో, ఆ గోవునే కొనిరావలెను కదా!

**సిద్ధాంతము:**

ఆయా ఉద్గీథోపాసనములు ఆయా ప్రత్యేక శాఖలకే నిర్ధారింపబడలేదు. అవి అన్ని శాఖలకును అన్వయించును. పైన చెప్పబడిన గోవు ఉదాహరణమున, ఆ సందర్భమున చెప్పబడిన గోవు మాత్రమే ఉద్ధశించబడి యుండవచ్చును. కాని, ఉద్గీథశబ్దము ఆ ఒక శాఖకు మాత్రమే పరిమితమగునని చెప్పుటకు ప్రమాణము లేదు. కనుక, ఉద్గీథజాతికి చెందిన అన్ని శాఖల ఉద్గీథములునూ సూచించబడునని తెలియవలెను.

అనేక శాఖల యందు ఒకే కర్మకు అంగముగా ఒకే మంత్రము విధింపబడుట చూచుచున్నాము. మంత్రములు ఒక్కొక్క శాఖ యందే పఠింపబడినను, ప్రధానభూతమగు క్రతువు అన్ని శాఖల యందు ఒక్కటియే యగుటచేత, సమయోచితముగా అవి శ్రుత్యాదులను బట్టి అన్ని శాఖల యందును వినియోగింపబడుట విరోధించనట్లే, ప్రకృతమున కూడ, ఎట్టి విరోధమును లేదు.

## 380. ఉద్గీథాదేః విశేషే భజనవిధిరసౌ స్యాత్ స్వసాన్నిధ్యగీతే

**380. ఉద్గీథాదేః విశేషే భజనవిధిరసౌ స్యాత్ స్వసాన్నిధ్యగీతే**

**మైవమ్ సర్వాంగిభూతక్రతుముఖత ఇహాశేషసాన్నిధ్యసిద్ధేః|**

**సామాన్యం వ్యక్త్యపేక్షక్రియమపి నియమాదర్శనే వ్రీహితావత్**

**శబ్దశ్చోద్గీథమాత్రం వదతి నతు భిదాం భాగనీతిస్తునాత్ర||**

అసౌ భజన విధిః- ఉద్గీథ ముపాసీత" మున్నగు ఈ ఉపాసన విధులు

స్వ సాన్నిధ్య గీతే- ఏ సందర్భమున చెప్పబడినదియో అట్టి

ఉద్గీథాదేః విశేషే- శాఖావిశేషమున విధించబడిన ఉద్గీథాదుల విశేషమునందే

స్యాత్- సంభవించును.అని సంశయించిన

మైవమ్- అది అయుక్తము

సర్వాంగీభూత క్రతు ముఖతః- అన్ని శాఖలయందు విహితమైన ఉద్గీథమును అంగముగా నున్న క్రతువు ఉపస్థితమగుటచేత

ఇహ అశేష సాన్నిధ్య సిద్ధేః- అన్ని క్రతువులకు ఉద్గీథతో సంబంధము స్పష్టము. అనగా ఒక ఉద్గీథ విశేషమునకు ఆ ఒక్క సన్నిధి విశేషమేనని అనకొనరాదు.

సామాన్యం వ్యక్త్యపేక్షక్రియమపి- ఉద్గీథ అని సామాన్యముగా పఠింపబడిననూ సామాన్యమగుటకు వ్యక్తి విశేషము యొక్క అపేక్షచే ఆచరించబడిననూ,

నియమాదర్శనే- విశేషముగా విధించబడు నియమము లేకపోవుట వలన

వ్రీహి తావత్- "వ్రీహిభిః యజేత" అను తావున ఎట్లు అన్ని ధాన్యములును అన్వయించునో అట్లే అన్ని ఉద్గీథములును సామాన్యముగనే స్థాపితమగును. అనుష్ఠానమునూ ఆయా అధికారులచే వారికనుగుణముగనే వ్రీహి విశిష్టములచే సంభవించును. అట్లే అట్టి ఉద్గీథవిశేషములచే ఉపాసనములును కల్గును.

శబ్దశ్చ ఉద్గీథమాత్రమ్ వదతి న తు భిదామ్- "ఉద్గీథముపాసీత" మున్నగు ఉద్గీథశబ్దములైనను ఉద్గీథ సామాన్యమునే తెలుపును. ప్రత్యేకముగా ఒకే ఉద్గీథవిశేషమును తెలుపదు. "పశునా యజేత" అని సామాన్యముగా విధించబడిననూ "భాగస్య వపాయాః" అను విశేషమైన పశువు విషయము "భాగ" యను శబ్దము వలన తెలియవచ్చును. అట్లే ఇచ్చట వ్యక్తి విశేషము తెలుపు పదము లేదు కదా అని ప్రశ్నించిన

భాగ నీతిస్తు నా|త- వ్యక్తి విశేషమును విధించు పదము లేకున్ననూ సామాన్యముగా చెప్పెడు శబ్దము మా|తము ఉద్గీథ|ప్రకరణమున నున్ననూ "భాగోవా మం|త్రవర్ణాత్" అను అధికరణమున చెప్పబడిన న్యాయము ఇచ్చట అన్వయించదు.

ఉద్గీథ ముపాసీత" మున్నగు ఈ ఉపాసన విధులు

ఏ సందర్భమున చెప్పబడినదియో అట్టి శాఖావిశేషమున విధించబడిన ఉద్గీథాది విశేషమునందే సంభవించును, అని సంశయించిన అది అయుక్తము. అన్ని శాఖలయందు విహితమైన ఉద్గీథమును అంగముగా నున్న క్రతువు ఉపస్థితమగుటచేత అన్ని క్రతువులకు ఉద్గీథతో సంబంధము స్పష్టము. అనగా ఒక ఉద్గీథ విశేషమునకు ఆ ఒక్క సన్నిధి విశేషమేనని అనకొనరాదు. ఉద్గీథ అని సామాన్యముగా పఠింపబడిననూ సామాన్యమగుటకు వ్యక్తి విశేషము యొక్క అపేక్షచే ఆచరించబడిననూ, విశేషముగా విధించబడు నియమము లేకపోవుట వలన "వ్రీహిభిః యజేత" అను తావున ఎట్లు అన్ని ధాన్యములును అన్వయించునో అట్లే అన్ని ఉద్గీథములును సామాన్యముగనే స్థాపితమగును. అనుష్ఠానమునూ అట్టి అధికారులచే వారికనుగుణముగనే వ్రీహి విశిష్టములచే సంభవించును. అట్లే అట్టి ఉద్గీథవిశేషములచే ఉపాసనములును కల్గును.

"ఉద్గీథముపాసీత" మున్నగు ఉద్గీథశబ్దములును ఉద్గీథ సామాన్యమునే తెలుపును. ప్రత్యేకముగా ఒకే ఉద్గీథవిశేషమును తెలుపదు. "పశునా యజేత" అని సామాన్యముగా విధించబడిననూ "భాగస్య వపాయాః" అను విశేషమైన పశువు విషయము "భాగ" యను శబ్దము వలన తెలియవచ్చును. అట్లే ఇచ్చట వ్యక్తి విశేషము తెలుపు పదము లేదు కదా అని ప్రశ్నించిన వ్యక్తి విశేషమును విధించు పదము లేకున్ననూ సామాన్యముగా చెప్పెడు శబ్దము మా|త్రము ఉద్గీథ|ప్రకరణమున నున్ననూ "భాగోవా మం|త్రవర్ణాత్" అను అధికరణమున చెప్పబడిన న్యాయము ఇచ్చట అన్వయించదు. కనుక, ఉద్గీథోపాసనములు చెప్పబడినపుడు అవి అన్ని శాఖలకును అన్వయించును.

ఇంతటితో అంగావబద్ధాధికరణము ముగిసినది.

## ||భూమజ్యాయస్త్వాధికరణము||3-3-23||

## ||సూ.||భూమ్నః క్రతువజ్జ్యాయస్త్వమ్ తథా హి దర్శయతి||3-3-55||

భూమ్నః- విస్తారమగు (సకలోపాసనమునకును)

క్రతువత్- క్రతువు వలెనే

జ్యాయస్త్వమ్- ప్రామాణికత్వము

(అస్తి- కలదు)

తథా హి- అట్లే కదా

దర్శయతి- (శ్రుతి) తెలుపుచున్నది.

భూమవిద్య యందు విస్తారమగు సకలోపాసనకే క్రతువు వలెనే ప్రామాణికత్వము కలదు. అట్లే శ్రుతియును తెల్పుచున్నది.

**విషయము| సంశయము:**

వెనుకటి అధికరణమున ఉద్గీథోపాసనము చెప్పబడినది. అటులనే, వైశ్వానరవిద్యలో వైశ్వానరాత్మ సంబంధితమైన అవయవాలకో, లేక అవయవాలకును, పూర్ణవైశ్వానరునకును ఉపాసనము విధింపబడుచున్నదను పక్షములు ఈ అధికరణమున నిరసించబడి పూర్ణవైశ్వానరునికే ఉపాసనము విధింపబడుచున్నదను విషయము ఇచ్చట నిర్ణయింప బడుచున్నది.

**పూర్వపక్షము:**

ఔపమన్యువులనుండి ఉద్దాలకుని వరకు ఉన్న ఆరుగురు మహర్షులు ద్యులోకాదులను వైశ్వానరునిగా ఉపాసించుచూ వచ్చిరి. వారు వైశ్వానరోపాసకులుగా ప్రసిద్ధిపొందిన అశ్వపతిని చేరి, వైశ్వానరాత్మోపాసనము ఉపదేశింపుమని ప్రార్థించిరి. ఈ సందర్భమున వైశ్వానరోపాసనమెట్లు చేయవలెననిన, అవయవములతో కూడిన వైశ్వానరుని ఉపాసనమును, దానికి ప్రయోజనమును చెప్పుటను అవయవోపాసనపు అనువాదమనియే పరిగణించవచ్చును. అనగా అవయవోపాసనమనియే పరిగణించవచ్చును. లేదా, పూర్ణవైశ్వానరుని ఉపాసనమునూ, దానికి ఫలమును ఇచ్చట చెప్పబడుట వలన అవయవోపాసనమును, పూర్ణవైశ్వానరోపాసనమునూ ఇచ్చట చేయబడవలెనని గ్రహించనగును.

సిద్ధాంతము:

ఈ ప్రకరణము పూర్తిగా ఒక్కటే వాక్యమని తెలియుట వలన పూర్ణవైశ్వానరోపాసనమే ఇక్కడ విధింపబడినట్లు పరిగణించవలెను. "ప్రాచీనశాల ఔపమన్యవః" (ఛాం. 5-11-1) అని ప్రారంభించి ఔపమన్యవులు ఐదుగురు మహర్షులు వైశ్వానరాత్మను తెలిసికొన గోరి "ఉద్దాలకులు" అను మహర్షిని

చేరి, వారి దగ్గర వైశ్వానరాత్మను తెలిసికొన లేని వారై వారితో సహ వైశ్వానరాత్మను తెలిసిన వాడని ప్రసిద్ధి చెందిన అశ్వపతి వద్దకు వెళ్ళి వైశ్వానరాత్మను గురించి ఉపదేశింపుమని ప్రార్థించేరు. అపుడు వారికి పూర్ణవైశ్వానరోపాసనమే సరియైనది అని ఆయన ఉపదేశము చేసెను.

## 381. వ్యస్తో వైశ్వానరాత్మా ప్రతినియతఫలోదాహృతేశ్చింతనీయః

**381. వ్యస్తో వైశ్వానరాత్మా ప్రతినియతఫలోదాహృతేశ్చింతనీయః**

**కృత్స్నోపాస్తౌ ఫలోక్తిః స్తుతిరిహ యది వా కృత్స్నరూపోప్యుపాస్యః|**

**మైవం, వ్యస్తేషు దోషః పృథగనుకథితః తత్ఫలోక్తిః స్తుతిః స్యాత్**

**దృష్టం హ్యష్టాకపాలప్రభృతిషు చ తథా తేన చింత్యః సమస్తః||**

వైశ్వానరాత్మా- ఛాందోగ్యపు ప్రకరణమున ద్యులోక మూర్ధాది విశిష్టుడైన వైశ్వానరాత్మ యొక్క ఉపాసనమును విధించునపుడు

ప్రతి నియత ఫలోదహృతేః- ఔపమన్యాదులు చేయు అవయవోపాసనమునకు "అత్త్యన్నం పశ్యతి ప్రియమ్" మొదలుగా వ్యవస్థితమైన ఫలమును ఉదాహరించిన కారణముగా

వ్యస్తః- ద్యులోకాది వైశ్వానరావయవ మాత్రవిశిష్టుడైన వైశ్వానరుడినే

చింతనీయః- ఉపాసనము చేయవలెను.

ఇహ- ఈ ప్రకరణమున

కృత్స్నోపాస్తౌ ఫలోక్తిః- "యస్తు ఏతం ఏవం ప్రాదేశ మాత్రం అభివిమానమ్ ఆత్మానం వైశ్వానరం ఉపాస్తే సః సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేషు ఆత్మసు అన్నమత్తి" అని సమస్తోపాసనమునందు ఫలము చెప్పుట.

స్తుతిః- కేవల అర్థవాదమే(స్తుతించుటయే)

యదివా- అథవా

కృత్స్నరూపః అపి ఉపాస్యః- సమస్తమైన వైశ్వానరరూపము కూడ విధించబడుట వలనను ఫలనిర్దేశము చేయబడుట వలనను సమస్త వైశ్వానరరూపమును ఉపాసనము చేయబడదగినదియే.

మైవమ్- అని తలచుట అయుక్తము. ఏలననగా

వ్యస్తేషు- వేర్వేరు అవయవముల వైశ్వానరోపాసన విషయమున

పృథక్ దోషః అనుకథితః- ప్రత్యేక ప్రత్యేకముగా దోషమును సూచించి "మూర్ధా తే వ్యపతిష్యత్" అని దోషము చెప్పబడినది.

తత్ ఫలోక్తిః- అవయవోపాసన యందు చెప్పబడిన ఫలవచనము పైన చెప్పబడిన కారణముచే అర్థవాదమని ఎరుగవలెను.

అష్టాకపాల ప్రభృతిషు చ తథా దృష్టం హి- "వైశ్వానరం ద్వాదశ కపాలం నిర్వపేత్ పుత్రే జాతే" అను ఈ వాక్యమున ద్వాదశ కపాలము చేతనే నిర్వపనము విధేయమైనది. పుత్రగతమైన పవిత్రత్వాదులు ఫలము. అష్టాకపాలాదుల విధులకు భిన్నములైన ఫలనిర్దేశాదులు అనువాదమాత్రమేనని పూర్వకాండమునందు చెప్పబడినది.

తేన- అందువలన

సమస్తః చింత్యః- సమస్తమైన వైశ్వానర స్వరూపమును ఉపాసనము చేయవలెను.

ఛాందోగ్యమున వైశ్వానరోపాసనమును నిరూపించినపుడు ఔపమన్యాది ఐదుగురు వైశ్వానరోపాసకులు వైశ్వానరస్వరూపమును నిశ్చయపరచు కొనుటకు ఉద్దాలకునితో అశ్వపతి వద్దకు పోయినపుడు అతడు వైశ్వానరస్వరూపమును గూర్చి మీరు ఎట్లు ఉపాసించుచున్నారు! అని ప్రశ్నించగా ఒక్కొక్కరూ వైశ్వానరుని అవయవ విశేషము చెప్పి ఆ అవయవోపససనమును చేయుచున్నట్లు చెప్పిరి. అశ్వపతి అట్టి వ్యస్తోపాసనాదోషము వారికి తెలిపి సమస్తోపాసనము గూర్చి వారికి ఉపదేశించెను. వాటికి ఫలము కూడ తెలిపెను. ఇచ్చట సందేహము సరి అయిన ఉపాసనము వ్యస్తోపాసనయా, సమస్తోపాసనయా, లేక వ్యస్తోపాసనతో కూడిన సమస్తోపాసనయా అను విషయము. ఇచ్చట వ్యస్తోపాసనాదోషము చెప్పబడుట వలన సమస్తోపాసనయే యుక్తమని నిర్ణయించబడినది.

ఛాందోగ్యపు వైశ్వానరవిద్యాప్రకరణమున ద్యులోకపు మూర్ధాది విశిష్టుడైన వైశ్వానరాత్మోపాసనమును విధించబడినపుడు ఔపమన్యాదులు చేయు అవయవోపాసనమునకు "ఆత్త్యన్నం పశ్యతి ప్రియమ్" మొదలుగా వ్యవస్థితమైన ఫలమును ఉదాహరించిన కారణముగా ద్యులోకాది వైశ్వానరావయవ మాత్రవిశిష్టుడైన వైశ్వానరుడినే

ఉపాసనము చేయవలెను. ఈ ప్రకరణమున "యస్తు ఏతం ఏవం ప్రాదేశ మాత్రం అభివిమానమ్ ఆత్మానం వైశ్వానరం ఉపాస్తే సః సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేషు ఆత్మసు అన్నమత్తి" అని సమస్తోపాసనయందు ఫలము చెప్పబడుట

కేవల అర్థవాదమే

అథవా సమస్తమైన వైశ్వానరరూపము కూడ విధించబడి ఫలనిర్దేశము చేయబడుట వలన అట్టి ఉపాసనమును చేయబడదగినదియే, అని తలచుట అయుక్తము. ఏలననగా

వేర్వేరు అవయవముల వైశ్వానరోపాసన విషయమున ప్రత్యేక ప్రత్యేకముగా దోషమును సూచించి "మూర్ధా తే వ్యపతిష్యత్" అని అచట దోషము చెప్పబడినది. అవయవోపాసన యందు చెప్పబడిన ఫలవచనము పైన చెప్పబడిన కారణముచే అర్థవాదమని ఎరుగవలెను.

"వైశ్వానరం ద్వాదశ కపాలం నిర్వపేత్ పుత్రే జాతే" అను ఈ వాక్యమున ద్వాదశ కపాలము చేతనే నిర్వపనము విధేయమైనది. పుత్రగతమైన పవిత్రత్వాదులు ఫలము. అష్టాకపాలాదుల విధులకు భిన్నములైన ఫలనిర్దేశాదులు అనువాదమాత్రమేనని పూర్వకాండమునందు చెప్పబడినది. అందువలన సమస్తమైన వైశ్వానర స్వరూపమునే ఉపాసనము చేయవలెను.

## 382. సామస్త్యస్యైవ యోగే ద్రఢిమవతి మహావాక్య తాత్పర్యవృత్త్యా

382. సామస్త్యస్యైవ యోగే ద్రఢిమవతి మహావాక్య తాత్పర్యవృత్త్యా

**వ్యస్తేష్వంశానసోద్య స్తుతి నియతనయాదాన్యపర్యంఫలోక్తేః|**

**నామాదీనాముపాస్తౌ ఫలమవధితయాపేక్షితమ్ భూమవాక్యే**

**నాప్యేవమ్ ప్రత్యవాయః శ్రుత ఇతి విషమోదాహృతిర్నార్థసిద్ధ్యై||**

వైశ్వానరవిద్య యందు సమస్తోపాసనకు ఎట్లో, అట్లే వ్యస్తోపాసనకునూ ఫలము నిర్దేశించబడుట కాన్పడును. భూమవిద్య యందు మొదట అల్పోపాసనమును చెప్పిన పిదప అధికోపాసనము చెప్పబడినది. ప్రత్యేకముగా ఒక్కొక్క దానికీ ఫలము చెప్పబడినది. వైశ్వానరోపాసన యందునూ అట్లే వ్యస్తమైన ఉపాసనమును చెప్పి వాటికి ఫలమును చెప్పునపుడు సమస్తోపాసనయే విహితమైనది యని ఏల చెప్పవలెను! అని ఇట్లు సందేహము కల్గిన, భూమవిద్యకూ, వైశ్వానరవిద్యకును మధ్య వైలక్షణ్యమును చెప్పబడి ఈ వ్యత్యాసమునకు సమాధానము ఈ శ్లోకమున చెప్పబడుచున్నది.

మహావాక్య తాత్పర్యవృత్యా- మహావాక్యము యొక్క తాత్పర్యమును పర్యాలోచన చేయునపుడు

సామస్త్యస్య ఏవ- సమస్తము అనుసంధానము చేయుట యందే

యోగే- సమన్వితమై యుండుట వలన

ద్రఢిమవతి- దృఢముగా అవగతమైన

వ్యస్తేషు- వైశ్వానరుని అవయవోపాసన యందు

అంశానసోద్య- అంశములనెరిగి

స్తుతి నియత నయాత్- బ్రహ్మవర్చస్సు మొదలైన ఫలప్రతిపాదకమైన అర్థవాద న్యాయమున అనగా "అష్టా కపాలో భవతి" అని మొదట చెప్పి "గాయత్రియైవైనమ్ బ్రహ్మవర్చసేన పునాతి" అని ద్వాదశకపాలాంశభూతమైన అష్టాకపాల, నవకపాల, దశకపాల, ఏకాదశకపాల ఇత్యాదులను ఉల్లేఖించి ఎట్లు బ్రహ్మ వర్చస్సు ఇత్యాది ఫలము అనువాదము చేయబడినదియో అట్లే

ఫలోక్తేః- "అత్యన్నమ్ పశ్యతి ప్రియమ్" ఇత్యాది వ్యస్తోపాసనా ఫలవచనమునకు

అన్య పర్యమ్- స్తుతి పరత్వమే యుక్తమైనది.

భూమవాక్యే- భూమవిద్యా విషయమైన వాక్యమున

నామాదీనామ్ ఉపాక్తౌ అవధితయా- పైపైన తత్త్వోపాసన వలన కలుగు ఫలము, దాని వెనుక ఉపాసనాఫలము కన్న ఉత్కృష్టమైనదగుట చేత ఆ ఉత్కర్షమును అవధిగా కల్గిన

ఫలమ్ అపేక్షితమ్- దాని వెనుక ఉపాసన యందునూ ఫలమును పొందుట అవశ్యకముగా అపేక్షితమైనది. ప్రారంభముననే అధికమైన ఫలమును ప్రతిపాదించుటకు కుదరదు. నిష్ఫలమైన ఉపాసన వలన సఫలమైనచో అధికఫలత్త్వము నిశ్చితము కాదు.

ఏవమ్ ప్రత్యవాయోపి న శ్రుతః- ఎట్లు వైశ్వానర విద్య యందు వ్యస్తమైన ఉపాసనలో "మూర్ధాతే న్యపతిష్యత్" అని ఎచ్చరెచ్చుట అనర్థప్రాప్తిరూపమైన దోషము చెప్పబడినదియో అట్లు భూమవిద్య యందు చెప్పబడలేదు.

ఇతి- ఈ విధముగా

విషమోదాహృతిః- విషమమైన భూమవిద్యోదాహరణము అయుక్తము. అందువలన

అర్థసిద్ధ్యై న- మీకు(ప్రతి పక్షులకు) అభిమతమైన అర్థము సిద్ధించదు. అనగా భూమవిద్యోదాహరణము ఇచ్చుట సరికాదు.

మహావాక్యము యొక్క తాత్పర్యమును పర్యాలోచన చేయునపుడు సమస్తము అనుసంధానము చేయుట యందే సమన్వితమై యుండుట వలన

దృఢముగా అవగతమైన

వైశ్వానరుని అవయవోపాసన యందు అంశములనెరిగి బ్రహ్మవర్చస్సు మొదలైనవి ఫలప్రతిపాదకమైన అర్థవాద న్యాయమున అనగా "అష్టా కపాలో భవతి" అని మొదట చెప్పి "గాయత్రియైవైనమ్ బ్రహ్మవర్చసేన పునాతి" అని ద్వాదశకపాలాంశభూతమైన అష్టాకపాల, నవకపాల, దశకపాల, ఏకాదశకపాల ఇత్యాదులను ఉల్లేఖించి ఎట్లు బ్రహ్మ వర్చస్సు ఇత్యాదిగా ఫలము చెప్పబడినదియో అట్లే "అత్యన్నమ్ పశ్యతి ప్రియమ్" ఇత్యాది వ్యస్తోపాసనా ఫలవచనమునకు స్తుతి పరత్వమే యుక్తమైనది. భూమవిద్యా విషయమైన వాక్యమున

తరువాత చెప్పబడిన తత్త్వోపాసన వలన కలుగు ఫలము, దాని ముందు ఉపాసనాఫలము కన్న ఉత్కృష్టమైనదగుట చేత ఆ ఉత్కర్షమును అవధిగా కల్గిన దాని వెనుక ఉపాసన యందునూ ఫలమును పొందుట అవశ్యకముగా అపేక్షితమైనది. ప్రారంభముననే అధికమైన ఫలమును ప్రతిపాదించుటకు కుదరదు. నిష్ఫలమైన ఉపాసన వలన ఫలము సిద్ధించినచో అధికఫలత్త్వము నిశ్చితము కాదు. ఎట్లు వైశ్వానర విద్య యందు వ్యస్తమైన ఉపాసనలో "మూర్ధాతే న్యపతిష్యత్" అని ఎచ్చరెచ్చుట అనర్థప్రాప్తిరూపమైన దోషము చెప్పబడినదియో అట్లు భూమవిద్య యందు చెప్పబడలేదు.

ఈ విధముగా విషమమైన భూమవిద్యోదాహరణము

ఇచట అయుక్తము. అందువలన ప్రతి పక్షులకు అభిమతమైన అర్థము ఇచట సిద్ధించదు. అనగా భూమవిద్యోదాహరణము ఇచ్చట అన్వయించదు.

ఇంతటితో భూమజ్యాయస్త్వాధికరణము ముగిసినది.

## ||శబ్దాదిభేదాధికరణము||3-3-24||

## ||సూ.||నానాశబ్దాదిభేదాత్||3-3-56||

శబ్దాదిభేదాత్- శబ్దాది భేదముల వలన(విధి వాక్యము, రూపము భిన్నమగుట వలన)

నానా- విద్యలు అనేకములు.

శబ్దాది భేదముల వలన విద్యలనేకములు.

విషయము| సంశయము:

వెనుకటి అధికరణమున వైశ్వానరుని అనేకములైన అవయవముల ఉపాసనము అయుక్తమని నిర్ధారించబడినది. ఈ అధికరణమున "బ్రహ్మోపాసనములు అనేకములుగా నున్నవని స్థాపించబడుచున్నది.

**పూర్వపక్షము:**

సద్విద్య, ఆనందమయ విద్య మొదలైన బ్రహ్మవిద్యల వలన తెలియబడునది ఒక్కటియే. విద్య వలన తెలియబడునదియే విద్యారూపమగును. ఇట్లు ఈ విద్యల రూపమొక్కటియే కనుక అన్ని బ్రహ్మవిద్యలునూ ఒక్కటియే కావలెను.

సిద్ధాంతము: ఈ విద్యలకు విషయమై యున్న బ్రహ్మము ఒక్కటియే అయినను, ఆయా విద్యలలో విధింపబడిన గుణములు భిన్నములగుట వలన, శబ్దభేదము అనబడు విధివాక్య భేదము సిద్ధించినది. గుణభేదము చెప్పబడుట చేత రూపభేదము కూడ తెలియుచున్నది. ఇట్లు శబ్ద, అభ్యాస, సంఖ్యా, గుణ, ప్రక్రియ, నామభేదముల వలన పైన చెప్పబడిన విద్యలు భిన్నములేనని నిర్ణయించబడుచున్నది.

ఈ విద్యల యందలి "వేద", "ఉపాసీత" మున్నగు విధ్యర్థక క్రియాపదములు జ్ఞానము యొక్క పునరావృత్తిని తెల్పునవియు, అట్టి జ్ఞానము బ్రహ్మమును గూర్చియే అయినను ఆయా ప్రకరణములందు చెప్పబడిన జగదేక కారణత్వము, అపహతపాప్మత్వము మున్నగు విశేషములతో కూడి యున్నట్టి బ్రహ్మమును గూర్చిన జ్ఞానము యొక్క అభ్యాసరూపములగు విద్యలు భేదించుచున్నవి. బ్రహ్మప్రాప్తి రూపమగు ఫలముతో సంబంధించిన ఉపాసనా విశేషములను తెల్పునవియు, దేనితోను అన్వయము లేనివగు వాక్యములు ప్రతిప్రకరణమునను వేర్వేరు స్వరూపములు గల విద్యలను తెల్పుచున్నవని నిశ్చయించబడుచున్నది. ఈ విషయము పూర్వమీమాంస యందలి "శబ్దాంతరే కర్మభేదః" ఇత్యాది సూత్రములచే ప్రతిపాదింపబడినను, దానిని మరల నిచట ప్రస్తావించుటకు కారణము "ఒక విధికి విషయము కానిదగు జ్ఞానమును వేదాంతవాక్యములు తెల్పుచున్నవని" అద్వైతుల వాదమును నిరసించుటకేనని తెలియునది.

కావున విద్యలు భిన్నములని సిద్ధించుచున్నది.

## 383. సర్వాసు బ్రహ్మవేద్యం ఫలమపి ఖలుతద్బ్రహ్మ విద్యేతి చాఖ్యా

**383. సర్వాసు బ్రహ్మవేద్యం ఫలమపి ఖలుతద్బ్రహ్మ విద్యేతి చాఖ్యా**

**ధ్యానాద్యుక్త్యేకలక్ష్యే విధిరపి భజనే సర్వ విద్యైక్యమిత్థమ్।**

**తన్నాన్మాఖ్యారూపభేదాత్ తదుపహిత విధౌ తేన వైశిష్ట్యసిద్ధేః**

**మిశ్రం మధ్వాది విద్యాఫలమిహ చ పృథక్ కామ్య విద్యాసు చైవమ్॥**

సర్వాసు బ్రహ్మవేద్యం- వైశ్వానర, దహర, అక్షర, ఉపకోసల, శాండిల్యాది ఉపాసనల యందు బ్రహ్మమే ఉపాస్యమైనది. అందువలన వాటి స్వరూపమున ఏ భేదమును ఉండదు. బ్రహ్మమే ఉపాస్యమని అందరునూ సమ్మతించునదే.

ఆఖ్యాచ బ్రహ్మవిద్యేతి- వాటి యందు ఒక్కొక్క దానికి బ్రహ్మవిద్య అను పేరు ఏకరూపమైనది.

విధిరపి- విధి కూడ

ధ్యానాద్యుక్తి ఏకలక్ష్యే- ధ్యాన, ఉపాసనాది జ్ఞాన విశేషమును బోధించు పదసమూహము భక్తి రూపమైన విషయము అంతర్గతమైనది.

ఇత్థమ్ సర్వవిద్యైక్యమ్- ఇట్లు చోదన, సంయోగ, రూప, ఆఖ్యాదులు అన్ని బ్రహ్మవిద్యలకునూ, సమానముగా నుండుట వలన వాటి యందు ఐక్యముండును. అనగా భేదము లేదు.

తన్న- ఇట్టి సందేహము అయుక్తము. ఏలననగా

ఆఖ్యారూపభేదాత్- సద్విద్య, దహరవిద్య, భూమవిద్యాది నామముల మరియు అపహతపాప్మత్వాది గుణముల, రూపములందును భేదముండుట వలన అవి యన్నియూ ఒక్కటి కావు. ఏలననగా ఒక్కొక్క బ్రహ్మోపాసన యందు ధ్యానించ దగిన గుణములు విశిష్టముగా ఆయా విద్యకు సంబంధించి యుండును. అందువలన అన్ని విధముల ఉపాసనములు ఒక్కటియే అని చెప్పుటకు కుదరదు.

తదుపహిత విధౌ- పైన చెప్పబడినట్లు ఆయా రూపవిశేషముతో కూడిన జ్ఞాన విశేషములను విధించుట యందు

తేన వైశిష్ట్య సిద్ధిః- వాటి యందలి పరస్పర విలక్షణమైన విధి విశేషముల వలన వాటిలో భేదము సిద్ధించును.

మధ్వాది విద్యా ఫలమిశ్రమ్- మధువిద్య ఇత్యాదుల యందు వసుపద ప్రాప్తి రూపముగా బ్రహ్మప్రాప్తి యగుటచే ఫలము ఇతర ఫలములతో చేరి యుండును.

ఇహ- ఒక విద్య కన్న వేరైన ఉపాసనముల యందు

పృథక్- ఫలాంతరముతో చేరకుండా యుండు బ్రహ్మప్రాప్తి రూపమే ఫలము.

కామ్య విద్యాసు చ ఏవమ్- ఉపనిషత్తుల యందు చెప్పబడిన కామ్య విద్యల యందునూ కూడ పైన చెప్పబడిన రూప, చోదనాదుల భేదము కారణముగా వాటి యందు పరస్పర భేదము చెప్ప బడ వలయును.

వైశ్వానర, దహర, అక్షర, ఉపకోసల, శాండిల్యాది ఉపాసనల యందు బ్రహ్మమే ఉపాస్యమైనది. అందువలన వాటి స్వరూపమున ఏ భేదమును ఉండదు. బ్రహ్మమే ఉపాస్యమని అందరునూ సమ్మతించునదే.

వాటి యందు ఒక్కొక్క దానికి బ్రహ్మవిద్య అను పేరు ఏకరూపమైనది.

విధి కూడ ధ్యాన, ఉపాసనాది జ్ఞాన విశేషమును బోధించు పదసమూహము భక్తి రూపమైన విషయము అంతర్గతమైనది. ఇట్లు చోదన, సంయోగ, రూప, ఆఖ్యాదులు అన్ని బ్రహ్మవిద్యలకునూ, సమానముగా నుండుట వలన వాటి యందు ఐక్యముండును. అనగా భేదము లేదు.

ఇట్టి సందేహము అయుక్తము. ఏలననగా సద్విద్య, దహరవిద్య, భూమవిద్యాది నామముల మరియు అపహతపాప్మత్వాది గుణముల, రూపములందును భేదముండుట వలన అవి యన్నియూ ఒక్కటి కావు. ఒక్కొక్క బ్రహ్మోపాసన యందు ధ్యానించ దగిన గుణములు విశిష్టముగా ఆయా విద్యకు సంబంధించి యుండును. అందువలన అన్ని విధముల ఉపాసనములు ఒక్కటియే అని చెప్పుటకు కుదరదు.

పైన చెప్పబడినట్లు ఆయా రూపవిశేషముతో కూడిన జ్ఞాన విశేషములను విధించుట యందు వాటి యందలి పరస్పర విలక్షణమైన విధి విశేషముల వలన వాటిలో భేదము సిద్ధించును. మధువిద్య ఇత్యాదుల యందు వసుపద ప్రాప్తి రూపముగా బ్రహ్మప్రాప్తి యగుటచే ఫలము ఇతర ఫలములతో చేరి యుండును. ఒక విద్య కన్న వేరైన ఉపాసనముల యందు

ఫలాంతరముతో చేరకుండా యుండు బ్రహ్మప్రాప్తి రూపమే ఫలము. ఉపనిషత్తుల యందు చెప్పబడిన కామ్య విద్యల యందునూ కూడ పైన చెప్పబడిన రూప, చోదనాదుల భేదము కారణముగా వాటి యందు పరస్పర భేదము చెప్ప బడ వలయును.

## 384. నానా శబ్దాది భేదాదితి కథమవదత్ సూత్రకృచ్ఛబ్ద సామ్యే

**384. నానా శబ్దాది భేదాదితి కథమవదత్ సూత్రకృచ్ఛబ్ద సామ్యే**

**న హ్యేతే యాగ దానాదయ ఇవ భిదురా భక్తి విశ్రాంతి సిద్ధేః|**

**సత్యం శబ్దస్య భేదః త్వయముపచరితో రూప భేదదృఢిమ్నే**

**జ్ఞానం యే చావిధేయం కరణమితి జగుః తన్నిరాసేభిసంధిః||**

సూత్ర కృత్- బ్రహ్మసూత్రకారులు

శబ్దసామ్యే- వేదన, ఉపాసన, ధ్యాన అను శబ్దములందు అర్థభేదము లేకున్నప్పుడు, అనగా అవి అన్నియూ సమానార్థకములగుట వలన

శబ్దాది భేదాత్ నానా ఇతి కథం అవదత్- శబ్దభేదము చేత ఉపాసనములు వేర్వేరు అని ఎట్లు చెప్పుదురు

భక్తి విశ్రాంత సిద్ధేః- "వేదనముపాసనమ్ స్యాత్" ఇత్యాది వాక్యకారుల మరియు భాష్యకారుల అభిప్రాయము వలె మోక్షోపాయమైన జ్ఞానమును చెప్పెడు శబ్దములు భక్తి రూపాపన్నమైన జ్ఞానవిశేషముగా పర్యవసానమగుట వలన

ఏతే- "ఉపాసీత, ధ్యాయీత" మున్నగు శబ్దములు

యాగదానాదయ ఇవ- యాగ, దాన, హోమ, వాచకములైన యజతి, దదాతి, జుహోతి మున్నగు శబ్దములవలె

బిధురా నహి- చోదన, భేదము యజతి, దదాతి, జుహోతి అని వేర్వేరుగా అర్థముండునట్లు చెప్పబడును.

సత్యమ్- మీరు చెప్పునది సత్యమే.

ఉపచరితోయమ్ శబ్దస్య భేదః తు రూపభేదదృఢిమ్నే- శబ్దాంతరాధికరణమున చెప్పబడిన విధముగా ముఖ్యమైన శబ్దభేదము లేకున్న కారణమున రూపభేద ప్రయుక్తమైన కారణముగా ఈ శబ్దము యొక్క భేదము గౌణము. దీనిని చెప్పుటకు కారణము ఒక ఉపాసన కన్న ఇంకొక ఉపాసనకుండు భేదమును దృఢపరచుటకు ఈ భేదము ఆరోపితమైనది కాదు అని భావము.

యే- మాయావాదులు మొదలైనవారు

అవిధేయమ్ జ్ఞానమ్- విధికి విషయము కాని జ్ఞానమును

కరణమితి జగుః- మోక్షోపాయభూతమైనది అని చెప్పినను

తన్నిరాసే చ అభిసంధిః- అట్టి వారిని నిరసించుటకై ఇట్లు చెప్పనగును.

బ్రహ్మసూత్రకారులు

వేదన, ఉపాసన, ధ్యాన అను శబ్దములందు అర్థభేదము లేకున్నప్పుడు, అనగా అవి అన్నియూ సమానార్థకములగుట వలన

శబ్దాది భేదాత్ నానా ఇతి కథం శబ్దభేదము చేత ఉపాసనములు వేర్వేరు అని ఎట్లు చెప్పుదురు

"వేదనముపాసనమ్ స్యాత్" ఇత్యాది వాక్యకారుల మరియు భాష్యకారుల అభిప్రాయము వలె మోక్షోపాయమైన జ్ఞానమును చెప్పెడు శబ్దములు భక్తి రూపాపన్నమైన జ్ఞానవిశేషముగా పర్యవసానమగుట వలన "ఉపాసీత, ధ్యాయీత" మున్నగు శబ్దములు యాగ, దాన, హోమ, వాచకములైన యజతి, దదాతి, జుహోతి మున్నగు శబ్దములవలె చోదన, భేదము యజతి, దదాతి, జుహోతి అని వేర్వేరుగా అర్థముండునట్లు చెప్పబడును.

మీరు అనగా పూర్వపక్షులు చెప్పునది సత్యమే. శబ్దాంతరాధికరణమున చెప్పబడిన విధముగా ముఖ్యమైన శబ్దభేదము లేకున్న కారణమున రూపభేద ప్రయుక్తమైన కారణముగా ఈ శబ్దము యొక్క భేదము గౌణము. దీనిని చెప్పుటకు కారణము ఒక ఉపాసన కన్న ఇంకొక ఉపాసనకుండు భేదమును దృఢపరచుటకు ఈ భేదము ఆరోపితమైనది కాదు అని భావము. మాయావాదులు మొదలైనవారు విధికి విషయము కాని జ్ఞానమును మోక్షోపాయభూతమైనది అని చెప్పినచో, అట్టి వారిని నిరసించుటకై ఈ విధముగా చెప్పనగును.

వేదన, ధ్యాన, ఉపాసన ఇత్యాదులు ఏ యే ప్రకరణముల యందు వచ్చునో అవి అన్నియూ అనేకములా, లేక ఒక్కటియేనా! అను ప్రశ్నకు, వేర్వేరు ప్రకరణముల యందు విధించబడిన ఉపాసనములు ఒక్కటే అయినను అవి సర్వధా అనుష్ఠానము చేయబడ తగినవియే. కేవలము వాటి

జ్ఞానము తెలియుటయే కాదు అను దానిని సమర్థించుటకు వీటి యందు భేదము ఇచ్చట సూచించబడినది అని భావము.

385. యద్వా శబ్దాది భేదాదితి తు కథయతా సూత్రకారేణ సమ్యజ్

## 385. యద్వా శబ్దాది భేదాదితి తు కథయతా సూత్రకారేణ సమ్యజ్

## న్యాసోపాసే విభక్తే యజన హవన వచ్ఛబ్ద భేదాద భాక్తాత్|

## ఆఖ్యా రూపాది భేదః శ్రుత ఇతర సమః కిం చ భిన్నోధికారః

## శీఘ్రప్రాప్త్యాదిభిః స్యాత్ జగురితి చ మధోపాసనాదౌ వ్యవస్థామ్||

శ్రీభాష్యకారులు నిరూపించిన విధముగా శబ్దభేదమును ఇచ్చట ఉపపాదించుచున్నారు. సూత్రకారులు శబ్దభేదమునే చెప్పుచున్నారు అని అభిప్రాయము. ఆ అభిప్రాయమున వేర్వేరుగా ఉపాసనల యందున్నట్టి భక్తి మరియు ప్రపత్తుల యందునూ శబ్దభేదము కాన్పడును. "అనిత్యం అసుఖం లోకం ఇమం ప్రాప్య భజస్వ మాం" అని భక్తి విధించబడినది. "మామేకమ్ శరణమ్ వ్రజ" అని ప్రపత్తి విధించబడినది. ప్రపత్తి లక్షణమును, భక్తి లక్షణమును వేరగుట వలన ఈ రెండింటికిని భేదమున్నది. ఆ కారణమున ప్రపత్తి ఇచ్చట "శబ్దాది భేదాత్" అను తావున నేరుగా సూత్రకారుల చేత సూచింపబడినదని ఆచార్యుల అభిప్రాయము.

శబ్దాది భేదాత్ ఇతి తు కథయతా సూత్రకారేణ- శబ్దము అనగా పేరు మున్నగు వాటి యందు భేదముండుట వలన వేర్వేరు అని నిరూపించ బడినది. సూత్రకారుల చేత

సమ్యగేవ న్యాసోపాసే విభక్తే- బాగుగా స్పష్టముగా శరణాగతి మరియు ఉపాసనములు విభాగము చేయబడినది. ఈ శబ్దభేదము

అభాక్తాత్- ముఖ్యమైనదే అయినది. ఇచ్చట శబ్దభేదము "మాం భజస్వ" మామేకమ్ శరణం వ్రజ" అని చెప్పబడుట వలన స్పష్టమైనది.

ఆఖ్యా రూపాదిభేదః- సద్విద్యా మొదలైన విభాగములలోనున్న నామముల కన్న భిన్నమైన ప్రపత్తి అను నామమున్న సంజ్ఞా భేదము ఉపాసనము కన్న భిన్నమైనది. అట్లే ప్రపత్తి రూపము, అంగములు, మున్నగునవి ఉపాసనారూపము మరియు తదంగముల కన్న భిన్నమైనది.

ఇతర సమః- ప్రపత్తి మోక్షోపాయమగుట వలన సద్విద్య, దహరవిద్య మున్నగు వాటికి సమానమైనది.

శ్రుతః- శ్రుతి, స్మృతి మున్నగు వాటి చేత నిరూపించ బడినది. మరియు

కించ శీఘ్ర ప్రాప్త్యాదిభిః- "సాధ్య భక్తిస్తు సా హంత్రీ ప్రారబ్ధస్యాపి భూయసే" మొదలైన ప్రమాణముల చేత ఆ యా జన్మల అవసానముల యందు అపేక్షిత ఫల సాధనమగుట చేత ప్రపత్తి వలన శీఘ్రఫల ప్రాప్తియు, ఉపాసన వలన విళంబిత ఫలప్రాప్తియు కల్గునని వాటి భేదము| విభాగము తెలియ వచ్చును.

అధికారః- ఆయా విద్యానుష్ఠాన యోగ్యతారూపమైన "సకించనాధికారము" మరియు "అకించనాధికారము" ల వలన

భిన్నస్యాత్- అవి భిన్నములే యగును. ఈ వ్యవస్థ

మధూపాసనాదౌ- మధువిద్యాదుల యందున్న

వ్యవస్థమ్- అధికారవ్యవస్థ ఎట్లు చేయబడినదో అట్లే

ఇహజగుః- ఆచార్యులు నిరూపించుచున్నారు.

మధువిద్య వసుపదప్రాప్తి పూర్వకముగా పరమాత్మప్రాప్తిని ఫలముగా కల్గినది. దహరవిద్యాదుల యందు నేరుగా పరమాత్మ ప్రాప్తి కల్గును అని నిర్దేశము చేయబడినది. అట్లే న్యాస, ఉపాసనములకు సంయోగభేదము కలదని తెలిసికొన వలెను.

శబ్దము అనగా పేరు మున్నగు వాటి యందు భేదముండుట వలన వేర్వేరు అని నిరూపించ బడినది. సూత్రకారుల చేత బాగుగా స్పష్టముగా శరణాగతి మరియు ఇతర ఉపాసనముల విభాగము చేయబడినది. ఈ శబ్దభేదము

ముఖ్యమైనదే అయినది. ఇచ్చుట శబ్దభేదము "మాం భజస్వ" మామేకమ్ శరణం వ్రజ" అని చెప్పబడుట వలన స్పష్టమైనది. సద్విద్యా మొదలైన విభాగములలోనున్న నామముల కన్న భిన్నమైన ప్రపత్తి అను నామమున్న సంజ్ఞా భేదము ఉపాసనము కన్న భిన్నమైనది. అట్లే ప్రపత్తి రూపము, అంగములు, మున్నగునవి ఉపాసనారూపము మరియు తదంగముల కన్న భిన్నమైనది.

ప్రపత్తి మోక్షోపాయమగుట వలన సద్విద్య, దహరవిద్య మున్నగు వాటికి సమానమైనది. శ్రుతి, స్మృతి మున్నగు వాటి చేత నిరూపించ బడినది. మరియు

"సాధ్య భక్తిస్తు సా హంత్రీ ప్రారబ్ధస్యాపి భూయసే" మొదలైన ప్రమాణముల చేత ఆ యా జన్మల అవసానముల యందు అపేక్షిత ఫల సాధనమగుట చేత ప్రపత్తి వలన శీఘ్రఫల ప్రాప్తియు, ఉపాసన వలన విళంబిత ఫలప్రాప్తియు కల్గునని వాటి భేదము| విభాగము తెలియ వచ్చును. ఆయా విద్యానుష్ఠాన యోగ్యతారూపమైన "సకించనాధికారము" మరియు "అకించనాధికారము" ల వలన

అవి భిన్నములే యగును. ఈ వ్యవస్థ మధువిద్యాదుల యందున్న అధికారవ్యవస్థ ఎట్లు చేయబడినదో అట్లే ఆచార్యులు ఇచ్చుట నిరూపించుచున్నారు.

ఇంతటితో "శబ్దాదిభేదాధికరణము" ముగిసినది.

## ||వికల్పాధికరణము||3-3-25||

## ||సూ.|| వికల్పోఽవిశిష్టఫలత్వాత్||3-3-57||

అవిశిష్ట ఫలత్వాత్- బ్రహ్మవిద్యల యొక్క ఫలమునందు భేదము లేకపోవుటచే

వికల్పః- వాటిలో ఒక దానినే అనుష్ఠించునది.

బ్రహ్మవిద్యల యొక్క ఫలమొక్క విధమైనదగుటచే వాటిలో ఏది అయినను ఒక దానిని అనుష్ఠించవలెను.

## ||సూ.|| కామ్యాస్తు యథాకామం సముచ్చీయేరన్న వా పూర్వహేత్వభావాత్||3-3-58||

కామ్యాస్తు- కామ్యఫలములను ఇచ్చునట్టి ఉపాసనములనిన

యథాకామం- యథేష్టముగా

సముచ్చీయేరన్- అనేకములను చేర్చి అనుష్ఠింపవలెను.

నవా- అట్లు చేయక, వానిలో ఏదియో ఒక దానిని అనుష్ఠించ వచ్చును. ఏలనన,

పూర్వహేత్వభావాత్- వాటి విషయమై పూర్వ సూత్రమున చెప్పబడిన హేతువు లేనందున అనగా వాటి ఫలము అపరిచ్ఛిన్నము కానందున

కామ్యఫలములనిచ్చు ఉపాసనల ఫలము, బ్రహ్మము వలె అపరిమితము కానందున ఆ ఉపాసనములను అన్నిటిని గాని, లేక వాటిలో ఏదో ఒక దానిని గాని యథేష్టముగా అనుష్ఠించ వచ్చును.

**విషయము| సంశయము:**

వెనుకటి అధికరణమున సద్విద్య, భూమవిద్య, దహరవిద్య మున్నగు విద్యలు ఒక దాని కన్న ఇంకొకటి భిన్నములేనని నిర్ధారింపబడినవి. ఈ అధికరణమున, అవి అట్లు భిన్నములు కనుక, పరబ్రహ్మ ప్రాప్తికి ఒక విద్య కన్న ఎక్కువ విద్యలను అనుష్ఠించవలెనా లేక ఒక్క దానినే అనుష్ఠించిన సరి పోవునా అను విషయము చర్చించబడుచున్నది.

**పూర్వపక్షము:**

ఒకటి కన్న ఎక్కువ విద్యలను అధిక ఫలము పొందుటకు అనుష్ఠించ వచ్చును. స్వర్గఫలమునకు సాధనమైన జ్యోతిష్టోమము, దర్శపూర్ణమాసము మున్నగునవి వివిధ దేశ కాలములలో స్వర్గాది ఫలానుభవమునకు అనుష్ఠించుట చూచుచున్నాము కదా. అట్లే అధికమైన బ్రహ్మానుభవమునకు ఒక్కడే ఒకటి కన్న ఎక్కువ బ్రహ్మవిద్యలను అనుష్ఠించ వచ్చును.

**సిద్ధాంతము:**

ఒక్కొక్క బ్రహ్మవిద్యకును, అపరిచ్ఛిన్నమైన, అంతులేని బ్రహ్మానుభవము ఫలముగా చెప్పబడినది. ఒక బ్రహ్మ విద్య వలన ఇట్టి బ్రహ్మానుభవము పొందుచున్నపుడు, ఇంకొక బ్రహ్మవిద్యను అనుష్ఠిచవలసిన ఆవశ్యకత లేదు. స్వర్గాది ఫలముల వలె బ్రహ్మానుభవము పరిచ్ఛిన్నము కాదు. అందువలన, ఒకటి కన్న ఎక్కువ బ్రహ్మ విద్యలను అనుష్ఠించుట వలన ఎక్కువ బ్రహ్మానుభవము పొందబడుననుకొనరాదు. ప్రతి యొక్క బ్రహ్మవిద్యయును, నిరతిశయమైన, సర్వోత్కృష్ఠమైన ఆ బ్రహ్మానుభవమునే ప్రసాదించును. కనుక, ఏ ఒక్క బ్రహ్మ విద్యను అనుష్ఠించినను సరిపోవును కనుక, అనేకములైన బ్రహ్మ విద్యలను అనుష్ఠింప నావశ్యకత లేదు.

### 386. జ్యోతిష్టోమాగ్ని హోత్ర ప్రభృతివదధికానంద సిద్ధ్యై సముచ్చ

**386. జ్యోతిష్టోమాగ్ని హోత్ర ప్రభృతివదధికానంద సిద్ధ్యై సముచ్చ**

**త్యర్థాః స్యుః బ్రహ్మ విద్యా నచ భజనవిధిః కశ్చిదేకం ప్రతి స్యాత్|**

**కర్తుమ్ తాః కాలభేదాత్ క్షమమితి న మిథో వాసనాస్థైర్యబాధాత్**

**సంపూర్ణ బ్రహ్మ లబ్ధ్యై పృథగిహ చ విధిః ప్రాయణాంతే సమాధౌ||**

జ్యోతిష్టోమ అగ్నిహోత్ర ప్రభృతివత్- స్వర్గము మున్నగు ఒక్క ఫలమునకే విధించబడిన జ్యోతిష్టోమ, అగ్నిహోత్రాదులను ఒక్కడే అధికారిచే, ఒకటి కన్న ఎక్కువ అయిన ఫలములను ఇచ్చునవియు అయిన వాటిని ఎట్లు కలుపుకొని అనుష్ఠానము చేయబడునో అట్లే

అధికానందసిద్ధ్యై- అధికమైన ఆనందమైన ఆనందప్రాప్తికై

బ్రహ్మవిద్యాః సముచ్చిత్యర్థాః స్యుః- బ్రహ్మోపాసనలను ఒకదానితోనొకటి చేర్చుకొని అనుష్ఠించుటకు తగినది.

కశ్చిత్ భజనవిధిః- ఒక ఉపాసనా విధి

ఏకం ప్రతి- ఒక పురుషునికి అన్వయించునని

న చ స్యాత్- నియమము లేనే లేదు. ఒక అధికారి ఒకే ఉపాసనను అనుష్ఠించ వలెను. దానితో మరి యొక ఉపాసనను కలుపుకొన వలెనను నియమము లేదు. అందువలన ఒక పురుషుడు ఒకటి కన్న అధికమైన ఉపాసనములను అనుష్ఠించ వచ్చును.

తాః- ఆ బ్రహ్మ విద్యలు

కాలభేదాత్- వేర్వేరు కాలములలో కూడ,

కర్తుమ్- కలుపుకొని అనుష్ఠించుటకు

క్షమమ్- తగినవే అగును. ఎట్లు జ్యోతిష్టోమ, అగ్నిహోత్ర, దర్శపూర్ణమాసాదులు వేర్వేరు కాలములందు అనుష్ఠించబడునో అదే విధముగా బ్రహ్మోపాసనములను ఒకే అధికారి వేర్వేరు కాలములందు అనుష్ఠించ వచ్చును.

ఇతి న- ఇట్లు తలచుట అయుక్తము.

మిథ్యోపాసనా స్థైర్యబాధాత్- అనేక బ్రహ్మవిద్యలను ఒక్కడే సాధకుడు ఏకకాలమున అనుష్ఠానము చేయవచ్చును అని అంగీకరించు పక్షమున అయా ఉపాసనలకు నియతమైన విలక్షణమైన స్థాన, గుణ, రూపములచే విశిష్టమైన బ్రహ్మధ్యానము వలన కల్గు వాసనా స్థైర్యము బాధించబడుట వలన అది అయుక్తము. "తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర" అను విధి అన్ని బ్రహ్మల యందునూ సమానముగా నుండుట వలన ఎల్లప్పుడూ ఆతని చింతనయే చేయుట చేత "వాసనాస్థైర్యము" కల్గును. కర్మానుష్ఠానమునందు ఈ విధమైన విరోధము లేదు. ఏలననగా అది క్రియా రూపమైనది. ఈ మోక్షశాస్త్రమున నైననూ

సంపూర్ణ బ్రహ్మ లబ్ధ్యై- నిఖిల విభూతి గుణ విగ్రహ విశిష్టుడైన పరబ్రహ్మ ప్రాప్తిరూపమైన మోక్షమునకై

ప్రాయణాంతే సమాధౌ- శరీరపాతమగు వరకు తైలధార వలె అవిచ్ఛిన్నసంతతి స్మృతి రూపమైన సమాధి యందు

పృథగ్విధిః- సద్విద్య, అక్షరవిద్య, ఇత్యాది విద్యాభేదములచే ప్రత్యేకముగా విధించుట కాన్పడును. ఒక ఉపాసనకు పరిపూర్ణ బ్రహ్మప్రాప్తి అగుట వలన వేరొక ఉపాసనను దానితో చేర్చుకొన ఆవశ్యకత లేదు.

స్వర్గము మున్నగు ఒక్కొక్క ప్రత్యేక ఫలమునకే విధించబడిన జ్యోతిష్టోమ, అగ్నిహోత్రాదులు ఒకే అధికారిచే, ఎట్లు కలుపుకొనబడి అనుష్ఠానము చేయబడునో అట్లే అధికమైన ఆనందమైన ఆనందప్రాప్తికై బ్రహ్మోపాసనలను ఒకదానితోనొకటి చేర్చుకొని అనుష్ఠించు కొనవచ్చును.

ఒక ఉపాసనా విధి ఒక పురుషునికే అన్వయించుననియు, ఒక అధికారి ఒక ఉపాసనతో మరి యొక ఉపాసనను కలుపుకొన వలెననియు నియమము లేదు. అందువలన ఒక పురుషుడు ఒకటి కన్న అధికమైన ఉపాసనములను అనుష్ఠించ వచ్చును. ఆ బ్రహ్మ విద్యలు వేర్వేరు కాలములలో కూడ, కలుపుకొని అనుష్ఠించుటకు తగినవే అగును. ఎట్లు జ్యోతిష్టోమ, అగ్నిహోత్ర, దర్శపూర్ణమాసాదులు వేర్వేరు కాలములందు అనుష్ఠించబడునో అదే విధముగా బ్రహ్మోపాసనములను ఒకే అధికారి వేర్వేరు కాలములందు అనుష్ఠించ వచ్చును.

ఇట్లు తలచుట అయుక్తము. అనేక బ్రహ్మవిద్యలను ఒక్కడే సాధకుడు ఏక కాలమున అనుష్ఠానము చేయవచ్చును అని అంగీకరించు పక్షమున అయా ఉపాసనలకు నియతమైన విలక్షణమైన స్థాన, గుణ, రూపములచే విశిష్టమైన బ్రహ్మధ్యానము వలన కల్గు వాసనా స్థైర్యము బాధించబడుట వలన అది అయుక్తము. "తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర" అను విధి అన్ని బ్రహ్మల యందునూ సమానముగా నుండుట వలన ఎల్లప్పుడూ ఆతని చింతనయే చేయబడుట చేత "వాసనాస్థైర్యము" కల్గును. కర్మానుష్ఠానమునందు ఈ విధమైన విరోధము లేదు. ఏలననగా అది క్రియా రూపమైనది. ఈ మోక్షశాస్త్రమున

నిఖిల విభూతి గుణ విగ్రహ విశిష్టుడైన పరబ్రహ్మ ప్రాప్తిరూపమైన మోక్షమునకై శరీరపాతమగు వరకు తైలధార వలె అవిచ్ఛిన్నసంతతి స్మృతి రూపమైన సమాధి యందు సద్విద్య, అక్షరవిద్య, ఇత్యాది విద్యాభేదములచే ప్రత్యేకముగా విధించుట కాన్పడును. ఒక ఉపాసనకు పరిపూర్ణ బ్రహ్మప్రాప్తి అగుట వలన వేరొక ఉపాసనను దానితో చేర్చుకొన వలయు నావశ్యకత లేదు.

## 387. రూపాదీనాం విశేష్యైర్న్ను పరభజనమ్ నైకరూపమ్ విభక్తమ్

**387. రూపాదీనాం విశేష్యైర్న్ను పరభజనమ్ నైకరూపమ్ విభక్తమ్**

**సామగ్రీభేదతస్త త్ఫలమపి విషమం సమ్మతం న్యాయతః స్యాత్|**

**న స్యాత్ సర్వాసు విద్యాస్వపి హి ఫలతయా వక్ష్యతే భోగసామ్యమ్**

**ప్రాప్యైకం చ ప్రసిద్ధం బహు సరణి జుషాం లోకతో వేదతశ్చ||**

రూపాదీనామ్- రూప, సంయోగ, చోదన, ఆఖ్యా అను వాటి

విశేషైః- భేదముల కారణముగా

పరభజనమ్- పరమాత్మోపాసన

నైకరూపమ్- ఏకరూపమైనది కాదు

విభక్తం నను- పరస్పర భిన్నములని ప్రతిపాదించబడినది కదా!

సామగ్రీ భేదతః- ఇట్టి కారణభేదము చేత

తత్ఫలమపి- ఉపాసనాఫలమైన మోక్షము కూడ

న్యాయతః- కారణభేదము వలన కార్యభేదము కల్గునను న్యాయము ప్రకారము

విషమం సమ్మతమ్ స్యాత్- పరస్పర భిన్నమైనదని అంగీకరించ వలెను

న స్యాత్- అని ఇట్లు చెప్పరాదు. ఏలననగా

సర్వాస్వపి విద్యాసు- అన్ని విధముల బ్రహ్మోపాసనములందునూ

భోగసామ్యమ్- పరమాత్మతో ఆనందసామ్యమును

ఫలతయా వక్ష్యతే హి- ఉపాసనకు ఫలమని "భోగ మాత్ర సామ్య లింగాచ్చ" అని సూత్రకారులే నుడివెదరు కదా!

బహుసరణి జుషామ్- నానామార్గములను అనుసరించువారు నానా విధములైన దర్శపూర్ణమాస, జ్యోతిష్టోమాది కర్మానుష్ఠానము చేయువారు కూడ

ప్రాప్యైక్యం చ- సామ్యరూప్యమైన గమ్యము ఒక్కటే అగుట చేత ఒక్కటే స్వర్గరూపమైన ఫలైక్యమగుట

లోకతః వేదతశ్చ ప్రసిద్ధమ్- లోకమునందునూ, వేదమునందునూ కూడ ప్రసిద్ధము.

"సాయుజ్యమన్యే స తు మోక్ష ఉక్తః" అని చెప్పబడుట వలన పరబ్రహ్మతో సాయుజ్యమే మోక్షము అని స్పష్టము. సాలోక్యాదులు ఆ పరమపదమునందు అంతర్గతమైనందున అదే ఫలమును చెప్పుచున్నవి. ఇందు వలన వేర్వేరు మోక్షోపాసనలకు వేర్వేరు ఫలములని చెప్పుటకు కుదరదు. కామ్యాధికారులు ఫలాధిక్యమునకై తమ ఇష్టానుసారముగా కర్మలను చేర్చుకొని ఆచరించ వచ్చును. కాని, పరమాత్మోపాసకులు అట్లు తాము ఉపాసనములను ఒకదానితో మరి యొకటి చేర్చుకొని జరుపుకొన నావశ్యకత లేదు. ఏలననగా, నిరవధికమైన బ్రహ్మప్రాప్తి తాను అనుసరించు ఉపాసన యందే లభ్యమగును. ఇట్టి నిరవధికమైన ఫలము లౌకికకామ్య కర్మానుష్ఠానమున లేదు. అట్టి కామ్యకర్మల ఫలములు అల్పములును, అస్థిరములును అగుట వలన కర్మసముచ్చయమును కామ్యకర్మల యందే చూచెదము, కాని పరబ్రహ్మోపాసనమున కాదు.

"రూప, సంయోగ, చోదన, ఆఖ్యా ఇత్యాది భేదముల కారణముగా పరమాత్మోపాసన

ఏకరూపమైనది కాదు పరస్పర భిన్నములని ప్రతిపాదించబడినది కదా! ఇట్టి కారణభేదము చేత ఉపాసనాఫలమైన మోక్షము కూడ

కారణభేదము వలన కార్యభేదము కల్గునను న్యాయము ప్రకారము పరస్పర భిన్నమైనదని అంగీకరించ వలెను" అని ఇట్లు చెప్పరాదు. ఏలననగా

అన్ని విధములైన బ్రహ్మోపాసనములందునూపరమాత్మతో ఆనందసామ్యమును ఉపాసనకు ఫలమని "భోగ మాత్ర సామ్య లింగాచ్చ" అని సూత్రకారులే నుడివియున్నారు కదా! ఇట్లు గమ్యమొక్కటే అయినందున, ఒకే మార్గమునసనుసరించ వచ్చును కాని వేర్వేరు మార్గములననుసరించ నావశ్యకత లేదు.

ఇంతటితో "వికల్పాధికరణము" ముగిసినది.

## ||యథాశ్రయభావాధికరణము||3-3-26||

## ||సూ.|| అంగేషు యథాశ్రయభావః||3-3-59||

అంగేషు- ఉద్గీథాది కర్మాంగోపాసనల యందు

ఆశ్రయభావః- అంగస్వభావము

యథా- ఎట్టిదియో

(తథా- అట్టిదే ఉపాసనా స్వభావమును)

ఉద్గీథాది కర్మాంగోపాసనల యందు కర్మాంగస్వభావమెట్టిదియో తదుపాసన స్వభావమును అట్టిదియే.

## ||శిష్టేశ్చ||3-3-60||

శిష్టేశ్చ- శాసనమును బట్టియు

ఉద్గీథాంగమునుగా ఉపాసనమును విధించుటను బట్టియును అట్లు తెలియు చున్నది.

## ||సూ.|| సమాహారాత్||3-3-61||

సమాహారాత్- సమాహార నియముండుట వలన

ఉపాసనమునకు సమాహార నియముండుట వలన అట్లు తెలియు చున్నది.

## ||సూ.||గుణసాధారణ్యశ్రుతేశ్చ||3-3-62||

గుణసాధారణ్యశ్రుతేశ్చ- ఉపాసనా విశిష్టమగు ప్రణవమే సర్వత్ర అనువర్తించుట వలన

అంతటను ఉపాసనావిశిష్టమగు ప్రణవమే అనువర్తించుట వలనను సమాహారనియమము ఉన్నట్లు తెలియుచున్నది.

## ||సూ.|| న వా తత్సహభావాశ్రుతేః||3-3-63||

తత్సహభావాశ్రుతేః- అంగత్వమును తెల్పు శ్రుతి లేనందున

న వా- సహభావము లేదు.

అంగత్వమును తెల్పు శ్రుతి లేనందున సహభావముండదు.

## ||సూ.||దర్శనాచ్చ3-3-64||

దర్శనాచ్చ- శ్రుతి యందు నియమము కాన్పడనందున

శ్రుతి యందు ఉద్గాత్రాదులకు ఉపాసనము తెలియవలెనను నియమము చెప్పబడలేదు. కావున సమాహారాది లింగములు సామాన్యములు.

విషయము| సంశయము:

"ఓమిత్యేతదుద్గీథముపాసీత" అని ప్రారంభించి విధింపబడిన ఉద్గీథోపాసనములు ఉద్గీథము వలె యాగముల యందు అంగములుగా గ్రహింపబడ వలసినవియా, లేక "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" (పశువుని కోరిన వాడు పాలు పితికెడు ఇత్తడి పాత్రలో తీసికొని రావలెను) అనినట్టుగా కోరిక ఉండిననే గ్రహింపవలసినవా అను సందేహము ఈ అధికరణమున పరిష్కరించబడుచున్నది.

**పూర్వపక్షము:**

ఉద్గీథోపాసనములు వాటికి ఆశ్రయమైన ఉద్గీథము వలెనే యాగమునకు అంగముగా ఎల్లప్పుడూ గ్రహింపబడ వలసినవే అగును. "ఉద్గీథముపాసీత" అను వాక్యమున దానికి ఫలము ఏదియును చెప్పబడలేదు. కనుక, అది ఉద్గీథము వలెనే యాగమునకు అంగమై యున్నదని స్పష్టమైనపుడు "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" (ఉద్గీథోపాసనముతో చేసినట్లయిన ఆ కర్మ అధికమైన వీర్యత కలది అగును) అని మరి యొక వాక్యమున దానికి ఫలము చెప్పబడుట అర్థవాదమే(స్తుతించుటయే) యగును అని చెప్పుకొన వలసి వచ్చును. "యస్య పర్ణమయీ జుహూర్భవతి న స పాపమ్ శ్లోకం శృణోతి" (ఎవరు స్రుక్కు, స్రువము మున్నగు జుహువులను పర్ణమయమైనదిగా గ్రహించుచున్నారో వారు పాపి అను నిందను వినడు.) అనినప్పుడు "జుహువు పర్ణమయమై ఎల్లప్పుడూ యుండవలెను" అని స్పష్టమైనపుడు "న స పాపం శ్లోకం శృణోతి" అన్న తరువాతి వాక్యమున చెప్పబడిన ఫలము అర్థవాదము వంటిదే. ఇట్లు ఈ ఉద్గీథోపాసనమున యాగఫలము కన్న వేరొక ఫలము చెప్పబడలేదు కనుక ఈ ఉపాసనము తనకు ఆశ్రయమైన

ఉద్గీథము ద్వారా యాగమునకు అంగమై యున్నదని చెప్పుటయే యుక్తము. కనుక, ఇది యాగమున ఎల్లప్పుడునూ గ్రహించదగినదే అగును.

"య ఉద్గీథః స ప్రణవః, యః ప్రణవః స ఉద్గీథః" అను వాక్యమున ఉద్గీథము వలన చెప్పబడు ఉద్గీథావయవమైన ప్రణవము, హోత వలన చెప్పబడు ఋక్కుల చివరనున్న ఓంకారమునూ ఒక్కటే అని ఉద్గాత, హోత అనుసంధించవలెను అని విధించబడినది. 'హోతృషదనాత్ హైవాపి దురుద్గీథమనుసమాహరతి' (ఛాం. 1-5-5) అను వాక్యమున ఈ అనుసంధానమును ఉద్గాత చేయకున్న హోత యొక్క అనుసంధానము చేతనే ఆ లోపమును సమాధానపరచు కొనవలెనని దోషపరిహారము చెప్పబడినది. కనుక, ఉద్గాత ఉద్గీథమును ఎల్లప్పుడూ ఎరిగి యుండవలెనని తెలియుచున్నది. కనుక 'ఉద్గీథోపాసనము ఎల్లప్పుడును యాగమున స్వీకరించబడదగినది' అని స్పష్టమగుచున్నది.

"తేనేయం త్రయీ విద్యా వర్తతే" ఓమిత్యాశ్రావయతి, ఓమితి శంసతి, ఓమిత్యుద్గాయతి"(ఛాం. 1-1-9) అని చెప్పబడుట వలన, ఉపాసింపబడు ఓంకారము వలననే మూడు వేదముల యందునూ విధింపబడిన కర్మలు చేయబడు చున్నవి. కర్మలలో చేయబడు ఆ శ్రావణము, శంసనము, ఉద్గానము అను కర్మలు ఓంకార పురస్సరముగనే యుండుట వలన ఉద్గీథోపాసనము అన్ని కర్మల యందును చేయదగిన అంగమని తెలియుచున్నది. ఈ శ్రుతి వాక్యమున "తేన" అను పదము వలన ఈ ప్రకరణమున చెప్పబడిన ఉపాసనముతోనున్న ప్రణవమే సూచించబడి యుండుట వలన ఉద్గీథోపాసనము అన్ని కర్మల యందునూ అన్వయించునని తెలియుచున్నది. కనుక, ఇట్లు ఉపాసనము ప్రణవసహితముగనే యుండుట వలన ఉద్గీథము వలెనే ఈ ఉపాసనము కూడ యాగముల యందు నియతమైన (చేరి యున్న) అంగమని తెలియుచున్నది.

**సిద్ధాంతము:**

యదేవ విద్యయా కరోతి ...తదేవ వీర్యవత్తరం భవతి"(ఛాం. 1-1-10) అను వాక్యముననుసరించి, ఉద్గీథోపాసనముతో యాగమును చేసిన ఆ కర్మము వీర్యవత్తరమగును" అని చెప్పబడుట వలన, అధిక వీర్యము ఆవశ్యకము కానప్పుడు ఉద్గీథోపాసనము లేకయే కర్మ చేయవచ్చునని తెలియుచున్నది. కనుక, ఉద్గీథము యాగాంగము కాజాలదు.

"ఉద్గీథముపాసీత" (ఛాం.1-1-1)అను వాక్యమున ఈ ఉద్గీథోపాసనమునకు ఫలము చెప్పబడక పోయినను, తరువాత నున్న మంత్రమున ప్రత్యేకముగా ఫలమును చెప్పనందు వలన యాగఫలము కన్న వేరైన ఫలమునకు సాధనముగనే ఈ ఉపాసనము మొదటి వాక్యములో విధింపబడుచున్నది అని తెలియుచున్నది. యాగఫలము కన్న వేరు ఫలమునకు సాధనముగా తెలియబడు ఉద్గీథోపాసనమునకు యాగమున అంగమైన ఉద్గీథమునకు అంగముగా వినియోగపడుట కుదరదు. కనుక, ఈ ఉపాసనము దేనిని గురించి అను ప్రశ్న వచ్చినచో 'దగ్గరనున్న ఉద్గీథము గురించి' అనియే మొదటి మంత్రము వలన తెలియుచున్నది. "యస్య

పర్ణమయీ" అను వాక్యమున ఈ విధముగా వేరు ఫలము చెప్పబడక పోవుట వలన అచ్చట ఫలమును అర్థవాదముగా చెప్పుకొనుట తగినదే. ఇచ్చట "పశుకామస్య" అనినప్పటి వలెనే వీర్యవత్తరమగుట యను ప్రత్యేక ఫలము చెప్పుట వలన కోరిక ఉన్న చోటనే ఉద్గీథోపాసనము గ్రహించదగినది. కనుక, ఉద్గీథోపాసనము యాగమునందు ఎల్లప్పుడూ అంగముగా అన్వయించుట లేదు.

"ఏవం విత్ హవై బ్రహ్మ యజ్ఞం యజమానం సర్వాంశ్చర్త్విజోఽభిరక్షతి". (ఇక్కడ చెప్పబడిన దోష పరిహారమును తెలిసికొనిన బ్రహ్మ, యజ్ఞమును యజమానుడినీ అందరు ఋత్విక్కులనూ రక్షించును) అను వేదవాక్యము బ్రహ్మ అనబడు ఋత్విక్కుకున్న దోషపరిహారజ్ఞానము వలన యజ్ఞము మొదలైనవి రక్షింపబడుచున్నవి అని చెప్పబడినది. ఈ వాక్యము వలన ఉద్గాత మొదలైన వారికి దోషపరిహారజ్ఞానము లేకపోయినను బ్రహ్మకున్న జ్ఞానము వలననే యజ్ఞము రక్షింపబడునని స్పష్టమగుట వలన ఉద్గాత మున్నగు వారి జ్ఞానము యజ్ఞమునకు అంగము కాదని తెలియుచున్నది. ఇచ్చట చెప్పబడు యజ్ఞరక్షణము అనగా యజ్ఞఫలమునకు ఆటంకము లేకుండుటయే. అట్టి రక్షణము ఉద్గీథమును గురించిన జ్ఞానము లేకయే సిద్ధించునని చెప్పుట వలన ఉద్గీథోపాసనము, యాగమునకు నియతమైన అంగము కాదని ఈ వేదవాక్యము వలన స్పష్టమగుచున్నది. కనుక, ఉద్గీథోపాసనమును యాగమున ఎప్పుడును స్వీకరించవలసిన అవసరము లేదని ప్రకటితమగు చున్నది.

"హౌతృషదనాత్" అను వాక్యము వలన ఉద్గీథోపాసనము యాగమున ఎల్లప్పుడూ స్వీకరించదగినది అని తెలియుచున్నదని చెప్పుటయును అయుక్తము. ఉద్గీథోపాసనముతో బాటు వీర్యవత్తరఫలము కొరకు యాగము అనుష్ఠించబడుచున్నదని సంకల్పించి ప్రారంభించబడిన యాగము గురించినది అని అర్థము చేసికొనవలెను."తేనేయం త్రయీ విద్యా వర్తతే" అని ప్రారంభమగు వాక్యము వలన ఉద్గీథోపాసనము అన్ని కర్మల యందును అన్వయించుచున్నదని చెప్పుటయును అయుక్తమే. "ఏవం విత్ హ వై" అని మొదలగు వాక్యము నుండి ఉద్గీథోపాసనము యాగమునకు అంగము కాదని స్పష్టము. కనుక, "హౌతృషదనాత్" అని మొదలగు వాక్యమునకు, "తేనేయం త్రయీ విద్యా" అని మొదలయ్యేడు వాక్యమునకు ఇటులనే అర్థము చెప్పుకొనవలెను. కనుక ఆ వాక్యముల యందు విరోధము లేదు. కనుక ఉద్గీథోపాసనము యాగమునకు అంగము కాదని స్పష్టము. ఉద్గీథోపాసనాదులు ఆ యాగములు నెరవేరుటలో కల్గు ఆటంకములు పోగొట్టి వాటిని శీఘ్రముగా పూర్తి చేయుట ద్వారా అవి బ్రహ్మ ప్రాప్తి సాధనములైన బ్రహ్మవిద్యలకు ఉపకరించు చున్నవి కనుక వాటిని గురించిన విచారము ఈ పాదమున చేయబడినది.

## 388. తత్తద్విద్యాసు తాదృక్ఫలతరతమతాం వారయిత్వా ప్రసంగాత్

## 388. తత్తద్విద్యాసు తాదృక్ఫలతరతమతాం వారయిత్వా ప్రసంగాత్

## ప్రాగుక్తోద్గీథ విద్యాఫలమథ పునరాక్షిప్య గాఢీకరోతి|

# మాభూదుక్తం స్వవాక్యే ఫలమిహ తు న సా పర్ణమయ్యాదినీతిః

# స్పష్టా ఖల్వత్ర విద్యా ఫలకరణతయా వర్తమానోక్తితోపి||

తత్తద్విద్యాసు- సద్విద్య, అక్షరవిద్య, దహరవిద్య మున్నగు అన్ని ఉపాసనములందునూ

తాదృక్ ఫలతరతమతాం- ఒక్కొక్క విద్య యందునూ ధ్యానించు గుణాదుల యందు తారతమ్యముండుట వలన స్వరూప తారతమ్యకారణమున అందువలన లభించు ఫలమునందు తారతమ్యముండుటను

వారయిత్వా- "అవిశిష్ట ఫలత్వాత్" అను సమానమైన ఫలము లభించునని చెప్పబడిన కారణము నివారించి

అథ- దానిపై ఈ అధికరణమున

ప్రసంగాత్- ఫలవిచారప్రసక్తి కారణమున

ప్రాగుక్త ఉద్గీథ విద్యాఫలమ్- తన్నిర్ధారణాధికరణమున మొదట చెప్పబడిన ఉద్గీథోపాసనాఫలమును

పునరాక్షిప్య- మరల ఆక్షేపించి

గాఢీకరోతి- దృఢీకరింపబడును.

స్వవాక్యే ఫలముక్తం మాభూత్- "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్- ఇత్యాది వాక్యముల యందు, ఎట్లో అట్లే ఇచ్చట ఫలమును చెప్పక పోవచ్చును.

ఇహ- ఉద్గీథ విద్యా ప్రకరణమున

వర్తమానోక్తితః అపి- "యస్య పర్ణమయీ జుహూః భవతి న సః పాపం శ్లోకం శృణోతి" అను విధముగా, "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరమ్ భవతి" అను వర్తమాన నిర్దేశము చేతనూ

సా- ఫలమును తెలుపు శ్రుతి లేకున్ననూ

పర్ణమయ్యాది నీతిః న తు- పర్ణమయీ అధికరణమున చెప్పబడిన న్యాయము వర్తించదు. ఏలననగా

అత్రవిద్యా ఫలకరణతయా స్పష్టా ఖలు- ఇచ్చట వాక్యమున "విద్యయా కరోతి" అను తృతీయా విభక్తి వలన విద్యాఫలము కలుగుననునది స్పష్టము. అందువలన పర్ణమయ్యధికరణమున న్యాయము ఇచ్చట అన్వయించదు.

సద్విద్య, అక్షరవిద్య, దహరవిద్య మున్నగు అన్ని ఉపాసనములందునూ, ఒక్కొక్క విద్య యందునూ ధ్యానించు గుణాదుల యందు తారతమ్యముండుట వలన స్వరూప తారతమ్యకారణమున అందువలన లభించు ఫలమునందు తారతమ్యముండుటను

"అవిశిష్ట ఫలత్వాత్" అను సమానమైన ఫలము లభించునని చెప్పబడిన కారణము నివారించి దానిపై ఈ అధికరణమున

ఫలవిచారప్రసక్తి కారణమున తన్నిర్ధారణాధికరణమున మొదట చెప్పబడిన ఉద్గీథోపాసనాఫలమును మరల ఆక్షేపించబడి దృఢీకరింపబడును. "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" ఇత్యాది వాక్యముల యందు, ఎట్లో అట్లే ఇచ్చట ఫలమును చెప్పక పోవచ్చును. ఉద్గీథ విద్యా ప్రకరణమున "యస్య పర్ణమయీ జుహూః భవతి న సః పాపం శ్లోకం శృణోతి" అను విధముగా, "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరమ్ భవతి" అను వర్తమాన నిర్దేశము చేత కూడ ఫలమును తెలుపు శ్రుతి లేకున్ననూ "పర్ణమయీ అధికరణమున" చెప్పబడిన న్యాయము వర్తించదు. ఏలననగా ఇచ్చట వాక్యమున "విద్యయా కరోతి" అను తృతీయా విభక్తి వలన విద్యాఫలము కలుగుననునది స్పష్టము. అందువలన పర్ణమయ్యధికరణమున న్యాయము ఇచ్చట అన్వయించదు.

అనగా, ఉద్గీథాద్యుపాసనములను, యాగములలో ఉద్గీథాదుల వలె తప్పక అనుష్ఠించబడవలెనను నియమము లేదు. "ఉద్గీథముపాసీత" అనునప్పుడు, ఫలాంతరసాధనత్వము చెప్పబడలేదు. అయినను, తరువాత క్రతువు యొక్క వీర్యవత్తరరూపా ప్రతిబంధరూప ఫలసాధనభావము చెప్పబడుచున్నది. కనుక, యాగఫలమైన స్వర్గము కన్న వేరైన ఫలమునకు సాధనముగా చెప్పబడిన ఉపాసనమునకు క్రత్వంగభూతోద్గీథమునకు అంగముగా చెప్పుట, ఉపపన్నము కానేరదు. దేనిని ఉపాసనము చేయవలెనను అపేక్ష విషయమున, సన్నిహితమైన ఉద్గీథము ఆశ్రయమాత్రమగు చున్నది. ఉద్గీథము క్రతువునకు అంగమగుచున్నది.

ఉద్గీథోపాసన విషయమున, "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా తదేవ వీర్యవత్తరం భవతి" అను చోట "విద్యయా" అని తృతీయా విభక్తి యున్నందున, విద్యకు ఫలసాధనము విలంబము లేకనే అని తెలియు చున్నది. అది క్రియారూపమైనందున సాక్షాత్తుగా ఫలసాధనమగుచున్నది.

"యస్య పర్ణమయీ జుహూర్భవతి" అను వాక్యమున, ఫలము "నసపాయం శ్లోకం శృణోతి" అను వేరొక వాక్యమున ఫలము చెప్పబడుట వలన, దానిని గురించిన జ్ఞానము ఆలస్యముగా వచ్చుచున్నది. తృతీయా విభక్తి లేనందున పర్ణము సాధనమని విలంబముగనే తెలియునట్లున్నది. కనుక పర్ణత క్రత్వర్థమగుచున్నది. "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" (పశువును కోరువాడు పాలు పితుకు ఇత్తడి పాత్రతో నీటిని తీసికొని రావలెను) అను వాక్యమున పశుకామః అను ఫలము అదే వాక్యమున నున్నందున దాని యొక్క ఫలప్రతీతి ఆలస్యము లేకనే కల్గుచున్నది. గోదోహనము క్రియారూపము కానందున అది ఫలసాధనము కానేరదు. ఇచ్చట యాగఫలము కన్న వేరు ఫలసాధనమగుటచే గోదోహనము పురుషార్థమగు చున్నది.

ఇట్లు "పర్ణమయ్యధికరణమున న్యాయము ప్రకృతమున వర్తించదు" అను విషయము ఈ శ్లోకమున ప్రస్తావించబడినది.

### 389. తాదర్థ్యమ్ నాత్ర కర్మశ్రుతిరవగమయేదాశ్ర యాలంబమాత్రాత్

**389. తాదర్థ్యమ్ నాత్ర కర్మశ్రుతిరవగమయేదాశ్ర యాలంబమాత్రాత్**

**విద్యాహానౌ చ యుక్తం ప్రతివిధివచనమ్ తత్ఫలార్థిప్రసంగే|**

**తారే సోపాసనేऽస్తు స్తవన మనుగమాత్ తావతా సాతు నాంగమ్**

**ప్రాక్ వక్తవ్యస్య హిత్వా వచ ఇదముపరి స్థాపనీయప్రసక్త్యై||**

అత్ర- ఈ ఉద్గీథోపాసనా ప్రకరణమున

ఆశ్రయాలంబమాత్రాత్- ఉపాసనాశ్రయమై యుండుటకు అపేక్షను కల్గియుండుట వలన

కర్మశ్రుతిః- "ఉద్గీథముపాసీత" అను ఉద్గీథపదానంతరము వచ్చు కర్మత్వమును తెలుపు ద్వితీయా విభక్తిలో శ్రుతి

తాదర్థ్యమ్- అంగముగా యుండుటను

న అవగమయేత్- తెలుపదు. ఏలనన ఆశ్రయము మాత్రము  పొందుటచే నచట సరిపోవును.

విద్యా హానౌ- ఉపాసనానుష్ఠానము లేకున్నపుడు

ప్రతివిధివచనం చ- హౌతృవదనాద్వైవాపి దురుద్గీథం అనుసమాహరతి" అని వేదనారహితమై, దుష్టమైన ఉద్గీథమును హోమము చేయు ఉద్గీథ ప్రణవైక్య జ్ఞానముచే సరిచేయునను విధివచనము కూడ

తత్ఫలార్థి ప్రసంగే యుక్తమ్- ఉద్గీథోపాసనకు ఫలమైన వీర్యవత్తరత్వమును అపేక్షించు వారికి అవశ్య కర్తవ్యమగుట చేత యుక్తమే

అగును.

సోపాసనే తారే అనుగమాత్ స్తవనమస్తు- "తేన ఇయం త్రయీ విద్యావర్తతే" అను వాక్యమున "తేన" అను పదముచే ఉపాసనాసహితమైన ప్రణవమును నిర్దేశించి స్తుతించుట యథేష్టముగా కావచ్చును.

తావతా- దాని వలన

సా తు- ఆ ఉపాసనమును

అంగం న- అంగముగా సిద్ధించదు.

ప్రాక్- "తన్నిర్ధారణానియమః" అను అధికరణమునందు

వక్తవ్యస్య- ఇచ్చట చెప్ప వలసిన అన్ని విషయములను

హిత్వా- విడచుట

ఇదం వచః- ఈ అధికరణమున ఈ వచనము

ఉపరి- అంగపాదమున

స్థాపనీయ ప్రసక్త్యేః- స్థాపించవలసిన బ్రహ్మవిద్యాంగ ప్రసక్తికే అగును

ఈ అధికరణమున, "ఉద్గీథోపాసనమును యజ్ఞముల యందు నియమముతో అనుష్ఠించవలెను. ఈ ఉపాసనములు ఉద్గీథము వలెనే యజ్ఞమునకు అంగముగా నుండును. ఉపాసనమునకు హాని అయినపుడు అది దానిని సరి చేయును" అని చెప్పబడుట చేత "ఉద్గీథమును ఎట్లో అట్లే ఉపాసించవలెను" అనునది పూర్వపక్షము. సిద్ధాంతమున అట్లు "నియమముతో అనుష్ఠించ నావశ్యకత లేదు" అను విషయము సాధించబడినది. ఆశ్రయభావము తప్ప ఉపాసనము యజ్ఞమునకు అంగముగా చెప్పబడుటలేదు. 'ఉద్గీథము యాగమునకు అంగముగా నున్నది' అని చెప్పబడక పోవుట వలన, 'ఉద్గీథోపాసనము ఎప్పుడూ యాగమునకు అంగముగా నున్నది' అని చెప్పుట కుదరదు. ఇట్లు, ఈ ఉద్గీథోపాసనాదులు ఆ యాగములు నెరవేరుటకు కల ఆటంకములు పోగొట్టి, వాటిని శీఘ్రముగా పూర్తి చేయుట ద్వారా బ్రహ్మప్రాప్తి సాధనములైన బ్రహ్మవిద్యలకు ఉపకరించుచున్నవి కనుక, తద్విచారము ఈ పాదమున చేయబడినది.

ఇంతటితో "యథాశ్రయ భావాధికరణము" ముగిసినది.

## 390. విద్యైక్యోద్గీథవిద్యా ద్వితయ విభజనప్రాణ విద్యైక భావాః

**390. విద్యైక్యోద్గీథవిద్యా ద్వితయ విభజనప్రాణ విద్యైక భావాః**

**సర్వాస్వానందతాదేః గుణివదనుగతిః ప్రాణవాసస్త్వదృష్టిః|**

**శాండిల్యైక్యం విభజ్య స్థితిరహరహమోః సంభృతేః స్థానసీమా**

**పుం విద్యాయా విభేదోధ్యయన నియతతా శం న ఇత్యాది కానామ్||**

విద్యైక్య- "దహరవిద్య వైశ్వానర విద్యాదులు" అనేక శాఖల యందు శ్రుతమైననూ, సంయోగ, రూప, చోదన, ఆఖ్యా విశేషములచే అవి ఒక్కటే అనియూ,(ఇది సర్వవేదాంత ప్రత్యయాధికరణ విషయము),

ఉద్గీథ విద్యాద్వితయ విభజనమ్- ఛాందోగ్య, వాజసనేయకములందు పఠితమైన ఉద్గీథవిద్యల యందు విభాగమును అనగా ఆ విద్యలు వేర్వేరనియూ(ఇది అన్యథాత్వాధికరణ విషయము),

ప్రాణవిద్యైక భావాః- ఛాందోగ్య, వాజసనేయక, కౌషీతకీ ఉపనిషత్తులందు పఠితమైన ప్రాణవిద్య ఒక్కటే అనునదియూ,(ఇది "సర్వాభేదాధికరణ" విషయము),

సర్వాస్వానందతాదేః గుణివదనుగతిః- అన్ని బ్రహ్మవిద్యల యందు ఆనందత్వాది స్వరూప, నిరూపక ధర్మములను అన్ని ఉపాసనములందును చేర్చుకొన వలెననియూ, (ఇది "ఆనందాద్యధికరణ" విషయము),

ప్రాణవాసస్త్వదృష్టిః- ఆచమనము చేయు జలమునందు ప్రాణమునకు వస్త్రమును ఇచ్చు ఆలోచనను అనుసంధానము చేయవలెననియూ(ఇది "కార్యాఖ్యానాధికరణ" విషయము)

శాండిల్యైక్యమ్- వాజసనేయక, అగ్నిరహస్య, బృహదారణ్యకములలో ఆమ్నాతమైన శాండిల్య విద్య ఒక్కటే అనియూ(ఇది "సమానాధికరణ" విషయము)

అహరహమో విభజ్య స్థితిః- బృహదారణ్యకమున పఠితమైన అక్షి, ఆదిత్య మండలముల యందున్న పురుషుని ఉపాసనముల యందు స్థానభేదము వలన ఉపాసనము వేర్వేరగుననియూ(ఇది "సంబంధాధికరణ" విషయము)

సంభృతేః స్థాన సీమా- "బ్రహ్మ జ్యేష్ఠా వీర్యా సంభృతాని" ఇత్యాది వాక్యముల చెప్పబడిన గుణముల అనుసంధానమును, వానికి ఉచితమైన స్థానమున వ్యవస్థితము చేయవలెననుటయును(ఇది "సంభృత్యధికరణ" విషయము)

పుం విద్యాయాః విభేదః- ఛాందోగ్యమునను, తైత్తిరీయ నారాయణవల్లి యందును పఠితమైన పురుష విద్యలకు పరస్పరభేదము కలదనుటయూ(ఇది "పురుష విద్యాధికరణ" విషయము)

శం న ఇత్యాదికానామ్ అధ్యయన నియతతా- "శం నో మిత్రః" ఇత్యాది మంత్రములు బ్రహ్మవిద్యకు అంగము కానక్కర లేదనుటయూ(ఇది "వేదాధ్యధికరణ" విషయము) ఈ పాదమున మొదటి పది అధికరణములందును ప్రతిపాదించబడినవి.

"దహరవిద్య వైశ్వానర విద్యాదులు" అనేక శాఖల యందు శ్రుతమైననూ, సంయోగ, రూప, చోదన, ఆఖ్యా విశేషములచే అవి ఒక్కటే అనియూ,(ఇది సర్వవేదాంత ప్రత్యయాధికరణ విషయము), ఛాందోగ్య, వాజసనేయకములందు పఠితమైన ఉద్గీథవిద్యల యందు విభాగమును అనగా ఆ విద్యలు వేర్వేరనియూ(ఇది అన్యథాత్వాధికరణ విషయము), ఛాందోగ్య, వాజసనేయక, కౌషీతకీ ఉపనిషత్తులందు పఠితమైన ప్రాణవిద్య ఒక్కటే అనునదియూ,(ఇది "సర్వాభేదాధికరణ" విషయము), అన్ని బ్రహ్మవిద్యల యందు ఆనందత్వాది స్వరూప, నిరూపక ధర్మములను అన్ని ఉపాసనములందును చేర్చుకొన వలెననియూ, (ఇది "ఆనందాద్యధికరణ" విషయము), ఆచమనము చేయు జలమునందు ప్రాణమునకు వస్త్రమును ఇచ్చు ఆలోచనను అనుసంధానము చేయవలెననియూ(ఇది "కార్యాఖ్యానాధికరణ" విషయము) వాజసనేయక, అగ్నిరహస్య,

బృహదారణ్యకములలో ఆమ్నాతమైన శాండిల్య విద్య ఒక్కటే అనియూ(ఇది "సమానాధికరణ" విషయము)

బృహదారణ్యకమున పఠితమైన అక్షి, ఆదిత్య మండలముల యందున్న పురుషుని ఉపాసనముల యందు స్థానభేదము వలన ఉపాసనము వేర్వేరగుననియూ(ఇది "సంబంధాధికరణ" విషయము)

"బ్రహ్మ జ్యేష్ఠా వీర్యా సంభృతాని" ఇత్యాది వాక్యముల చెప్పబడిన గుణముల అనుసంధానమును, వానికి ఉచితమైన స్థానమున వ్యవస్థితము చేయవలెననుటయును(ఇది "సంభృత్యధికరణ" విషయము) ఛాందోగ్యమునను, తైత్తిరీయ నారాయణవల్లి యందును పఠితమైన పురుష విద్యలకు పరస్పరభేదము కలదనుటయూ(ఇది "పురుష విద్యాధికరణ" విషయము)

"శం నో మిత్రః" ఇత్యాది మంత్రములు బ్రహ్మవిద్యకు అంగము కానక్కర లేదనుటయూ(ఇది "వేదాధ్యధికరణ" విషయము) ఈ పాదమున మొదటి పది అధికరణములందును ప్రతిపాదించబడినవి.

ఇట్లు ఈ తృతీయాధ్యాయ, తృతీయపాదమున మొదటి పది అధికరణముల యందలి విషయము సంగ్రహముగా ఈ శ్లోకమున ఉట్టంకించబడినది.

### 391. హానాదన్యోన్యయోగః తదుచిత సమయో దేవయానాది సామ్యమ్

## 391. హానాదన్యోన్యయోగః తదుచిత సమయో దేవయానాది సామ్యమ్

## సర్వత్రాస్థూలతాది వ్యతిహరణమథానేక శిష్యశ్రుతానామ్|

## దహ్రోపాస్త్యేకభావో గుణఫలవిధిరుద్గీథ మాశ్రిత్య దృష్టౌ

## గుణ్యావృత్తిః గుణార్థం నిఖిలపరతరోపాస్తి వేద్యావసాయః||

హానాదేః అన్యోన్యయోగః- "అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం", " తత్సుకృత దుష్కృతే విధూనుతే", "సుహృదః సాధుకృత్యామ్ ద్విషంతః పాపకృత్యామ్" ఇత్యాది సుకృత, దుష్కృతముల నాశనమును, అవి సుహృదులకును, శత్రువులకును చేరు విషయమును తెలుపు శ్రుతుల యందు పరస్పర సంబంధమును (ఇది "హాన్యధికరణము"న విషయము),

తదుచిత సమయః- సుకృత, దుష్కృతములను వదలివేయ దగిన దేహ విశ్లేష కాలమును(ఇది "సాంపరాయాధికరణము"న విషయము),

దేవయానాది సామ్యమ్- అర్చిరాది అందరు బ్రహ్మోపాసకులకు సాధారణమైనది అనునదియు(ఇది "అనియమాధికరణము"న విషయము),

అస్థూలతాది సర్వత్ర- అస్థూలము, అనణుత్వము మొదలైన విలక్షణమైన గుణములను అన్ని బ్రహ్మోపాసనములందును అ నుసంధించవలెననునదియూ (ఇది "అక్షరధ్యధికరణము'న విషయము),

అనేక శిష్య శ్రుతానామ్ వ్యతిహరణమ్- కహోళ, ఉశస్థులనెడు శిష్యుల ప్రశ్నలకు సమాధానముగా బ్రహ్మ సంబంధితమైన ప్రాణనాది వ్యాపార కర్తృత్వము ఆశనాయాది అతీతమైన స్వరూపమును సర్వాంతరత్వ పర్యంతమైన గుణములను చేర్చుకొని అనుసంధించవలెననునదియును(ఇది "అంతరత్వాధికరణము"న విషయము),

దహ్రోపాస్యైక భావః- ఛాందోగ్య, వాజసనేయముల యందు పఠితమైన దహ్రోపాసనము ఏకరూపమగుట వలన ఒకే బ్రహ్మ విద్య యనుటయును(ఇది "కామాద్యధికరణము" న విషయము),

దృష్టౌ గుణఫల విధిః- ఉద్గీథాశ్రయోపాసన యందు "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" మొదలైనట్టి గుణఫలార్థ విధియునూ (ఇది "తన్నిర్ధారణా నియమాధికరణ" విషయము),

గుణార్థం గుణ్యావృత్తిః- అ పహత పాప్మత్వాది గుణముల అనుసంధానమునకు ఆయా గుణములు దహరాకాశమును మరల, మరల చేయు అనుసంధాన ఆవృత్తిని(ఇది "ప్రదానాధికరణ" విషయము),

నిఖిల పరతరోపాస్తి వేద్యావసాయః- సమస్తమైన బ్రహ్మవిద్యల అనుసంధానములందు "నారాయణత్వేన" అనగా సమస్త బ్రహ్మ విద్యల యందును ఉపాసింపబడునది నారాయణుడను పరబ్రహ్మమే కనుక ఆయననే ఉపాసనము చేయవలెననునదియును(ఇది "లింగ భూయస్త్వాధికరణ" విషయము),

ఈ విధముగా తరువాత తొమ్మిది అధికరణముల విషయము సంగ్రహముగా ఈ శ్లోకమున ప్రస్తావించబడినది.

"అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం", " తత్సుకృత దుష్కృతే విధూనుతే", "సుహృదః సాధుకృత్యామ్ ద్విషంతః పాపకృత్యామ్" ఇత్యాది సుకృత, దుష్కృతముల నాశనమును, అవి సుహృదులకును, శత్రువులకును చేరు విషయమును తెలుపు శ్రుతుల యందు పరస్పర సంబంధమును (ఇది "హాన్యధికరణము"న విషయము),

సుకృత, దుష్కృతములను వదలివేయ దగిన దేహ విశ్లేష కాలమును(ఇది "సాంపరాయాధికరణము"న విషయము), అర్చిరాది అందరు బ్రహ్మోపాసకులకు సాధారణమైనది అనునదియు(ఇది "అనియమాధికరణము"న విషయము), అస్థూలము, అనణుత్వము మొదలైన విలక్షణమైన గుణములను అన్ని బ్రహ్మోపాసనములందును అ నుసంధించవలెననునదియూ (ఇది "అక్షరధ్యధికరణము'న విషయము),

కహోళ, ఉశస్థులనెడు శిష్యుల ప్రశ్నలకు సమాధానముగా బ్రహ్మ సంబంధితమైన ప్రాణనాది వ్యాపార కర్తృత్వము ఆశనాయాది అతీతమైన స్వరూపమును సర్వాంతరత్వ పర్యంతమైన గుణములను చేర్చుకొని అనుసంధించవలెననునదియును(ఇది "అంతరత్వాధికరణము"న విషయము), ఛాందోగ్య, వాజసనేయముల యందు పఠితమైన దహ్రోపాసనము ఏకరూపమగుట

వలన ఒకే బ్రహ్మ విద్య యనుటయును(ఇది "కామాద్యధికరణము" న విషయము), ఉద్గీథాశ్రయోపాసన యందు "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" మొదలైనట్టి గుణఫలార్థ విధియునూ (ఇది "తన్నిర్ధారణా నియమాధికరణ" విషయము),

అపహత పాప్మత్వాది గుణముల అనుసంధానమునకు ఆయా గుణములు దహరాకాశమును మరల, మరల చేయు అనుసంధాన ఆవృత్తిని(ఇది "ప్రదానాధికరణ" విషయము),

సమస్తమైన బ్రహ్మవిద్యల అనుసంధానములందు "నారాయణత్వేన" అనగా సమస్త బ్రహ్మ విద్యల యందును ఉపాసింపబడునది నారాయణుడను పరబ్రహ్మమే కనుక ఆయననే ఉపాసనము చేయవలెననునదియును(ఇది "లింగ భూయస్త్వాధికరణ" విషయము),

ఈ విధముగా ఈ పాదమున తరువాత తొమ్మిది అధికరణముల విషయము సంగ్రహముగా ఈ శ్లోకమున ప్రస్తావించబడినది.

### 392. విద్యారూపా మనశ్చిత్ ప్రభృతయ ఉచితా జ్ఞానరూపక్రతుస్థాః

**392. విద్యారూపా మనశ్చిత్ ప్రభృతయ ఉచితా జ్ఞానరూపక్రతుస్థాః**

**క్షేత్రీ శుద్ధోనుచింత్యః క్రతుగుణసకలోద్గీథపూర్వేషు దృష్టిః|**

**సామస్త్యేనైవ వైశ్వానర భజనమథానేకవిద్యోపపత్తిః**

**మోక్షార్థానాం వికల్పః పునరనియతిరుద్గీథదృష్టేరిహోచే||**

విద్యారూపా మనశ్చిత్ ప్రభృతయః జ్ఞానరూప క్రతుస్థా ఉచితా- "మనశ్చిదః" ఇత్యాది బుద్ధి కల్పనారూపమైన వాక్చిదగ్ని మున్నగునవి విద్యారూపమైన క్రతువులకు అంగభూతమైనదనుట ఉచితము అను అర్థమును (ఇది "పూర్వ వికల్పాధికరణ" విషయము),

క్షేత్రీ శుద్ధోనుచింత్యః- జీవాత్మను అహంగ్రహోపాసన యందు అపహతపాప్మత్వాదుల వలన కూడి యున్న శుద్ధరూపమున అనుసంధానము చేయవలెననుటయు(ఇది "శరీరేభావాధికరణ" విషయము)

క్రతుగుణ సకలోద్గీథ పూర్వేషు దృష్టిః- యజ్ఞాంగభూతమైన సమస్త ఉద్గీథాదులను ఉపాసన చేయవలెనను విధియును(ఇది "అంగావబద్ధాధికరణ" విషయము)

వైశ్వానర భజనం సామస్త్యేనైవ- వైశ్వానరోపాసన యందు సర్వావయవ విశిష్టుడై యుండు అనగా పూర్ణవైశ్వానరునే ఉపాసించ వలెననునదియును(ఇది "భూమజ్యాయస్త్వాధికరణ" విషయము)

అనేక విద్యోపపత్తిః- బ్రహ్మోపాసనా ప్రకారములు అనేకములను విషయమును(ఇది "శబ్దాది భేదాధికరణ*విషయము),

మోక్షార్థానామ్ వికల్పః- మోక్షఫలమును అపేక్షించు వారికి ఈ బ్రహ్మ విద్యల యందు ఏదియో ఒకదానిని అనుష్ఠించిన సరిపోవునను విషయమును(ఇది "వికల్పాధికరణ" విషయము)

పునః- ఇంకను

ఉద్గీథదృష్టేః అనియతిః- ఉద్గీథోపాసన యొక్క అనియతత్వము అనగా యాగమున అంగముగా అన్వయించకుండుటను(ఇది "యథాశ్రయ భావాధికరణ" విషయము),

ఇహ- ఈ పాదమునందు క్రమముగా

ఊచే- ఈ ఏడు అధికరణముల యందును నిరూపించబడినవి. ఇట్లు 390, 391, 392 సంఖ్యల మూడు శ్లోకములలో ఈ పాదము నందలి 26 అధికరణముల విషయములును సంగ్రహముగా ప్రస్తావించబడినవి.

"మనశ్చిదః" ఇత్యాది బుద్ధి కల్పనారూపమైన వాక్చిదగ్ని మున్నగునవి విద్యారూపమైన క్రతువులకు అంగభూతమైనదనుట ఉచితము అను అర్థమును (ఇది "పూర్వ వికల్పాధికరణ" విషయము), జీవాత్మను అహంగ్రహోపాసన యందు అపహతపాప్మత్వాదుల వలన కూడి యున్న శుద్ధరూపమున అనుసంధానము చేయవలెననుటయు(ఇది "శరీరేభావాధికరణ" విషయము),

యజ్ఞాంగభూతమైన సమస్త ఉద్గీథాదులను ఉపాసన చేయవలెనను విధియును(ఇది "అంగావబద్ధాధికరణ" విషయము) వైశ్వానరోపాసన యందు సర్వావయవ విశిష్టుడై యుండు అనగా పూర్ణవైశ్వానరునే ఉపాసించ వలెనననదియును(ఇది "భూమజ్యాయస్త్వాధికరణ" విషయము)

బ్రహ్మోపాసనా ప్రకారములు అనేకములను విషయమును(ఇది "శబ్దాది భేదాధికరణ*విషయము), మోక్షఫలమును అపేక్షించు వారికి ఈ బ్రహ్మ విద్యల యందు ఏదియో ఒకదానిని అనుష్ఠించిన సరిపోవునను విషయమును(ఇది " వికల్పాధికరణ" విషయము) ఇంకను, ఉద్గీథోపాసన యొక్క అనియతత్వము అనగా యాగమున అంగముగా అన్వయించకుండుటను(ఇది "యథాశ్రయ భావాధికరణ" విషయము), ఈ పాదమునందు క్రమముగా ఈ ఏడు అధికరణముల యందును నిరూపించబడినవి. ఇట్లు 390, 391, 392 సంఖ్యల మూడు శ్లోకములలో ఈ పాదము నందలి 26 అధికరణముల విషయములును సంగ్రహముగా ప్రస్తావించబడినవి.

ఇంతటితో తృతీయాధ్యాయము- తృతీయపాదము ముగిసినది.

# తృతీయాధ్యాయము చతుర్థపాదము (అంగపాదము)

## పురుషార్థాధికరణము

ఈ శారీరక శాస్త్రపు మొదటి రెండు అధ్యాయముల యందు బ్రహ్మమే జగత్కారణము అని నిస్సందేహముగా నిరూపించబడినది. ఇక, తృతీయాధ్యాయములో ఆ బ్రహ్మమును పొందుటకు సాధనమైన విద్యారూపమైన ఉపాసనము విచారించబడుచున్నది.

ఇందు, వెనుకటి తృతీయపాదమున, బ్రహ్మ విద్యా విచారమున, ఆయా శాఖల యందు చెప్పబడిన బ్రహ్మవిద్యల విషయమై, అవి ఒక్కటే కనుక, ఒక శాఖలోనున్న బ్రహ్మ గుణములు వేరొక శాఖలో కూడ చేర్చుకొన బడవలసినవనియో, వేరు కనుక అవి చేర్చుకొన తగినవి కాదనియో విచారించబడి నిర్ణయించవబడినది. ఈ నాల్గవ పాదమైన అంగపాదమున, ఆ బ్రహ్మవిద్య వలన పురుషార్థము లభించునా లేక తద్విద్యాంగమైన కర్మచే ఫలము లభించునా ఇత్యాది విషయములు చర్చింప బడుచున్నవి. వైరాగ్యపాదమునందు మోక్షము కాని ఫలమును అపేక్షించి చేయు కర్మలు త్యాజ్యములని చెప్పబడినది. అట్టి కోరిక లేక చేయబడు కర్మలు బ్రహ్మ విద్యకు అంగములను విషయము ఈ పాదమున చర్చించ బడుచున్నది.

## 393. కర్మప్రాక్ చింతయిత్వా ననుపరమమథ బ్రహ్మ జిజ్ఞాస్యముక్తమ్

**393. కర్మప్రాక్ చింతయిత్వా ననుపరమమథ బ్రహ్మ జిజ్ఞాస్యముక్తమ్**

**పాదే విద్యాంగతోక్తిః పునరిహ వితథానేకధా త్యాజ్యతోక్తేః|**

**మైవం కర్మైవ తత్తద్గుణయుత వినియుక్త్యన్యభావేన భిన్నమ్**

**విద్యానిష్పత్తిహేతుః కిమపి చ సుకృతం స్యాన్నివృత్త్యేక సంజ్ఞమ్||**

ప్రాక్- ముందుగా కర్మకాండ యందు

కర్మ- అగ్ని హోత్రము మొదలైన సమస్త కర్మలనూ

చింతయిత్వా నను- ప్రమాణ పురస్సరముగా పూర్వపక్ష నిరాసపూర్వకముగా ఆలోచించబడి

అథ- అనంతరము

పరమమ్- సర్వశ్రేష్ఠమైన

బ్రహ్మ- స్వరూపముననూ, గుణముననూ గొప్పదై నిఖిల జగదేక కారణమైన బ్రహ్మవస్తువు

జిజ్ఞాస్యముక్తమ్- ఆలోచించి నిర్ధారించ వలెను అని ప్రతిపాదించ బడినది.

ఇహ పాదే- ఈ పురుషార్థ పాదమున

పునః విద్యాంగతోక్తిః- ఆ కర్మములు ఉపాసనమునకు అంగమను వచనము

అనేకధా త్యాజ్యతోక్తేః- "న కర్మణా న ప్రజయా" , "ప్లవాహ్యేతే అదృఢా యజ్ఞరూపా" ఇత్యాది అనేక విధముల త్యాజ్యమని చెప్పుట

వితథా- వ్యర్థమును, విరుద్ధమునూ అగును.

మైవమ్- అని ఇట్లు సందేహించుట అయుక్తము.

కర్మైవ- పూర్వ కాండమున విచారము చేయబడినదియూ, ఫల తారతమ్యములకు కారణమైనదియూ అయిన కర్మయే

తత్తద్గుణయుత వినియుక్త్యస్య భావేన భిన్నమ్- ఫలత్యాగ, సంగత్యాగ, కర్తృత్వ త్యాగ పూర్వకముగా చేయు కామ్యకర్మము కూడ వినియోగమున భిన్నముగ

విద్య నివృత్తి హేతుః- ఉపాసన సిద్ధించుటకు విరోధి అయిన రజస్తమో గుణముల నిరసించి సత్త్వ వృద్ధి యగునట్లు చేసి, తన్మూలకముగా ఉపాసనా నిష్పత్తికి సాధనమగును.

నివృత్త్యేక సంజ్ఞమ్- నివృత్తి కర్మమను నామమునే పొంది

కిమపి చ సుకృతం స్యాత్- అమోఘమైన సుకృతమే యగును. అందువలన, వినియోగ పృథక్త్వన్యాయముచే కర్మానుష్ఠానము ఫల, సంగ, కర్తృత్వత్యాగపూర్వకముగా చేసినపుడు విద్యోత్పత్తికి కారణమై సుసంగతమే యగును. దీనిని, తెల్పుటకు ఇచ్చట ఈ విషయము ప్రస్తావించబడినది.

ముందుగా కర్మకాండ యందు

అగ్నిహోత్రము మొదలైన సమస్త కర్మలనూ ప్రమాణ పురస్సరముగా పూర్వపక్ష నిరాసపూర్వకముగా ఆలోచించబడి అనంతరము

సర్వశ్రేష్ఠమైన స్వరూపముననూ, గుణముననూ గొప్పదై నిఖిల జగదేక కారణమైన బ్రహ్మవస్తువు ఆలోచించి నిర్ధారించ వలెను అని ప్రతిపాదించ బడినది. ఈ పురుషార్థ పాదమున

ఆ కర్మలు ఉపాసనమునకు అంగమను వచనము

"న కర్మణా న ప్రజయా" , "ప్లవాహ్యేతే అదృఢా యజ్ఞరూపా" ఇత్యాది అనేక విధముల త్యాజ్యమని చెప్పబడుట వలన

వ్యర్థమును, విరుద్ధమునూ అగును.

అని ఇట్లు సందేహించుట అయుక్తము.

పూర్వ కాండమున విచారము చేయబడినదియూ, ఫల తారతమ్యములకు కారణమైనదియూ అయిన కర్మయు, ఫలత్యాగ, సంగత్యాగ, కర్తృత్వ త్యాగ పూర్వకముగా చేయు కామ్యకర్మము కూడ

వినియోగమున భిన్నముగ ఉపాసన సిద్ధించుటకు విరోధి అయిన రజస్తమో గుణముల నిరసించి సత్త్వ వృద్ధి యగునట్లు చేసి, తన్మూలకముగా ఉపాసనా నిష్పత్తికి సాధనమగును.

నివృత్తి కర్మమను నామమును పొంది అమోఘమైన సుకృతమే యగును. అందువలన, వినియోగ పృథక్త్వన్యాయముచే కర్మానుష్ఠానము ఫల, సంగ, కర్తృత్వత్యాగపూర్వకముగా చేసినపుడు విద్యోత్పత్తికి కారణమై సుసంగతమే యగును. దీనిని, తెల్పుటకు ఇచ్చట ఈ విషయము ప్రస్తావించబడుచున్నది.

అనగా, ఫల, సంగ, కర్తృత్వ రహితమైన అట్టి విహిత కర్మానుష్ఠానము నేరుగా పురుషార్థసాధనము కాకున్నను, పురుషార్థప్రాప్తి విషయమున, రజ,స్తమో గుణ వినాశమునకు, సత్త్వగుణ వికాసమునకును ఇత్యాదులకు హేతువై, తన్మార్గమున ఉపకారకమగును.

ఇక, పాఠక సౌలభ్యమునకై, ఈ అధికరణమున సూత్రములు, వాటి సంగ్రహార్థములు, దిగువ నీయబడినవి. ఇందు, మొదటి సూత్రము సిద్ధాంత సూత్రము. తదనంతరము 6 సూత్రములలో పూర్వపక్షము ప్రస్తావించబడి, తరువాత 10 సూత్రములలో సిద్ధంతము ప్రతిపాదించబడుచున్నది. అనంతరము మరల, పూర్వపక్ష సూత్రము, పిదప 2 సిద్ధాంత సూత్రములును ఈయబడినవి. ఇట్లు, ఈ అధికరణమున, మొత్తము 20 సూత్రములు కలవు. వాటిని ప్రథమమున సంగ్రహముగా తెలిసికొను ప్రయత్నము చేయుదము.

## ||సూ.|| పురుషార్థోऽతశ్శబ్దాదితి బాదరాయణః||3-4-1||

అతః- (వెనుకటి పాదమున విచారించబడిన) బ్రహ్మ విద్యల వలన

పురుషార్థః- మోక్షఫలము (సిద్ధ్యతీతి- సిద్ధించునని)

బాదరాయణః- బాదరాయణులు

(మన్యతే- తలచుచున్నారు, ఏలనన)

శబ్దాత్- శ్రుతి యందు అట్లు చెప్పబడి యండుట వలన

ఇది సిద్ధాంత సూత్రము.

బ్రహ్మ విద్యల వలన మోక్షము సిద్ధించునని శ్రీ బాదరాయణులు తలచుచున్నారు. శ్రుతులును అట్లే చెప్పుచున్నవి.

## ||సూ.||శేషత్వాత్పురుషార్థవాదో యథాన్యేష్వితి జైమినిః||3-4-2||

శేషత్వాత్- విద్య కర్మాంగమగుటచే

పురుషార్థవాదః- పరమార్థమగు మోక్షమును ఇచ్చుననుట

అన్యేషు యథా- ద్రవ్య సంస్కారాదుల యందు వలె

(అర్థవాదః- గౌణము)

ఇతి- అని

జైమినిః- జైమిని మహర్షి

(మన్యతే- తలచుచున్నారు.)

ఇది పూర్వపక్ష సూత్రము. ఇందు, వెనుక సూత్రమున చెప్పబడిన బాదరాయణుల అభిప్రాయమునకు భిన్నమైన, జైమిని మహర్షి అభిప్రాయము తెలియ జేయబడుచున్నది.

విద్య కర్మాంగమగుటచే అది మోక్షసాధనమని చెప్పుట ద్రవ్య, గుణ, సంస్కారముల వలెనే గౌణము కాని ముఖ్యము కాదని జైమిని తలచుచున్నారు.

## ||సూ.||ఆచార దర్శనాత్|| 3-4-3||

ఆచారదర్శనాత్- (బ్రహ్మవేత్తల యందు) కర్మానుష్ఠానము కన్పించుటచే

ఇదియును పూర్వపక్ష సూత్రము. అశ్వపతి మొదలగు బ్రహ్మవేత్తల యందు కర్మానుష్ఠానము కన్పించుటచే, జ్ఞానము స్వతంత్రముగా పురుషార్థమును ఇచ్చుననుట అయుక్తము.

## ||సూ.||తచ్ఛ్రుతేః||3-4-4||

తచ్ఛ్రుతేః- విద్యకు కర్మాంగత్వము శ్రుతి యందుండుట వలన

ఇదియును పూర్వపక్ష సూత్రము. విద్య కర్మాంగమని శ్రుతియును తెల్పుచున్నది.

## ||సూ.||సమన్వారంభణాత్||3-4-5||

సమన్వారంభణాత్- విద్య, కర్మ కలసి యుండున వగుటచేత

ఇదియును పూర్వపక్షసూత్రము. "తం విద్యా కర్మణీ" ఇత్యాది శ్రుతి వాక్యములు విద్యాకర్మములను పరస్పరము

కలసి యుండునవిగా చెప్పుచున్నందున విద్య కర్మాంగమని తెలియు చున్నది.

## ||సూ.||తద్వతో విధానాత్||3-4-6||

తద్వతః- విద్య కలవానికి

విధానాత్- కర్మానుష్ఠానము విధింపబడుట వలన

ఇదియును పూర్వపక్ష సూత్రము. "ఆచార్య కులాద్వేదమధీత్య" ఇత్యాది శ్రుతి వాక్యములు అర్థ యుక్తముగ వేదాధ్యయనము నొనర్చిన వానికే కర్మలు విధించబడు చున్నందున బ్రహ్మవిద్య కూడ కర్మలకే వినియోగింపబడునదిగా తెలియు చున్నది.

## ||సూ.||నియమాత్||3-4-7||

నియమాత్- (యావజ్జీవము కర్మల నాచరించవలెనను) నియమము వలన

ఇదియును పూర్వపక్ష సూత్రము.

యావజ్జీవమును కర్మలను ఆచరింప వలెననెడు నియమము వలన కర్మమే మోక్షదాయకమని తెలియు చున్నది.

## ||సూ.||అధికోపదేశాత్తు బాదరాయణస్యైవమ్ తద్దర్శనాత్||3-4-8||

తు- పూర్వపక్షమయుక్తము.

అధికోపదేశాత్- కర్త యగు జీవుని కన్న సర్వేశ్వరుడు అధికుడని శ్రుతులు ఉపదేశించుట చేత

బాదరాయణస్య- బాదరాయణుని మతము

ఏవమ్- ఇట్లు

(విద్య వలననే సిద్ధించునని)

తద్దర్శనాత్- అట్టి అధికుడైన పరమాత్మయే శ్రుతుల యందు కనబడుట వలన

ఇక, మరల సిద్ధాంతము ప్రతిపాదింపబడుచున్నది.

కర్త యగు జీవుని కంటెను అధికుడగు సర్వేశ్వరుడే వేదాందముల నెల్ల ఉపాస్యుడుగ ఉపదేశింపబడుట వలన బ్రహ్మ విద్యయే స్వతంత్రముగా పరమ పురుషార్థమును ఈయగలదని బాదరాయణులు తలంచుచున్నారు. శ్రుతుల యందు కూడ ఇట్లే చెప్పబడినది.

## ||సూ.|| తుల్యం తు దర్శనమ్||3-4-9||

తు- పూర్వపక్షము అయుక్తము.

దర్శనమ్- ఆచార దర్శనము (బ్రహ్మజ్ఞానులకు కర్మానుష్ఠా నమును చూపుట)

తుల్యమ్- (రెండు పక్షములకు సమానము)

విద్య కర్మాంగము కాదు అను శిష్టాచారము రెండు పక్షములకు సమానముగా కన్పించుచున్నది.

## ||సూ.|| అసార్వత్రికీ||3-4-10||

అసార్వత్రికీ- "యదేవ విద్యయా కరోతి" అను శ్రుతి సర్వ విద్యా విషయము కాదు.

"యదేవ విద్యయా కరోతి" అను శ్రుతి, తత్రప్రస్తుతమగు ఉద్గీథవిద్యకు సంబంధించినదే కాని సర్వ విద్యలతోను సంబంధించినది కాదు. అనగా, సామాన్యముగా విద్య కర్మకు అంగముగా చెప్పబడలేదు.

## ||సూ.|| విభాగశ్శతవత్||3-4-11||

శతవత్- పొలమును, రత్నమును అమ్మిన వర్తకులు మూల్యము రెండు వందల రూప్యములనిన, పొలమునకు నూరును, రత్నమునకు నూరును అను విభజనము తోచునట్లు

విభాగః- విద్యా, కర్మ విభాగము

(ద్రష్టవ్యః- చూడనగును).

పొలమునకు, రత్నమునకు మూల్యము రెండు వందల రూప్యములు అనినపుడు, పొలమునకు నూరును, రత్నమునకు నూరును అని విభజనము తోచునట్లు విద్యాకర్మలకు గల విభాగము కూడ ఇచ్చుట చూడనగును. అనగా, పరలోక గమన విషయమున, విద్యయు, కర్మయు తమ తమ సంబంధిత ఫలములనీయుటకు అనుసరించునని తెలియవలెను.

## ||సూ.||అధ్యయన మాత్రవతః|| 3-4-12||

అధ్యయన మాత్రవతః- వేదాధ్యయనము మాత్రమే కల వానికి

(కర్మము విధింపబడెను).

"వేదమధీత్య" అని మొదలగు వాక్యమున, వేదాధ్యయనము మాత్రమే కలవానికి కర్మ విధించబడెను. అనగా జ్ఞానము కలవానికి అది విధింపబడలేదు. కనుక, బ్రహ్మ విద్యకు కర్మ అంగము కానక్కరలేదు.

## ||సూ.|| నావిశేషాత్||3-4-13||

అవిశేషాత్- ("కుర్వన్నేవేహ కర్మాణి" అని మొదలగు వాక్యమున, జ్ఞానికి చెప్పబడు కర్మనియమము స్వతంత్ర కర్మను గురించినదే అనుటకు) విశేషహేతువు శ్రుతి యందు కాన్పించకుండుట వలన

న-కర్మ నియమము ఫలసాధనభూత స్వతంత్ర కర్మ విషయమైనది కాదు

విశేషహేతువు ఏదియును చెప్పబడక పోవుటచే, "కుర్వన్నేవేహ కర్మాణి" అని ఈశోపనిషత్ లో చెప్పబడిన కర్మ నియమము ఫల సాధనభూతములగు స్వతంత్ర కర్మనియమమును గూర్చి కాదు.

## ||సూ.||స్తుతయే నానుమతిర్వా|| 3-4-14||

స్తుతయేవ- బ్రహ్మవిద్యను స్తుతించుట కొరకే

అనుమతిః- శ్రుతిచే అనుజ్ఞ ఈయబడినది.

"కుర్వన్నేవేహ కర్మాణి" అను శ్రుతిచే కర్మానుష్ఠానానుజ్ఞ బ్రహ్మవిద్యను స్తుతించుట కొరకే ఈయబడెనని తెలియనగును. అనగా, "విద్యానిష్ఠుడు జీవితాంతమును కర్మ చేసినను, తత్ఫలము వానికి అంటదు" అని అర్థము.

## ||సూ.||కామకారేణ చైకే||3-4-15||

చ- ఇంకను

ఏకే- కొందరు

కామకారేణ- స్వేచ్ఛచే

(బ్రహ్మవిద్యా నిష్ఠస్య- బ్రహ్మవిద్యా నిష్ఠునికి

గార్హస్థ్య త్యాగమ్- గృహస్థధర్మ పరిత్యాగమును

అధీయతే- పఠించుచున్నారు.)

కావుననే, బ్రహ్మవిద్యానిష్ఠులు స్వేచ్ఛచే గార్హస్థ్యమును పరిత్యజించిరని కొన్ని శాఖల వారు చెప్పు చున్నారు. కర్మలకు బ్రహ్మవిద్య అంగమే అయిన అట్లు త్యజించుట కుదరదు కదా!

## ||సూ.||ఉపమర్దమ్ చ|| 3-4-16||

చ- మరియును

ఉపమర్దమ్- కర్మ వినాశమును

(ఆమనంతి- శ్రుతులు చెప్పుచున్నవి)

మరియును, విద్యామూలముగా కర్మ వినాశము కల్గునని శ్రుతులు చెప్పుచున్నవి.

## ||సూ.||ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి||3-4-17||

చ- మరియు

ఊర్ధ్వరేతస్సు- ఊర్ధ్వరేతస్కాశ్రమములందు (సన్యాసాశ్రమమునందు)

విద్యా- (బ్రహ్మోపాసనము)

శ్రూయతే- వినబడుచున్నది.

తే- అట్టి ఆశ్రమములు)

శబ్దే- వేదము నందు

హి- ప్రసిద్ధములు

ఊర్ధ్వరేతస్కాశ్రమ నిష్ఠులకు బ్రహ్మోపాసనము శ్రుతుల యందు వినబడు చున్నది. అట్టి ఆశ్రమములు శ్రుతి ప్రసిద్ధములు కదా!

## ||సూ.|| పరామర్శం జైమినిరచోదనాచ్చాపవదతి హి||3-4-18||

జైమినిః- జైమిని మహర్షి

పరామర్శమ్-స్కంధశ్రుతి యందు ఊర్ధ్వరేతస్క ఆశ్రమముల యొక్క అనువాద మాత్రమే

(మన్యతే- తలచుచున్నాడు.)

హి- ఏలననగా

అచోదనాత్- ఆ శ్రుతి యందు విధి లేదు.

చ- మరియు

అపవదతి- శ్రుత్యంతరము అట్టి ఆశ్రమములను నిషేధించుచున్నది.

ఇది మరల పూర్వపక్షరూపమైన జైమిని మహర్షి అభిప్రాయము.

"త్రయో ధర్మ స్కంధాః" ఇత్యాది వాక్యముల ఊర్ధ్వరేతస్క ఆశ్రమములు అనువదింపబడుచున్నవే కాని, అవి అచట విధింపబడ లేదని జైమిని తలచుచున్నారు. ఏలనన, అచట విధి వాచకమగు శబ్దమేదియు లేకపోవుటయే కాక, శ్రుత్యంతరములు ఆయా ఆశ్రమములు నిషేధించుచున్నారు.

## ||సూ.|| అనుష్ఠేయం బాదరాయణ సామ్యశ్రుతేః||3-4-19||

సామ్యశ్రుతేః- గృహస్థ, ఊర్ధ్వరేతస్కాశ్రమములు శ్రుతి యందు సమానముగా చెప్పబడుట చేత

అనుష్ఠేయమ్- ఊర్ధ్వరేతస్కాశ్రమములు

అనుష్ఠేయములని,

బాదరాయణః- బాదరాయణ మహర్షి

(మన్యతే- తలచుచున్నారు)

వెనుక పూర్వపక్షాభిప్రాయము ఈ సూత్రమున నిరసించబడుచున్నది.

శ్రుతి సామ్యమును బట్టి ఊర్ధ్వరేతస్కాశ్రమము కూడ అనుష్ఠేయమేనని కృష్ణద్వైపాయన మహర్షి తలచుచున్నారు.

## ||సూ.||విధిర్వా ధారణవత్||3-4-20||

ధారణవత్- ఉపరి ధారణము వలెనే

విధిః- వా - (స్కంధశ్రుతి) ఆశ్రమవిధి పరమే

స్కంధశ్రుతి ఉపరిధారణమును(అప్రాప్తమగుట వలన విధియే అగును అని నిర్ణయించబడుట) గూర్చిన శ్రుతి వలె విధి పరమే యనదగును. అనగా, శ్రుతి యందు ఈ విషయము విధించబడినట్లే గ్రహించవలసి యుంటుంది.

పూర్వపక్షము-

1. "తత్త్వమసి" (ఛాం. 6-3-1) మున్నగు వేదాంత వాక్యములందు, కర్మలను చేయు కర్తయు, పరబ్రహ్మయూ ఒకే విభక్తిలో చెప్పబడినది. "ఆత్మా వా అరే ద్రష్టవ్యః.." (బృ. 4-4-5) మున్నగు వేదాంత వాక్యములందు వెనుక చెప్పబడిన ఆ కర్త అయిన జీవాత్మ స్వరూపము తెలిసికొన వలెనని చెప్పబడినది. బ్రహ్మవిద్య ఇట్లు యథార్థ జ్ఞానమును సంస్కారమును కల్గించుట వలన యాగమునకు అంగమగు చున్నది. అట్టి వేదాంతవాక్యములు విద్యానిష్ఠుని కీర్తించుటకు ఏర్పడిన అర్థవాదమనే తెలిసికొన వలసి యుంటుంది.

2. ఛాం. (5-11-5)శ్రుతి వాక్యమైన "యక్ష్యమాణో హ వై భగవంతోహమస్మి" ("పెద్దలారా! నేను యాగము చేసి యున్నాను" అని అశ్వపతి మహారాజు ఋషులతో చెప్పను) ఇత్యాది శ్రుతుల యందును, "కర్మణైవ హి సంసిద్ధిమ్ ఆస్థితా జనకాదయః" (భ.గీ. 3-20)(జనకాదులు కర్మ వలననే సిద్ధి పొందిరి) ఇత్యాది వాక్యముల యందును కూడ బ్రహ్మజ్ఞానులు కర్మనే ప్రధానముగా కల వారని చెప్పబడినది. కనుక బ్రహ్మ విద్య కర్మకు అంగమనియే గ్రహించ వలెను.

3. "యదేవ విద్యయా కరోతి.." (ఛాం.1-1-10) (విద్యతో కూడ చేయబడు కర్మ చాలా వీర్యత కల్గినది అగుచున్నది) మున్నగు శ్రుతి వాక్యముల వలన బ్రహ్మవిద్య కర్మకు అంగమనియే తెలియుచున్నది.

4. "తం విద్యాకర్మాణి సమన్వారభేతే(బృ. 6-4-2)(పరలోకము పోవు వానిని విద్యయు, కర్మయు కలసి అనుసరించును) అని శ్రుతి ప్రోక్తము కనుక, విద్య కర్మకు అంగమే అని తెలియు చున్నది.

5. " ఆచార్య కులాత్ వేదమధీత్య...(ఛాం. 8-15-1) (ఆచార్యుని వద్ధ నుండి వేదమును అధ్యయనము చేసి, గుర్వాజ్ఞను అతిక్రమించక గురువునకు చేయవలసిన కర్మలను పూర్తి చేసి కుటుంబమున శుచి అయిన ప్రదేశమున గృహస్థాశ్రమమున వేదాధ్యయనము చేయు వాడు) అను శ్రుతి వాక్యమున వేదాధ్యయనము చేయు పురుషునికి కర్మలు విధింపబడుచున్నట్లు చెప్పబడినది. కనుక విద్య కర్మకు అంగమేనని తెలియు చున్నది.

6. "కుర్వన్నేవేహి కర్మాణి జిజీవిషేత్ శతం సమాః" (ఈశ. 2) (మనుజులు నూరు వత్సరములును కర్మలను చేయుచును జీవించవలెను) అని విధించ బడుట వలన కర్మ ప్రధానమనియు, జ్ఞానాదులు తదంగములై అప్రాధాన్యములనియు తెలియు చున్నది.

7. "త్రయో ధర్మ స్కంధాః" (ఛాం. 2-23-1) అను వాక్యమునందు విధి ప్రత్యయము లేదు కనుకనూ, సన్యాసాశ్రమమును అంగీకరించిన "వీరహా వా ఏష యః అగ్నిముద్వాసయతే(యజుస్సంహిత 1-5-2) (ఎవరు అగ్నికర్మను వదలి పెట్టుచున్నారో వారు వీరుని వధించిన పాపమును పొందుచున్నారు) అని చెప్పబడుట చేతను, అగ్ని కార్యమును త్యజించు సన్యాసాశ్రమము శ్రుతి విరుద్ధమే యగును. కనుక, అట్టి కర్మ విధి లేని సన్యాశ్రమమున కూడ బ్రహ్మ విద్య కలదు కనుక కర్మకు విద్య అంగము కాదు" అని చెప్పుట అయుక్తమే అగును.

సిద్ధాంతము-

2. శ్రీమాన్ బాదరాయణులు బ్రహ్మవిద్యల వలన మోక్షము సిద్ధించుననియే భావించుచున్నారు. "బ్రహ్మవిత్ ఆప్నోతి పరమ్", (తై. ఆనం.వ. 2)(బ్రహ్మోపాసకుడు గొప్ప ఫలమును పొందును) , "తమేవం విద్వాన్ అమృత ఇహ భవతి" (పు. సూ.) (ఆ పరమాత్మోపాసకుడు ఇచ్చటనే మోక్షమును పొందును) ఇత్యాది శ్రుతి వాక్యములు కూడ బ్రహ్మ విద్య వలననే మోక్షము కల్గునని చెప్పుచున్నవి.

2. "తత్త్వమసి" ఇత్యాది వాక్యములు జీవ, బ్రహ్మములకు శరీర, శరీరి భావమును చెప్పుచున్నట్లు ఇది వరకే నిరూపించబడినది. కనుక, జీవుని కన్న ఉత్కృష్టుడైన పరమాత్మయే ఉపాసనీయుడనియు, తదుపాసనము వలన ఆ పరమాత్మయే మోక్షము ప్రాప్తింప జేయుననియు స్పష్టము.

3. బ్రహ్మ విద్య అంగిగను, కర్మానుష్ఠానము తదంగముగను చూపబడుట యుక్తమే యగును. అట్టి కర్మ ఫల, సంగ, కర్తృత్వాభిమానము లేక, ఇంద్రలోకాదిప్రాప్తి వంటి తక్కువ ప్రయోజనముల నాశించి కాక, కేవల మోక్ష ప్రయోజనము కల బ్రహ్మవిద్యకు అంగమగుటలో వైరుధ్యము లేదు.

4. "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" అను ఉపనిషద్వాక్యము తత్సంబంధితమైన ఉద్గీథ విద్యకు మాత్రమే తప్ప, అన్ని విద్యల గురించి చెప్పబడలేదు. దీని భావము కర్మ శీఘ్రముగా ఫలమీయుటకు ఉద్గీథ విద్యను అనుష్ఠించ వలెనని మాత్రమే తప్ప సామాన్యముగా విద్య కర్మకు అంగమని ఇచ్చట చెప్పబడలేదు.

5. పరలోకము పోవు వానిని విద్యయు, కర్మయు అనుసరించునని చెప్పు బృహదారణ్యక శ్రుతిలో, ఆ విద్యయు, కర్మయు తమ తమ ఫలములనిచ్చుటకు అట్లు అనుసరించుచున్నవని అర్థము. ఒక పొలమునకు, రత్నమునకు కలిపి 200 రూప్యములని చెప్పినపుడు, వాటి వ్యక్తిగతమైన మూల్యముల ప్రకారము విభజించు కొను విధముగనే, ఈ శ్రుతి వాక్యమున కూడ విద్యకును, కర్మకును ఫలములను వేర్వేరుగా విభజించుకొని తెలిసికొన వలెను. అంతియ గాని, విద్య, కర్మకు అంగమని అచ్చట అర్థము కాదు.

6. "వేదమధీత్య..." అను వాక్యమున, అధ్యయనము చేసిన వానికి కర్మ విధింపబడుచున్నట్లు తెలియుచున్నది, కాని, జ్ఞానము కలవానికి కాదు. వేదాధ్యయనము మాత్రమే అర్థజ్ఞానమున పర్యవసించదు. అటులనే, ముముక్షువు బ్రహ్మజ్ఞానము కొరకు వేదోత్తరభాగపు అర్థ జ్ఞానమునకై ప్రయత్నించును. కనుక, అర్థజ్ఞానము కర్మాంగము కాదు. అర్థజ్ఞానము కన్న విద్య వేరైనది. కనుక, బ్రహ్మ విద్య కర్మకు అంగము కాదు.

7." కుర్వన్నేవేహ..." అను శ్రుతి వాక్యమున, విద్యానిష్ఠులకు ముక్తి పొందు వరకు ఉపాసనానుష్ఠానమును, తదంగమైన కర్మను అనుష్ఠించవలెనని అర్థము. అంతియ కాని, విద్య కర్మకు అంగమని అర్థము కాదు.

8. "కుర్వన్నేవేహ.." అను శ్రుతి వాక్యము  వలన "విద్యానిష్ఠుడు యావజ్జీవితము కర్మను అనుష్ఠించినను ఆ కర్మ ఫలము అంటదు" అను విషయము స్పష్టమగు చున్నది కాని విద్య కర్మాంగమని కాదు.

9. బ్రహ్మవిద్యానిష్ఠుడు గృహస్థ ధర్మ కర్మములను త్యజించ వచ్చునని "కిం ప్రజయా కరిష్యామో..." (బృ. 6-4-22) ఇత్యాది శ్రుతి వాక్యములు చెప్పుచున్నవి. కనుక, విద్య కర్మకు అంగము కాజాలదు.

10. "క్షీయంతే చాస్య కర్మాణి.." (ముం. 2-2-8) (ఆ పరమాత్మ దర్శనముతో కర్మఫలములు నశించును) అని బ్రహ్మవిద్య వలన కర్మ ఫలనాశము చెప్పబడినది. కర్మకు విద్య అంగమైనచో ఇట్లు కుదరదు.

11. సన్యాసాశ్రమములో నున్న వారికి కూడ బ్రహ్మవిద్య శ్రుతుల యందు కాన్పడుచున్నది. అగ్నిహోత్రాది కర్మ సన్యాసము చేసిన వారి విషయమున విద్య కర్మకంగమని చెప్పుట కుదరదు కదా!

12. గృహస్థాది ఆశ్రమముల వలెనే, సన్యాసాశ్రమము కూడ శ్రుతి ప్రోక్తము, ఆచరణ యోగ్యమే కాని, శ్రుతి విరుద్ధము కాదు. కనుక, సన్యాసాశ్రమము వర్జనీయమను జైమిని అభిప్రాయము అనుచితము.

13. ఇట్లు యజ్ఞాది కర్మలు త్యజించు సన్యాసులకు కూడ బ్రహ్మవిద్య విధింపబడుట వలన బ్రహ్మ విద్య కర్మకు అంగము కాదని తెలియు చున్నది.

ఇట్లు, ఈ అధికరణమున, మోక్షపురుషార్థము బ్రహ్మవిద్య వలన తప్ప కర్మ వలన కలుగదను విషయము నిరూపితమైనది.

## 394. త్యాగః కామ్యక్రియాణాం క్వచన పరవిదః క్వాప్యనర్థ క్రియాణామ్

394. త్యాగః కామ్యక్రియాణాం క్వచన పరవిదః క్వాప్యనర్థ క్రియాణామ్

**స్వైకాధీనత్వ బుద్ధేః క్వచిదనుపధికస్వార్థబుద్ధేశ్చగీతః|**

**అత్రాహింసాదికానాం త్వఘ విహతి కృతాం సర్వసాధారణానామ్**

**బ్రూతే వర్ణాశ్రమాది ప్రతినియతిమతామప్యపాస్త్యంగభావమ్||**

ఈ శ్లోకమున కర్మల యొక్క కామ్య, ఉపాదేయ భావమును విభాగము చేసి శ్రీమాన్ దేశికులు కటాక్షించుచున్నారు.

క్వచన- కొన్ని సార్లు

పరవిదః- పరమాత్మోపాసన చేయువానికి

కామ్యక్రియాణామ్ త్యాగః- ఫలమునకే విహితమైన కర్మల స్వరూపత్యాగము

గీతః- గీత యందు చెప్పబడినది.

క్వాపి అనర్థక్రియాణామ్- మరియు కొన్ని చోట్ల పాపరూపమైన కర్మల స్వరూప త్యాగము చెప్పబడినది.

క్వచిత్- కొన్నిచోట్ల

స్వైకాధీనత్వబుద్ధేః- తానే స్వతంత్రుడైన కర్త అను బుద్ధిని విడువవలెనని చెప్పబడినది. ఇచ్చట కర్తృత్వత్యాగమనగా ఈశ్వర నిరపేక్షమైన కర్తృత్వము యొక్క త్యాగము.

క్వచిత్- ఇంకను కొన్ని చోట్ల

అనుపధిక స్వార్థబుద్ధేశ్చ- పరమాత్మకు శేషభూతమైనదనునట్లు తెలియక తన ప్రయోజనమునకేనని చేయు బుద్ధి యొక్క త్యాగ చెప్పబడినది.

అత్ర తు- ఈ శారీరక శాస్త్రపు తృతీయాధ్యాయ చతుర్థ పాదమున

అఘవిహతి కృతామ్ - పాపమును నాశనము చేయునట్టి

సర్వసాధారణానామ్- సమస్త వర్ణాశ్రమములకు సామాన్యముగా అన్వయించెడు

అహింసాదికానామ్- అహింస, సత్యము, ఆస్తేయము మున్నగు

వర్ణాశ్రమాది ప్రతినియతిమతామ్ అపి- వర్ణ, ఆశ్రమాదులకు సంబంధించిన ధర్మములు,

ఉపాస్త్యంగభావమ్- ఉపాసనకు అంగమని

బ్రూతే- ప్రతిపాదించబడినది.

ఈ శ్లోకమున ఏ కర్మలను పరిత్యజించవలెను, ఏ కర్మలను పరిగ్రహించ వలెను అనెడు త్యాజ్య, ఉపాదేయ ప్రకార, విశేషములను ఉపపాదనము చేసి, విభజించి, శ్రీమాన్ దేశికులు కటాక్షించుచున్నారు. కామ్య కర్మలను, నిషిద్ధ కర్మలను పరిత్యజించ వలెను. అట్లే స్వాధీనమైన కర్తృత్వమునూ, స్వార్థ కర్తృత్వమును త్యజించవలెను. పాపమును తొలగించు సర్వసాధారణమైన సమస్త ఆశ్రమములకూ, వర్ణములకూ అన్వయించెడు అహింస, సత్యము, ఆస్తేయము ఇత్యాది ధర్మములు ఉపాసనమునకు అంగభూతమని ఈ శ్లోకమున నిరూపించుట అయినది.

## 395. కర్తాత్మా కర్మణాం యస్తదధికమిహ న బ్రహ్మ తస్మాన్మఖాదౌ

**395. కర్తాత్మా కర్మణాం యస్తదధికమిహ న బ్రహ్మ తస్మాన్మఖాదౌ**

**తద్బుద్ధ్యై వోపయుక్తాః స్యురుపనిషద ఇత్యజ్ఞమీమాంసకోక్తౌ।**

**జీవాన్య బ్రహ్మచింతాత్మక భజన విధౌ కర్మణామంగభావమ్**

**ప్రాహ క్షిప్తాన్యలింగః కలుషశమనతః సత్వసంవర్ధకానామ్॥**

యః ఆత్మా కర్మణాం కర్తా- ఏ జీవాత్మ సమస్త కర్మలకూ కర్త అని ప్రసిద్ధినొందెనో

తదధికమ్ బ్రహ్మ- వాని కన్న బ్రహ్మ యనునది

ఇహ న- వేదాంతము నందు లేదు.

తస్మాత్- అందు వలన

మఖాదౌ- యజ్ఞాదుల యందు

తదుప్భ్రత్యైవ- కర్మమును చేయు జీవాత్మ జ్ఞానము కల్గునట్లు చేయుట చేతనే

ఉపనిషదః- సమస్త ఉపనిషత్తులు

ఉపయుక్తాః స్యుః- ప్రయోజకమగును అను ఆజ్ఞమీమాంసకోక్తౌ- వేద హృదయమునెరుగని మీమాంసకుల పలుకులు

క్షిప్తాన్యలింగః- జీవ లక్షణమును చెప్పుట యందు ఏమి చూపునో, ఆ లక్షణములు తత్త్వము కాదు అని నిషేధించి

జీవాన్యబ్రహ్మచింతాత్మక భజన విధౌ- "పృథగాత్మానం ప్రేరితారంచ మత్వా" మొదలైన శ్రుతులననుసరించి జీవాత్మల కన్న వేరైన బ్రహ్మమును గూర్చి ధ్యానము చేయునట్టి భక్తి యొక్క అనుష్ఠానమున

కలుష శమనతః- చిత్త నైర్మల్యమును సాధించుటచే

సత్త్వ సంవర్ధకానామ్- సత్త్వగుణవృద్ధికి కారణమగు

కర్మణామ్- నిత్య నైమిత్తికాది వర్ణాశ్రమ ధర్మములు

అంగభావమ్- ఉపాసనకు అంగమైన భావమును

ప్రాహ- సూత్రకారులు ప్రతిపాదించుచున్నారు.

నిత్య, నైమిత్తికాది కర్మములు ఉపాసనకు అంగభూతమైనవి. పూర్వ మీమాంసకులు ప్రతిపాదించు నిరీశ్వర సిద్ధాంతమైనను, కర్మానుష్ఠానము వలననే మోక్షము కల్గుననుట అయినను, కర్మను చేయగా జీవాత్మ స్వరూపమును శ్రుతులు తెలుపును అను వాదమైనను, జీవాత్మ కన్నను వేరైన బ్రహ్మవస్తువు లేదను అభిప్రాయమైనను వేదాంతము నిరసించును. ఫలము ఉపాసన వలన ప్రీతి నందిన భగవంతుని అనుగ్రహముననే కల్గుననునది జీవాత్మ కన్న ఉత్కృష్టుడైన పరమాత్మ వాస్తవమనునదియు, కర్మానుష్ఠానముచే చిత్తశుద్ధి కల్గి, అట్టి కర్మానుష్ఠానము ఉపాసనకు సహాయకమగునని వేదాంతుల అభిమతము. ఈ విషయమే పై శ్లోకమున వివరించబడినది.

## 396. పాదైరత్రై వమేకాదశభిరపి పరం బ్రహ్మవేద్యం నిరూఢమ్

**396. పాదైరత్రై వమేకాదశభిరపి పరం బ్రహ్మవేద్యం నిరూఢమ్**

**భూయః కిం క్షుద్ర లింగైః గగన లిపిసమైః క్షోభ్యతే బ్రహ్మవిద్యా|**

**సత్యం తత్తాదృగల్పశ్రుత మతికలహ త్రాసిత చ్ఛాత్రడింభ స్తోమ క్షేమాయ జైమిన్యహృదయ కథితం పక్షమ్ ఉత్క్షిప్యహంతి||**

అత్ర- ఈ శారీరక శాస్త్రమున

ఏవమ్- ఇట్లు ఉపపాదనము చేయబడిన క్రమముననే

ఏకాదశభిరపి పాదైః- వెనుక 11 పాదములచే

పరంబ్రహ్మ- సర్వోత్కృష్ఠమైన బ్రహ్మవస్తువు

వేద్యం నిరూఢమ్- వేద్యమని వేదాంతులచే స్థాపించబడినది.

భూయః- మరియు

గగనలిపి సమైః- ఆకాశమున వ్రాయబడిన అక్షరములకు సమానమైన అనగా అసత్స్వరూపము కల్గిన

క్షుద్ర లింగైః- క్షుద్రములైన కారణముల వలన

బ్రహ్మ విద్యా కిం క్షోభ్యతే- బ్రహ్మ విద్య ఏల క్షోభించునట్లు చేయవలెను. అనేక విధములుగా పరబ్రహ్మ ప్రతిష్ఠాపనము చేసినపుడు, దానినే మరల విచారణకు తలపోయుట వ్యర్థము కదా.

సత్యమ్- (ఇట్లు)మీరు చెప్పునది కొంతవరకే సత్యము.

తత్తాదృక్ అల్పశ్రుత- అన్యాదృశమైన దుష్టస్వభావము గల

మతి కలహ త్రాసిత- సంపూర్ణముగా తెలియకనే స్వల్పజ్ఞుల బుద్ధి కారణమున కల్గు వాద వివాదములచే త్రాసితమైన

ఛాత్ర డింభ క్షేమాయ- లేత విద్యార్థుల జ్ఞాన లాభమునకై అనగా అట్టి వారికి ఎట్టి సందేహమునూ లేకుండా స్థిరముగా ప్రతిష్ఠితమగునట్టి జ్ఞానము కల్గుటకై

జైమిన్య హృదయ కథితమ్- "పరం జైమినిః ముఖ్యత్వాత్" మొదలైన వాక్యములచే జీవుని కన్న భిన్నమైన పరమాత్మ యుండునని చెప్పు జైమిని కర్మశ్రద్ధను పెంచు అభిప్రాయమును పొంది అహృయులై ప్రవచించు

పక్షమ్- అనీశ్వర పక్షమును

ఉత్క్షిప్య- పూర్వపక్షముగా చేసికొని

హంతి- సూత్రకారులు నిరసించుచున్నారు.

జైమిని మహర్షి పూర్వ మీమాంసాప్రవర్తకులు. పూర్వమీమాంసా శాస్త్రమున, ఈశ్వరునికి స్థానము లేదు. జీవాత్మ పరిజ్ఞానమే వేదాంతముల ఉద్దేశ్యము అని వారి అభిప్రాయము. కాని, బాదరాయణులు, కార్యాధికరణమున "పరం జైమినిః" అని జైమిని మహర్షుల వారి మతమును తెల్పి, ముక్తుడైన జీవుడు పరబ్రహ్మమునే చేరుననునదియే జైమిని మతమని నిరూపించుచున్నారు. అట్లైన, జైమిని అభిప్రాయము ఏమి! కర్మ యందు శ్రద్ధ కల్గుటకు జైమిని కూడ అట్లు చెప్పిరని వేదాంతుల అభిప్రాయము. ఈ శ్లోకమున హృదయరహితముగా ఈశ్వరుని వదలి, జైమిని మహర్షి కర్మకు ప్రాధాన్యత నిచ్చిరని చెప్పబడి, ఇట్లు సమన్వయము చేయబడినది.

ఈ శారీరక శాస్త్రమున ఇట్లు ఉపపాదనము చేయబడిన క్రమముననే వెనుక 11 పాదములచే సర్వోత్కృష్ఠమైన బ్రహ్మవస్తువు వేద్యమని వేదాంతులచే స్థాపించబడినది.

మరియు

ఆకాశమున వ్రాయబడిన అక్షరములకు సమానమైన అనగా అసత్స్వరూపము కల్గిన క్షుద్రములైన కారణముల వలన బ్రహ్మ విద్య ఏల క్షోభించునట్లు చేయవలెను. అనేక విధములుగా పరబ్రహ్మ ప్రతిష్ఠాపనము చేసినపుడు, దానినే మరల విచారణకు తలపోయుట వ్యర్థము కదా.

అని ఇట్లు మీరు చెప్పునది కొంతవరకే సత్యము. అన్యాదృశమైన దుష్టస్వభావము గల సంపూర్ణముగా తెలియకనే యుండు స్వల్పజ్ఞుల బుద్ధి కారణమున కల్గు వాద వివాదములచే త్రాసితమైన

లేత మనసులు గల విద్యార్థుల జ్ఞాన లాభమునకై అనగా అట్టి వారికి ఎట్టి సందేహమునూ లేకుండా స్థిరముగా ప్రతిష్ఠితమగునట్టి జ్ఞానము కల్గుటకై "పరం జైమినిః ముఖ్యత్వాత్" మొదలైన వాక్యములచే జీవుని కన్న భిన్నమైన పరమాత్మ విషయమై, కర్మ యందు శ్రద్ధను పెంచు అభిప్రాయమును పొంది అహృయులై ప్రవచించు జైమిన్యాదుల

అనీశ్వర పక్షమును

పూర్వపక్షముగా చేసికొని సూత్రకారులు ఈ అధికరణమున నిరసించుచున్నారు.

## 397. కుర్వన్నేవేతి వాక్యం పరవిది నియతాచారతోక్తః సహైవ

**397. కుర్వన్నేవేతి వాక్యం పరవిది నియతాచారతోక్తః సహైవ**

**అన్వారంభో ధీ క్రియాభ్యామపి న నియమయేదంగతా మంగితాం వా|**

**విద్యాపూర్వం క్రియాణాం కరణమనువదత్ వాక్యమన్యార్థముక్తమ్**

**న హ్యేతత్ బ్రహ్మ విద్యామనువదతి న చోద్గీథవిద్యా క్రియాంగమ్||**

పూర్వపక్ష వాదులు విద్య, కర్మకు అంగమను అభిప్రాయమును ఏ కారణముచే చెప్పిననూ, అవి అన్నియూ ఈ శ్లోకమున నిరాకరించబడుచున్నవి.

కుర్వన్నేవేతి వాక్యమ్- "ఈశావాస్యోపనిషత్"నందు, "కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేత్ శతగ్ం సమాః" ఇత్యాది వాక్యములు,

పరవిది- పరబ్రహ్మోపాసకునికి సంబంధించినట్టి

నియతాచారతోక్తేః- నియతమైన వర్ణాశ్రమముల, ఆచారప్రతిపాదనమును విధించు కారణమున వచ్చినది. బ్రహ్మోపాసకులకు ఉపాసనాభివృద్ధి కొరకు నిత్య, నైమిత్తికాది నియమముల అనుష్ఠానము ఆవశ్యకమని ప్రతిపాదించుకు ఇట్లు చెప్పబడినది తప్ప బ్రహ్మవిద్య కర్మకు అంగమని ప్రతిపాదించబడలేదు.

ధీ క్రియాభ్యామ్- విద్య మరియు కర్మల యందు

సహైవ- ఒకే కాలమున రెండును కలసి

అన్వారంభోऽపి- "తం విద్యాకర్మణీ సమన్వారభేతే" ఇత్యాది సంబంధవాక్యములు కూడ

అంగతామ్- ఉపాసనము కర్మకు అంగమనునది అని అయినను

అంగితాం వా- కర్మమును అంగముగా పొందినది అని అనునది అయినను

న నియమయేత్- ఉపపాదనము చేయలేదు.

విదగయాపూర్వమ్- మొదట వేదవిద్యాగ్రహణమును చేసి

క్రియాణామ్- అనంతరము గృహస్థ ధర్మములను

కరణమ్- ఆచరించవలెనను దానిని

అనువదత్- ప్రతిపాదించు

వాక్యమ్- "ఆచార్య కులాత్ వేదమధీత్య యథావిధానమ్ గురోః కర్మాతిశేషేణ అభిసమావృత్య కుటుంబే శుచౌదేశే" మొదలైన వాక్యములు

అన్యార్థముక్తమ్- వేరు అభిప్రాయముచే చెప్పబడినది. అనగా కేవలము అక్షరరాశి గ్రహణమాత్ర పరత్వమును "అధీత్య" అను పదముచే తెల్పి, అనంతరము తత్సమావర్తనము కావించబడి, ఆతడు గృహస్థుడు కావలెనను భావము ఇచ్చట తెల్పబడినది. అంతియ తప్ప ఇచ్చటను, ఉపాసనము, కర్మకు అంగము అను అభిప్రాయము కాదు.

బ్రహ్మవిద్యామ్ నానువదతి హి- అధ్యయనమును, అర్థజ్ఞాన పర్యంతము అన్వయించుకొనిననూ అర్థజ్ఞానము కన్న వేరైన బ్రహ్మోపాసనమును అనువదించుటకు శక్యము కాదు.

ఉద్గీథ విద్యా చ- ఉద్గీథ విద్య కూడ

క్రియాంగం న- కర్మకు అంగము కాదు. అందు వలన బ్రహ్మోపాసనము కర్మకు అంగము కాదు.

"ఈశావాస్యోపనిషత్"నందు, "కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేత్ శతగ్ం సమాః" ఇత్యాది వాక్యములును,

పరబ్రహ్మోపాసకునికి సంబంధించినట్టి నియతమైన వర్ణాశ్రమముల, ఆచారప్రతిపాదనమును విధించు కారణమున వచ్చినది మాత్రమే. బ్రహ్మోపాసకులకు ఉపాసనాభివృద్ధి కొరకు నిత్య, నైమిత్తికాది నియమముల అనుష్ఠానము ఆవశ్యకమని ప్రతిపాదించుకు ఇట్లు చెప్పబడినది తప్ప బ్రహ్మవిద్య కర్మకు అంగమని ప్రతిపాదించబడలేదు. విద్య మరియు కర్మల యందు ఒకే కాలమున రెండును కలసి "తం విద్యాకర్మణీ సమన్వారభేతే" ఇత్యాది సంబంధవాక్యములు కూడ ఉపాసనము కర్మకు అంగమనునది అని గాని

కర్మమును అంగముగా పొందినది అని గాని

న నియమయేత్- ఉపపాదనము చేయలేదు.

మొదట వేదవిద్యాగ్రహణమును చేసి

అనంతరము గృహస్థ ధర్మములను

ఆచరించవలెనను విషయమును ప్రతిపాదించు

వాక్యమ్- "ఆచార్య కులాత్ వేదమధీత్య యథావిధానమ్ గురోః కర్మాతిశేషేణ అభిసమావృత్య కుటుంబే శుచౌదేశే" మొదలైన వాక్యములు

వేరు అభిప్రాయముచే చెప్పబడినది. అనగా కేవలము అక్షరరాశి గ్రహణమాత్ర పరత్వమును "అధీత్య" అను పదముచే తెల్పి, అనంతరము తత్సమావర్తనమున, ఆతడు గృహస్థుడు కావలెనను భావము ఇచ్చట తెల్పబడినది. అంతియ తప్ప ఇచ్చటను, ఉపాసనము, కర్మకు అంగము అను అభిప్రాయము కాదు.

అధ్యయనమును, అర్థజ్ఞాన పర్యంతము అన్వయించుకొనిననూ అర్థజ్ఞానము కన్న వేరైన బ్రహ్మోపాసనమును అనువదించుటకు శక్యము కాదు. ఉద్గీథ విద్య కూడ

కర్మకు అంగము కాదు. అందు వలన బ్రహ్మోపాసనము కర్మకు అంగము కాదు.

## 398. స్వాధ్యాయ ప్రాప్తయే హ్యధ్యనముదితమాధానవన్నోత్తరాంగమ్

**398. స్వాధ్యాయ ప్రాప్తయే హ్యధ్యనముదితమాధానవన్నోత్తరాంగమ్**

**విద్యాంగం త్వర్థ బోధో భవతు యదధికా సా స్వరూపైః ఫలైశ్చ|**

**నిత్యాత్మజ్ఞానమాత్రం క్రతుషు నియమతో పేక్షితం నాన్యవిద్యా**

**కామ్యత్యాగః స విద్యే కథమిహ భవితా సాపి యద్యంగమేషామ్||**

అధ్యయనమ్- వేదాధ్యయనము

స్వాధ్యాయ ప్రాప్తయే- వేదమను అక్షరరాశిని పొందుటకై

ఉదితం హి- విధించబడినది. అందువలన

ఆధానవత్ ఉత్తరాంగమ్ న- అగ్నిసిద్ధికై విధించబడిన అగ్న్యాధానము ఎట్లు తరువాత వచ్చు క్రతువునకు అంగము కాదో అట్లే ఉత్తరాంగముగా కానేరదు. అనగా తరువాత అనుష్ఠానము చేయు క్రతువునకు అంగము కాదు.

సా- బ్రహ్మవిద్య

స్వరూపైః- దినదినమూ అభ్యాసము చేయుట వలన అతిశయమునందునట్లు ఈ లోకమునుండి ప్రయాణము చేయువరకూ అనువర్తించ బడు అసాధారణమైన ధర్మముల వలననూ ఉపాసనము

ఫలైశ్చ- నిశ్శేషముగా కర్మను నివృత్తి కావించి ఆ పరబ్రహ్మకైంకర్యరూపమైన ఫలము కల్గునట్లు చేయుట వలననూ

యదధికా- వాక్యార్థము వలన కల్గు మననము ఇత్యాదులకు హేతువగు కారణమున పరోక్షత్వమును పొందిన స్వరూప ఫలము కన్ననూ విలక్షణమై అధికమై యుండుట, ఉపాసన అర్థజ్ఞానము మరియు దాని మననము కన్న విలక్షణమై యుండుట వలన కేవలము అర్థజ్ఞానమే ఇచ్చట ప్రస్తుతము కాలేదు. అర్థజ్ఞానము తరువాత ఉపాసనకు అంగమగును.

అర్థబోధః విద్యాగంతుం భవతు- ఉపాసనము కన్న విలక్షణమైన వేదాంతవాక్యార్థజ్ఞానము ఉపాసనకు అంగము కావచ్చును.

నిత్యాత్మ జ్ఞాన మాత్రమ్- దేహ త్యాగము తరువాత కల్గు స్వర్గాది ఫలసాధనములను అనుష్ఠానము చేయుటకు ఆత్మ నిత్యము అను జ్ఞానమాత్రము

క్రతుషు- యాగాదుల యందు

నియమతో అపేక్షితమ్- నియమముతో అపేక్షితమైనది. న అన్య విద్యా- భిన్న ఫలమునిచ్చువాడును, జీవుని కన్న భిన్నుడైన వాడును అయిన పరమాత్మ భక్తియు అపేక్షితము కాదు.

సాపి- ఆ ఉపాసన కూడ

ఏషామ్- ఈ కామ్య కర్మలకు

యది అంగమ్- అంగమని అంగీకరించిన

స విద్యే ఇహ- బ్రహ్మ విద్యాప్రాధాన్యతనందిన ఈ అధికారి యందు

కామ్య త్యాగః కథం భవితా- కామ్య కర్మలను త్యజించుట ఎట్లు సంభవించును. ఉపాసకులు కామ్య కర్మలను త్యజించవలెనని విధించుట ఎట్లు సంభవించును?

వేదాధ్యయనము

వేదమను అక్షరరాశిని పొందుటకై విధించబడినది. అందువలన అగ్నిసిద్ధికై విధించబడిన అగ్న్యాధానము ఎట్లు తరువాత వచ్చు క్రతువునకు అంగము కాదో అట్లే ఉత్తరాంగముగా కానేరదు. అనగా తరువాత అనుష్ఠానము చేయు క్రతువునకు అంగము కాదు.

బ్రహ్మవిద్య దినదినమూ అభ్యాసము చేయుట వలన అతిశయమునందునట్లు ఈ లోకమునుండి ప్రయాణము చేయువరకూ అనువర్తించ బడు అసాధారణమైన ధర్మముల వలననూ ఉపాసనము నిశ్శేషముగా కర్మను నివృత్తి కావించి ఆ పరబ్రహ్మకైంకర్యరూపమైన ఫలము కల్గునట్లు చేయుట వలననూ, వాక్యార్థము వలన కల్గు మననము ఇత్యాదులకు హేతువగు కారణమున పరోక్షత్వమును పొందిన స్వరూప ఫలము కన్ననూ విలక్షణమై అధికమై యుండుటయు, ఉపాసన అర్థజ్ఞానము మరియు దాని మననము కన్న విలక్షణమై యుండుట వలన కేవలము అర్థజ్ఞానమే ఇచ్చుట ప్రస్తుతము కాలేదు. అర్థజ్ఞానము తరువాత ఉపాసనకు అంగమగును.

ఉపాసనము కన్న విలక్షణమైన వేదాంతవాక్యార్థజ్ఞానము ఉపాసనకు అంగము కావచ్చును. దేహ త్యాగము తరువాత కల్గు స్వర్గాది ఫలసాధనములను అనుష్ఠానము చేయుటకు ఆత్మ నిత్యము అను జ్ఞానమాత్రము

యాగాదుల యందు నియమముతో అపేక్షితమైనది. భిన్న ఫలమునిచ్చువాడును, జీవుని కన్న భిన్నుడైన వాడును అయిన పరమాత్మ భక్తి అపేక్షితము/ ఆవశ్యకము కాదు.

ఆ ఉపాసన కూడ

ఈ కామ్య కర్మలకు అంగమని అంగీకరించిన

బ్రహ్మ విద్యాప్రాధాన్యతనందిన ఈ అధికారి యందు కామ్య కర్మలను త్యజించుట ఎట్లు సంభవించును. ఉపాసకులు కామ్య కర్మలను త్యజించవలెనని విధించుట ఎట్లు సంభవించును?

## 399. నాంగం విద్యా మఖాదేః న హి తదధికృతేష్వేవ తామామ నామః

**399. నాంగం విద్యా మఖాదేః న హి తదధికృతేష్వేవ తామామ నామః**

**స్యాత్తత్తత్కర్మణాం సేత్యపి న బహువిధాద్వైపరీత్యోపదేశాత్|**

**జాబాలైరోర్ధ్వరేతోవిధిరపి పఠితోఽనోద్యతేఽన్యైశ్చ తస్మాత్**

**ప్రాప్తిర్గ్రాహ్యాన్యథాపి స్వయమిహ తు విధిః తన్నిషేధః సరాగే||**

బ్రహ్మవిద్య

మఖాదేః- యజ్ఞాదులకు

అంగం న- అంగము కానేరదు.

హి- ఏలననగా

తదధికృతేష్వేవ- కర్మాధికారమును విచారించు ప్రకరణముల యందు

తామ్- బ్రహ్మవిద్య

న ఆమనామః- కర్మశేషమని అంగీకరించబడదు. దర్శ, పూర్ణమాసాది ప్రకరణముల యందు ప్రయోజనాదులను విధించిన యజ్ఞాది కర్మ ప్రకరణములందు బ్రహ్మవిద్య అమ్నాతము కాలేదు. అందువలన, బ్రహ్మవిద్య కర్మకు అంగము కాదు.

తత్తత్కర్మణామ్- బ్రహ్మవిద్య యందు నిష్ఠులైన వారికి తపస్సు, తీర్థము, దానము ఇత్యాదులను విధించుట చేత ఆయా కర్మలకు

సా అంగం స్యాత్- బ్రహ్మ విద్య అంగము కావచ్చును.

ఇత్యపి న యుక్తమ్- అని చెప్పుట కూడ ఆయుక్తము.

బహు విధాద్వైపరిత్యోపదేశాత్- "తమేవం వేదానువచనేన బ్రాహ్మణాః వివిదిశంతి యజ్ఞేన దానేన" , "క్రియావాన్ ఏష బ్రహ్మవిదాం వరిష్ఠః", " కర్మణ్యేవపి సంసిద్ధిమ్" ఇట్లు అనేకవిధములుగా కర్మను అంగముగా పొందిన విద్య అంగి అథవా ప్రధానమని ఉపదేశము చేయబడుట చేతనూ విద్య, కర్మకు అంగము కాదు.

జాబాలైః- వేదశాఖా విశేషముననుసరించు జాబాలి చేతనూ

ఊర్ధ్వరేతోవిధిః- సంన్యాసాశ్రమ స్వీకార విధి

పఠితః- "బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్ గృహాద్వనీ భూత్వా ప్రవ్రజేత్ యదివా ఇతరథా " "బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్" అని పఠితమైనది.

అన్యైరపి చ అనూద్యతే- ఇతర శాఖలందు కూడ "త్రయో ధర్మస్కంధాః" మొదలైన వాక్యములచే ఊర్ధ్వరేతస్కుల ఆశ్రమములు నిరూపించబడినవి.

తస్మాత్- ఇట్టి ప్రమాణములుండుట చేత

ప్రాప్తిః గ్రాహ్యా- ఊర్ధ్వరేతస్కుల ఆశ్రమ విధి అంగీకరింపబడ వలెను.

అన్యథాపి- "త్రయో ధర్మస్కంధాః" అనునది విధి లేకనే అనువాదమని చెప్పినను

ఇహ తు- ఈ వాక్యమున

స్వయం విధిః- సాక్షాద్విధి కల్పన చేయవలెను. ఆశ్రమాంతరములు ఎట్లు ప్రామాణికమో అట్లే ఊర్ధ్వరేతస్కుల ఆశ్రమములు ప్రామాణికమై, వాటిని ఆశ్రయించిన వారికి యజ్ఞాదులు లేకుండుట వలననూ, అట్లే వారియందు ఉపాసనము కానవడుట వలనను బ్రహ్మవిద్య కర్మకు అంగము కాదు.

తన్నిషేధః- "వీరహా వా ఏష దేవానాం యః అగ్నిం ఉద్వాసయతే" ఇత్యాది నిషేధ వాక్యములైననూ

సరాగే- వైరాగ్యము లేనివారి విషయమునకు అన్వయించకుండుట వలన ఊర్ధ్వరేతస్కుల ఆశ్రమము నిరాకరింపబడుట లేదు.

యజ్ఞాదులకు

అంగము కానేరదు. ఏలననగా కర్మాధికారమును విచారించు ప్రకరణముల యందు

బ్రహ్మవిద్య

కర్మశేషమని అంగీకరించబడదు. దర్శ, పూర్ణమాసాది ప్రకరణముల యందు ప్రయోజనాదులను విధించిన యజ్ఞాది కర్మ ప్రకరణములందు బ్రహ్మవిద్య అమ్నాతము కాలేదు. అందువలన, బ్రహ్మవిద్య కర్మకు అంగము కాదు. "బ్రహ్మవిద్య యందు నిష్ఠులైన వారికి తపస్సు, తీర్థము, దానము ఇత్యాదులను విధించుట చేత ఆయా కర్మలకు బ్రహ్మ విద్య అంగము కావచ్చును" అని చెప్పుట కూడ అయుక్తము. "తమేవం వేదానువచనేన బ్రాహ్మణాః వివిదిశంతి యజ్ఞేన దానేన" , "క్రియావాన్ ఏష బ్రహ్మవిదాం వరిష్ఠః", " కర్మణ్యేవపి సంసిద్ధిమ్" ఇట్లు అనేకవిధములుగా కర్మను అంగముగా పొందిన విద్య అంగి అథవా ప్రధానమని ఉపదేశము చేయబడుట చేతనూ విద్య, కర్మకు అంగము కాదు. వేదశాఖా విశేషముననుసరించు జాబాలి చేతనూ సంన్యాసాశ్రమ స్వీకార విధి "బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్ గృహాద్వనీ భూత్వా ప్రవ్రజేత్ యదివా ఇతరథా " "బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్" అని పఠితమైనది.

ఇతర శాఖలందు కూడ "త్రయో ధర్మస్కంధాః" మొదలైన వాక్యములచే ఊర్ధ్వరేతస్కుల ఆశ్రమములు నిరూపించబడినవి.

ఇట్టి ప్రమాణములుండుట చేత

ఊర్ధ్వరేతస్కుల ఆశ్రమ విధి అంగీకరింపబడ వలెను. "త్రయో ధర్మస్కంధాః" అనునది విధి లేకనే అనువాదమని చెప్పిననూ

ఈ వాక్యమున సాక్షాద్విధి కల్పన చేయవలెను. ఆశ్రమాంతరములు ఎట్లు ప్రామాణికమో అట్లే ఊర్ధ్వరేతస్కుల ఆశ్రమములు ప్రామాణికమై, వాటిని ఆశ్రయించిన వారికి యజ్ఞాదులు లేకుండుట వలననూ, అట్లే వారియందు ఉపాసనము కాన్పడుట వలనను బ్రహ్మవిద్య కర్మకు అంగము కాదు. "వీరహా వా ఏష దేవానాం యః అగ్నిం ఉద్వాసయతే" ఇత్యాది నిషేధ వాక్యములైననూ వైరాగ్యము లేనివారి విషయమునకు అన్వయించకుండుట వలన ఊర్ధ్వరేతస్కుల ఆశ్రమము నిరాకరింపబడుట లేదు.

ఇంతటితో "పురుషార్థాధికరణము" ముగిసినది.

## ||స్తుతిమాత్రాధికరణము||3-4-2||

వెనుకటి అధికరణమున, "పరామర్శమ్ జైమినిః..." అను పూర్వపక్ష సూత్రమున, ఆయా ఆశ్రమకర్మలను అనుమతించుట బ్రహ్మవిద్యానిష్ఠులను స్తుతించుటకు మాత్రమేనని చెప్పబడినది. అటులనే, ఉద్గీథమును రసతమమయమను చెప్పెడు వాక్యము "స ఏష రసానాం రసతమః ...(ఛాం. 1-1-3) (ఉద్గీథమను రుచి కన్న గొప్ప రుచి కల్గినది లేదు...) అను వాక్యము యాగమునకు అంగమైన, ఉద్గీథమును స్తుతించుటకు మాత్రమే చెప్పబడినదియా లేక ఉద్గీథమున రసతమత్వాదుల దృష్టి కల్గించుటకు చెప్పబడినదియా యను సందేహము ఈ అధికరణమున పరిష్కరించబడుచున్నది.

## ||సూ.|| స్తుతిమాత్రముపాదానాదితిచేన్నాపూర్వత్వాత్|| 3-4-21||

ఉపాదానాత్- కర్మాంగములగు ఉపాదానాదులను అంగీకరించుట వలన,

స్తుతిమాత్రమ్- రసమత్వాది శ్రుతి కేవలము అర్థవాదము

ఇతిచేత్- అని ఇట్లన్నచో

అపూర్వత్వాత్- అపూరవమగుటచే

న- అట్లు కాదు

కర్మాంగములగు, ఉద్గీథాదులనంగీకరించి రసమత్వాది గుణములు చెప్పబడుట వలన అవి స్తుతిమాత్రములుగా పరిగణించవలెనన్న, అట్లు కాదు. ఏలనన, ఆ గుణములు ప్రమాణాంతరములచే లభించకపోవుట వలన.

## ||సూ.|| భావశబ్దాచ్చ||3-4-22||

భావశబ్దాత్ చ- " ఉపాసీత" అనబడు విధివాచక శబ్దములు చెప్పబడుట వలనను రసమత్వాది శ్రుతులు ఉపాసనావిధానము కొరకు

"ఉద్గీథముపాసీత" అ ను శ్రుతులలో విధివాచక శబ్దములు చెప్పబడుట వలన రసమత్వాది ప్రతిపాదన శ్రుతులు ఉపాసనవిధానార్థములు.

పూర్వపక్షము-

"ఇయమేవ జుహూః" అను వాక్యమున యాగమునకు అంగమైన జుహువును చెప్పి అది "పృథివి" అని చెప్పుట ఎట్లు స్తుతిమాత్రమైనదో, అట్లే

"స ఏష రసానామ్ రసతమః" అను వాక్యము స్తుతిరూపమైనదియే అగును.

**సిద్ధాంతము-**

1. "ఇయమేవ జుహూః" అను వాక్యము జుహువును పృథివిగా చెప్పెడు యాగవిధిప్రకరణమున నుండి, యాగవిధి వాక్యముతో ఏకవాక్యమై యున్నందున అచ్చట వాక్యభేదమును చెప్పుకొనుటకు కుదరదు. కనుక, అచ్చట యాగమునకు అంగముగా జుహువును స్తుతించు వాక్యముగా పరిగణించబడుచున్నది.

కాని, "ఉద్గీథముపాసీత" (ఛాం. 1-1-1) అను వాక్యము ఉపాసనావిధికి సమీపమున నున్నది కనుక, ఉద్గీథమున రసతమమై యుండుట వంటి దృష్టితో ఉపాసించవలెనను ఈ "స ఏష రసానాం రసతమః" అను వాక్యము ఉద్గీథమును స్తుతించుటకే చెప్పడినది కాదు. కనుక. ఉద్గీథాదులలో అధిక వీర్యవత్వలమును కల్గించుటకే ఇచ్చట ఈ విధముగా చెప్పబడినట్లు పరిగణించవలెను.

2. "ఉపాసీత" అను విధి ప్రత్యయము వలన కూడ, "స ఏష..." అను వాక్యము ఉద్గీథము విషయమున దృష్టిని విధించు వాక్యమే యగును.

### 400. జుహ్వాది స్తోత్రనీత్యా భజతు రసతమాద్యుక్తి రంగస్తుతిత్వమ్

**400. జుహ్వాది స్తోత్రనీత్యా భజతు రసతమాద్యుక్తి రంగస్తుతిత్వమ్**

**మైవం, తత్త్వద్విధాన ప్రకరణ రహితాపూర్వనిర్దేశయుక్తేః||**

**తత్తద్దృష్టేర్విధానం వివిధమిహ సమాలక్షి చైతత్సమీపే**

**తేనానన్యార్థశిష్టే ఫలవతి చ విధిర్యుజ్యతే కల్ప్యమానః||**

జుహ్వాది స్తోత్ర నీత్యా- "ఇయమేవ జుహూః స్వర్గోలోక ఆహవనీయః" ఇత్యాది వాక్యములందు 'స్తోత్రము చేయబడినది' యని, చెప్పెడు పద్ధతిననుసరించి,

అంగస్తుతిత్వం భజతు- యజ్ఞమునకు అంగభూతమైన ఉద్గీథము స్తుతి రూపమును పొందవచ్చును, అని

మైవమ్- ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలననగా

తత్తద్విధానప్రకరణ రహిత అపూర్వ నిర్దేశ యుక్తేః- ఉద్గీథాదులు క్రతువునకు అంగమని విధించు ప్రకరణము అచ్చట లేదు, అపూర్వమైన నిర్దేశమునకు అప్రాప్తమైన అర్థమును చెప్పుట యుక్తము. ఉద్గీథమును విధించు ప్రకరణముననే ఈ వాక్యము వచ్చిన అట్లు అర్థప్రశంసారూపార్థవాదమును చెప్పవచ్చును. ఉద్గీథమును విధించు ప్రకరణమున అట్లు లేని కారణముననూ, అపూర్వమైన అర్థమును విధించు యోగముండుట వలననూ, ఇది అర్థవాదము కాదు.

కించ- మరియును

ఇహ- ఈ ప్రకరణమున

వివిధమ్- నానా విధములుగా

తత్తదృష్టేర్విధానమ్- ఆయా రూపములచే దర్శించుటను విధించుట

ఏతత్సమీపే- రసతమత్వ దృష్టిని విధించుటతో

సమాలక్షి చ- ఉపలభ్యమగుచున్నది.

తేన- ఈ కారణము చేతను,

అనన్యార్థ శేషే- వేరొక దానికి అంగమని విధించు వాక్యము లేకుండుట వలనను

ఫలవతి చ- "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" అను ఉద్గీథోపాసన ఫలము చెప్పబడుట చేత

కల్ప్యమానో విధిః యుజ్యతే- ఇచ్చట, కల్పించబడిన విధియే యుక్తమైనది. ఈ వాక్యమునకు అర్థవాదత్వము చెప్పుట కుదరదు.

రసతమాద్యుక్తిః- ఛాందోగ్యమున "స ఏష రసానాం రసతమః పరమ పరార్ధ్య అష్టమో య ఉద్గీథః" మొదలైన వాక్యముల కాన్పడు "రసతమ" ఇత్యాది వాక్యములు

కించ- (వెనుక శ్లోకమున ప్రతిపాదింప బడిన సిద్ధాంతమునకు) మరియొక కారణము ఈ శ్లోకమున చెప్పబడు చున్నది.

ప్రాప్తేరభావాత్ తదనువదనం న యుక్తా- రసతమత్వాదులు ఇతర సందర్భముల విధించబడకుండుట వలన, దానిని ఇచ్చట వర్తింపజేయుటకు కుదరదు. "యుక్తా" అను పదమునకు "యుక్తమ్" అను లింగ పరిణామమును చేసికొనవలసి వచ్చును. వేరొక చోట విధించబడినచో, మరియొక చోట దానిని వర్తింప చేసికొనవచ్చును. ఇచ్చట అట్లు కుదరదు అని భావము.

అధిరూప్య స్తుతిః వా న యుక్తా- వేరొక చోట అధిరూపము చేయబడిన రసతమత్వాదుల స్తుతి కూడ ఇచ్చట యుక్తము కాదు. ఒక చోట విధించినచో, దాని స్తుతి వేరొక చోట చేయబడవచ్చును.

విధ్యేకవాక్యే అగతః ఇయంగతిః- "విధినాతు ఏక  వాక్యత్వాత్ స్తుత్యర్థేన విధీనాంస్యుః" అను న్యాయమునను సరించి విధి తోడనే కూడి ప్రతిపన్నమైన వాక్యమునందు, వేరొక మార్గము లేనపుడు, దాని ప్రశంసారూపమైన "అర్థవాదము"  యుక్తమగును.

సా- అట్టి గతియును అనగా అట్టి అవకాశమును

అత్ర- రసతమత్వాది దృష్టి విషయకమైన వాక్యమున లేదు.

ఆసక్తి హానేః- విధి సన్నిహితత్వము లేనందున, రసతమత్వాది దృష్టి విషయకమైన విధానముననది

న- సంభవించదు.

ఉత్కర్షః కల్ప్యతే చేత్- ఈ వాక్యము విధి అభావము లేకున్ననూ స్తుతి పరత్వముచే స్వీకారము చేయవలెననిన

తత్- ఆ ఉత్కర్ష కల్పన

అగతిక విషయే- ఇతర నిర్వాహకమునకు అవకాశము లేనపుడు,

ప్రసహ్య - బలాత్కారముచేత

ప్రసహ్యామ్- సహించుకొన వలెను| అంగీకరించవలసివచ్చును. ఇచ్చట, రసతమత్వాది అపూర్వమైన దృష్టిని విధించుట చేత, వేరొక గతి లేనపుడు చెప్పబడు ఉత్కర్షము సంభవించదు.

కించ విద్యా విధీనామ్ మధ్యే- అనేక విధుల మధ్య రసతమత్వాది దృష్టిని ప్రతిపాదించు

ఇదం వచనం ఇతి- రసతమత్వాది దృష్టిని విధించు వచనము ఇది యని

ఏతత్- ఈ వాక్యము

విద్యార్థం తు స్యాత్- అట్లే ఉపాసించుట కొరకు విధించబడినది తప్ప స్తుతి యని చెప్పరాదు.

## 401. కించ ప్రాప్తేరభావాన్న తదనువదనం నాధిరోప్యస్తుతిర్వా

**401. కించ ప్రాప్తేరభావాన్న తదనువదనం నాధిరోప్యస్తుతిర్వా**

**యుక్తా విధ్యేకవాక్యే గతిరియమగతేః సాత్రనాసక్తి హానేః|**

**ఉత్కర్షః కల్ప్యతే చేదగతికవిషయే తత్ ప్రసహ్య ప్రసహ్యామ్**

**మధ్యే విద్యావిధీనాం వచన మిదమితి స్యాత్ తు విద్యార్థమేతత్||**

ఛాందోగ్యమున "స ఏష రసానాం రసతమః పరమ పరార్ధ్య అష్టమో య ఉద్గీథః" మొదలైన వాక్యముల కాన్పడు "రసతమ" ఇత్యాది వాక్యములు, జుహూః స్వర్గలోక ఆహవనీయః" ఇత్యాది వాక్యములందు 'స్తోత్రము చేయబడినట్లు, చెప్పెడు పద్ధతిననుసరించి, యజ్ఞమునకు అంగభూతమైన ఉద్గీథము స్తుతి రూపమును పొందవచ్చును, అని ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలననగా ఉద్గీథాదులు క్రతువునకు అంగమని విధించు ప్రకరణము అచ్చట లేదు, అపూర్వమైన నిర్దేశమునకు అప్రాప్తమైన అర్థమును చెప్పుట యుక్తము. ఉద్గీథమును విధించు ప్రకరణముననే ఈ వాక్యము వచ్చిన, అట్లు అర్థప్రశంసారూపార్థవాదమును చెప్పవచ్చును. ఉద్గీథమును విధించు ప్రకరణమున అట్లు లేని కారణముననూ, అపూర్వమైన అర్థమును విధించు యోగముండుట వలననూ, ఇది అర్థవాదము కాదు. మరియును ఈ ప్రకరణమున నానా విధములుగా ఆయా రూపములచే దర్శించుటను విధించుట

రసతమత్వ దృష్టిని విధించుటతో ఉపలభ్యమగుచున్నది.ఈ కారణము చేతను, వేరొక దానికి అంగమని విధించు వాక్యము లేకుండుట వలనను "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" అను ఉద్గీథోపాసన ఫలము చెప్పబడుట చేతను ఇచ్చట, కల్పించబడిన విధియే యుక్తమైనది. కనుక, ఈ వాక్యమునకు అర్థవాదత్వము చెప్పుట కుదరదు.

(వెనుక శ్లోకమున ప్రతిపాదింప బడిన సిద్ధాంతమునకు) మరియొక కారణము ఈ శ్లోకమున చెప్పబడు చున్నది.

రసతమత్వాదులు ఇతర సందర్భముల విధించబడకుండుట వలన, దానిని ఇచ్చట వర్తింపజేయుటకు కుదరదు. "యుక్తా" అను పదమునకు "యుక్తమ్" అను లింగ పరిణామమును చేసికొనవలసి వచ్చును. వేరొక చోట విధించబడినచో, మరియొక చోట దానిని వర్తింప చేసికొనవచ్చును. ఇచ్చట అట్లు కుదరదు అని భావము.

వేరొక చోట అధిరూపము చేయబడిన రసతమత్వాదుల స్తుతి కూడ ఇచ్చట యుక్తము కాదు. ఒక చోట విధించినచో, దాని స్తుతి వేరొక చోట చేయబడవచ్చును. "విధినాతు ఏక వాక్యత్వాత్ స్తుత్యర్థేన విధీనాంస్యు:" అను న్యాయముననుసరించి విధి తోడనే కూడి ప్రతిపన్నమైన వాక్యమునందు, వేరొక మార్గము లేనపుడు, దాని ప్రశంసారూపమైన "అర్థవాదము" యుక్తమగును.

అట్టి గతియును అనగా అట్టి అవకాశమును

రసతమత్వాది దృష్టి విషయకమైన వాక్యమున లేదు. విధి సన్నిహితత్వము కూడ లేనందున, రసతమత్వాది దృష్టి విషయకమైన విధానముననది సంభవించదు.

ఈ వాక్యము విధి అభావము లేకున్ననూ స్తుతి పరత్వముచే స్వీకారము చేయవలెననిన

ఈ శ్లోకమున, రసతమత్వ దృష్టి ఉద్గీథమునకు విధించబడినదియా, లేదా అను విషయము వితర్కించి నిర్ణయించుచున్నారు. పూర్వ పక్షమున, "రసతమత్వమనునది ఉద్గీథ ప్రశంసార్థము ఏర్పడినది" యని చెప్పబడినది. "దీనికి సమాధానముగా, ఒక అంశపు ప్రశంస కావలెననిన, ఒక చోట అది విధించబడవలసి యుండవలెను. అట్లు రసతమత్వ దృష్టి ఉద్గీథమునకు వేరొక చోట విధించబడి యుండనందున, ఇది విధియే తప్ప స్తుతి కాదు" అని సిద్ధాంతభాగమున నిష్కర్షించబడినది.

ఆ ఉత్కర్ష కల్పన

ఇతర నిర్వాహకమునకు అవకాశము లేనపుడు,

బలాత్కారముచేత

సహించుకొన వలెను( అంగీకరించవలసి వచ్చును). ఇచ్చట, రసతమత్వాది అపూర్వమైన దృష్టిని విధించుట చేత, వేరొక గతి లేనపుడు చెప్పబడు ఉత్కర్షము సంభవించదు. అనేక విధుల మధ్య రసతమత్వాది దృష్టిని ప్రతిపాదించు రసతమత్వాది దృష్టిని విధించు వచనము ఇది యని ఈ వాక్యము అట్లే ఉపాసించుట కొరకు విధించబడినది తప్ప స్తుతి యని చెప్పరాదు.

## 402. విద్యార్థత్వేఽపి యుక్తా స్తుతిరియమసతః కీర్తనాదిత్య యుక్తమ్

**402. విద్యార్థత్వేఽపి యుక్తా స్తుతిరియమసతః కీర్తనాదిత్య యుక్తమ్**

**దృష్ట్యుద్దేశేతిచారాదథ చ విశయనం స్యాదితిత్వర్భకోక్తిః|**

**నిత్యేఽస్మిన్ హ్యప్రమాణం ప్రసజతి నిగమోయుక్తివార్యత్వపక్షే**

**త్విత్థంభావే బుభుత్స్యే వచ ఇహ ఫలవత్ దృష్టివిధ్యర్థమేవ||**

విద్యార్థత్వేఽపి- మీరు చెప్పునట్లు ఇది ఉపాసనమునకైననూ

అసతః కీర్తనాత్- లేని అర్ధమును చెప్పు కారణమున

ఇయమ్ స్తుతిః ఇత్యుక్తా- ఇది స్తుతి యని చెప్పుట ఉచితమైనది" అనగా లేని అర్ధమును చెప్పుటయే కదా స్తుతి అని చెప్పనగును

ఇతి అయుక్తమ్- అని ఇట్లు సందేహించుటయును అయుక్తము.

దృష్ట్యుద్దేశే అతిచారాత్- "గరుడమాత్మానం ధ్యాయేత్" ఇత్యాది దృష్టి విధి యందు లేని అర్ధమును చెప్పబడునది యున్ననూ అది స్తుతిరూపము కాని కారణమున మీరు చెప్పెడు నియమమును ఉల్లంఘించినట్లే యగును.

అథ చ విశయనం స్యాదితి- అ అట్లయినను సందేహమే కల్గును. అందువలన, రసతమత్వాది వాక్యము విధియా లేక స్తుతియా అను విషయమున సందేహమే కల్గునని యనినచో

అర్భకోక్తిః- అది బాలభాషితమగును.

అస్మిన్- ఈ సందేహమున

నిత్యే- నియమవిశేషమును చూపిన పిదప సర్వథా అది సంభవము అని అంగీకరించిన,

నిగమః అప్రమాణం హి ప్రసజతి- "వేదము ప్రమాణము కాదు" అని చెప్పవలసి వచ్చును. నిత్యమైన సందేహము ఎల్లెడలా, ఎల్లప్పుడును సులభముగా నుండుటచేత వేదము అప్రమాణమని చెప్పినట్లగును

యుక్తి వార్యత్వ పక్షేతు- సంశయము విశేషమైన యుక్తిచేత నివారించవచ్చునను పక్షము కూడ

ఇత్థమ్ భావే బుభుత్స్యే- "ఇతి కర్తవ్యతా భాగం మీమాంసా పూరయిష్యతి" అను వాక్యమునను సరించి న్యాయపర్యాలోచనారూపమైన అంగమును అపేక్షించుట వలన

ఇహ- ఈ ప్రకరణమున

ఫలవత్- "యదేవ విద్యయా కరోతి, తదేవ వీర్యవత్తరం భవతి" ఇత్యాది ఫలసమేతములైన విషయములుగల రసతమత్వాది వచనములు

దృష్టి విద్యర్థమేవ- ఉద్గీథమునందు రసతమత్వాది దృష్టిని విధించుటకే ఏర్పడినది" అనునదియే సిద్ధాంతమగును.

మీరు చెప్పునట్లు ఇది ఉపాసనమునకైననూ లేని అర్థమును చెప్పు కారణమున ఇది స్తుతి యని చెప్పుట ఉచితమైనది" అనగా 'లేని అర్థమును చెప్పుటయే కదా స్తుతి అని చెప్పనగును'

అని ఇట్లు సందేహించుటయును అయుక్తము.

"గరుడమాత్మానం ధ్యాయేత్" ఇత్యాది దృష్టి విధి యందు లేని అర్థమును చెప్పునది యున్ననూ అది స్తుతిరూపము కాని కారణమున మీరు చెప్పెడు నియమమును ఉల్లంఘించినట్లే యగును.

అట్లయినను సందేహమే కల్గును. అందువలన, రసతమత్వాది వాక్యము విధియా లేక స్తుతియా అను విషయమున సందేహమే కల్గునని యనినచో

అది బాలభాషితమగును.

ఈ సందేహమువిషయమున,

నియమవిశేషమును చూపిన పిదప సర్వథా అది సంభవము అని అంగీకరించిన,

"వేదము ప్రమాణము కాదు" అని చెప్పవలసి వచ్చును. అనగా నిత్యమైన సందేహము ఎల్లెడలా, ఎల్లప్పుడును సులభముగా నుండుటచేత వేదము అప్రమాణమని చెప్పినట్లగును. సంశయము విశేషమైన యుక్తిచేత నివారించవచ్చునను పక్షము కూడ "ఇతి కర్తవ్యతా భాగం మీమాంసా పూరయిష్యతి" అను వాక్యముననుసరించి న్యాయపర్యాలోచనారూపమైన అంగమును అపేక్షించుట వలన ఈ ప్రకరణమున "యదేవ విద్యయా కరోతి, తదేవ వీర్యవత్తరం భవతి" ఇత్యాది ఫలసమేతములైన విషయములుగల రసతమత్వాది వచనములు ఉద్గీథమునందు రసతమత్వాది దృష్టిని విధించుటకే ఏర్పడినవి" అని ఈ శ్లోకమున సిద్ధాంతము నిష్కర్షించబడుచున్నది.

ఇంతటితో "స్తుతిమాత్రాధికరణము" ముగిసినది.

## ||పారిప్లవార్థాధికరణము||3-4-3||

## ||సూ.||పారిప్లవార్థా ఇతి చేన్న విశేషితత్వాత్||3-4-23||

(ఆఖ్యాయికాః- ఉపాఖ్యానములు)

పారిప్లవార్థాః ఇతి చేత్- పారిప్లవార్థములనినచో

న- (అది) సరి కాదు.(ఏలనన)

విశేషిత్వాత్- ప్రత్యేకముగా చెప్పబడినందున

ఉపనిషత్తులలోని ఉపాఖ్యానములు కూడ అశ్వమేధయజ్ఞమున ఉపయోగింపబడునవియే ననిన నది సరి కాదు. ఏలననగా అవి ప్రత్యేకముగా చెప్పబడినవి.

## ||సూ.||తథా చైకవాక్యోపబంధాత్|| 3-4-24||

తథా చ- అట్లగునేని

ఏక వాక్యోపబంధనాత్- విధివాక్యముతో ఒకే వాక్యముగా కలసి యుండుట అనగా ఏక వాక్యత సిద్ధించుట వలన

అట్లైన ఏకవాక్యత సిద్ధించును.

వెనుక అధికరణమున రసతమత్వాదులు ఉద్గీథమునకు స్తుతించుటకను వాదము నిరాకరించబడినది. ఈ అధికరణమున బ్రహ్మవిద్యాప్రకరణమున నున్న ఉపాఖ్యానములు కూడ స్తుత్యర్థము చెప్పబడలేదు అని తెలియ జేయబడుచున్నది.

**పూర్వపక్షము-**

పారిప్లవమనునది అశ్వమేధమున విధింపబడిన ఒక స్తుతి. "సర్వాణి ఉపాఖ్యాని పారిప్లవే శంసంతి" ("అన్ని ఉపాఖ్యానములను పారిప్లవమున చెప్పవలెను")అని చెప్పబడుట వలన అట్లే, ఉపనిషత్తులలో నున్న ఉపాఖ్యానములును దాని అంగములే కాని బ్రహ్మవిద్యను స్తుతించుటకు ఏర్పడినవి కాదు.

**సిద్ధాంతము-**

1. శ్రుతులలో అన్ని ఉపాఖ్యానములును పారిప్లవముచే చెప్పబడుట లేదు. ఏలననగా, పారిప్లవ సంబంధితములైన ఆఖ్యానములు ప్రత్యేకముగా చెప్పబడినవి. శ్రుతి "ఆఖ్యానాని శంసంతి" అని

ప్రారంభించి, "మనుర్వైవస్వతో రాజా" ఇత్యాది వాక్యములచే మన్వాదుల చరిత్రములే చెప్పవలెనని తెలియ జేయుచున్నది. కనుక, శ్రుతులలో చెప్పబడిన ఆఖ్యానములన్నియు పారిప్లవార్థములు కాదు. అవి బ్రహ్మవిద్యను విధించుటకే చెప్పబడినవి.

2. "ఆత్మావా అరే ద్రష్టవ్యః..." ఇత్యాది విధి వాక్యములచే ఏకవాక్యతయా ఉపపన్నమైన అర్థము ఒకే వాక్యముగా అన్వయించుటకు ఉపనిషత్తులలో నున్న ఆఖ్యానములు బ్రహ్మవిద్యను విధించుటకేనని తెలియుచున్నది. యజుర్వేదమున, అగ్ని రోదించినట్లుగను, అతని కన్నీరు రజతముగా పరిణమించినట్లుగను ("సోఽరోదీత్") ఒక ఉపాఖ్యానమున చెప్పబడుచున్నది. ఇట్లు రోదనము వలన ఉద్భవించుట వలన రజతము పరిశుద్ధమైనది కాదని వెండి నాణెమును దానాదుల యందు నిషేధించుట అయినది. ఈ ఉపాఖ్యానము యాగవిధితో సంబంధించినది తప్ప పారిప్లవమునకై ఏర్పడినది కాదని నిష్కర్షించబడినది. అటులనే బ్రహ్మవిద్యావిధులతో సంబంధము కల ఉపాఖ్యానములు ఆ విద్యలను విశేషించుటకు ఏర్పడినవి తప్ప పారిప్లవమునకై కాదనునది స్పష్టమగుచున్నది.

విద్యాసు- కౌషీతకీ, ఛాందోగ్యాదుల యందు వచ్చు బ్రహ్మవిద్యల ప్రకరణముల యందు

ఆఖ్యాన భేదాః- "ప్రతర్దనోహవై దైవోదాసిః ఇంద్రస్య ప్రియంధామ ఉపజగామ", "శ్వేతకేతుర్హారుణేయ ఆస" ఇత్యాది కథాభాగ విశేషములు

విధి మహిమ హృతాః- "ఆఖ్యానాని శంసంతి" ఇత్యాది సామాన్యమైన శబ్దములతో కూడిన విధి కారణముగా ఆ ప్రయోజనమునకే ఏర్పడును. అందువలన

పారిప్లవార్థాః సంతు- పారిప్లవార్థములే యగును. అని

న స్యుః- ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలననగా

ప్రకరణ పఠితైః- ఆ యా ఆఖ్యానముల ప్రకరణముల యందు విధించిన

విద్యా విధానైః- ఉపాసనముల విధుల అర్థవత్త్వమును చెప్పుటకు

కౌషీతకీ, ఛాందోగ్యాదులలో వచ్చు బ్రహ్మవిద్యల ప్రకరణముల యందు

"ప్రతర్దనోహవై దైవోదాసిః ఇంద్రస్య ప్రియంధామ ఉపజగామ", "శ్వేతకేతుర్హారుణేయ ఆస" ఇత్యాది కథాభాగ విశేషములు "ఆఖ్యానాని శంసంతి" ఇత్యాది సామాన్యమైన శబ్దములతో కూడిన విధి కారణముగా ఆ ప్రయోజనమునకే ఏర్పడును. అందువలన నవి పారిప్లవార్థములే యగును. అని ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలననగా

ఆ యా ఆఖ్యానముల ప్రకరణముల యందు విధించిన ఉపాసనావిధుల అర్థవత్త్వమును చెప్పుటకు

## 403. విద్యాస్వాఖ్యాన భేదా విధిమహిమహృతాః సంతు పారిప్లవార్థాః

**403. విద్యాస్వాఖ్యాన భేదా విధిమహిమహృతాః సంతు పారిప్లవార్థాః**

**న స్యుర్విద్యావిధానైః ప్రకరణపఠితైరేక వాక్యత్వ దృష్టేః|**

**మన్వాద్యాఖ్యానమాత్రం భవతి చ కథితం తత్ర పారిప్లవార్థమ్**

**తేనాకాంక్షానివృత్తౌ న తదధిక పరాఖ్యానతాదర్థ్యక్లృప్తిః||**

ఏకవాక్యత్వదృష్టేః- వాటితో ఏకవాక్యత్వము కనబడుట చేత అనగా ఆయా ప్రకరణముల యందు ఆ యా ఉపాసనములను విధించుట యందు వాటికి సంబంధించిన ఏకవాక్యత్వమును పొందుట వలన కేవలము ఉపాఖ్యానములను చెప్పుటకు ఏర్పడలేదు.

తత్ర చ- ఉపాఖ్యానములను చెప్పవలెనను విధిప్రకరణమున

కథితమ్- "మనుర్వైవస్వతో రాజా" మొదలుగా చెప్పబడిన

మన్వాద్యాఖ్యాన మాత్రమ్- "మనువు" మొదలైన వారి కథావిశేష మాత్రము

పారిప్లవార్థం భవతి- ఉపాఖ్యానములను ప్రశంసించుటకు ఏర్పడును.

తేన- "మనువు" మొదలైన వారి ఆఖ్యానము వలన

ఆకాంక్షా నివృత్తౌ- "శంసంతి" అను విధికి విషయము సిద్ధించుట వలన

తదధిక పరాఖ్యాన తాదర్థ్యక్లృప్తిః న- వాటి కన్న ఇతర ఆఖ్యానముల కథలను చెప్పుటకే అనగా పారిప్లవార్థమునకు ఏర్పడినవి అనెడు అర్థకల్పన అయుక్తమే యగును.

ఇంతటితో "పారిప్లవార్థాధికరణము" ముగిసినది.

వాటితో ఏకవాక్యత్వము కనబడుట చేత అనగా ఆయా ప్రకరణముల యందు ఆ యా ఉపాసనములను విధించుటలో వాటికి సంబంధించిన ఏకవాక్యత్వమును పొందుట వలన కేవలము ఉపాఖ్యానములను చెప్పుటకు అవి ఏర్పడలేదు. ఉపాఖ్యానములను చెప్పవలెనను విధిప్రకరణమున

"మనుర్వైవస్వతో రాజా" మొదలుగా చెప్పబడిన "మనువు" మొదలైన వారి కథావిశేష మాత్రము ఉపాఖ్యానములను ప్రశంసించుటకు ఏర్పడును. "మనువు" మొదలైన వారి ఆఖ్యానము వలన "శంసంతి" అను విధికి విషయము సిద్ధించుట వలన వాటి కన్న ఇతర ఆఖ్యానముల కథలను చెప్పుటకే అనగా పారిప్లవార్థము ఏర్పడినవి అనెడు అర్థకల్పన అయుక్తమే యగును.

## ||అగ్నింధనాధికరణము|| 3-4-4||

## ||సూ.||అత ఏవ చాగ్నింధనాద్యనపేక్షా||3-4-25||

అత ఏవ- అందువలననే

విద్యా- ఊర్ధ్వరేతస్కాద్యాశ్రమస్థుల బ్రహ్మవిద్య

అగ్నింధానాద్యనపేక్షా- అగ్న్యాధానాది కర్మల నపేక్షించునది కాదు.

కనుకనే ఊర్ధ్వరేతస్కాద్యాశ్రమస్థులకు గల బ్రహ్మవిద్యా విషయమున అగ్న్యాధానాది కర్మముల సహకారమనావశ్యకము. అనగా అగ్నిహోత్రాది కార్యములపేక్షించబడవు.

వెనుక, సన్న్యాసులకు కూడ బ్రహ్మవిద్యార్హత కలదని చెప్పబడినది. (తరువాత రెండు అధికరణములు ప్రాసంగికములు). తదనంతరము, అట్టి వారికి యజ్ఞాదులు లేకపోవుట వలన, బ్రహ్మవిద్య కర్మకు అంగముగా కుదరదని నిరూపించబడినది. అటు పిమ్మట, యజ్ఞాది కర్మల నపేక్షించు బ్రహ్మవిద్యా విషయమున, అవి లేని సన్న్యాసులకు అధికారమెట్లు కల్గును అను ఆక్షేపమునకు ఈ అధికరణమున ఉత్తరమీయబడుచున్నది.

**సిద్ధాంతము-**

"యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి" (కఠ. 1-2-15) ("ఏ పరమాత్మను పొందవలెనని కోరి బ్రహ్మచర్యమును అనుష్ఠించుచున్నారో"), "యే చే మేऽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే" (బృ. 6-4-2)("ఈ అరణ్యములలో ఏ సన్న్యాసులు పరమాత్మను ఉపాసించుచున్నారో"), "ఏతమేవ ప్రవ్రాజినో లోక మిచ్ఛంతః ప్రవ్రజంతి" (కఠ. 1-2-15)("ఈ పరమాత్మను పొందగోరియే సన్న్యాసులు తదితరములన్నిటినీ పరిత్యజించుచున్నారు") మున్నగు వేదవాక్యము యందు సన్న్యాసులకు కూడ బ్రహ్మవిద్యాసంబంధము కలదని చెప్పబడినది. కనుక, వారి విషయమున, బ్రహ్మవిద్యానుష్ఠానమునకు అగ్నిహోత్రాది కర్మల ఆవశ్యకత

లేదు అని స్పష్టము.

## 404. యజ్ఞాదేః అంగభావాన్న తదనధికృతేః అంగినోఽధిక్రియాస్యాత్

**404. యజ్ఞాదేః అంగభావాన్న తదనధికృతేః అంగినోఽధిక్రియాస్యాత్**

**విద్యైవం నోర్ధ్వరేతస్స్వితి న బహువిధ స్వాశ్రమార్థాంగతోక్తేః|**

**విద్యాయోగశ్చతుర్ణాం విధిరపి హి సమః శ్రూయతే స్మర్యతే చ**

**ప్రాయేణౌచిత్య భూమ్నా మునిభిరభిహితం క్వాపి మోక్షాశ్రమత్వమ్||**

యజ్ఞాదేరంగభావాత్- "యజ్ఞేన దానేన తపసా అనాశకేన" ఇత్యాది శ్రుతి వచనములచే యజ్ఞాదులు బ్రహ్మవిద్యకు అంగమని ఉపదేశింపబడి యుండుట వలన

తదనధికృతేషు- అంగములైన యజ్ఞాదులను చేయు అధికారము లేనివారి యందు

అంగినః- అంగి అయిన ఉపాసనమునకు

అధిక్రియా న స్యాత్- అధికారముండదు

ఏవం ఊర్ధ్వరేతస్సు- పైన చెప్పబడిన క్రమమున ఊర్ధ్వరేతస్కులైన యజ్ఞాదులకు అధికారము లేని సంన్యాసాదులకు

విద్యా న- బ్రహ్మోపాసనము సాధ్యము కాదు. అంగము సంపూర్ణము కాక, అంగియును ఫలమునీయలేదు. యజ్ఞాది అంగములు వారికి లేకపోవుట వలన బ్రహ్మోపాసనము ఊర్ధ్వరేతస్కులకు అసంభవము

ఇతి న- ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలనన

బహువిధస్వాశ్రమార్థాంగతోక్తేః- అందరకూ సామాన్యముగా అన్వయించు సత్యవచనాదులు వారి ఆశ్రమమునకు విహితమైన జప, ఉపవాస, భగవదారాధనాదులను ఉపాసనమునకు అంగముగా నుండవలెను. అందువలన ఈ జపాదులు బ్రహ్మవిద్యకు అంగమగును.

చతుర్ణాం విద్యాయోగః- చతుర్థాశ్రమస్థులకందరకూ బ్రహ్మవిద్యాధికారమును

విధిరపి హి సమః శ్రూయతే- విధించిన శ్రుతులు సమానముగా కాన్పడును. "బ్రహ్మసంస్థః అమృతత్వమేతి" , "బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్ గృహాద్వనీభూత్వా ప్రవ్రజేత్ ఇతరథా వా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్ గృహాద్వా వనాద్వా యదహరేవ విరజేత్ తదహరేవ ప్రవ్రజేత్" ఇత్యాది శ్రుతులు ఇట్లే సమర్థించును.

స్మర్యతే చ- పరాశరాది స్మృతులందు "ప్రాజాపత్యం గృహస్థానాం బ్రాహ్మం సంన్యాసినాం స్మృతం" ఇత్యాది వాక్యములచే వారికి కూడ బ్రహ్మవిద్యాధికారము ప్రతిపాదించబడినది.

ప్రాయేణ- బహుశః

ఔచిత్యభూమ్నా- పుత్ర, కళత్రాది విరోధులతో నుండక నివృత్తి మార్గముననే ఎక్కువగా ప్రవర్తించుట వలన

మునిభిః క్వాపి- సర్వజ్ఞులైన మునులచే నాల్గు ఆశ్రమములందును సంన్యాసాశ్రమమే

మోక్షాశ్రమత్వం అభిహితమ్- మోక్షాశ్రమమని చెప్పబడినది.

"యజ్ఞేన దానేన తపసా అనాశకేన" ఇత్యాది శ్రుతి వచనములచే యజ్ఞాదులు బ్రహ్మవిద్యకు అంగమని ఉపదేశింపబడి యుండుట వలన అంగములైన యజ్ఞాదులను చేయు అధికారము లేనివారి యందు

అంగి అయిన ఉపాసనమునకు అధికారముండదు పైన చెప్పబడిన క్రమమున ఊర్ధ్వరేతస్కులైన యజ్ఞాదులకు అధికారము లేని సంన్యాసాదులకు

బ్రహ్మోపాసనము సాధ్యము కాదు. అంగము సంపూర్ణము కాక, అంగియును ఫలమునీయలేదు. యజ్ఞాది అంగములు వారికి లేకపోవుట వలన బ్రహ్మోపాసనము ఊర్ధ్వరేతస్కులకు అసంభవము

ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలనన అందరకూ సామాన్యముగా అన్వయించు సత్యవచనాదులు వారి ఆశ్రమమునకు విహితమైన జప, ఉపవాస, భగవదారాధనాదులు ఉపాసనమునకు అంగముగా నుండవలెను. అందువలన ఈ జపాదులు బ్రహ్మవిద్యకు అంగమగును. చతుర్థాశ్రమస్థులకందరకూ బ్రహ్మవిద్యాధికారమును విధించిన శ్రుతులు కూడ "బ్రహ్మసంస్థః అమృతత్వమేతి" , "బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్ గృహాద్వనీభూత్వా ప్రవ్రజేత్ ఇతరథా వా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్ గృహాద్వా వనాద్వా యదహరేవ విరజేత్ తదహరేవ ప్రవ్రజేత్" ఇత్యాదిగా ఇట్లే సమర్థించును.

పరాశరాది స్మృతులందు "ప్రాజాపత్యం గృహస్థానాం బ్రాహ్మం సంన్యాసినాం స్మృతం" ఇత్యాది వాక్యములచే వారికి కూడ బ్రహ్మవిద్యాధికారము ప్రతిపాదించబడినది.

బహుశః

పుత్ర, కళత్రాది విరోధులతో నుండక నివృత్తి మార్గముననే ఎక్కువగా ప్రవర్తించుట వలన

సర్వజ్ఞులైన మునులచే నాల్గు ఆశ్రమములందును సంన్యాసాశ్రమమే మోక్షాశ్రమమని చెప్పబడినది. కనుక, సంన్యాసులకు బ్రహ్మవిద్యాధికారము కలదనుట స్పష్టము.

ఇంతటితో అగ్నీంధనాధికరణము ముగిసినది.

## ||సర్వాపేక్షాధికరణము||3-4-5||

## ||సూ.|| సర్వాపేక్షా చ యజ్ఞాది శ్రుతేరశ్వవత్|| 3-4-26||

యజ్ఞాది శ్రుతేః- "యజ్ఞేన దానేన.." ఇత్యాది శ్రుతివచనములను బట్టి

సర్వాపేక్షా చ- బ్రహ్మవిద్య సర్వాశ్రమ కర్మాపేక్ష కలది. ఎట్లనిన

అశ్వవత్- అశ్వము వలెనే

ప్రయాణసాధనమైన అశ్వమునకు జీను, కళ్ళెము ఇత్యాదులు అపేక్షితములైనట్లు,

"యజ్ఞేన దానేన..." ఇత్యాది శ్రుతి వచనములలో చెప్పబడినట్లు, గృహస్థుల విషయమున, బ్రహ్మవిద్య అగ్నిహెూత్రాది కర్మాపేక్షితమై యుండును.

వెనుకటి అధికరణమున, సంన్యాసుల విషయమున బ్రహ్మవిద్యోపాసనమునకు యజ్ఞాదికర్మలు ఆవశ్యకము కాదు అని నిరూపించబడినది. ఇక, గృహస్థుల విషయము ఈ అధికరణమున వివరించబడుచున్నది.

**పూర్వపక్షము-**

"తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసానాశకేన" (బృ. 6-4-22)(పరమాత్మను బ్రహ్మజ్ఞానులు వేదాధ్యయనము, యజ్ఞము, దానము, ఉపవాసరూపమైన తపములచేత తెలియగోరు చున్నారు.) అను శ్రుతి వాక్యమున యజ్ఞాదులు బ్రహ్మోపాసనమునకు సాధనముగా చెప్పబడుచున్ననూ, "వివిదిషంతి" (తెలియగోరుచున్నారు) అను క్రియా పదము వలన యజ్ఞాదులు తెలియగోరుటకు మాత్రము సాధనము తప్ప బ్రహ్మవిద్యకు కాదని తెలియుచున్నది. కనుక యజ్ఞాదులు బ్రహ్మవిద్యకు నేరుగా అంగములు కావు.

**సిద్ధాంతము-**

గృహస్థుల విషయమున బ్రహ్మవిద్యోపాసనమునకు యజ్ఞాది కర్మలు ఆవశ్యకమే యగును. వెనుక చెప్పబడిన "యజ్ఞేన.." ఇత్యాది శ్రుతివచనము ఆ విషయమునే తెలియ జేయుచున్నది. ప్రయాణమునకు అశ్వమునుపయోగించినపుడు జీను, కళ్ళెము ఇత్యాది ఉపకరణము లెట్లు ఆవశ్యకములో అట్లే యజ్ఞాదులు కూడ బ్రహ్మవిద్యాపాసనమునకు గృహస్థ విషయమున ఆవశ్యకములే యగును.

## 405. త్యక్తే యజ్ఞాదిధర్మే పరభజన విధేః ఊర్ధ్వరేతస్సు దృష్ట్యా

**405. త్యక్తే యజ్ఞాదిధర్మే పరభజన విధేః ఊర్ధ్వరేతస్సు దృష్ట్యా**

**విద్యా తేనానపేక్షా గృహవతి చ భవేదిత్యనాలోచితోక్తిః|**

**యజ్ఞేనేత్యాదికాభిః శ్రుతిభిరవగతా హ్యస్య సాతత్రసాధ్యా**

**జిజ్ఞాసార్థత్వవాదో జిగమిషతి పదేత్యాదినీత్యా నివర్త్యః||**

ఊర్ధ్వరేతస్సు- సంన్యాసాదుల విషయమున

యజ్ఞాదిధర్మే త్యక్తే- యజ్ఞాది ధర్మములు పరిత్యజించబడిననూ

పరభజనవిధేః దృష్ట్యా- పరమాత్మోపాసనానుష్ఠానముండుట వలన

గృహవతి చ- గృహస్థులకు కూడ

విద్యా- బ్రహ్మోపాసనము

తేనానపేక్షాభవేత్- యజ్ఞాదులను అంగముగా అపేక్షించకనే యుండును

ఇతి అనాలోచితోక్తిః- ఇట్లు చెప్పుట అనాలోచితమైనది.

అస్య- ఈ గృహస్థునికి

సా- బ్రహ్మవిద్య

యజ్ఞేన ఇత్యాదికాభిః శ్రుతిభిః- "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన.." ఇత్యాది శ్రుతుల వలన

తత్రసాధ్యా హి అవగతా- యజ్ఞదానాది కర్మానుష్ఠానములచే సాధ్యమగునని తెలియనగును.

జిజ్ఞాసార్థత్వవాదః- "వివిదిషంతి" అని ఇట్లు యజ్ఞాదులు జ్ఞానమునకు ఇచ్ఛాసాధనములుగా చెప్పెడు శ్రుతివచనములు

పదాజిగమిషతి ఇత్యాది నీత్యా నివర్త్యః- పాదము గమన సాధనమై ఇచ్ఛకు మాత్రమే సాధనమెట్లు కాజాలదో, అట్లే ఇచ్ఛా విషయమైన జ్ఞానసాధనత్వమును అంగీకరించి అది ఇచ్ఛామాత్రసాధనమను భావము పరిహరించబడ వలసి యుండును.

"సంన్యాసాదుల విషయమున యజ్ఞాది ధర్మములు పరిత్యజించబడిననూ పరమాత్మోపాసనానుష్ఠానముండుట వలన

గృహస్థులకు కూడ

బ్రహ్మోపాసనము యజ్ఞాదులను అంగముగా అపేక్షించకనే యుండును"

అని ఇట్లు చెప్పుట అనాలోచితమైనది.

ఈ గృహస్థునికి "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన.." ఇత్యాది శ్రుతుల వలన యజ్ఞదానాది కర్మానుష్ఠానములచేతనే ఆ బ్రహ్మవిద్య సాధ్యమగునని తెలియనగును. అయినచో,

"వివిదిషంతి" అను క్రియా పదము వలన యజ్ఞాదులు అట్టి కోరికకు మాత్రమే సాధనములుగా శ్రుతివచనములు చెప్పుచున్నవి కదా అను సందేహమునకు ఇచ్చట ఒక ఉదాహరణము ద్వారా సమాధానము తెలుపుచున్నారు.

మనకు అంగమై గమన సాధనమైన పాదము, కేవలము గమనేచ్ఛకు మాత్రమే సాధనమని, గమనమునకు సాధనము కాదనియు చెప్పజాలము కదా! అట్లే యజ్ఞాదులు గృహస్థ విషయమున బ్రహ్మోపాసనమునకు అంగములే అగును.

## 406. నన్విచ్ఛార్థత్వహానిః జిగమిషతి పదేత్యాదికే గత్యభావాత్

**406. నన్విచ్ఛార్థత్వహానిః జిగమిషతి పదేత్యాదికే గత్యభావాత్**

**శ్రుత్యుక్తేఽస్మిన్ స్తథా నేత్యసదిహ చ యతో గత్యభావః సమానః|**

**ఇచ్ఛాస్యాత్ ధీవిశేషాత్ తదనుపజననే కర్మభిః సాన సాధ్యా**

**జిజ్ఞాసాం ప్రాప్తుమిచ్ఛోర్న చ న భవతి తజ్జ్ఞానమిష్టం పురైవ||**

జిగమిషతి పదా ఇత్యాదికే ఇచ్ఛార్థత్వ హానిః గత్యభావాత్- "పాదములతో నడచుటకు కోరుచున్నాడు" అనుచోట, "కోరుచున్నాడు" అను అర్థము యొక్క త్యాగము గమనేచ్ఛకు సాధనమని చెప్పు అర్థము బాధించబడుట వలన వేరొక మార్గము లేక గమనముననే పర్యవసించును,

శ్రుత్యుక్తే అస్మిన్-శ్రుతి యందు చెప్పబడిన యజ్ఞాదుల సాధనత్వము కొరకైనచో

తథా న- అట్టి ఇతర ప్రమాణము వలన బాధ అనగా ఇబ్బంది లేదు. కనుక శ్రుతి ఎట్లు చెప్పునో అట్లే మనము విశ్వసించవలెను. అని

ఇతి అసత్- ఇట్లు సందేహించుట అయుక్తము.

ఇహ చ- ఇచ్చట కూడ అనగా శ్రుత్యుక్తమైన ఈ వాక్యమునను

యతః- ఇచ్ఛార్థత్వమునకు ఇబ్బంది కల్గుట

గత్యభావః సమానః- ఇతర నిర్వాహకమున లేకుండుటకు సమానమే యగును. శ్రుతి కూడ ఇతర ప్రమాణమునకు విరుద్ధమైనదానిని ప్రతిపాదించదు. ఇచ్చటనూ, "కోరుకొను చున్నారు" అనుటకు వేరొక అర్థమును చెప్పుటకు అవకాశము లేదు.

ధీవిశేషాత్ ఇచ్ఛాస్యాత్- విషయవైలక్షణ్య జ్ఞానము చేత కోరిక జనించును.

తదనుపజననే- విషయవైలక్షణ్య జ్ఞానము ఉత్పత్తి కాకున్న

సా- ఆ ఇచ్ఛ

కర్మభిః- యజ్ఞాదులచే

న సాధ్యా- కల్గుట సాధ్యము కాదు.

జిజ్ఞాసాం ప్రాప్తుమ్ ఇచ్ఛోః- జిజ్ఞాసప్రాప్తి కొరకై కర్మానుష్ఠానము చేయు పురుషునికి

తజ్జ్ఞానం పురైవ ఇష్టం ననభవతి- కర్మానుష్ఠానముచే ఉత్పన్నమగు ఇచ్ఛకు విషయమైన జ్ఞానము "కర్మానుష్ఠానమునకు పూర్వమే ఇష్టమై యుండదు" అని లేదు. అనగా ఇష్టమే యగును.

వెనుక శ్లోకములో పాదము గమనేచ్ఛకు కాక గమనమునకు సాధనము" అను ఉదాహరణమును చూపి, అదే విధముగా,యజ్ఞాదులు కేవలము ఇచ్ఛకు కాక బ్రహ్మోపాసనమునకే సాధనములు| అంగములగునని చెప్పబడినది. కాని, ఆ ఉదాహరణము ప్రస్తుత సందర్భమునకు కుదరదను ఆక్షేపణమును ఈ శ్లోకమున సమాధానమీయబడుచున్నది.

"పాదములతో నడచుటకు కోరుచున్నాడు" అనుచోట, "కోరుచున్నాడు" అను అర్థము యొక్క త్యాగముచే అనగా గమనేచ్ఛకు సాధనమని చెప్పు అర్థము బాధించబడుట వలన వేరొక మార్గము లేక ఆ సందర్భమున గమనముననే పర్యవసించును, కాని ప్రకృతము అట్లు చెప్పుటకు అవకాశము లేదు, అనగా

శ్రుతి యందు చెప్పబడిన యజ్ఞాదుల సాధనత్వము గూర్చి అయినను

అట్లే ఇతర ప్రమాణము వలన బాధ అనగా ఇబ్బంది లేదు. కనుక శ్రుతి ఎట్లు చెప్పునో అట్లే మనము విశ్వసించవలెను. అని ఇట్లు సందేహించుట అయుక్తము. ఇచ్చట కూడ అనగా శ్రుత్యుక్తమైన ఈ వాక్యముననూ

ఇచ్ఛార్థత్వమునకు ఇబ్బంది కల్గుట ఇతర నిర్వాహకమున లేకుండుటకు సమానమే యగును. శ్రుతి కూడ ఇతర ప్రమాణమునకు విరుద్ధమైనదానిని ప్రతిపాదించదు. ఇచ్చటనూ, "కోరుకొను చున్నారు" అనుటకు వేరొక అర్థమును చెప్పుటకు అవకాశము లేదు. విషయవైలక్షణ్య జ్ఞానము చేత కోరిక జనించును. విషయవైలక్షణ్య జ్ఞానము ఉత్పత్తి కాకున్న ఆ ఇచ్ఛ

యజ్ఞాదులచే

కల్గుట సాధ్యము కాదు. జిజ్ఞాసప్రాప్తి కొరకై కర్మానుష్ఠానము చేయు పురుషునికి

కర్మానుష్ఠానముచే ఉత్పన్నమగు ఇచ్ఛకు విషయమైన జ్ఞానము "కర్మానుష్ఠానమునకు పూర్వమే ఇష్టమై యుండదు" అని లేదు. అనగా ఇష్టమే యగును. కనుక యజ్ఞాదులు బ్రహ్మోపాసనమునకు అంగములని చెప్పుటయే యుక్తము.

## 407.నన్వత్రేచ్ఛానువృత్తిం ప్రతి విహితమిదం కర్మ యోజ్యం తతః కిమ్

## 407.నన్వత్రేచ్ఛానువృత్తిం ప్రతి విహితమిదం కర్మ యోజ్యం తతః కిమ్

## నేచ్ఛార్థం ధీ విశేష ప్రజననముదితం తావతా వారితం స్యాత్|

## జ్ఞానార్థం కర్మవిధ్యంతరమపి వివిధం నాపలాపక్షమం తే

## నిధ్యాన న్యాయతోఽతస్త్వనువదతి విధేయేష్టతాం సన్ప్రయోగః||

నను- (ఈ క్రింది విధముగా) ఇంకొక ఆక్షేపమును తత్సమాధానమును చెప్పుచున్నారు.

అత్ర- "తమేతం వేదానువచనేన బ్రాహ్మణాః వివిదిషంతి యజ్ఞేన దానేన.." ఇత్యాది వాక్యముల

ఇచ్ఛానువృత్తిం ప్రతి- మరల మరల ఉపాసనేచ్ఛానువృత్తి సిద్ధించుటకు

ఇదం కర్మవిహితం యోజ్యమ్-ఈ యజ్ఞాది కర్మలు విధించబడినవి అని తెలియవలెను. అనగా మొదట సామాన్యమైన జ్ఞానము, దానివలన ఇచ్ఛ, దాని వలన కర్మానుష్ఠానము, కర్మానుష్ఠానము వలన పునః విశేషమగు ఇచ్ఛ, దానివలన ఉత్తరోత్తరమైన ఇచ్ఛ, జ్ఞానముల అనువృత్తి-- ఇట్లు ఇచ్ఛానువృత్తికై కర్మవిధానము చెప్పబడినది(అని భావము)

తతః కిమ్- ఇష్టముతో ఏ కోరిక మీకు లభించును! (అనగా కేవలము ఇష్టమున్నంత మాత్రమున కోరిక సిద్ధించదు అని భావము). ఇట్లు మీ సిద్ధాంతమునకు విరోధమే కలుగును. అనగా

జీవించువరకునూ ఇచ్ఛ అనువర్తించుటకు కర్మానుష్ఠానమును యోచించవలెననిన చేయబడు కర్మ ఎల్లెడలా అనువృత్తమగుట చేత కర్మవిచారమే పూర్వవృత్తముగా సిద్ధించును. ఇందువలన, మీ సిద్ధాంతమునకు విరోధమే యగును.

ఇచ్ఛార్థం ఉదితం ధీ విశేష ప్రజననం తావతా వారితం న స్యాత్- ఇచ్ఛ విషయవైలక్షణ్యమును పొందిన జ్ఞానమునకు అధీనమై యుండుట వలన ఆ ఇచ్ఛకు జ్ఞానవిశేషము కలగుననునది ఇట్లు కల్పించుటచే నివారితము కాదు. ఏలననగా ఇచ్ఛను ముందుకు నడపించుటకు అట్టి జ్ఞానపరంపర సిద్ధించును.

జ్ఞానార్థం వివిధం కర్మ విధ్యంతరం తేఽపి న అపలా పక్షమం- జ్ఞానోత్పత్తికి నానావిధమైన కర్మలను "క్రియావాన్ ఏషః బ్రహ్మవిదాం వరిష్ఠః", కషాయే కర్మభిః పక్వే తతోజ్ఞానం ప్రవర్తతే", " కర్మణ్యేవహి సంసిద్ధిం ఆస్థితాః జనకాదయః", "ఇయాజ సోఽపి సుబహూన్ యజ్ఞాన్ జ్ఞానవ్యపాశ్రయః" ఇత్యాది ప్రమాణములు జ్ఞానార్థమునకు కర్మానుష్ఠానమును విధించుటకును వేరొక అర్థము కల్పించి అపలాపము చేయుటకు కుదరదు.

అతస్తు- పైన చెప్పబడిన కారణములచేత

నిధ్యాన న్యాయతః- ఎట్లు "నిదిధ్యాసితవ్యః" అనుచో "సన్" ప్రయోగము ధ్యానము విధించునో, కేవలము ఇచ్ఛను విధించదో అట్లే

సన్ ప్రయోగః- "వివిదషంతి" అను ఇచ్ఛార్థమును చెప్పెడు ప్రయోగము

విధేయ ఇష్టతాం అనువదతి- విధికి విషయమైన ఆనందరూపమైన బ్రహ్మమును విషయముగా పొందుట వలన బ్రహ్మమునే ప్రతిపాదించును. కేవలము ఇచ్ఛను విధించదు.

ఈ శ్లోకమున, క్రింది విధముగా ఇంకొక ఆక్షేపమును తత్సమాధానమును చెప్పుచున్నారు.

"తమేతం వేదానువచనేన బ్రాహ్మణాః వివిదిషంతి యజ్ఞేన దానేన.." ఇత్యాది వాక్యముల యందు మరల మరల ఉపాసనేచ్ఛానువృత్తి సిద్ధించుటకు ఈ యజ్ఞాది కర్మలు విధించబడినవి అని తెలియవలెను. అనగా మొదట సామాన్యమైన జ్ఞానము, దానివలన ఇచ్ఛ, దాని వలన కర్మానుష్ఠానము, కర్మానుష్ఠానము వలన పునః విశేషమగు ఇచ్ఛ, దానివలన ఉత్తరోత్తరమైన ఇచ్ఛ, జ్ఞానముల అనువృత్తి-- ఇట్లు ఇచ్ఛానువృత్తికై కర్మవిధానము చెప్పబడినది(అని భావము)

పై ఆక్షేపణమునకు సమాధానము క్రిందనీయబడినది.

ఇష్టముతో ఏ అభిమతము మీకు లభించును! (అనగా కేవలము ఇష్టమున్నంత మాత్రమున అభిమతము సిద్ధించదు అని భావము). అనగా జీవించువరకునూ ఇచ్ఛ అనువర్తించుటకు కర్మానుష్ఠానమును యోచించవలెనని చేయబడు కర్మ ఎల్లెడలా అనువృత్తమగుట చేత కర్మవిచారమే పూర్వవృత్తముగా సిద్ధించును. ఇందువలన, మీ సిద్ధాంతమునకు విరోధమే యగును.

ఇచ్ఛ విషయవైలక్షణ్యమును పొందిన జ్ఞానమునకు అధీనమై యుండుట వలన ఆ ఇచ్ఛకు జ్ఞానవిశేషము కలగుననునది ఇట్లు కల్పించుటచే నివారితము కాదు. ఏలననగా ఇచ్ఛను ముందుకు నడపించుటకు అట్టి జ్ఞానపరంపర సిద్ధించును.

జ్ఞానోత్పత్తికి నానావిధమైన కర్మలను "క్రియావాన్ ఏషః బ్రహ్మవిదాం వరిష్ఠః", "కషాయే కర్మభిః పక్వే తతోజ్ఞానం ప్రవర్తతే", " కర్మణ్యేవహి సంసిద్ధిం ఆస్థితాః జనకాదయః", "ఇయాజ సోఽపి సుబహూన్ యజ్ఞాన్ జ్ఞానవ్యపాశ్రయః" ఇత్యాది ప్రమాణములచే జ్ఞానార్థమునకు కర్మానుష్ఠానమును విధించుటకు వేరొక అర్థము కల్పించి అపలాపము చేయుటకు కుదరదు. పైన చెప్పబడిన కారణముల చేత "నిదిధ్యాసితవ్యః" అనుచో "సన్" ప్రయోగము ఎట్లు ధ్యానము విధించునో, కేవలము ఇచ్ఛను విధించదో అట్లే

"వివిదషంతి" అను ఇచ్ఛార్థమును చెప్పెడు "సన్" ప్రయోగము విధికి విషయమైన ఆనందరూపమైన బ్రహ్మమును విషయముగా పొందుట వలన బ్రహ్మమునే ప్రతిపాదించును కాని, కేవలము ఇచ్ఛను విధించదు.

ఇంతటితో "సర్వాపేక్షాధికరణము" ముగిసినది.

## ||శమదమాద్యధికరణము||3-4-6||

## ||సూ. ||శమదమాద్యుపేతస్స్యాత్తథాపి తు తద్విధేః తదంగతయా తేషామప్యవశ్యానుష్ఠేయత్వాత్||3-4-27||

తథాపి తు- గృహస్థు కర్మాదులనాచరించుచున్నను,

శమదమాద్యుపేతః- అతడు శమదమాదులు గలవాడు

స్యాత్- కావలెను. (ఏలననగా)

తద్విధేః- "శాంతో దాంతః" అని ఆ గుణములు విధించబడుట వలన

తదంగతయా- బ్రహ్మవిద్యాంగములుగా

తేషామపి- శమదమాదులును

అవశ్యానుష్ఠేయత్వాత్- అవశ్యము అనుష్ఠింపవలసినవే యగును.

గృహస్థు కర్మలనాచరించుచున్నను, శమదమాదులను కూడ కల్గి యుండవలెను. అవి శాస్త్రమున విధింపబడినవి. కనుక, అవి బ్రహ్మవిద్యకు ఆవశ్యకములు.

వెనుకటి అధికరణమున బ్రహ్మవిద్యానిష్ఠులైన గృహస్థులు యజ్ఞాదులనాచరించవలెనని నిరూపించబడినది. ఇక, ఈ అధికరణమున వారికి శమదమాది గుణసంపత్తియును ఆవశ్యకమను విషయము నిష్కర్షించబడుచున్నది.

**పూర్వపక్షము-**

గృహస్థులు తమ బ్రహ్మోపాసనమున కర్మలను అంగముగా స్వీకరించవలెననునది శ్రుతి ప్రోక్తము. కర్మలనగా ఇంద్రియవ్యాపారములు. శమదమాది గుణములు, అట్టి ఇంద్రియనియంత్రణముతో ముడిపడి యుండును కనుక, తద్వ్యతిరేకములు. అందువలన, కర్మలను అనుష్ఠించు గృహస్థులకు శమదమాది గుణముల తప్పక కల్గియుండవలసిన ఆవశ్యకత యుండజాలదు.

**సిద్ధాంతము-**

బ్రహ్మవిద్యానిష్ఠులైన గృహస్థులకు కర్మానుష్ఠానము విహితమే అయినను, వారికి శమదమాది గుణములును ఆవశ్యకములే యగును. "తస్మాత్ ఏవం విత్ శాన్తో దాన్తః ఉపరతః తితిక్షః సమాహితో భూత్వా ఆత్మన్యేవాత్మానం పశ్యేత్"(బృ. 6-4-23)("కనుక ఈ విధముగా శాస్త్రము వలన జ్ఞానము పొందిన వాడు అంతరింద్రియమైన మనస్సును, బాహ్యేంద్రియములను తన అధీనమున నుంచుకొనిన వాడై, కామ్యకర్మలను త్యజించి సహనశీలియై చిత్తసమాధానము గలవాడై జీవాత్మ యైన తనలో పరమాత్మను చూడగలడు") అని శ్రుతుల యందు బ్రహ్మవిద్యోపాసకునికి శమదమాదుల ఆవశ్యకత విధించబడినది. బ్రహ్మవిద్యోపాసకులు శాస్త్రముల యందు విధింపబడిన క్రియల యందు ఇంద్రియవ్యాపారము, విధింపబడని క్రియలలో ఇంద్రియనిగ్రహము కల్గి యుండవలెను. కనుక, శమదమాది గుణములును బ్రహ్మవిద్యానిష్ఠులకు ఆవశ్యకములే యగును.

## 408. యజ్ఞాదివ్యాపృతత్వాదనిభృత కరణే సర్వకాలం గృహస్థే

**408. యజ్ఞాదివ్యాపృతత్వాదనిభృత కరణే సర్వకాలం గృహస్థే**

**శాంత్యాదీనామయోగాత్తదితర విషయాస్తే గుణా ఇత్యయుక్తమ్|**

**ప్రవృజ్యాదిస్థితానామపి తదుపధికానేక ధర్మప్రవృత్తేః**

**తత్సర్వం సహ్యతేచేత్ సహతదపి ఫలాద్యుజ్ఝనం చాత్ర తుల్యమ్||**

యజ్ఞాదివ్యాపృతత్వాత్- గృహస్థధర్మములైన యజ్ఞాదుల యందు ఎల్లప్పుడూ ఇంద్రియములను ఉపయోగించుట వలనను

సర్వకాలమ్- ఎల్లప్పుడూ

అనిభృతకరణే- చపలమైన ఇంద్రియములను పొంది యుండుట వలనను

గృహస్థే- గార్హస్థ్యధర్మమును అనుష్ఠించు అధికారికి

శాంత్యాదీనామయోగాత్- సర్వేంద్రియముల వ్యాపారములను నియంత్రించు శమదమాదులను అనుష్ఠించుట అశక్యమగుట చేత

తే- శమదమాది గుణములు

తదితరవిషయాః- గృహస్థునకు అన్వయించక ఇతరులకు మాత్రము అన్వయించును, అని

ఇత్యయుక్తమ్- ఇట్లు సందేహించుట అయుక్తము.

ప్రవృజ్యాదిస్థితానామపి- సంన్యాస, వానప్రస్థాది ఆశ్రమముల యందుండు అధికారులకును

తదుపధికానేక ధర్మప్రవృత్తేః- ఆయా ఆశ్రమములకు సంబంధించిన సంధ్యావందనాది అనేక ధర్మముల యందు ప్రవర్తించుట కాన్పడుట వలన

తత్సర్వమ్ సహ్యతేచేత్- ప్రవృత్తిరూపమైన ఆ వ్యాపారములనన్నిటినీ నిర్వహించినచో అనగా వారి వారి సంన్యాస, వానప్రస్థాదు యందు ఆచరించబడు వివిధములైన ధర్మానుష్ఠానము శమదమాదులకు విరోధము కానట్లు అంగీకరించినచో అదేవిధముగా

తదపి- గృహస్థాశ్రమ కర్మలు కూడ విహితములగుట చేత త్యజించుటకు అశక్యమైన శమదమాదులను అంగీకరించవలెను.

అత్ర- ఈ గృహస్థాశ్రమముననూ

ఫలాద్యుజ్ఝనంచ తుల్యమ్- ఫల, సంగ, కర్తృత్వాదుల త్యాగపూర్వకముగా కర్మానుష్ఠానము చేయవలెననునది యత్యాశ్రమమునకు ఎట్లో అట్లే సమానమైనది.

గృహస్థధర్మములైన యజ్ఞాదుల యందు ఎల్లప్పుడూ ఇంద్రియములను ఉపయోగించుట వలనను

ఎల్లప్పడూ చపలమైన ఇంద్రియములను పొంది యుండుట వలనను గార్హస్థ్యధర్మమును అనుష్ఠించు అధికారికి సర్వేంద్రియముల వ్యాపారములను నియంత్రించు శమదమాదులను అనుష్ఠించుట అశక్యమగుట చేత

శమదమాది గుణములు గృహస్థునకు అన్వయించక ఇతరులకు మాత్రము అన్వయించును, అని ఇట్లు సందేహించుట అయుక్తము. సంన్యాస, వానప్రస్థాది ఆశ్రమముల యందుండు అధికారులకును, ఆయా ఆశ్రమములకు సంబంధించిన సంధ్యావందనాది అనేక ధర్మముల యందు ప్రవర్తించుట కాన్పడుట వలన ప్రవృత్తిరూపమైన ఆ వ్యాపారములనన్నిటినీ ఒప్పుకొనినచో అనగా వారి వారి సంన్యాస, వానప్రస్థాదు యందు ఆచరించబడు వివిధములైన ధర్మానుష్ఠానము శమదమాదులకు విరోధము కానట్లు అంగీకరించినచో అదేవిధముగా

గృహస్థాశ్రమ కర్మలు కూడ విహితములగుట చేత త్యజించుటకు అశక్యమైన శమదమాదులను అంగీకరించవలెను.

ఈ గృహస్థాశ్రమముననూ ఫల, సంగ, కర్తృత్వాదుల త్యాగపూర్వకముగా కర్మానుష్ఠానము చేయవలెననునది యత్యాశ్రమమునకు ఎట్లో అట్లే సదృశమే యగును.

## 409. ప్రజ్ఞాతస్వాపరాధాః ప్రభుమనుతపనే లోకసిద్ధైరుపాయైః

**409. ప్రజ్ఞాతస్వాపరాధాః ప్రభుమనుతపనే లోకసిద్ధైరుపాయైః**

**ఆత్మార్హైరర్చయంతః క్రమశమితరుషస్తస్య సేవాం లభంతే|**

**ఇత్థం నః శాస్త్ర సిద్ధైరిదమనిదమితి స్వాధికారైర్విభక్తైః**

**నిష్ప్రత్యూహః ప్రసాదో నిరుపధి సుహృదః శ్రీధర స్యాధిగమ్యః||**

ప్రజ్ఞాతస్వాపరాధాః- తాము చేసిన అపరాధములేవియో అవి తెలిసిన వారై

అనుతపనే- పశ్చాత్తాపము కల్గుటకు

లోకసిద్ధైః- లోకమున ప్రభువులు దేనిచే సంతోషించెదరో దానిని తెలిసినవారై

ఆత్మార్హైః ఉపాయైః- ప్రభువులకు ఇష్టమైన పుష్ప, ఫలాదుల సమర్పణ, స్తోత్రాది ఉపాయములచే

ప్రభుమ్- నిగ్రహ, అనుగ్రహ సమర్థుడును, దయాళువును అయిన స్వామిని

అర్చయంతః- ఆరాధన చేయువారై

క్రమశమితరుషః- స్వల్పకాలమున శాంతించు కోపములో

తస్య- ఆ ప్రభువు యొక్క

సేవామ్- కైంకర్యమును

లభంతే- పొందెదరు.

ఇత్థమ్- ఇట్లు సేవక న్యాయముననుసరించి

నః- చేతనులమైన మనకు

శాస్త్ర సిద్ధైః- ఒక్క శాస్త్రము చేతనే తెలియ వచ్చు

ఇదమ్- ఇది కర్తవ్యమనియు, అనగా చేయవలసినదనియు అట్లే

అనిదమ్- చేయరానిది అకర్తవ్యమనియును

ఇతి- ఈ క్రమమున

స్అధికారైః- ఆయా వర్ణాశ్రమస్థులకై

విభక్తైః- విభాగము చేయబడు అనగా ఒక్కొక్క వర్ణ మరియు ఆశ్రమ కర్మములు ఇట్టివని వ్యవస్థీకరించబడిన కర్మల చేత

నిప్రత్యూహః- బ్రహ్మవిరోధులచే విడువబడినట్టి,

నిరుపధి సుహృదః శ్రీధరస్యప్రసాదః- "సుహృదం సర్వభూతానాం" అని చెప్పబడినట్లు సర్వభూతములకును సుహృత్తు అయిన, కారుణ్యాది కళ్యాణగుణములు కల్గి యుండు సమస్తజీవలోకమునకు తల్లి అయిన శ్రీదేవిని వక్షఃస్థలమున ధరించి యుండు పురుషోత్తముని అనుగ్రహము

అధిగమ్యః- ప్రథమముగా పొందవలసి యుండును. అతడు ప్రసన్నుడైనచో అలభ్యమైనది ఏదియూ లేదు.

తాము చేసిన అపరాధములేవియో అవి తెలిసిన వారై పశ్చాత్తాపము కల్గుటకు లోకమున ప్రభువులు దేనిచే సంతోషించెదరో దానిని తెలిసినవారై ప్రభువులకు ఇష్టమైన పుష్ప, ఫలాదుల సమర్పణ, స్తోత్రాది ఉపాయములచే నిగ్రహ, అనుగ్రహ సమర్థుడును, దయాళువును అయిన స్వామిని ఆరాధన చేయువారై స్వల్పకాలమున శాంతించు కోపములో ఆ ప్రభువు యొక్క

కైంకర్యమును పొందెదరు.

ఇట్లు సేవక న్యాయముననుసరించి చేతనులమైన మనకు

శాస్త్రము చేతనే తెలియ వచ్చినట్టి

ఇది కర్తవ్యమనియు, అనగా చేయవలసినదనియు అట్లే ఇది

చేయరానిది అనగా అకర్తవ్యమనియును

ఈ క్రమమున

ఆయా వర్ణాశ్రమస్థులకై

విభాగము చేయబడు అనగా ఒక్కొక్క వర్ణ మరియు ఆశ్రమ కర్మములు ఇట్టివని వ్యవస్థీకరించబడిన కర్మల చేత బ్రహ్మవిరోధులచే విడువబడినట్టి, "సుహృదం సర్వభూతానాం" అని చెప్పబడినట్లు సర్వభూతములకును సుహృత్తు అయినట్టియు, కారుణ్యాది కళ్యాణగుణములు కల్గి యుండు సమస్తజీవలోకమునకు తల్లి అయిన శ్రీదేవిని వక్షఃస్థలమున ధరించి యుండు పురుషోత్తముని అనుగ్రహము ప్రథమముగా పొందవలసి యుండును. అతడు ప్రసన్నుడైనచో అలభ్యమైనది ఏదియూ లేదు.

ఇంతటితో "శమదమాద్యధికరణము" ముగిసినది.

## ||సర్వాన్నానుమత్యధికరణము||3-4-7||

## ||సూ.|| సర్వాన్నానుమతిశ్చ ప్రాణాత్యయే దర్శనాత్||3-4-28||

ప్రాణాత్యయే- ప్రాణాపాయ దశయందే

సర్వాన్నానుమతిః- సర్వాన్నభక్షణాద్యనుజ్ఞ(ప్రాణవిద్యానిష్ఠునికి సమస్త భక్ష్యాన్నములును అనుమతించబడుట)

(భవతి- కల్గుచున్నది) ఏలనన

తద్దర్శనాత్- అపుడు మాత్రమే అట్టి భక్షణానుమతి శ్రుతియందు కనబడుట వలన

ప్రాణాపాయ దశయందు మాత్రమే అభక్ష్యభక్షణము అనుమతించబడినట్లు శ్రుతిప్రోక్తము.

## ||సూ.||అబాధాచ్చ|| 3-4-29||

అబాధాచ్చ- శాస్త్రవిధిని బాధింపనందున (ఆహారశుద్ధిని విధించు శ్రుతి వాక్యము నిరసింపబడ లేదు కనుక)

ఆహారశుద్ధిని విధించు వేదవాక్యము నిరసించబడనందున ఆపత్కాలముననే సర్వాన్నభక్షణాద్యనుజ్ఞ ఈయబడినట్లు తెలియవలెను.

## ||సూ.|| అపి స్మర్యతే||3-4-30||

అపి- మరియును

స్మర్యతే- (అట్లే) స్మృతి యందును చెప్పబడినది.

స్మృతి యందును అట్లే చెప్పబడెను.

## ||సూ.|| శబ్దశ్చాతోఽకామకారే||3-4-31||

అతః- కనుకనే

అకామకారే- బుద్ధిపూర్వకమగు సర్వాన్నభక్షణమును నిషేధించునట్టి

శబ్దః- వేదవాక్యము (కలదు).

కనుకనే వేదవాక్యము సర్వాన్నభక్షణమును నిషేధించుచున్నది.

వెనుకటి అధికరణమున, శమ, దమాదులు బ్రహ్మవిద్యానిష్ఠులకు ఎల్లప్పుడును ఆవశ్యకమే అని నిరూపించబడినది. ఈ అధికరణమున బ్రహ్మవిద్యానిష్ఠులకు ఆహారనియమన విషయము వివరించబడుచున్నది.

**పూర్వపక్షము-**

"న హవా ఏవం విధికించనానన్నం భవతి" (ఛాం. 5-2-1) అని బృహదారణ్యకముననను, ఛాందోగ్యముననను ప్రాణవిద్యానిష్ఠుడు త్యాజ్యములైన ఆహారము భుజించినను దోషము లేనట్లు చెప్పబడినది. కనుక బ్రహ్మవిద్యానిష్ఠునికి ఆహారవిషయమున నియంత్రణ ఆవశ్యకము కాదు.

**సిద్ధాంతము-**

"ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః ..." (ఛాం. 7-26-2) (అహారశుద్ధి వలననే మనస్సు పరిశుద్ధమగును. మనస్సు శుద్ధముగ నున్ననే స్థిరమైన తలంపుతో బ్రహ్మవిద్యోపాసనము సాధ్యమగును.) మున్నగు శ్రుతుల యందు బ్రహ్మవిద్యానిష్ఠునికి ఆహారనియమము నిర్ద్వంద్వముగా విధించబడినది. ఈ విషయమే స్మృత్యాదులలో కూడ చెప్పబడినది. కాని, ఈ ఆహారనియమన విషయమున పూర్వపక్షమున చెప్పబడినట్లు అన్ని సమయములలో కాక ప్రాణావసాన సమయమున మాత్రము శ్రుతుల యందు వెసులుబాటు కల్పించబడినది. అనగా, ప్రాణావసాన సమయమున మాత్రము బ్రహ్మవిద్యానిష్ఠునకు, ఆహారనియమము లేక అన్నిటినీ భుజించుటకు శ్రుతుల యందు అనుమతించబడినది. ఈ సందర్భమున శ్రుతిప్రోక్తమైన ఉషస్తి అను మహర్షి విషయము ఇచ్చుట ప్రస్తావించబడుచున్నది.

ఒకసారి కురుదేశమున కరువు ఏర్పడుట చేత, ఉషస్తిమహర్షి తన భార్యతో వేరొక గ్రామమునకు పోవలసి వచ్చెను. అప్పుడు మార్గమధ్యమున ఆయన, ఆకలికి ప్రాణము పోవు స్థితి కల్గి ఒక మావటి వాని వద్ద ఉలవలను యాచించెను. ఆతడు తాను తినగా మిగిలిన శేషమును ఉషస్తికి ఈయగా, ఆయన దానిని భుజించి తన ప్రాణము నిలుపుకొనెను. తదనంతరము, ఆ మావటివాడు తాను త్రాగగా మిగిలిన జలమును ఉషస్తికీయగా, ఉషస్తి ఆ జలమును త్రాగుటకు తిరస్కరించెను. మావటివాడు దానికి కారణము అడుగగా, ఉషస్తి అంతకు ముందు తాను ప్రాణాపాయ స్థితిలో నుండుట వలన ఉలవలను స్వీకరించితిననియు, పిమ్మట, అట్టి స్థితి కాదు కనుక, నీటిని స్వీకరించలేదనియు తెలిపెను. కనుక, కేవలము ప్రాణాపత్తి సమయముననే ఆహారనియమోల్లంఘనము చేయవచ్చును తప్ప తక్కిన సమయములలో ఆహారనియమము బ్రహ్మవిద్యానిష్ఠులకు ఆవశ్యకమే యగునని తెలియుచున్నది.

## 410. ఆహారస్య వ్యవస్థా న భవతి వచనాత్ ప్రాణవిద్యాధికర్తుః

**410. ఆహారస్య వ్యవస్థా న భవతి వచనాత్ ప్రాణవిద్యాధికర్తుః**

**సామాన్యస్థో నిషేధో బలవతి హి విధౌ సంకుచేదిత్యయుక్తమ్|**

**అంగత్వేనావిధేః స్యాదనుమతి వచనం ప్రాణభంగప్రసంగే**

**పశ్చైతత్ప్రాణనిష్ఠాదధిక మహిమని బ్రహ్మనిష్ఠేహగయుషస్తౌ||**

ప్రాణవిద్యాధికర్తుః- ప్రాణవిద్యానిష్ఠునకు

వచనాత్- "న హ వా ఏవం విధి కించన అనన్నం భవతి" అను శ్రుతి వచనము వలన

ఆహారస్య వ్యవస్థా- శ్రోత్రియాన్నమును సేవించవలెనను నియమమును, శూద్రాదుల అన్నసేవనము చేయరాదు అను నియమమును అట్లే జాతి, ఆశ్రయ, నిమిత్తాదులచే దుష్టమైన అన్నమును భక్షింపరాదను నియమమును

న భవతి- యుండదు. ఏలననగా

సామాన్యస్థో నిషేధః- నిషేధము సామాన్యమైన ధర్మమునకు సంబంధించి యుండును. ఇది "న హింస్యాత్ సర్వభూతాని" అను సామాన్యధర్మరూపమున నున్నది

బలవతి విధౌ- వేరొక విధముగా నిర్వహింప వీలు కాని విశేషవిధి యున్నపుడు ఎట్లనగా"అగ్నిషోమీయం పశుం ఆలభేత" ఇత్యాది సందర్భముల వంటి

సంకుచేదోహి- విశేషవిధి విషయమును వదలి ఇతర విషయముల మాత్రమే సామాన్యధర్మము వర్తించును కదా! అందువలన ప్రాణవిద్యానిష్ఠుడు ఎట్టి అన్నమును భుజించిననూ దోషము కలుగదు అని

ఇతి అయుక్తమ్- ఇట్లు నిశ్చయించుట అయుక్తము.

అనుమతి వచనమ్- ప్రాణవిద్య యందు సమస్త అన్నములను భుజింపవచ్చునను అనుమతి ఇచ్చినది

అంగత్వేన అవిధేః- ప్రాణవిద్యకు అంగముగా విధించబడకుండుట వలన

ప్రాణభంగ ప్రసంగస్యాత్- (కేవలము) ప్రాణము పోవు సందర్భముననే అన్వయించుకొనవలెను.

ప్రాణనిష్ఠాత్- ప్రాణవిద్యా నిష్ఠుడైనపురుషుని కన్న

అధికమహిమని- అధికమైన మాహాత్మ్యమును కల్గిన

బ్రహ్మనిష్ఠే- బ్రహ్మనిష్ఠుడైన

ఉపస్తౌ హి- ఉషస్తి, చాక్రాయణుల విషయమున

ఏతత్- ప్రాణభంగము సంభవించు సందర్భమున ఉచ్ఛిష్ట కుల్మాషముల భక్షణమును చేసెనని

పశ్య- తెలియవలెను.

ప్రాణవిద్యానిష్ఠునకు

"న హ వా ఏవం విధి కించన అనన్నం భవతి" అను శ్రుతి వచనము వలన బ్రహ్మవిద్యానిష్ఠునకు శ్రోత్రియాన్నమును మాత్రమే సేవించవలెనను నియమమును, శూద్రాదుల అన్న సేవనము చేయరాదు అను నియమమును అట్లే జాతి, ఆశ్రయ, నిమిత్తాదులచే దుష్టమైన అన్నమును భక్షింపరాదను నియమమును

యుండదు. ఏలననగా

అట్టి నిషేధము సామాన్యమైన ధర్మమునకు సంబంధించి యుండును. ఉదాహరణమునకు "న హింస్యాత్ సర్వభూతాని" (జీవులను హింసించరాదు) అనునది సామాన్యధర్మరూపమున నున్నది. "అగ్నిషోమీయం పశుం ఆలభేత" (అగ్నిషోమీయ యాగమున పశువును వధించవలెను) ఇత్యాది సందర్భములు

విశేషవిధిని తెలుపును కనుక, అట్టి విశేషవిధిని వదలి ఇతర విషయముల మాత్రమే సామాన్యధర్మము వర్తించును కదా! అటులనే సామాన్యనియమమైన "దుష్టాన్నము త్యాజ్యము" అను ఆహారనియమము ప్రాణవిద్యా నిష్ఠునకు వర్తించదు, కనుక, ప్రాణవిద్యానిష్ఠుడు ఎట్టి అన్నమును భుజించిననూ దోషము కలుగదు అని

ఇట్లు నిశ్చయించుట అయుక్తము. ప్రాణవిద్య యందు సమస్త అన్నములను భుజింపవచ్చునను అనుమతి ఇచ్చినది ప్రాణవిద్యకు అంగముగా విధించబడకుండుట వలన (కేవలము) ప్రాణము పోవు సందర్భముననే అట్టి అనుమతి ఈయబడినట్లు అన్వయించుకొనవలెను.

బ్రహ్మనిష్ఠుడైన ఉషస్తి, చాక్రాయణుల విషయమున ప్రాణభంగము సంభవించు సందర్భముననే ఉషస్తిమహర్షి ఉచ్ఛిష్ట కుల్మాషముల భక్షణమును చేసెనను విషయము విదితమే కదా.(ఈ ఐతిహ్యము వెనుకనుట్టంకించబడినది).

ఇంతటితో "సర్వాన్నానుమత్యధికరణము" ముగిసినది.

## ||విహితత్వాధికరణము||3-4-8||

## ||సూ.||విహితత్వాచ్చాశ్రమకర్మాపి||3-4-32||

విహితత్వాచ్చ- శాస్త్రమున విధింపబడి యుండుటచే

ఆశ్రమ కర్మాపి- ఆశ్రమ కర్మములు ముముక్షువులకును అనుష్ఠేయములే యగును.

శాస్త్రమున విధింపబడి యుండుటచే ఆశ్రమ కర్మములు ముముక్షువులకును అనుష్ఠేయములే యగును.

## ||సూ.|| సహకారిత్వేన చ||3-4-33||

సహకారిత్వేన చ- యజ్ఞాది కర్మలు బ్రహ్మవిద్యాసాధనములుగా కూడ అనుష్ఠేయములు.

యజ్ఞాది కర్మలు బ్రహ్మవిద్యాసాధనములుగా కూడ అనుష్ఠేయములే యగును.

## ||సూ.||సర్వథాపి త ఏవోభయలింగాత్||3-4-34||

సర్వథాపి- ఆశ్రమకర్మపక్షమునను (లేదా) విద్యాసహకారిత్వ పక్షమునను

ఉభయలింగాత్- ఉభయత్ర (శ్రుతి ప్రోక్తము కనుక)

త ఏవ- యజ్ఞాదికర్మములవియే.

ఆశ్రమకర్మత్వ పక్షమునను, విద్యాసహకారి పక్షమునను కూడ శ్రుతి చెప్పబడి యుండుట వలన యజ్ఞాదికర్మములకు భేదము లేదు.

## ||సూ.||అనభిభవం చ దర్శయతి||3-4-35||

అనభిభవం చ- విద్య కల్గుటకు (పాపకర్మల వలన ఏర్పడు) ప్రతిబంధకము లేకపోవుటను

దర్శయతి- శ్రుతి తెలుపుచున్నది.

కర్మల వలన విద్యోత్పత్తికి ప్రతిబంధకము లేకపోవుటను శ్రుతులు తెలుపుచున్నవి.

వెనుక అధికరణములో యజ్ఞాది కర్మలు బ్రహ్మవిద్యోపాసనమునకు అంగముగా అభ్యసించవలయునని నిష్కర్షించబడినది. అట్లైన మోక్షేచ్ఛ లేని గృహస్థులకు ఈ కర్మలు ఆవశ్యకమా, కాదా అను విషయము ఈ అధికరణమున చర్చించబడుచున్నది.

**పూర్వపక్షము-**

యజ్ఞాది కర్మలు బ్రహ్మవిద్యోపాసనమునకు అంగములు కనుక, మోక్షేచ్ఛ లేని గృహస్థు విషయమున ఇవి అంగములు కాజాలవు. మోక్షేచ్ఛ కల బ్రహ్మవిద్యోపాసకులు ఈ కర్మలు అనుష్ఠించవలెనని చెప్పబడి యున్నందున, మోక్షేచ్ఛ లేకున్న యజ్ఞాది కర్మల ననుష్ఠించనావశ్యకత లేదనియే కదా భావము.

**సిద్ధాంతము-**

"యావజ్జీవమ్ అగ్నిహోత్రమ్ జుహోతి" (ఆపస్తంబ శ్రౌత సూ.3-14-8) ("జీవించునంత కాలము అగ్నిహోత్రకర్మను గృహస్థులు చేయవలెను") అని బ్రహ్మజ్ఞాని ప్రస్తావన లేని ఆపస్తంబసూత్రములలో చెప్పబడినది. "అగ్నిహోత్రం జుహుయాత్ స్వర్గకామః" (స్వర్గమును కోరువాడు అగ్నిహోత్ర కర్మను చేయవలెను) అని స్వర్గము కావలయు వారికి కామ్యకర్మగా అగ్నిహోత్రకర్మ విధించబడినది. ఇట్లు గృహస్థ ధర్మమునకు కూడ యజ్ఞాది కర్మలు విధించబడి యుండుట వలన, గృహస్థులును వాటిని అనుష్ఠించవలసియే యుండును.

అంతే కాక, "ధర్మేణ పాపమపనుదతి" (తై. నా.50) (యజ్ఞాది ధర్మముల వలన విద్యాప్రతిబంధకములగు పాపములను తొలగించుకొనుచున్నాడు) అని చెప్పబడి యుండుట వలన, ఈ కర్మలు బ్రహ్మవిద్యకును, ఆశ్రమములకును కూడ అంగమై యుండుననునది స్పష్టము.

## 411. వర్ణాదేః కర్మణాం హి శ్రుతిభిరభిదధే బ్రహ్మవిద్యాంగభావః

**411. వర్ణాదేః కర్మణాం హి శ్రుతిభిరభిదధే బ్రహ్మవిద్యాంగభావః**

**తస్మాదబ్రహ్మనిష్ఠే తదననుసరణాత్ స్వైరితైవాస్తు మైవమ్|**

**నిత్యత్వస్యాపి సిద్ధేః తదుచితవినియుక్తైన్య భావానుసారాత్**

**తంత్రం కామ్యాగ్నిహోత్రా దివదిహ పరవిన్నిత్య వర్గేఽపి యోజ్యమ్||**

వర్ణాదేః కర్మణామ్- వర్ణములు మరియు ఆశ్రమములకు సంబంధించిన సంధ్యావందన, అగ్నిహోత్రాది కర్మల

బ్రహ్మవిద్యాంగ భావః- బ్రహ్మోపాసనమునకు అంగముగానున్న విషయము

శ్రుతిభిః అభిదధేహి- "తమేతం వేదానువచనేన బ్రాహ్మణాః వివిదిషంతి యజ్ఞేన దానేన" మున్నగు శ్రుతులచే చెప్పబడినది.

తస్మాత్- అందువలన

అబ్రహ్మనిష్ఠే- బ్రహ్మోపాసకుడు కాని వానికి

తదననుసరణాత్- బ్రహ్మవిద్యకు అంగమైన కర్మను ఆచరించ నక్కరలేని వారిచేత అనగా బ్రహ్మవిద్యోపాసకులు కానివారి చేత

స్వైరితైవ అస్తు- ఈ యజ్ఞాదికర్మల అనుష్ఠానపు ఆవశ్యకత లేక, అట్టి వారు యథేచ్ఛగా వర్తించిననూ వారికి ప్రాయశ్చిత్తాదుల ఆవశ్యకత లేదు.

మైవమ్- ఇట్లు సందేహించుట అయుక్తము.

తదుచిత వినియుక్త్యన్యభావానుసారాత్- ఏ కర్మలు కొన్ని సందర్భములందు నియుక్తమైనవో, అవే కర్మలు మరియొక సందర్భమున వినియుక్తమైనచో వినియోగ పృథక్త్వన్యాయానుసారము వాటిని అనుసరించవలెను. నిత్య, నైమిత్తిక కర్మలను ఉపాసనకు అంగముగా విధించుట చేత ఉపాసకుడు తన ఉపాసనాసిద్ధికై వాటిని ఆచరించవలెను. అట్లే ఉపాసకుడు కాని వాడు

నిర్యత్వస్యాపిసిద్ధేః- నిత్య, నైమిత్తిక కర్మలు విద్యకు అంగములుగా లేకున్ననూ అవి వర్ణాశ్రమములకు సంబంధించుట చేత నిత్యమును అనుష్ఠేయములే యగును.

ఇహ పరవన్నిత్యవర్గే- ఈ సందర్భమున బ్రహ్మోపాసనముకు సంబంధించిన నిత్యకర్మలు

కామ్యాగ్ని హోత్రాదివత్- కామ్యమైన అగ్ని హోత్రాదులకు సమానముగా

తంత్రం యోజ్యమ్- ఒక సారి చేయు అనుష్ఠానము వలననే ఉభయానుష్ఠాన సిద్ధికి కారణమనునది గమనార్హము.

(అగ్ని హోత్రాదులు స్వర్గాది కామ్యఫలములకు ఎట్లు వర్తించునో, అట్లే వర్ణాశ్రమానుష్ఠానమునకు కూడ కారణమగును. బ్రహ్మవిద్యాధికారులు ఒకరు అనుష్ఠించెడు అగ్ని హోత్రమునే తమ ఉపాసనమునకు అంగముగా వినియోగించెదరు. బ్రహ్మవిద్యాధికారులు కానివారు వర్ణాశ్రమధర్మములందే అగ్ని హోత్రాదులను ఆచరించెదరు. ఆచరించెడు ఉద్ధేశ్యముననుసరించి ఫలము లభించును. అందువలననే నిత్యానుష్ఠానసిద్ధి కూడ కల్గును. ఉపాసనమునకు అంగముగా అనుష్ఠానము జరుగును. ఇట్లు, ఒక సారి అనుష్ఠానము చేయుట చేతనే రెండును సిద్ధించును. అనగా, అగ్ని హోత్రాదులు కామ్యకర్మలకును, వర్ణాశ్రమధర్మానుష్ఠానమునకును కూడ వర్తించును.

"నిత్యకామ్య స్వరూపైక్యే వినియోగ పృథక్త్వతః|

ఫలార్థం క్రియమాణేఽపి నిత్యం భవతి తంత్రతః||"

అను కారిక యందు ఈ విషయము చూడవచ్చును.)

వర్ణములు మరియు ఆశ్రమములకు సంబంధించిన సంధ్యావందన, అగ్ని హోత్రాది కర్మలు బ్రహ్మోపాసనమునకు అంగముగానున్న విషయము" తమేతం వేదానువచనేన బ్రాహ్మణాః వివిదిషంతి యజ్ఞేన దానేన" మున్నగు శ్రుతులచే చెప్పబడినది.

అందువలన బ్రహ్మోపాసకుడు కాని వారు బ్రహ్మవిద్యకు అంగమైన ఈ యజ్ఞాదికర్మలను ఆచరించ నక్కరలేక యథేచ్ఛగా ప్రవర్తించవచ్చును. అట్లే యథేచ్ఛగా వర్తించిననూ వారికి ప్రాయశ్చిత్తాదుల ఆవశ్యకత లేదు అని ఇట్లు సందేహించుట అయుక్తము.

ఏ కర్మలు కొన్ని సందర్భములందు నియుక్తమైనవో, అవే కర్మలు మరియొక సందర్భమున వినియుక్తమైనచో "వినియోగ పృథక్త్వన్యాయానుసారము" వాటిని అనుసరించవలెను. నిత్య, నైమిత్తిక కర్మలను ఉపాసనకు అంగముగా విధించుట చేత ఉపాసకుడు తన ఉపాసనాసిద్ధికై వాటిని ఆచరించవలెను. అట్లే ఉపాసకుడు కానివాని విషయమున నిత్య, నైమిత్తిక కర్మలు విద్యకు అంగములుగా లేకున్ననూ అవి వర్ణాశ్రమములకు సంబంధించుట చేత నిత్యమును అనుష్ఠేయములే యగును. ఈ సందర్భమున బ్రహ్మోపాసనమునకు సంబంధించిన నిత్యకర్మలు కామ్యమైన అగ్ని హోత్రాదులకు సమానముగా

ఒక సారి చేయు అనుష్ఠానము వలననే ఉభయానుష్ఠాన సిద్ధికి కారణమనునది గమనార్హము.

ఈ విధముగా, యజ్ఞాది కర్మలు బ్రహ్మోపాసకులకునూ, కాని వారికినీ కూడ అనుష్ఠేయములే యగును.

ఇంతటితో "విహితత్వాధికరణము" ముగిసినది.

## ||విహితత్వాధికరణము||3-4-8||

## ||సూ.||విహితత్వాచ్చాశ్రమకర్మాపి||3-4-32||

విహితత్వాచ్చ- విధింపబడుట వలనను

ఆశ్రమకర్మాపి- ఆశ్రమకర్మములు ముముక్షువులకు కూడ ఆచరణీయము

శాస్త్రమున విధింపబడి యుండుటచే ఆశ్రమ కర్మములు ముముక్షువులకును అనుష్ఠేయములే యగును.

## ||సూ.|| సహకారిత్వేన చ||3-4-33||

సహకారిత్వేన చ- యజ్ఞాది కర్మలు బ్రహ్మవిద్యాసాధనములుగా కూడ అనుష్ఠేయములు. యజ్ఞాది కర్మలు బ్రహ్మవిద్యాసాధనములుగా కూడ అనుష్ఠేయములే యగును.

## ||సూ.||సర్వథాపి త ఏవోభయలింగాత్||3-4-34||

సర్వథాపి- ఆశ్రమకర్మపక్షమునను (లేదా) విద్యాసహకారిత్వ పక్షమునను

ఉభయలింగాత్- ఉభయత్ర (శ్రుతి ప్రోక్తము కనుక)

త ఏవ- అవియే యజ్ఞాదికర్మములు.

ఆశ్రమకర్మత్వ పక్షమునను, విద్యాసహకారి పక్షమునను కూడ శ్రుతిచే చెప్పబడి యుండుట వలన యజ్ఞాదికర్మములకు భేదము లేదు.

## ||సూ.||అనభిభవం చ దర్శయతి||3-4-35||

అనభిభవం చ- విద్య కల్గుటకు (పాపకర్మల వలన ఏర్పడు) ప్రతిబంధకము లేకపోవుటను

దర్శయతి- శ్రుతి తెలుపుచున్నది.

కర్మల వలన విద్యోత్పత్తికి ప్రతిబంధకము లేకపోవుటను శ్రుతులు తెలుపుచున్నవి.

వెనుక యజ్ఞాది కర్మలు బ్రహ్మవిద్యోపాసనమునకు అంగముగా అభ్యసించవలయునని నిష్కర్షించబడినది. అట్లైన మోక్షేచ్ఛ లేని గృహస్థులకు ఈ కర్మలు ఆవశ్యకమా, కాదా అను విషయము ఈ అధికరణమున చర్చించబడుచున్నది.

**పూర్వపక్షము-**

యజ్ఞాది కర్మలు బ్రహ్మవిద్యోపాసనమునకు అంగములు కనుక, మోక్షేచ్ఛ లేని గృహస్థు విషయమున ఇవి అంగములు కాజాలవు. మోక్షేచ్ఛ కల బ్రహ్మవిద్యోపాసకులు ఈ కర్మలు అనుష్ఠించవలెననిన, మోక్షేచ్ఛ లేకున్నచో అనుష్ఠించనావశ్యకత లేదనియే కదా భావము.

**సిద్ధాంతము-**

"యావజ్జీవమ్ అగ్నిహోత్రమ్ జుహోతి" (ఆపస్తంబ శ్రౌత సూ.3-14-8) ("జీవించునంత కాలము అగ్నిహోత్రకర్మను గృహస్థులు చేయవలెను") అని బ్రహ్మజ్ఞాని ప్రస్తావన లేకున్నను గృహస్థులకు అగ్నిహోత్ర కర్మ ఆపస్తంబసూత్రములలో విధించ బడినది. "అగ్నిహోత్రం జుహుయాత్ స్వర్గకామః" ("స్వర్గమును కోరువాడు అగ్నిహోత్ర కర్మను చేయవలెను") అని స్వర్గము కావలయు

వారికి కామ్యకర్మగా అగ్నిహోత్రకర్మ విధించబడినది. ఇట్లు గృహస్థ ధర్మమునకు కూడ యజ్ఞాది కర్మలు విధించబడి యుండుట వలన, గృహస్థులును వాటిని అనుష్ఠించవలసియే యుండును.

అంతియె కాక, "...ధర్మేణ పాపమపనుదతి" (తై. నా.50) ("యజ్ఞాది ధర్మముల వలన విద్యాప్రతిబంధకములగు పాపములను తొలగించుకొనుచున్నాడు") అని చెప్పబడి యుండుట వలన, ఈ కర్మలు బ్రహ్మవిద్యకును, ఆశ్రమములకును కూడ అంగమై యుండునను విషయము స్పష్టము.

## ||విధురాధికరణము||3-4-9||

## ||సూ.||అన్తరాచాపి తు తద్దృష్టేః||3-4-36||

తు- పూర్వపక్షము అయుక్తము.

అన్తరాచాపి- ఆశ్రమరహితులకును బ్రహ్మవిద్యాధికారము కలదు.

తద్దృష్టేః- అట్లు శ్రుతుల వలన తెలియుట చేత

ఆశ్రమరహితులకు(విధురాదులకు) కూడ బ్రహ్మవిద్య యందు అధికారము కలదని శ్రుతులచే తెలియుచున్నది.(విధురలనగా భార్య గతించిన వారు)

## ||సూ.||అపి స్మర్యతే|| 3-4-37||

అపి- మరియును

స్మర్యతే- స్మృతుల యందును అట్లే చెప్పబడినది.

స్మృతులును ఆశ్రమరహితులకు బ్రహ్మవిద్యాధికారము కలదనియే తెలుపుచున్నవి.

## ||సూ.||విశేషానుగ్రహశ్చ||3-4-38||

విశేషానుగ్రహశ్చ- ధర్మవిశేషములచే కూడ బ్రహ్మవిద్యకు అనుగ్రహము కల్గునని చెప్పబడినది.

ఆశ్రమరహితులకు తగిన ధర్మవిశేషముల వలన కూడ వారికి బ్రహ్మవిద్యానుగ్రహము కలదని తెలియుచున్నది.

## ||అతస్త్వితరజ్జ్యాయో లింగాచ్చ||3-4-39||

అతస్తు- ఆశ్రమరహితత్వము కన్న

ఇతరత్- ఆశ్రమిత్వము

జ్యాయః- శ్రేష్ఠము, ఏలనన

లింగాత్- శ్రుతి, స్మృతుల వలన

(అట్లైన అనాశ్రమిగానే యుండవచ్చును కదా యనిన) అనాశ్రమిగా నుండుట కన్న ఆశ్రమిగా నుండుటయే శ్రేష్ఠమని శ్రుతి, స్మృతులు తెల్పుచున్నవి.

బ్రహ్మచారి, గృహస్థుడు, వానప్రస్థుడు, సన్న్యాసి అనబడు నాల్గు ఆశ్రమనిష్ఠులకూ బ్రహ్మవిద్యాధికారము కలదని వెనుక చెప్పబడినది. అట్లైన, భార్య గతించిన విధురాదులకు బ్రహ్మవిద్యాధికారము కలదా అను ప్రశ్నకు ఈ అధికరణమున సమాధానము చెప్పబడుచున్నది.

**పూర్వపక్షము-**

బ్రహ్మవిద్యకు ఆశ్రమధర్మములు అంగమైయుండును. కావున, అట్టి ఆశ్రమధర్మములు లేని అనాశ్రములకు బ్రహ్మవిద్యాధికారము సాధ్యము కాదు.

**సిద్ధాంతము-**

బ్రహ్మచర్యమునకును, గృహస్థాశ్రమమునకును కూడ చెందని రైక్వుడు ఇత్యాదులు బ్రహ్మవిద్యానిష్ఠులుగా నున్నట్లు ఉపనిషత్ప్రోక్తము. కనుక, అట్టి అనాశ్రములకు కూడ బ్రహ్మవిద్యాధికారమున్నట్లు తెలియుచున్నది. వారికి కూడ, జప, తప, దాన, దేవతారాధనాది ధర్మములు సామాన్యముగా వర్తించును కనుక అట్టి వారికి ధర్మములు లేనట్లు చెప్పుట కూడ అయుక్తము. కనుక, అనాశ్రములకు బ్రహ్మవిద్యాధికారము కలదు. స్మృతులును అట్లే చెప్పుచున్నవి.

అట్లయిన, అందరునూ ఆశ్రమరహితులుగనే యుండవచ్చునా అను సందేహము కలుగ వచ్చును. కాని, అనాశ్రమిత్వము కన్న ఆశ్రమిత్వమే శ్రేష్ఠమైనది. కేవలము, ఆపత్కాలముననను, అనివార్య పరిస్థితుల యందును మాత్రమే అనాశ్రమ స్థితి స్వీకరించవచ్చును. లేకున్న ఆశ్రమిగా నుండుటయే మేలైనది. "అనాశ్రమీ న తిష్ఠేత్ దినమేకమపి ద్విజః(మను. 1-16)(ద్విజుడు ఒక రోజు కూడ అనాశ్రమిగా నుండరాదు.)అని స్మృతి ప్రోక్తము కదా!

### 412. దారాలాభే విరక్తేర్మ్రదిమని చ భవేదంతరేణాశ్రమాన్ యః

**412. దారాలాభే విరక్తేర్మ్రదిమని చ భవేదంతరేణాశ్రమాన్ యః**

**తస్మిన్నిశ్శేషధర్మత్యజి భవతు కథం బ్రహ్మవిద్యేతిచేన్న।**

**సామాన్యైః వర్ణధర్మైః గుణనియతియుతైః సాహి తత్రాపి సాంగా**

**భీష్మాదౌ దృష్టమేతద్భవతి తు వృషలే గత్యభావాదభావః॥**

దారాలాభే- భార్య అలాభము లేదా మరణమున

విరక్తేః మ్రదిమనిచ- సంన్యాసమునకు అధికారమునిచ్చు వైరాగ్యము దృఢముగా లేకున్న పక్షమున

యః ఆశ్రమానంతరేణభవేత్- ఎవరు అనాశ్రమిగా యుండునో, అనగా ఆశ్రమశూన్యుడుగా నుండునో,

నిశ్శేష ధర్మత్యజి తస్మిన్- అగ్నిహోత్రాది ధర్మములను అన్నిటినీ సంపూర్ణముగా ఎవరు త్యజించి యుండునో అట్టి విధురునికి సంబంధించిన

బ్రహ్మవిద్యా కథం భవతు- యజ్ఞాదులను అంగముగా కల్గి బ్రహ్మోపాసనము ఎట్లు కల్గును.

ఇతి చేత్ న- అని సందేహించుట అయుక్తము.

గుణనియతి యుతైః- ఫలసంగ, కర్తృత్వసంగాదులను త్యజించి నియమముగా కర్మానుష్ఠానము చేయు

సామాన్యైః వర్ణధర్మైః- అందరకూ సాధారణమైన వర్ణములకు ఉచితమైన జప, సత్యవచన, ఉపవాసాదులుగా సంభావితమైన వర్ణధర్మములచే

సా- బ్రహ్మవిద్య

తత్రాపి- విధురుల విషయమున

సాంగాహి- అంగయుక్తముగనే యుండుననునది ప్రసిద్ధము.

ఏతత్- ఆశ్రమశూన్యుడైనను, సంభావితమైన వర్ణధర్మమును అంగముగా పొందిన బ్రహ్మవిద్యానుష్ఠానము

భీష్మాదౌ- భీష్మాది బ్రహ్మోపాసకుల గురించి

దృష్టమ్- మహాభారతాది ప్రమాణముల వలన తెలియవచ్చును.

వృషలే తు- శూద్రాదుల విషయమున

గత్యభావాత్ అభావో భవతి- వేదాధ్యయనాదులను నిషేధించుట వలన బ్రహ్మవిద్యానుష్ఠానాభావము అంగీకృతమగును.

భార్య మరణము వలన సంన్యాసమునకు అధికారమునిచ్చు వైరాగ్యము దృఢముగా లేకున్న పక్షమున ఎవరు అనాశ్రమిగా యుండునో, అనగా ఆశ్రమశూన్యుడుగా నుండి, అగ్నిహోత్రాది ధర్మములను అన్నిటినీ సంపూర్ణముగా ఎవరు త్యజించి యుండునో అట్టి విధురునికి,

యజ్ఞాదులను అంగముగా కల్గిన బ్రహ్మోపాసనము ఎట్లు సాధ్యము, అని ఇట్లు సందేహించుట అయుక్తము. ఫలసంగ, కర్తృత్వ సంగాదులను త్యజించి నియమముగా కర్మానుష్ఠానము చేయుటయును, అందరకును ఉచితములైన జప, సత్యవచన, ఉపవాసాదులుగా సంభావితమైన వర్ణధర్మములచే బ్రహ్మవిద్య విధురుల విషయమున కూడ

అంగయుక్తముగనే యుండుననునది ప్రసిద్ధము. ఆశ్రమశూన్యుడైనను, సంభావితమైన వర్ణధర్మమును అంగముగా పొందిన బ్రహ్మవిద్యానుష్ఠానము

భీష్మాది బ్రహ్మోపాసకుల విషయమున

మహాభారతాది ఇతిహాసాది ప్రమాణముల వలన తెలియవచ్చును.

శూద్రాదుల విషయమున వేదాధ్యయనాదులను నిషేధించబడుట వలన గత్యంతరము లేనందున, బ్రహ్మవిద్యానుష్ఠానాభావము అంగీకృతమే యగును.

ఇంతటితో "విధురాధికరణము" ముగిసినది.

## ||తదూ్భతాధికరణము||3-4-10||

## ||సూ.|| తదూ్భతస్య తు నాతద్భావో జైమినేరపి నియమాత్తద్రూపాభావేభ్యః||3-4-40||

తు- పూర్వపక్షము అయుక్తము.

తదూ్భతస్య- నైష్ఠిక వానప్రస్థ, సంన్యాసాశ్రమముల నున్నవానికి

అతద్భావః- ఆశ్రమరాహిత్యము

న- కూడదు.

తద్రూపభావేభ్యః- వారలను అట్టి ఆశ్రమధర్మ త్యాగము నుండి శాస్త్రము నియంత్రించుట వలన

జైమినేరపి- జైమిని మహర్షి యొక్క అభిప్రాయము కూడ ఇదియే.

నైష్ఠిక ఆశ్రమవాసులకు ఆశ్రమరాహిత్యము కూడదు. వారికి వారి వారి ఆశ్రమచ్యుతి శాస్త్రములచే నిషేధించబడినది. జైమిని మహర్షి అభిప్రాయమును ఇదియే.

## ||న చాధికారికమపి పతనామమానాత్తయోగాత్||3-4-41||

(స్వాశ్రమభ్రష్టులైన నైష్ఠికాదులకు)

అధికారికమపి- స్వాశ్రమలక్షణమున చెప్పబడిన ప్రాయశ్చిత్తమును న- లేదు.

ఏలనన

పతనానుమానాత్- అట్టివారు పతితులని స్మృతి యందు చెప్పబడి యుండుట చేత

తదయోగాత్- అట్టి వారికి ప్రాయశ్చిత్తము అసంభవమగుట వలన

స్వాశ్రమభ్రష్టులైన నైష్ఠికాదులకు స్వాశ్రమలక్షణమున చెప్పబడిన ప్రాయశ్చిత్తమును లేదు. అట్టివారు పతితులుగ స్మృతి యందు చెప్పబడుట చేత వారు ప్రాయశ్చిత్తమునకు అర్హులు కారు.

## ||సూ.||ఉపపూర్వమపీత్యేకే భావమశనవత్తదుక్తమ్||3-4-42||

ఏకే- కొందరు (నైష్ఠికాదుల బ్రహ్మచర్యలోపము)

ఉపపూర్వమపి- ఉపపాతకముగ (ఆశ్రమము నుండి చ్యుతుడగుటగా) నెన్నబడుట చేత

(దానికి ప్రాయశ్చిత్తము)

అశనవత్- మద్యపానాదులు స్వీకరించుటకు వలె

(కలదనుచున్నారు)

తదుక్తమ్- అది శాస్త్రమున చెప్పబడినది.

ఇది పూర్వపక్ష సూత్రము.

నైష్ఠికాదుల బ్రహ్మచర్యమునకు లోపము కల్గినను, అది ఉపపాతకముగా నెన్నబడుటచే, అందులకై అతనికి మద్యపానమునకు వలె ప్రాయశ్చిత్తము కలదని కొందరు తలచుచున్నారు.

## ||సూ.||బహిస్తూభయథాపి స్మృతేరాచారాచ్చ||3-4-43||

తు- (పూర్వపక్షుల) ఆక్షేపము అయుక్తము. అట్టివాడు

ఉభయథా పి- (బ్రహ్మచర్య లోపము మహాపాతక, ఉపపాతకములు) రెంటిని (కలవాడై బ్రహ్మవిద్యాధికారము నుండి బహిష్కరింపబడిన వానిగ)

స్మృతేః- స్మృతుల వలనను

ఆచారాచ్చ- శిష్టాచారము వలనను

(తెలియవచ్చుచున్నది)

నైష్ఠికబ్రహ్మచారుల బ్రహ్మచర్యలోపము మహాపాతక, ఉపపాతకములు కలవాడు కనుక, అట్టివాడు బ్రహ్మవిద్యనుండి బహిర్భూతుడుగ స్మృతులును, శిష్టాచారములును కూడ తెలుపుట వలన అట్టి వారికి బ్రహ్మవిద్యాధికారము లేదు.

ఈ అధికరణమున ఆశ్రమచ్యుతునికి బ్రహ్మవిద్యాధికారము చర్చించబడుచున్నది.

**పూర్వపక్షము-**

1. వెనుకటి అధికరణమున అనాశ్రములకు బ్రహ్మవిద్యాధికారమున్నట్లు చెప్పబడినది కనుక, అదే విధముగా ఆశ్రమభ్రష్ఠులకు కూడ బ్రహ్మవిద్యాధికారమున్నట్లు నిర్ణయించుటలో దోషము లేదు.

2. ఆశ్రమభ్రష్ఠత్వము మహాపాతకములలో చెప్పబడలేదు. కనుక దీనికి కూడ ప్రాయశ్చిత్తము వలన ఉపశమనము సాధ్యమే కావలయును. మధు సేవనాదుల విషయమై బ్రహ్మచారులకు ప్రాయశ్చిత్తము శాస్త్రముల యందు ఎట్లు చెప్పబడినదియో, గృహస్థాద్యాశ్రమాలలో నున్నవారికి కూడ బ్రహ్మచారులకు చెప్పబడిన ఆశ్రమావిరోధములైన అట్టి ధర్మములు స్వీకార్యములే యగును. ఇట్లు బ్రహ్మచారులకు మధుసేవనము వలన కల్గు భ్రష్ఠత్వమునకు ప్రాయశ్చిత్తమున్నట్లే తక్కిన ఆశ్రమనిష్ఠులకు కూడ ప్రాయశ్చిత్తకర్మలను వర్తింప చేసికొనవచ్చును కనుక, వారందరికీ బ్రహ్మవిద్యాధికారముండుననియే పరిగణించవలసి యుండును.

**సిద్ధాంతము-**

1."బ్రహ్మచార్యాచార్య కులవాసీ తృతీయోఽత్యంతమాత్మానమాచార్యకులేవసాదయన్" ("ఆచార్య కులముననే నివసించు నైష్ఠిక బ్రహ్మచారి మూడవ వాడు. ఆతడు ఆచార్యకులముననే ఆయుస్సు ఉన్నంతవరకూ, కాలము గడుపు చున్నాడు".) అను శ్రుతి వాక్యము నైష్ఠిక బ్రహ్మచారికి తదాశ్రమభ్రష్ఠతను అంగీకరించ లేదు. "అరణ్యమియాత్ తత్ న పునరేయాత్" ("వానప్రస్థుడు

అరణ్యమునకు పోవలెను. అచ్చట నుండి వెనుకకు రాకూడదు") అను వాక్యము వానప్రస్థాశ్రమ భ్రష్టతను నిరాకరించినది. "సంన్యస్యాగ్నిం న పునరావర్తయేత్"

("గృహస్థధర్మమును విడచి సంన్యాసాశ్రమస్వీకారము చేసిన పిదప, మరల, గృహస్థాశ్రమమున నాతడు ప్రవేశించరాదు") అని గృహస్థాశ్రమ భ్రష్టత కూడ శాస్త్రముల నిరాకరింపబడినది. ఇట్లు ఆశ్రమభ్రష్టత్వము శాస్త్రములందు నిర్ద్వంద్వముగా నిషేధింపబడినది. కనుక, అనాశ్రముల వలె ఆశ్రమభ్రష్టులకు బ్రహ్మవిద్యాధికారము కుదరదు.

2. "ఆరూఢో నైష్ఠికం ధర్మం యస్తు ప్రచ్యవతేద్విజః|

ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుద్ధ్యేత్ ఆత్మహా"(ఆగ్నేయ. 16-5-23) (బ్రహ్మచర్యమును పాటించు ద్విజుడు దానినుండి భ్రష్టుడైనచో, వానికి శుద్ధిని కల్గించు ప్రాయశ్చిత్తము శాస్త్రముల యందు లేదు. వాడు ఆత్మ హంతకుడు కదా!)అను శాస్త్రవాక్యము ఆశ్రమభ్రష్టులకు ప్రాయశ్చిత్తము లేనట్లు నిర్దేశించినది. కనుక, అట్టివారు బ్రహ్మవిద్యాధికారమున కనర్హులే యగుదురు.

## 413. ఆరూఢో నైష్ఠికాది త్రయమథ పతితః తత్పరావర్తనాద్యః

**413. ఆరూఢో నైష్ఠికాది త్రయమథ పతితః తత్పరావర్తనాద్యః**

**తత్రాపి బ్రహ్మవిద్యా భవతు సహకృతా తద్దశార్హైః స్వధర్మైః|**

**మైవం యద్యప్యభీచ్ఛంత్యుపతనమిదం శోధకం చాస్త్యనేకమ్**

**సర్వార్హం కీర్తనాద్యం తదపి తదుచితోన్నైషతాదృజ్నిషేధాత్||**

యః- ఏ మనుష్యుడు

నైష్ఠికాదిత్రయమ్- నైష్ఠికబ్రహ్మచర్యము, వానప్రస్థము మరియు పారివ్రాజ్యము అను మూడు వ్రతముల(నొకదానిని)

ఆరూఢః- స్వీకరించునో

అథ- ఆయా ఆశ్రమస్వీకారానంతరము

తత్పరావర్తనాత్- ఆయా ఆశ్రమములను విసర్జించి

పతితః- పతితుడగునో

తత్రాపి- ఆయా అధికారులకునూ అచ్చటనూ

తద్దశార్హైః- ఆయా అవస్థలకు అర్హమైన

స్వధర్మైః- ఉపవాస, జప, నామసంకీర్తనాది ధర్మముల

సహకృతా- వాటిని అంగముగా పొంది

బ్రహ్మవిద్యా భవతు- బ్రహ్మోపాసనమును అనుష్ఠించెదరు.

ఏవం మా- అని ఇట్లు శంకించుట అయుక్తము.

యద్యపి ఇదం ఉపపతనం అభీచ్ఛంతి- కొందరు ఈ నైష్ఠిక బ్రహ్మచర్యవ్రతము అట్లే వానప్రస్థనియమము యొక్క మరియు సంన్యాసాశ్రమ నియమముచే పతితులగుట మహాపాతకము కాక ఉపపాతకమను అభిప్రాయము కల్గి యున్ననూ మరియు

అనేకం సర్వాహమ్- అనేకవిధములుగా నుండునవియూ, మరియు అందరునూ ఆచరించదగినవియూ అయిన

కీర్తనాద్యమ్- హరికీర్తనము, స్మరణము, నమస్కారాది పాపనివర్తకములు

శోధకంచాస్తి- పాపపరిహారమునకుండినను

తదపి- అవి కూడ

తాద్యజ్నిషేధాత్- పైన చెప్పబడిన మూడు ఆశ్రమములను ఆశ్రయించి పతితులైనవానికి ప్రాయశ్చిత్తములు నిషేధించబడుట వలన

ఏషః- ఈ వ్రతముల నుండి భ్రష్టుడైనవాడు

తదుచితోన- బ్రహ్మవిద్యానుష్ఠానమునకు యోగ్యుడు కాదు. నైష్ఠిక బ్రహ్మచర్యాది ఆశ్రమములనుండి పతనము నందుటను ఉపపాతకము అని కొందరు అభిప్రాయపడిననూ వారికి బ్రహ్మవిద్యాధికారము లేదు. ఏలననగా, వారికి ప్రాయశ్చిత్తము నిషేధించబడినది.

"ఆరూఢో నైష్ఠికం ధర్మం యస్తు ప్రచ్యవతే ద్విజః|

ప్రాయశ్చిత్తం న పశ్యామి యే న శుద్ధ్యేత్ సః ఆత్మహా||

అని అట్టి వారికి ప్రాయశ్చిత్తములు కూడ నిషేధించబడినట్లు

స్మృతి యందు చెప్పబడి యున్న విషయము ఇచ్చట గమనార్హము.

"ఏ మనుష్యుడు

నైష్ఠికబ్రహ్మచర్యము, వానప్రస్థము మరియు పారివ్రాజ్యము అను మూడు వ్రతముల(నొకదానిని) స్వీకరించి,

ఆయా ఆశ్రమ స్వీకారానంతరము

ఆయా ఆశ్రమములను విసర్జించి

పతితుడగునో, అట్టి అధికారియూ

ఆయా అవస్థలకు అర్హమైన

ఉపవాస, జప, నామసంకీర్తనాది ధర్మములను అంగముగా పొంది బ్రహ్మోపాసనమును అనుష్ఠించ గలడు", అని ఇట్లు శంకించుట అయుక్తము. కొందరు ఈ నైష్ఠిక బ్రహ్మచర్యవ్రతము నుండియు అట్లే వానప్రస్థనియమము నుండియు మరియు సంన్యాసాశ్రమ నియమము నుండియు పతితులగుట మహాపాతకము కాక ఉపపాతకమను అభిప్రాయము కల్గి యున్ననూ మరియును, అందరునూ ఆచరించదగినవి అయిన అనేకవిధములైన హరినామకీర్తనము, స్మరణము, నమస్కారాది పాపనివర్తకములు పాపపరిహారమునకుండిననుఅవి కూడ పైన చెప్పబడిన మూడు ఆశ్రమములను ఆశ్రయించి పతితులైనవారికి ప్రాయశ్చిత్తములుగా నిషేధించబడినవి. కనుక,

ఈ వ్రతముల నుండి భ్రష్టుడైనవాడు బ్రహ్మవిద్యానుష్ఠానమునకు యోగ్యుడు కాదు. నైష్ఠిక బ్రహ్మచర్యాది ఆశ్రమములనుండి పతనము నందుటను ఉపపాతకము అని కొందరు అభిప్రాయపడిననూ వారికి బ్రహ్మవిద్యాధికారము లేదు. ఏలననగా, అట్టి వారికి ప్రాయశ్చిత్తము నిషేధించబడినది.

"ఆరూఢో నైష్ఠికం ధర్మం యస్తు ప్రచ్యవతే ద్విజః|

ప్రాయశ్చిత్తం న పశ్యామి యే న శుద్ధ్యేత్ సః ఆత్మహా||

అని అట్టి వారికి ప్రాయశ్చిత్తములు కూడ నిషేధించబడినట్లు

స్మృతి యందు చెప్పబడి యున్న విషయము ఇచ్చట గమనార్హము.

## 414. ప్రాయశ్చిత్తం వదంతి హ్యుపపతన మహాపాతయోర్బ్రహ్మయోగం

414. ప్రాయశ్చిత్తం వదంతి హ్యుపపతన మహాపాతయోర్బ్రహ్మయోగం

**ప్రాప్తేపాతే ప్రమాదాత్ విదధతి మునయోః యోగినాం యోగమేవ|**

**తస్మాదారూఢ పాతేప్యధికృతిరితి నాచోదనీయం హి శాస్త్రమ్**

**యావజ్జీవం తు తన్నిష్కృతిరితి నియమః సూత్రకారాద్యభీష్టః||**

ఉపపతన మహాపాతయోః- ఉపపాతక మరియు మహాపాతకములకు

బ్రహ్మయోగమ్- బ్రహ్మధ్యానమును

ప్రాయశ్చిత్తం వదంతి హి- ప్రాయశ్చిత్తముగా స్మృతికారులు చెప్పియున్నారు.

యోగినామ్- యోగులకు

ప్రమాదాత్- అనవధానము చేత

పాతే ప్రాప్తే- పాతకము సంభవించునపుడు

మునయః- మునులు

యోగమేవ ప్రాయశ్చిత్తం విదధతి- యోగమునే ప్రాయశ్చిత్తమని విధించెదరు.

తస్మాత్- ఆ కారణము వలన

ఆరూఢ పాతేఽపి- నైష్ఠిక బ్రహ్మచర్యాది ఆశ్రమముల నాశ్రయించి ఆ వ్రతముల నుండి భ్రష్టుడైనవానికి కూడ

అధికృతిరితి న- ప్రాయశ్చిత్తాదుల వలన బ్రహ్మవిద్యకు అర్హత కల్గునా యని సందేహించుట కూడ అయుక్తము.

శాస్త్రమ్ ఆచోదనీయమ్ హి- శాస్త్రమర్యాద అపర్యనియోజ్యమైనది అనగా ప్రశ్నించ తగినది కాదు. అందువలన శాస్త్రమున ఏమి చెప్పబడినదియో దానిని అట్లే స్వీకరించవలసి యుండును.

యావజ్జీవంతు- బ్రతికినంతకాలము

తన్నిష్కృతిః ఇతి- దానికి ప్రాయశ్చిత్తము భగదనుసంధానాదిరూపముననని

నియమః- నిర్బంధము| నియమము

సూత్రకారాద్యభీష్టః- సూత్రకారాదుల అభిమతము.

ఉపపాతక మరియు మహాపాతకములకు పరబ్రహ్మధ్యానమును ప్రాయశ్చిత్తముగా స్మృతికారులు చెప్పియున్నారు. యోగులకు

అనవధానము చేత

పాతకము సంభవించునపుడు

మహర్షులు

యోగమునే ప్రాయశ్చిత్తమని విధించెదరు.

ఆ కారణము వలన నైష్ఠిక బ్రహ్మచర్యాది ఆశ్రమముల నాశ్రయించి ఆ వ్రతముల నుండి భ్రష్టుడైనవానికి కూడ

ప్రాయశ్చిత్తాదుల వలన బ్రహ్మవిద్యకు అర్హత కల్గునా యని సందేహించుట కూడ అయుక్తము. శాస్త్రమర్యాద అపర్యనియోజ్యమైనది అనగా ప్రశ్నించ తగినది కాదు. అందువలన శాస్త్రమున ఏమి చెప్పబడినదియో దానిని అట్లే స్వీకరించవలసి యుండును.

బ్రతికినంతకాలము

దానికి నిష్కృతి భగదనుసంధానాదిరూపముననను నియమము సూత్రకారాదుల అభిమతము గా గ్రహించవలెను. అనగా, "అట్టివారు, బ్రహ్మవిద్యానుష్ఠానమును కాక, భగవదనుసంధానమును మాత్రము పాటించి జీవితాంతమును కాలము గడుపుచూ, ఆ సర్వేశ్వరానుగ్రహమునకై ప్రార్థించుచుండవలెను" అని భావము.

## 415. యో బాలం హంతి యః స్త్రీం శరణముపగతం యశ్చయో వా కృతఘ్నః

**415. యో బాలం హంతి యః స్త్రీం శరణముపగతం యశ్చయో వా కృతఘ్నః**

**ప్రాయశ్చిత్తైః విశుద్ధానపి జగదురిమాన్ సాధుసంస్పృష్టనర్హాన్|**

**స్మృత్యాచారానుసారాదిహ చ గతిరియం దర్శితా సూత్రకారైః**

**శాస్త్రం నః శాసనీయం యది భవతి తదా సంప్లుతో ధర్మసేతుః||**

యో బాలం హంతి- ఎవరు శిశువును హత్య చేయుదురో

యః స్త్రియం హంతి-  ఎవరు స్త్రీని వధించెదరో

శరణముపగతమ్ హంతి-  శరణాగతుని చంపునో

యో వా కృతఘ్నః- ఎవరు కృతఘ్నులో

ఇర్మా- వీరందరనూ

ప్రాయశ్చిత్తైః విశుద్ధాన్ అపి- ఆయా పాపములకు అనుగుణమైన ప్రాయశ్చిత్తాదుల వలన పరిశుద్ధులై

సాధుసంస్పృష్ట్యనర్హాన్- సాధువులతో(మంచివారితో) నివసించుటకును, సంభాషించుటును, దాన, ప్రతిగ్రహణాదులను చేయుటకును, విద్యాదానము చేయుటకును-- ఇత్యాదులకు అనర్హులని

జగదుః- మహర్షులు చెప్పిరి. అందువలన

స్మృత్యానుసారాత్- స్మృత్యాచారాదులననుసరించి

ఇహ చ- ఆశ్రమచ్యుతి నందిన వారి విషయముననూ

సూత్రకారైః- సూత్రకారుల చేత

ఇయం గతిః- ప్రాయశ్చిత్తాభావమును, ప్రాయశ్చిత్తము చేసికొనినను బ్రహ్మవిద్యాధికారము లేకపోవుటయును ఇత్యాది స్థితియును

దర్శితా- ప్రతిపాదించబడినది.

నః- మనకు

శాస్త్రమ్- విధి, నిషేధ రూపమైన శాస్త్రమును

శాసనీయం భవతి యది- శాసనీయమగును. అనగా, మన ఇచ్చానుసారముగా మార్పు చేయదలచినచో

తదా- అప్పుడు

ధర్మసేతుః సంప్లుతః- ధర్మ మర్యాద విధ్వంసమగును. అందువలన, శాస్త్రమున ఎట్లు చెప్పబడినదియో అట్లే ఆచరించుటయే మన కర్తవ్యము.

ఎవరు శిశువును హత్య చేయుదురో, ఎవరు స్త్రీని వధించెదరో, లేక శరణాగతుని చంపుదురో, ఎవరు కృతఘ్నులై యుందురో

వీరందరనూ ఆయా పాపములకు అనుగుణమైన ప్రాయశ్చిత్తాదుల వలన పరిశుద్ధులై సాధువులతో (మంచివారితో) నివసించుటకును, సంభాషించుటును, దాన, ప్రతిగ్రహణాదులను చేయుటకును, విద్యాదానము చేయుటకును-- ఇత్యాదులకు అనర్హులని మహర్షులు చెప్పిరి. అందువలన స్మృత్యాచారాదులననుసరించిఆశ్రమచ్యుతి నందిన వారి విషయముననూ సూత్రకారులచే ప్రాయశ్చిత్తాభావమును, లేక ప్రాయశ్చిత్తము చేసికొనినను బ్రహ్మవిద్యాధికారము లేకపోవుటయే ప్రతిపాదించబడినది. మనకు

విధి, నిషేధ రూపమైన శాస్త్రము శాసనీయమే యగును. అనగా, మన ఇచ్చానుసారముగా మార్పు చేయదలచినచో అప్పుడు

ధర్మ మర్యాద విధ్వంసమగును. అందువలన, శాస్త్రమున ఎట్లు చెప్పబడినదియో అట్లే ఆచరించుటయే మన కర్తవ్యము.

## 416. బ్రహ్మాంశత్వే సమానే గుణవిషమతయా శుద్ధ్యశుద్ధిస్వభావైః

**416. బ్రహ్మాంశత్వే సమానే గుణవిషమతయా శుద్ధ్యశుద్ధిస్వభావైః**

**దేహైః యోగాదనుజ్ఞా పరిహరణమపి ప్రేక్షణస్పర్శనాదేః।**

**ఇత్యేవం సూత్రితం ప్రాక్ పునరిహ వివిధాలేపకక్షోభశాంత్యై**

**సమ్యజ్జ్ఞాతాత్మనోపి స్వతనుసముచితాచారతః ప్రత్యబోధి॥**

బ్రహ్మాంశత్వే సమానే- పరబ్రహ్మమునకు విశేషణమైన స్వరూపము అందరకూ సమానమైననూ,

గుణవిషమతయా- సత్త్వ, రజ, స్తమో గుణముల వైషమ్యము వలన

శుద్ధ్యశుద్ధిస్వభావైః- శుద్ధమైన స్వభావము, అపరిశుద్ధమైన స్వభావముల వలన అనగా, సత్త్వగుణాతిశయము వలన శుద్ధియూ, తమోగుణాధిక్యత వలన అపరిశుద్ధత్వమును అని చెప్పబడుట చేత

దేహైః- అట్టి గుణములను పొందిన వేర్వేరు వర్ణాదులు గల శరీరముల

యోగాత్- సంబంధ కారణమున

ప్రేక్షణస్పర్శనాదేః- చూచుట, స్పర్శించుట, సంభాషించుట, సహవాసము చేయుట ఇత్యాది కార్యకలాపముల గూర్చి

అనుజ్ఞా పరిహరణమపి- అనుమతినిచ్చుట, పరిహరించుట ఇత్యాదులు సంభవించును

ఇత్యేవమ్ ప్రాక్ సూత్రితమ్- ఇట్లు నిశ్చయించబడి ఇంతకు మున్ను "అనుజ్ఞా పరిహారౌ దేహసంబంధాత్ జ్యోతిరాదివత్" అను సూత్రమున ఈ విషయము ప్రతిపాదించబడినది.

ఇహ- ఈ పాదమున

పునః- మరల

వివిధాలేపక శోభ శాంత్యై- వివిధ మృషావాదుల మతమును, వైదికధర్మ సంబంధశూన్యులైన వారు చేయు వర్ణాశ్రమ ధర్మత్యాగ రూపమైన క్షోభకు కారణమైన వారి వాదములను నివర్తించుటకు

సమ్యక్ జ్ఞాతాత్మ నోऽపి- వ్యవస్థితమైన స్వభావము వలన, ఆత్మజ్ఞానపూర్వక, పరమాత్మజ్ఞానపూర్వకమైన తమ స్వరూపమును తెలిసిన అధికారులకు

ప్రేక్షణస్పర్శనాదేః- ప్రేక్షణము, స్పర్శ ఇత్యాదులకు అనుజ్ఞ, పరిహారము చెప్పబడు విధానమైన

స్వతను సముచితాచారతః- తమ తమ శరీరమునకు సంబంధించిన బ్రాహ్మణత్వ, క్షత్రియత్వ, గార్హస్థ్యాది వర్ణాశ్రమములకు అనుగుణమైన కర్తవ్యమును ప్రతిపాదించు మూలకముగా

ప్రత్యబోధి- ఉపదేశించబడినది. అనగా, 'మొదట చెప్పిన విషయమును సూత్రకారులు మరల జ్ఞాపకము చేయుచున్నారు' అని భావము.

పరబ్రహ్మమునకు విశేషణమైన స్వరూపము అందరకూ సమానమైననూ, అనగా అందరు జీవులునూ పరబ్రహ్మాత్మకములే అయినను,

గుణవిషమతయా- సత్త్వ, రజ, స్తమో గుణముల వైషమ్యము వలన

శుద్ధ్యశుద్ధిస్వభావైః- శుద్ధమైన స్వభావము, అపరిశుద్ధమైన స్వభావముల కల్గి యుండుట వలన అనగా, సత్త్వగుణాతిశయము వలన శుద్ధత్వమును, తమోగుణాధిక్యత వలన అపరిశుద్ధత్వమును కల్గి యుండుట చెప్పబడుట చేత అట్టి గుణములను పొందిన వేర్వేరు వర్ణాదులు గల శరీరముల

సంబంధ కారణమున వారి కార్యకలాపముల గూర్చి

అనుమతినిచ్చుట, పరిహరించుట ఇత్యాదులు సంభవించును. (అనగా వారి వారి వర్ణాశ్రమ ధర్మముల ననుసరించి ఆయా జీవుల కార్యకలాపములు నిర్ణయించబడును) ఇట్లు నిశ్చయించబడి ఇంతకు మున్ను "అనుజ్ఞా పరిహారౌ దేహసంబంధాత్ జ్యోతిరాదివత్" అను సూత్రమున ఈ విషయము ప్రతిపాదించబడినది. ఈ పాదమున

మరల వివిధ మృషావాదుల మతములను, వైదికధర్మ సంబంధశూన్యులైన వారు చేయు వర్ణాశ్రమ ధర్మత్యాగ రూపమైన దోషములకు కారణమైన వారి వాదములను నివర్తించుటకు ఆత్మజ్ఞానపూర్వక, పరమాత్మజ్ఞానపూర్వకమైన తమ స్వరూపమును తెలిసిన అధికారులకు

బ్రాహ్మణత్వ, క్షత్రియత్వ, గార్హస్థ్యాది వర్ణాశ్రమములకు అనుగుణమైన కర్తవ్యమును ప్రతిపాదించు మూలకముగా ఇవ్విషయముపదేశించబడినది. అనగా, 'మొదట చెప్పిన విషయమును సూత్రకారులు మరల జ్ఞాపకము చేయుచున్నారు' అని భావము.

ఇంతటితో "తద్భూతాధికరణము" ముగిసినది.

## ||స్వామ్యధికరణము||3-4-11||

## ||సూ.|| స్వామినః ఫలశ్రుతేరిత్యాత్రేయః||3-4-44||

స్వామినః- కర్మాంగాశ్రయములగు ఉద్గీథాద్యుపాసనములు యజమాన కర్తృకములని

ఫలశ్రుతేః- ఫలశ్రుతిని బట్టి

ఆత్రేయః- ఆత్రేయమహర్షి

(మన్యతే- తలచుచున్నాడు)

కర్మాంగాశ్రయములైన ఉద్గీథాద్యుపాసనములు యజమానకర్తృకములని ఆత్రేయ మహర్షి తలచుచున్నాడు.

## ||సూ.||ఆర్త్విజ్యమిత్యౌడులోమిః తస్మై హి పరిక్రియతే||3-4-45||

ఆర్త్విజ్యమితి- ఉద్గీథాద్యుపాసనము ఋత్విక్కర్తృత్వము

ఇతి- అని

ఔడులోమిః- ఔడులోమి ఆచార్యులవారు

మన్యతే- తలచుచున్నారు

ఏలనన

తస్మై హి- క్రతుసంపాదనమునకే కదా

పరిక్రియతే- ఋత్విక్కు నియమింపబడు చున్నాడు.

ఉద్గీథోపాసనము ఋత్త్విక్కర్తృకమని ఔడులోమి ఆచార్యులు తలచుచున్నారు. ఏలనన, క్రతు సంపాదనమునకే కదా నాతడు నియమింపబడుచున్నాడు.

వెనుక అధికరణములలో బ్రహ్మవిద్యోపాసనాధికారుల గురించి చర్చించబడినది. ఈ అధికరణమున తత్కర్మాంగమైన ఉద్గీథోపాసనమును అనుష్ఠించుటకు అధికారుల విషయము చర్చించబడి, ఆ ఉద్గీథోపాసనమునకు అధికారి యజమానియా లేక ఋత్విక్కుయా అను ప్రశ్నకు ఉత్తరమీయబడుచున్నది.

**పూర్వపక్షము-**

దహరవిద్యాది బ్రహ్మోపాసనముల విషయమున, తత్తత్ఫలప్రాప్తి ఎవరికి లభించునో వారే బ్రహ్మోపాసనమును చేయునట్లు చెప్పబడినది. అటులనే, ఉద్గీథోపాసనమున కూడ యజమానియే ఫలమును పొందును కనుక నాతడే అనుష్ఠించవలెనని తెలియుచున్నది. ఆత్రేయులను మహర్షి అభిప్రాయము కూడ ఇవ్విధముగనే యున్నది.

**సిద్ధాంతము-**

ఉద్గీథోపాసనము ఋత్విక్కు చేతనే చేయబడవలెనని ఔడులోమి మహర్షి అభిప్రాయము. "ఋత్విజో వృణీతే" (యజుస్సంహిత 6-3-7)(యాగకార్యములను చేయుటకు యజమాని ఋత్విక్కును వరించుచున్నాడు), "ఋత్విగ్భ్యో దక్షిణాం దదాతి" (యజమాని ఋత్విక్కులకు యాగకార్యములకు దక్షిణను సమర్పించుచున్నాడు) మున్నగు వాక్యములు యాగకార్యములను యజమాని కొరకై ఋత్విక్కు చేయవలెనని విధించుచున్నవి. ఇక, దహరోపాసనాదుల విషయమున, "శాస్త్రఫలం ప్రయోక్తమ్" (పూ. మీ. 3-7-18) అను న్యాయమున, ఫలమునకు బ్రహ్మోపాసకుని చేతనే అనుష్ఠించ దగినవి.

(అనగా, ఒక వ్యక్తి వేరొకరికి దక్షిణను సమర్పించి తనకు బదులు ఆతనిని బ్రహ్మవిద్యోపాసనమునకు నియోగించుటకు కుదరదు. కాని, ఉద్గీథాది విషయములను, యాగ కార్యముల విషయమునను, యజమాని, ఋత్విక్కునకు దక్షిణాదులను సమర్పించి చేయించుకొన వచ్చును. కనుక, అట్లు నియమింపబడిన ఋత్విక్కుయే ఉద్గీథాదులను అనుష్ఠించును. )

### 417. ఉద్గీథాదావుపాస్తిర్భవతి హి ఫలినా యజ్వనైవాత్రశక్యా

**417. ఉద్గీథాదావుపాస్తిర్భవతి హి ఫలినా యజ్వనైవాత్రశక్యా**

**తస్మాత్ తత్కర్తృ కాసావితి యది నవపరిక్రీత కర్మాశ్రయత్వాత్|**

**ఋత్విక్ సాధ్యా యథాన్యే గుణఫలవిధయోఽనోద్యతేచ్చైవమేషా**

**శక్యత్వం న హ్యుపాధిః విధిబల నియతేః స్వామిభృత్యక్రమేణ||**

అత్ర ఉద్గీథాదౌ- ఈ ఉద్గీథోపాసనాదుల యందు

ఉపాస్తిః- రసతమత్వాది గుణములతో ఉపాసించుట

ఫలినా- దాని ఫలమును పొందు

యజ్వనైవ- యజమాని వలననే సాధ్యము

భవతి హి- అగును కదా!

అసౌ- ఈ ఉద్గీథోపాసనము

తస్మాత్- ఆ కారణము వలన

తత్ కర్తృకా- యజమాని చేతనే చేయదగినది.

ఇతి యది న- అని ఇట్లు సందేహించుట అయుక్తము.

పరిక్రీత కర్మాశ్రయత్వాత్- దక్షిణను స్వీకరించుట వలన క్రీతుడైన ఋత్విక్కు చేతనే ఉద్గీథోపాసనము చేయబడ దగినది.

అన్యే గుణ ఫల విషయః- గోదోహనాది ఇతర ఫలములనిచ్చు విధులు

ఋత్విక్ సాధ్యా- ఋత్విక్కుల వలననే సాధ్యములు.

ఏవమ్- అట్లే ఋత్విక్కులచే చేయబడవలసిన

ఏషా- ఈ ఉద్గీథోపాసనము

అనూద్యతే చ- "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" అను శ్రుతి యందు "విద్యయా కరోతి" అనుటలో సహపఠితమై ప్రతిపాదింపబడుట వలన

శక్యత్వమ్ ఉపాధిః నహి- శక్యమను మాత్రమున నియామకముగుటలేదు.యజ్ఞకర్మలు ఋత్విక్కులచే నిర్వహించబడును. అట్లే యజ్ఞముల ఋత్విక్కులు అన్వయించుకొనునపుడు ఉద్గీథోపాసనమును చేసి యజ్ఞమును చేయవలెను. అట్లు కాకున్న యజ్ఞఫలము యజమాని పొందుట వలన యాజ్ఞికమైన సమస్తకర్మలనూ యజమానియే చేయవలసి యుండును. అందువలన, యజమానికి సాధ్యము, అసాధ్యము అను ప్రశ్న ఇచ్చట జనియించదు.

స్వామి భృత్యక్రమేణ- యజమాని చేయవలసిన పని నంతటినీ సేవకుడు ఎట్లు చేయునో, అట్లే

విధిబలనియతేః- వేదమున విధించిన విధముగా ఋత్విక్కులు చేయవలయునను నియమముండుట వలన ఉద్గీథాద్యుపాసనములను ఋత్విక్కులే నిర్వహింవలెనని ఈ ప్రకరణమున నిశ్చయమగుచున్నది.

ఈ ఉద్గీథోపాసనాదుల యందు రసతమత్వాది గుణములతో ఉపాసించుట దాని ఫలమును పొందు యజమాని వలననే సాధ్యమగును కదా!

ఈ ఉద్గీథోపాసనము ఆ కారణము వలన యజమాని చేతనే చేయదగినది. అని ఇట్లు సందేహించుట అయుక్తము. దక్షిణను స్వీకరించుట వలన క్రీతుడైన ఋత్విక్కు చేతనే ఉద్గీథోపాసనము చేయబడ దగినది. గోదోహనాది ఇతర ఫలములనిచ్చు విధులు ఋత్విక్కుల వలననే సాధ్యములు.

అట్లే ఋత్విక్కులచే చేయబడవలసిన ఈ ఉద్గీథోపాసనము

"యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" అను శ్రుతి యందు "విద్యయా కరోతి" అనుటలో సహపఠితమై ప్రతిపాదింపబడుట వలన శక్యమను మాత్రమున నియామకముగుటలేదు.యజ్ఞకర్మలు ఋత్విక్కులచే నిర్వహించబడును. అట్లే యజ్ఞముల ఋత్విక్కులు అన్వయించుకొనునపుడు ఉద్గీథోపాసనమును చేసి యజ్ఞమును చేయవలెను. అట్లు కాకున్న యజ్ఞఫలము యజమాని పొందుట వలన యాజ్ఞికమైన సమస్తకర్మలనూ యజమానియే చేయవలసి యుండును. యజమాని చేయవలసిన పని నంతటినీ సేవకుడు ఎట్లు చేయునో, అట్లే

వేదమున విధించిన విధముగా ఋత్విక్కులు చేయవలయునను నియమముండుట వలన ఉద్గీథాద్యుపాసనములను ఋత్విక్కులే నిర్వహింవలెనని ఈ ప్రకరణమున నిశ్చయమగుచున్నది.

ఇంతటితో "స్వామ్యధికరణము" ముగిసినది.

## ||సహకార్యంతర విధ్యధికరణము||3-4-12||

## ||సూ.|| సహకార్యంతర విధిః పక్షేణ తృతీయం తద్వతో విధ్యాదివత్||3-4-46||

తద్వతః- బ్రహ్మవిద్యావంతునకు

విధ్యాదివత్- యజ్ఞాదిసర్వాశ్రమధర్మముల వలెనే

తృతీయమ్- మూడవది యగు మౌనము కూడ

సహకార్యంతరవిధిః- సహాయకాంతరముగ విధింపబడుచున్నది.

ఏలనన

పక్షేణ- మనన శీలురగు వ్యాసాదుల యందు ముని శబ్దము ప్రయోగింపబడుచున్నది.

బ్రహ్మవిద్యావంతునికి యజ్ఞాది సర్వాశ్రమ కర్మముల వలెనే మౌనము కూడ విద్యోత్పత్తి విషయమున సహాయకాంతరముగ విధింపబడుచున్నది. కనుకనే అట్లు మనన శీలురగు వ్యాసాది మహర్షుల యందు ముని శబ్దము ప్రయోగింప బడుచున్నది.

## ||సూ.||కృత్స్నభావాత్తు గృహిణోపసంహారః||3-4-47||

తు- పూర్వపక్షము అయుక్తము.

కృత్స్నభావాత్- అన్ని ఆశ్రమములందును బ్రహ్మవిద్య కల్గుట సంభవము కావున

గృహిణా- గృహస్థాశ్రమముతో

ఉపసంహారః- ఆ విషయము ముగిసెను.

అన్ని ఆశ్రమములందును బ్రహ్మవిద్య కల్గుట సంభవము కావున గృహస్థాశ్రమమునకు కల్గునని(మిగిలిన ఆశ్రమములకు ఉదాహరణముగా) చెప్పబడెను.

## ||సూ.|| మౌనవదితరేషామప్యుపదేశాత్|| 3-4-48|•

మౌనవత్- మౌనము వలెనే

ఇతరేషామపి- ఇతరాశ్రమస్థుల ధర్మములను కూడ,

ఉపదేశాత్- ఉపదేశించుట వలన

మౌనమును వలెనే ఇతరాశ్రమధర్మములను ఉపదేశించుట వలన అట్లు తెలియుచున్నది. అనగా బృహదారణ్యకములో మౌనమును సంన్యాసికి అంగముగా విధించుట కూడ మిగిలిన ఆశ్రమములలో నున్నవారికి కూడ తెలియచేయుటకేనని ఎరుగవలెను.

సహకార్యంతరవిధ్యధికరణ భావము

వెనుక అధికరణములలో యజ్ఞాది కర్మలును, శమ, దమాది ఆత్మగుణాదులును బ్రహ్మవిద్యలకు అంగములుగా పేర్కొనబడినవి.

ఈ అధికరణమున, బ్రహ్మవిద్యలకు గల మరి కొన్ని అంగములు ప్రస్తావించబడుచున్నవి.

**పూర్వపక్షము-**

బృహదారణ్యకోపనిషత్ యందు "తస్మాత్ బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ బాల్యం పాండిత్యం చ నిర్విద్యాథ మునిః" (బృ. 5-5-1)(వేదాధ్యయనము చేసిన బ్రాహ్మణుడు వేదార్థమును తెలిసికొని బాల్యముతో ఉండవలెను. బాల్యమును, పాండిత్యమును పొందిన పిదప విశేషమైన మననముతో 'ముని' గా యుండవలెను.) అని యున్నది. ఇచ్చట మననమనగా వెనుక చెప్పబడిన "శ్రోతవ్యః మంతవ్యః(బృ. 4-4-5) అని పేర్కొనబడినట్టి, అనగా మననమేనని ఎరుగవలెను.

**సిద్ధాంతము-**

పైన ఉట్టంకించబడిన బృహదారణ్యకోపనిషద్వాక్యమున, 'ముని' శబ్దమునకు 'మరల మరల శుభాశ్రయమైన పరబ్రహ్మ స్వరూపమును విశేషముగా మననము చేయుట' అని అర్థము. ఈ విధముగా, యజ్ఞాదుల వలెనే పాండిత్యము, బాల్యము, మౌనము కూడ బ్రహ్మోపాసన విషయమున అంగములుగనే పరిగణించవలెను. పైన పేర్కొనబడిన బృహదారణ్యకమున " బ్రాహ్మణాః....భిక్షాచర్యం చరంతి" అని సంన్యాసులను ప్రస్తావించి, "అథ మునిః" అని చెప్పబడుట వలన మౌనాదులు కేవలము సంన్యాసాశ్రమమునకే పరిమితమా అను సంశయమునకు, ఇచ్చట సంన్యాసాశ్రమము ప్రస్తావించబడినను, అది ఉదాహరణమునకు మాత్రమే చెప్పబడినట్లును, ఇచ్చట చెప్పబడిన మౌనాదులు మిగిలిన గృహస్థాది ఆశ్రమములకు కూడ వర్తించుననియు గ్రహించవలెను. (ఇచ్చట పేర్కొనబడిన "బాల్యము" అన నేమియో తరువాత అధికరణమున వివరించబడుచున్నది).

ఇట్లు జీవితాంతము వరకూ బ్రహ్మవిద్యోపాసనము చేయు అధికారి, "స ఖల్వేవం యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే న చ పునరావర్తతే న చ పునరావర్తతే"(ఛాం. 8-15-1) అని చెప్పబడినట్లు బ్రహ్మలోకమును పొంది మరి తిరిగి రాడు" అని ఉపనిషత్ప్రోక్తము కదా!

### 418. మంతవ్యత్వే శ్రుతే సత్యథమునిరితి వాగస్తు తస్యానువాదః

**418. మంతవ్యత్వే శ్రుతే సత్యథమునిరితి వాగస్తు తస్యానువాదః**

**కశ్చిన్న హ్యత్ర దృష్టో విధిరితి న పురః పండితత్వస్య లబ్ధేః|**

**ఊహాపోహార్హతా హి శ్రవణమననతో నంతరం పండితత్వమ్**

**మౌనఖ్యాతిః ప్రకృష్టే మనన ఇతి విభౌ ధారణాద్యుక్తిరేషా||**

మంతవ్యత్వే శ్రుతే సతి- "శ్రోతవ్యో మంతవ్యః" ఇత్యాది శ్రుతి వాక్యమున మననము చేయుట గురించి చెప్పబడుట వలన

అథ మునిః ఇతి వాక్ తస్య అనువాదః అస్తు- "తస్మాత్ బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్, బాల్యంచ పాండిత్యం చ నిర్విద్య అథ మునిః" అను వాక్యమున వచ్చు ముని శబ్దము "మంతవ్య" అని చెప్పుటకు అనువాదరూపమగును. మొదట విధించిన దానిని మరల విధించుట సంభవించని కారణమున "మంతవ్యః" అని మొదట విధించినదియేనని భావము.

అత్ర- ఈ వాక్యమున

కశ్చిత్ విధిః న దృష్టః హి- "మునిః స్యాత్" అను చోట వేరొక విధి ఏదియును కాన్పడుట లేదు.

ఇతి న- అని ఇట్లు సందేహించుట అయుక్తము.

పురః- ముని అని చెప్పుటకు ముందు

పండితత్వస్య- ఊహాపోహకు అర్హమైన ప్రతిభను పొంది యున్నట్టి పండితత్వము

లబ్ధేః- చెప్పబడి యుండుట వలన పైన చెప్పబడిన ఈ మౌనము శ్రవణ ప్రతిష్ఠాపనకు చేయబడిన మననము కన్న భిన్నమైనది అని భావము.

శ్రవణ మననతః అనంతరం పండితత్వం ఊహాపోహార్హతా హి- శ్రవణ, మననముల అనంతరము వినవచ్చు పండితత్వము ఊహాపోహలను చేయుటకు సమర్థమైన ప్రతిభా విశేష రూపమైనది.

మౌనఖ్యాతిః ప్రకృష్టే మననే ఇతి- మౌనప్రసిద్ధి, శ్రవణమైన పిదప చేయబడు మననము కన్న విలక్షణమైనదై పాండిత్యానంతరము కల్గు నిరతిశయమైన మననమునకు అన్వయించు కారణమున

ఏషా- ఈ మననము

విభౌ- పరమాత్మ యొక్క విషయమున

ధారణాద్యుక్తిః- ధారణ, ధ్యానమను సమాధి పూర్వమున వచ్చు రెండు అంగములు అని "అథమునిః" అని చెప్పుటచే ఇచ్చట విధించబడినది.

'అతడు ముని కావలెను' అని విధించు ప్రత్యయము కాన్పడకున్ననూ మౌనము ఇతర జ్ఞాన సాధనముల వలన ప్రాప్తము కాకపోవుట వలన అది ఇచ్చట విధించ బడినది అని అంగీకరించ వలెను. శ్రవణము చేసినది మనస్సునందు దృఢముగా నిల్చునట్లు చేయు మననము కన్న ఈ మౌనము భిన్నమైనది. "ఇదియును ఉపాసనకు విషయమగుట మరల మరల స్మరించుటచే మరల తద్భావమునే పొందినట్లగును.

"శ్రోతవ్యో మంతవ్యః" ఇత్యాది శ్రుతి వాక్యమున మననము చేయుట గురించి చెప్పబడినది. ఇచ్చట ప్రస్తావించ బడిన మననము, "తస్మాత్ బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్, బాల్యంచ పాండిత్యం చ నిర్విద్య అథ మునిః" అను వాక్యమున వచ్చు ముని శబ్దమున "మంతవ్య" అని చెప్పుటకు అనువాదరూపమగును. అనగా, ఇచ్చట విధించబడిన మౌనము "మంతవ్యః" అని మొదట విధించినదియేనని భావము.

"మునిః స్యాత్" అను చోట వేరొక విధి ఏదియును కాన్పడుట లేదు.

అని ఇట్లు సందేహించుట అయుక్తము. "ముని" అని చెప్పుటకు ముందు

ఊహాపోహకు అర్హమైన ప్రతిభను పొంది యున్నట్టి పండితత్వము చెప్పబడి యుండుట వలన పైన చెప్పబడిన ఈ మౌనము శ్రవణ ప్రతిష్ఠాపనకు చేయబడిన మననము కన్న భిన్నమైనది అని భావము.

శ్రవణ, మననముల అనంతరము వినవచ్చు పండితత్వము ఊహాపోహలను చేయుటకు సమర్థమైన ప్రతిభా విశేష రూపమైనది.

ఈ మౌనప్రసిద్ధి, శ్రవణమైన పిదప చేయబడు మననము కన్న విలక్షణమైనదై పాండిత్యానంతరము కల్గు నిరతిశయమైన మననమునకు అన్వయించు కారణమున ఈ మననము పరమాత్మ యొక్క విషయమున ధారణ, ధ్యానమను సమాధి పూర్వమున వచ్చు రెండు అంగములు అని "అథమునిః" అని ఇచ్చట విధించబడినది. అనగా, ఇచ్చట విధించబడిన "మౌనము" వెనుక "శ్రోతవ్యః మంతవ్యః.." అను శ్రుతి యందు చెప్పబడిన మననము కన్న భిన్నమై, పరబ్రహ్మము యొక్క దివ్యమంగళవిగ్రమును బ్రహ్మజ్ఞాని చేయు ధారణ, ధ్యానములను సూచించుచున్నది అని అర్థము. (ఇచ్చట ప్రస్తావించబడిన బాల్యమనగా నేమియో తరువాత అధికరణమున వివరించబడుచున్నది.)

ఇంతటితో "సహకార్యంతరవిధ్యధికరణము" ముగిసినది.

## ||అనావిష్కారాధికరణము|| 3-4-13||

# ||సూ.||అనావిష్కుర్వన్ అన్వయాత్||3-4-49||

అనావిష్కుర్వన్- దంభాదులను ప్రదర్శింపకుండుటయే ఆవశ్యకమని

అన్వయాత్- అన్వయమును బట్టి తెలియుచున్నది.

"తస్మాత్ బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్" అను శ్రుతి వాక్యమున చెప్పబడినట్లు, బ్రహ్మజ్ఞాని తన అతిశయమును ప్రదర్శించకుండ నుండవలెను.

వెనుక అధికరణమున "బాల్యము" అనునది బ్రహ్మవిద్యకు అంగమై యుండవలెనని చెప్పబడినది. ఆ బాల్యమనగా నేమియో ఈ అధికరణమున వివరించబడుచున్నది.

**పూర్వపక్షము-**

"బాలస్య భావః బాల్యమ్", (బాలుని స్వభావము బాల్యము), " బాలస్య కర్మ బాల్యమ్"(బాలుడు చేయు పనులు బాల్యమును తెల్పును) అని బాల్యమును రెండు విధములుగా అర్థము చేసికొన వచ్చును. కాని, బ్రహ్మజ్ఞాని వెనుక చెప్పబడినట్లు తన ప్రవర్తన, వాక్కు, ఆహార, విహారములు, ఏకాగ్రచిత్తము ఇత్యాదుల విషయములలో కొన్ని శాస్త్ర నియమములు పాటించవలెనను విషయము చెప్పబడినది. ఈ శ్రుతి వాక్యమున, బ్రహ్మజ్ఞాని బాల్యప్రవృత్తి కల్గియుండవలెనని, స్వేచ్ఛగా ప్రవర్తించదగునని చెప్పబడుట వలన వెనుక చెప్పబడిన నియమ, నిష్ఠలతో నుండవలెనను విధి ఇచ్చట నిరాకరించబడుచున్నది. బాల్యస్వభావమున నట్టి జ్ఞానము కాని, ఏకాగ్రధ్యానాది నియమపూర్వక ప్రవర్తనము కాని సాధ్యము కాక పోవచ్చును కదా!

**సిద్ధాంతము-**

"నావిరతో దుశ్చరితాన్ నాశాంతో నాసమాహితః నాశాంతమనసో వాపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్"(కఠ. 1-2-24)(చెడు నడువడి మార్చుకొన లేని వాడును, కామక్రోధాదులను తగ్గించుకొన లేని వాడును, ఏకాగ్రచిత్తము లేని వాడును, మనస్సును సమాహితము చేసికొన లేని వాడును ధ్యానము వలన పరబ్రహ్మమును పొంద సాధ్యము కాదు.) " ఆహార శుద్ధౌ సత్త్వ శుద్ధిః సత్త్వ శుద్ధౌ ధ్రువాస్మృతిః"(ఛాం. 7-26-2)(సాత్త్వికాహారము వలన మనోశుద్ధి కల్గును. దాని వలన స్థిరమైన తలంపుతో బ్రహ్మవిద్యోపాసనము సాధ్యమగును) మున్నగు శ్రుతి వాక్యముల వలన నియమ, నిష్ఠలు లేక

బ్రహ్మోపాసనము అసాధ్యమను విషయము స్పష్టము. కనుక, ఇచ్చట బాల్యమనగా నియమ, నిష్ఠలు లేక అల్లర చిల్లరగా ప్రవర్తించుట అని అర్థము కాదు. ఇచ్చట బాల్యమనగా దంభాది దుర్గుణరాహిత్యమని ఎరుగవలెను.

## 419. శిష్టం బాల్యేన తిష్ఠాసనమపి విదుషో బాలకృత్యం తదస్తు

**419. శిష్టం బాల్యేన తిష్ఠాసనమపి విదుషో బాలకృత్యం తదస్తు**

**భర్తుం బాలస్య భావో నతు సుశక ఇతి స్వైరితాస్యేతి చేన్న|**

**దుశ్చారిత్రాదముం నావిరత ఇతి వచః సంనిరుంధే హ్యతోసౌ**

**మాహాత్మ్యం స్వం నిగూహేదితి మునివిహితే బాల్యవిధ్యాశయః స్యాత్||**

విదుషః- బ్రహ్మోపాసకునికి

బాల్యేన తిష్ఠాసనమపి శిష్టమ్- "పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్" అను శ్రుతి యందు బ్రహ్మోపాసకుడు బాలభావము నందుండవలెనని విధించబడినది.

తత్ర బాలస్య భావస్తు భర్తుమ్ న తు సుశకః- బాల్యభావమును మరల ఎవ్వరునూ పొంద సాధ్యము కాని కారణమున

తత్ బాలకృత్యమస్తు- బాలుడు చేయునట్లు యథేచ్చగా ప్రవర్తించుట అనగా

అస్య స్వైరితా ఇతి చేత్- బ్రహ్మోపాసకుడు శాస్త్రవిధులననుసరింపక, తన ఇచ్ఛ వచ్చినట్లు వర్తించుట అని చెప్పినచో

న- అది సరి కాదు.

నావిరత ఇతి వచః- "నావిరతో దుశ్చరితాత్" అను శ్రుతి వాక్యముచే

అముమ్- ఈ బ్రహ్మోపాసకుని

దుశ్చరితాత్- అకృత్యకరణ, కృత్యాకరణాది దుశ్చరితముల చేత

సన్నిరుంధేహి- బ్రహ్మోపాసకుడు స్వచ్ఛందముగా ప్రవర్తించరాదని శాస్త్రము విధించును.

అతః- అందువలన

అసౌ స్వమ్ మాహాత్మ్యం నిగూహేత్- ఈ బ్రహ్మోపాసకుడు బ్రహ్మనిష్ఠప్రయుక్తమైన తన గొప్పదనమును ప్రకాశపరచరాదు అనగా బయట ఎవ్వరికినీ ఎరుకపరచ రాదు.

ఇతి మునివిహితే బాల్య విధ్యాశయః స్యాత్- ఈ విధముగా "జడో ఉన్మత్తాదివత్ తిష్ఠేత్" అని చెప్పబడినట్లు ఏమియు తెలియని అమాయకుని వలె నుండవలెనని ఈ శ్రుతి వాక్యము యొక్క భావము.

బ్రహ్మోపాసకునికి "పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్" అను శ్రుతి వాక్యము నందు బ్రహ్మోపాసకుడు బాలభావము నందుండవలెనని విధించబడినది. బాల్యభావమును మరల ఎవ్వరునూ పొంద సాధ్యము కాని కారణమున బాలుడు చేయునట్లు యథేచ్ఛగా ప్రవర్తించుట అనగా బ్రహ్మోపాసకుడు శాస్త్రవిధులననుసరింపక, తన ఇచ్ఛ వచ్చినట్లు వర్తించుట అని చెప్పినచో అది సరి కాదు. "నావిరతో దుశ్చరితాత్" అను శ్రుతి వాక్యముచే ఈ బ్రహ్మోపాసకుని అకృత్యకరణ, కృత్యాకరణాది దుశ్చరితములతో బ్రహ్మోపాసకుడు స్వచ్ఛందముగా ప్రవర్తించరాదని శాస్త్రము విధించును. అందువలన ఈ బ్రహ్మోపాసకుడు బ్రహ్మనిష్ఠప్రయుక్తమైన తన గొప్పదనమును ప్రకాశపరచరాదు అనగా బయట ఎవ్వరికినీ ఎరుకపరచ రాదు. "జడో ఉన్మత్తాదివత్ తిష్ఠేత్" అని చెప్పబడినట్లు ఏమియు తెలియని అమాయకుని వలె నుండవలెనని ఈ శ్రుతి వాక్యము యొక్క భావము.

ఇంతటితో "అనావిష్కారాధికరణము" ముగిసినది.

## ||ఐహికాధికరణము||3-4-14||

## ||సూ.|| ఐహికమప్రస్తుతప్రతిబంధే తద్దర్శనాత్||3-4-50||

(పుణ్యకర్మల వలన)

ఐహికమ్- ఇహలోక సుఖములనిచ్చు విద్య

అప్రస్తుత ప్రతిబంధే- ప్రతిబంధమేదియును లేనిచో

(వెంటనే కలుగవచ్చును)

తద్దర్శనాత్- అట్లు శ్రుతుల యందు కాన్పడుచున్నది.

ఐహికఫలసాధనమగు విద్య ప్రతి బంధకములేవియు లేనిచో పుణ్యకర్మల నుండి వెంటనే కలుగ వచ్చును. అట్లే శ్రుతుల యందు కాన్పడుచున్నది. అనగా, ప్రతిబంధకములున్నచో విళంబము కల్గునని భావము).

వెనుక అధికరణములలో బ్రహ్మవిద్యల గూర్చియు, వాటి అంగముల గూర్చియు, అనుష్ఠాన విధానముల గూర్చియు వివరించబడినది. ప్రస్తుత అధికరణమునను, ఈ పాదమునకు, అధ్యాయమునకు కూడ చివరిదైన తరువాతి అధికరణమునను వరుసగా ఐహిక విషయమునను, మోక్షవిషయమునను చేయబడు ఉపాసనమునకు కాల నియమము చర్చించ బడుచున్నది.

**పూర్వపక్షము-**

సాధనమైన పుణ్యకర్మలు పూర్తి అయిన వెంటనే వాటి వలన కల్గు ఐహికములైన ఫలములకు చేయు ఉపాసనము సంభవించును.

**సిద్ధాంతము-**

పుణ్యకర్మల వలన సత్వరము ఐహికఫలప్రదమైన ఉపాసన సంభవించుటకు బలిష్ఠములైన పూర్వకర్మానుప్రాణితావరోధములేమియును ఉండరాదు. అట్టిచో, పుణ్యకర్మలను చేయగనే విద్యోత్పత్తి కల్గును. పూర్వకర్మల వలన అవరోధములు కల్గిన యెడల, విద్యోత్పత్తి అటు పిమ్మట కొంత విళంబముతో సంభవించును. కనుక, పుణ్యకర్మలను చేయగనే సత్వరము విద్యోత్పత్తి కల్గునను నియమము లేదు.

## 420. భోగార్థోపాసనానాం స్వజనక సుకృతైః తత్క్షణాత్ ఉద్భవః స్యాత్

**420. భోగార్థోపాసనానాం స్వజనక సుకృతైః తత్క్షణాత్ ఉద్భవః స్యాత్**

**స్వర్గాదిస్త్వత్ర దేహే న ఘటత ఇహతు స్వాంతశుద్ధ్యేపపత్తిః|**

**స్నాన ప్రాయత్యనీతిః తత ఇతి న పురో విఘ్నసంభావనోక్తేః**

**కారీర్యాదౌ తదర్థైః సగుణ విరచితేఽప్యస్తి విఘ్నః కదాచిత్||**

భోగార్థోపాసనానామ్- ఈ లోకమున అనుభవించ కోరు ఫలములకై చేయు ఉపాసనములకు

స్వజనక సుకృతైః- అవి కలుగజేయు పుణ్య విశేషముల వలన

తక్షణాదేవ- ఆ సమయముననే

ఉద్భవః స్యాత్- ఆయా ఫలములు సంభవించును.

స్వర్గాదిస్తు- అగ్నిహోత్ర దర్శపూర్ణమాసాదుల ఫలములైన స్వర్గాదులు

అత్రదేహే న ఘటతే- ఈ శరీరముతోనే అనుభవించ సాధ్యము కాదు. అందువలన వాటి ఫలము తక్షణమే కలుగదు.

ఇహతు- ఐహిక ఫలమునకు చేయు ఉపాసనావిషయమున

స్వాంతశుద్ధ్యా ఉపపత్తిః- చిత్తశుద్ధి వలననే ఉపాసనోత్పత్తి కల్గును.

తతః- చిత్తశుద్ధి పొందుట వలననే ఉపాసనోత్పత్తి సంభవించుట చేత

స్నానప్రాయత్యనీతిః- స్నానానంతరమే ఎట్లు పరిశుద్ధి కల్గునో అట్లే ఐహిక ఫలోపాసనోపపత్తి సంభవము.

ఇతి న- ఇట్లు సందేహించుట అయుక్తము.

పురోవిఘ్న సంభావనోక్తేః- ఫలము కల్గుటకు ముందుగనే విఘ్నముండు సంభావన వలన

సగుణవిరచితేఽపి- అన్ని గుణాంశములును ఉండి అంగములు కూడ సంపూర్ణముగా అనుష్ఠించిననూ

కారీర్యాదౌ- వర్షమును కురిపించు "కారీరి" అను యాగము ఇత్యాదుల యందు

తదర్థైః- అత్యంత ప్రబలమైన ప్రతిబంధకముల వలన

కదాచిత్ విఘ్నః అస్తి- ఒక్కొక్క సారి విఘ్నము కల్గును. అందువలన తక్షణమే ఫలము కల్గునను నియమము లేదు. కాని అట్టి ప్రతిబంధకములు లేకున్నచో ఫలము ఆయా ఉపాసనముల అనంతరకాలమున విళంబము లేకయే సంభవించును.

ఈ లోకమున అనుభవించ కోరు ఫలములకై చేయు ఉపాసనములకు

అవి కలుగజేయు పుణ్య విశేషముల వలన

ఆ సమయముననే ఆయా ఫలములు సంభవించును. కాని అగ్నిహోత్ర దర్శపూర్ణమాసాదుల ఫలములైన స్వర్గాదులు మాత్రము ఈ శరీరముతోనే అనుభవించ సాధ్యము కాదు. అందువలన వాటి ఫలము తక్షణమే కలుగదు. ఐహిక ఫలమునకు చేయు ఉపాసనావిషయమున చిత్తశుద్ధి వలననే ఉపాసనోత్పత్తి కల్గును. ఇట్లు చిత్తశుద్ధి పొందుట వలననే ఉపాసనోత్పత్తి సంభవించుట చేత స్నానానంతరమే ఎట్లు పరిశుద్ధి కల్గునో అట్లే ఐహిక ఫలోపాసనోపపత్తి కూడ సంభవము. అని

ఇట్లు భావించుట అయుక్తము. ఫలము కల్గుటకు ముందుగనే తమ పూర్వ కర్మల వలన విఘ్నముండు సంభావన వలన

అన్ని గుణాంశములును ఉండి, అంగములు కూడ సంపూర్ణముగా అనుష్ఠించిననూ వర్షమును కురిపించు "కారీరి" అను యాగము ఇత్యాదుల యందు అత్యంత ప్రబలమైన ప్రతిబంధకముల వలన

ఒక్కొక్క సారి విఘ్నము కల్గును. అందువలన అట్టి పరిస్థితులలో తక్షణమే ఫలము కల్గునను నియమము లేదు. కాని అట్టి ప్రతిబంధకములు లేకున్నచో ఫలము ఆయా ఉపాసనముల అనంతరకాలమున విళంబము లేకయే సంభవించును.

ఇంతటితో "ఐహికాధికరణము" ముగిసినది.

## ||ముక్తిఫలాధికరణము||3-4-15||

## ||సూ.||ఏవం ముక్తిఫలానియమస్తదవస్థావధృతేః తదవస్థాధృతేః||3-4-52||

ఏవమ్- ఇట్లు(ఇదే విధముగా)

ముక్తిఫలానియమః- ముక్తి ఫలమునిచ్చు బ్రహ్మవిద్యోపాసనమునకు(అది కల్గుటకు సాధనమైన పుణ్యకర్మను అనుష్ఠించిన వెంటనే ఆ ఉపాసనమునకు) ఫలము కల్గుటకు

అనియమః- కాలావధి నియమము లేదు.

తదవస్థాధృతేః- అది కల్గుటకు ప్రతిబంధకము ఉండవచ్చును(కదా!).

ముక్తినిచ్చు బ్రహ్మవిద్య సత్వరము కల్గుటకు ప్రతిబంధకము ఉండవచ్చును కనుక, అది కల్గుటకు కాలావధి నిర్ణయము కుదరదు.

ఈ అధికరణమున, మోక్షఫలప్రదములైన బ్రహ్మోపాసనావిషయమున కాల నియమము చర్చించ బడుచున్నది.

**పూర్వపక్షము-**

మోక్షమునకు కారణములైన బ్రహ్మవిద్యోపాసన విషయమున, అది కల్గుటకు సాధనమైన పుణ్యకర్మలు బలిష్ఠములు కనుక, అట్టి వాటికి ప్రతిబంధకములుండవు అందువలన, ఆ పుణ్యకర్మలొనర్చిన వెంటనే ఫలము లభించును.

**సిద్ధాంతము-**

మోక్షప్రదములైన ఉపాసనముల విషయమున కూడ, వాటికి బలిష్ఠములైన ప్రతిబంధకములు లేకున్ననే వెంటనే ఫలము లభించగలదు. అట్లు కాక, భాగవతాపచారాది పాపములుండినచో, అట్టి బలిష్ఠములైన పాపకర్మల ఫలితముగా, ఫలము కల్గుట యందు ఆలస్యము కావచ్చును. కనుక, పుణ్యకర్మలు చేసిన వెంటనే ఫలము కలుగుటకు కాల నియమము లేదు.

కాని, యాగాంగమైన ఉద్గీథవిద్య ప్రతిబంధకములను పోగొట్టుటకే ఏర్పడినది కనుక, దాని ఫలము వెంటనే కలుగుతుంది.

## 421.అస్త్వన్యత్రాంతరాయః ప్రబలతమమిదం సాత్వికత్యాగయుక్తం

## 421.అస్త్వన్యత్రాంతరాయః ప్రబలతమమిదం సాత్వికత్యాగయుక్తం

## కర్మప్రోక్తం నివృత్త్యాహ్వయమితి సపది బ్రహ్మ విద్యాం విదధ్యాత్|

## మైవం తస్మాత్ బలీయాన్ యది భవతి పరబ్రహ్మభక్తాపరాధః

## తచ్ఛాంతౌ తత్రప్రసూతిః సన యది ఝటితి స్యాత్ పరోపాస్తి లాభః||

అన్యత్ర అంతరాయోఽస్తు- బ్రహ్మోపాసనము కన్న ఇతర ఉపాసకులకు వారి కర్మలు దుర్బలమగుట చేత బ్రహ్మవిద్యోత్పత్తికి ప్రతిబంధకము ఉండ వచ్చును.

సాత్వికత్యాగయుక్తమ్- ఫల, సంగ, కర్తృత్వాది త్యాగములతో కూడిన

నివృత్త్యాహ్వయమ్- నివృత్తిధర్మమను పేరు కల

కర్మ ప్రబలతమం ప్రోక్తమ్- క్రియా కలాపములు ప్రబలమైనవని భగవద్గీతాదుల యందు చెప్పబడినది.

ఇతి- ఇట్లు ప్రబలమగుట చేత

ఇదం కర్మ- ఈ కర్మము

సపది- వెంటనే

బ్రహ్మవిద్యాం విదధ్యాత్- బ్రహ్మోపాసనమును కలుగ చేయును. అని

మైవమ్- ఇట్లు సందేహించుట అయుక్తము.

తస్మాత్- బ్రహ్మోపాసనమును కలుగచేయు నివృత్తి ధర్మము కన్ననూ

బలీయాన్- దానికి ప్రతిబంధకము కల్గించు శక్తి గల

పరబ్రహ్మ భక్తాపరాధః- పరమాత్మ భక్తులైన భాగవతుల విషయమున అపరాధము

భవతి యది- సంభవించినచో

తచ్ఛాంతౌ- అట్టి భాగవతాపచారమునకు క్షమాపణాదుల వలన పరిహారము లభించినచో

తత్ప్రసూతిః- బ్రహ్మోపాసనోత్పత్తియు సంభవించును.

సః న యది- భాగవతాపరాధాదులు లేకున్నచో

పరోపాస్తి లాభః ఝటితి స్యాత్- పరమాత్మోపాసన లాభము సత్వరమే లభించును.

బ్రహ్మోపాసనము కన్న ఇతర ఉపాసకులకు అనగా కామ్యకర్మలకై ప్రవర్తించు వారికి, వారి కర్మలు దుర్బలమగుట చేత బ్రహ్మవిద్యోత్పత్తికి ప్రతిబంధకము ఉండ వచ్చును. ఫల, సంగ, కర్తృత్వాది త్యాగములతో కూడిన నివృత్తిధర్మమను పేరు కల క్రియా కలాపములు ప్రబలమైనవని భగవద్గీతాదుల యందు చెప్పబడినది.

ఇట్లు మోక్ష విషయమున ఉపాసనము ప్రబలమగుట చేత అట్టి కర్మములు వెంటనే బ్రహ్మోపాసనము విషయమున ఫలమునిచ్చును. అని ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలనన, బ్రహ్మోపాసనమును కలుగచేయు నివృత్తి ధర్మము కన్ననూ దానికి ప్రతిబంధకము కల్గించు శక్తి గల పాపకర్మలైన పరమాత్మ భక్తుల| భాగవతుల విషయమున అపరాధము సంభవించినచో అట్టి భాగవతాపచారమునకు క్షమాపణాదుల వలన పరిహారము లభించినచో

బ్రహ్మోపాసనోత్పత్తియు సంభవించును. అట్లుకాక, భాగవతాపరాధాదులు లేకున్నచో పరమాత్మోపాసన లాభము సత్వరమే లభించును. కాని, భాగవతాపచారాది దోషములు పరిహరింపబడక యున్న ఎడల, బ్రహ్మవిద్యా ఫల విషయముల విళంబము కలుగ వచ్చును.

## 422. విద్యార్థత్వం క్రియాణాం వ్యభిచరణవశాన్నేతి శంకానుపత్త్యై

**422. విద్యార్థత్వం క్రియాణాం వ్యభిచరణవశాన్నేతి శంకానుపత్త్యై**

**ప్రత్యూహానాం చతుర్ణాం ప్రశమనముచితం సర్వదేతి ప్రసిద్ధ్యై|**

**నిష్ప్రత్యూహస్య సద్యః ఫలమితి చ సతాం తోషహేతోరముష్మిన్**

**పాదాంతే న్యాసిషాతామనియమ విషయౌ శాస్త్రకర్త్రాధికారౌ||**

క్రియాణామ్- కర్మలు

విద్యార్థత్వమ్- ఉపాసనకు అంగమను చెప్పుటకు,

వ్యభిచరణవశాత్- బ్రహ్మవిద్యానిష్పాదకమైన క్రియలను అనుష్ఠించినను ఉపాసనోత్పత్తి రూపమైన కార్యము కానవడక పోవుట వలన

న- కర్మలు ఉపాసనోత్పత్తికి అంగము కావు.

ఇతి శంకాపనుత్త్యై- ఈ సందేహమును పరిహరించుటకు

సర్వదా చతుర్ణామ్- ఎల్లప్పుడూ నాల్గు ఆశ్రమముల వారికిని

ప్రత్యూహానామ్- విఘ్నముల

ప్రశమనమ్- నివారణమును

ఉచితమ్- అవశ్యముగా చేసికొనవలెను.

ఇతి ప్రసిద్ధ్యై- ఇట్లు నిశ్చయించుటకు

నిష్ప్రత్యూహస్య- భాగవతాపచారాది ప్రతిబంధకములు లేనట్టి నివృత్తి ధర్మములు

సద్యః- ఆ క్షణముననే

ఫలమ్- ఉపాసనము నిష్పన్నమగు ఫలము నిచ్చునని

ఇతి చ సతాం తోషహేతోః- సజ్జనుల సంతోషమును కల్గించుటకు

అముష్మిన్ పాదాంతే- ఈ అధ్యాయపు నాల్గవ పాదాంతమున

అనియమ విషయౌ- విద్యోత్పత్తి విషయమున అనియమమును సూచించు

అధికారౌ- ఐహికాధికార మరియు ముక్తిఫలాధికార అధికరణములను రెండు అధికరణములు

శాస్త్రకర్త్రా- సూత్రకారుల చేత

న్యాసిషాం తామ్- విరచించబడినవి.

ఈ శ్లోకమున, ప్రకృత అధికరణమునకును, ఇంతకు ముందు అధికరణమునకును గల ప్రాముఖ్యత వివరించబడుచున్నది.

విధించబడిన కర్మలు ఉపాసనకు అంగమని చెప్పబడినందున, బ్రహ్మవిద్యా నిష్పాదకమైన ఆ కర్మలను, అనుష్ఠించినను ఉపాసనోత్పత్తి రూపమైన కార్యము లభించకుండుట వలన, ఆ కర్మలు ఉపాసనోత్పత్తికి అంగము కావు" అని సందేహము కలుగవచ్చును. అట్టి సందేహమును ఈ అధికరణములు పరిహరించుచున్నవి. ఏ ఆశ్రమము వారైనను, ఫల ప్రతిబంధకములైన విఘ్నముల నివారణమును

అవశ్యముగా చేసికొనవలెను. అట్లు భాగవతాపచారాది ప్రతిబంధకములు లేనట్టి నివృత్తి ధర్మములు తక్షణము

ఉపాసనమునకు ఫలము నిచ్చుననియు, అట్లు కాక, అట్టి బలిష్ఠములైన ప్రతిబంధకములున్నచో ఫలము పొందుటకు విళంబము కలుగుననియు, అట్టి విళంబమునకు కారణము బలిష్ఠములైన పూర్వ పాపరూపములైన అట్టి ప్రతిబంధకములేనని తెలియవలెననియు,

ఈ అధ్యాయపు నాల్గవ పాదాంతమున, విద్యోత్పత్తి విషయమున కాలానియమమును (కసలనియమము లేకపోవుటను) సూచించు ఐహికాధికార మరియు ముక్తిఫలాధికార అధికరణములనబడు ఈ రెండు అధికరణములు సూత్రకారుల చేత విరచించబడినవి.

## 423. ప్రత్యూషస్యప్రసంగః క్షమ ఇహ పరవిత్కర్మణాంతద్వ్యధూత్యే

**423. ప్రత్యూషస్యప్రసంగః క్షమ ఇహ పరవిత్కర్మణాంతద్వ్యధూత్యే**

**భోగార్థోపాస్తిహేతుష్వయమనుకథితః కిం ముధాత్రేతి చేన్న|**

**కామ్యే నిర్విఘ్న బుద్ధ్యా పతతి మతిరతః తత్ర వైరాగ్యభూమ్నే**

**తత్రప్రత్యూహప్రసక్తిః భవతి ఫలవతీ స్యాచ్చ విద్యార్థకామ్యమ్||**

ఇహ- ఈ ప్రకరణమున

పరవిత్కర్మణామ్-పరమాత్మోపాసనయందు నిష్ఠులైన వారికి సంబంధించిన కర్మలకు

ప్రత్యూహస్య- ప్రతిబంధకము యొక్క

ప్రసంగః- విచారము

తద్వ్యభూత్యై- ఆ ప్రతిబంధకములను పోగొట్టుటకు

క్షమః- యుక్తమైనది. అనగా ఆ ప్రతిబంధకములను పోగొట్టు ఉపాయమును వారు అనుష్ఠించుటకు సహాయమగును.

భోగార్థోపాస్తి హేతుషు- ఐహిక ప్రయోజనములను పొందుటకు చేయు ఉపాసనములకు సంబంధిత కర్మముల యందు

అయమ్- ఈ విఘ్నముల ప్రసంగము

అత్ర- ఈ ప్రకరణమున

ముధా- నిరర్థకమే యగును

కిమనుకథితః- ఎందులకు దీనిని ఇచ్చట ప్రతిపాదించుచున్నారు

ఇతి చేత్ న- అని ఇట్లు సందేహించుట అయుక్తము

కామ్యే- కామ్యమైన కర్మల యందు

నిర్విఘ్న బుద్ధ్యా- విఘ్నములుండవను బుద్ధితో

మతిః- వాటిని అనుష్ఠించు బుద్ధి

పతతి- ఎవరైన మందబుద్ధులకు కల్గును

అతః- ఆ కారణము వలన

తత్ర- కామ్యకర్మల యందు

వైరాగ్య భూమ్నే- విఘ్నములు అధికముగా నున్నవి అని తెలిసినచో వాటియందు వైరాగ్యము కల్గుటకు అనగా కామ్య కర్మలిచ్చు ఫలములు నశ్వరములై, క్షుద్రములై యండుటను, ఆ కామ్యకర్మలకును అనేక విఘ్నములుండుటనూ తెలిసినప్పుడు వాటి యందు గొప్ప వైరాగ్యము కల్గును.

తత్ర్పత్యూహ ప్రసక్తిః- ఆ విధముగా ఆ కామ్యకర్మలకు ప్రతిబంధకములు కలవని ఆలోచించుట

ఫలవతీ భవతి- ప్రయోజనకారి యగును.

విద్యార్థకామ్యంసాచ్చ- (ఇట్లు) కామ్యకర్మలకు విఘ్నములు కలవని ఆలోచించుట పరమాత్మోపాసనమునకు ప్రేరేపించుటకును అని భావించనగును.

బ్రహ్మోపాసనమును, తత్ఫలమును వివరించు ఈ అధ్యాయమున, వెనుక, ఐహికాధికరణమున, కామ్యకర్మలును, వాటికి కలుగు ప్రతిబంధకములైన పాప కర్మలును, వాటి వలన ఫలము కల్గుటలో

కలుగు విళంబమును ఏల ప్రస్తావించబడుచున్నవి అను సందేహమునకు సమాధానము ఈ శ్లోకమున శ్రీమాన్ దేశికులు అనుగ్రహించుచున్నారు.

ఈ ప్రకరణమున

పరమాత్మోపాసనయందు నిష్ఠులైన వారికి సంబంధించిన కర్మలకు ప్రతిబంధకముల యొక్క ప్రసంగము, ఆ ప్రతిబంధకములను పోగొట్టు ఉపాయమును వారు అనుష్ఠించుటకు సహాయపడును. కాని, ఐహిక ప్రయోజనములను పొందుటకు చేయు ఉపాసనముల సంబంధిత కర్మముల యందు ఆయా విఘ్నముల ప్రసంగము

ఈ ప్రకరణమున నిరర్థకమే యగును కదా! ఎందులకు దీనిని ఇచ్చట ప్రతిపాదించుచున్నారు అని

ఇట్లు సందేహము కల్గిన అది అయుక్తమే యగును.

కామ్యమైన కర్మల యందు

విఘ్నములుండవను బుద్ధితో వాటిని అనుష్ఠించు ఆలోచన

ఎవరైననూ మందబుద్ధులకు కలుగ వచ్చును. అట్టి ఆలోచనలను పరిహరించుటకు, తత్కారణము ఇచ్చట చెప్పబడుచున్నది.

కామ్యకర్మల యందు

విఘ్నములు అధికముగా నున్నవి అని తెలిసినచో వాటియందు వైరాగ్యము కల్గుటకు అనగా కామ్య కర్మలిచ్చు ఫలములు నశ్వరములై, క్షుద్రములై యండుటను ఆ కామ్యకర్మలకును అనేక విఘ్నములుండుటనూ తత్తత్కర్తలకు తెలిసినప్పుడు వారికి వాటి యందు గొప్ప వైరాగ్యము కల్గును. ఇట్లు

ఆ కామ్యకర్మలకు ప్రతిబంధకములు కలవని ఆలోచించుట ప్రయోజనకారి యగును. అనగా, కామ్యకర్మలకు విఘ్నములు కలవని ఆలోచించుట పరమాత్మోపాసనమునకు ప్రేరేపించుటకు అని భావించనగును. ఈ కారణమున, వెనుక, ఐహికాధికరణమున, కామ్యకర్మల విషయము కూడ ప్రస్తావించబడినది.

ఇంతటితో "ముక్తి ఫలాధికరణము" ముగిసినది.

## 424. విద్యా కర్మాగికాస్యాత్ రసతమముఖధీశ్చోదితా ప్రాప్త్యభావాత్



# 424. విద్యా కర్మాగికాస్యాత్ రసతమముఖధీశ్చోదితా ప్రాప్త్యభావాత్

**ఆఖ్యానానాం చ విద్యావిధి స విధజుషాం తద్విధానార్థత్రైవ|**

**విద్యాసాంగో ర్ధ్వరేతస్స్వపి గృహవతి సా యజ్ఞ దానాద్యపేక్షా**

**శాంత్యాద్యర్థో గృహస్థోహ్యవిపది విదుషోప్యన్నశుద్ధ్యైవ సిద్ధిః||**

విద్యా కర్మాంగికాస్యాత్- బ్రహ్మోపాసన కర్మమును అంగముగా పొందిన అంశమును(ఇది పురుషార్థాధికరణము యొక్క అర్థము)

రసతమముఖధిః ప్రాప్య భావాత్ చోదితా- రసతమత్వాదులను చింతించుట విధియే తప్ప స్తుతి రూపము కాదు. ఏలననగా ఇతర ప్రమాణముల వలన అది ప్రాప్తము కాదు అను విషయమును,

(ఇది స్తుతిమాత్రాధికరణము యొక్క భావము)

విద్యావిధి సవిధ జుషామ్- ఉపాసనమును విధించు ప్రకరణమున పఠితమైన

ఆఖ్యానానామ్- "శ్వేతకేతుర్హారుణేయః ఆస" మున్నగు ఆఖ్యానములు

తద్విధానార్థత్రైవ చ- ఆయా ఉపాసనములను విధించుటకు వచ్చినవి అనియును(ఇది పారిప్లవాధికరణ విషయము)

ఊర్ధ్వరేతస్స్వపి- ఊర్ధ్వరేతస్సులైనట్టి వారి ఆశ్రమములందునూ

విద్యాసాంగా- బ్రహ్మోపాసనము ఆయా ఆశ్రమములకు నియతమైన ధర్మములను అంగముగా పొందినది అనియునూ(ఇది అగ్నీంధనాధికరణవిషయము)

గృహవతీ- గృహస్థులైన బ్రహ్మోపాసకుల విషయమున

సా- బ్రహ్మోపాసనము

యజ్ఞదానాద్యపేక్షా- యజ్ఞదానాదులను అంగముగా అవశ్యముగా పొంది యుండు విషయమును(ఇది సర్వాపేక్షాధికరణ విషయము)

గృహస్థోకపి- ప్రవృత్తి రూపమైన అనేక క్రియానుష్ఠానములు చేయు గృహస్థు కూడ

శాంత్యాద్యర్థః- శమ, దమాది ధర్మములను అనుష్ఠించుటకు అర్హుడనుటయును(ఇది శమదమాద్యధికరణ విషయము)

అవిపది- ప్రాణమునకు అపాయము లేని సమయమున

విదుషోకపి- బ్రహ్మవిద్యానిష్ఠునికి కూడ

అన్న శుద్ధ్యైవ సిద్ధిః- శుద్ధమైన ఆహారమును సేవించిననే యోగసిద్ధి కల్గుననియును(ఇది సర్వాన్నానుమత్యధికరణము విషయము)

ఈ అధ్యాయపు మొదటి ఏడు ప్రకరణములలో ప్రతిపాదించబడినది.

ఇక, ఈ పాదమున వివిధ అధికరణముల సంగ్రహార్థము ప్రసాదించుటకు ప్రారంభించి, ఈ శ్లోకమున మొదటి ఏడు అధికరణముల సంగ్రహార్థము శ్రీమాన్ దేశికులు ప్రసాదించుచున్నారు. బ్రహ్మోపాసన కర్మమును అంగముగా పొందిన అంశమును(ఇది పురుషార్థాధికరణము యొక్క అర్థము)

రసతమత్వాదులను చింతించుట విధియే తప్ప స్తుతి రూపము కాదు, ఏలననగా ఇతర ప్రమాణముల వలన అది ప్రాప్తము కాదు అను విషయమును,

(ఇది స్తుతిమాత్రాధికరణము యొక్క భావము) ఉపాసనమును విధించు ప్రకరణమున పఠితమైన

"శ్వేతకేతుర్హారుణేయః ఆస" మున్నగు ఆఖ్యానములు

ఆయా ఉపాసనములను విధించుటకు వచ్చినవి అనియును(ఇది పారిప్లవాధికరణ విషయము) ఊర్ధ్వరేతస్సులైనట్టి వారి ఆశ్రమములందునూ

బ్రహ్మోపాసనము ఆయా ఆశ్రమములకు నియతమైన ధర్మములను అంగముగా పొందినది అనియునూ(ఇది అగ్నీంధనాధికరణవిషయము)గృహస్థులైన బ్రహ్మోపాసకుల విషయమున

బ్రహ్మోపాసనము యజ్ఞదానాదులను అంగముగా అవశ్యముగా పొంది యుండు విషయమును(ఇది సర్వాపేక్షాధికరణ విషయము) ప్రవృత్తి రూపమైన అనేక క్రియానుష్ఠానములు చేయు గృహస్థు కూడ శమ, దమాది ధర్మములను అనుష్ఠించుటకు అర్హుడనుటయును(ఇది శమదమాద్యధికరణ విషయము)

ప్రాణమునకు అపాయము లేని సమయమున

బ్రహ్మవిద్యానిష్ఠునికి కూడ

శుద్ధమైన ఆహారమును సేవించిననే యోగసిద్ధి కల్గుననియును(ఇది సర్వాన్నానుమత్యధికరణము విషయము)

ఈ అధ్యాయపు నాల్గవ పాదమున మొదటి ఏడు ప్రకరణములలో ప్రతిపాదించబడినది.

## 425. ఏకం విద్యాక్రమార్థం విధురమవియుతం విద్యయాహుశ్చ్యుతం న

# 425. ఏకం విద్యాక్రమార్థం విధురమవియుతం విద్యయాహుశ్చ్యుతం న

**క్రత్వంగే దృష్టిః ఋత్విక్కృతిరథ మునితా చోదితాధ్యాన సిద్ధ్యై|**

**బాల్యం శక్త్యాదిగుప్తిః బలవదభిహతైః కర్మభిః నాన్యవిద్యా**

**తద్వన్ముక్త్యర్థవిద్యా స్వజనకసుకృతైః ఇత్యువాచాత్ర పాదే||**

ఏకం విద్యాశ్రమార్థం- ఒకే కర్మము బ్రహ్మోపాసనార్థము మరియు ఆశ్రమార్థము కూడ అగుటను(ఇది విహితత్వాధికరణవిషయము)

విధురమవియుతం- భార్య మరణించిన కారణముగా యజ్ఞాదికర్మలకనర్హులైన విధురలకునూ

విద్యయాహుః- వేదాంతులు బ్రహ్మోపాసనార్హత యున్నట్లు చెప్పిరి అనియును(ఇది విధురాధికరణవిషయము)

చ్యుతం న- నైష్ఠికమైన ఆశ్రమముల నుండి భ్రష్టుడైన వానికి బ్రహ్మోపాసనమునకు అధికారము లేదనియు(ఇది తద్భూతాధికరణ విషయము)

క్రత్వంగే - యజ్ఞమునకు అంగమైన ఉద్గీథావయవమైన ప్రణవాదుల యందు

దృష్టిః ఋత్విక్కృతిః- రసతమత్వాది దృష్టి వలన ఉపాసించుట ఋత్విక్కుల కార్యమనియును(ఇది స్వామ్యధికరణ విషయము)

అథ - అనంతరము

ధ్యాన సిద్ధ్యై- బ్రహ్మోపాసనరూపమైన సమాధిసిద్ధికై

మునితా చోదితా- ధారణరూపమైన మననరూపనిష్ఠ "మౌనమ్" అనుట వలన విధించబడినది అనియును(ఇది సహాయాంతర విధ్యధికరణవిషయము)

బాల్యం శక్త్యాదిగుప్తిః- "బాల్యేన తిష్ఠాసేత్" అని బ్రహ్మోపాసనమునకు విధించిన బాల్యము బ్రహ్మోపాసకుడు తన గొప్పదనమును ప్రకాశపరచకూడదను విషయమును(ఇది అనావిష్కారాధికరణ విషయము)

అన్యవిద్యా- బ్రహ్మోపాసన కన్న వేరైన ఉపాసనము

బలవదభిహతైః కర్మభిః న- ప్రబలమైన ప్రతిబంధకములను కలుగ జేయు కర్మలచే నిష్పన్నము కాదను విషయమును(ఇది ఐహికాధికరణ భావము)

తద్వత్ ముక్త్యర్థ విద్యా- అట్లు మోక్షమునకై స్వీకరించ బడిన బ్రహ్మోపాసనము

స్వజనక సుకృతైః- ప్రబలతమమైన భాగవతాపచారాది ప్రతిబంధకముల నుండి విడిపించు ఉపాసనమును నిష్పన్నమొనర్చు కర్మలచే కల్గునను విషయమును(ఇది ముక్తి ఫలాధికరణ భావము)

ఇట్లు తరువాత ఏడు అధికరణములతో

అత్రపాదే - ఈ చతుర్థపాదమున

ఇతి- ఈ విధముగా

ఉవాచ- సూత్రకారులు ప్రతిపాదించుచున్నారు.

ఈ శ్లోకమున శ్రీమాన్ దేశికులు తరువాత ఏడు అధికరణముల సంగ్రహార్థమును ప్రసాదించుచున్నారు.

ఒకే కర్మము బ్రహ్మోపాసనార్థము మరియు ఆశ్రమార్థము కూడ అగుటను(ఇది విహితత్వాధికరణవిషయము), భార్య మరణించిన కారణముగా యజ్ఞాదికర్మలకనర్హులైన విధురలకునూ వేదాంతులు బ్రహ్మోపాసనార్హత యున్నట్లు చెప్పిరి అనియును(ఇది విధురాధికరణవిషయము),

నైష్ఠికమైన ఆశ్రమముల నుండి భ్రష్టుడైన వానికి బ్రహ్మోపాసనమునకు అధికారము లేదనియు(ఇది తద్భూతాధికరణ విషయము),

యజ్ఞమునకు అంగమైన ఉద్గీథావయవమైన ప్రణవాదుల యందు రసతమత్వాది దృష్టి వలన ఉపాసించుట ఋత్విక్కుల కార్యమనియును(ఇది స్వామ్యధికరణ విషయము),

అనంతరము బ్రహ్మోపాసనరూపమైన సమాధిసిద్ధికై ధారణరూపమైన మననరూపనిష్ఠ "మౌనమ్" అనుట వలన విధించబడినది అనియును(ఇది సహాయాంతర విధ్యధికరణవిషయము), "బాల్యేన తిష్ఠాసేత్" అని బ్రహ్మోపాసనమునకు విధించిన "బాల్యము" అనగా బ్రహ్మోపాసకుడు తన గొప్పదనమును ప్రకాశపరచకూడదను విషయమును(ఇది అనావిష్కారాధికరణ విషయము), బ్రహ్మోపాసన కన్న వేరైన ఉపాసనము ప్రబలమైన ప్రతిబంధకములను కలుగ జేయు కర్మల వలన వెంటనే నిష్పన్నము కాదను విషయమును(ఇది ఐహికాధికరణ భావము), అట్లు మోక్షమునకై స్వీకరించ బడిన బ్రహ్మోపాసనము ప్రబలతమమైన భాగవతాపచారాది ప్రతిబంధకముల వలన సత్వరము నిష్పన్నము కాదను విషయమును(ఇది ముక్తి ఫలాధికరణ భావము)

ఇట్లు తరువాత ఏడు అధికరణములతో ఈ చతుర్థపాదమున

ఈ విధముగా సూత్రకారులు ప్రతిపాదించుచున్నారు.

## 426. వాక్యార్థజ్ఞానమాత్రం కతిచన కుదృశో ముక్త్యుపాయం గృణంతి

**426. వాక్యార్థజ్ఞానమాత్రం కతిచన కుదృశో ముక్త్యుపాయం గృణంతి**

**జ్ఞానం కర్మేతి యుగ్మం కరణమితి సముచ్చిత్యమన్యంత ఏకే|**

**కర్మప్రాధాన్యమన్యే నిజదురమపరే ముక్తి మిచ్ఛంత్యసాధ్యామ్**

**సర్వేతేఽప్యత్ర కర్మాంగకభజనవిధిస్థాపనోక్త్యానిరస్తాః||**

కతిచన కుదృశః- మాయావాదులు మొదలైన కొందరు కుదృష్టులు

వాక్యార్థజ్ఞానమాత్రమ్- కేవలము వాక్యార్థజ్ఞానమును

మోక్షోపాయమ్- మోక్షమునకు ఉపాయమని

గృణంతి- చెప్పెదరు.

ఏకే- యాదవప్రకాశకులు మొదలైనవారు

జ్ఞానం కర్మేతి యుగ్మమ్- జ్ఞాన, కర్మములను రెండును ఒక్కటిగ

కరణమితి సముచ్చిత్య-పరస్పరము కలసి మోక్షమునకు సాధనమని

మన్యంతే- భావించెదరు.

అన్యే- నిరీశ్వరమీమాంసకాదులు

కర్మప్రాధాన్యమ్- ఉపాసనమును అంగముగా కల్గిన కర్మనే

నిజగదుః- పురుషార్థ సాధనమని చెప్పెదరు.

అపరే- సాంఖ్యాదులు

ముక్తిం అసాధ్యాం ఇచ్ఛంతి- జీవుడు నిత్య ముక్తుడగుట చేత మోక్షమనునది క్రొత్తగా సంపాదించ వలసినది కాదు అని చెప్పెదరు.

తే సర్వేఽపి- పైన చెప్పబడిన ఈ నాల్గు పక్షములునూ

అత్ర- ఈ పాదమున

కర్మాంగక భజన విధి స్థాపనోక్త్యా- కర్మను అంగముగా కల్గిన ఉపాసనమును ముముక్షువులు అనుష్ఠించ వలెనని స్థాపించు సూత్రముల

ఉక్త్యా- వాక్యములచే

నిరస్తాః- నిరాకృతులగుచున్నారు.

ఈ శ్లోకమున, శ్రీమాన్ దేశికులు ఈ పాదమున ఇతర దర్శనములెట్లు నిరసింపబడుచున్నవో తెలియజేయుచున్నారు.

మాయావాదులు మొదలైన కొందరు కుదృష్టులు కేవలము వాక్యార్థజ్ఞానమునే మోక్షమునకు ఉపాయమని చెప్పెదరు. యాదవప్రకాశకులు మొదలైనవారు జ్ఞాన, కర్మములను రెండును ఒక్కటిగ

కలసి మోక్షమునకు సాధనమని భావించెదరు. నిరీశ్వరమీమాంసకాదులు ఉపాసనమును అంగముగా కల్గిన కర్మనే

పురుషార్థ సాధనమని చెప్పెదరు.

సాంఖ్యాదులు జీవుడు నిత్య ముక్తుడగుట చేత మోక్షమనునది క్రొత్తగా సంపాదించ వలసినది కాదు అని చెప్పెదరు. పైన చెప్పబడిన ఈ నాల్గు పక్షములునూ

ఈ పాదమున కర్మను అంగముగా కల్గిన ఉపాసనమును ముముక్షువులు అనుష్ఠించ వలెనని స్థాపించు బ్రహ్మసూత్ర వాక్యములచే నిరసించబడుచున్నారు.

427. యద్దుఃఖం వర్తతే తత్ క్షణభిదురతయా న స్వయత్నోపరోధ్యమ్

నాతీతార్థం చ యత్నో న చ సుపరిహరం భావి హేతౌ సమగ్రే|

దుఃఖత్యంతోపరోధే

కరణవిధిరతో వ్యర్థ ఇత్యర్థరమ్యమ్

ప్రాయశ్చిత్త్యా కృతానాం పరమకరణతో దుఃఖ సామగ్ర్యపోహాత్||

యద్దుఃఖం వర్తతే- ఏ దుఃఖము ఇచ్చట అనుభవించుటకు ఉన్నదియో

తత్- ఆ దుఃఖము

క్షణభిదురతయా- క్షణికమగుటచేత

స్వయత్నోపరోధ్యం న- స్వప్రయత్నము చేత నశింప చేయుటకు కుదరదు.

అతీతార్థం చ - ఇంతకు ముందు ఉండి ఇప్పుడు అధికమగు దుఃఖము యొక్క నివృత్తికి కూడ

యత్నో న- ప్రయత్నము చేయబడ వలసినది కాదు. ఏలననగా అది స్వయముగనే నశించి పోవునది.

హేతౌ సమగ్రే- ముందుగా కల్గు దుఃఖము యొక్క పరిహరణము ఇప్పుడు అయుక్తము. అనాది కాలము నుండి సిద్ధించెడు అనేక పాపములు ఉన్నపుడు ముందుండు దుఃఖము ఎట్లు నశించును.

అతః- అందువలన అనగా దుఃఖమును పోగొట్టుకొనుట అసంభవమగుట వలన

దుఃఖాంత్యంతోపరోధే- దుఃఖమును పూర్ణముగా నివృత్తించు మోక్షవిషయమున

కరణవిధిః- ఉపాయానుష్ఠానము

వ్యర్థః- నిష్ఫలము అను

ఇతి అర్థరమ్యమ్- ఇది వినుటకు మాత్రము రమ్యమైనది.

కృతానాం ప్రాయశ్చిత్త్యాపరం అకరణతః- ఉపాసనమునకు ముందు చేసిన పాపములు ప్రాయశ్చిత్తరూపమైన బ్రహ్మవిద్య వలన నాశమగుట వలననూ బ్రహ్మోపాసన ఆరంభము చేసిన పిదప పాపములను స్వీకరించకుండుట వలననూ

దుఃఖసామగ్ర్య పోహాత్- ముందు కల్గు దుఖమునకు కారణమైన సామగ్రి యంతయూ నివర్తనమగుటచేతను సంసారానువృత్తి దూరమగును.

ఏ దుఃఖము ఇచ్చుట అనుభవించుటకు ఉన్నదియో

ఆ దుఃఖము క్షణికమగుటచేత స్వప్రయత్నము చేత నశింప చేయుటకు కుదరదు. ఇంతకు ముందు ఉండి ఇప్పుడు అధికమగు దుఃఖము యొక్క నివృత్తికి కూడ ప్రయత్నము చేయబడ వలసినది కాదు. ఏలననగా అది స్వయముగనే నశించి పోవునది. ముందుగా కల్గు దుఃఖము యొక్క పరిహరణము ఇప్పుడు అయుక్తము. అనాది కాలము నుండి సిద్ధించెడు అనేక పాపములు ఉన్నపుడు ముందుండు దుఃఖము ఎట్లు నశించును. అందువలన అనగా దుఃఖమును పోగొట్టుకొనుట అసంభవమగుట వలన దుఃఖమును పూర్తిగా నివృత్తించు మోక్షవిషయమున ఉపాయానుష్ఠానము

నిష్ఫలము అని ఇట్లు చెప్పుట, వినుటకు మాత్రమే సబబుగా తోచును. (అనగా సత్యదూరమేనని తెలియునది). ఉపాసనమునకు ముందు చేసిన పాపములు ప్రాయశ్చిత్తరూపమైన బ్రహ్మవిద్య వలన నాశనమగుట వలననూ బ్రహ్మోపాసన ఆరంభము చేసిన పిదప పాపములను ఇక మరి స్వీకరించకుండుట వలననూ ముందు కల్గు దుఖమునకు కారణమైనవన్నియూ నివర్తనమగుటచేతను సంసారానువృత్తి దూరమగును.

## 428. రాజద్విష్టాది సర్పాద్యపి పరిహరసిచ్ఛత్రపూర్వం బిభర్షి

**428. రాజద్విష్టాది సర్పాద్యపి పరిహరసిచ్ఛత్రపూర్వం బిభర్షి**

**ప్రాయశ్చిత్తాప్రవృత్తౌ ఫలతి దురితమిత్యేవ మీహామిహేచ్ఛ।**

**ఉత్ప్రేక్షారూఢభావ్యాపజయశమనతః స్వోక్తి సాఫల్యమిచ్ఛన్**

**పశ్చంశ్చాబాలతిర్యక్ భయచకితగతిం చోషమిత్థం జుషస్వ॥**

రాజద్విష్టాది- రాజద్వేషాదులను

సర్పాద్యపి- సర్పము, వృశ్చికము ఇత్యాదుల సంసర్గము

పరిహరసి- పరిహరింప బడునట్లు

మున్ముందు కల్గు అనర్థపరిహారమునకు రాజునందు ద్వేషాదులను వదలబడును కదా!

ఛత్రపూర్వమ్- ముందు వచ్చెడు వర్షము ఇత్యాదులను పరిహరించుకొనుటకు గొడుగు మొదలైనవాటిని

బిభర్షి- పట్టుకొని వెళ్ళుదుము కదా!

ప్రాయశ్చిత్తాప్రవృత్తౌ- అన్ని దుఃఖములకును కారణమైన పాపములకు ప్రాయశ్చిత్తమైన బ్రహ్మోపాసనమునందు మీరు అన్వయించుకొనిన

దురితమ్- చేసిన సకల పాపము

ఫలతి- ముందే దుఃఖము కల్గునట్లు చేయును.

ఇతి- అని ఇట్లు నిశ్చయించు కొని

ఇహ- సకల పాపములకూ ప్రాయశ్చిత్తరూపమైన బ్రహ్మోపాసనమునందు

ఏవమీహామ్- మూడవ మరియు నాల్గవ పాదములందు చెప్పబడిన క్రమమున

బ్రహ్మవిద్యా- బ్రహ్మోపాసనానుష్ఠానమును

ఇచ్ఛ- అంగీకరించుము.

ఉత్ప్రేక్షారూఢ భావ్య అపజయ శమనతః- నేను ప్రయత్నమునే చేయకుండిన నాకు పరాజయము కల్గునను ప్రేరణతో కూడి యుండి ముందే సంభవించు అపజయమును పోగొట్టుట వలన

స్వోక్తి సాఫల్యమిచ్ఛన్- వర్తమాన కాలమున తన పలుకుల ఫలత్వమును అంగీకరించి

ఆ బాల తిర్యక్- బాలుర నుండి మొదలుకొని తిర్యక్కుల వరకు సులభముగా నుండెడు

భయ చకిత గతిమ్- పాము, తేలు, మృగములు ఇత్యాదుల కారణమున కల్గు అనర్థచింతనారూపమైన భయముచే చకితమైన సంచారమును

పశ్యన్- చూసి, నిశ్చయించుకొనిన వాడై

ఇత్థమ్- ఈ విధముగా

జోషమ్ జుషస్వ- ఊరక నుండవలెను. అయుక్తమైన మాటలను ఆడకుండ ఉండవలెను.

రాజద్వేషాదులను సర్పము, వృశ్చికము ఇత్యాదుల సంసర్గము

పరిహరింప బడునట్లు

మున్ముందు కల్గు అనర్థపరిహారమునకు రాజునందు ద్వేషాదులను వదలబడును కదా! ముందు వచ్చెడు వర్షము ఇత్యాదులను పరిహరించుకొనుటకు గొడుగు మొదలైనవాటిని

పట్టుకొని వెళ్ళుదుము కదా!

అన్ని దుఃఖములకును కారణమైన పాపములకు ప్రాయశ్చిత్తమైన బ్రహ్మోపాసనమునందు మీరు అన్వయించుకొనినచో, ఇంతకు ముందు చేసిన సకల పాపము

ముందే దుఃఖము కల్గునట్లు చేయును.

అని ఇట్లు నిశ్చయించు కొని

సకల పాపములకూ ప్రాయశ్చిత్తరూపమైన బ్రహ్మోపాసనమునందు మూడవ మరియు నాల్గవ పాదములందు చెప్పబడిన క్రమమున బ్రహ్మోపాసనానుష్ఠానమును

అంగీకరించుము. నేను ప్రయత్నమునే చేయకుండిన నాకు పరాజయము కల్గునను ప్రేరణతో కూడి యుండి, బ్రహ్మవిద్యాపాసనము చేయుచూ, ముందే సంభవించు అపజయమును పోగొట్టుకొనుట వలన వర్తమాన కాలమున తన పలుకుల విషయమున జాగరూకత కల్గి, బాలుర నుండి మొదలుకొని తిర్యక్కుల వరకు సులభముగా నుండెడు పాము, తేలు, మృగములు ఇత్యాదుల కారణమున కల్గు అనర్థచింతనారూపమైన భయముచే చకితమైనట్లు

ఊరక నుండవలెను. అయుక్తమైన మాటలను ఆడకుండ ఉండవలెను.

అనగా, తాను బ్రహ్మవిద్యోపాసనమునందే దృష్టి కల్గి, తక్కిన సాంసారిక విషయముల పట్ల సర్పాదుల యందువలె ప్రవర్తించుచు, వాఙ్నియమము కల్గి యుండవలెనని భావము.

### 429. సాధ్యం వా సాధనం వా స్వవిహిత విపత్తైః దుర్నిరూపం వదంతః

## 429. సాధ్యం వా సాధనం వా స్వవిహిత విపత్తైః దుర్నిరూపం వదంతః

## తద్వాదే కిం ప్రవృత్తాః కిమితి చబవిదధత్యన్వహం భోజనాదీన్|

## ముక్తేర్నిత్యత్వ సిద్ధ్యా భజనమఫలమిత్యప్యసత్ ప్రాగసిద్ధేః

## సాంఖ్యాః త్వత్రానుయోజ్యాః సకరణదశయా నిత్యముక్తిం గృణంతః||

సాధ్యం వా సాధనం వా- కార్యము కావచ్చును అథవా కారణము కావచ్చును, స్వవిహిత విపత్తైః - తాము ఆలోచించిన దుర్మార్గములందు ఏవిధముగా కారణము కన్న కార్యము భిన్నమైనదో అభిన్నమైనదో ! వేరైనచో అది దాని కార్యము కాదు. వస్త్రము ఘటమునకు కార్యము కాదు కదా! వేరైనది కాకున్నను అది కార్యము కాదు. కార్యకారణములు భిన్నాభిన్నములని చెప్పుటకు లేదు. "కుర్వత్కార్యం అకుర్వద్వా యత్కించిత్ కారణం భవేత్| కుర్వచ్చేదనవస్థానం అకుర్వత్వ వ్యవస్థితిః|| అని చెప్పెదరు కదా! ఇట్లే దుర్నిరూపం వదంతః- నిరూపించుట శక్యము కాదు అని చెప్పెడు బౌద్ధాదులు

తద్వాదే- కార్య కారణ భావమును భంగము చేయు వాదమున

కిం ప్రవృత్తః- ఏ ప్రయోజనమును ఉద్దేశించి ప్రవర్తించెదరు. ఇతర పక్షములను జయించవలెనని ఉద్దేశించి ప్రవృత్తులైనచో వాది-పరవాదుల విషయమున కార్య కారణ భావము స్వతః సిద్ధమగును. ఏ ఉద్దేశమునూ లేకనే వాదము చేసిన ప్రయోజనాపేక్ష లేక ఎట్టి ఉన్మత్తుడును ప్రవృత్తుడు కాడు కదా("న మందోऽపి ప్రవర్తతే" అని కదా ఆర్యోక్తి). మరియును

అన్వహమ్- అనుదినము భోజనాదీంశ్చ- భోజనాదులను

కిం ఇతి విదధతి- ఏ ఫలము కల్గునను భావించి చేయుదురు.

ముక్తేర్నిత్యత్వ సిద్ధ్యా- జీవుడు నిత్యముక్తుడగుట చేత భజనమఫలమిత్యప్యసత్- పరమాత్మోపాసనము నిష్ఫలమని చెప్పుట మంచిది కాదు.

ప్రాగసిద్ధేః - సకల సాంసారిక దుఃఖ నివృత్తి రూపమైన ముక్తి మొదట సిద్ధించకుండుట వలన

భజన- ఉపాసనము వ్యర్థమని చెప్పుట అయుక్తము. సకరణదశయా - ఇంద్రియ శరీరాదులు యుండగా నిత్యముక్తిం- జీవుడు నిత్యముక్తుడు అను విరుద్ధమగు అర్థమును

గృణంతః సాంఖ్యాస్తు- చెప్పిన సాంఖ్యసిద్ధాంతులును

అత్ర- ఈ విషయమున

అనుయోజ్యాః- ప్రశ్నించబడుచున్నారు. అనగా ఈ అర్థము వ్యాహతమగునని భావము.

ఈ శ్లోకమున కూడ ఇతరమతములను నిరసించుచున్నారు.

తాము ఆలోచించిన విధానముల ఏవిధముగా కారణము కన్న కార్యము భిన్నమైనదో అభిన్నమైనదో ! వేరైనచో అది దాని కార్యము కాదు. వస్త్రము ఘటమునకు కార్యము కాదు కదా! అట్లే వేరైనది కాకున్నను అది కార్యము కాదు. కార్యకారణములు భిన్నాభిన్నములని చెప్పుటకు లేదు. "కుర్వత్కార్యం అకుర్వద్వా యత్కించిత్ కారణం భవేత్| కుర్వచ్చేదనవస్థానం అకుర్వత్వ వ్యవస్థితిః||" అని చెప్పెదరు కదా! ఇట్లు నిరూపించుట శక్యము కాదు అని చెప్పెడు బౌద్ధాదులు

కార్య కారణ భావమును భంగము చేయు వాదమున ఏ ప్రయోజనమును ఉద్దేశించి ప్రవర్తించెదరు. ఇతర పక్షములను జయించవలెనని ఉద్దేశించి ప్రవృత్తులైనచో వాది-పరవాదుల విషయమున కార్య కారణ భావము స్వతః సిద్ధమగును. ఏ ఉద్దేశమునూ లేకనే వాదము చేసిన ప్రయోజనాపేక్ష లేక ఎట్టి ఉన్మత్తుడైనను ప్రవృత్తు_డు కాడు కదా("న మందోఽపి ప్రవర్తతే" అని కదా ఆర్యోక్తి). మరియును అనుదినము భోజనాదులను

ఏ ఫలము కల్గునని భావించి చేయుదురు." జీవుడు నిత్యముక్తుడగుట చేత పరమాత్మోపాసనము నిష్ఫలము" అని చెప్పుట సరి కాదు. సకల సాంసారిక దుఃఖ నివృత్తి రూపమైన ముక్తి ముందుగనే సిద్ధించకుండుట వలన ఉపాసనము వ్యర్థమని చెప్పుట అయుక్తము. ఇంద్రియ శరీరాదులు యుండగా జీవుడు నిత్యముక్తుడు అను విరుద్ధమగు అర్థము చెప్పిన సాంఖ్యసిద్ధాంతులును

ఈ విషయమున ప్రశ్నించబడుచున్నారు. అనగా వారి వాదమిచట వ్యాహతమగుచున్నదని భావము.

## 430. మోక్షాభావే ముధా స్యాత్ సపరికరమిదం సాధనం చింత్యమానం

**430. మోక్షాభావే ముధా స్యాత్ సపరికరమిదం సాధనం చింత్యమానం**

**ముక్తిశ్చేత్ భ్రాంతిసిద్ధా భ్రమ ఇహ భవితా యావదాత్మస్వరూపమ్|**

**క్షేత్రజ్ఞం నిత్యముక్తం కథయితురఫలః సాధనాధ్యాయ ఇత్థమ్**

**ప్రధ్వంసాత్మా హి ముక్తిః నయవిదభిమతా సా తు భావాత్మికా నః||**

మోక్షాభావే- జీవుడు నిత్యముక్తుడని చెప్పెడు వాదుల మరియు మాయావాదుల అభిప్రాయము వలె మోక్షమనునది పొంద తగినది కాదు అను పక్షమున సపరికరమిదం సాధనం చింత్యమానం -

కర్మమును, శమదమాది పరికరములును, వీటిని చెప్పు బ్రహ్మసూత్రముల యందు విచారము చేయబడిన ఉపాసనా రూపమును

ముధాస్యాత్- వ్యర్థమే యగును. అందువలన వారి మతము అయుక్తము.

ముక్తిః- మోక్షము

భ్రాంతిసిద్ధా శ్చేత్- భ్రాంతి వలన కల్గెడు ఫలమనిన

ఇహ - ఈ పక్షమున యావదాత్మస్వరూపమ్ భ్రమో భవితా- ఆత్మ స్వరూపము ఎంత కాలముండునో అంత కాలము ముక్తిభ్రమ అనునది యుండును. అనగా, సంసార భ్రాంతి యున్నపుడు ఆరోపితమైన మోక్షవిషయమైన భ్రాంతి ఎల్లెడల అనువర్తించును.

ఇత్థమ్- ఈ విధముగా నుండుట వలన

క్షేత్రజ్ఞం- జీవాత్మను నిత్యముక్తం కథయితుః- బద్ధావస్థ యందునూ, నిత్యముక్తుడని చెప్పెడు వానికి

సాధనాధ్యాయః- మోక్షమునకు సాధనమైన ఉపాసనావిచారమును చేయు వేదాంత సూత్రముల సాధనాధ్యాయము

అఫలః- నిష్ప్రయోజనమగును.

ముక్తిః- మోక్షము

ప్రధ్వంసాత్మా హి- ప్రధ్వంసాభావరూపమనియెడు

నయవిదభిమతా హి- నైయాయికులచే అంగీకరించబడినది. వారి సిద్ధాంతము దుఃఖ ధ్వంసమే మోక్షమని కదా!

సా తు- ఆ మోక్షమే

నః- మనకు

భావాత్మికా- అపహతపాప్మత్వాది గుణాష్టకముల ఆవిర్భావరూప మైన భావరూపి అయి యున్నది. "న చ పునరావర్తతే" ఇత్యాది శ్రుతి వాక్యముల ననుసరించి అది నిత్యమైనది. ఇట్లు ఈ శ్లోకమున మతాంతరులు చెప్పు ముక్తి స్వరూపమును నిరాకరించి, తమ సిద్ధాంతమున ముక్తి స్వరూపమును విశదీకరించుచున్నారు. ఈ సిద్ధాంత ప్రకారము ముక్తి అనిష్ట నివర్తన పూర్వకమైన ఇష్టప్రాప్తి రూపమైనది అని తెలియుచున్నది.

జీవుడు నిత్యముక్తుడని చెప్పెడు వాదుల మరియు మాయావాదుల అభిప్రాయము వలె మోక్షమనునది పొంద తగినది కాదు అను పక్షమున కర్మమును, శమదమాది సాధనములును, వీటిని చెప్పు బ్రహ్మసూత్రముల యందు విచారము చేయబడిన ఉపాసనా రూపమును

వ్యర్థమే యగును. అందువలన వారి మతము అయుక్తము.

మోక్షము భ్రాంతి వలన కల్గెడు ఫలమనిన, ఈ పక్షమున ఆత్మ స్వరూపము ఎంత కాలముండునో అంత కాలము ముక్తిభ్రమ అనునది యుండును. అనగా, సంసార భ్రాంతి యున్నపుడు ఆరోపితమైన మోక్షవిషయమైన భ్రాంతి ఎల్లెడల అనువర్తించును.

ఈ విధముగా నుండుట వలన

జీవాత్మను బద్ధావస్థ యందునూ, నిత్యముక్తుడని చెప్పెడు వానికి మోక్షమునకు సాధనమైన ఉపాసనావిచారమును చేయు వేదాంత సూత్రముల సాధనాధ్యాయము నిష్ప్రయోజనమగును.

మోక్షము ప్రధ్వంసాభావరూపమని నైయాయికులచే అంగీకరించబడినది. వారి సిద్ధాంతము దుఃఖ ధ్వంసమే మోక్షమని కదా! ఆ మోక్షమే

మనకు అపహతపాప్మత్వాది గుణాష్టకముల ఆవిర్భావరూప మైన భావరూపి అయి యున్నది. "న చ పునరావర్తతే" ఇత్యాది శ్రుతి వాక్యముల ననుసరించి అది నిత్యమైనది. ఇట్లు ఈ శ్లోకమున మతాంతరులు చెప్పు ముక్తి స్వరూపమును నిరాకరించి, తమ సిద్ధాంతమున ముక్తి స్వరూపమును విశదీకరించుచున్నారు. ఈ సిద్ధాంత ప్రకారము ముక్తి అనిష్ట నివర్తన పూర్వకమైన ఇష్టప్రాప్తి రూపమైనది అని తెలియుచున్నది.

## 431. సంతతత్యాత్మా కపాల ప్రభృతి బహు విధావస్థయాన్యత్ర నాశో

**431. సంతతత్యాత్మా కపాల ప్రభృతి బహు విధావస్థయాన్యత్ర నాశో**

**ధీసంకోచ ప్రణాశో వికసనమతథా భూతమత్రాగమాత్ స్యాత్|**

**మన్యంతేऽన్యేతు ధారావహనమతి నయాత్ సంతతిం ముక్తబుద్ధేః**

**సామగ్రీ చేశ్వరేచ్ఛా ప్రభృతి సముదయః స్యాదనావృత్తిరేవమ్||**

ఈ శ్లోకమున భావాంతరాభావ పక్షమును లోకదృష్టి ప్రక్రియ చేతనూ స్థాపించి మోక్షపు నిత్యత్వమును నిరూపించుచున్నారు.

అన్యత్ర- మృత్పిండ, ఘటాది వస్తువుల యందు

నాశః- నాశనమైనది

కపాల ప్రభృతి బహు విధావస్థయా- "మహీఘటత్వం ఘటతః కపాలికా" అను పరాశర వచనముననుసరించి కపాల, శకల, చూర్ణాది నానావిధమైన అవస్థారూపమును పొందుట చేత

అనగా ఘట వినాశమనగా తరువాత శకలావస్థయు, శకలవినాశముచే చూర్ణావస్థయును సంభవించుట వలన

సంతతాత్మా- అవస్థల పరంపరారూపముగా కాన్పడును.

ధీసంకోచ ప్రణాశః- ధర్మభూతజ్ఞాన సంకోచమే నాశనము

వికసనమ్- మొదట సంకుచితమైన జ్ఞానపు వికాసము

అతథా భూతమ్- నిత్య సిద్ధమైనది.

అత్ర- మన పక్షము కానిదైనను ఇది

ఆగమాత్ స్యాత్- "న చ పునరావర్తతే" ఇత్యాది శ్రుతి వచనముల వలన సిద్ధించును.

అన్యేతు- మరి కొంతమంది ఆచార్యులు

ధారావహనమతి నయాత్- ధారావాహికమైన జ్ఞానరీతి యందు

ముక్తబుద్ధేః- ముక్తునికి సంబంధించిన జ్ఞానము యొక్క

సంతతిమ్- సమానాకారమైన జ్ఞానధారాపరంపరను

మన్యంతే- నిత్యసిద్ధమైనదని అంగీకరించెదరు.

సామగ్రీ చ- అట్టి నిత్యసిద్ధమైన ముక్తుల జ్ఞానపు నిరంతరమైన ధారాపరంపరను

ఈశ్వరేచ్ఛా ప్రభృతి సముదయః- ముక్తుని జ్ఞానము "ఇక ముందు ఎల్లెడలా నిత్యముగా అనువర్తించునది" అనునట్లు పరమాత్మేచ్ఛ మరియు ఆ సంకల్పమునకు కారణమైన వాత్సల్యాది కల్యాణగుణముల సమూహమే" అనగా ఈ విధమైన ఈశ్వరసంకల్పముచే ముక్తుని జ్ఞానధార నిత్యానువృత్తి అగునని భావము.

ఏవమ్- ఈ విధముగా ధర్మభూతజ్ఞానపు వికాసము స్వరూపతః నిత్యమైనదను పక్షమునను, అట్లే ధారావాహిక జ్ఞానము వలె ముక్తుని జ్ఞానసంతతి నిత్యమును అనువర్తించునను పక్షమునను అనావృత్తిః స్యాత్- రెండు పక్షములను ఆవృత్తి యుండదు.

ఉభయతాపి- రెండు పక్షములందునూ ముక్తి నిత్యత్వము సిద్ధించుచున్నది.

ఈ శ్లోకమున భావాంతరాభావ పక్షమును లోకదృష్టి ప్రక్రియ చేతనూ స్థాపించి మోక్షపు నిత్యత్వమును నిరూపించుచున్నారు.

మృత్పిండ, ఘటాది వస్తువుల యందు నాశనమైనది "మహీఘటత్వం ఘటతః కపాలికా" అను పరాశర వచనముననుసరించి కపాల, శకల, చూర్ణాది నానావిధమైన అవస్థారూపమును పొందుట చేత అనగా ఘట వినాశమనగా తరువాత శకలావస్థయు, శకలవినాశముచే చూర్ణావస్థయును సంభవించుట వలన అవస్థల పరంపరారూపముగా కాన్పడును. ధర్మభూతజ్ఞాన సంకోచమే నాశనము

మొదట సంకుచితమైన జ్ఞానపు వికాసము నిత్య సిద్ధమైనది.

మన పక్షము కానిదైనను ఇది "న చ పునరావర్తతే" ఇత్యాది శ్రుతి వచనముల వలన సిద్ధించును. మరి కొంతమంది ఆచార్యులు ధారావాహికమైన జ్ఞానరీతి యందు ముక్తునికి సంబంధించిన జ్ఞానము యొక్క సమానాకారమైన జ్ఞానధారాపరంపరను నిత్యసిద్ధమైనదని అంగీకరించెదరు. అట్టి నిత్యసిద్ధమైన ముక్తుల జ్ఞానపు నిరంతరమైన ధారాపరంపరను ముక్తుని జ్ఞానము "ఇక ముందు ఎల్లెడలా నిత్యముగా అనువర్తించునది" అనునట్లు పరమాత్మేచ్ఛ మరియు ఆ సంకల్పమునకు కారణమైన వాత్సల్యాది కల్యాణగుణముల సమూహమే" అనగా ఈ విధమైన ఈశ్వరసంకల్పముచే ముక్తుని జ్ఞానధార నిత్యానువృత్తి అగునని భావము. ఈ విధముగా ధర్మభూతజ్ఞానపు వికాసము స్వరూపతః నిత్యమైనదను పక్షమునను, అట్లే ధారావాహిక జ్ఞానము వలె ముక్తుని జ్ఞానసంతతి నిత్యమును అనువర్తించునను పక్షమునను ఈ రెండు పక్షములను ఆవృత్తి యుండదు. రెండు పక్షములందునూ ముక్తి నిత్యత్వము సిద్ధించుచున్నది.

ఇంతటితో తృతీయాధ్యాయము ముగిసినది.

======================= XXXXXXXXXXXXX ========================